అథ వాస్తుపురుష స్థితిః

భాద్రపద, ఆశ్వయుజ, కార్తీకమాసములయందు తూర్పు శిరస్సుగాను, మార్గశీర్ష, పౌష, మాఘ మాసములయందు దక్షిణ శిరస్సుగాను, ఫాల్గున, చైత్ర, వైశాఖమాసములయందు పశ్చిమశిరస్సుగాను, జ్యేష్ఠాషాఢశ్రావణ మాసములయం దుత్తరశిరస్సుగాను ఎడమ ప్రక్కను శయనించుచుండును. కాన అతనిదృష్టి ప్రసరించిన దిక్కునందును పాదములున్న దిక్కునందును, గృహము కట్టకూడదు. ఇది మాసవాస్తు. దినవాస్తు సూర్యోదయం మొదలు పగలు నాలుగుజాములయందున్ను, ఉత్తరదిక్కు మొదలుకొని నాల్గుదిక్కులయందున్ను ఎడమప్రక్కను పరుండును. రాత్రియందున్ను ఈప్రకారమే పరుండును. అతని శిరము పాదములున్న దిక్కులయందున్ను, చూచుచున్న దిక్కులయందున్ను యిల్లు కట్టరాదు.

గండపురుషస్థితి

గండపురుషుడు కార్తిక, ఆషాఢ, ఫాల్గున, వైశాఖమాసములయందు ఆకాశమునను, మాఘ భాద్రపద, చైత్ర ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ, శ్రావణ, మార్గశీర్ష, పుష్యమాసములలో భూమియందును ఉండును. రజోదర్శనము ప్రసూతి మొదలగునవి సంభవించినపుడు గండపురుషుడు భూమియం దుండెనేని దోషమధికమగుటచే విశేషశాంతిచేయవలెను. మిగతకాలములో దోషము సామాన్యము.

స్త్రీ ప్రథమరజస్వల అయిన తిథులు నక్షత్రములు వాని గుణదోషములు

తిథులు : పాడ్యమియందు మహాపాపినియును, విదియయందు పుత్రవతియును, తదియయందు సౌఖ్యవతియును, చవితియందు వృషలియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు వికృతసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు వికృతసంచారిణియును, నవమియందు విశేషకష్టియును, దశమియందు పుత్రవతియును, ఏకాదశియందు శుచి కలదియును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపనయును, పూర్ణిమామావాస్యలందు దుష్టచారిణియును అగును.

నక్షత్రములు : భరణి, ఆశ్రేష, పుబ్బ, పూషా, పూభా యీ నక్షత్రముల ౧-వ పాదము భర్తృనాశనము, ౨-వ పాదము పుత్రనాశనమును, 3-వ పాదము ధననాశనమును, ౪-వ పాదము అశుభమును గలిగించును. మరియు కృత్తిక, ఆర్ద్ర, పున, మఘ, జ్యేష్ఠ యీ నక్షత్రములయొక్క ౧-వ పాదము మంగళము గలిగించును. రెండవపాదమునకైన ౨౧ గురకు భోజనము పెట్టవలెను. 3,౪ పాదములందును,ఆది, మంగళ శనివారములయందును,దుష్టకాలములయందు, దుష్టతిథులయందును దుష్టయోగములయందును రజస్వల అయిన యెడల యథావిధిగా శాంతి చేయవలెను.

పురశ్శుక్రదోషము

నూతన వధువు, గర్భిణీస్త్రీ, శిశుసహిత యగు స్త్రీయును శుక్రుడు తూర్పుదిక్కున నున్నపుడు పశ్చిమదిక్కునుంచి వాయువ్యదిక్కునకు ఉత్తరమునకు ఈశాన్యమునకు తూర్పుదిక్కునకు ప్రయాణము చేయగూడదు. పశ్చిమదిక్కునందు శుక్రుడున్నప్పుడు తూర్పుదిక్కునుంచిఆగ్నేయమునకు దక్షిణమునకు నైఋతిదిక్కునకు పశ్చిమమునకు వెళ్లగూడదు. ఈపురశ్శుక్రదోషము ఏకగ్రామమందు, దుర్భిక్షమందు, రాజవిద్వరము వచ్చినపుడు, వివాహమునకు తీర్థయాత్రలకు వెళ్లునపుడు దోషముకాదు. భారద్వాజాంగిరస భృగ్వత్రి వత్స కాశ్యప వాసిష్ఠ గోత్రజులవారిని పురశ్శుక్రదోషమెప్పుడును బాధింపదు.

గృహప్రవేశ విషయమైన చక్రములు

వృషభచక్రం రవిభాత్		కలశచక్రం రవిభాత్	
3 మృత్యు	౪ అర్థకృత్	౧ శిరచ్ఛేదం	౪ నిర్ధనం
౪ దుర్దశా	౪ ధాన్యం	౪ ప్రవాసః	౪ గర్భస్రావం
౪ స్థైర్యం	3 సంపద	౪ అభయః	3 శ్రేయం
3 భ్రమణం	3 పశువృద్ధి	౪ ధాన్యం	3 శతాయుః

పాదచ్ఛాయవలన ప్రొద్దు తెలుసుకొను పద్ధతి

మేషము, కన్య	4	తుల, మీనం,	4
వృషభము, సింహము,	3	వృశ్చికం, కుంభం,	3
మిథునము, కటకము,	2	ధనుస్సు, మకరం,	2

సాయనసూర్యుడు ఏరాశిలో నుండునో ఆ రాశి తాలూకు ఈ ధ్రువకములను పాదచ్ఛాయలలో మేషాది 6 రాసులలో కలుపుటయు, తులాది 6 రాసులలో తీసివేయుటయు చేయుస్ఫుటమగు భాజక మగును. ఆదినమందలి దివార్ధము 7 చే గుణించగా స్ఫుటమగు భాజ్యమగును. ఈ భాజ్యమును భాజకముచే భాగించగా లబ్ధము ఘడియ విఘడియలు అగును. ఇది మధ్యాహ్నములోపల గడచినవియు, మధ్యాహ్నానంతరమందు శేషించినవియు కాగలవు.

తిథివార విశేషములయందు చేయగూడని పనులు.

సప్తమినాడు, తైలసేవ, నీలవస్త్రధారణ, ఇతరులతో కలహించుట, రాగిపాత్రతో నీరుత్రాగుట చేయగూడదు

1, 6, 11 ఈ తిథులయందు, తలంటు (అభ్యంగనము) కూడదు.

3, 9, 14 ఈ తిథులయందు, క్షౌరము చేయించుకొనగూడదు.

4, 8, 13 ఈ తిథులయందు, శూద్రులు మాంసభక్షణ చేయకూడదు.

5, 10, 15, 30 ఈ తిథులయందు, స్త్రీని సేవింపకూడదు.

ఆదివారము అభ్యంగనమున్ను; మంగళవారమున క్షౌరమున్ను; బుధవారమున స్త్రీ సేవయు కూడదు. చిత్త, హస్త, శ్రవణ నక్షత్రములందు తైలమును వదలవలెను. మఘ, కృత్తిక, ఉఫ, ఉషా; ఉభా లందు స్త్రీని సేవించకూడదు. అష్టమినాడు కొబ్బరికాయను, నవమినాడు (పొర) ఆనపకాయను, దశమినాడు పొట్లకాయను, ఏకాదశినాడు అనుములను, ద్వాదశినాడు శెనగలను, త్రయోదశినాడు వంకాయనున్ను భక్షించకూడదు.

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథి వార నక్షత్రాదులు

ముహూర్తముల పేరు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
శంకుస్థాపనము	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉఫ-పుష్య-శ్రే-పున-ధ-శ-అశ్వి-స్వా	వృ-కర్క-కుం-మీ	చతుర్థశుద్ధ, అష్టమశుద్ధి
గృహప్రవేశము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి-అనూ-శ్ర-ధ-శత	వృష-సిం-వృశ్చి-కుం-మీ-క-ధ-మి	అష్టమ,చతుర్థశుద్ధ
నిషేకము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉఫ-హ-స్వా-అనూ-మూల-ఉషా-శ్ర-శత-ఉభా	వృ-మి-కర్క-సి-తు-ధను-కుం-మీన	లగ్నశుద్ధ
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉఫ-హ-స్వాతి-అనూ-ఉషా-శ్రవ-శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు-ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట-పర్వవర్జము
పుంసవనము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి-స్వా-అనూ-మూల-ఉషా-శ్రవ-ధ-శత-ఉభా-రే	మే-ధ-మి-మీ	నవమశుద్ధి-మూడవ మాసము
సీమంతము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి-స్వా-అను-మూ-ఉషా-శ్ర-ధ-శ-ఉభా-రే	మే-ధ-మీ	౪-౬-౮-మాసములు-నవమశుద్ధి
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత-అశ్వి-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-క-ధ-మీన-కటక	అష్టమశుద్ధి
నామకరణము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉఫ-ఉషా-ఉభా-స్వా-పున-శ్ర-ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్య-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
డోలారోహణము	౨-౩-౫-౭-౧౪-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-ఉఫ-ఉషా-ఉభా-పున-హ-చి-స్వాతి-వి-అనూ	వృ-మి-కర్క-కన్య-తు-ధను-మీ	౧-౩-౫ మాసములు శుభము-అష్టమశుద్ధి
అన్నప్రాశనము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్క-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసములు, స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభము. దశమశుద్ధి, లగ్నమందుపాపగ్రహములు లేకుండుట
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ-శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉఫ-ఉషా-ఉభా	వృ-మి-కర్క-క-తు-ధ-మి	౬-౮ మాసములయందు శుభము-అష్టమశుద్ధి
కేశఖండనము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర-ధ-శ-రేవతి	వృ-మి-కర్క-క-తు-ధ-మీ	ఉత్తరాయణం-పూర్వాహ్ణము
అక్షరస్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-హ-చిత్త-అనూ-శ్ర-ధ-రేవతి	మే-కర్క-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సం॥ అష్టమశుద్ధి, సూర్యుడు చర స్థిరరాసులయం దుండగా
విద్యారంభము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వి-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్లే-పూఫ-పూషా-పూభా-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్క-తు-మ	అనధ్యయనములను విడిచిపెట్టవలెను. శాస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది-మంగళ వారములు శుభము
ఉపనయనము	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
వివాహము	౨-౩-౫-౭-౧౦ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉఫ-ఉషా-ఉభా-మూల	వృ-మి-కర్కా-కన్య తు-ధను-మీన-మే	సప్తమశుద్ధి
కంచుక ధారణము	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మి-కర్కా-క-తుల-ధ-మ-కుం	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్ర ధారణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి-ఉఫ-ఉషా-ఉభా-హ-చిత్త-స్వా అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధి
ప్రయాణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-బు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రే	మే-వృ-కర్కా-తు-ధను-మకరం-మీనం	పంచమశుద్ధివారశూల-తిథి-శూల-నక్షత్రశూలలు కల దిక్కులు వదలి పెట్టవలెను.
క్షౌరారంభము	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-మ-గు-శు	అశ్వి-రో-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హ-అనూ-శ్ర-శత-ధ-రే	కర్కా-వృ-మ-మీ-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాప మునకు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉఫ-ఉషా-ఉభా-మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది
దేవతాప్రతిష్ఠ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	శ్ర-ధ-శ-ఉత్తరాత్రయం-అనూ-పున హ-చి-రే-మృ-అశ్లే-రో	వృ-మి-మి-కన్య తుల-ధను-మీనం	౮ శుద్ధి ఉత్తరాయణం-పూర్వాహ్ణముశుభము
వృక్షలతాది స్థాపనం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పుష్య-హ-చి-ఉత్తరాత్రయం-అనూ-రే	వృష-కట-కన్యా తులా-ధను-మీ	౮ శుద్ధి, లగ్నమునకు శుభదృష్టి
ఔషధసేవ	౨-౩-౫-౭-౧౦ ౧౭	ఆది-గు-శు-సో-బు	అశ్వి-పుష్య-హ-చి-మృ-అనూ-రే-శ్రవ-ధని-శత-స్వా-పున-మూ	మిథు-కన్యా ధను-మీనం	౭-౮-౧౨ శుద్ధి లగ్నమున శుభులు
వాణిజ్యము	౨-౩-౫-౭	ఆ-గు-శు సో-బు	అశ్వి-రో-మృ-హ-చి-అనూ ఉత్తరాత్రయం-పుష్య-రే	వృ-మి-కట-కన్యా తు-ధను-మీ	౧౧-వ స్థానములు శుద్ధి

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచరహితముగ నుండవలెను. చంద్రతారాబలము లుండవలెను. పాపగ్రహములు అనగా రవి, చంద్ర, కుజ, రాహు, కేతు, క్షీణచంద్ర, పాపయుత బుధులు లగ్నమునకు ౩-౬-౧౧ స్థానములయందును, శుభగ్రహము లగు గురు, శుక్ర, పూర్ణచంద్రులు, పాపయుతుడు కాని బుధుడు, లగ్నమునకు ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపియైనను, శుభుడైనను లగ్నమునం దుండకూడదు.

పంచకమును తెలిసికొను పద్ధతి

శుక్లప్రతిపత్తు మొదలు తిథి సంఖ్యయును, ఆదివారము మొదలు వారసంఖ్యయును, అశ్విన్యాదిగా నక్షత్రసంఖ్యయును, మేషాదిగాలగ్నసంఖ్యయునుగలిపి, తొమ్మిదిచే భాగించగా శేషము పంచకమనబడును. అందు ౧ మిగిలెనేని మృత్యుపంచకము, ౨ మిగిలెనేని అగ్నిపంచకము, ౪ మిగిలెనేని మృత్యుపంచకము, ౬ మిగిలెనేని చోరపంచకము, ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు నిష్పంచకములు (శుభమయినవి). మతాంతరము: తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తునుండియు, కృష్ణపక్షములో కృష్ణపతిప్రత్తునుండియు గణించుట గలదు. మార్తాండగ్రంథరీత్యా గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందుచెప్పిన ప్రకారముగా చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

అమృతయోగములు

ఆ॥ రో-ఉత్తర-ఉషా-ఉభా-హస్త-రేవతి-శ్రవ-మూల
సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ
మం॥ రోహి-మూల-అశ్వి-ఉఫ-ఉషా-ఉభా
బు॥ పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా
గు॥ అశ్వి-పుష్య-స్వా-మ
శు॥ మూ-హ-రే-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా
శ॥ మ-స్వా-కృ-రో-శత

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని
సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా
మం॥ శత-ఆర్ద్ర-విశా-పూభా
బు॥ ధని-మూల-రే-అశ్వి-హ
గు॥ మ-రో-శత-ఆర్ద్ర-విశా-పూఫ
శు॥ పుష్య-రో-జ్యే-శ-అశ్వి-మ
శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

గౌరీపంచాంగము కాలము ౧-కి గడియలు ౩¾. ఘంట ౧, నిమిషములు ౩౦.

పగటిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చెడి గోచారఫలమును తెలియజేయు చక్రము.

గ్రహములు	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయం	సంపత్తు	మానభంగం	భయం	శత్రుక్షయం	దేహపీడ	రోగం	భయం	లాభం	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయం	లాభః	రోగం	కార్యనాశనం	ధనం	లాభః	వ్యయం	వ్యాకులం	లాభం	సుఖం	దుఃఖం
కుజః	క్షేమం	వ్యయం	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధః	బంధనం	లాభం	వ్యయం	శత్రుభయం	దారిద్ర్యం	భూషణం	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయం
గురుః	గమనం	ధనలాభః	ఆపత్తు	నాశనం	సంపత్	క్లేశం	ఆరోగ్యం	హాని	ధనాగమనం	హాని	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	మానహాని	క్లేశం	భయం	ధనలాభం	హాని	సౌఖ్యం	లాభం
శనిః	అఫలం	హాని	సంపత్తు	కుక్షిరోగం	బుభుక్ష	లక్ష్మి	రాజదండం	దుఃఖం	రోగం	జాడ్యం	లాభం	క్లేశం
రాహుః	భయం	కలహం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతాపం	కలహం	లాభం	హాని
కేతుః	భయం	విరోధం	సుఖం	మానహాని	ధనక్షయం	సుఖం	భీతి	హాని	కలహం	విరోధం	ధనాగమః	హాని

ప్రయాణమునకు

తిథిశూల, వారశూల, నక్షత్రశూల, లగ్నశూలలు

దిక్కులు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు
తూర్పు	౧, ౯	శని, సోమ	జ్యేష్ఠ ధనిష్ఠ	తుల కుంభము
ఆగ్నేయము	౩, ౧౧	శని, గురు		మకరము
దక్షిణము	౫, ౧౩	గురు	శ్రవణము అశ్విని	మీనము వృశ్చికము
నైరృతము	౪, ౧౨	సోమ, శుక్ర		కర్కాటకము
పడమర	౬, ౧౪	ఆది, శుక్ర	రోహిణి పుష్య	ధనుస్సు సింహము
వాయవ్యము	౭, ౧౫	మం, ఆది		మేషము
ఉత్తరము	౨, ౧౦	బుధ, మం	పూర్వఫల్గుణీహస్త	వృషభము, కన్య
ఈశాన్యము	౮, ౩౦	బుధ		మిథునము

రాహుకాల గుళికకాలములు

సూర్యోదయము 6 ఘంటలకు అయ్యే దినములకు

వారములు	రాహు కాలము		గుళిక కాలము	
	మొదలు	వరకు	మొదలు	వరకు
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

సూర్యునియొక్క ఉదయాస్తమయ కాలములు

౧౯౩౩ సం.	తేది	మద్రాసుకు ఉదయం ఘం	ని	మద్రాసుకు అస్తం ఘం	ని	బెజవాడకు ఉదయం ఘం	ని	బెజవాడకు అస్తం ఘం	ని
మార్చి	౨౮	౬	౦	౬	౧౦	౬	౨	౬	౧౦
ఏప్రిల్	౬	౫	౫౪	౬	౧౧	౫	౫౫	౬	౧౧
	౧౬	౫	౪౭	౬	౧౨	౫	౫౧	౬	౧౧
	౨౬	౫	౪౨	౬	౧౩	౫	౪౪	౬	౧౪
మే	౧	౫	౪౦	౬	౧౩	౫	౩౭	౬	౧౬
	౧౧	౫	౩౮	౬	౧౫	౫	౩౩	౬	౧౯
	౨౧	౫	౩౫	౬	౧౭	౫	౨౯	౬	౨౩
జూన్	౧	౫	౩౪	౬	౨౧	౫	౨౭	౬	౨౪
	౧౧	౫	౩౫	౬	౨౪	౫	౨౬	౬	౨౬
	౨౧	౫	౩౬	౬	౨౮	౫	౩౦	౬	౩౨
జూలై	౧	౫	౩౯	౬	౨౭	౫	౩౩	౬	౩౩
	౧౧	౫	౪౨	౬	౨౯	౫	౩౬	౬	౩౪
	౨౧	౫	౪౪	౬	౨౭	౫	౩౯	౬	౩౩
	౩౧	౫	౪౮	౬	౨౫	౫	౪౨	౬	౩౦
ఆగస్టు	౧౦	౫	౪౭	౬	౨౨	౫	౪౫	౬	౨౫
	౨౦	౫	౫౦	౬	౧౮	౫	౪౮	౬	౧౯
	౩౦	౫	౫౦	౬	౧౧	౫	౪౯	౬	౧౩
సెప్టెంబరు	౯	౫	౫౦	౬	౪	౫	౪౯	౬	౫
	౧౯	౫	౫౦	౫	౫౬	౫	౫౦	౫	౫౭
	౨౯	౫	౫౧	౫	౪౯	౫	౫౦	౫	౫౦
అక్టోబరు	౯	౫	౫౨	౫	౪౩	౫	౫౩	౫	౪౧
	౧౯	౫	౫౩	౫	౩౮	౫	౫౬	౫	౩౪
	౨౯	౫	౫౫	౫	౩౩	౫	౫౯	౬	౨౯
నవంబరు	౧౨	౬	౦	౫	౨౯	౬	౪	౫	౨౪
	౨౨	౬	౪	౫	౨౯	౬	౭	౫	౨౦
	౩౦	౬	౭	౫	౩౦	౬	౧౪	౫	౨౨
డిసెంబరు	౮	౬	౧౨	౫	౩౨	౬	౨౦	౫	౨౪
	౧౮	౬	౧౭	౫	౩౬	౬	౨౬	౫	౨౭
	౨౮	౬	౨౨	౫	౪౧	౬	౩౨	౫	౩౨
౧౯౩౫ జనవరి	౮	౬	౨౬	౫	౪౬	౬	౪౪	౫	౩౭
	౧౮	౬	౨౭	౫	౫౨	౬	౪౦	౫	౪౦
	౨౮	౬	౨౭	౫	౫౮	౬	౩౩	౫	౪౯
ఫిబ్రవరి	౫	౬	౨౯	౬	౧	౬	౩౨	౫	౫౬
	౧౫	౬	౨౪	౬	౪	౬	౨౮	౫	౫౯
	౨౫	౬	౨౦	౬	౮	౬	౨౩	౬	౦
మార్చి	౭	౬	౧౩	౬	౯	౬	౧౬	౬	౬
	౧౭	౬	౦	౬	౧౦	౬	౯	౬	౯

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	యోగములు	ఫలము
అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శ	ఆనందః	ద్రవ్యలాభము
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూభా	కాలదండః	విఘ్నము
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షః	హాని
రో	పుష్య	ఉఫ	వి	పూషా	ధ	రే	ప్రజాపతిః	కార్యసిద్ధి
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అశ్వి	సౌమ్యః	కార్యసిద్ధి
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షః	విఘ్నము
పున	పూఫ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజః	రాజ్యలాభము
పుష్య	ఉఫ	వి	పూషా	ధ	రే	రో	శ్రీవత్సః	లక్ష్మీలాభము
ఆశ్రే	హ	అనూ	ఉషా	శత	అశ్వి	మృ	వజ్రః	కలహము
మ	చి	జ్యే	అభి	పూభా	భ	ఆ	ముద్గరః	మరణము
పూఫ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం	రాజ్యలాభ
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం	కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్రే	మానసః	శ్రీలాభము
చి	జ్యే	అభి	పూభా	భ	ఆ	మ	పద్మం	ఐశ్వర్యము
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం	భోజనలాభము
వి	పూషా	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతః	ద్రవ్యనాశము
అనూ	ఉషా	శత	అశ్వి	మృ	ఆశ్రే	హ	మృత్యుః	హాని
జ్యే	అభి	పూభా	భ	ఆ	మ	చి	కాలః	కార్యహాని
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధః	కార్యసిద్ధి
పూషా	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం	శుభకార్యసిద్ధి
ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	అమృతం	స్త్రీసంతోషము
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం	భోజనహాని
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా	అశుభము
ధ	రే	రో	పు	ఉ	విశా	పూ	మాతంగః	స్వర్ణలాభము
శ	అశ్వి	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	రాక్షసః	క్లేశము
పూభా	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరః	దుర్వార్తాశ్రవణము
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరః	కార్యసిద్ధి
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానః	అతిశయలాభం

N.B .— ధ్వాంక్ష, వజ్ర, ముద్గర యోగములలో ప్రథమ ౫ ఘడియలున్నూ, పద్మ, లంబములలో ప్రథమ ౪ ఘడియలున్నూ, గద్దా యోగమందు ప్రథమ ౧ ఘడియయున్నూ, కాల, ముసలములందు ప్రథమ ౨ ఘడియలున్నూ, వదలిన శుభము. రాక్షస, మృత్యు, ఉత్పాతములను సంపూర్ణముగా వదలవలెను.

12	౩౦		సు॥ ప్రా॥సో॥ ౭-౪౮ అశ్వి ౧౭-౫౩ విష్కం ౨౧-౨౦ బ ౭-౪౮ దిన-౩౧ త్యా ౩-౪౫ ౯-౧౮ త్యా ౩-౪౮ శ్వేతవరాహకల్పః చాంద్రమానాబ్దాదిః నాక్షత్రమానాబ్దాదిః తైలాభ్యంగః నింబకుసుమభక్షణం ప్రపాదానం వసంతనవరాత్రారంభః ఋక్ప్రమాధ్యారంభః చంద్రోదయః దక్షిణశృంగః భో౦-౧౦చ౨౯
13	౧	౯	ద్వి॥మం౧-౫౯ భరణి ౫౩-౫౬ ప్రీతి ౫౩-౫౨ కౌ౧-౫౮ రా౧౦-౪౭ త్యా ౩-౪౩ అహః ౩౧-౦ అశ్వి౧ మేషరవిః ౧౩-౦ ఉదయాది ౩ ప్రా॥౨౩ప. విషువత్పుణ్యకాలః పక్షిణ్యనధ్యాయః సౌరమానాబ్దాదిః ఉత్తమమన్వాదిః మత్స్యజయంతీ మాసగౌరీవ్రతం అవమ కువే భో౦-౨సఘర్ చ౧
14	౨	౧౦	చ॥బు౪౯-౫౨ కృ౯-౪౩ ఆయు౬-౫౬ సౌ౫౨-౧౭ వ౨౨-౫౩ రా౧౫-౫౮ త్యా ౩-౪౪ ప్రదోషః భో౪-౧౭చ౨
15	౩	౧౧	పం॥గు౪౪-౫౪ రో౫-౩౯ శో౫౦-౫౫ బ౧౬-౫౮ దిన-౪౭ త్యా ౩-౪౫ కూర్మకల్పః శ్రీపంచమీ కే్రాం భో౪-౮చ౩
16	౪	౧౨	ష॥శు౩౮-౪౩ మృ౧-౫౪ ఆర్ద్రా ౫౬-౩౩ అతి౪౩-౫౨ కౌ౧౧-౨౪ ది౨౧-౪౧ త్యా ౩-౪౬ అహః ౩౧-౬ అశ్వి౨ రవిః ౩౭-౩౬ స్కందపూజా భో౪-౦చ౪ [భో౩-౫౧చ౫
17	౫	౧౩	స॥శ౩౪-౫పున౫౫-౫౦ సుకృ౩౭-౨౪౬ ౨౪ది౨౭-౧౨ త్యా ౩-౫౦ చక్రవర్తి తిరుమఘనాథతిర్ ప్రదోషః
18	౬	౧౪	ఆ॥ఆ౩౦-౧౨ పుష్య౫౪-౧౯ ధృ౩౧ ౩౪ భ౨-౮ ది౧౫-౨౦ త్యా ౩-౫౪ అశోకాష్టమీ రావే అనధ్యాయ భో౩-౪౩
19	౭	౧౫	సో॥౨౭-౧౮ ఆశ్లే౫౩-౩౩ శూ౨౬-౩౨ కౌ౨౭-౧౮ ది౨౫-౯ త్యా ౩-౫౮ శ్రీరామనవమీ కువే భో౩-౩౪చ౭
20	౮	౧౬	ద॥మం౨౫-౩౦ మ౫౪-౦గ౨౨-౨౭ గ౨౫-౩౦ ది౨౩-౪౭ త్యా౪-౨ అహః ౩౧-౧౪ అశ్వి౩ రవిః౨-౩౭ ధర్మరాజదశమీ వృషభాయనం౩౦-౪౩ భో౩-౨౬చ౮
21	౯	౧౭	ఏ॥బు౨౪-౫౪ పూఫ౫౫-౩౭ వృ౧౯-౧౦ భ౨౪-౫౪ ది౧౪-౩౨ త్యా౪-౭ సర్వేషామేకాదశీరవే భో౩-౧౭చ౯
22	౧౦	౧౮	ద్వా॥గు౨౫-౩౬ ఉఫ౫౮-౩౩ ధ్రు౧౬-౫౮ బా౨౫-౩౬ ది౧౪-౩౧ త్యా౪-౧౨ దమనకార్పణం ప్రదోషః భో౩-౯చ౧౦
23	౧౧	౧౯	త్ర॥శు౨౭-౩ హ౬౦-౯ వ్యా౧౫-౪౬ తై౨౭-౩ ది౨౧-౨ త్యా౪-౧౭ అహః ౩౧-౨౦ అశ్వి౪ రవిః ౨౮-౦ అనంగ౧౩ శైవ ౧౪ శవే శుక్రోదయః భో౩-౦చ౧౧ [స్త్రీణాం చంద్రదర్శనం భో౨-౫౨చ౧౨
24	౧౨	౨౦	చతు॥శ౩౦-౪౧ హ౨-౫౦ హ౧౫-౩౧ వ౩౦-౪౧ ది౨౪-౩౮ త్యా౪-౨౨ శవే అనధ్యయనత్రయం చంద్రోదయవ్రతం
25	౧౩	౨౧	౦॥ఆపూ౩౪-౫౪ చిత్ర-౧౫ వ౧౬-౨౧ భ౨-౪౭ ది౨౩-౩౯ రాచ్యుకమన్వాదిః అన్వాధానం శివసన్నిధిస్నానం భో౨-౪౩
26	౧౪	౨౨	కృ॥ప్ర॥సో ౩౯-౩౬ స్వా౧౪-౧౫ ౧౭ సి౧౨ బా౭-౧౫ ది౨౯-౪౬ త్యా౪-౨౬ అహః ౩౧ ౨౬ భర ౧ రవిః ౫౩-౫౬
27	౧౫	౨౩	ద్వి॥మం౪౪-౫౦ వి౨౦-౪౫ వ్య౧౮-౫౦ తై౧౨-౧౩ రాం-౨౨ త్యా౪-౨౬ భో౨-౨౬చ౧౫ [యోగః భో౨-౩౫చ౧౪
28	౧౬	౨౪	తృ॥బు౪౯-౫౪ అనూ౨౭-౧౬ వరి౨౦-౧౮ వ౧౭-౨౨ రా౧౧-౧౩ త్యా౪-౨౫ వేశుక్రాం భో౨-౧౮చ౧౬
29	౧౭	౨౫	చ॥గు౫౪-౩౦ జ్యే౩౩-౨౮ పరి౨౧-౩౯ బ౨౨-౧౨ త్యాజ్యాభావః రాక్రాం ప్రదోషః భో౨-౯చ౧౭
30	౧౮	౨౬	ప॥శు౫౮-౧౫ మూ౩౮-౫౬ శి౨౨-౨౭ కౌ౨౬-౨౨ రా౩-౦ త్యా౪-౨౨ అహః ౩౧-౩౪ భ ౨ రవిః ౨౦-౨౪ భో౨-౧చ౧౮
1	౧౯	౨౭	ష॥శ౬౦-౧౦ పూషా౩-౩౧ సి౨౨-౩౬ గ౨౯-౩ ది౪-౪౬ త్యా౪-౧౮ త్రిద్యుస్పృక్ భో౧-౫౨చ౧౯
2	౨౦	౨౮	ష॥ఆ౦-౪౯ ఉషా౪౬-౫౦ సా౨౧-౪౩ వ౦-౪౯ ది౪-౩౮ త్యా౪-౧౩ రా౨౫-౩౨ త్యా౪-౮ ప్రదోషః భో౧-౪౪-౨౦
3	౨౧	౨౯	స॥సో౨-౧౦ శ్రవ౫౪ శు౯-౫౫ బ౨-౧౦ శే౧-౧౮ రా౨౭-౨౨ త్యా౪-౩ అహః ౩౧-౪౦ భ ౩ రవిః ౪౬-౪౭ వాస్తు కర్తరీప్రారంభః శీతలాష్టమీ అనధ్యాయః భో౧-౩౫చ౨౧
4	౨౨	౩౦	ఆ॥మం౨-౧౦ ధని౪౯-౪ శు౧౭ కౌ౨-౧౦ శే౩-౫ పునస్త్యాజ్యాభావః భో౧-౨౭చ౨౨
5	౨౩	౩౧	న॥బు౧-౦ శతభిష౫౭-౫౩ బ్ర౧౩-౯ గ౧-౦ ది౭-౨౭ త్యా ౩-౫౯ అవమ భో౧-౧౮చ౨౩
6	౨౪	౧	ఏ॥గు౫౬-౨౮ పూభా౪౭-౫౭ ఐం౩౯-౪౭ బ౨౭ ది౫౨ త్యా ౩-౫౪ స్మార్తానాం౧౧ భో౧-౧౦చ౨౪
7	౨౫	౨	ద్వా॥శు౫౧-౯ ఉభా౪౫-౩౬ వై౩-౯ వి౫౩-౫౪ కౌ౨౩-౪౮ ది౧౧-౦ త్యా ౩-౫౧ అహః ౩౧-౪౮ భర రవిః౧౪-౨౦ మధ్వవైష్ణవానాం౧౧ శుక్రాం ప్రదోషః భో౧-౧చ౨౫
8	౨౬	౩	త్ర॥శ౪౫-౬ రేవ౨౯ ప్రీ౫౦-౯ గ౮-౩ ది౧౪-౩ త్యా ౩-౪౮ భో౦-౫౩చ౨౬ [భో౦-౪౪చ౨౭
9	౨౭	౪	చతు॥ఆ౪౦-౧౮ అశ్వి౩౮-౫౧ ఆయు౨-౫౧ భ౧౩-౭ ది౯-౮౭ త్యా ౩-౪౬ మాస శివరాత్రిః అనధ్యయనత్రయం
10	౨౮	౫	౦ అమా॥సో౩౪-౧౪ భ౩౪-౨సౌ౩౫-౩ చతు౭-౧౬ ది౧-౧౫ త్యా ౩-౪౪ అహః ౩౧-౫౪ కృ౧ రవిః ౧౫-౫౮ మృదా రశిలాకర్మాణివర్జనీయాని అన్వాధానపిండపితృయజ్ఞః అమా సోమవార వ్రతం భో౦-౩౬చ౨౮

కుజచారః		శుక్రచారః				
కు౫గు-కుజవక్రారంభః	౧౦మం-కృ౧బుధః౭౪-౯	శు౧సో-పశ్చాద్దస్తమితశుక్ర	బా౫బు-శేవక్రీశుక్ర౨-౪౦	ర శ	బు శు	కే
బ౭సో-అనూ౨వ-శు౨౧-౨	౧౫ఆ-కృత్తికృషేబు౭-౪౨	౪బు-అశ్విఏవక్రీ శు౧౮-౦	౧౨శు శుక్రవక్రత్యాగః		శు౨మం-మేష	
బుధచారః	౭౬-బుధక్రారంభః	౯సో-అశ్వి౧క్రీశు౩౯-౪౦	శనిచారః		శు౧౫ఆ-వృషబు	
శు౯మం-భ౨బుధః౧౦-౫౮	౮మం-పశ్చాదస్తం బుధః	౧౩శు-ప్రాగుదితశుక్రః	శు౧౫ఆ-ఉభా౨శని౫౧-౫	గు	శు౧౫ఆ-మీనశే	
౫గు-భ౩బుధః౩౮-౫౨	౧౧గు-కృ౧మేషేబు౨౯	౧౮ఆ-శేరమీనేశుక్ర౨౮-౪	రాహుకేతుచారా నష్టః		శుక్రః	
౭శ-భరబుధః౯-౩౪	గురుచారః				రా హు	
	శ౧౨గు-ఉషా౩గురు౫-౫౦					

1937 సం॥ మే నెల — వృషభమాసం — ౧౩౪౬ సం॥ నెల

11	౨౯	౬	శు॥ప్ర॥మం౨౭-౧౧కృ౩౦-౪౦ శో౨౬-౨౯కిం౧-౧౩ దిన-౪౬ త్యా౩-౪౩ ప్రతిపత్తిథిః వైశాఖస్నానారంభః చంద్రోదయః సమశృంగః రక్రాం భో౦-౨౬చ౨౯
12	౩౦	౭	ద్వి॥బు౨౨-౭రో౨౬-౩౨ అతి౧౯-౫౮కౌ౨౨-౭ది౭-౫౫త్యా౩-౪౩రా౩-౪౦త్యా౩-౪౫ తిథిద్వయం పరశురామ జయంతీ శ్రీవిద్యారణ్యస్వామ్యారాధనం కేక్రాం భో౦-౧౯౪బ్యులవల్ చ౧
13	౩౧	౮	తృ॥గు౧౬ ౧౮మృ౨౨-౪౩సు౧౨-౩౧౧౧౬-౧౮రా౧౦-౩౨త్యా౩-౪౭చతుర్థీతిథిః త్రేతాయుగాదిః పద్మ కల్పః అక్షయతృతీయా ప్రదోషః కరకప్రదానం సౌభాగ్యసంపద్గౌరీవ్రతం భో౦-౧౦౧౨
14	౧	౯	చ॥శు౧౦-౫౫ఆర్ద్ర౧౯-౨౨ధృ౫-౨౫౫౩-౧౪భ౧౦-౫౫౧౫-౫౮త్యా౩-౪౯అహః౩౨-౨౪కృ౨ వృషభరవిః ౯-౪౧షడశీతి ప్రవేశపర్యంతం విష్ణుపదపుణ్యకాల ద్వాపరయుగాదిః శ్రీజగద్గురుశంకరజయంతీ భో౦-౧
15	౨	౧౦	ప॥శ౬-౮పున౧౬-౩౭గం౫౨-౪౩బా౬-౮౩-౬త్యా౩-౫౨ భో౪-౫౪రామానుజ రామానుజ ప్రదోష భో౪-౪౪చ౫
16	౩	౧౧	స॥ఆ౨-౮పుష్య౫౬-౪౪పుష్య౪౭-౩౩తై౨-౮రా౧౪-౬త్యా౩-౫౬గంగోత్పత్తిః భానుసప్తమీ అవ
17	౪	౧౨	అ॥సో౫౬-౫౯శ్రే౧౩-౪౮ధ్రువ౩-౧౨భ౨౭-౫౫రా౧౧-౪౬త్యా౪-౧అహః౩౨-౨కృ౩రవిః ౩౮-౧౧వే అః
18	౫	౧౩	న॥మం౫౬-౪మ౧౪-౦త్యా౩౯-౫౨బా౬-౩౨రా౨-౨౧త్యా౪-౬చండికావ్రత భో౪-౨౫౭ధ్యాయభో౪-౩౫
19	౬	౧౪	ద॥బు౫౬-౪౬పూఫ౧౫-౨౫వృ౩౭-౩౪తై౬-౨౫రా౨-౫త్యా౪-౧౧భో౪-౧౬చ౯ ధ్యాయం భో౪-౬చ౯
20	౭	౧౫	ఏ॥గు౫౮-౪౦ఉఫ౧౮-౬వ౩౬-౧౧వ౨౭-౪౩రా౮-౧౭స్మార్తానాం గురువారైకాదశీ మంజనైకాదశీ ఉపవాస
21	౮	౧౬	ద్వా॥శు౬౦ ౧౦హ౨౧-౫౯౩౫-౫౨బ౩౦-౧౭రా౧౧-౨౯త్యా౪-౨౦అహః౩౨-౧౪కృ౪రవిః ౬-౩౦మధ్వవైష్ణ వైకాదాశీ పరశురామద్వాదశీ త్రిస్పృక్ శ్రీ రామానుజనారాయణం ౩౦-౨౦ భో౩-౫౭చ౧౦
22	౯	౧౭	ద్వా॥శ౧-౫౪చి౨౬-౫౫వ్య౩౬-౧౩బా౧-౫౪రా౧౦-౧త్యా౪-౨ ప్రదోషః భో౩-౪౩చ౧
23	౧౦	౧౮	త్ర॥ఆ౫-౫౬స్వా౩౨-౪౬వ౩౨-౨౦తై౫-౫౬రా౧౫-౫౯త్యా౪-౨౫నృసింహజయంతీ అళిహాసింగర్ తిర్ అన ధ్యయన చతుష్టయం భో౩-౩౭చ౧౨ [తిథిః కూర్మజయంతీ భో ౩-౨౮చ౧౩
24	౧౧	౧౯	చతు॥సో౧౦-౩౮వి౩౯-౬పరి౩౮-౫౩౪౧౦-౩౮రా౧౭-౫౬త్యా౪-౨౬అహః ౩౨-౧౬రో౧౪రవిః ౩౫-౧౮పూర్ణిమా
25	౧౨	౨౦	○ పూ॥మం౧౫-౪౩అనూ౫౫-౪౦-౩౪౧౫-౪౩త్యాజ్యాభావః ప్రతిపత్తిథిః సింహస్నానం మండలపూర్ణిమా దధ్యన్నఛత్రపాదుకాది దానాని సంపద్గౌరీవ్రతం భో ౩ ౧౮చ౧౪
26	౧౩	౨౧	కృ॥ప్ర॥బు౨౦-౩౯జ్యే౫౨-౬౪౨-౫కౌ౨౦-౩౯ది౧-౧౨త్యాజ్య-౨౫తూన్యతిథిః రాక్రాం భో౩-౯చ౧౫
27	౧౪	౨౨	ద్వి॥గు౨౫-౯మూ౫౭-౫౦సా౪౩-౩౭౨౫-౯రా౨౧-౯త్యా౪-౨౩ద్వితీయాతిథిః భో౨ ౫౯చ౧౬
28	౧౫	౨౩	తృ॥శు౨౮-౪౮పూషా౬౦-౧౦శు౪౩-౯భ౨౮-౪౮ది౨౩-౪౪త్యా౪-౧౯అహః ౩౨ ౧౮ రో ౨రవిః ౪-౫౪ వాస్తు
29	౧౬	౨౪	చ॥శ౩౧-౩౭పూషా౨-౩౬శు౩-౦బం-౧౩ది౩-౪౩భో౨-౪౦చ౧౮ [కర్తరీత్యాగః ప్రదోషః భో౨-౫౦చ౧౭
30	౧౭	౨౫	ప॥ఆ౩౨-౪౫ఉషా౫-౫౧బ౪౧ ౧౬కౌ౨-౧౧ది౧౬-౨౧త్యా౪-౯ భో౨-౩౧చ౧౯
31	౧౮	౨౬	ష॥సో౩౨-౫౦శ్ర౧౯-౩౪౩౧౪౨-౪౬ది౧౮-౩౦త్యా౪-౪అహః౩౨-౨౦రో౩రవిః ౩౩-౫౪ భో౨-౨౧చ౨౦
1	౧౯	౨౭	స॥మం౩౧-౪౦ధని౨౬-౩౫-౧౧భ౨-౧౫౭౨-౨౬త్యా౪-౦తువే భో౨-౧౨చ౨౧
2	౨౦	౨౮	అ॥బు౨౯-౧౬శత౯-౯౩౦-౪౨బా౦-౨౮ ది౨౫-౦త్యా౩-౫౬బుధాష్టమీ అనధ్యాయః భో౨-౨చ౨౨
3	౨౧	౨౯	న॥గు౨౫-౫౨పూభా౮-౯౨౫-౨౨౫-౫౨౩౧-౯త్యా౩-౫౨నవమీతిథిః భో౧-౫౩చ౨౩
4	౨౨	౩౦	ద॥శు౨౧ ౩౨ఉభా౬-౨ఆయు౯-౧౮భ౨౧-౩౨రా౨-౮త్యా౩-౪౮అహః ౩౨-౨౪రో౪రవిః ౪-౧౨ తిథిద్వయం హనుమజ్జయంతీ శక్రాం భో౧-౪౩చ౨౪ [భో౧-౩౪చ౨౫
5	౨౩	౩౧	ఏ॥శ౧౬-౨౭రే౩-౬అశ్వి౫౬-౩౬సౌ౧౨-౩౭బా౧౬-౨౭రా౧౭-౫౬త్యా౩-౪౬ ద్వాదశీతిథిః సర్వేషామేకాదశీ
6	౨౪	౧	ద్వా॥ఆ ౧౦-౫౨భ౫౫-౪౧శో౫౯-అతి౫౨-౩౬తై౧౦-౫౨ది౨౨-౬త్యా౩-౪౪త్రయోదశీతిథిః భో౧-౨౪చ౨౬
7	౨౫	౨	త్ర॥సో౪-౫౦భ౫౫-౪౧కృ౫౧-౩౧సు౫౦-౨౬వ౪-౫౦ది౨౩-౩౬త్యా౩-౪౩అహః ౩౨-౨౬మృగ౧రవిః ౩౪-౧౨మాస శివరాత్రిః అవమ తువే అనధ్యయన౩ భో౧-౧౫చ౨౭ [సావిత్రీవ్రతం కేక్రాం భో౧-౫చ౨౮
8	౨౬	౩	● అమా॥మం౫౨-౩౬రో౪౭-౧౭ధృ౪౨-౪౫చ౫౨-౪౩ది౨౯-౪౧త్యా౩-౪౩అన్వాధానం పిండపితృయజ్ఞం వట

1937 సం॥ జూన్ నెల — మిథున నెల

కుజచారః	౧౧గు-ప్రాగుదయంబుధః	బ౧౩సో-శు౨వక్రీ౧౩౫-౦	శనిచారః	శు శ / ర బు / కే
కు౫శఅనూ౧ వ కు౫౮-౫౩	౧౭సో-బుధవక్రత్యాగః			— / పు౭కు-వృ॥ రవి
బ౧బు-విశాఖవకుజః౨౧-౪	బ౪శ-భర౭బుధః బు ౩౧-౦	శుక్రచారః	బ౭మం-ఉభా౩శని౧౭-౪	బ౧౨ఆ-కు॥ కు
౧౨ఆ-విశా౩వ కు౩౯-౨౭	౧౦శు కృ౧బుధః౩౪-౫	పు౪కు-రేవ బుధ౨౪-౪౩	రాహుకేతుచారౌ	— / బ౯౦మ-వృ బు
	౩౦మ-కృ౨వృ బు ౮-౨౧	౧౩ఆ అశ్వి౧బుధ౩౭-౪౦	కు౩గు-జ్యే౨రాహుః	గు / కు౧౩ఆ-మే కు
బుధచారః	గురుచారః	బ౪శ-అశ్వి౨శుక్రః౫౧-౦	రోధకేతుః౧౧-౪౦	—
శు౨బు-భర౭వ బుధ౨౬ ౨౦		౯గు-అశ్వి౩శుక్రః౫౮-౨౭		కు రా
౯మం-భ౩వక్రీబుధః౫౯-౫౨	శు౬ఆ-గురువక్రారంభః	౩౦మం-అశ్వ౪శుక్ర౩౧-౭		

స్వస్తిశ్రీ ఈశ్వరసంవత్సర జ్యేష్ఠమాసః శాలివాహనశకః ౧౮౫౯ కల్యాది ౫౦౩౮ హూణ 1937 ఫాస్లీ ౧౩౪౬

9	౨౭	౪	శు॥ ప్ర బు౪౬-౩౭ మృగ ౩-౨౧ శూ ౩౫-౧౮ కిం ౧౧-౩-౦-౨౧ త్యా ... యోగః క్రాం భో ౦-౫౬ చ ౨౯
10	౨౮	౫	ద్వి॥ గు౪౧-౪ ఆర్ద్రా ౩౯-౫౧ గం ౨౮-౧౪ బా ౧౩-౪౮ ౩-౮ త్యా ౩-౪౬ చంద్రోదయః ఉత్తరశృంగః భో ౦-౪౬ చ ౩౦
11	౨౯	౬	తృ॥ శు ౩౬-౧౪ పున ౩౬-౫౬ వృ ౨౧-౩౦ తై ౮-౩౯ ౨౮-౨౧ త్యా ౩-౪౮ రా ౨౩-౪౬ త్యా ౩-౫౧ అహః ౩౨-౩౦ మృగ
			రవిః ౫-౧౪ సోపపదం రంభావ్రతం ప్రదోషః భో ౦-౩౬ బ్యూ... ౧
12	౩౦	౭	చ॥ శ ౩౨-౬ పుష్య ౩౪-౫౦ ధ్రు ౧౫-౨౮ వ ౪-౧౦ శేం-౬ పునస్త్యాజ్యాభావః ఉమాబ్రహ్మచారి వ్రతే భో౦ ౨౬ చ ౨
13	౩౧	౮	స॥ ఆ ౨౮-౫౯ ఆశ్లే ౩౩-౩౯ వ్యా ౧౦-౮ బ ౦-౩౨ ౬ ౧౩ త్యా ౩-౫౬ భో ౦-౧౬ చ ౩
14	౧	౯	మ॥ సో ౨౭-౦ మ ౩౩-౩౫ హ ౫-౫ తై ౨౭-౦ ౭ ౩-౩౯ త్యా ౪-౦ ౨౧-౯ త్యా ౪-౫ అహః ౩౨-౩౨ మిథున సంక్రమ
			ణం ౩౫-౦ ఉదయాది ౯ ప్రమదశీతి పుణ్యకాలః అరణ్యగౌరీవ్రతం ప్రదోషః భో ౦-౬ చ ౪
15	౨	౧౦	మ॥ మం ౨౬ ౧౨ పూ ఫ ౩౪ రం వ ౨-౪ ౫ ౭-౯ ౨౬-౧౨ ౨౦-౫౭ త్యా ౪-౦ ఉభయాసన్ధ్యాయ భో ౫-౨౪ చ ౫
16	౩	౧౧	అ॥ బు ౨౬-౩౯ ఉ ఫ ౩౭-౭ శ్య ౫౭-౪౭ బ ౨౬-౩౯ రా ౨-౬౫ త్యా ౪-౧౪ బ ధాష్టమీ భో ౫ ౧౪౬
17	౪	౧౨	న॥ గు ౨౭-౧౦ హ ౪౦-౩౮ వరీ ౫౭ కౌ ౨౭-౧౦ శేషః ౩-౩౪ పునస్త్యాజ్యాభావః శవే భో ౫-౩౭ [భో ౪-౫౩ చ ౮
18	౫	౧౩	ద॥ శు ౩౧-౭ చిత ౫-౨౩ పరి ౫౭-౩౬ ౩౧-౭ త్యా ౪-౧౯ అహః ౩౨-౩౩ మృగశిర ౬-౧ దశపాప హరదశమీ
19	౬	౧౪	ఏ॥ శ ౩౫-౦ స్వా ౫౧-౩౮ శివ ౪౦ ౩-౩౬౦ ౪ ౨ త్యా ౨౩ సర్వేషాం నిర్జలైకాదశీ భో ౪-౪౨౯ [భో ౪-౩౨ చ ౧౦
20	౭	౧౫	ద్వా॥ ఆ ౩౯-౩౫ వి ౫౭ ౧౮ సి ౬౦ ౧౦ బ ౭ ౭ ౬-౩౦ త్యా ౪-౨౫ రామలక్ష్మణద్వాదశీ శుక్రాం ప్రదోషః
21	౮	౧౬	త్ర॥ సో ౪౪-౩౮ అనూ ౬౦ ౧౦ సిం ౧౫ కౌ ౧౨-౬ ౨-౨౩ త్యా ౪-౨౬ అహః ౩౨-౩౪ ఆర్ద్రా ౧౪ రవిః ౩౬-౩౦ కటకా
			యనం ౫౧-౩౦ భో ౪-౨౧ చ ౧౧
22	౯	౧౭	చతు॥ మం ౪౯-౩౭ అనూ ౪ సా ౧ ౫౮ ౧౭ ౯ ౨౯-౩ త్యా ౪-౨౫ అనధ్యయనత్రయం భో ౪-౧౧ చ ౧౨
23	౧౦	౧౮	○ పూ॥ బు ౫౪-౧౪ జ్యేష్ఠ ౧౦-౨౨ శుభ ౩-౩౪ భ ౨౧-౫౫ త్యాజ్యాభావః అన్వాధానం వృషభపూజ సావిత్రీవ్రతం
			భాచ్యకమన్వాదిః రాక్రాం భో ౪-౦ చ ౧౩ [భో ౩-౫౦ చ ౧౪
24	౧౧	౧౯	కృ॥ ప్ర గు ౫౭-౫౫ మూ ౧౬-౧౦ శుక్ర ౪౧ బా ౨౬-౪౩ ౧౧-౪౭ త్యా ౪-౨౩ రా ౯-౪ ౨ త్యా ౪-౨౦ యోగః
25	౧౨	౨౦	ద్వి॥ శు ౬౦-౧౨ పూషా ౨౧-౬ బ్ర ౫-౧౪ తై ౨౯-౧౦ రా ౯-౫౫ త్యా ౪-౧౫ త్రిద్యుస్పృక్ రవే భో ౩-౩౯ చ ౧౫
26	౧౩	౨౧	ద్వి॥ శం-౨౪ ఉషా ౨౪-౫౭ ఐ ౪-౪౮ గం-౨౪ రా ౨-౫౬ త్యా ౪-౧౧ భో ౩-౨౯ చ ౧౬
27	౧౪	౨౨	తృ॥ ఆ ౧-౪౭ శ్ర ౨౭-౩౬ వై ౩-౨౮ భ ౧-౪౭ రా ౫-౨౨ త్యా ౪-౬ ప్రదోషః భో ౩-౧౮ చ ౧౭ [రవే భో ౩-౮ చ ౧౮
28	౧౫	౨౩	వ॥ సో ౧-౫౬ ధ ౨౮-౫౮ వి ౧-౧౧ ప్రీ ౫౬-౫౫ బా ౧-౫౬ రా ౧౪-౩౩ త్యా ౪-౧ అహః ౩౨ ౩౨ ఆర్ద్రా ౩ రవిః ౩౮-౨౦
29	౧౬	౨౪	ష॥ మం-౪౯ వి శ్యా ౫౭ ౫౮ శ్లే ౯-౯ ఆయు ౫౩-౪౩ తై ౦-౪౯ ౧౨-౨౫ త్యా ౩-౫౬ అకమ భో ౨-౫౭ చ ౧౯
30	౧౭	౨౫	స॥ బు ౫౫-౨౨ పూ భా ౨౮-౧౦ సౌర ౮-౩౧ ధ ౨౭-౫౮ రా ౧౮-౫౪ త్యా ౩-౫౨ భో ౨-౪౭ చ ౨౦
1	౧౮	౨౬	అ॥ గు ౫౧-౨౬ ఉ భా ౨౬-౧౬ శో ౪౨-౩౪ బా ౨౩-౧౨ రా ౨౨-౨౫ త్యా ౩-౪౯ త్రిలోచన గౌరీవ్రతం శుక్రాం అన
			ధ్యాయః భో ౨-౩౬ చ ౨౧ [౨౬-౧౪ భో ౨-౨౬ చ ౨౨
2	౧౯	౨౭	న॥ శు ౪౫-౫౩ రే ౨౩-౨౯ అతి ౩౫-౫౫ తై ౧౮-౨౭ త్యాజ్యాభావః అహః ౩౨-౩౨ ఆర్ద్రా ౪ రవిః ౯-౩౬ అగస్త్యాస్తమయః
3	౨౦	౨౮	ద॥ శ ౪౦-౨౨ అశ్వి ౨౦-౨౧ సు ౨౮-౫౦ వ ౧౨-౫౫ ౧౦-౩౪ త్యా ౩-౪౬ ౧౦-౩ త్యా ౩-౪౫ భో ౨-౧౫ చ ౨౩
4	౨౧	౨౯	ఏ॥ ఆ ౩౪-౧౧ భ ౧౬-౧౪ ధృ ౨౧-౯ బ ౭-౬ రా ౧౧-౪ ౩ త్యా ౩-౪౪ సర్వేషామేకాదశీ భో ౨-౫ చ ౨౪
5	౨౨	౩౦	ద్వా॥ సో ౨౮-౦ కృ ౧౨-౬ శూ ౧౩-౫౨ కౌ ౧-౫౮ రా ౧౬-౫౨ త్యా ౩-౪౩ అహః ౩౨-౩౦ పునర్వసుః ౪౦-౪౦ ద్వాదశీతిథిః
			ప్రదోషః భో ౧-౫౫ చ ౨౫ [అనధ్యయన చతుష్టయం భో ౧-౪౪ చ ౨౬
6	౨౩	౩౧	త్ర॥ మం ౨౧-౫౦ రోహి ౭-౫౫ గం ౬-౧౪ వ్య ౫౨ ౨౧-౫౦ ౨౧-౦ త్యా ౩-౪౪ తిథిద్వయం మాసశివరాత్రిః కేక్రాం
7	౨౪	౧	చతు॥ బు ౧౫-౫౩ మృ ౩-౫౫ ధ్రు ౫౧ ౨౮ శ ౧౫-౫౩ ౨-౩౦ త్యా ౩-౪౫ దర్శతిథిః అన్వాధానం వాజసనేయినాం
			పిండపితృయజ్ఞః భో ౧-౩౪ చ ౨౭
8	౨౫	౨	● అమా॥ గు ౧౦-౨౧ ఆర్ద్రా ౧౦-౧౭ పున ౫౬-౪౮ వ్యా ౪౪ ౫౫ నా ౧౦-౨౧ ౨౮-౪౧ త్యా ౩-౪౭ వాజసనేయినాం
			యాగః ఆపస్తంబాశ్వలాయనానాం యాగః పిండపితృయజ్ఞంచ రక్రాం భో ౧-౨౩ చ ౨౮

1937 జూన్ నెల · ఈశ్వర జ్యేష్ఠ · ౧౩౪౬ ఫస్లీ · 1937 జూలై నెల

కుజచారః	౧౪ మం-రో ౪ బు ౨౩-౪౨	౧౨ సో-ఆ ౪ బు ౩౯-౫౨	౧౨ ఆ-భ ౩ శు ౭ ౨౮-౩౫	శ	గు	బు ర కే
బరసో-కుజవక్రత్యాగః	౫౧ గు-మృ ౧ బు ౧౫-౧౪	౧౪ బు-పున ౧ బు ౧౨-౦	౫ ౧ గు-భ ౪ శు ౭ ౭-౭			
బుధచారః	౨౪-మృ ౨ బు ౨-౩౦	౩౦ గు-పున ౨ బు ౪౩-౫౫	౩ ఆ-కృ ౧ శు ౭ ౩౮-౪౨		౬ సో-మిథునే	
	ప్రాగస్తమితః	గురుచారో నాస్తి	౮ గు-కృ ౨ వృషే ౩-౪౯		రవిః	
౬ శు-కృ ౩ బు ౧౯-౨౦	౨౩ ఆ-మృ ౩ మి బు ౪౨-౪౨		౧౧ ఆ-కృ ౩ శు ౭ ౨౭-౦		౨౩ ఆ-మిథున బు	
౬ సో-కృ ౪ బు ౧౨-౧౫	౫ శం-మృ ౪ బు ౨౨-౫౪	శుక్రచారః	౧౪ బు-కృ ౪ శు ౭ ౪౩-౩	గు	౨౮ గు-కృ॥ శు	
౮ బు-రో ౧ బు ౩౧-౫౭	౭ బు-ఆ ౧ బు ౫౯-౪౮		శనిచారో నాస్తి			
౧౦ శు-రో ౨ బు ౩౨-౧౬	౯ శ-ఆ ౨ బు ౩౩-౧౮	శు ౪ శ-భ ౧ శు ౭ ౪౩-౧౯	రాహుకేతుచారో నాస్తి		శు రా	
౧౨ ఆ-రో ౩ బు ౩౧-౩౨	౧౧ ఆ-ఆ ౩ బు ౬-౪౬	౮ బు-భ ౨ శు ౭ ౪౧ ౨౨				

స్వస్తిశ్రీ ఈశ్వరసంవత్సర ఆషాఢమాసః శాలివాహనశకః ౧౮౫౯ కల్యాది ౫౦౩౮ హూణ 1937 ఫార్సీ ౧౩౪౭

9	౨౬		3	శు॥ప్ర॥శు ౫-౨౨ పుష్య౫౪-౪౩ హర్ష ౩౮-౩౦ బవ౫-౨౨ దిన౧౬-౧౮ త్యా౩-౫౦ అహః ౩౨-౨౬ పునర్వసురవిః ౧౧-౪౭ చం ద్రోదయః ఉత్తరశృంగః రావే భో౧-౧౩ చ౨౯
10	౨౭		౪	ద్వి॥శ౧-౧౧ ఏప్యా౫౬-౩౪ ఆశ్రే౫౩-౯వ౩౩-౩కౌ౧-౧౧ది౨౫-౫౪ త్యా౩-౫౪ అవమ భో౧-౩ జమాదిలవల్ చ౧
11	౨౮		౫	చ॥ఆ౫౫-౩౫ మ౫౨-౫౭ శి౨౮-౨౫వ౨౬-౪౦ది౨౩-౮ త్యా౩-౫౮ ప్రదోషః భో౦-౫౨ చ౨ [భో౦-౪౩ చ౩
12	౨౯		౬	ప॥సో౫౩-౨౩ పూ౯౫౩-౪౪ వ్య౨౪-౪౦ బ౨౪-౯ది౧౩-౧౩ త్యా౪-౩ అహః ౩౨-౨ పున౩ రవిః ౪౨-౨౬
13	౩౦		౭	ష॥మం౫౪-౫౪ ఉ ఫ౫౫-౪౬ వరి౨౧-౫౮ కౌ౨౪-౬౭౧౨-౨౦ త్యా౪-౯ స్కందషష్ఠీ భో౦-౩౩ చ౪ [చ౨౫
14	౩౧		౮	స॥బు౫౬-౨౮ హ౫౯-౪ప౨౦-౧౪గ౨౫-౪౧౭౧౭-౫౬ త్యా౪-౧౩ శవేఅహః ౩౨-౨౧ షడశీతిముఖః౦-౧౫ భో౦-౨౩
15	౩౨		౯	అ॥గు౫౯-౧౪ చి౬౦-౧౦ శి౯-౩౦ భ౨౭-౫౧౭౨౦-౩౬ త్యా౪-౧౮ అనధ్యాయః భో౦-౧౨ చ౬
16	౧		౧౦	న॥శు౬౦ ౧౦ చి౩-౪౧౪౯-౩౮ బా౩౧-౧౭ ది౯-౦ త్యా౪-౨౨ అహః ౩౨-౨౦ పునర్కట౯ రవిః ౧౩-౨౫ ఐంద్ర నవమీ ఉదయాది దక్షిణాయన పుణ్యకాలః త్రిస్పృక్ భో౦-౨చ౭
17	౨		౧౧	న॥శ౩-౨౦ స్వా౯-౧౮ సా౨౦-౩౩ కౌ౩-౨౦ ది౨౪-౪౪ త్యా౪-౨౫ చాక్షుషమన్వాదిః సోపపదం భో౫-౨౨ చ౮
18	౩		౧౨	ద॥ఆ౭-౫౩ వి౧౫-౯౪౨౧-౫౭ క౭-౫౩ ది౨౬-౩౪ త్యా౪-౨౬ శాకవ్రతారంభః కుక్రాం భో౫-౧౧౯
19	౪		౧౩	ఏ॥సో౧౨-౫౧ అనూ౨౧-౫౯ శుక్ల ౨౩-౩౯ గ౧౨-౫౧ రా౫-౧౪ త్యా౪-౨౬ అహః ౩౨-౧౬ పుష్య౧ రవిః ౪౪-౧౫ ద్వాదశీతిథిః సర్వేషాంశయనైకాదశీ భో౫-౧చ౧౦ [ప్రదోషః భో౪-౫౦చ౧౧
20	౫		౧౪	ద్వా॥మం౧౭-౫౦ జ్యే౨౮-౨౮ బ్ర౨౫-౧౪ బా౧౭-౫౦ త్యాజ్యాభావః త్రయోదశీతిథిః వాసుదేవద్వాదశీరవేరాక్రాం
21	౬		౧౫	త్రి॥బు౨౨-౨౨ మూ౩౪-౨౮ వి౨౬-౨౮ తై౨౨-౨౨ ది౩౦-౪ త్యా౪-౨౪ శూన్యతిథిః అనధ్యయన చతుష్టయం
22	౭		౧౬	చతు॥గు౨౬-౮ పూషా౩౯-౪౦ వై౨౭-౧౫౭౬-౮ ది౮-౩౩ త్యా౪-౨౧ చతుర్దశీతిథి భో౪-౨౯ చ౧౩ [భో౪-౪౦చ౧౨
23	౮		౧౭	○ పూ॥శు౨౮-౫౧ ఉషా౪౩-౪౯ విష్క౨౬-౫౩ బ౨౮-౫౧ ది౧-౩ త్యా౪-౧౭ రా౨౨-౫ త్యా౪-౧౨ అహః ౩౨ ౧౪ పుష్య౨ రవిః ౧౪-౫౧ అన్వాధానం సింధుస్నానం పవిత్రారోపణం కోకిలావ్రతం వ్యాసపూజా శివశయన వ్రతం, సింహాయనం౧౯-౫ అగస్త్యోదయః ౨౬-౧౪ భో౪-౧౯ చ౧౪
24	౯		౧౮	కృ॥శ ప్ర ౩౦-౨౨ శ్ర౪౬-౪౪ ప్రీ౨౫-౪౩ కౌ౩౦-౨౨ రా౨౪-౪౯ త్యా౪-౭ యోగః భో౪-౮చ౧౫ [౧౬
25	౧౦		౧౯	ద్వి॥ఆ౩౦-౫౧ శ౪౯-౨౩ ఆయు౨౩-౩౧ తై౦-౩౬ శేషః౧-౮ పునస్త్యాజ్యాభావః అశూన్యశయనవ్రతం భో౩-౫౮ చ
26	౧౧		౨౦	తృ॥సో౨౯-౩౪ శత౪౮-౪౮ సౌ౨౦-౨౩ వం౧౩ భ౨౯-౩౬ ది౬-౩౧ త్యా౪-౨ అః ౩౨-౮ పుష్య౩ రవి ౪౫-౪ ప్రదోషః
27	౧౨		౨౧	చ॥మం౨౭-౨౧ పూభా౪౮-౪౭ శో౧౬-౧౭ బా౨౭-౨౧ ది౪-౩౬ త్యా౩-౫౭ చతుర్థీ తిథిః భో౩-౩౭ చ౧౮ [భో౩-౪౭
28	౧౩		౨౨	ప॥బు౨౪-౨౬ ఉభా౪౬-౨౦ అతి౧౧-౭ తై౨౪-౨౧ ది౧౧-౨౨ త్యా౩-౫౩ తిథిద్వయం భో౩-౨౬ చ౧౯ [చ౨౦
29	౧౪		౨౩	ష॥గు౧౯-౫౦ రే౪౩-౪౩ సుక౫-౨౫ ధృ౫౩-౪౪ వ౧౯-౫౦ ది౧౫-౨ త్యా౩-౪౯ షష్ఠీ సప్తమీతిథిః ప్రదోషః భో౩-౧౬
30	౧౫		౨౪	స॥శు౧౪-౫౧ అశ్వి౪౦-౨౫ శూ౫౨-౧౩ బ౧౪-౫౧ ది౩౦-౫౬ త్యా౩-౪౭ అహః ౩౨-౨ పుష్య౪ రవిః ౧౫-౧౦ అష్టమీ తిథిః రుద్రసావర్ణికమన్వాదిః ఉభయానధ్యాయః భో౩-౫చ౨౧
31	౧౬		౨౫	అ॥శ౯-౧౮ భ౩౬-౩౫ గం౪౪-౩౯ కౌ౯-౧౮ ది౨-౫౨ త్యా౩-౪౫ మ.వే భో౨-౫౫చ౨౨
1	౧౭		౨౬	న॥ఆ౩-౨౦ ఏప్యా౫౩-౫౨ కృ౩౨-౨౭ వృ౩౬-౫౮ గ౩-౨౦ ది౪-౩౧ త్యా౩-౪౩ అవమ భో౨-౪౪చ౨౩
2	౧౮		౨౭	ఏ॥సో౫౦-౫౭ రో౨౮-౧౪ ధ్రు౨౯-౧౭ బ౨౪-౫౯ ది౩౯ త్యా౩-౪౩ రా౯-౨౧ త్యా౩-౪౪ అహః ౩౧-౫౬ ఆశ్లే౧ రవిః ౪౪-౫౭ సామ్రాజ్ఞానాం౧౧కేక్రాం భో౨-౩౪చ౨౪ [చ౨౫
3	౧౯		౨౮	ద్వా॥మం౪౪-౫౭ మృ౨౪-౯వ్యా౨౧-౪౨కౌ౧౭-౫౭ రా౧౧-౫౭ త్యా౩-౪౫ మధ్వవైష్ణవైకాదశీ ప్రదోషః భో౨-౨౩
4	౨౦		౨౯	త్రి॥బు౩౯-౨౫ ఆర్ద్రా౨౦-౨౫ హ౧౪-౨౫ గ౨-౧౧ రా౧౬-౫౬ త్యా౩-౪౭ భో౨-౧౩చ౨౬ [యన౩ భో౨-౨
5	౨౧		౩౦	చ॥గు౩౪-౨౭ పున౧౭-౧౧వ౭-౯భ౬-౫౬ రా౪-౩౧ త్యా౩-౫౦ మాస శివరాత్రిః వాజసనేయీ అమావాస్య అనధ్య
6	౨౨		౩౧	● అమా॥శు౩౦-౧౫ పుష్య౧౪-౪౦ సి౧-౭ వ్యా౫౪-౧౦ చతు౨-౨౧ రా౧౪-౧౪ త్యా౩-౫౪ అహః ౩౧-౪౮ ఆశ్లే౨ రవిః ౧౪-౨౩ అన్వాధానం పిండపితృయజ్ఞ పిఠోరావ్రతం పోలావ్రతం భో౧-౫౨ చ౨౮

Margin labels (vertical): 1937 సం॥ జూలై; కర్కాటకమాసము అధికాలు (?); ౧౩౪౬ సం॥ ఆషాఢ ఫసలీ; ఆగష్టు; శ్రావణ.

కుజచారః	౧౨మం-ఆశ్లేగబు౭-౧౬	గురుచారః	౬గు-మృ౩మిథునే		
శు౧౦ఆ.విశవృశ్చిశు౧౦-౭	౧౩బు-ఆశ్లే౨బు౫౭-౨౧	శు౪ఆ-ఉషా౧వక్రీ ధనుషి	శు౪౩-౪౮		
బ౬గు-అనూ౧శు౨౪-౩	పశ్చాదుదితః	గురుః౧౭-౪	౯ఆ-మృ౪శు౪౩-౭		
బుధచారః	౧౫శుఆశ్లే౩బు౪౮-౦	శుక్రచారః	౧౩బు-ఆర్ద్రా౧శు౪౧-౨౦		
శు౨శ-పున౩బు౧౬-౦	బ౨ఆ-ఆశ్లే౪బు౪౦-౩౦	శు౨శ-రో౧శు౫౮-౩౮	శనిచారః		
౪ఆ-పుశకటకే బు౫౧-౨౭	బ౪మ-మ౧సింబు౪౦-౪౨	౭బు-రో౨శు౧౨-౦	శు౧౧సో శని వక్రారంభః		
౬మం-పుష్య౧బు౨౭-౧౬	౬గు-మ౨బు౫౦-౫౨	౯శ-రో౩శు౨౧-౪౪	రాహుకేతుచారా		
౮గు-పుష్య౨బు౨-౪౧	౮శ-మ౩బు౪౮-౫౧	శు౧౨మం-రో౪శు౨౯-౩౪	శు౮గు-శ్యే౧రాహుః		
౯శు-పుష్య౩బు౪౩-౧౬	౧౧సో-మ౪బు౫౯-౪౦	౧౫శు-మృ౧శు౩౫-౩౦	రో౩ కేతుః౬-౭		
౧౦ఆ-పుష్య౪బు౨౫-౧౫	౧౪గు-పూఫ౧బుః౧౬-౪౦	బ౩సో-మృ౨శు౪౦-౩౮			

శ		కే శు	రబు
	శు౯శు-కట॥రః		
	శు౧౦ఆ-వృ॥కు		
	శు౪ఆ-కట॥బుః		
	బ౪మం-సిం బు		
గు	శు౪ఆ-ధవక్రీగు		
	బ౬గు-మిథు శు		
	రా	శ	

1987 సం॥ ఆగష్టు నెల

కర్కాటకమాసం ఆడి నెల

సింహమాసం ఆవణి నెల

7 | ౨౩ | ౧ | ప్ర॥ [illegible] ప్రతిపత్తిథిః [illegible] ఉత్తర
రక్షాంగః కుబేరవ్రతం భో॥ [illegible]

8 | ౨౪ | ౨ | ద్వి॥ [illegible] ద్వితీయా తిథిః భో॥ [illegible]

9 | ౨౫ | ౩ | తృ॥ [illegible] తృతీయా
తిథిః మధుస్రవావ్రతం ప్రదోషః భో॥ [illegible] [పతివ్రతం శ్యామచతుర్థీ భో॥ [illegible]

10 | ౨౬ | ౪ | చ॥ [illegible] చతుర్థీతిథిః మంగళ గౌరీవ్రతం దూర్వాగణ

11 | ౨౭ | ౫ | పం॥ [illegible] తైత్తిరీయ పాఠశాలా యజుర్వేదోపాకర్మ నాగపంచమీ శ్వేతభో॥ [illegible]

12 | ౨౮ | ౬ | ష॥ [illegible] షష్ఠీ కల్పః ప్రదోషః భో॥ [illegible]

13 | ౨౯ | ౭ | స॥ [illegible] శీతలాసప్తమీ [illegible] భో॥ [illegible]

14 | ౩౦ | ౮ | అ॥ [illegible] అనధ్యాయః భో॥ [illegible] [భో॥ [illegible]

15 | ౩౧ | ౯ | న॥ [illegible] కుమారీ కౌమారీవ్రతం రవిసంక్రాంం

16 | ౧ | ౧౦ | ద॥ [illegible] త్యాజ్యాభావః [illegible] దధివ్రత
తారంభః ఉదయాది [illegible] విష్ణుపద పుణ్యకాలః [illegible] భో॥ [illegible]

17 | ౨ | ౧౧ | ఏ॥ [illegible] సర్వేషాం ౧౧ భో॥ [illegible]

18 | ౩ | ౧౨ | ద్వా॥ [illegible] దామోదరద్వాదశీ భో॥ [illegible]

19 | ౪ | ౧౩ | త్ర॥ [illegible]

20 | ౫ | ౧౪ | చతు॥ [illegible] వరలక్ష్మీ
వ్రతం అనధ్యయనత్రయం భో॥ [illegible] [గ్రీవోత్పత్తిః రవే భో॥ [illegible]

21 | ౬ | ౧౫ | ○ పౌ॥ [illegible] అన్వాధానం ఆపస్తంబ బహ్వృచోపాకర్మహయ

22 | ౭ | ౧౬ | ప్ర॥ [illegible] యోగః భో॥ [illegible]

23 | ౮ | ౧౭ | ద్వి॥ [illegible] చాతుర్మాస్యద్వి ఆశూన్యశయన
వ్రతం కన్యాయనం [illegible] భో॥ [illegible] [యాత్రా బలరామజయంతీ భో॥ [illegible]

24 | ౯ | ౧౮ | తృ॥ [illegible] విశాలాక్షీ

25 | ౧౦ | ౧౯ | చ॥ [illegible] సంకష్టహర చతుర్థీ ప్రదోషః భో॥ [illegible]

26 | ౧౧ | ౨౦ | పం॥ [illegible] భో॥ [illegible]

27 | ౧౨ | ౨౧ | ష॥ [illegible] చంద్ర
షష్ఠీవ్రతం రవే ఉభయప్రదోషః భో॥ [illegible] [ప్రదోషః భో॥ [illegible]

28 | ౧౩ | ౨౨ | స॥ [illegible] స్మార్తానాం శ్రీకృష్ణజన్మాష్టమీ

29 | ౧౪ | ౨౩ | అ॥ [illegible] అష్టమీ తిథిః మధ్వవైష్ణవానాం శ్రీకృష్ణ
జయంతీ కణ్ణన్ తిరు శ్రీకృష్ణావతారం భో॥ [illegible] [భో॥ [illegible]

30 | ౧౫ | ౨౪ | న॥ [illegible] తిథిద్వయం

31 | ౧౬ | ౨౫ | ద॥ [illegible] ఏకాదశీతిథిః భో॥ [illegible]

సెప్టెంబరు నెల

1 | ౧౭ | ౨౬ | ఏ॥ [illegible] సర్వేషాం మేకాదశీ భో॥ [illegible]

2 | ౧౮ | ౨౭ | ద్వా॥ [illegible] త్యాజ్యాభావః [illegible]
ద్వాదశీ కుపే రవే భో॥ [illegible] [చతుర్దశీ అనధ్యయనం భో॥ [illegible]

3 | ౧౯ | ౨౮ | త్ర॥ [illegible] మాస శివరాత్రిః అవమ [illegible]

4 | ౨౦ | ౨౯ | ● అమా॥ [illegible] అన్వాధానం పిండ
పితృయజ్ఞః అగ్నిసావర్ణికమన్వాదిః కుశగ్రహణం భో॥ [illegible]

కుజచారః	[illegible]	శుక్రచారః	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]		[illegible]
[illegible]	బుధవక్రారంభః	[illegible]	శనిచారః	[illegible]
[illegible]	[illegible] పశ్చాదస్తమితః	[illegible]		[illegible]
బుధచారః		[illegible]	[illegible]	
[illegible]	గురుచారః	[illegible]	రాహుకేతుచారనష్టః	[illegible]
[illegible]	[illegible]	[illegible]		

5	౨౧	౩౦	సు ప్రౌఆ ౫౩-౪౧ పూ షా౩౧-౪౯ సి౭-౧౭ కిం౨౪-౧౧౦౯ ౯-౨౭ త్యాజ్య-౬ యోగః ౭ క్రాం భో౧-౫౯ చ౨౯
6	౨౨	౧	ద్వి॥ సో౫౩-౪౯ ఉ షా౩౩-౧౬ సా౪-౬ బా౨౩-౪౫ రా౨౪-౨౭ త్యాజ్య-౧౧ అహః౩౦-౪౬ పూ షా౩ రవిః౨౫-౫౩ చంద్రోదయః ఉత్తరశృంగః భో౧-౪౯ చ౩౦ [మాసత్రతం హరితాళికావ్రతం శకే భో౧-౩౦ జజ్ఞ
7	౨౩	౨	తృ॥ మం౫౫-౨౨ హ౩౫-౫౯ ౧-౪౭ తై౨౪-౩౫ రా౨౬-౩౫ త్యాజ్య-౧౬ తామసమన్వాదిః వరాహజయంతీ షా
8	౨౪	౩	చ॥ బు౫౮-౯ చి౩౯-౫౬ సు౦-౩౨ వరి౨౪-౪౫ శేషః౧-౩౫ రా౨౪-౨౪ త్యాజ్య-౨౦ వినాయకచతుర్థి భో౧-౨౮
9	౨౫	౪	ప॥ ౬౦-౧౦ స్వాతి౪-౫౫ బ్రం౧౩ బ౩౦-౧౭ త్యాజ్యాభావః అహః౩౦-౪౦ పూ షా౪ రవిః౫౭-౦ ఋషి పంచమీ
10	౨౬	౫	ష॥ ౨-౧౪ ౫౦-౪౬ ఐం-౪౭ బా౨-౧౪ ది౦-౧౭ త్యాజ్య-౨౩ సూర్యషష్ఠీ భో౧-౭ చ౪ [ద్వ్యష్టి భో౧-౧౯ చ౩
11	౨౭	౬	స॥ ౬-౫౧ అనూ౫౫-౧౩ వై౧-౪౭ తై౬-౫౧ ది౧-౫౧ త్యాజ్య-౨౬ అముక్తాభరణసప్తమీ ప్రదోషః భో౦-౫౭ చ౫
12	౨౮	౭	అ॥ ౨౧౧-౫౬ జ్యే౬౦-౧౦ వి౩-౧౬ వ౧౧-౫౬ బి౧౨-౪౫ త్యాజ్య-౨౬ అష్టమీతిథిః మార్వామి నీలజ్యేష్ఠ యోగః భానుసప్తమీ శుక్రాం ఉభయానధ్యాయః భో౧-౪౭ చ౬ [రా క్రాం భో౦-౩౬
13	౨౯	౮	ఆ॥ సో౧౭ ౩ జ్యే౩-౪౦ ప్రీతి-౫౦ బ౧౭-౩ త్యాజ్యాభావః అహః ౩౦-౩౦ ఉ ప౧ రవిః౧౭-౨౫ నవమీతిథిః శుక్రాం
14	౩౦	౯	న॥ మం౨౧-౫౬ మూ౧౦-౨౨ ఆయు౬-౧ కౌ౨౧-౪౬ ది౫-౩౭ త్యాజ్య-౨౫ రా౫-౫౬ త్యాజ్య-౨౨ శూన్యతిథిః భో౦-౬
15	౩౧	౧౦	ద॥ బు౨౫-౪౫ పూ షా౧౫-౩౪ సౌ౬-౫౩౪ ౨౫-౪౫ రా౬-౪౦ త్యాజ్య-౧౯ దశమీతిథిః క్షీరవ్రతారంభః భో౦-౧౬
16	౧	౧౧	ఏ॥ గు౨౯-౪౨ ఉ షా౨౦-౧౦ శో౪-౫౬ భ౨౯-౪౨ రా౦-౨౧ అహః ౩౦-౨౪ ఉ ష౨ కన్యాయాంరవిః ౪౨-౩౪ సర్వేషాం పరివర్తనైకాదశీ శక్రధ్వజోత్థాపనం ఉదయాది౨౬-౩౪ ప్ర. షడశీతిపుణ్యకాలః భో౦-౬
17	౨	౧౨	ద్వా॥ శు ౩౦-౩౬ శ్ర౨౩-౩౯ అతి౪-౩౦ బా౩౦-౩౬ రా౩-౩౯ కల్కి౧౨ శ్రవణద్వాదశీ వామనజయంతీ భో౨-౧౨
18	౩	౧౩	త్ర॥ శ౩౦-౫౭ ధని౨౫-౧౧ సు౪-౧౩ కౌ౦-౪౬ రా౧౩-౫౧ త్యాజ్య-౪౪ శనిత్రయోదశీ భో౫-౨౮ ౧౨ [యాన ౩ భో౪-౫
19	౪	౧౪	చ॥ ఆ ౩౦-౧౩ శత౨౬-౫౦ ధృ౧-౪౭ తై౫౬-౨౯ ౦-౩౩ రా౧౨-౩౨ త్యాజ్య-౫౯ అనంతపద్మనాభవ్రతం అవ్య
20	౫	౧౫	○ సో పూ౨౯-౧౦ పూ భా౨౬-౪౦ ౫౩-౪ బ౨౯-౧౦ రా౯-౫౪ త్యాజ్య-౫౫ అహః౩౦ ౧౪ ఉ ష౩ రవిః ౭-౧౦ అన్వాధానం సావిత్రీవ్రతం ఉమామహేశ్వరవ్రతం భో౪-౪౧ చ౧౪ [ప్రౌష్ఠపద్యంతః శక్రాం భో౪-౩౧ చ౧౫
21	౬	౧౬	కృ ప్రౌమం ౨౫-౨ ఉ భా౨౫-౯ వృ౪౭-౨౨ కౌ౨౫-౨ రా౨౪-౦ త్యాజ్య-౫౧ ప్రతిపత్తిథిః యోగః మహాలయా
22	౭	౧౭	ద్వి॥ బు౨౦-౫౯ రే౨౩-౪ ధ్రువ౦-౫౪ ౨౦-౫౯ త్యాజ్యాభావః తిథిద్వయం బృహత్యుమావ్రతం రవే భో౪-౨౧
23	౮	౧౮	తృ॥ గు౧౬-౧౦ అశ్వి౨౦-౩ వ్యా౩౪-౨ భ౧౬ ౧౧ బి౧౦-౩౪ రా౧౨-౩౩ అః౩౦-౪ ఉ ష౪ రవిః౩౧-౧౧ చతుర్థీతిథిః
24	౯	౧౯	చ॥ ౧౧౦-౫౫ భ౧౬-౬ హ౨౬-౫ బా౧౦-౫ రా౧౪-౧౬ రావే భో౪ ౦ [సంకష్టహరచతుర్థి మహాలయ భో౪ ౧౦
25	౧౦	౨౦	ప॥ శ౪-౫ ఐ ప్య ౧౦ వ్య౧ తై౪-౫౫ రా౧౯-౪౨ త్యాజ్య౩ ౪౩ అనమ భో౩-౫౦ చ౧౯
26	౧౧	౨౧	ష॥ ఆ౨-౨ కృ౧-౧౬ ౧౧-౧ ౨౮ ౫౧ ౨౧ ౧౮ త్యాజ్య౩-౪౩ అహః౨౯-౫౬ హ ౧౪ రవిః౫౪-౪౦ వ్యతీపాతమహా లయః శక్రాం భో౩-౩౯ చ౨౦ [సావర్ణికమన్వాదిః మహాలక్ష్మీవ్రతం భో౩-౨౯ చ౨౧
27	౧౨	౨౨	స॥ సో౪౬ ౫౪ మృ౪-౬ సిద్ధి౫౬ ౦వ్య౩-౩౦ వరి౫౨-౨౪ బా౧౯-౫౦ బి౨౩-౪౨ త్యాజ్య౩-౪౨ మధ్యాష్టమీ సూర్య
28	౧౩	౨౩	అ॥ మం౪౧-౨౪ పున౫౬-౩౪ రి౪౯-౪౦ తై౧౪-౯ ౨౯-౫౦ త్యాజ్య౩-౪౬ దుర్గోత్థాపనం కవే భో౩-౧౯ చ౨౨
29	౧౪	౨౪	న॥ ౩౬-౨౯ పుష్య౫౩-౩౯ ౧-౫౫ వ౯-౫౭ దిం౫-౩౪ త్యాజ్య౩-౪౧ షడశీతిముఖః౪౦-౯ భో౩ చ౨౩
30	౧౫	౨౫	ద॥ శ౩౨-౨౨ శే౫౧ ౩౪ ౩౫ ౪౫ బ౪-౨౬ ది౨౪-౩౧ త్యాజ్య౩-౫౨ అః౨౯-౪౬ హ౨౪ రవిః౧౭-౫౬ సర్వేషాం ద్వాదశీ
1	౧౬	౨౬	ద్వా॥ గు౨౯-౯ మ౫౦-౨౧ సా౩౦-౩౦ కౌ౦-౪౫ ౨౧-౧ త్యాజ్య౩-౫౬ యతిమహాలయః భో౨-౪౧ చ౨౫ [భో౨-౫౯
2	౧౭	౨౭	త్ర॥ శ౨౭-౨ పూ ఫ౫౦-౨౯ శుభ౨౬-౧౨౨ ౭-౨౧౦-౨౧ త్యాజ్య-౦ మాసశివరాత్రిః కలియుగాదిః భో౨-౩౭ చ౨౬
3	౧౮	౨౮	చతు॥ ఆ౨౬-౨ ఉ ఫ౫౧-౩౭ ౨౨-౨౪ ౨౬-౨౨౮ త్యాజ్య౫-అహః౨౯-౪౦ ౩ రవిః౪౧-౭ చతుర్దశీతిథిః విష శస్త్రహతాదీనాం మహాలయః వాజసనేయినాం౩౦ అవధ్యయన౩ భో౨-౨౭ చ౨౭
4	౧౯	౨౯	● అమా॥ సో౨౬-౨౦ హ౫౪-౦ బ్రహ్మ౫౨ నా౨౬-౨౦ ది౧౩-౨౭ త్యాజ్య-౧౦ సర్వతిథిః అన్వాధానం పిండపితృ యజ్ఞః మహాలయామావాస్యా కుళగ్రహణం శవేరక్రాం అమా సోమవారవ్రతం భో౨-౧౭ చ౨౯

1937 సప్టెంబరు | అక్టోబరు నెల — భాద్రపదమాసం — సెప్టెంబరు నెల — అక్టోబరు నెల

కుజచారః	౧౦బు పూ షా౪ వబు౫౬-౫౬		౯సో-మ౪ శుక్రః౪౫-౦	
శు౪బు-జ్యే౩ కు౩౪-౪౦	౧౫సో పూ షా౩ వబు౪౭-౨౦	శుక్రచారః	౧౧గు-పూ౧ శుక్రః౨౯-౨	
౯మం-జ్యే౪ కు౫-౫౦	[ప్రాగుదితో బుధః	శు౧ఆ-పుష్య౪ శు౨౯-౩౦	౧౪ఆ-పూ షా౨ శుక్రః౧౩-౪	శు౧౧ సు-కన్య౦ శు
౧౪ఆ-మూ౧ కు౨౯-౩౯	౭౩ గు-బుధవక్రత్యాగః	౪బు-ఆశ్లే౧ శుక్రః౧౭-౭		శు౧౪ఆ-నయ కు
౭౪ శు-మూ౨ కుజః౪౫-౧౫	౯సో పూ షా౪ బుధార్ధ్వగః	౬శ-ఆశ్లే౨ శుక్రః౫-౪౨	శనిచారోనాస్తి	బ౧౪ఆ-కన్య బు ర
౧౦బు-మూ౩ కుజః౫౩-౨౦	౧౭-౨౪	శు౯సో-ఆశ్లే౩ శు౫౩-౨౪		శు౧౪ఆ-సింహ శు బు
౩౦సో-మూ౪ కుజః౫౨ ౪	౧౧గు-ఉ ఫ౧ బుధః౫౪-౭	౧౧గు-ఆశ్లే౪ శుక్రః౪౦-౨	రాహుకేతుచారౌ	
బుధచారః	౧౪ఆ-ఉ ఫ౨ కన్య బు౫౧-౦	౧౪ఆ-మ౧ సింహ శు౨౬-౩౭		గు కు రా
శు౪బు ఉ ఫవక్రీ బు౫౨-౫౧	గురుచారః	బ౨బు-మ౨ శుక్రః౧౨-౩౯	శు౧౧గు-అనూ౪ రాహుః	
౭ఆ-ఉ ఫ౧ సింహబు౨౬-౩౫	శు౯మం-గురువక్రత్యాగః	౪శు-మ౩ శుక్రః౫౯-౨	౪౨ కేతుః౧-౩౪	

5	౨౦	౩౦	ప్రా॥మం ౨౭-౫౬ హ౫౭-౩౯ ... త్యాజ్య ౧౦ యోగః కలశస్థాపన సంతత్యవృద్ధి గౌరీవ్రతం దౌహిత్రకృతమహాలయః చంద్రోదయః ఉత్తరకర్త్యంగః భో ౨-౬౯
6	౨౧	౧	ద్వి॥బు౩౦-౪౩స్వా౬౦-౧౦వై౧౭-౪౧కౌ౩౦-౪౩౭౧౨-౪౯త్యాజ్య ౨౦ త్రితీయాక్షయఃప్రారంభః భో ౧-౫౬ సా ౧
7	౨౨	౨	తృ॥గు౩౪-౪౫స్వా౨-౪౭౧౭-౫౪తై౨-౪౪౭౮ త్యాజ్య ౨౩ అహః౯-౩౦ విశాఖ౩-౩౪ ఉభయ ప్రదో
8	౨౩	౩	చ॥శు౩౯-౨౧శు౮-౨౪ ... ౪౪౭-౩౧౯-౨౭త్యాజ్య ౨౫ భో ౧-౩౫చ౩ [వ భో ౧-౪౫చ౨
9	౨౪	౪	ప॥శ౪౪-౪౦అనూ౧౪-౪౬యో౬౧-౬౭౧౨-౧౮౦-౪౭త్యాజ్య ౬ ఉపాంగలలిత గౌరీవ్రతంరాత్రౌ భో ౧-౨౫
10	౨౫	౫	ష॥ఆ౪౯-౪౯జ్యే౧-౧౪౭౧ ౩౩కౌ౧౭-౧౪ త్యాజ్యాజ్యాభావః అహః౯-౨౭ చిత్ర౧ రవిః౨౫-౫౨ భో ౧-౪౮చ౫
11	౨౬	౬	స॥సో౫౪-౪౦మూ౬౭-౩౩కౌ౨౨-౫౩గ౨౨-౧౫౭౨౩ త్యాజ్య ౨౫౮ ౨౪-౩౧త్యాజ్య ౨౩ సరస్వతీపూజా భో ౧-౪
12	౨౭	౭	అ॥మం౫౮-౪౯పూషా౩౩ ౧౯అతి౨౩-౪౫౭౬-౪౫౮ ౨౫-౩౦ దుర్గాష్టమీ కాళీపూజా మహాక్రొం భో ౦-౫౪చ౭
13	౨౮	౮	న॥బు౬౦-౧౦ఉ౩౮-౧౧సు౨౩-౫౫బా౩౦-౧౫౮౧౯-౩౨త్యాజ్య ౧౫ అహః౯ ౧౬చిత్త రవిః౭-౩౮ మహా నవమీ స్వర్ణగౌరీవ్రతం దుర్గాహోమః బలిదానంచ త్రిద్యుస్పృక్ భో ౦-౪౩౯౮
14	౨౯	౯	ద॥గు౧-౪౨శ్రవ౧-౫౬ధృ౨౩-౧౩కౌ౧-౪౨౨౩-౯త్యాజ్య ౧౦ జయదశమీ వేదాంతదేశికర్ తిరు దేవ్యుద్వాసనం శమీపూజా రాజ్ఞాం పట్టాభిషేకః సరస్వత్యుద్వాసనం బుద్ధజయంతీ భో ౦-౩౩చ౯
15	౩౦	౧౦	ఏ॥శు౩-౩౧శ్ర౪౪-౨౯శూ౨౧-౩౪గ౩-౩౧త్యాజ్యాభావః సోపపదం భో ౦-౨౩చ౧౦
16	౩౧	౧౧	ఏ॥శ౪-౩శత౪౫-౪౬గం౧౮-౫౬భ౪-౩౭౨-౫౧త్యాజ్య ౫౯ పద్మవ్రతారంభః సర్వేషామేకాదశీ భో ౦-౧౨చ౧౧
17	౧	౧౨	ద్వా॥ఆ౩-౯పూభా౪౫-౫౦వృ౧౫-౧౭బా౩-౯౭౧-౪౬ అహః ౨౯-౬౭౩ తులాయాం రవిః౮-౫౦ విషువత్పుణ్య
18	౨	౧౩	త్ర॥సో౧-౨౪ఉత్ర౫౬-౧౮ధ్రు౧౦-౪౩తై౧-౨౪౭౮-౨౬అశమ భో౫-౧౬౩ [కాలః భో ౦-౨
19	౩	౧౪	○పూ॥మం౫౪-౩౭రేవ౨-౪౨వ్యా౫-౧౭హ౫౪-౧౦భ౨౬-౪౦౭౧౩-౪౫ అన్వాధానం ఆశ్రయము సా౫-౬౨౧౪
20	౪	౧౫	కృ॥బు ప్రథ౯-౪౭అశ్వ౩౯-౪౮వ౫౨-౨౭బా౨౨-౧౨౮౧-౧౨ అహః౨౯-౦ చి౪౪౯-౪౪యాగః భో౪-౫౫
21	౫	౧౬	ద్వి॥గు౪౪-౨౦భ౩౬-౧౬౪౫-౫తై౧౭-౩౭౨-౨౪త్యాజ్య ౩-౪౬ అశూన్యశయనవ్రతం రాత్రౌ భో౪-౪౪చ౧౬
22	౬	౧౭	తృ॥శు౩౮-౨౬కృ౩౨ ౨౦వ్య౩౭-౨౭వ౧౧-౨౩౭౪-౧౬త్య౩-౪౪ చంద్రోదయోమావ్రతం భో౪-౩౩చ౧౭
23	౭	౧౮	చ॥శ౩౨-౨౮రో౨౮-౧౦వరీ౯-౩౬బ౫-౨౭౯-౩౩౮ ౧౨-౧౯అహః౨౮-౫౨స్వా౧ రవి౧౦ ౧౨వృశ్చికాయనం
24	౮	౧౯	ప॥ఆ౨౬-౨౯మృ౨౩-౫౭పరి౨౧-౪౫తై౨౬-౨౯౧౪-౪౩ పంచమీతిథి భో౪-౧౧చ౧౯ [౪౯ ౪౦ భో౪-౨౨
25	౯	౨౦	ష॥సో౨౦-౪౬ఆ౧౯ ౪౭౧౪-౧౭౨౦-౪౬౭౮౯-౨౧తిథిద్వయం శుభే ప్రదోష భో౪-౦౭౨౦ భో౩-౫౦౭౨౧
26	౧౦	౨౧	స॥మం౧౫-౨౨పున౧౬-౨౦౭ ౩౮స౫౨-౫౫బ౧౫-౨౨౭౬-౩౪త్య౩-౪౦ అష్టమీతిథిః ఉభయ సద్యాయః
27	౧౧	౨౨	అ॥బు౧౦-౩౩పుష్య౧౩-౨౦శు౫౩-౧౩కౌ౧౦-౩౩౮ ౧౫-౨౪త్య౩-౫౧అహః౨౮-౪౪స్వా౨౪౯-౧౬నః మి
28	౧౨	౨౩	న॥గు౬-౩౦ఆశ్లే౧౧-౩౪౭-౩౦గ౬-౩౦౮౧౧-౪౧త్య౩-౫౫రాత్రౌ భో౩-౯౮చ౨౩ [తిథిః భో౩-౩౯చ౨౨
29	౧౩	౨౪	ద॥శు౩-౨౦మఘ౪౨బ్ర౨-౪౬భ౩-౨౦౮౦-౫౭త్య౩ ౫౯ భో౩ ౧౭చ౨౪ [శత్వద్వాదశీ భో౩-౬చ౨౫
30	౧౪	౨౫	ఏ॥శ౧-౧౮పూఫ౯-౨౬వి౨౮-౫౪బా౧-౧౮౭౨౭-౪౨త్య౪-౪అహః౨౮-౩౮స్వా౩౪౨౮-౫౨సర్వేషాం౧౧గో
31	౧౫	౨౬	ద్వా॥ఆ౦-౨౮ఉఫ౧౦-౨౦వై౩౫-౫౮తై౦-౨౮౮౩-౨౯త్య౪-౯యమదీపం ప్రదోషః భో౨-౫౬చ౨౬
1	౧౬	౨౭	త్ర॥సో౦-౫౫హ౧౨-౩౦వి౩౪-౧౫వ౦-౫౫౮౫-౪త్య౪-౧౪ మాసశివరాత్రిః నరకచతుర్దశీ చంద్రోదయకాలే అభ్యంగః యమతర్పణంశివే అనధ్యయనర భో౨-౪౫చ౨౭
2	౧౭	౨౮	చతు॥మం౨-౪౧చి౧౫-౫౪ప్రీ౩౩ ౪శ౨-౪౧౮౨-౨౫త్య౪-౧౮అహః౨౮-౩౨స్వా౪౪రవిః౪౮-౧౬ అన్వాధానం వాజసనేయీనాంపిండ పితృయజ్ఞః స్వాత్యభ్యంగః రాత్రౌచతుర్థయామే కర్తవ్యః దీపావళీ కృష్ణాంగారక చతుర్దశీ ధనలక్ష్మీపూజా భో౨-౩౪చ౨౮
3	౧౮	౨౯	●అమ॥బు౫-౩౮స్వా౨౦-౨౫ఆయు౩౨-౫౯నా౫-౩౮౮౭-౧౨త్య౪-౨౨ ఆపస్తంబానాం పిండపితృయజ్ఞః సర్వేషాంయాగః ఘూర్జరవత్సరాదిః కార్తికస్నానారంభః కార్తికదీపారంభః గోక్రీడనంబలిప్రతిపత్ భో౨-౨౩

కుజచారః	౬ఆ-హ౧బుధః౧౮-౧౧	౮బు-స్వా౨బు౫౭-౧౫	౯గు-ఉష౨కశు౫ ౧౪	రాహుకేతుచారా నష్టః
శు౫శ-పూషా౧కుః౪౬-౧౩	ప్రగస్తమితః	౧౦శు-స్వా౩బు౯-౫	౧౧శ-ఉష౩శు౭-౫౫	
౯గు-పూషా౨కుజః౩౭-౧	శుక్రమ-హ౨బు౧౬-౫౭	౧౩సో-స్వా౪బు ౦-౩౫	౧౫మ-ఉష౪శు౩౦-౨	
౧౫౨-పూషా౩కు౨౪-౩౧	౯గు-హ౩బు౧౪-౩౮	౩౦బు-విశా౧బు౫-౦	౨౩శు-హ౧శు౨-౩౯	శు౧౨ ఆ-తుః
బ౫ఆ-పూషా౪కుజః౬-౩	౧౧శ-హ౪౧౦ ౨౬	గురుచారః	౫ఆ-హ౨శు౫౩-౪	బ౩శు-తులా బు
౯గు-ఉషా౧కుజః౪౫-౩౩	౧౩సో-చి౧బు౬-౩౦	బ౨గు-ఉషా౧బు౫౮-౩౯	౮బు-హ౩శు౩౪-౩౦	బ౧౪మం-మకు
౧౪మ-ఉష౨వకు౨౧-౫౦	బ౧బు-చి౨బు౩-౨౨	శుక్రచారః	౧౧శ-హ౪శు౧౫-౪౨	శ౯గు-కన్యాశు
బుధచారః	౩శు-చి౩తుబు ౦-౩౨	శ౧మ-పూఫ౩శు౫౫-౫౦	౧౩సో-చి౧శు౫౯-౨	
౭బు-ఉఫ౩బుధః౫-౨౮	౪శ-చి౪బు౫౮-౭	౪శు-పూఫ౪శు౩౯-౧౮	శనిచారః	గు రా బు
౭౭సు ఉఫ౪బుధః౯-౨౫	౬సో-స్వా౧బు౫౭ ౨౫	౭సో-ఉఫ౧శు౨౨-౩౧	శ౧౧శ-ఉ౧భ-శ౩౨-౨౪	

1937 నవంబరు	4	౧౯	౩౦	గు॥ప్ర॥సు ౯-౩౯ విశా ౨౫-౫౫ సౌ ౩౩-౩౦ బా ౯-౩౯ రా ౭-౯ త్యాజ్య ౮-౫౦ చంద్రోదయః ఉత్తరశృంగః యమద్వితీయా భగినీ హస్తభోజనం భో౨-౧౨చ౩౦ [భో౨-౧౪ంజాన్ చ౧
	5	౨౦	౧	శు॥ద్వి ౧౪-౨౯ అనూ ౩౨-౧౦ శో ౩౪-౪౮ కౌ ౧౪-౨౯ రా ౯-౧౫ త్యాజ్య ౨౬ తృతీయాతిథిః రాక్రాం
	6	౨౧	౨	శ॥తృ ౧౯-౪౪ జ్యే ౩౭-౪౦ అతి ౩౬-౧౩ గ ౧౯-౪౪ త్యాజ్యాభావః అహః ౨౭-౨౪ విశా ౧౪ రవిః ౮-౦ శూన్యతిథిః భో౧-౫౧
	7	౨౨	౩	చ॥ఆ ౨౫-౩ మూ ౪౫-౮ సు ౩౮-౩౩ భ ౨౫-౩ రా ౧౨-౯ త్యాజ్య ౨౬ చతుర్థీ తిథిః నాగచతుర్థీ భో౧-౪౦చ౩
	8	౨౩	౪	పం॥సో ౨౯-౫౮ పూషా ౫౧-౩ ధృ ౩౭-౩౦ బా ౨౯-౫౮ ౫౮-౧౩ త్యాజ్య ౨౪ ధాతవస్త్రధారణం భో౧-౨౯చ౪
	9	కార్తీకము ౨౪	౫	ష॥మం ౩౪-౮ ఉషా ౫౬-౧౨ శూ ౩౭-౪౩ కౌ ౨-౨౧౨-౪౬ త్యాజ్య ౨౧ అహః ౨౭-౧౭ విశా ౨ రవిః ౨౫-౪౪ వహ్ని
	10	౨౫	౬	స॥బు ౩౮ శ్ర ౬౦-౦ గం ౩౭-౩౪ గ ౫-౩౭ ౬-౫౦ త్యాజ్య ౧౬ భో౧-౮చ౬ [పూజ కుక్రాం భో౧-౧౭చ౫
	11	౨౬	౮	అ॥గు ౩౮-౪ శ్రం-౪వృ ౩౮-౫౫ భ ౭-౬౧౦-౩ ౨ త్యాజ్య ౧౧ గోష్టాష్టమీ భో౦-౫౬చ౮ [భో౦-౪౫చ౭
	12	౨౮	౭	న॥శు ౩-౪౦ ధ ౨-౫౦ ధ్రు ౩౪-౩౧ బా ౨౨-౨౧-౧౮ త్యాజ్య ౬ అహః ౨౭-౧౪ విశా ౩ రవిః ౪౩-౪౪ కృతయుగాదిః
	13	౨౭	౯	ద॥శ ౩౭-౫౭ శత ౪-౨౨ వ్యా ౩౧-౬ తై ౯-౯ ద౨౦-౨౬ త్యాజ్య ౧౨ సార్వభౌమవ్రతం భో౦-౩౪చ౯
	14	౨౯	౧౦	ఏ॥ఆ ౩౮-౧ పూభా ౪-౩౯ హ ౨౬-౪౪ వ ౭-౦ రా ౦-౯ తుంగభద్రానదీ పుష్కరారంభః సర్వేషాం బోధనైకాదశీ తులసీ పద్మవ్రతం భీష్మపంచకం భో౦-౨౩చ౧౦ [శక్రాం ఉభయప్రదోషః భో౦-౧౨చ౧౧
	15	౩౦	౧౧	ద్వా॥సో ౩౪-౩ ఉభా ౩-౫౧ వ౨౧-౨౮ బ౫-౩౨ రా ౪ ౪౭ త్యా ౩-౫౩ స్వాయంభువ మన్వాదిః క్షీరాబ్ధి ద్వాదశీ
	16	౧	౧౨	త్ర॥మం ౩౦-౧౪ రే ౨-౨ అశ్వి ౫౮-౧౮ ౧౫-౨౪ కౌ ౨-౨ రా ౨౧-౫౮ త్యా ౩-౪౯ అహః ౨౭-౬ విశా ౪ వృశ్చిక రవిః ౧-౨౫ ప్రవేశ ప్ర ౧౬ ఘ॥ ప హరిపద పుణ్యకాలః త్రేతాయుగాంతః వైకుంఠ చతుర్దశీ భో౦-౧౮౧౨
	17	౨	౧౩	చతు॥బు ౨౫-౧౪ భ ౯-౧౦ వ్య ౭-౪౪ వ ౨౫ ౧౫ ద ౨-౩ త్యా ౩-౪౮ చతుర్దశీతిథిః రాత్రే అనధ్యయన దీపోత్సవారంభః భో౫-౨౩చ౧౩ రణం. స్త్రీక్రాం చంద్రదర్శనం భో౫-౨౩చ౧౩
	18	౩	౧౪	○ పూ॥గు ౧౯-౫౫ కృ ౫౨-౧౮ వరి ౧-౩ ౨ పరి ౫౨-౩ ౧౬ ౧౯-౫౫ ద ౨౪-౧౭ త్యా ౩ ౪౫ తిథిద్వయం సింధుస్నానం అన్వాధానం వ్యాసపూజా కృత్తికాదీపోత్సవః ఛత్రసావర్ణిక మన్వాదిః రవేరుపవే భో౫-౧౧చ౧౪
	19	౪	౧౫	శు॥ప్ర ౧౪-౧౨ రో ౪౭-౮ శి ౪౬-౧౦ కౌ ౧౪-౧౨ ౧-౩౦ అహః ౨౭-౦ అనూ ౧౪ రవిః ౧౯-౮ ద్వితీయాతిథిః భో౫-౦
	20	౫	౧౬	ద్వి॥శ ౭-౧౬ మృ ౪౩-౫౧ శి ౩౭-౧౮ గ ౭-౧౬ ౧-౭ త్యా ౩-౪ తృతీయాతిథిః చాతుర్మాస్య ద్వితీయా భో౪-౪౯చ౧౬
	21	౬	౧౮	తృ॥ఆ ౨-౨ ఆర్ద్రా ౫౪-౧౨ శుభ ౩౯-౪౫ సా ౩౦ ... ౨౬ ౩-౨౫ త్యా ౩-౪౪ అవమప్రదోషభో౪-౩౭చ౧౮
	22	౭	౧౮	పం॥సో ౫౧-౧౦ పున ౩౬-౨౫ ౨౨-౫౨ కౌ ౨౩-౫౨ ... ౫౪ త్యా ౩-౪౫ రా ౨౮-౫ త్యా ౩-౪౩ అహః ౨౮-౫౪ అనూ ౨ [రవిః ౩౬-౩౯ ధనురయనం ౪౨-౨ భో౪-౨౬చ౧౭
	23	౮	౧౯	ష॥మం ౪౬-౨౮ పుష్య ౩౮-౫౨ ౧౫-౪౭ ౪౭ ౭ త్యాజ్యాభావః భో౪-౧౫౬౯ [ప్రదోషః భో౪-౪౩౨౦
	24	౯	౨౦	స॥బు ౪౨-౩౨ ఆశ్లే ౩౦-౨౪ బ్ర ౯ ౨ భ ౧౪-౩౦ ౩౩-౩౨ త్యా ౩-౫౦ రా ౩౧-౩౬ త్యా ౩-౫౪ ప్రళయకల్పః రవేరావే
కార్తీకము	25	౧౦	౨౧	అ॥గు ౩౯-౩౫ మ ౨౭-౫౨ ౩-౧౫ ౫౪-౪౦ బా ౧౧-౩ శేషః ౩-౩౨ రా ౨౦-౫౦ త్యా ౩-౫౭ అహః ౨౮-౫౨ అనూ ౩ రవిః ౫౩-౩౫ ఇంద్రసావర్ణిక మన్వాదిః కాలాష్టమీ వ్రతం ను. వే భో౩-౫౩చ౨౧
	26	౧౧	౨౨	న॥శు ౩౮-౩౭ పూఫ ౨౭-౧౭ వి ౫౩-౩౯ తై ౭-౩౬ రా ౧౭-౪౦ త్యా ౪-౨ భో౩-౪౧చ౨౨
	27	౧౨	౨౩	ద॥శ ౩౬-౫౫ ఉఫ ౨౭-౫౬ ప్రీ ౫౦-౨౮ వ ౮-౧౮ రా ౨౨-౫౨ త్యా ౪-౮ భో౩-౩౦చ౨౩
	28	౧౩	౨౪	ఏ॥ఆ ౩౮-౩౧ హ ౩౦-౪౭ ఆయు ౪౭-౫౮ ౧౩ రా ౨౪-౦ త్యా ౪-౧౨ సర్వేషామేకాదశీవ్రతే భో౩-౧౯చ౨౪ [భో౩-౮
	29	౧౪	౨౫	ద్వా॥సో ౩౯-౨౩ చి ౩౩-౫౪ సౌ ౪౬-౪౭ కౌ ౨౭ రా ౨౧-౪ అహః ౨౮-౪౭ అనూ ౪౪ రవిః ౧౦-౩౨ ఉభయప్రదోషః
	30	౧౫	౨౬	త్ర॥మం ౪౨-౨౭ స్వా ౩౭-౧౨ శో ౪౬ ౪౧౯౧౦-౫౬ రా ౨౬-౩౭ త్యా ౪-౨౧ భో౨-౫౬చ౨౬ [భో౨-౪౫చ౨౮
	1	౧౬	౨౮	చతు॥బు ౪౬-౪౯ విశా ౩-౩౦ అతి ౪౬-౪౦ భ ౧౪-౩౪ రా ౨౬-౪౪ త్యాజ్య ౨౪ మాసశివరాత్రిః అనధ్యయనం
	2	౧౮	౨౭	●-మా॥గు ౫౧-౩౬ అనూ ౪౯-౩౩ సు ౪౫-౪౯ చ ౧౯-౮ త్యాజ్యాభావః అహః ౨౮-౪౬ జ్యే ౧ రవిః ౨౮-౧౬ అన్వాధానం పిండపితృయజ్ఞః రాక్రాం భో౨-౩౪చ౨౭

కుజచారః	౬మ-విశా౪బుధః౨౨-౩౨	౧౧అ-మూ౧ధనుబు ౨-౫౪	౧౨సో-స్వా౨శు౧౬-౪౮	కే౧ కేతుః౫౫-౪౮
శు౩౭-ఉషా౩ కుజః౫౬ ౩౦	౯గు-అనూ౧బు౨౯-౪౫	౧౪బు-మూ౨బు౧౯-౪౦	౧౪బు-స్వా౩శు౫౮-౧౪	
౯గు-ఉషా౪కుజః౨౭-౩౯	శు౧౦శ-అనూ౨బు౩౭-౮	గురుచారః	బ౨౨శ-స్వా౪శు౩౬-౩౬	
౨సో-శ్ర౧కుజః౫౯ ౪	౧౨సో-అనూ౩బు౪౮-౯	శు౧౧అ-ఉషా౨మగ౬-౦	౬మ-విశా౧శు౧౫-౧౮	
బ౨౨శ-శ్ర౨కుజః౨౭-౫౦	౧౪బు-అనూ౪బు౫౮-౮	బ౩౦గు-ఉషా౩గు౧౩-౫౩	౯గు-విశా౨శు౫౫-౦	
౮బు-శ్ర౩కుజః౫౫-౫౬	బ౨౨శ-జ్యే౧బు౭-౦	శుక్రచారః	౧౧అ-విశా౩శు౩౩-౫౩	
౧౨సో-శ్ర౪కుజః౨౨-౫౪	పశ్చాదుదితః	శు౧గు-చి౨శుక్రః౩౬-౩౭	౧౪బు-విశా౪శు౧౩-౫౪	
బుధచారః	౫సో-జ్యే౨బు౧౯-౩౦	౪అ-చి౩శు౧౬-౪౦	శనిచారః నాస్తి	
శు౨శు-విశా౨బుధః౧౦-౨	౮బు-జ్యే౩బు౨-౫౪	౬మ-చి౪శు౫౮-౧౨	రాహుకేతుచారః	
౪అ-విశా౩బుధః౧౫-౩	౯శు-జ్యే౪బు౪౬-౭	౯శు-స్వా౧శు౩౮-౧౩	శు౧౪బు-అనూ౩రాహుః	

శ		కే	
	శు౧౩మ-వృరః శు౬మ-వృబుధః బ౧౧అ-ధనుబుః శు౧౧అ-మకగు శు౪అ- శుక్ర బ౧౪బు-వృశు		
కు			
గు	రా	౪బు	శు

1937 సం॥ డిసెంబరు నెల — శ్రీ ఈశ్వర సం॥ మార్గశిర మాసం — ౧౩౪౭ సం॥ ఫసలీ

3	౧౮	౩౦	శు ప్ర॥ ౫౭-౩౯ జ్యే౫౬-౭ వృశ్చి ౯-౧౧ సౌ ౨౪-౨౭ త్యా ౪-౨౬ యోగః ర౦క్రాం భో ౨-౨౮చ౨౯
4	౧౯	౧	ద్వి॥ ౬౦-౦ మూ ౬౦-౦ శూ ౫౦-౩౫ బా ౨౯-౪౬ రా ౩౦-౩౭ త్యా ౪-౬ త్రిగ్యస్పృక్ చంద్రోదయః ఉత్తర శృంగః భో ౨-౧౧చ౩౦ [భో ౨-౦మవ్వాల్ చ౧
5	౨౦	౨	ద్వి॥ ౨౨-౨౯ మూ ౨-౩౯ గం ౫౧-౩౮ కౌ ౨-౨౯ శేషః ౨-౩౯ రా ౧-౧౯ త్యా ౪-౨౪ అహః ౨౭-౪౪ జ్యే ౨ రవిః ౪౩ ౫౨
6	౨౧	౩	తృ॥ సో ౬-౨౩ పూషా ౮-౪౨ వృ ౫౨-౧౩ గ ౬-౨౩ రా ౨-౪౩ త్యా ౪-౨౧ ౪ చతుర్థీ ప్రదోషః భో ౧-౪౮చ౨
7	౨౨	౪	చ॥ మం ౧౧-౨౯ ఉషా ౧౩-౫౮ ధృ ౫౨-౦ భ ౧౧-౨౯ ది ౨౪-౪౧ త్యా ౪-౧౭ పంచమీతిథిః భౌమచతుర్థీ భో ౧-౩౭చ౩
8	౨౩	౫	ప॥ బు ౧౪-౨౯ శ్రవ ౧౪ వ్యా ౫౦-౫౨ బా ౧౪-౨౯ రా ౧-౩ త్యా ౪-౧౨ షష్ఠీతిథిః నాగపంచమీ భో ౧-౨౫చ౪
9	౨౪	౬	ష॥ గు ౧౬-౧౩ ధ ౨౧-౨౧ హ ౪౮-౪౧ తై ౧౬-౧౩ రా ౧౨-౧౧ త్యా ౪-౭ అహః ౨౭-౪౨ జ్యే ౩ రవిః ౦-౧౯ సప్తమీతిథిః ప్రదోషః సుబ్రహ్మణ్య షష్ఠీ చంపాషష్ఠీ మైలారషష్ఠీ క్రాం భో ౧-౧౪చ౫ [భో ౧-౩చ౬
10	౨౫	౭	స॥ శు ౧౬-౫౯ శత ౨౩-౮ వజ ౪౫-౩౦ గ ౧౬-౫౯ రా ౧౧-౩౭ త్యా ౪-౨ అష్టమీతిథిః మిత్రసప్తమీ ఉభయానధ్యాయః
11	౨౬	౮	అ॥ శ ౧౬-౧౫ పూభా ౨౩-౪౭ సిద్ధి ౧-౨౪ బ ౧౬-౧౫ రా ౧౯-౫౨ త్యా ౩-౫౮ నవమీతిథిః కాలభైరవాష్టమీ భో ౦-౫౨చ౭ [తిథిః ఉదయకల్పః శక్రాం భో ౦-౪౧చ౮
12	౨౭	౯	న॥ ఆ ౧౪-౧౯ ఉభా ౨౩-౧౩ వ్య ౩౬-౨౨ కౌ ౧౪-౧౯ రా ౨౪-౫౫ త్యా ౩-౫౪ అహః ౨౭-౩౮ జ్యే ౪ రవిః ౧౪-౫౫ దశమీ
13	౨౮	౧౦	ద॥ సో ౧౧-౧౮ రే ౨౧-౩౭ వరీ ౩౦-౩౨ గ ౧౧-౧౮ త్యాజ్యాభావః భో ౦-౨౯చ౯ [భో ౦-౧౭చ౧౦
14	౨౯	౧౧	ఏ॥ మం ౭-౧౯ అశ్వి ౧౯-౧౭ పరి ౨౪-౦ భ ౭-౧౯ ది ౩౨ త్యా ౩-౫౧ రా ౧-౧౦ త్యా ౩-౪౭ సర్వేషామేకాదశీ
15	౧	౧౨	ద్వా॥ బు ౨-౩౬ భర ౧౫-౫౩ శివ ౧౫-౫౭ ౧౬-౫౫ బా ౨-౩౬ రా ౧౬ త్యా ౩-౫౫ అహః ౨౭-౩౮ మూ ౧ ధనుషి రవిః ౩౦-౩౩ ఉదయాది ౧౪-౩౩ ప్ర॥ షడశీతిపుణ్యకాలః ముక్కోటి ద్వాదశీ హనుమద్వ్రతం ధనుర్మాసారంభః అవమ రావే ప్రదోషః భో ౦-౩చ౧౧
16	౨	౧౩	చతు॥ గు ౫౧-౩౭ కృ ౧౨-౧౨ సి ౨౫౬-౪౩ రా ౨౧-౫౦ త్యా ౩-౪౪ అనధ్యయనం భో ౫-౧౧చ౧౨
17	౩	౧౪	○॥ పూ శు ౪౫-౩౭ రో ౮-౮ సా ౧-౩౮ వ ౫౨-౧౦ భ ౧౦-౩౭ ౧-౯ త్యా ౩-౪౩ అన్వాధానం దత్తాత్రేయజయంతీ లవణదానం క్రాం భో ౫-౦చ౧౩ [రవిః ౫౦-౦ యోగః భో ౪-౪౯చ౧౪
18	౪	౧౫	కృ॥ శ ప్రతి ౪౫-౫౫ మృ ౩-౫౫ అ ౫౫-౫౨ వ ౫౫-౫౧ బా ౧-౪౧ ౭-౩ త్యా ౩-౪౪ అహః ౨౭-౩౪ మూ ౨
19	౫	౧౬	ద్వి॥ ఆ ౩౪-౬ పున ౫౫-౫౬ బ ౩౮-౧౧ తై ౫౫-౫౪ రా ౦-౧౮ త్యా ౩-౪౫ రవే భో ౪-౩౮చ౧౫
20	౬	౧౭	తృ॥ సో ౨౮-౫౧ పుష్య ౫౨-౩౪ వి ౩౦-౫౦ వరి ౧ ౨౯ ది ౧౪-౪౯ త్యా ౩-౪౫ ప్రదోషః భో ౪-౨౮చ౧౬
21	౭	౧౮	చ॥ మం ౨౪-౧౪ ఆశ్రేష ౫౪ వై ౨౪-౧౪ బా ౨౪-౧౪ ౨౩-౦ త్యా ౩-౪౯ చతుర్థీతిథిః కువేరావే భో ౪-౧౭చ౧౭
22	౮	౧౯	ప॥ బు ౨౦-౨౫ మఘ ౪౮ వి ౧౭-౫౦ తై ౨౦-౨౫ ది ౧౯ త్యా ౩-౫౩ అహః ౨౭-౩౦ మూల ౩ రవిః ౧-౪౦ భో ౪-౬చ౧౮
23	౯	౨౦	ష॥ గు ౧౭-౩౩ పూఫ ౪౭-౨౦ ప్రీ ౧౨-౨౪ వ ౧౭-౩౩ ౭-౫౨ త్యా ౩-౫౨ సప్తమీతిథిః ప్రదోషః భో ౩-౫౫చ౧౯ [భో ౩-౪౪
24	౧౦	౨౧	స॥ శు ౧౫-౪౮ ఉఫ ౪౭-౪౦ ఆయు ౭-౫౦ బ ౧౫-౪౮ ది ౫౨-౨౬ త్యా ౪-౧ అష్టమీతిథిః త్రిస్పృష్టాః ఉభయానధ్యాయః
25	౧౧	౨౨	అ॥ శ ౧౫-౧౫ హ ౪౯-౧౨ సౌ ౪-౫౯ కౌ ౧౫-౧౫ ది ౧౨ త్యా ౪-౬ అహః ౨౭-౩౦ మూ ౪ రవిః ౧౭-౧౪ నవమీతిథిః శవే
26	౧౨	౨౩	న॥ ఆ ౧౬-౦ చి ౫౨-౨౯ శో ౧-౨౯ అతి ౫౮-౨౯ గ ౧౬-౦ ది ౧౦-౯ త్యా ౪-౧౧ దశమీతిథిః భో ౩-౨౨చ౨౦ [భో ౩-౩౩చ౨౧
27	౧౩	౨౪	ద॥ సో ౧౮-౨౫ స్వా ౫౬-౨౫ సుక ౫౮-౫౦ భ ౧౮-౨౬ ౫౮ త్యా ౪-౧౬ శూన్యతిథిః శవే భో ౩-౧౧చ౨౩
28	౧౪	౨౫	ఏ॥ మం ౨౧-౧౯ వి ౬౦-౦ ధృ ౫౯-౫౦ బా ౨౧-౧౯ ది ౧౧-౧౪ త్యా ౪-౨౧ అహః ౨౭-౩౪ పూషా ౧ రవిః ౩౨-౪౦ ఏకాదశీతిథిః సర్వేషాం ౧౧శుక్రమాఘ్యారంభః భో ౩-౧చ౨౪ [భో ౨-౫౦చ౨౫
29	౧౫	౨౬	ద్వా॥ బు ౨౫-౩౭ వి ౧-౧౩ శూ ౫౯-౫౦ తై ౨౯-౩౭ ది ౨-౧౫ త్యా ౪-౨౫ ద్వాదశీతిథిః ఉభయప్రదోషః
30	౧౬	౨౭	త్ర॥ గు ౩౦-౪౦ అనూ ౭-౨౫ గం ౬౦-౧౦ వ ౩౦-౪౦ ది ౨-౫౬ త్యా ౪-౨౬ మాసశివరాత్రిః క్రాం భో ౨-౩౯చ౨౬
31	౧౭	౨౮	చతు॥ శు ౩౬-౮ జ్యే ౧౩-౫౨ గం ౧-౧౪ భ ౩-౨౪ త్యాజ్యాభావః అహః ౨౭-౩౮ పూషా ౨ రవిః ౪౮-౦ అనధ్యయన భో ౨-౨౮చ౨౭ [పిండపితృయజ్ఞః హూణసంవత్సరాది భో ౨-౧౮చ౨౮
1	౧౮	౨౯	●॥ అమా శ ౪౧-౩౪ మూ ౨౦-౨౫ వృ ౨-౩౫ చ ౫౧-౨౫ త్యా ౪-౨౬ రా ౧౯-౧౬ త్యా ౪-౨౫ అన్వాధానం

కుజచారః	౧౧కు-మూ౩బు౪ ౩-౭	౧౪కు-మూ౪వక్రీబు౬-౪౬	౧౯కు-జ్యే౨శుక్రః౮,౫౪	రాహుకేతుచారా న స్తః
౧౧కు-ధని౧కు౫౦-౫౩	౩సో-మూ౪బు౯-౫౦	గురుచారః	౨౨ఆ-జ్యే౩శుక్రః౪౭-౪౮	శ కే
౫బు-ధ౨కు౧౬-౧౫	౫బు-పూ౧బు౪౯-౩౪	౨౧శ-ఉషా౪గురుః౩౫-౦	౫బు-జ్యే౪శుక్రః౨౭-౨౨	౧౧౨బు-ధను ర
౯ఆ-ధ౩కుం౭కు౪౧-౫	౮శ-పూషా౩బు౩౭-౫౩	శుక్రచారః	౮శ-మూ౧ధనుశు౪-౨౪	౯ఆ-కుంభే కు
౧౫కు-ధ౪కు౫౯	౧౨బు-పూషా౩బు౨౨,౩౬	౧౧కు-అనూ౧శుక్ర౫౩-౮	౧౦సో-మూ౨శు౪౫-౨	౨౧శ-ధనుషి
౨౪మ-శత౧కు౨౯-౧౬	౨౪మ-బుధవక్రారంభః	౩సో-అనూ౨శుక్రః౩౩-౨	౧౨మ-ప్రాగస్తమితః	గు శుక్రః
౮శ-శ౨కు౫౩-౪౪	౨౭కు-పశ్చాదస్తమితో బుధ	౬గు-అనూ౩శుక్రః౧౩-౨	౧౩గు-మూ౩శు౨౩-౪౯	కు
౧౩గు-శ౩కు౧౭-౩౦	౮శ-పూషా౨వక్రీ౧౯-౪౪	౮శ-అనూ౪శుక్రః౫౧-౦	శనిచారః	బు రరాహు ●
బుధచారః	౧౧మ-పూషా౧వక్రీ౧౯-౨౩	౧౧మ-జ్యే౧శుక్రః౨౯-౫౧	౧౧కు-శనివక్రత్యాగః	

1938 సం॥ జనవరినెల

2	౧౯	౩౦	శు॥ఆ ప్రత౬-౩౦ పూ.షా.౨౬ ౩౭ వృ౩-౪౩ కిం౧౪-౨౮ ౨౦-౪౭ త్యాజ్య-౨౨ యోగః ౦ క్రాం౦ భో౨-౭చ౨౯
3	౨౦	౧	ద్వి॥సో౫౦-౩౪ ఉ.షా.౩౬-౬ వ్యా౪-౨౫ బా౧౮-౩౨ రా౧౫-౨౨ త్యాజ్య-౧౮ చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః ౧-౫
4	౨౧	౨	తృ॥మం౫౩-౪౩ శ్ర౩౬-౪౧ వ్యా౪ ౨౭ తై౨౨-౧౦ రా౧౯-౩౩ త్యాజ్య-౧౪ హ౨౭-౪౨ పూ.షా.౩౭ వృ౩-౦ భో౧-౪౫
5	౨౨	౩	॥బు౫౫-౨౪ ధ౪౦-౬ వ౩-౩౬ వ౨౪-౮ రా౩౧-౨ త్యాజ్య-౯ ప్రదోషః భో౧-౩ చ౨ [తిలఖాత్ చ౧
6	౨౩	౪	ప॥గు౫౫-౫౩ శత౪౨-౧౪ ౧-౫౦ వ్య౫౭-౨౮ బ౨౫-౪౦ శేషః ౨-౫౩౦ ౩౦-౪౭ ... క్రాం భో౧-౨౩చ౩
7	౨౪	౫	ష॥ ౫౫-౧౬ పూ.భా.౪౩-౯ వరీ౫౫-౩ ౨కౌ౨౫-౩౫ శే౨-౩౩ పునస్త్రైజ్ఞ్యసాధనః ... పూ.షా.౪ రవిః౧౮-౫౦
8	౨౫	౬	స॥శు౩-౨౯ ఉ.భా.౪౨-౫౨ పరి౫౦-౪౦ గ౨౪-౯ వి౭-౩ త్యాజ్య-౫౯ శక్రాం ప్రదోషః ౧-౧౮౫ [భో౧-౧౨చ౪
9	౨౬	౭	అ॥శని-౫౩ రేవ౧-౩౧ శి౫-౧౯ వ౨౧-౨౭ ౧౨-౧౨ త్యాజ్య-౫౫ నక్షత్ర మహాతిమహాద్వి-౫౧ ౦-౫౦
10	౨౭	౮	న॥సో౪౫-౫౧ అశ్వి౩౯-౧౬ ౩౮-౪౦ బా౧౭-౫౧౮-౪ త్యాజ్య-౫౧ ... ఉ.షా.౧౨౭ ౩౩-౫౯
11	౨౮	౯	ద॥మం౪౧-౦ భ౩౬-౯ సా౩౨-౧ తై౧౩-౨౫౭౨-౦ త్యాజ్య-౪౮ రావే భో౦-౨౮ చ౮ [భో౦-౩౯చ౭
12	౨౯	౧౦	ఏ॥బు౩౫-౩౬ కృ౩౨ ౩౧ ౨౪-౩౪ వ౮-౧౮౪ త్యాజ్య-౨౦ సర్వేషాం వైకుంఠైకాదశీ త్రిస్పృశో ద్వార దర్శనం రైవతేమన్వాదిః భో౦-౧౭౯
13	౧	౧౧	ద్వా॥గురు-౫౨ రో౨౮-౩౦ ౧౬-౫౪ త౨౧-౫౧ త్యాజ్య-౪౪ ౧౩-౪౨ త్యాజ్య-౪౩ అహః ౨౭-౫౦ ఉ.షా.౨ మకరేరవిః౩౫-౪౬ త్రిరిక్రమద్వాదశీ కే క్రాం భో౦-౬చ౧౦
14	౨	౧౨	త్ర॥శు౨౩-౫౭ మృ౨౪-౧౯ బ్ర౯-౦ తై-౩-౫౭ రా౧౬-౨ త్యాజ్య-౪౩ త్రయోదశీతిథిః ఉదయాది౧౫-౪౬ ఉత్తరాయణ పుణ్యకాలః రవేః నక్తవ్రత చతుష్టయం భో౪-౩౫౬౧౧ [పూర్ణిమ భో౪-౨౫చ౧౨
15	౩	౧౩	చతు॥శని-౫౮ ఆ౨౦-౧౦౨-౪ వై౫౨-౧౫ గ౧౮-౫౨౦-౧ త్యాజ్య-౪ తిథిద్వయం అన్వాధానం హిమశోధన
16	౪	౧౪	○పూ॥ఆ౧౨-౩౦ పున౧౬-౧౭ వి౪౫-౫౩ బ౧౨-౩౦ రా౭-౧౭ త్యాజ్య-౪౬ మాఘ్యారంభః ప్రతిపత్తిథిః పద్మ సాల్యయోగః భో౪-౧౬చ౧౩ [భో౪-౬చ౧౪
17	౫	౧౫	కృ॥సో ప్ర౭-౨౦ పుష్య౧౨-౫౨ పీ౩౮-౫౨కౌ౭-౨౦౪ ౧౫-౩౦ త్యాజ్య-౪౯ అహః ౨౭-౫౨ ఉ.షా.౩ రవిః౨౨-౩౦
18	౬	౧౬	ద్వి॥మం౨-౪౬ ఏ.ఆశ్లే౫౬-౧౪ శో౧౦-౩ ఆయు౩౨-౨౯ ౨౬-౪౬ రా౧౧-౯ త్యాజ్య-౫౨ అవమ రావే భో౩-౫౭చ౧౫
19	౭	౧౭	చ॥బు౫౫-౫౯ మఘ-౪సౌ౨౬-౪౭ బ౨౭-౨౩ దీ౨౭-౪౪ త్యాజ్య-౫౬ గౌరీచతుర్థీ ప్రదోషః భో౩-౪౭చ౧౬
20	౮	౧౮	ప॥గు౫౪ ౨౧ పూ.ఫ౭-౪౪శో౨౧-౫౬కౌ౨౫-౧౦ ది౨౫-౪ త్యాజ్య-౦ అహః ౨౭-౫౬ ఉ.షా.౪ రవిః ౨౧-౦ కుంభాయనం
21	౯	౧౯	ష॥శు౫౩-౫౫ ఉ.ఫ౭-౧౧ అతి౧౭-౫౫ గ౨౪-౮౦-౪౩ త్యాజ్య-౫ భో౩-౨౮చ౧౮ [౪౧-౪౧ భో౩-౩౮చ౧౭
22	౧౦	౨౦	స॥శ౫౪-౪౪ హ౩౦ సు౧౪-౮ భ౨౪-౧౯రా౧-౨౨ త్యాజ్య-౧౦ తి సోమ్రకాలః శవే ప్రదోషః భో౩-౯చ౧౯
23	౧౧	౨౧	అ॥ఆ౫౬ ౫౬చి౧౧-౩ ధృ౧౨ ౫౯బా౨౫-౫౦ ది౨౫-౫౫ త్యాజ్య-౧౫ అహః ౨౭-౫౮ శ్రవిష్ఠ౭-౧౮ వే అనధ్యా
24	౧౨	౨౨	న॥సో౬౦-౧౦ స్వా౧౪-౫౦ శూ౧౨-౦ తై౨౮-౪౬రా౨-౦ త్యాజ్య-౨౦ త్రికస్పృక్ భో౩-౦౨౧౧ [భో౩-౯చ౨౦
25	౧౩	౨౩	న॥మం౦౦-౩౭ వి౧౯-౪౪ గం౧౧-౫౦గ౦-౩౭ రా౨-౪౧ త్యాజ్య-౨౪ కేవే భో౨-౫౦చ౨౨ [భో౨-౪౧చ౨౩
26	౧౪	౨౪	ద॥బు౫-౦ అనూ౨౫-౩౧ వృ౧౨-౨౫౯-౦ ౭౧౨-౫౬ త్యాజ్య-౨౬ అహః ౨౮-౨ శ్రవణ౫ ౨- రా క్రాం
27	౧౫	౨౫	ఏ॥గు౧౦-౬ జ్యే౩౧-౫౩ వృ౧౩-౩౧ బా౧౦-౬ త్యాజ్యాభావః సర్వేషామేకాదశీ భో౨-౩౧చ౨౪ [భో౨-౨౨చ౨౫
28	౧౬	౨౬	ద్వా॥శు౧౫ ౩౭ మూ౩౮-౨౮ వ్యా౧౫-౫౦ తై౧౫-౩౨ రా౫-౫౪ త్యాజ్య-౧౬ త్రయోదశీతిథిః తిః ద్వాదశీ ప్రదోషః
29	౧౭	౨౭	త్ర॥శ౨౦-౫౨ పూ.షా.౪౪-౯ వా౧౬-౮౨౦-౫౨౨౫-౦ త్యాజ్య అహూర్త్యతిథిః మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం భో౨ ౧౨చ౨౬ [భో౨-౩చ౨౭
30	౧౮	౨౮	చతు॥ఆ౨౫-౪౦ ఉ.షా.౫౦-౩౨ వ౧౭-౨౪౨౫-౪౦ ది౬-౪౩ త్యాజ్య-౨౩ అహః౨౮-౧౨ శ్రవిష్ఠ౩ రవిః౮-౫౨ చతుర్దశీతిథిః
31	౧౯	౨౯	● అమా॥సో౨౯-౪౦ శ్ర౫౫-౨౬ సి౧౭-౨౦ నా౨౯-౪౦ ది౧-౨౧ త్యాజ్య-౨౦ అన్వాధానంపిండపితృయజ్ఞం కేవేరక్రాం మహోదయతుల్యాలభ్యయోగః౧౭ప్ర. భో౧-౫౩చ౨౮

కుజచారః	౭౪-ప్రాగుదితో బుధః	౧౫ఆ-పశ్చాదస్తమితో గురు	౫గు-ఉ.షా.౩శు౩ ౭-౦	
కు౨సో-౪౪కు౪౧-౫౦	౧౦మ-బుధవక్రత్యాగః	శ్రవ౨గురుః౫౬-౪౭	౮ఆ-ఉ.షా.౪శు౧౬-౩౭	
౩శ-పూ.భా.౧కు౬-౫౯	౧౧బు-మూ౩బుబుధః	బ౩౦సో-శ్ర౩గురుః౧-౦	౯మ-శ్ర౧శు౫౪-౩	కు౧౨గు-మకరేర
౧౧బు-పూ.భా.౧కు౩౦,౪౧	౨౭-౨౭	శుక్రచారః	౧౨శు-శ్ర౨శు౩౪-౦	బ౬శు మీనేకుజ
౧౫ఆ-పూ.భా.౩కు౫౫-౫	బ౧సో-మూ౪బు౪౬-౧౦	శు౧ఆ-మూ౪శుక్రః౩-౦	౩౦సో-శ్ర౩శు౧౪-౪	బ౧సో-మకరే
బ౬శు-పూ.భా.౪మీ.కు౨౦-౩౮	౬శు-పూ.షా.౧బు౨౬-౨౮	౩మ-పూ.షా.౧శుక్రః౪౩-౨	శనిచారః	శుక్రః
౯మ-ఉ.భా.౧కు౪౬-౫౬	౯సో-పూ.షా.౨బు౨౨-౦	శు౬శు పూ.షా.౨శు౨౧-౧౦	శు౧౭శ-ఉ.భా.౨బుశనిః	రా
౧౪ఆ-ఉ.భా.౨కు౧౪-౬	౧౧గు పూ.షా.౩బు-౧౦-౨౪	౯శు. పూ.షా.౩శు ౦-౩౭	౧౧-౪	
బుధచారః	౧౩౭-పూ.షా.౪బు౪౮-౨	౧౧బు-పూ.షా.౪శు౩౯-౧	రాహుకేతుచారాః	
శు౨సో-మూ౩వక్రీబు౫.౪౧	గురుచారః	౧౪శ-ఉ.షా.౧శు౧౮-౩౦	బ౪బు-అనూ౨రాహుః	
౬శు-మూ౧బుధః౧-౦	శు౧ఆ-శ్ర౧గురుః౩౦-౩౭	బ౧సో-ఉ.షా.౨శు౫౭-౪౫	కృ౪కేతుః౫౦-౪	

1938 ఫిబ్రవరి ౹ మాఘ శుద్ధ ౹ కుంభ మాసం

1	౨౦	౩౦	॥ప్ర మం౩౨-౩౨ధని౯-౧౯శత౧౬-౫౨శి౧౦-౬౬-౩త్యా౪-౧౫యోగః మాఘస్నానారంభః భో౧-౪౪చ౨౯
2	౨౧	౧	శ్వా॥బు౩౪-౧౯౬౦-౧౦పరి౧౫-౩౦బా౩-౨౧౭౧౭-౫౩త్యా౪-౧౦అహః౨౮-౧౮ శుక్రః౨౫-౯భో౧-౩౪చ౩౦
3	౨౨	౨	తృ॥గు౩౪-౨౯శ౧-౨౫పరి౧౩-౨౨౪-౨౦౭౧౭-౪౪త్యా౪-౫ఉభయప్రదోషః భో౧-౨౫శిల[illegible]
4	౨౩	౩	చ॥శు౩౩-౩౪పూభా౨-౩౫శి౯-౪౦వ౪-౨౯౨౯-౩౫త్యా౪-౦కుందచతుర్థి ప్రపదం భో౧-౧౫౧౯ శుక్రం భో౧-౬
5	౨౪	౪	ప॥శ౩౧ ౨౪ఉభా౨-౩౩౫-౧౭బ౨-౨౮ ౩-౩౬త్యా౩-౫౬అహః౨౮ ౨౪ఘని ౧౨వి [illegible] శ్రీ పంచమీ
6	౨౫	౫	ష॥ఆ౨౮-౯రే౧-౨౭అశ్వి౫౮-౧౨పా౦-౬౫౪-౧౦తై౨౮-౯రా౨౧ ౩౧త్యా౩-౫౨షష్ఠీతిథిః ప్రదోషః భో౧-౫౬
7	౨౬	౬	స॥సో౨౪-౨భ౫౬-౪౨౯౪౭-౨౭వ౨౪-౨౦౨-౨౭త్యా౩-౪౮సప్తమీతిథిః వైవస్వత మన్వాదిః రథసప్తమీ
			సూర్యచంద్రవ్రతం శ్రీ ఆగిరిపల్లి శోభనాచలస్వామినాం రథోత్సవః ఉత్తరాయణ భోగ్యః రాత్రే [illegible]
8	౨౭	౭	అ॥మం౧౯-౧౯కృ౫౩-౧౮బర౦-౩౦౭౧౯-౧౦౭౨౪ ౫౬ అ౨౮-౩౦ [illegible] భీష్మాష్టమీ
9	౨౮	౮	న॥బు౧౩-౨౪రో౪౯-౯౨౩౨-౪౭కౌ౧౩-౪౨[illegible]-౦దశమీతిథిః మధ్వనవమీ [illegible]
10	౨౯	౯	ద॥గు౭-౫౫మృ౪౪-౫౯౨౪ ౫౯౨౭-[illegible]-౧౧త్యా౩-౪౩సుదర్శన [illegible] స్నానం [illegible] ఉప
			వాసః భో౦-౨౦చ౨౮ [illegible]
11	౩౦	౧౦	ఏ॥శు౨-౦౯పునః౪౪-౨౮ఆర్ద్ర ౪౦-౪౬౬౧౭-౬భ౨-౦౨౪-౩౧త్యా౩ [illegible] తిలపద్మవ్రతం [illegible]
12	౧	౧౧	త్ర॥శ౫౦-౨౪పున౩౬-౪౯ప్రీ౯-౨౦కౌ౨౩-౨౩౭౮ ౪౬త్యా౩-౪౪౪-౨౭-౦త్యా [illegible] అహః [illegible] కుంభ
			రవిః౧౭-౨ఉదయాది౧-౨ప హరిపదపుణ్యకాలః శనిత్రయోదశి [illegible]
13	౨	౧౨	చతు॥ఆ౪౫-౧౫పుష్య౩౩-౧౬ఆయు౧-౪౯సౌ౨-౪౪౪౧౭-౫౦త్యాజ్యభావః [illegible]
14	౩	౧౩	○॥పూ సో౪౦ ౪౫ఆశ్లే౩౦-౨౦శో౪౮-౦భ౧౩-౦ద౩-౪౦త్యా౩-[illegible]-౧౫అన్వాధానం పాం
			సద్వీప శ్రీవేణుగోపాలస్వామినాం కల్యాణోత్సవః సింధుస్నానం తిలపాత్రకం [illegible]
			రవే రాత్రే భో౩-౫౩చ౧౨ [౩౪-[illegible]
15	౪	౧౪	కృ॥ప్ర మం౩౭-౧౦మ౨౮-౧౧అతి౪౨-౧౧బా౮-౫౭శేషః౩-౭రా౧౯-౧త్యా౩-౫౪[illegible] ధనిష్ఠరవిః
16	౫	౧౫	ద్వి॥బు౩౪-౨౪పూఫ౨౪-౫౮సు౩౭-౪తై౫-౪౭రా౧౬-౮త్యా౩-౫౯ భో౩-౩౭[illegible]
17	౬	౧౬	తృ॥గు౩౨-౪౮ఉఫ౨౬-౪౯ధృ౩౨-౨౨వ౩౩-౩౬రా౧౯-౧౮త్యా౪-౪కవే ఉభయప్రదోషః భో౩-[illegible]
18	౭	౧౭	చ॥శు౩౨-౨౪హ౨౭-౫౦శూ౨౯-౩౬బ౨ ౩౬రా౧౯-౪౨త్యా౪-౯అహః౨౮-౫౪శతభిషరవిః[illegible]శివభో౩-౨౦
19	౮	౧౮	ప॥శ౩౩-౨౧చి౩౦-౭గం౨౭-౨౨కౌ౨-౫౨రా౧౬-౦త్యా౪-౧౮వినాయక[illegible] భో౩-[illegible]
20	౯	౧౯	ష॥ఆ౩౫-౩౧స్వా౩౩-౩౮వృ౨౬-౭౪౪-౨౬రా౧౬-౫౫త్యా౪-౧౯[illegible] యోగః [illegible] భో౩-౩
21	౧౦	౨౦	స॥సో౩౮-౫౨వి౩౮-౧౭ధ్రు౨౫-౪౫భ౭-౧౮రా౨౦-౧౩త్యా౪-౨౨[illegible] భో౨-[illegible]
22	౧౧	౨౧	అ॥మం౪౩-౧౪అనూ౪౩-౫౨వ్యా౨౬-౧౧బా౧౧-౩౮౩౦ ౧౭త్యా౪-[illegible] శతభిషరవిః[illegible] కుంభ
23	౧౨	౨౨	న॥బు౪౮-౧౯జ్యే౫౦-౭హ౨౭-౧౨తై౧౫-౪౬శేషః౩-౪౪పునస్సాజ్యభావః [illegible]
24	౧౩	౨౩	ద॥గు౫౩-౪౯మూ౫౬-౪౬వ౨౮ ౩౩వ౨౧-౪౮రా౨౩-౧౪త్యా౪-౨౬భో౨-౩౦[illegible] [ద్వాదశం భో౨-[illegible]
25	౧౪	౨౪	ఏ॥శు౫౯-౫౯పూషా౬౦-౯సి౩౦-౦బ౬-౨౭ది౨౩-౨౨త్యా౪-౨౬అహః౨౯-౮శతభిషరవిః [illegible] ౩౦షట్తిలోపవాస
26	౧౫	౨౫	ద్వా॥శ౬౦-౧౦పూషా౩ ౧౫వ్య౩౧-౭కౌ౩౧-౨౫ది౨౫-౧౨త్యా౪-౨౪త్రిస్పృశ్య మధ్వరామానుజకావటః
27	౧౬	౨౬	ద్వా॥ఆ౩౪౬ఉషా౨౯వరి౩౧-౩౮తై౩-౪౬ది౧౫-౫౬త్యా౪-౨౦ప్రదోషః భో౨-[illegible] [భో౨-౧౩[illegible]
28	౧౭	౨౭	త్ర॥సో౭-౩౯శ్ర౧౪-౭పరి౩౧-౩౯వ౭-౩౬ది౨౪-౪౬త్యా౪-౧౬అహః౨౯-౧౬శతభిషరవిః[illegible]-౧౦ మహాశివరాత్రిః
			సావిత్రీకల్పః కే. వే అనధ్యయన రభో౨-౫౭[illegible] [గారక చతుర్దశి ద్వాపరయుగాది భో౧ [illegible]
1	౧౮	౨౮	చతు॥మం౧౦-౮ధని౧౮-౨ శ౩౦-౩౨శ౧౦-౮ [illegible]-౩౩త్యా౪-౧౧దర్శతిథిః అన్వాధానం కలియుగాంతః[illegible]
2	౧౯	౨౯	●॥అమా. బు౧౧-౪౫శత౨౦-౪౭సి౨౮-౩౧నా౧౧-౪౫రా౭-౪౯యోగః పిండపితృయజ్ఞః భో౧-౪౦

కుజచారః
కు౩గు-ఉభా౩కు౪౨-౨౬
౮మ-ఉభా౪కు౧౧-౨౯
౧౩శ-రే౧కు౪౧-౧౯
బ౩గు-రే౨కు౧౭-౪౧
౭సో-రే౩కు౪౨-౪౦
౧౨శ-రే౪కు౧౪-౩౭
౩౦బు-అశ్విని మేషకు
౪౮-౩౧

బుధచారః
కు౧మ-ఉషా౧బు౧౯-౧౫

౩గు-ఉషా౨మ బు౪౪-౨౭
౬ఆ-ఉషా౩బు౫-౪
౮మ-ఉషా౪బు౨౧ ౩౦
౧౦గు-శ్ర౧బు౩౭-౦
౧౩శ-శ్ర౨బు౪౬-౪౦
౧౫సో-శ్ర౩బు౫౬-౩౮
బ౩గు-శ్ర౪బు౧-౧౦
౫శ-ధ౧బు౪-౫౪
౬ఆ-ప్రాగస్తమితః
౭సో-ధని౨బు౬-౫౦
౯బు-ధ౩కుంబు౪-౫౩

౧౧గు-ధ౪బు౩-౨
౧౨శ-శ౧బు౫౭-౫
౧౩సో-శ౨బు౪౯-౨౧
౩౦బు-శ౩బు౪౦-౪౭
గురుచారః
కు౧౪ఆ-ప్రాగుదితో గురుః
౧౫సో-శ౪గు౬-౩౧
బ౧౩సో-ధ౧గు౨౯-౮
శుక్రచారః
కు౨బు-శ౪కు౫౩-౫౨
౫శ-ధ౧ కి౨-౨౨

కు౯మ-ధ౨కు౧౧-౪౭
౧౦గు-ధ౩కుకు౫౧-౭
౧౪ఆ-ధ౪కు౩౦-౪౭
బ౨బు శ౧కు౧౦-౪
౪కు-శ౨కు౪౯-౪౫
౭సో-శ౩కు౨౯-౪౮
౧౦గు-శ౪కు౯-౩౧
౧౨శ-పూభా౧కు౪౯-౧౭
౧౪మ-పూభా౨కు౨౮ ౫౭
శనిచారః
బ౫శ-ఉభా౩శ౧౪-౩౩

రాహుకేతుచారః
రాహు	కేతు	
	కు౧౩శ-కుంభే గ	
	బ౩౦బు-మే కు	
గకు	కు౩గు-మకరే బు	
కు	బు౯బు-కుం భేగః	
	కు౧౦బు-కుం కు	
బు	గా	

స్వ స్తిశ్రీ ఈశ్వరసంవత్సర ఫాల్గుణమాసః శాలివాహనశకః ౧౮౫౯ కల్యాది ౫౦౩౮ హిజరి 1357 ఫసలీ ౧౩౪౭

1938 సం॥ మార్చి నెల — కుంభమాసం / మీనమాసం — మొహరం / సఫరు నెల

3	౨౦	౩౦	గు॥ సు ప్రథ ౧-౫౫ పూభా ౨౨-౧౬ సా ౨౫-౩౦ బ ౧౧-౫౫ త్యా ౧-౧౮ ద్వితీయాతిథిః చంద్రోదయః దక్షిణశృంగః భో౧-౩౨చ౨౯ [శుక్రాం భో౧-౨౩ మొహరంచ౧
4	౨౧	౩౧	శు॥ ద్వి ౧౦-౪౮ ఉభా ౨౨-౩౨ శు ౨౧-౩౦ కౌ ౧౦-౪౮ రా ౨౨-౪౦ త్యా౩-౫౬ అహః ౨౯-౨౬ పూభా౧ రవిః ౬-౪౨
5	౨౨	౧	శ॥ తృ ౮-౩౧ రే ౨౧-౩౯ ౧౬-౩౫ గ ౮-౩౧ త్యాజ్యాభావః భో౧-౧౫చ౨
6	౨౩	౨	ఆ॥ చ ౫-౧౩ అశ్వి ౧౯-౪౮ బ్ర ౧౦-౫౫ భ ౫-౧౩ ఆ ౧౦-౬ త్యా౩-౫౩ రా ౧౩-౧౨ త్యా౩-౪౯ కుంభ్రాం భో౧-౬చ౩
7	౨౪	౩	సో॥ పం ౧-౦ విష్కం ౧౫-౧౪ భ ౧౬-౬ ఐ ౪-౩౦ వై ౫౩-౧౩ బా ౧-౦ రా ౧౫-౫౩ త్యా౩-౪౬ అహః ౨౯-౩౪ పూభా౨ రవిః ౨౬-౨౪ అవమరావే భో౦-౫౮చ౪
8	౨౫	౪	మం॥ మం ౫౦-౩౫ కృ ౧౩-౪౬ శు ౫౦-౧౧౯ ౨౩-౨౫ రా ౨౧-౩౬ త్యా౩-౪౫ కామన ప్తమికేక్రాం భో౦-౫౦చ౫
9	౨౬	౫	బు॥ షష్ఠ ౪౪-౪౨ రో ౯-౫౬ ప్రీతి ౨-౨౯ బ ౬-౩౯ ది ౨౩-౦ త్యా౩-౪౪ దుర్గాష్టమీవ్రతం బుధాష్టమీ భో౦-౪౨చ౬
10	౨౭	౬	గు॥ స ౩౮ ఆయుష్మా ౫౧-౩౫ కౌ ౬౪ బా ౧౧ ౪౨ ది ౫౨ త్యా౩-౪౦ అహః ౨౯-౪౨ పూభా౩ రవిః ౬-౨౩ భో౦-౩౩
11	౨౮	౭	శు॥ ౩౨-౪౬ ఆర్ద్రా౧-౪౦ పునర్వసు ౫౬ సౌ ౧౬ ౫౩ తై ౫౪ ౨౯ త్యా౩-౪౪ భో౦ ౨౫చ౭ [దశి భో౦-౧౬
12	౨౯	౮	శ॥ ఏ ౨౬-౯ పుష్య ౫౩-౫౪ శో ౧౯-౧౯ భ ౨౬-౯ ౧౬-౨ త్యా౩-౫౫ ఏకాదశీతిథిః సర్వేషామేకాదశి ఆమలక్యేకా
13	౩౦	౯	ఆ॥ ద్వా ౨౧-౫౮ ఆశ్లే ౫౦-౪౬ అతి ౧౨-౬ బా ౨౧-౮ ది ౨౪-౧౪ త్యా౩-౪౬ తిథిద్వయం నృసింహద్వాదశి రావే భో౦-౯
14	౧	౧౦	త్ర॥ సో ౧౬-౨౫ మఖ ౪౮-౨౬ సు ౫-౨౫ కృ ౫౩-౪౧ తై ౧౬-౨౫ ౧౯-౩౫ త్యా౩-౫౦ అహః ౨౯-౫౦ పూభా౪ మీనే రవిః ౬-౫౫ చతుర్దశీతిథిః కామదహనం ప్రవేశాద్ఘ౩-౫౫ షడ్శీతిపుణ్యకాలః భో౦-౧చ౧౧
15	౨	౧౧	చ॥ మం ౧౩-౪౮ పూఫ ౪౬-౫౦ శూ ౫౩-౩౯ వ ౧౩-౪౮ ౬-౫౩ పూర్ణిమాతిథిః బ్రహ్మసావర్ణికమన్వాదిః హోళిక
16	౩	౧౨	○॥ పూ బు ౧౧-౪౬ ఉఫ ౪౬-౩౧ ౪౯ ౨౦ బ ౧౧-౪ ది ౪ యోగకాలః భో౩-౪౬చ౧౩ [కువే భో౩-౫౫-చ౧౨
17	౪	౧౩	కృ॥ గు ప్ర ౯-౨౮ హ ౬-౧౪ వ్యా ౫౫-౫ కౌ ౯-౨౮ ది ౬-౪౬ అహః ౨౯-౫౬ ఉభా ౧ రవిః ౨౬-౯ రవే శవేభో౩-౩౯
18	౫	౧౪	శు॥ ద్వి ౯-౬ చి ౪౯-౧౨ ధ్రువ ౩-౨౨ గ ౯-౬ ది ౬-౫౪ త్యా౪-౮ చాతుర్మాస్య ద్వితీయా బ్రహ్మకల్పః భో౩-౩౧చ౧౫
19	౬	౧౫	శ॥ తృ ౧౦-౧౨ స్వా ౫౨-౨౬ వ్యా ౧-౫ భ ౧౦-౧౩ ౩-౫౬ త్యా౪-౧౩ భో౩-౨౩చ౧౬ [భో౩-౧౫చ౧౬
20	౭	౧౬	ఆ॥ చ ౧౨-౧౧ వి ౫౬ హ ౪౮ ౧-౩౩ బా ౧-౧౧ ది ౬-౨౬ త్యా౪-౧౮ అహః ౩౦-౨ ఉభా౨ రవిః ౪౮-౩౧ కేవే
21	౮	౧౭	సో॥ పం ౧౫-౩౨ అనూ ౬౦ ౧ వ ౪౧-౩౨ తై ౧౫-౩౨ ది ౬-౪౫ త్యా౪-౨౩ షష్ఠీతిథిః రాక్రాం భో౩-౬ [భో౨-౫౯
22	౯	౧౮	మం॥ మం ౧౯-౫౦ అనూ ౨-౩౭ సి ౨-౩౬ ౧౯-౫ ది ౧౬-౪౬ త్యా౪-౨౫ శూన్యతిథిః బాహ్యస్పత్యమానాబ్దాదిః రాక్రాం
23	౧౦	౧౯	బు॥ స ౨౪-౫౧ జ్యే ౮-౯ వ్య ౪౪ ౧ బ ౨౪-౫౧ త్యాజ్యాభావః సప్తమీతిథిః భో౨-౫౧చ౨౦
24	౧౧	౨౦	గు॥ అ ౩౦-౭ మూ ౧౫-౧ వరీ ౫౫-౩౫ కౌ ౩౦-౭ ది ౧౦-౪౬ త్యా౪-౨౬ రా ౧-౩౬ త్యా౪-౨౬ అహః ౩౦-౧౨ ఉభా౩ రవిః ౧౦-౨౬ త్రిస్పృష్టకాః అబ్దసంధిః శుభకర్మవర్జ్యంభో౨-౪౩చ౨౧
25	౧౨	౨౧	శు॥ న ౩౫-౯ పూషా ౨౧-౪౧ పరి ౫౫ తై ౨-౪౩ రా ౧౩-౨౬ త్యా౪-౨౪ భో౨-౩౫చ౨౨
26	౧౩	౨౨	శ॥ ద ౩౯-౫౬ ఉషా ౨౬-౪౪ శి ౬-౪౬ వ ౬-౩౭ రా ౭-౨౦ త్యా౪-౨౧ భో౨-౨౬చ౨౩ [౧౧కేవే భో౨-౧౯చ౨౪
27	౧౪	౨౩	ఆ॥ త్ర ౪౩-౪౦ శ్ర ౩౨-౫౯ సి ౬-౫౩ బ ౧౧-౪౯ రా ౧౩-౨౨ త్యా౪-౧౬ అహః ౩౦-౧౭ ఉభా ౪ రవిః ౩౨-౬ సర్వేషాం
28	౧౫	౨౪	సో॥ ద్వా ౪౬-౧౬ ధ ౩౬-౧౪ సా ౬-౧౫ కౌ ౪-౫౭ రా ౨౫-౪౭ త్యా౪-౧౨ ఉభయప్రదోషః భో౨-౧౧చ౨౫
29	౧౬	౨౫	మం॥ మం ౪౬-౩౭ శత ౪౦-౧౬ శు ౪౫-౩౬ గ ౧౬-౫౬ శేషః ౦-౨౦ రా ౨౬-౨౨ త్యా౪-౬ భో౨-౩చ౨౬
30	౧౬	౨౬	చతు॥ బు ౪౬-౪౧ పూభా ౪౨-౨౪ శు ౪౨-౫౫ బా ౧౬-౪౦ శేషః ౦-౫౧ పునస్త్యాజ్యాభావః అహః ౩౦-౨౪ రేగ రవిః ౫౪-౭ మాసశివరాత్రిః అనధ్యయనం భో౧-౫౫చ౨౬ [భో౧-౪౬చ౨౭
31	౧౮	౨౬	●॥ అమా గు ౪౬-౩౧ ఉభా ౪౨-౩౬ బ్ర ౩౯-౧౫చ౧౬ ౬౬-౧౫ త్యా౪-౨ అన్వాధానం పిండపితృయజ్ఞః శక్రాం
1	౧౯	౨౮	స్వ స్తిశ్రీ బహుధాన్య సం॥ చైత్ర శుక్ల ప్రతిపత్ శుక్రవారం ౪౪-౬ రే ౪౧-౫౯ ఐ ౩౪-౪౦ కిం ౧౫-౧౮ ది ౧౨-౧౪ త్యా౩-౫౬ యోగః భో౧-౩౮చ౨౯ శ్రీ శ్రీ శ్రీ

కుజచారః				
కుజచారః	౭బు-పూ౩బు౪౫-౨౧	౧౧అ, అశ్వి ౧మే బు౨౩,౪౮	౧౩సో-ఉభా౩శు౫౧-౪౦	౭౬బు-అనూ౧రాహుః
శు౫సో-అ౨శు౨౪-౪	౧౦శు-పూ౪మీబు౨౯-౧౬	౧౩మ-అశ్వి౨బు౪౮-౫౦	౭౧గు-ఉభా౪శు౩౩-౨	కృః౩ కేతుః౪౫-౧౨
౧౧శ-అశ్వి౩శు ౦-౫౨	౧౨అ-ఉభా౧బు౧౧-౩౨	గురుచారః	౪అ-రే౧శు౧౨-౫౫	
౧౫బు-అశ్వి౪శు౩౮-౨౨	శు౧౩సో-ఉభా౨బు౫౨-౧౦	శు౧౪మ-ధ౨గురుః౨౮-౦	౬మం-రే౨శు౫౫-౦	
బు౫సో-భ౧శు౧౬-౦	౧౫బు-ఉభా౩బు౩౩-౧౬	బ౩౦గు-ధ౩శుం-గు౧౮-౫౬	౯శు-రే౩శు౩౬-౨౬	
౯శు-భ౨శు౫౬-౩౮	బ౨శు-ఉభా౪బు౧౬-౨౨	శుక్రచారః	౧౨సో-రే౪శు౧౬-౩౮	
౧౪బు-భ౩శు౩౬-౩౬	౪అ-రేవ౧బు౧-౨౪	శు౨శు-పూభా౩శు౯-౩౬	౧౪బు-అ౧మే షేశు౫౯-౨	
బుధచారః	౫సో-రేవ౨బు౪౪-౪	౪అ-పూభా౪మీశు౫౦-౨౦	శనిచారః	
శు౨శు-శత౪బు౨౮-౩౮	౬మ-పశ్చాదుదితో బుధః	౭బు-ఉభా౧శుక్రః౩౦.౨౦	శు౧౧శ-పశ్చాదస్తమితః	
౪అ-పూభా౧బు౧౬-౨౬	౬బు-రే౩బు౩౪-౪౬	౧౧శ-ఉభా౨శుక్రః౧౧-౨౬	బ౩శ-ఉభా౪శనిః౧౫-౩౬	
౬మ-పూ౨బు౨-౩౫	౯శు-రే౪బు౨౮-౨	౧౨అ-పశ్చాదుదితశ్శుక్రః	రాహుకేతుచారా	

శ	శు	కే
	శు౧౩సో-మీ ర	
రబు	శు౧౦బు-మీ బు	
శు	బ౧౧అ-మే బు	
	బ౩౦గు-కుం గు	
గు	శు౪అ-మీ శుక్రః	
	బ౧౪బు-మే శు	
	రా	

ఓం

ప్ర స్తా వ న

ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైక మూర్తయే,
నిర్మలాయ ప్రసన్నాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీ సచ్చిదానందాత్మక విశ్వేశ్వర లీలావిలాసములు చిత్రవిచిత్రములు. సాపేక్షములైన విశ్వేశ్వర లీలా విలాసములు నిరపేక్షమైన ఆత్మానందమునందు సార్థకము లగుచున్నవి. బ్రహ్మాండ మనంతము. ద్వాదశాదిత్యాది మండలములు, నవగ్రహమండలములు, ౧౬౦,౦౦,౦౦,౦౦౦ తారాగణములు బ్రహ్మాండ పరిగణనమును దురూహ్యముచేయుచున్నవి. దూరస్థమైన తారలనుండి కాంతికిరణము భూగోళమును చేరుటకు అనేకకాంతి వత్సరములు కావలయును. అనంతమైన బ్రహ్మాండమునందు ౫,౭౫,౧౦,౦౦౦ మైళ్ల భూప్రదేశము, ౧౩,౯౪,౪౦,౦౦౦ మైళ్ల జలప్రదేశము చేరి ౧౯,౬౯,౫౦,౦౦౦ చదరపుమైళ్లు భూగోళపువిస్తీర్ణము. బ్రహ్మాండమునందు భూగోళ మొక స్వల్పప్రదేశము. భూగోళ విస్తీర్ణమునం దాసియాఖండవిస్తీర్ణము ౧౭౦౭౮౦౫౦, హిందూస్థాన విస్తీర్ణము ౧౮,౦౯,౦౦౦ గ్రేటుబ్రిటను విస్తీర్ణము ౨౧,౩౭౭ బ్రిటీషు సామ్రాజ్య విస్తీర్ణము ౧,౧౯,౦౯,౭౮౨ చదరపు మైళ్లు. బ్రిటీషు సామ్రాజ్య విస్తీర్ణము, సామ్రాజ్య జనసంఖ్య, సామ్రాజ్య ప్రజల కష్టసుఖములు ధర్మాత్ములకు ధర్మజిజ్ఞాసను జేయవలసిన యవసరమును విశదము చేయుచున్నవి. మానవ ధర్మాభ్యుదయమునందు ధర్మసంకల్పబలము సంకల్ప సిద్ధికి సాధనముగ నున్నది. ధర్మ సంకల్పములేని స్వదేశాభిమానము, సామ్రాజ్యాభిమానము, స్వజాతీయాభిమానము పరమానర్థములకు మూలమగుచున్నది. యూరపు రాజ్యములందు దినదిన ప్రవర్ధమానం బగుచున్న స్వార్థారాధనము, స్వజాతీయాభిమానము దురహంకారమునకు మూలమై ఆసురబలారాధనమును మితిమేరలు లేకను వ్యాపింప జేయుచున్నది. అఖండమైన బ్రహ్మాండమునందు స్వదేశస్వస్థల సంకల్ప సంకీర్తన సంస్మరణములు స్వార్థమునకు గాకను పరమార్థమునకు వినియోగించుట పురుషార్థమునకును, మానవధర్మాభ్యుదయమునకును, ప్రపంచశాంతికిని సాధనము. అనంతమైన కాలచక్రమునం దొక సంవత్సర ఫలసంస్మరణ మాత్మానుభవ సంస్మరణమునకు వినియోగపడుచున్నది. విశ్వప్రవృత్తియందు సాపేక్షములైన బ్రహ్మకల్పములు, పరార్థములు, కల్పములు, మన్వంతరములు, యుగములు, శకములు, చాంద్రమాస పరివృత్తులు, చాంద్రమానాబ్దములు, అయనములు, మాసములు నిరపేక్షమయిన ఆత్మానందమునకు నిమిత్తములుగ నున్నవి.

కాలమహార్ణవమునందు శాలివాహనశకాబ్దములు ౧౮౫౯, విక్రమార్కశకాబ్దములు ౧౯౯౪, క్రీస్తుశకాబ్దములు ౧౯౩౭, ఫసలీశకాబ్దములు ౧౩౪౫, భరతశకాబ్దములు ౫౦౭౯, కలియుగాది సౌరాబ్దములు ౫౦౩౮, సృష్ట్యాది సౌరాబ్దములు ౧,౯౫,౫౮,౮౫,౦౩౮ గతించినవి. కలియుగాదినుండియును ౮౪ చాంద్రమాన చాంద్రాయణ పరివృత్తులు ముగిసినవి. ౮౫ వ పరివృత్తియందు పదేండ్లు గతించినవి. పదకొండవయేడు ఈశ్వరసంవత్సర మారంభమైనది. బ్రహ్మకల్పమునందు, ద్వితీయ పరార్థమునందు, ప్రథమవర్షమునందు ప్రథమమాస పక్షదినములందు ౧౩ ఘటికలు ౪౨ విఘటికలు గతించినవి. అనంతమైన కాలచక్రమునం దొక చాంద్రమానాబ్ద చరిత్రము పరమతుచ్ఛమైనను దురవగాహముగ నున్నది.

అఖండమైన విశ్వ సంస్మరణమువలెను అనంతమైన కాలసంస్మరణమును నిరపేక్షమైన ఆత్మానందమునకు సాధనముగ నున్నది.

ఈశ్వర. చాంద్రమానాబ్దమునకు చంద్రుడు రాజు, సేనాధిపతి, అర్ఘాధిపుడు, మేఘాధిపుడు :— ఫలము - రాజు చంద్రుడగుటవలన శుభములు చేకూరుట, పశువృద్ధి, సస్యసంపత్తు, రోగహాని, సుఖము, వృష్టి మొదలగునవి కలుగును. సేనాధిపతి చంద్రుడగుటచేత మంచి వర్షము, జనులకారోగ్యము, గోవులు క్షీరప్రదములై యుండుట మొదలగు శుభములు సర్వదేశములందును వర్తించును. అర్ఘాధిపతి చంద్రుడగుటచేత దేశమంతటను మంచివర్షము, సస్యాభివృద్ధి, ధరల పెంపు కలుగును. చంద్రుని మేఘాధిపత్యముచే సువృష్టి, మంచిపంట, పశువులు క్షీరప్రదములై వృద్ధిగాంచుట కలుగును. మంత్రి కుజుడు. ఫలము - పురగ్రామ వనాదులు దహించబడుట, మధ్యమముగ వర్షించుట, యుద్ధభయము మొదలగు ఫలములు పౌండ్రకళింగ దేశములందు వర్తించును. సస్యాధిపతి శుక్రుడు. ఫలము - మాగాని మెట్టపంటలన్నియు బాగుగపండును. తెల్లభూములందు పంట బాగుండును. ఈ ఫలము ఘూర్జరయవన దేశములందు ఎక్కువగ వర్తించును. ధాన్యాధిపతి బుధుడు. ఫలము - మేఘములు వాయుపీడితములై సామాన్యముగ వర్షించును. ప్రభువులకు గ్లాని గలుగును. రసాధిపతి రవి. ఫలము-నెయ్యి, నూనె, తేనె మొదలగు రసవస్తువులకు ధరలు తగ్గును. నీరసాధిపతి గురువు. ఫలము-పోకలు, రత్నములు, బంగారము, ధాన్యములు, దూది, చర్మములు, పుష్పములు, మంచి గంధము మొదలగు వస్తువులు వృద్ధి నొందును. ద్విజులు సుఖము నొందెదరు. పురోహితుడు శుక్రుడు. ఫలము- సస్యవృద్ధి, రాజులకు నైతికవర్తన, బ్రాహ్మణులు శుభకర్మాసక్తులగుట కలుగును. పరీక్షకుడు గురువు. ఫలము - సస్యార్ఘస్పష్టులు బాగుండును. ప్రజలు అన్యోన్యానురాగులై యుందురు. పరీక్షకులు నీతియుక్తులై యుందురు. గణకుడు శని. ఫలము- గణకులు మందబుద్ధు లగుదురు. నువ్వులు, మినుములు, ఉలవలు బాగుగ ఫలించును. గ్రామపాలకుడు కుజుడు. ఫలము-గ్రామములం దగ్ని భయము, ఆకలి, శస్త్రవర్ష బాధలు. దైవజ్ఞుడు చంద్రుడు. ఫలము- మాగానిపంటలు, వృక్షజాతులు బాగుండును. పశుపాలకుడు గోపాలుడు. ఫలము-పశువులు మేతగలిగి సుఖమున నుండును. సస్యాభివృద్ధి యుండి ధరలు బాగుండును. స్థాన సంరక్షకుడు శ్రీకృష్ణుడు. ఫలము- గోవులు సుఖముగలవై బాగుగ పాలిచ్చును. ఈశ్వరసంవత్సర సామాన్య ఫలము:

ఈశ్వరాబ్దేశ్వరాక్ష్మేశాః జగదానందవర్ధకాః
అధ్వరే నిరతావిప్రాః స్వస్వధర్మరతాః పరే

ధాతృసంవత్సరము గత వత్సరములువలెను కాలప్రవాహమునందు లీనమైనను ఫలము మాత్రము నిత్యమైన ధర్మప్రయోజనమునందు సమన్వయమును పొందినది. గత సంవత్సరమునందు కుజరాజ్యాధిపత్యము పరమానర్థమునను గుణించినను జోస్యము సఫలముగాకుండుట ధర్మబల ఘటనము. ధాతృ సంవత్సరమునందు ప్రతిష్ఠితములైన సంగ్రామ సస్యము ఈశ్వర సంవత్సరమునందు మొలకలెత్తి బహుధాన్య సంవత్సరమునందు బహువిధములను ఫలించుట యీశ్వరసంకల్పముగను గనపడుచున్నది. యూరపు ఖండమునందు సకల రాజ్యములును మహాసంగ్రామ ప్రయత్నములను చేయుచున్న విధము భయంకరముగ నున్నది. రుద్రుడు ప్రళయతాండవము నేక్షణమున నుపక్రమించునో తెలియకున్నది. సంగ్రామ ప్రతికూలురును, సంగ్రామానుకూలురును సంగ్రామమునకు మహాస్వాగతము నొసంగుటకు సిద్ధముగనున్న విధమును సకల ప్రభుత్వప్రయత్నములు, ప్రజల యుత్సాహమును సువ్యక్తము చేయుచున్నవి. అయినను సంవత్సరారంభమునందు రుద్రుడు నటరాజమూర్తియై శాంతి నాట్యము ననుగ్రహించుటకు సంకల్పించుట సకల జనులకును విస్పష్ట ధర్మముగ నున్నది.

"శ్రీ పరమేశ్వరాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలస్యాగ్నేయప్రదేశే, కృష్ణాకావేర్యోర్మధ్యదేశే, ఈశ్వరనామ సంవత్సరే, ఉత్తరాయణే, వసంతఋతౌ, చైత్రమాసే, శుక్లపక్షే, ప్రథమాయాం, అశ్వినీనక్షత్రే, సోమవాసరే"

ధర్మసంరక్షణమును, ప్రపంచ శాంతిని, ప్రపంచ క్షేమములు సంకల్పించుట పరమార్థము, పురుషార్థము.

ధర్మపరిణామము

ప్రపంచ పరిణామమునందు ధర్మ పరిణామ మతిగుహ్యము. ధర్మము సమస్త ప్రపంచమునకును నాధారభూతమైనను ధర్మస్వరూప స్వభావములు దుర్గ్రాహ్యములయి దురారాధ్యములుగనున్నవి. నిత్యమైనధర్మము అనిత్యములైన దేశకాలపాత్రావరణములందుబహువిధములైననామరూపభావములను పరిస్ఫుటమగుచున్నది. అనేకములైన సామ్రాజ్యములు, జాతులు, యుగములు గతించినను, ధర్మము మాత్ర మవిచ్ఛిన్నముగను మానవ ధర్మాభ్యుదయమునకు పరిణామము పొందుచున్నది. వ్యక్తులు, జాతులు ధర్మవ్యాజమునను చేయుచున్న ఘోరకార్యములు ధర్మనామమునే పరిహాసాస్పదము చేసినవి. ప్రపంచేతిహాసములందు శ్వేతజాతులు సాయుధపాణులై స్వదేశీయులను నిరాయుధులజేసి దేశాక్రమణమును, ప్రజాస్వాతంత్ర్య నిర్బంధమును చేసిన విధము మానవధర్మేతిహాసములందు దారుణ దురధ్యాయము. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, హిందుస్తానము మొదలగు దేశములందు స్వదేశీయులు బానిసలై, ఆత్మవిశ్వాస విరహితులై కృశించి క్షీణించుచున్నారు. అమెరికాఖండమునందు ఆదిమవాసులు నామరూపములు లేక నశించి దేశము శ్వేతముఖులకు మాతృస్థానమైనది. ప్రపంచమునందు గల సుక్షేత్రములు, ఊషర క్షేత్రములు, జలస్థలమార్గములు, ఖనిజములు, సంపదలు శ్వేతజాతుల హస్తగతములైనవి. శ్వేతేతర దేశములందు స్వదేశీయులు విదేశీయులకు దాసానుదాసులై ప్రవర్తించుట మానవధర్మ పరిణామమునందు దురదృష్టాధ్యాయము. ప్రపంచమునందు గల ౧౮౫ కోట్లప్రజలందును ౧౪౦ కోట్ల ప్రజలు నిరంతరము పరదేశీయుల నాశ్రయించి జీవించుట మానవవికాసమునకును, ప్రపంచ వికాసమునకును, ప్రపంచ శాంతికిని ప్రతికూలము. ప్రపంచమునందలి సకలదేశములును శ్వేతజాతుల వశంగతమైనప్పుడు వారి రాజ్యములు పరస్పర వినాశనమునకు సాధనములగుట ప్రకృతి ధర్మము. స్వల్పమైన భూభాగములుగల ఇటలీ, జర్మనీ, జపాను రాజ్యములు మహారాజ్యముల ప్రతిఘటనమునకు పూనుకొనుటయందు విచిత్రములేదు. అయినను సంగ్రామ సాధనమునను చేయదలచిన ప్రతిఘటనము మానవధర్మమును మూలచ్ఛేదము చేయుటకే వినియోగపడగలదు.

యూరపురాజ్యములు సంపన్నములయి బలమును గలిగియున్నను వాటి స్థితిగతు లయోమయముగనున్నవి. దేశాదాయమంతయును సంగ్రామ సన్నాహమునకు వినియోగపడుచు ప్రజలన్నాతురులై పరితపించుచున్నారు. ధర్మము ధర్మసూత్రములందు గోచరించునటులు కార్యములందు గోచరించుటలేదు. ప్రేమతత్వమును బోధించుటకు క్రైస్తవబోధకులను ప్రపంచమునందంతటను సంరక్షించెడి యూరపు రాజ్యములు స్వదేశములందు ద్వేషగీతములను పాడుచు ద్వేషానలమును వ్యాపింపజేయుచున్నవి. జర్మనీయందు క్రీస్తుస్థానమును ఓడిం దేవత ఆక్రమించిన విధమును పరిహాసపాత్రమైనను విధివిహితమైనది. రుష్యాయందును క్రైస్తవమతము దీనదశయందున్నది. ఇటలీయందు ముస్సోలినీ ఆరాధన పీఠమధిష్ఠించుచున్నాడు. స్పెయినునందు విగ్రహము మతమునకును, బలమునకును ప్రబలుచున్న ప్రతిఘటనమును విశదము చేయుచున్నది. గ్రేటు బ్రిటను, ఫ్రాంసు మొదలగు రాజ్యములందును మత ప్రతిష్ఠ క్షీణించి, బలప్రతిష్ఠ వృద్ధియగుచున్నది. యూరపు రాజ్యములందు ధర్మప్రతిష్ఠ క్షీణించి, బలప్రతిష్ఠ దినదినాభివృద్ధిని పొందుచున్న విధమును రాజ్యములవలంబించుచున్న ఆయుధధారణ, వ్యయ, వ్యవహారములు వెల్లడి చేయుచున్నవి. యూరపు రాజ్యములన్నియును గతించిన పదేండ్లయందును ఆయుధ ధారణమున కర్బుదముల ద్రవ్యమును వ్యయము చేసినది. సంగ్రామ సన్నాహ వ్యయము రాను రాను వాయువేగముతో పెరుగుచున్నది. గ్రేటుబ్రిటను రాగల నాలుగేండ్లయందును [illegible] కోట్ల రూప్యములను సంగ్రామ సన్నాహములకు వ్యయముచేయుటకు చేసిన నిర్ణయములు జర్మను, రుష్యా, జపాను, ఫ్రాన్సు, ఇటలీ రాజ్యముల సంగ్రామ సన్నాహ ప్రయత్నములను ద్విగుణీకృతము చేసినవి. సకలరాజ్యములందును రాజ్యాధికారులు సంగ్రామ సన్నాహములు సంగ్రామనివారణమునకు మూలాధారమని ఘోషించుచున్నను సంగ్రామ ప్రయత్నములకు ఫలము మహాసంగ్రామము కాని శాంతి కాజాలదు. [illegible]

సంగ్రామానంతరము సర్వసంహారము గలిగినప్పుడు శాంతిపర్వము సంధికృతము. సర్వసంహారము శోక పూర్వమే శాంతి పర్వ స్థాపనము శ్రేయస్కరము, ధర్మసాధనము. కాని వర్తమానసంగ్రామసన్నిపాతావస్థయందు సంహారమే శాంతికి మూలమని యెంచదగియున్నది.

పశుబల ధర్మబలములు

గతించిన మహాసంగ్రామానంతరము ప్రపంచ మంతయును శాంతి ఘోష పెట్టినది. మహాసంగ్రామము నందు ౮౦,౦౦,౦౦౦ సైనికులు మృతినొంది ౭౨,౯౦౦ కోట్ల ద్రవ్యములు వ్యయమై ప్రజ లష్టకష్టములకు పాలైనపుడు సకలరాజ్యములందును సంగ్రామప్రతిఘటనము, శాంతి సుముఖత్వము ప్రబలినవి. కాని ఈ వైరాగ్యము శ్మశాన వైరాగ్యము వలెను వెంటనే అంతరించినది. ముస్సోలిని హిట్లరుగారులు యూరపురాజ్యములందు నూతన శకస్థాపనమున కుపక్రమించిరి. యూరపు రాజ్యములందు చిరకాల దుఃఖానుభవానంతరము క్రమవికాసమును పొందుచున్న ప్రజాస్వామ్య వికాసమునకు ప్రతిఘటనము గలిగినది. ప్రజాస్వామ్యమునకు మూలాధారములైన సమత్వము, స్వాతంత్ర్యము, సోదరత్వము, ధర్మముల స్థానము నియంతృత్వ మాక్రమించుచున్నది. సకల రాజ్యములందును విప్లవదేవత ప్రళయ తాండవమును జేయుచు మహాబలిని గోరుచున్నది. మహాబలి ఫలము నూహించుట దుర్లభమైనను భయంకర బలిదాన బీభత్సమును ప్రవర్ధమానంబగుచున్న చీనాజపానుసంగ్రామములు, గతించిన ఇటలీ అబిసీనియా యుద్ధము, ప్రవర్ధమాన మగుచున్న స్పెయిను విప్లవసంరంభము పశుబల విజృంభణమును, ప్రపంచము నావరించిన దుఃఖవేదనను విశదము చేయుచున్నవి. ప్రపంచము నందంతటను విజయధ్వానముల నడుమను దుఃఖవేదన తాండవమాడుచున్నది. నానారాజ్యములును చేరి "నాకాయుష్యము, నాకారోగ్యము, నాకైశ్వర్యము" మార్గమును విడిచి "సకలజనులు సుఖపడుగాక !" యని పని పూననంతవరకును ప్రపంచ శాంతి దుర్లభము. ఈ పరమార్థమును నానాజాతిసమితివ్యవహారములు కరతలామలకమును చేసినవి.

నానాజాతిసమితి

విజయధ్వానములతో ౧౯౨౦ వ సంవత్సరమునందు మహా సంగ్రామానంతరము ప్రారంభమైన నానాజాతిసమితి సాంఘిక సిద్ధాంతములను, ధర్మములను విమర్శించి నిర్ణయించుటకు కొంత యుపచరించినను సమితి మూలప్రయోజనమునకు నిరర్థకమైనది. అంతర్జాతీయ సహకార సంయోగములు యుద్ధ ప్రతిషేధమునకును, శాంతి స్థాపనమునకును నిరాధారములైనవి. జపాను చీనామీదను, ఇటలీ అబిసీనియామీదను నిర్నిమిత్తముగను స్వార్థారాధనమునకు దండయాత్రను చేయుచున్నను జర్మనీ రైనులాండు నాక్రమించినది. సర్ శామ్యుల్ హోర్, యాంథోనీ ఈడెన్ గార్లు విదేశాంగ రాజ్యాంగములం దవలంబించిన రాజనీతి ప్రపంచమునం దంతటను బ్రిటిష్ ప్రతిష్ఠా గౌరవములను క్షీణింపజేసినది. సమితికిలేని ప్రతిష్ఠ ప్రపంచ న్యాయస్థానమునకు కలుగజాలదు.

నానాజాతిసమితి ప్రబల రాజ్యముల స్వత్వసంరక్షణమునకును, దుర్బలరాజ్యముల పీడనమునకును, ఏర్పడినపథమును గతించిన పదేండ్ల వ్యవహారమును ఋజువు చేసినది. ప్రపంచమునందు శాంతిస్థాపనమునకు పూనుకొనగల పురుషుడు గాంధీ మహాత్ముడు. కాని పరువు ప్రతిష్ఠలు లేని శ్వేతేతర నాయకులను శ్వేత ప్రముఖులు కన్నెత్తిచూచుటయును దుర్లభము. అమెరికాయందు ప్రెసిడెంటుపదవిని నూతనముగ నధిష్ఠించిన రూజ్వెల్టుగారిమీద ప్రపంచ లక్ష్యము శాంతిస్థాపనమునకు ప్రసరించుచున్నది. కాని వర్తమాన పరిస్థితులందు శాంతిస్థాపన మెవ్వరికిని సాధ్యముకాదని జాతియుద్ధభిమాన దురహంకారములు వెల్లడి చేయుచున్నవి. సకలజాతులును సహమమామికను శాంతిస్థాపనమునకు గాకను సంగ్రామసన్నాహములకు జూపుట ప్రపంచము నావరించిన ఘోర దృష్టము. సకల దేశములందును రాజ్యాధికారుల స్వోత్కర్షకు, దంభాహంకార ప్రకటనములకు పూనుకొనుట పశుబలారాధన ప్రభావమును విశదము చేయుచున్నది.

యూరపు రాజ్యములు

యూరపు రాజ్యములు పూనిన యహమమామికకు హిట్లరుగారి ప్రసంగములు, వ్యవహారములు దివ్య వ్యాఖ్యానములు. ఆబాలగోపాలమందరి హృదయములందును హిట్లరు దేవత సుప్రతిష్ఠితము. నాజీవిజయ ఘోషలు

వ్యాపించినవి. జాతి, మతాది సంస్కారములందు విలక్షణత్వము సుప్రతిష్ఠితము. ఈ సంస్కారమున కనురూపముగను ప్రపంచ ధిక్కారమునకు హిట్లరుగా రుపక్రమించిరి. రైనుల్యాండాక్రమణము, స్పెయినునందు విద్రోహులకు సహాయము, మొరాకోయందు ప్రవేశము, ఆఫ్రికాయందు నాజీప్రచారము మొదలగు వ్యవహారము లన్నియును హిట్లరుగారు సంగ్రామమునకు కాలును దువ్వుచున్న విధమును రుజువుచేయుచున్నవి. రుష్యా జర్మనుప్రగల్భములను ప్రతిఘటించుటకు సంసిద్ధముగ నున్నది. రుష్యాయందు సంభవమైన యపారాభ్యుదయము జర్మనులు మాటలందు తృణీకరించినను హృదయ శల్యముగ నున్నది. జర్మను జపానుసోదరు లిరువురును నంతమును రుష్యాను మ్రింగివేయుటకు సంకల్పించినను రుష్యా నిర్భయముగను విజయధ్యానములను పాలించుచున్నది. రుష్యా యుద్ధసన్నాహములకై బంగారమును అమెరికా సంయుక్త రాష్ట్రములందు సమీకరణము చేయుచున్నది. ఆకాశ విమానములందు రుష్యా యగ్రస్థానమును వహించుచున్నది. రుష్యా మార్గమునే ఫ్రాన్సు, గ్రేటుబ్రిటను లవలంబించుచు యూరపు రాజ్యములందు బలీయమైన పక్షమును సుస్థిరము చేసినవి. రుష్యా, గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, అమెరికా రాజ్యములు శాంతిస్థాపనమునకు దీక్షను బూనినచో కొంతవరకైనను శాంతిస్థాపనము సాధ్యముగావచ్చును. కాని బ్రిటీషు రాజనీతిజ్ఞులు వర్తమాన విషాదావస్థయందు నిశ్చితమైన రాజనీతిలేకను కాలయాపనము చేయుట బ్రిటిషుసామ్రాజ్యము నావరించిన దురదృష్టము. బ్రిటిషు రాజ్యాంగములందు జాతీయపక్షము స్థిరాసనమును కల్పించుకొని కలుగజేయుచున్న బీభత్సము ప్రజలకే హ్యముగ నున్నను గత్యంతరము గనుపడకున్నది. ధనస్వాములు సంకల్పించిన సంగ్రామ కపటనాటకము పరమానర్థములకు మూలముగా నున్నది. అష్టమ ఎడ్వర్డు రాజ్యత్యాగము, షష్ఠజార్జి పట్టాభిషేకము, బాల్డువినుగారి మంత్రిత్వవిరామము బ్రిటిషు రాజ్యాంగములందు ప్రముఖవిషయములు. నిస్సహాయస్థితియందు హిందూస్థానము బ్రిటిషుసామ్రాజ్యాంతర్భాగమై స్వదేశములందును విదేశములందును ననుభవించుచున్న దైన్యావస్థ వర్ణనాతీతము.

హిందూస్థానము

హిందూస్థానము 3½ కోట్ల ప్రజలను, ౧౮,౦౮,౦౦౦ చదరపుమైళ్ళ విస్తీర్ణమును, సుజలపూరితములైన నదీనదములను, ఖనిజసంపదలను, సుక్షేత్రములను, పాడిపంటలను, కన్యాకుమారి కైలాసశిఖరములను, సనాతనధర్మ విజ్ఞానసంస్కారములను కలిగియును పరమదైన్యస్థితి ననుభవించుట పరమదురదృష్టము. పరాధీనస్థితియందు పండితులకును ఆత్మవిశ్వాసముగలుగకున్నది. హిందూస్థానమునకు సహజమైన సాహస ధైర్యములు, ఆయురారోగ్యైశ్వర్యములు, ప్రజ్ఞాపాండిత్యములు క్షీణించి పరాశ్రయము శరణ్యమైనది. ప్రజలు దారిద్ర్యగ్రస్తులై, వ్యాధిపీడితులై, పూర్ణాహారవిహీనులై దుఃఖవేదన ననుభవించుచున్నారు. దేశము నావరించిన సకలారిష్టములకును, పరావలంబనము, పారతంత్ర్యము మూలములని ప్రాజ్ఞు లంగీకరించుచున్నారు. ప్రజల శరణోపాయము ప్రజల హస్తమునందే కలదని గతించిన ఇరువదేండ్ల కాంగ్రెసుచరిత్రము సువ్యక్తము చేసినది. సకలవిధములను దిగ్బంధమైన దేశమునందు ప్రజలకు స్వతంత్రించి ఏ పనిచేయుటకును అవకాశములు లేకున్నవి. స్వతంత్ర భావములు, స్వతంత్ర నిర్మాణములు స్వతంత్రాచరణములు రాజద్రోహములై నిర్బంధములకు గురియగుచున్నవి. నిర్బంధ నిషేధభరితమైన శాసనము రాష్ట్రీయ స్వపరిపాలన శాసనము. మహాతంత్రజ్ఞునకైనను ప్రపంచము నెల్లపుడును వంచించుట సాధ్యము గాదు. రాష్ట్రీయస్వపరిపాలన శాసనమునందు స్వపరిపాలన వాసనయైనను లేదని గాంధిమహాత్ముడు ౧౯౩౨ లోనే చెప్పియుండెను. గాంధిమహాత్ముడా సత్యమునే నేడును హిందూస్థానమంత్రికి, వైస్రాయికి, గవర్నరులకు, స్వదేశీయులకు, విదేశీయులకును చాటుచున్నాడు. స్వారాజ్య శాసన నామమునను హిందూస్థానమును ఆయుధబలముతో పాలించుచున్న విధము సకలజనులకును తెలిసినవిషయము. కాంగ్రెసు ఆయుధబలమును ప్రతిఘటించి ప్రజాస్వామ్యమును స్థాపించుటకు చేయుచున్న ప్రయత్నములు ప్రతిఘటనములకు పాలయి నిరర్థకములయినను ప్రజాశక్తి దినదినాభివృద్ధిని పొందుట యాశాజనకముగనున్నది. ఇది సత్యాగ్రహప్రభావము.

కాంగ్రెసు

ఉమేశచంద్ర బానర్జిగారు ౧౮౮౫ నందు సమావేశమైన మొదటి కాంగ్రెసునకధ్యక్షులు. గత సంవత్సరము నందు కాంగ్రెసునకు ౫౦ ఏండ్లు నిండినవి. ఆ సేతు హిమాచలపర్యంతమును గతసంవత్సరమునందు కాంగ్రెసురజతోత్సవములు పరమోత్సాహముతో జరుపబడినవి. కాంగ్రెసు పేరుప్రతిష్ఠలు మూలమూలలను వ్యాపించినవి. కాంగ్రెసు ప్రతిభ అద్వితీయము. దేశసేవా పరాయణులును, స్వాతంత్ర్య ప్రియులునునైన మహానుభావు లెందరో దేశారాధనమున కాత్మార్పణము చేసినవిధము స్వాతంత్ర్యసమరమునందు నూతన పర్వము. గాంధిమహాత్ము డుపక్రమించిన సత్యాగ్రహాయుధము ప్రతిఘటనమునకు పాలైనను క్రమాభివృద్ధిని పొంది స్వాతంత్ర్యస్థాపనమునకును, శాంతిస్థాపనమునకును సాధనముగాగల విధమును కాంగ్రెసుబల విజయములు పరిస్ఫుటము చేయుచున్నవి. గతించిన ౫౦ ఏండ్లయందును గలిగిన విశ్వభావపరివర్తనమును ఫెయిజుపూరు కాంగ్రెసువ్యవహారములు విశదము చేయుచున్నవి. నెహ్రూగారి యుపన్యాసము గంభీరభావభరితమై ప్రతిపక్షులకును జిజ్ఞాసాపాత్రముగ నున్నది.

ఫెయిజుపూరు కాంగ్రెసు

పండిత జవహరిలాలుగారి అధ్యక్షోపన్యాసమునందలి యుదారభావములు ప్రపంచవ్యాప్తమయిన స్వాతంత్ర్యభావ పరివర్తనమును ఘోషించుచున్నవి. ఏకధర్మసూత్రబద్ధమై ప్రవర్ధమానం బగుచున్న విశ్వమునందు మానవస్వాతంత్ర్యధర్మాభ్యుదయము నిగూఢనిహితము. యూరపు రాజ్యములందు ప్రవర్ధమానం బగుచున్న స్వాతంత్ర్యసంరంభము ప్రపంచమునం దంతటను ప్రతిబింబించుచున్నది. అబిసీనియాహత్యలు, పలస్తీను ఘోరములు, నాజీదౌర్జన్యములు, స్పెయిను విప్లవదౌర్జన్యములును మానవస్వాతంత్ర్య సంరంభమునందు జరుగుచున్న సంరంభమునకు ప్రపంచవ్యవహారముల నంతర్జాతీయలక్ష్యముతో నవలోకించవలసిన యవసరమును తెలుపుచున్నవి. విదేశములందలిధర్మపరాజయవిజయములకును సంబంధములేని మధ్యస్థులవలెను గాక ను సంబంధముగల సన్నిహితుల సంబంధమై యున్నది. ప్రపంచమునందే ప్రాంతమునందును ప్రవర్ధమానంబగుచున్న స్వతంత్రధర్మసమరము పరాధీనరాజ్యములం దతిరయమునను వ్యాపించి సంక్షోభమును గలుగజేయుచున్నది. శ్వేతముఖులు హిందూస్థానమునందు సర్వజ్ఞులై సర్వస్వతంత్రులయి వ్యవహరించుచుండగాను స్వదేశీయు లాచంద్రార్కము దాసానుదాసులై బ్రతుకజాలరు. భారతీయులు "సామ్రాజ్యతత్త్వమును, పరాక్రమణతత్త్వమును స్వదేశమునందువలెను విదేశములందును ప్రతిఘటించుట" స్వాతంత్ర్య విజయమునకు సాధనము. "హిందూస్థానమునందు ౧౦౦ కి ౭౦ మంది వ్యవసాయదారులు, రయితులు. రయితులమోక్షమే దేశమోక్షము. రయితులమోక్షమునకు సాంఘికధర్మాధారమైనది సంఘనిర్మాణము. ప్రస్తుతము ప్రజా స్వాతంత్ర్యములేని పరావలంబన స్థితియందు ప్రజాస్వామ్య శాసనము పరమావసరము. సకలసంస్కారములకును స్వాతంత్ర్యస్థాపన మాద్య సాధనమని మనము గ్రహించవలయు"నని నెహ్రూగారు తెలిపియుండిరి. సకలజనులకును సులభమైనను స్వాతంత్ర్యస్థాపనమునకు భారతీయులను భరించవలసిన దుఃఖవేదనను భావికాలము నిర్ణయింపగలదు.

గ్రామసీమలు-కాంగ్రెసు

ఫెయిజుపూరొక పల్లెటూరు. ౫౦ వ భారతమహాసభ పల్లెటూరి పొలములందు దిగ్విజయముగను జరుగుట యొకవిశేషము. ఆంగ్లవిద్యావంతులనుండి మధ్యతరగతి ప్రజలకును, మధ్యతరగతి ప్రజలనుండి రయితులకును స్వాతంత్ర్యాభిలాష ప్రసరించుట స్వాతంత్ర్యసిద్ధికి కీలకము. గాంధిమహాత్ముని నాయకత్వముక్రిందను కాంగ్రెసునందు గలిగిన పరిణామములకు సత్యాగ్రహోద్యమము. అహమదాబాదు, పేనగ్రామనివాసము, ఫెయిజుపూరు కాంగ్రెసుమహోపన్యాసములు. నెహ్రూగారు చెప్పినటుల సకల వ్యవహారములందును పరివర్తనము గలుగకను గ్రామవాసులందు పరివర్తనమును గలుగజేయుట సాధ్యము గాదు. గాంధిమహాత్మునినాయకత్వముక్రిందను నాయకులలక్ష్యము క్రమముగను గ్రామములకు మరలుటయును, గ్రామస్థు లాత్మవిశ్వాసమును, కాంగ్రెసుపట్ల భక్తిశ్రద్ధలును గలిగి యుండుటయును శుభచిహ్నములు.

శాసనసభలు-కాంగ్రెసు

మాంటుఫర్డు సంస్కరణ శాసన సభలను బహిష్కరించిన కాంగ్రెసు నూతన శాసనసభలయందు ప్రవేశింపబూనుట ప్రతిపక్షులకును, సపక్షులకును ఆశ్చర్యవిషాదములను గలుగజేసినది. శాసనసభా ప్రవేశమే గాకను మంత్రిపదవీ స్వీకారమును విపరీతాభిప్రాయములకు కారణమైనది. సాంఘికపక్షనాయకులును, పూర్ణసత్యాగ్రహ నాయకులును పదవీస్వీకారము నారంభము నుండియును ప్రతిఘటించిరి. కాంగ్రెసు నాయకులు ఫెయిజుపూరు కాంగ్రెసునందైనను పదవీస్వీకారమును నిర్ణయింపకను ఎన్నికలు జరిగిన తరువాతను నిర్ణయించునటులు నిర్ధారణ చేసిరి. ఎన్నికలందు కాంగ్రెసు నకఖండ విజయము సమకూడినది. ఏడు రాష్ట్రములందు కాంగ్రెసు పక్షమున కధిక సంఖ్యాకులు సమకూడిరి. ఢిల్లీయందుమార్చిమధ్యనుసమావేశమైన అఖిలభారత స్థాయిసంఘము మంత్రిపదవీస్వీకారమును కొన్ని షరతులతో నిర్ణయించినది. గవర్నర్లు వారి రక్షణాధికారమును శాస్త్రీయ విషయములందు ప్రయోగింపనటులు అభయమును పొందినగాని, మంత్రిపదవీస్వీకారము నిరాకరణీయ మని నిర్ణయింపబడినది. కాంగ్రెసుపక్షమునం దధికసంఖ్యాకులుగల ఏడురాష్ట్రములందును, గవర్నర్లు కాంగ్రెసు నాయకులను పిలిచి, మంత్రివర్గము నేర్పాటుచేయగోరిరి. కాంగ్రెసు నాయకులు స్థాయిసంఘము నిర్ణయించిన అభయమును కోరినపుడు గవర్నర్లు అభయము నిరాకరించి ఏ బొమ్మలనో పెట్టి మంత్రివర్గమును ఏర్పాటుచేసిరి. ఇది అన్యాయమని రాజ్యాంగశాస్త్రజ్ఞులు ఘోషించుచున్నను గవర్నర్లు బొమ్మమంత్రుల ద్వారా ప్రభుత్వమును నడపుచున్నారు. రాష్ట్రీయస్వపరిపాలన శాసనమునందుగల ఒసను గవర్నర్ల నిరంకుశత్వము విశదము చేసినది. ప్రబలమైన ఆందోళనము లేకుండ సంస్కరణశాసనము గవర్నరుల మూలముననే నిర్మూలింపబడినది.

గవర్నరుల చర్యలు శాస్త్రీయములా అశాస్త్రీయములా అను విషయము నిర్ణయము కావలసియున్నది. రాజ్యాంగశాసనమును స్వప్రయోజనార్థము సంకల్పించిన బ్రిటిష్ ప్రభుత్వాధికారులు శాస్త్రీయము లని సిద్ధాంతము చేయుట సహజము. ఎన్నికల తరువాతను శాసనసభలను సమావేశముచేయకుండుట అశాస్త్రీయమని సామాన్య రాజ్యాంగసూత్రమువిధించుచున్నది. ప్రజాభిప్రాయమును తృణీకరించి, బొమ్మమంత్రులను నిర్మించి ప్రభుత్వమును నడుపుట ప్రజాస్వామ్య ప్రథమసూత్రమునకే విఘాతము. జట్లండుప్రభువు తన నిర్ణయమును ఎంత సమర్థించినను ధర్మస్థానమునందు నిలువజాలదు. గవర్నరులకు మంత్రుల కభయ మొసంగుట సాధ్య మగునదియును, లేనిదియును మంత్రులే నిర్ణయించుట భావ్యమును గాదు. గాంధీమహాత్ముడు కోరినటులు సుప్రసిద్ధులయిన మధ్యవర్తులద్వారా ఈ విషయములను పరిష్కరించుట న్యాయమై యున్నది. కాని నిరంకుశప్రభుత్వమునకు గర్వాభిమానములం దుగల ప్రమాణంబు న్యాయధర్మములందు గలుగుట దుర్లభము. నవీన రాజ్యాంగశాసనము ప్రారంభము నందే మృతాకారమైనది. ఏప్రిల్ మొదటితేదియందు ప్రారంభమైన రాజ్యాంగ శాసనము ఏప్రిల్ ఫూలు వలెనే పరిణమించుటయందు విచిత్రము కనుపడదు. శ్రీయుత రాజగోపాలాచారి, ప్రకాశం, వల్లభభాయి పటేలు, రాజేంద్రప్రసాదు, నెహ్రూ గారులు చేయుచున్న తీవ్రప్రచారమున కనురూపముగను ప్రజలు పూర్వమువలెనే కాంగ్రెసు ఆదేశములను పాలించి కాంగ్రెసుబల, గౌరవములను కాపాడుట పరమ ధర్మమై యున్నది.

కన్వెన్షను

లక్నో, ఫెయిజుపూరు కాంగ్రెసులు నిర్ణయించిన కన్వెన్షను సభ ఢిల్లీయందు మార్చిమాసముమధ్యను సమావేశమై చేసిన ఈ తీర్మానము పూర్ణమై భారతీయుల కర్తవ్యమునకు లక్ష్యముగ నున్నది:

"అఖిలభారత కన్వెన్షను సభ్యుడనగు నేను శాసనసభలయందును, బయటను, భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యము కొరకు, భారతీయుల భాగ్యమును చూరగొను యత్నముల నెదుర్కొని ప్రజల దారిద్ర్యమును అంతరింపజేయుటకు ప్రయత్నింతునని ప్రమాణము చేయుచున్నాను. భారతదేశము స్వాతంత్ర్యము బడసి, కోట్లకొలది భారతీయు లిపు డనుభవించుచున్న బాధలు తొలగుటకు కాంగ్రెసు ఆదర్శముల ప్రకారము కాంగ్రెసు శిక్షణకు లోబడి పనిచేయుటకు బాసచేయుచున్నాను."

కాంగ్రెసు అధ్యక్షుడు, కాంగ్రెసు కార్యనిర్వాహకసభ్యులు అఖిల భారతస్థాయిసంఘసభ్యులు, శాసన సభాసభ్యులు నిలువబడి దివ్యగంభీర స్వనములతో చేసిన యీ ప్రతిజ్ఞ పూర్ణస్వాతంత్ర్యమునకు బీజముగ నున్నది.

ప్రజల తరణోపాయము వారి హస్తములందే కలదు. స్వాతంత్ర్య ప్రతిజ్ఞవిషయమై నెహ్రూగారు చేసిన యుత్సాహోద్రేక పూరితమైన వ్యాఖ్యానము శ్రోతలకును, నితరులకును పరమార్థమును వ్యక్తము చేసినది. కన్వెన్షనునందు నాయకులు చేసిన ప్రతిజ్ఞను త్రికరణశుద్ధిగను పాలించుటకు భగవంతుడు శక్తిసామర్థ్యములను ప్రసాదించుగాత! కాంగ్రెసుపట్ల ప్రజలకు గల గౌరవాభిమానములను రాష్ట్రీయ సభల ఎన్నికలు రుజువుచేసినవి.

ఆంధ్రాభ్యుదయము

సనాతనమైన ఆంధ్రోద్యమము దేశకాలపాత్రల స్థితిగతుల కనురూపముగ వికాస, క్షీణతలకు పాలయినను, నవిచ్ఛిన్నముగ, చైతన్యప్రదమై, ప్రవర్ధమానం బగుచున్నది. స్థానబలములేని ఉద్యమములు పోషణము లేకను వికాసమును పొందజాలవు. పరమోత్సాహముతో ఇరవయ్యేండ్లకు పూర్వము ఆరంభమైన ఆంధ్రోద్యమము శాఖోపశాఖలుగ వికాసమును పొంది వర్ధిల్లుచున్నను, ప్రధానలక్ష్యము కారణాంతరముల వలన క్షీణించుటచే దేశమునకు, ప్రజలకును తగిన ప్రయోజనము కలుగకున్నది. హిందూస్తానమునందు గల ప్రజలందు ఆంధ్రులు ౨౬౩ లక్షలును, చెన్నరాష్ట్రమునందు ౧౭౮ లక్షలును నున్నను ప్రజాబాహుళ్యమున కనురూపమగు అభ్యుదయము గలుగకున్నది. ప్రధానకారణము పరావలంబనము, పారతంత్ర్యము. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునందు విశ్వాసముగల నాయకులు జస్టిసు పక్షమునందు చేరి రాష్ట్రనిర్మాణావసరమును నిరాకరించిరి. రాష్ట్రనిర్మాణావసరమును గ్రహించిననాయకులు ఇతరోద్యమములందు వారి శక్తిసామర్థ్యములను వినియోగించుచు సమష్టిదేశక్షేమమునకై పాటుపడిరి. ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసుసంఘము ఏర్పడినతరువాత గతించిన ౨౦ ఏండ్లయందును వ్యక్తిగతముగ దేశక్షేమమునకు పాటుపడుట కవకాశములు కలిగినను సంయోగబలములు వినియోగించుట కవకాశములు దుర్లభము లయినవి. స్థలభేదములు, కులతత్త్వములు, పక్షబలములు, స్వప్రయోజన పరాయణత్వము ఆంధ్రోద్యమ ప్రవాహమును కూలంకషముగ ప్రవహింపజేయుటకు ఆటంకములయినవి. ఈ ప్రతిబంధకములను తొలగించి ఆంధ్రోద్యమప్రవాహమును కూలంకషముగ ప్రవహింపజేయుట కాంధ్రనాయకులు పాటుపడి ప్రజాక్షేమమునకు సకలవిధములను పనిపూనుట పరమధర్మము. ఆంధ్రోద్యమమునకు హృదయమైన రాష్ట్రనిర్మాణమునకు ప్రతిఘటన మేర్పడినను, ఆంధ్రోద్యమాంగములయిన సాహిత్య, కళాద్యంగములందు అభ్యుదయము అవిచ్ఛిన్నముగ కలుగుచున్న విధమును సాహిత్యసభలు, సాహిత్య ప్రచురణములు, కళాపరిషత్తులు, కళాప్రదర్శనములు, సాంఘిక మత పరివర్తనములు, ప్రజాప్రబోధము మొదలగు అనేకములయిన విషయములు విశదము చేయుచున్నవి. కాని గతించిన ౨౦ ఏండ్లయందును వ్యాప్తమగుచున్న అభ్యుదయమును పరమార్థలక్ష్యముతో విమర్శించి నిరూపించి, నిర్ణయించుట నిక్రమాభ్యుదయమునకు సాధనము. గతకాలపరిజ్ఞానము వర్తమానకాల పరిజ్ఞానమునకును, వర్తమానకాల పరిజ్ఞానము భావికాలకర్తవ్యనిర్ణయమునకును సాధనములు. ఈ మహాసంకల్పముతో నాంధ్రనాయకు లాంధ్రమహాపరిషత్తును సమావేశపరచి, ఆంధ్రోద్యమాంగములను పరిశీలించి, కార్యవిధానమును నిర్ణయించి, భావికర్తవ్యమును నిర్ణయించుట దేశక్షేమమునకును, ప్రజాక్షేమమునకును పరమావసరము. కాలయాపన చేయక ఆంధ్రప్రజానాయకులు ఈ మహాకార్యమునకు పూనుకొని ఆంధ్రోద్యమమును సార్థకము చేయుదురుగాక!

ఈశ్వరసంవత్సరాది సంచిక

కీలక సంవత్సరముతో ప్రారంభమైన సంవత్సరాదిసంచికలకు ౨౯ ఏండ్లు గడచినవి. నూతన సంవత్సరారంభమునందువలెనే సంవత్సరాదిసంచికల ప్రచురణమందును మహత్తరము లయిన ఆశయములు నిర్వాహకులకు గలుగుట సహజము. కాని సంకల్పములందు గల మహదాశయములు నిర్వహణమునందు రిక్తమనోరథములవలె గోచరమగుచున్నవి. నిర్వాహకులకు గల

సంకల్పోత్సాహములు ప్రజాహృదయములందు ప్రతిబింబితము లయినపుడే అవి సఫలము లగుచున్నవి. ఈశ్వరసంవత్సరాదిసంచికలోని వ్యాసములను, విమర్శలను, పద్యము లను, చిత్రములను, ఇతరవిషయములను అవలోకించినవారలకు ఆంధ్రరచనలయందు స్వతంత్రరచనావసరము వెల్లడియగుచున్నది. ఆత్మానుభవముగలరచనలు రచయితలకును, ప్రజలకును విజ్ఞానదాయకములు.

ఈసంచికకు వ్యాసములను వ్రాసిన లేఖకులకును, చిత్రములు రచించిన చిత్రకారులకును, ఇతరవిధములుగ సహాయము చేసిన మహాజనులకును నిర్వాహకులు కృతజ్ఞులు. సంచిక ముఖపటము దేశవ్యాప్తమైన స్వాతంత్ర్యధర్మభావపరివర్తనమును ప్రకటించుచున్నది. కాంగ్రెసు ఉత్సవములకు, అధ్యక్షులకు వాహకమైన మోటార్లు, గుఱ్ఱములు వినియం నదృశ్యములైనవి. కాంగ్రెసు అధ్యక్షుడు జవహరులాలునెహ్రూ వృషభరథారూఢుడై పంటచేల నడుమను వ్యవసాయదారుల రక్షణమునను చేయుచున్న కాంగ్రెసుతీర్థయాత్రా దృశ్యము సకలజనులకును కర్తవ్యము హృద్గతము చేయుటకు తగియున్నది. ఈశ్వరసంవత్సరమునందు సకలజనులును కామితార్థములను బడసి స్వధర్మనిర్వాహణము చేయుటకు భగవంతు డనుగ్రహించుగాక!

ఈశ్వరోపాయనము

కేసరి ఆదినారాయణ శర్మ

శ్రీమన్మంజులజీవితోన్నతిని వాసి గ్గాంచి, నిక్కప్రశ
స్తామేయార్థచయంబుల నొందలి, విశ్వారాధ్యశీలాదులం
బ్రాముఖ్యమ్ము వహించి, పొల్పుగనుతన్, భద్రాశయాంచద్వలా
నామోదోన్నతి, భారతీయతతి, సౌహార్దాప్తి నియ్యీశ్వరన్.

క్రమవాగ్భూషిత కావ్యోపహారముల్ కవికుంజరులు కానుకగా నొసంగ,
సర్వసమత్వ విశంకట కార్యసాహసకుల్ ప్రజ్ఞానిధుల్ తమిఁ గడంగ,
నిఖిలశరణ్యమై నెగడి చిరస్థాయిగాఁ బొల్చు స్వేచ్ఛకై ఘనులు పూన,
సకలజనక్షేమ సన్న్యస్తసంతానాగసౌఖ్యులై నెగడు విజ్ఞాను లొప్ప,
ఐకమత్యప్రతిష్ఠాపనాధ్వరవర సంతతాచరణప్రశంస్యు లాదవ,
ధైర్యసారము జనతాహృదంతరసీమఁ బూరించి ధన్యులౌ ధీరు లెసఁగఁ,
బాఁడిపంటలు విశ్వసంపన్మహామ-హీరుహమ్మున కెనలేని సొగసు గూర్ప
దోహదమ్మిడ, నిఖిలసంస్తూయమాన-శాశ్వతయశోన్నతులఁ గాంచు మీశ్వరాఖ్య!

సకలాచేతనచేతనాకలితవిశ్వం బీశ్వరామేయ మో
ద కనత్సౌఖ్యవివర్ధితం బగుత, నిత్యప్రోల్లసన్మంగళ
ప్రకరప్రాభవకారణంబు లగుచుం బ్రాజిల్లువాక్ప్రౌఢిమన్
సుకవిశ్రేష్ఠులు కీర్తిఁ గాంచుత సుధాశుభ్రమ్ము నీయీశ్వరన్.

ఈయీశ్వరవత్సరమున - శ్రేయోదాయకవిశిష్ట శీలోన్నతులన్
ధ్యేయు లగుచు వెలుగుచు దీర్ఘాయువులయి మనుత సద్గుణాఢ్యులు జగతిన్.

భూషణముగఁ గైకొని, బుధ - పోషణముగఁ గ్రాలు సద్గపోషణమున, ని
ర్దూషణముగ నెగడుము, సంతోషణ! యీశ్వరసమాఖ్య! తుదిదీవెసలన్.

రవ.

ఆత్మప్రబోధము

(౧౮౦-వ పేజీ తరువాయి)

ఇంద్రియ వ్యతిరేకత నెన్నఁబడుచుఁ
జూడఁదగు నెద్ది వేదాంత సూక్తివలన
నది యఖండ ప్రమోదావ్యయాద్వితీయ
భాసురబ్రహ్మమనుచు నేర్పరుపవలయు

అయ్యఖండ సచ్చిదానంద లేశాంశ
మజమహేశముఖ్యు లాశ్రయించి
యనుభవించుచుందు రానందలవమును
తారతమ్యులగుచు వారు నెపుడు.

అది సమస్త జగద్వ్యాప్త మైనకతన
పంచభూతాత్మకమగు ప్రపంచమందు
నఖిల వ్యవహారములు జరుగు నాత్మ పొలుచుఁ
బాలలో నేయివలె సముద్భాసితముగ

అణువు కాదు స్థూల హ్రస్వదీర్ఘములుగా
దజము నవ్యయంబు నస్వరూప
జాతి నామ గుణ విచారణంబగు నెద్ది
దాని బ్రహ్మమనుచుఁ దలఁపవలయు.

ఏ ప్రకాశమ్ము నొంది సూర్యేందుముఖ్య
సర్వజగములు భాసిల్లఁ జాలుచుండు
దీప్తులన్నింటిచే నెద్ది దీప్తిఁ గందు
దాని బ్రహ్మంబటంచును దలఁపవలయు.

వ్యాపకంబై సమస్త ప్రపంచమందు
బాహిరాంతర్గతంబుల ప్రజ్వలించి
తనకుఁ దా నెల్ల బ్రహ్మంబు గనఁగఁబడదె
యనల సంతప్తమై యొప్పు నినుపముద్ద.

బ్రహ్మము జగద్విలక్షణోద్భాసితంబు
బ్రహ్మమునకంటె నన్య మేర్పరుపలేము
బ్రహ్మమునకన్యముగ నెల్ల పరగనగిన
మరుమరీచిక సుమ్ము బ్రహ్మంబు కాదు.

ఏది చూడఁబడు? మఱేది వినంబడు?
నదియు నెల్లఁ దత్త్వ వివరణమున
సచ్చిదాత్మకమున జరుగు బ్రహ్మముకంటె
వేరుకాదు దాని విడిచి లేదు.

జగతినిండి నెల్ల సచ్చిదాత్మక మది
జ్ఞానచక్షువునకె కానిపించు
చూడఁదగదు జ్ఞానశూన్యచక్షువునకు
నంధునకుచుగాని యర్కునోలె.

శ్రవణమునను సందీపిత జ్ఞానవహ్ని
పరితపింపఁగఁ జేసినఁ బ్రత్యగాత్మ
తనకుఁదానె ప్రకాశించి గణనకెక్క
సర్వకల్మషరహితమై స్వర్ణమట్లు.

హృదయవాయుపథంబున నుదితుఁడగుచు
జ్ఞానభానుండు సంతమసమ్ముఁ జెఱచి
సర్వవస్తుసంవ్యాపియై సర్వమగుచు
వెలుఁగుచున్నాఁడు సకలంబు వెలుఁగఁజేసి.

ఎవఁడు దిగ్దేశకాలంబు లెంచుకొనక
నిత్యసుఖద నిర్ద్వంద్వంబు నిర్మలంబు
స్వాత్మతీర్థంబు సేవించు నన్ని విడిచి
యతఁడు సర్వజ్ఞుం డమృతుం డనంతమూర్తి.

నేను

సామవేదం జానకీరామశర్మ

నన్ను మృత్యువు కబళించుచున్నగాని
నాకు నాశములే దొకనాఁడు నేను
జన్మమొందను లేదు; విశాలసాగ
రమున నుండెడి యలలట్టు లమితములును
వివిధములు నాదు భౌతిక వేషకల్పి
తములు తనువులు.

ఈ శరీరము మృత్తిక, ఎపుడుగూడ
మృత్తికనె చేరు నిద్ది నిమేషమంద
ఐన వేడుక నీ యనంతాలయమున
నే నమర కేళిసల్పుదు.

కానబడెడి
కన్నులన్నియు, చెవులును, కరములన్ని
అన్ని మనసులు నావె! నా కమరపదవి
మున్నె లభియించినది నేను భిన్నభావ
ములను మ్రింగితి.

నవనవరసాలకిసలయాసవము మెక్కి
నిక్కి గర్వించు పికరాజు నేనె! రమ్య
శృంగకలితోరు గిర్యగ్రసీమనుండి
జారుసెలయేటి తుంపురుచాలు నేనె!
నన్ను మృత్యువు కబళించుచున్నగాని
నాకు నాశము లేదొకనాఁటికైన.

చిత్రపటముల వివరణము

డబీరు నారాయణమూర్తిశర్మగారు

వీరు గంజాంజిల్లాలోని హైస్కూళ్లలో ఇరవైరెండు సంవత్సరములనుండి ప్రధానాంధ్ర పండితులుగా ఉండి, మంచివిద్వాంసులని పేరు పడ్డారు. ఆంధ్రపత్రిక, బొంబాయిలో ఆరంభమైనది లగాయతు, సారస్వత సంబంధమైన వ్యాసములు విరివిగా ప్రకటించుచుండినవారు. భారతికిన్నీ పెక్కు వ్యాసములు వ్రాసియున్నారు. పాఠశాలలకుపయుక్తమైన గ్రంథములు, గంజాంమండలాంధ్రకవుల చరిత్రములు, కొన్ని పద్యకావ్యములు రచించియున్నారు.

మండపాక పార్వతీశ్వరశాస్త్రి.

కొత్త సన్యాసయ్యశ్రేష్ఠిగారు

వీరు నక్కపల్లి వాస్తవ్యులు. ఆర్యవైశ్యకులజులు. నిరతాన్నప్రదాతలు. ధర్మసంస్థాపోషకులు. శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర విలాస పుస్తకభాండాగారమునకు అధ్యక్షులు.

నాగులకొండ వెంకటచలంగారు

వీరు మంగవంపరవాస్తవ్యులు. ౧౯౩౦ సంవత్సరమున తమ గ్రామోద్యోగమునకు రాజీనామాయిచ్చి ౧ సంవత్సరము జైలుకు వెళ్లిరి. ౧౯౩౨ సంవత్సరములో తిరిగి ౨౼ సం. జైలును పొందిరి. నిరంతరము ప్రజాసేవ-కాంగ్రెసుసేవ చేయుచున్నారు.

శ్రీరాజా బొప్పరాజు రామకృష్ణరాజులుంగారు, బి. ఏ., బి. యల్., యం. యల్. ఏ.

చిత్తూరులో అడ్వొకేటు. కార్వేటినగర రాజవంశమునకు జేరినవారు. చిత్తూరుజిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిలు ఛేర్మెన్‌గ బహుకాలము పనిచేసినారు. పెక్కేడులు జిల్లాబోర్డు ఉపాధ్యక్షుపదవిలోనుండినవారు. టెంపరెన్సు కమిటీ అధ్యక్షులుగ కూడ నుండిరి. చిత్తూరు రామవిలాస సభయందలి నాటకకార్యదర్శిగను, శాశ్వతోపాధ్యక్షులుగను నున్నారు. పరోపకారపారీణులు. కవితాపోషకులు. మంచిసరసులు. —కుమారదేవ.

శ్రీమతి అన్నాప్రగడ చెన్నగంటమ్మగారు

ఈ యేడు యం. ఏ. (ఫిజిక్సు) పరీక్షయందు మదరాసు విశ్వవిద్యాలయమున కంతకును ప్రథమురాలుగా ప్రథమ శ్రేణియందు త్తీర్ణురాలైన మహిళారత్నము.

శ్రీమతి కల్యాణసుందరి సీతారాంగారు బి. ఎ., యల్. టి.

చెన్నపు విమెన్స క్రిస్టియన్ కాలేజిలో నుపన్యాసకురాలుగానుండినది. ఢిల్లీలో లేడీహార్డింజి మెడికల్ కాలేజి హాస్టలుకువార్డనుగా నియమింపబడినది.

సి. యస్. నాయుడుగారు

ఇంగ్లండులో భారతీయ క్రికెట్ ఆటగాండ్రకు వరుసగ కలుగుచుండిన అపజయముల వలని అపఖ్యాతిని పారదోలుటకు బయలుదేరిన క్రికెట్టు వీరుడు.

శ్రీమతి సేతూబాయిగారు, బి. ఏ.

మైసూరు యూనివర్సిటీలో అనేకములయిన బంగారు, వెండిపతకములను బహుమతిగా పడసిన విద్యావతి.

శ్రీమతి కుసుమతాకూరుగారు

అమెరికాలోని అయోవా యూనివర్సిటీ యం. ఇ. పట్టమును బొందివచ్చినది.

కంచెర్ల వెంకటకృష్ణయ్యగారు

ప్రయాగ హిందీ విశ్వవిద్యాలయమువారి యుత్తమపరీక్షలో నుత్తీర్ణులై 'హిందీసాహిత్యరత్న' అను బిరుదమును బడసిన ఆంధ్రులు.

మౌల్వీ షేర్ ఆలీగారు

ఖొరానును ఇంగ్లీషులోని కనువదించుటకు ఇంగ్లండుకు పయనమైరి.

జి. సి. ఆర్యాగారు

వైమానికశిక్షణ బడయుటకు ప్రభుత్వము నుండి వేతనాదికములు పొంది ఇంగ్లండుకు తరలిన ప్రథమ మద్రాసీయుడు.

చిరంజీవి కొత్త సచ్చిదానందమూర్తి

౧౨ ఏండ్ల బాలుడు హిందీరాష్ట్రభాషా విశారద పరీక్షలందు త్తీర్ణుడయినాడు.

డా. యస్. చంద్రశేఖరన్‌గారు

చికాగో యూనివర్సిటీలో రీసెర్చి ప్రొఫెసరుగా నియమింపబడినారు.

శ్రీమతి ఎ. నారాయణన్ సతి

టాకీసినిమాల సౌండు ఇంజనీరింగులో పాల్గొన్న ప్రథమ భారతీయ యువతి.

పాత్రుని వెంకటనారాయణగారు

వీరు కూర్ టాల్బో లిమిటెడ్ కంపెనీలో పనిచేయుచున్నారు. బొంబాయి ఆంధ్రమహాసభాధ్యక్షులు. బొంబాయి ఆంధ్ర కోఆపరేటివ్ సంఘమునకు అధ్యక్షులు.

సి. అశ్వత్థనారాయణరావుగారు

వీరు మదనపల్లె ప్రాంతపు ఆంధ్రులు. అడయారులో బి. ఏ. చదివినవారు. బెంగుళూరు చేరి 'నవజీవన' అను దినపత్రికను, 'మక్కళ పుస్తక' అను పిల్లలకు పనికివచ్చు మాసపత్రికను కన్నడమున చక్కగా నడుపుచున్నారు.

శ్రీ సుజనసమాజము - మోల్మేన్ (బర్మా)

ఈ సంఘము 1936 సం.లో స్థాపించబడినది. దీనియొక్క ఉద్దేశములు:— జీవకారుణ్య ప్రచారముచేయుట, విద్యావ్యాపనకై కృషి, దైవభక్తిని పెంపొందించుట. ఈ సమాజమునకు శ్రీయుతులు సాలాపుబిల్లి అప్పన్న, కర్రి అప్పలస్వామిగార్లు ప్రధానపోషకులుగను, శ్రీయుత ఆర్. కే. పతిగారు, బి. ఏ. (ప్లీడరు) అధ్యక్షులుగను, శ్రీయుతులు బొండా మానిస్వామి, గుళ్ల సుబ్బరాజుగార్లు ఉపాధ్యక్షులుగను, శ్రీయుతులు కత్తుం జగనాయకులు, భీమని మానిస్వామిగారు కార్యదర్శులుగను నున్నారు. ప్రస్తుతము ఈ సమాజమువారు ఒక రాత్రిపాఠశాలను నిర్వహించుచున్నారు.

జవహర్ లాల్

కుంముక్తి నరసింహారావు

ఏరీ సైన్యబలాతిగర్వితులు భూమీశుల్ పరారామసం
చారోన్మత్తులు నిత్యభోగరతు లైశ్వర్యాంధు లల్పాశయుల్?
వీరాగ్రేసర, నిన్ను గాంచుటకె యుత్క్షిగాగు న భూప్రజా
పారావారమునందు వారి కెఱటాపస్మైన వేదమ్యోగా !

కలకల మింటు రేగు విహగస్వరవాళి నతిక్రమించి యీ
జలనిధి ముక్తకంఠమున స్వాగతగీతిక లాలపింప భూ
తల మదరన్ దిశల్ ప్రతిరుతమ్ములఁగన్ జనకోటి నీమహో
జ్జ్వలవచనమ్ములన్ దలచి సల్పు జయధ్వనులే జయించెనన్.

నెలల కొలంది నీపలుకు నిష్ఫకలన్ దరిలేని చీకటుల్
తొలగె సమస్తరాష్ట్రముల దోర్బలకాంతులు ప్రజ్వరిల్లెడున్
మలయసమీర చందనసమానము దావకవహ్ని నేడు నీ
మొలుగు చలింప దింతగ శ్రమించియు దివ్యరుచుల్ స్రవించెడున్.

ఆలోకింతురు ప్రీతిమై నదె అసూర్యంపశ్య లోకోమలీ
జాలంబిం దరుదెంచి నేడు నిను స్వేచ్ఛాదూత, స్వాతంత్ర్యజితీ
లోలాక్షిం దలపోతురో కదనకల్లోలాత్మయా నాస్పెయిన్
బాలాసాహసగాథ నేర్తురొ భవత్ప్రాచీన నవ్యోక్తులన్!

పల్లెలు పట్టణమ్ములు భవన్నవమంత్రవిధుల్ జపింప వి
ద్యుల్లతవంటి నీదు నయనోజ్జ్వలతేజము గాంచి చేరరా
నొల్లరు భీతిమై పరధనోన్నతిపై మనసున్న బానిసల్
పిల్లయికల్ జగన్నుతరవిప్రభ డాయగ సాహసించునే?

చండార్కప్రభవోలెప్రాకెడు మొగల్ సామ్రాజ్యమున్ రాష్ట్రము
క్కండున్ లేక ప్రతాపసింహుఁడెదురై కంపింపగాజేసె, మా
ర్తాండుండెన్నఁడు న-స్తమింప డను సామ్రాజ్యమ్ముపై రిక్తహ
స్తుండై యిట్టు లెదిర్చి నిల్చు నవడంచున్ భూమి నిస్తబ్ధయా.

సమరదిన ప్రభాతమున శంకయెరుంగని సవ్యసాచివై
విమతపతుల్ నుతింప రణవీరతజూపిన నీవు సాగరా
గ్రమున నుపన్యసించుటకు గద్దియపై నిలువన్ ధనుర్ధరో
త్తముఁడును యోగిపుంగవుడు దాల్చి రొకేతనువంచు దోచెడున్

50-వ అఖిలభారతజాతీయమహాసభ (ఫైయిజపూరు)



౧. శ్రీయుత జవహర్లాలునెహ్రూ (అధ్యక్షుడు)

౫౦-వ అఖిలభారత జాతీయమహాసభ, ఫైజుపూరు



౨. తిలకనగరమందు మహాత్ముని కుటీరము



3. తిలక నగరమునందు ప్రతినిధుల బసలు, ఇతరకార్యాలయములు




౪. తిలకనగరమున స్వదేశీ ప్రదర్శన శాలలు




౫. తిలకనగరమున అధ్యక్షుని కుటీరము



౧౫. నెహ్రూగారు జాతీయపతాకను ప్రతిష్ఠించుచుండుట



౧౮. జాతీయ పతాకారోహణోత్సవ దృశ్యము



౧౬. స్త్రీ వాలంటీరుదళము పతాకావందనోత్సవము జరుపుట



౧౭. పతాకారోహణోత్సవమప్పుడు జండా కప్పీ సరిగా అమరక పతాక పడనున్నప్పుడు ప్రాణములకు తెగించి ౭౦ అడుగుల ఎత్తు గల ధ్వజస్తంభము నెక్కి పతాకను నిలువబెట్టిన



౧౯. ఖాదీ, గ్రామపరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవమునకు హాజరయిన ప్రేక్షక బృందమున నొక భాగము



౨౦. మహాత్ముడు, కస్తూరిబాయి, మహాదేవదేశాయిగార్లు స్వదేశీ ప్రదర్శనమును పరిశీలించుచుండుట



౨౧. ఖాదీ, గ్రామపరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవమునందు మహాత్ము డుపన్యసించుచుండుట



౨౨. స్వదేశీప్రదర్శన ప్రారంభోత్సవమునందు గాంధీసేవాసంఘ సభ్యుల సల్లాపగోష్ఠి

రజితోత్సవ సంవత్సరము

1937

ట్రావెన్కూరు నేషనల్ బ్యాంకు 1912 సం॥లో స్థాపించబడెను. కావున్ ఇప్పటికి 25 సంవత్సరములైనది. ఈకాలములో సదరు బ్యాంకుపొందిన అభివృద్ధి దిగువ దాఖలాలవలన తెలిసికొనవచ్చును.

అభివృద్ధి సూచకమగు పట్టీ

సం॥	మూలధనము		రిజర్వు ఫండ్సు	డిపాజిట్లు	నగదు నిలవ	గ. ప. నోట్లు వగైరాలపై పెట్టుబడులు	నిర్వహణమునకై మొత్తము ఖర్చులు
	అనుమతిపొంది జారీచేసినవి	చెల్లించినది					
	రు.	రు.	రు.	రు.	రు.	రు.	రు.
1912	2,00,000	13,000	Nil	19,000	211	Nil	33,000
1917	2,00,000	59,000	8,000	1,10,000	500	Nil	1,87,000
1922	10,00,000	2,60,000	24,000	3,75,000	15,000	14,000	7,17,000
1927	10,00,000	3,02,000	1,10,000	9,27,000	1,07,000	68,000	15,27,000
1932	10,00,000	4,22,000	2,00,000	36,69,000	5,86,000	4,30,000	58,18,000
1936	50,00,000*	11,61,000	3,50,000	1,77,65,000	31,55,000	28,98,000	2,12,29,000

* జారిచేసినది, చందా వేసినది రు. 30,00,000 లు

ఈ బ్యాంకుకు 46 బ్రాంచీలు కలవు. ఇండియాలో దీని తాలూకు బ్రాంచీలు లేనిచోట్ల యేజన్సీలు యేర్పాటు చేయబడినవి. లండనులో వెస్టుమినిస్టర్ బ్యాంకు దీనికి యేజంటుగా నున్నది.

ఇంతకాలమునుండి ఈ బ్యాంకుకు సర్వవిధముల మిక్కిలి ఆదరణతో తోడ్పడుచున్న అభిమానులందరికి డైరక్టరులు కృతజ్ఞులైయున్నారు. ప్రయోజనకారకమగు సేవను యింకను బ్యాంకు చేయకలుగుటకై, అభిమానులందరు వెనుకటివలెనే ముందును గూడ తమ సహకార ప్రోత్సాహముల నొసంగెదరని డైరెక్టరులు కోరుచున్నారు

ట్రావెన్కూర్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్.

(1912 లో ట్రావెన్కూరునందు స్థాపింపబడినది.)

హెడ్డాఫీసు : ఆలెప్పి.

కే. సి. మమ్మెన్ మాపిళ్ల, బి. ఏ., చైర్మన్.

కే. సి. యీపెన్, బి. ఏ.,

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] వైదవమయము, ను

[illegible]

రయితుజనమునకు స్వారాజ్యము సిద్ధించి
ముదము గలుగునటులు ముదల యిదుము.

గాఢనిద్రాగ్రస్త గాయత్రి మేల్కొల్పి విప్రులాయమను సేవింత్రుగాక!
కుటిలమార్గము వీడి బ్రిటిషువిభుత్వమ్ము న్యాయ్యమార్గమ్మున నడచుఁగాక!
హిందూముసల్మాను లేకాంబసుతు లందఱుఁ దెలిసి యొక్కటిగ వర్తింత్రుగాక!
శారదాచట్టంబు సవరింపఁబడుఁగాక! అస్పృశ్యతాదోష మడఁగుఁగాక!
స్వార్థపరతను విడనాడి యఖిలజనులు, నింకఁ గాంగ్రెస్సుభక్తు లయ్యెదరుగాక!
ఈశ్వరానుగ్రహమ్మున నిండియాకు, వేగ స్వాతంత్ర్యలక్ష్మి ప్రాప్తించుఁగాక!

ఎల్లయధికార్లు శుభులైన నేమి ఫలము?, మంత్రి గ్రామాధికారి యమంగళుఁ డగు
కుజుఁ డగుటఁ జేసి కడుభీతిఁ గొలుపు; నయిన, సర్వగుఁడు లేఁడె డిక్టేటరేమిభయము?

ఈశ్వరవర్షమునకు నా, గేశ్వరరావునకు నతని యెల్లప్రజకుఁ గా
మేశ్వరి సమకూర్చుతఁ దా, విశ్వశ్రేయమును, తన యవేల ప్రీతిన్.

ఆహ్వానము

సుంకర వేంకటేశ్వరరావు

౧


మకరందమును కొంత మందారములనుండి
ప్రోగుఁ జేసితి నీకు భోజనమిడ
తియ్యమామిడిగున్న తెలిసోగ చిగురుల
భద్రపరచితి నీకు పళ్లెరముగ
మన వసంతపు పికాంగనచేత నొప్పించి
పాడింతు నీదు నివ్వాళిపాట
మలయమందసమీరముల నెన్నొ బ్రతిమాలి
వేయింతు మెలమెల్ల విరులసురటి

బండిగురివెంద పొదరిల్లు బసగ నిడుదు
పద్మసింహాసనమున నిన్నదిలపరతు
అడవిమల్లెలఁ బైఁజల్లి హారతిడుదు
రమ్ము! పూజింతు వేగ నా రామభద్ర.

౨

మధుకరంబులు నోట మన్నుఁ గొట్టినఁ గాని
తేలేను నీకునై తేనె నేను
చిగురుకోవెల పొట్టఁ జిచ్చు పెట్టినఁ గాని
చేకూర్పఁగాఁ జాలఁ జిగురుటాకు
పుష్పవల్లరిశోభ బూదిఁ గల్పినఁ గాని
కొలువఁగాఁ జాలను గ్రొత్తపూల
కలకంఠి మగని కౌఁగిలిఁ బాసిననగాని
పాడింపలేను నీ పైఁడిపాట

నిన్నుఁ బూజింపఁదలఁచిన నిఖిలజగము
కష్టజాలంబులకు లోను గాకపోదు
ఎదుట నేడ్పించి తినుపించు నేఁటి ఫలము?
రమ్ము! పూజింతు హృదయాన రామభద్ర.



౬. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శంకరరావు దేవుగారి ఉపన్యాసము



౭. బహిరంగసభలో మాలవ్యా, శంకరరావుదేవు, గాంధీగార్లు సంభాషించు కొనుచుండుట




౮. శ్రీమతి మణిబెన్ పటేలు, అబ్దుల్ గఫూర్ ఖాను, జవహరలాల్ నెహ్రూ, వల్లభాయి పటేలుగార్లు విషయనిర్ణయసభకు పోవుచుండుట



౯. కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూగారి ఉపన్యాసము



౧౦. మహాసభదృశ్యములో ఒకభాగము



౧౧. శివాజీ ద్వారమువద్ద అధ్యక్షుని ఆగమనమునకు నిరీక్షించుచున్న ప్రేక్షకబృందము



౧౨. బొంబాయినుండి కాంగ్రెసు జ్యోతి తిలకునగరమును చేరవచ్చుట



౧౩. కిసానుయాత్రికులు తిలకునగరమునకు చేరవచ్చుట



౧౪. కిసాన్ కాంగ్రెసుసభలో జవహరలాల్ నెహ్రూగారు ఉపన్యసించుచుండుట
అధ్యక్షులు : ఆచార్య గోగినేని రంగనాయకులుగారు

వార్తాపత్రికలు

మల్లంపల్లి సోమశేఖరశర్మ



నేటికాలంలో వార్తాపత్రికలకున్న ప్రాముఖ్యమూ, ప్రాబల్యమూ మరి వేటికీ లేనట్లు కనిపిస్తున్నది. ప్రజల అజ్ఞానం పోగొట్టడంలోను, విజ్ఞానం వ్యాపింపజేయడంలోను విద్యాలయం తరువాత పత్రికే ప్రబలసాధనంగా ఉన్నది. క్రమక్రమంగా పత్రికకు కలిగిన పరిణామ వికాసాలవల్లా, ప్రాముఖ్యమువల్లా అదొక శాస్త్రంగానే కాదు, నాగరికత మించిన దేశాలలో లాభసరళియైన వ్యాపార సంస్థగాకూడా తయారయినది.

నేటి నాగరికతాభివృద్ధికీ, విద్యావికాసానికీ పత్రిక ఎంతవరకు తోడ్పడుతున్నదో పూర్తిగా తెలుసుకోవాలంటే యూరోపు, అమెరికా ఖండాలలోని పత్రికలను గమనిస్తే చాలు. నేడు ఏ యుద్యమం జయప్రదం కావాలన్నా, ఏ యభిప్రాయాలు లోకంలో బహు వ్యాపకం పొందాలన్నా పత్రిక లేనిదే సాగదు. నేటి నాగరికతకు పత్రిక ఉండక తీరని ఒక ప్రధానానుబంధమై పోయినది. పత్రిక లేనిదే నేడు వ్యాపారమే లేదు; విజ్ఞానప్రచారమే లేదు. ప్రతిమనుష్యుడూ వికాసం పొందవలెనన్నా, తానుకూడా ఇతరలోకంతో పాటు ముందడుగువేసి సాగిపోవాలన్నా పత్రిక నాశ్రయించకతప్పదు నేటికాలంలో. నేడు పత్రిక మానవునికి గురువుకాని గురువు, మిత్రము కాని మిత్రము, భాగ్యముకాని భాగ్యము, నేతకాని నేత, ప్రాపుకాని ప్రాపు. ప్రపంచమంతా నేడు పత్రికతో ఉన్నది. పత్రిక అభివృద్ధిపొందుతున్నదంటే ప్రపంచ మభివృద్ధి పొందుతున్నదన్నమాట; ప్రపంచ మభివృద్ధిపొందుతున్నదంటే పత్రిక అభివృద్ధిపొందుతున్నదన్నమాట. విజ్ఞానవికాసానికి పత్రిక పర్యాయపదమయ్యే స్థితి వచ్చినది. ప్రపంచమునుబట్టి పత్రికా, పత్రికనుబట్టి ప్రపంచమూ పరస్పరసహకార, ఆశ్రయాలతో వర్ధిల్లుతున్న కాలమిది. నాగరిక దేశాలలో లక్షలకొద్దీ ప్రతులు ప్రతిదినమూ అమ్ముడుపోయే పత్రికకు సంపాదకులయినవారూ, యజమానులయినవారూ అవునన్నది కాదనీ, కాదన్నది అవుననీ, మంచి చెడ్డనీ, చెడ్డను మంచనీ అనిపించగలరంటేను, తిమ్మిని బమ్మినీ బమ్మిని తిమ్మినీ చేయగలరంటేను ఆశ్చర్యమేమున్నది? పత్రికా ప్రభావం అంతవిపరీతంగా ఉంది. మనదేశంలో కూడా అటువంటిస్థితి కొంచెం శీఘ్రంగానో, ఆలస్యంగానో రాకతప్పదు. ప్రపంచం ముత్తంమీద పొర్లిపోతున్న ప్రవాహవేగం ఇది—దానిని తప్పించుకొనే దెట్లా? ఈ కాలంలో దానికంతటి ప్రజ్ఞాప్రభావాలున్నపుడు దానిని కాదనడమెట్లా?

పత్రిక పుట్టి మూడువందలేళ్లు కేమాత్రమో కొంచెం పైనయింది. అది పుట్టినది కూడా యూరోపుఖండంలోనే. పదహారోశతాబ్ది నాటికి టైపు (అక్షరపుములుకులు) పోత పోయడమూ, వాటిసాయంతో గ్రంథాలు అచ్చువేయడమూ ప్రారంభమయింది. కాని ముద్రాయంత్రముమాత్రం పనిఅయినది అమరలేదు. అయినప్పటికీ ఏదోవిధంగా ఆ ముద్రణయంత్రాలమీదే పత్రికలుకూడా అచ్చువేయడం ఆరంభించారు. పదిహేడవశతాబ్ది ప్రారంభమయ్యేసరికి యూరోపుఖండంలో పత్రిక లవతరించినవి.

శీఘ్రముద్రణానికి వీలిచ్చేయంత్రం వచ్చినప్పటినుంచీకాని పత్రికల కభివృద్ధి లేకపోయింది. యూరోపులోనూ, అమెరికాలోనూ కూడా ముద్రణయంత్రంలో శీఘ్రముద్రణాని కవకాశమిచ్చే మార్పులు చేయాలని అనేకు లప్పటినుంచి ప్రయత్నిస్తూనే వచ్చారు. కాని యీ ప్రయత్నాలు పందొమ్మిదో శతాబ్దంవరకు కాని సఫలంకాలేదు. ఈప్రయత్నాలకు ఫలితంగా ముద్రాయంత్రంలో నానాటికి మార్పు లధికమవుతూ రావడమూ, శీఘ్రకాలంలో ఎక్కువ కాగితాలు అచ్చువేయడానికి అవకాశం కలగడమూ సంభవించింది. ౧౮౧౪లో 'మార్చ్ హో' అనే వాడు 'హో టైప్ రివాల్వింగ్ ప్రెస్' (మెరుపంతటి వేగంతో అచ్చువేసేది) అని ఒకముద్రణయంత్రం కనిపెట్టాడు. ౧౮౪౫ లో 'విల్లియం బుల్లక్' అనేవాడు గంటకు ౧౦,౦౦౦ చిన్నకాగితాలు అచ్చువేసే యంత్రం కనిపెట్టాడు.

౧౮౭౧ లో 'వెబ్ పెర్ఫెక్టింగ్ ప్రెస్' అనేముద్రణయంత్రంమీద గంటకు ౧౨,౦౦౦ కాగితాలు అచ్చువేసేవారు. అయినప్పటికీ ఇంకా శీఘ్రకాలంలో ఇంకా విశేషం కాగితాలు అచ్చువేసే యంత్రాలు కనిపెట్టాలని అప్పటినుంచీ ఇంకా ప్రయత్నం సాగుతూనే వచ్చింది. ఇటీవల వచ్చిన యంత్రాలన్నీ ఇట్టి నిరంతర ప్రయత్నములఫలితాలే.

నేడు గంటకు ౩,౦౦,౦౦౦ కాగితాల చొప్పున అచ్చువేసి, అంటించి, కోసి, ఎనిమిదిపుటలుగ మడతలుపెట్టేవీ, గంటకు ౧,౫౦,౦౦౦ల చొప్పున అచ్చువేయడం మొదలయిన పనులుచేసి ౧౬ పుటలుగ మడతలు పెట్టేవీ, గంటకు ౭౫,౦౦౦ల చొప్పున ముద్రణాదికములుచేసి ౩౨ పుటలుగ మడతలుపెట్టేవీ—అద్భుతముద్రణయంత్రాలు వచ్చినవి.

ఇటువంటి యంత్రాలకు కాగితము టావులుగా కాకుండా, తయారయిన కాగితము చుట్టలు చుట్టలుగానే ఎక్కిపోతూవుంటుంది. గొప్పశక్తిగల ముద్రణయంత్రములలో ఉపయోగించే కాగితం వెడల్పు ఆరడుగు లుంటుంది; యంత్రంలో ఆ కాగితపుచుట్ట గంటకు ౧౦౫ మైళ్లు చొప్పున తిరిగిపోతూ ఉంటుంది.

హిందూ, ఆంధ్రపత్రికల సైజువి కొన్ని కొన్ని చిన్నపత్రికలలో నాలుగుపుటలే ఉంటవి. పట్టణాలలో వేసే దినపత్రికలు సాధారణంగా ఎనిమిదిపుటలవి. అమెరికా, యూరోపు మహానగరాలనుంచి వచ్చే దినపత్రికలు అరవై పుటలకు పైనకూడా ఉంటవి. ఆదివారంనాడు ప్రకటించే పత్రికలు ౨౦౦ పుటలకు మించేఉంటవి. ౬,౦౦,౦౦౦ అమ్మకంగల ౨౦౦ పుటల ఆదివారంపత్రిక అచ్చువేయాలంటే ఒక్కొక్క కూర్పుకు (Edi-

tion) సరిపడ్డ కాగితం తయారు చేయడానికి కాగితపుగుజ్జునిమిత్తం (Paper pulp) ఒక చిన్న అడవే నాశనమవుతుంది. లక్షలకొద్ది ప్రచారంగల గొప్ప దినపత్రికలకు కాగితం కోసం ఎన్నో యెకరాల విస్తీర్ణంగల సొంత అడవులే వుంటవి.

అత్యంత శీఘ్రకాలంలో కాగితాలు అసంఖ్యాకంగా అచ్చువేసే యంత్రాలు వచ్చేటప్పటికి టైపుకూర్పులోకూడా సౌకర్యం కలుగజేసుకోవలసిన అవసరం కలిగింది. కంపోజిటరులు ఒక్కొక్క అక్షరమే తీసి కంపోజుచేసి అచ్చుకు మేటరు తయారుచేసేటప్పటికి విశేషం కాలహరణం కావడమూ, యంత్రం పనిలేక వ్యర్థంగా ఉండడమూ సంభవించింది. ఈ కారణంచేత మేధావులు తమ బుద్ధికుశలత అంతా ఉపయోగించి కడకు 'లినోటైపు' తయారుచేశారు. ఈయంత్రాన్ని ౧౮౮౬ లో నిర్దుష్టంగా ఉండేటట్టు చక్కజేశారు. ఇది టైపురైటింగుయంత్రంవంటిది. దానికివలెనే దీనికికూడా 'కీబోర్డు' మొదలైనవి ఉంటవి. ఈ వొక్కొక్కయంత్రం కంపోజింగు, టైపుక్యాస్టింగు, డిస్ట్రిబ్యూషను - ఈ మూడుపనులూకూడా చేస్తుంది. టైపుయంత్రంమీద కొట్టినట్టు 'కీబోర్డు'లోగల అక్షరాలు కొట్టుతూపోతే అక్షరపంక్తికి పంక్తే ఏర్పాటయి సీసంలో పోత అయి ఒక కడ్డీలాగ వస్తుంది. ఒక్కొక్క గొప్ప దినపత్రికాకార్యాలయంలో పైని చెప్పినటువంటి ముద్రణయంత్రాలూ, ఇట్టి 'లినోటైపు' యంత్రాలూ చాలా ఉంటవి.

అక్షరాలు ఎంతతక్కువుంటే 'లినోటైపు' యంత్రం తయారుకావడం అంత సులువు. 'లినోటైపు' యంత్రాలు లేకుండా ముద్రణకార్యం శీఘ్రంగానూ, లాభకరంగానూ జరగడమే కష్టమవుతున్నది. మన హిందూదేశంలో విద్య అంత ఎక్కువగా జనసామాన్యంలో ఇంకా వ్యాపింపకపోవడంవల్ల 'లినోటైపు' యంత్రం ఆవశ్యకత ఇప్పుడంతగా లేదు కాని ఇక కొద్దికాలంలో అయినప్పటికీ దాని ఆవశ్యకత ఉండక తీరదు. అందువల్ల దేశభాషా లిపులకు 'లినోటైపు' యంత్రాలు కనిపెట్టవలెనని ఇప్పటినుంచీ మనదేశంలో ప్రయత్నాలు జరుగుతున్నవి. మనదేశభాషలకు సంయుక్త, ద్విత్వాదులతో అక్షరాలు ఎక్కువగా ఉండడంచేత, 'లినోటైపు' యంత్రం తయారుచేయడం కష్టమవుతున్నది. అయినప్పటికీ నాగరిఅక్షరాలలో కొన్ని మార్పులు చేసి, అక్షరసంఖ్య తగ్గించి ఈమధ్యనే నాగరిలిపికి 'లినోటైపు' యంత్రం కనిపెట్టినారు. దీనిని తయారుచేసినవారు అమెరికావారు. ఈయంత్రం ఇంకా సుకరంగా ఉండకపోయినా, దానికి పరిపూర్ణత ఇంకా రాకపోయినా, ఈ టైపుతో అచ్చుపడ్డ గ్రంథం చదవడం కొంత కష్టమయి దానికి అలవాటుపడవలసినా ప్రయత్నంమాత్రం ప్రశంసనీయమైనది. ఇప్పుడు కాకపోతే ఇక కొన్నాళ్లకయినా నాగరిలిపికి ఇంతకంటెను చక్కని 'లినోటైపు'యంత్రాలు వస్తవని ఆశించవచ్చును. మన తెలుగు వర్ణసమామ్నాయమంతా నాగరిదేకనుక ఆంధ్రులలో కొంతతీవ్రప్రయత్నమే జరిగితే తెలుగుకు కూడా 'లినోటైపు' యంత్రం రావచ్చు. ఈ విషయంలో కూడా కొన్ని అమెరికా కంపెనీలు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. అరవానికి 'లినోటైపు' యంత్రం'—అమెరికాలోనే—ఇటీవలనే నిర్మాణ మయివచ్చింది.

వర్తకవ్యాపారం బాగా అభివృద్ధిచేసుకొన్నవారవడంచేత నయితేయేమి, సామ్రాజ్యం నిర్మించుకొన్నవారవడంచేతనయితేయేమి, ఏ విషయంలోనయినా 'ప్రోపగాండా' చేయడంలో అప్రతిమానులవడంచేతనయితేయేమి ఇంగ్లీషువారు పత్రికలవిషయంలో ఎక్కువగా కృషిచేసి వాటినిచాలా అభివృద్ధికి తీసుకువచ్చారు. ఇంగ్లండుదేశంలోని పత్రికలు నేడు ఎట్లున్నదో తెలిస్తే ప్రపంచంలో నేడు పత్రిక ఎంత అభివృద్ధిపొందిందో తెలుస్తుంది.

ఇంగ్లండుదేశంలో వార్తాపత్రిక పుట్టినది పదహారవశతాబ్ది కడపటిదశకంలో; కాని వృద్ధిచెందడంమాత్రం పందొమ్మిదోశతాబ్దినుంచి. పద్ధెనిమిదోశతాబ్ది ప్రారంభంలో వార్తాపత్రికకు ఇంగ్లండుదేశంలో ప్రాముఖ్యం వస్తూరావడంచేత ప్రభుత్వానికి అదంటే అయిష్టంకలిగింది. అందువల్ల పత్రికలనణచవలెనని అయితేయేమి, వాటివల్లకూడా ఆదాయం తీయవలెనని అయితేయేమి ప్రభుత్వంవారు వాటిమీద 'స్టాంపు డ్యూటీ' విధించారు. అయినప్పటికీ పత్రికల సంఖ్య తగ్గలేదు. ౧౭౭౬ లో లండను నగరాన్నుంచి మాత్రమే ప్రకటన అవుతూవచ్చిన పత్రికలు ౫౩ వరకు ఉండేవట. పత్రిక లెక్కువయి ఈ విషయంలో ఆందోళన జరిగినమీదటనే ౧౮౫౫ లో 'విజ్ఞానంమీది పన్ను' తొలగిపోయింది. పన్నుభారం తగ్గడంతోనే పత్రికలు చవకయినవి. ౧౮౬౫ నుండీ పత్రికల సంఖ్య ఇంకా పెరిగిపోయింది. పెట్టుబడి పెట్టగలవారనేకులు పత్రికలు పెట్టి డబ్బు సంపాదించడమే కాకుండా, తమ క్షేమలాభాలు కాపాడుకొంటూఉండడమూ, తమ రాజకీయ, పారిశ్రామిక, వ్యాపార భావాలను ప్రజలలో బాగా వ్యాపింపజేయడమూ జరుగుతూవచ్చింది. పత్రికారచన ఒక వృత్తీ, పత్రికాప్రకటనము లాభసాటి అయిన ఒక వ్యాపారమూ అయినది.

యూరోపు మహాసంగ్రామంతో పత్రికాప్రపంచం ఎన్నివిధాలనో మార్పునొందింది. యుద్ధప్రారంభకాలంలో మందుగుండుసామగ్రి తయారుచేయడమే విధాయకమయిన, అత్యవసరమయిన పని అయినందువల్ల వార్తాపత్రికలకుకూడా కొంత దెబ్బ తగిలింది. పత్రికావ్యాపారంకూడా అస్తవ్యస్తమయింది; అట్టి వాతావరణంలో వార్తాపత్రిక జాతీయ సుస్థితికే ఉండక తీరని ఒక ప్రధానద్రవ్యం కావడంవల్ల ప్రభుత్వమువారదికనిపెట్టి దానికి కావలసిన సాధన సామగ్రి సంపాదనలోను, సైన్యంలో చేరమని ఆహ్వానించడంలో దాని అంగబలాన్ని నిలుపుదలచేయడం విషయంలోను కూడా ఎన్నో సౌకర్యాలు కలుగజేశారు. మొట్టమొదటిసారి యుద్ధవార్తాహరులు స్కంధావారానుచరుల (Camp followers)కంటెను ముఖ్యలయిపోయినారు. ప్రభుత్వంవారు వారికి 'యూనిఫారము' లిచ్చారు. ఈవార్తాహరులు సైన్యాలను వెన్నంటి ఉండేవారు.

యుద్ధానంతరకాలంలో విడివిడిపత్రికాధిపతులకాలం అంతరించింది; 'లిమిటెడ్ లయబిలిటీ కంపెనీ'లకాలం ప్రారంభమయినది. సహకారం ప్రధానలక్షణమయింది. విడివిడిగా పత్రికలు పెట్టి నడుపుతూవచ్చినవారిప్పుడు సంఘంగాకూడి లిమిటెడ్ కంపెనీలుగా ఏర్పడి పనిచేయడం మొదలుపెట్టారు. పత్రికాప్రకటనకూడా ఒక పరిశ్రమ అయి, ఇతర పరిశ్రమలలోవలెనే దీనిలోకూడా కలిసి పనిచేయడం ప్రధానధర్మమయింది. ఇప్పుడు ఇంగ్లండుదేశంలో విడివిడి పత్రికాధిపతులు కాక పత్రికాప్రకటనసంఘాలు (లిమిటెడ్ కంపెనీలు) ఎన్నో ఉన్నవి. ఒక్కొక్కసంఘం కొన్నికొన్ని

పత్రికలు సొంతంగాపెట్టి నడపడమో, తన అధికారంకిందికి తీసుకొని నడపడమో చేస్తున్నది. ఈ పైకారణాలచేత యుద్ధానంతర కాలంలో పత్రికలు కొన్ని ఒకదానిలో ఒకటి అంతరించిపోయినవి; ఒకదానితో ఒకటి చేరిపోయినవి; నీతిప్రణాళిక(Policy) ఒకటిచేసుకొని ఒకదానితో ఒకటి సహకారం చేస్తున్నవి. లిమిటెడ్ కంపెనీ లవడంచేత మూలధనం పెరిగిపోతున్నది. వాటాదారుల కందరకూ ఈ వ్యాపారంలో శ్రద్ధహెచ్చుతున్నది. తుదకు పత్రికలను నడిపేవారు ఇది ఒక వ్యాపారమూ, పరిశ్రమా కావడంచేత, భాగ్యవంతు లవుతున్నారు. ఇతర పరిశ్రమలను నడిపేభాగ్యవంతులే, లక్షాధికారులే తుదకు వార్తాపత్రిక కంపెనీలలోకూడా వాటాదారులు. ఇతర పరిశ్రమల నేళక్తులు, ఏరూపంగా నడుపుతున్నవో ఈ పరిశ్రమను కూడా ఆశక్తులే అట్లే నడుపుతున్నవి. పరిశ్రమలకూ, వార్తాపత్రికలకూ అధినేత లొక్కరే అవడంచేత వారు తమప్రయోజనాలకు భంగంకాని, తమ అభ్యుదయానికీ లాభానికీ తోడ్పడే 'పాలిసీ' — నీతిప్రణాళిక — పెట్టుకొని పత్రికలను దిద్దుతున్నారు; పరిశ్రమలను నడుపుతున్నారు; రాజ్యతంత్ర నౌకకు చుక్కాని తిప్పుతున్నారు. ఇంగ్లండు దేశంలో ఇపుడు 'ప్రెస్‌సిండికేట్లు'—పత్రికా ప్రకటన కర్తల సంఘాలు—వెల్లివిరిశాయి. 'స్టాక్ ఎక్స్చేంజి కొటేషన్సు'- ధరలు- చూస్తే ఆయం (Finance)మీద పత్రికా ప్రభావం ఎంత ఉందో, పత్రికమీద ఆయప్రభావం ఎంత ఉందో తెలుస్తుంది. వాటిని పత్రికా, పత్రికను అవీ పరస్పరమూ శాసించుకొంటూ ఉంటవి.

ఎప్పుడయితే పత్రిక ఈ విధమయిన వ్యాపార, పారిశ్రామిక సంస్థ అయిందో అప్పటినుంచి ఈ పరిశ్రమతో సంబంధంగల ఒక్కొక్క వృత్తివారు తమతమ స్వామ్య లాభాలు కాపాడుకొనేటందుకు ప్రత్యేక సంఘాలుగా ఏర్పడ్డారు. పత్రికారచయితల సంఘాలు, కంపోజిటర్ల సంఘాలు, ప్రూఫ్ రీడర్ల సంఘాలు, ప్రకటనకర్తల సంఘాలు, అడ్వర్టయిజింగు మేనేజర్లసంఘాలు—ఇంతెందుకు పత్రిక తయారుచేయడానికీ, తయారయిన పత్రికను దేశంలో వెదచల్లడానికీ కారణభూతులయిన, అవసరమయిన వృత్తుల వారి అందరిసంఘాలూ ఏర్పడ్డవి. న్యూస్ ఏజెంట్లకు సంఘం ఉంది; 'ఎంపైర్ ప్రెస్ యూనియన్' ఉంది. చివరకు 'ఇంటర్నేషనల్ ప్రెస్ కాన్ఫరెన్సు' కూడా 'లీగ్ ఆఫ్ నేషన్సు'పక్షాన ౧౯౨౬ లో జినీవా నగరంలో సమావేశమైంది.

ఈవిధంగా ఇంగ్లండుదేశంలో పత్రిక అభివృద్ధి అయిందంటే క్రమంగా ఈ యభివృద్ధి – ఏరూపంగా అయితేనేమి – ఇతరదేశాలలోకూడా వస్తుందన్నమాటే. స్టీము నౌక, వాయువిమానము వచ్చి జాతులకూ జాతులకూ, దేశాలకూ దేశాలకూ మధ్య ఉండే విభేదాలనూ, మారాన్నీ తొలిగించివేశాయి. క్రమంగా ప్రపంచమంతా నేడు ఒకటే మానంలోకి వస్తున్నది. ఒకచోట ఒకవిషయంలో అభివృద్ధి కనబడిందంటే కాస్తనేపటికో కూస్తనేపటికో అది యితరచోట్లకూడా కనబడిందన్నమాటే. ప్రపంచంలో ఏ మారుమూల ఉదికిన భావమయినా సరే ఇతరచోట్ల మారుమోగకుండా ఉండడంలేదు. అందువల్లనే నేడు వేరువేరు జాతులశక్తులు వేరువేరు రూపాలు దిద్దుకొంటున్నవి. ప్రపంచ మొత్తంమీద కార్మికులంతా ఒక్కటవుతున్నారు; పెట్టుబడిదారులంతా ఒక్కటవుతున్నారు. పత్రికావ్యాపారంలోను అంతేజరుగుతున్నది.

రాజకీయవిషయాలలో పత్రికయొక్క ప్రాబల్యమూ, ప్రభావమూ ఫ్రాన్సులో లాగ ఏదేశంలోనూ అంత ఎక్కువగా లేదు. పత్రికలలో పడేవ్యాసాల భాషావైదుష్యంకూడా ఫ్రాన్సులోలాగ ఎక్కడా ఎక్కువగా ఉండదు. ఫ్రాన్సుదేశంలో పత్రికా రచనమే సారస్వతం; సారస్వతమే పత్రికారచనం. ఫ్రాన్సులో అమిత ప్రసిద్ధిగాంచిన గొప్ప సాహిత్యవిశారదులు కొందరు పత్రికలకువ్రాసి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొన్నవారే. పేరు మోసిన గొప్ప సారస్వతవిమర్శకులుకూడా పత్రికలకు వ్రాసినవారే.

౧౯౨౮లో దినపత్రికలైతే యేమి, వారపత్రికలయితే యేమి, పక్షపత్రికలైతే యేమి, మాసపత్రికలైతేయేమి ప్యారిస్ నగరాన్నుంచి ప్రకటన అయ్యేవి ౩౩౬ ఉన్నవి. వీటిలో రెండు అధికారివర్గంపక్షాన ప్రకటనఅయ్యే దిన పత్రికలు; ౫ ఇతర దినపత్రికలు, ౧౨౬ క్రీడాసంబంధమైన పత్రికలు. ఫ్రాన్సుదేశంలోని అన్నిరాష్ట్రాల మొత్తంమీదా ప్రకటన అయ్యే పత్రికలు ౩,౧౦౦లు. ఫ్రాన్సు దేశంలో జాతీయ పత్రికల అమ్మకం లక్షకుపై నుంటుంది.

... దేశంలోని పత్రికలకంటెగూడ జర్మనీదేశం పత్రికలు సారస్వతం, నాటకం, కళ, సంగీతం, ఆర్థికవిషయాలు ఎక్కువగా ప్రకటిస్తవి. జర్మనీపత్రికవంటి భావప్రపోషకమయిన పత్రిక మరొకటిలేదు. జర్మనీలో మిక్కిలి జనాదరంగల పత్రికకు ౨,౫౦,౦౦౦ పై నుంటుంది అమ్మకం; ఆదేశంలో ౨౨,౦౦౦ ల ప్రతులకు తక్కువ అమ్మే పత్రికే లేదు.

యుద్ధం ముగిసిననాటినుంచి అనేకవిధాల అభివృద్ధిపొందుతూ వస్తున్న రష్యాలో ౧౯౨౭ లో ౨౦ దినపత్రికలకంటె ఎక్కువలేవు.

బెల్జియం చిన్నదేశమయినా అక్కడ ౧౬ దినపత్రిక లున్నవి.

జనసామాన్యంలో విద్య బాగా వ్యాపించడంవల్ల జపానుదేశంలో పత్రిక లీమధ్య చాలా ఎక్కువయినవి. జపానులో నేడు ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దేవి పత్రికలే. జపానులోని చాలా పత్రికలు ప్రధానంగా టోకియో, ఒసాకాపట్టణాలనుంచి ప్రకటన అవుతవి. జపానులోని గొప్పపత్రికలు 'ఒసాకామైనిచి' 'ఒసాకా అసహి' లకు అమ్మకం ప్రతిదినమూ పదిలక్షలపైన ఉంటుంది. ఈమధ్య కొన్ని యేళ్లనుంచి అక్కడ విద్యావిషయకపత్రికలు చాలా వృద్ధి అయినవి. వీటిలో నూటికి డెబ్బయి పత్రికలదాకా స్థాపించినవాడు నొజినోమా. ఇతన్ని జపాను 'మేగజైన్ కింగ్' అంటారు.

౧౯౩౬-వ సంవత్సరాంతానికి జపానులో ఉన్న దినపత్రికలు ౧,౨౧౯. ఇవికాక నెలకు నాలుగుమారులూ, అంతకెక్కువ మారులూ ప్రకటన అయ్యేవి ౬౬౦; నెలకు మూడుసారులూ, అంతకు తక్కువసారులూ ప్రకటన అయ్యేవి ౫,౩౯౨. దినపత్రికలు ఒక్క టోకియోనగరంలోనే ౨౩౧, ఒసాకా నగరంలో ౯౮ ఉన్నవి.

౧౯౧౧ తరువాతనుంచి చైనాలో పత్రికలు చాలా పుట్టినవి. మన దేశంలోలాగే ఉత్సాహప్రూరితులయినవారు రాజకీయాభిప్రాయాలతోనో, మరోవిధమయిన లక్ష్యాలతోనో చాలాపత్రికలు స్థాపిస్తూవచ్చారు. మనదేశంలోలాగే చాలా పత్రికలు ఇట్టే పుట్టుతూ వుంటవి; ఇట్టే గిట్టుతూవుంటవి. జాతీయ, యువజనోద్యమ ప్రచారాల కివి చాలా తోడ్పడుతున్నవి. దేశంలో జాతీయ

భావాన్ని ఉద్దీపింపజేసే. ప్రజాస్వామ్యదేశంలో ఉన్న తాళికలూ రేకెత్తిస్తున్నవి ఎక్కువగా ఇవే. యూరోపియను లయితేనేమి, అమెరికనులయితేనేమి—విదేశీయులు పెట్టి నడుపుతున్న పత్రికలు ౨౦, ౩౦ దాకా ఉన్నవి. వీటిలో చాలాపత్రికలు షాంఘైనగరాన్నుంచి ప్రకటన అయ్యేవే.

౧౯౩౮-౧౯౩౯ లో మన మద్రాసు రాజధానిలో ప్రకటన అవుతూవచ్చిన వార్తాపత్రికలు ౩౨౧. వీటిలో ౧౨౮ చెన్నపట్టణంనుంచే ప్రకటన అవుతున్నవి. ఏయేభాషలలో ఎన్నెన్ని వున్నవో క్రింద తెలుపుతున్నాను.

ఇంగ్లీషు పత్రికలు ...	౬౩
అరవ పత్రికలు ...	౧౧౯
తెలుగు పత్రికలు ...	౫౧
మలయాళపత్రికలు ..	౨౧
కన్నడ పత్రికలు ...	౧౫
ఇతర భాషలలోనివి ...	౧౬
రెండుమూడు భాషలలో ఉన్నవి	౩౬

ఎన్నెన్నో ఇతర వృత్తులవున్నట్టు ఈ పత్రికావిలేఖనవృత్తికి మనదేశంలో లాగే యూరోపులోని ఇంగ్లండు మొదలయిన దేశాలలోకూడా ఒక ప్రామాణ్యం అంటూ లేదు; ఒకయోగ్యత (Qualification) అంటూ లేదు. దీని కొకపరీక్ష లేదు ఇతర వృత్తులవలంబించాలంటే, ఆవృత్తిలో పని చేయు అధికారం సంపాదించుకోవాలంటే చదువవలసినవి కొన్నిగ్రంథా లుంటవి; నేర్చుకోవలసిన కొంత విషయ ముంటుంది; ఇవ్వవలసిన కొన్ని పరీక్ష లుంటవి; పొందవలసిన కొంత తర్ఫీదు ఉంటుంది. ఈపత్రికా విలేఖనవృత్తి కట్టి దేమీ లేదు. సొంతప్రతిభ, సొంతప్రజ్ఞ, లోకజ్ఞానము, సొంత అనుభవమే దీనికి ఈవిషయంలో తోడ్పడేది. ఈవృత్తికూడా ఒకపద్ధతిక్రమమయి, ఒకప్రమాణమూ ఏర్పరిచి, పరీక్షలుపెట్టి తరిఫీ దివ్వాలని ఇంగ్లండుదేశంలో ప్రయత్నాలు చాలా జరిగినవి. ౧౯౨౨ లో లండను విశ్వవిద్యాలయంలో 'జర్నలిజం కోర్సులు' పెట్టారు. లండను విశ్వవిద్యాలయం 'జర్నలిజం కమిటీ' వారు ప్రసిద్ధులయిన పత్రికారచయితలచేత, సాహితీపరులచేత ఉపన్యాసా లిప్పించే యేర్పాట్లు చేశారు. మన మద్రాసు రాజధానిలో మద్రాసు విశ్వవిద్యాలయం వారుకూడా ఆనడుమ కొంతకాలం క్రిందట 'జర్నలిజం కోర్సులు' పెట్టి డిగ్రీ ఏర్పాటు చేయాలని యోచనచేశారు. ఈ విషయంలో కొంతచర్చకూడా జరిగింది. ఫలితము ఏమయినదోమాత్రం నాకు జ్ఞాపకం లేదు.

నాగరికతకు పట్టుకొమ్మలయిన గొప్పసభ్యదేశాలలో దినపత్రికకు సాధారణంగా ఒక ప్రధానసంపాదకుడు, ఒక సహాయసంపాదకుడు దినసంపాదకుడు (Day editor), రాత్రి సంపాదకుడు, (Night editor), తన రిపోర్టర్లసంఘంతో వార్తా సంపాదకుడు (News editor), విదేశవిషయ సంపాదకుడు (Foreign editor), సారస్వత సంపాదకుడు (Literary editor), క్రీడావిషయసంపాదకుడు (Sporting editor) మొదలయినవా రుంటారు. వీరిలో ఒక్కొక్కరికి ఒక్కొక్క శాఖ. ఒక్కొక్కశాఖలో సహాయసంపాదకులు, ఉపసంపాదకులు మొదలయినవా రుంటారు. వీరందరు కాక నాటకవిమర్శకులు, సంగీతవిమర్శకులు, ప్రధానవ్యాసరచయితలు, ఆయా శాస్త్రాలలోను, రాజకీయాలకు సంబంధించిన వేరువేరు ముఖ్యశాఖలలోను ప్రత్యేకకృషిచేసిన పండితులు ఉంటారు. ఇదంతా కలిస్తే సభ్యదేశాలలోని నేటి గొప్ప దినపత్రికలలోని సంపాదకవర్గాలు. ఈ విధంగానే దినపత్రికకు సంబంధించినవి ప్రకటనశాఖ, వ్యవహార నిర్వాహకశాఖ మొదలయిన వనేకం ఉంటవి. మళ్లీ ఈ ఒక్కొక్కశాఖకు సంపాదకవర్గశాఖ కున్నంత బలగమూ ఉంటుంది. దీనినిబట్టి చూస్తే నేటి పత్రిక ఒక అనేక ప్రపంచమే — పత్రికా ప్రపంచం.

పత్రికలలో పనిచేసేవారికీ, పత్రిక యజమానులకూ సంబంధం 'కాంట్రాక్టు' నాశ్రయించి ఉంటుంది. పనివారికి కాంట్రాక్టు ఉత్తరువేమీ లేనప్పుడు ఇంగ్లండు దేశంలో ఆచారాన్ననుసరించి పనిలోనుంచి తొలగవలసినప్పుడు ఈవిధంగా నోటీసు లిస్తూ ఉంటారు — పత్రిక ప్రతిష్ఠ, ప్రాముఖ్యములనుబట్టి సంపాదకులకూ, సహాయ సంపాదకులకూ ఆరుమొదలు ౧౨ నెలలలోపు నోటీసు, ఉపసంపాదకులకు ౩ మొదలు ౬ నెలల నోటీసు, రిపోర్టర్లకు సాధారణంగా మూడునుమాసాల నోటీసు.

తన పత్రికలోపడే మంచికంతకూ, అన్ని విషయాలకూ—ఆఖరుకు ప్రకటన కాలాలలో పడే విషయానికయినా సరే — సంపాదకుడే ఉత్తరవాది. సగుణస్థానిక సంబంధించినట్టి కాని, మరేదికాయినట్టికాని వ్రాసిన వ్యక్తి అతడే జవాబుదారు—వార్తలూ, వ్యాసాలూ పంపినవాడూ కాదు, ఆ మీటరు అచ్చుకిచ్చినవాడూ కాదు. కాని పత్రికాకార్యస్థానంలో మాత్రం సంపాదకుడికి ఉపసంపాదకుడు ఆవిషయంలో సమజాయిషీ చెప్పుకోవాలి.



కుంతీకుమారి

జంధ్యాల పాపయ్యశాస్త్రి

అది రమణీయపుష్పవన, మావనమం దొకమేడ, మేడపై
నది యొక మారుమూలగది, యాగదిలోపల చిన్న మంచముగా
పదునయిదేండ్ల యీడుగల బాలిక, పోలిక రాచపిల్ల — జం
కొదవెడు కాళ్లతోడ దిగుచున్నది క్రిందికి మెట్లమీదుగన్.

కన్నియలాగె వాలకము కన్పడుచున్నది, కాదు కాదు — ఆ
చిన్ని గులాబివన్నెయర చేతులలో పసిబిడ్డ డున్నయ
ట్లున్నది — ఏమికావలయునో గద యిద్దరు? అచ్చుగ్రుద్దిన
ట్లున్నవి రూపురేఖ, లెవరో యనరా దతం డామెబిడ్డయే.

ధారలు నానందబాష్పాలొ? ధారలు దుఃఖ
బాష్పములొగాని? యని గుర్తుపట్టలేము.
రాలుచున్నవి యామెనేత్రాలనుండి
బాలకుని లేతచెక్కుటద్దాలమీద.

పొత్తులలోని బిడ్డనికి పుట్టియుపుట్టుటకన్న ముందె క్రొం
గ్రొత్తవి వజ్రపుం గవచకుండలముల్ గయిసేసి రెవ్వరో?
పుత్తడి తమ్మిమొగ్గ జిగిబుగ్గల ముద్దులు మూటగట్టు నీ
నెత్తురుకందు నెత్తుకొని నెచ్చెలి యెచ్చటి కేగుచున్నదో?

గాలితాకున జలతారుమేలిముసుగు
జారె నొక్కింత — అదిగొ చిన్నారిమోము
పోల్చుకొన్నాములే! కుంతిభోజుపుత్రి
స్నిగ్ధసుకుమారి యామె కుంతీకుమారి.

*　　　*　　　*　　　*

కడువేగంబుగ చెంగుచెంగున తరంగాల్ పొంగ — ఆ తోటవెం
బడి గంగానది పారుచున్నయది బ్రహ్మాండమ్ముగా — అల్లదే
బుడుతన్ జేతులలోన బెట్టుకొని యాపూబోడియుంగూడ న
య్యెడకే పోవుచునుండె గద్గదికతో నేమేమొ వాపోవుచున్.

“ముని మంత్రమ్ము నొసంగనేల? నిడెఁబో మున్ముందు మార్తాండు ర
మ్మని నే కోరగనేల? కోరితిని బో, నాతండు రానేల? వ

స్వప్నమునో, కన్నియ యంచు నెంచక నన్నేల చేపట్టగా నేల ? న
యనమును గాంచినాన నోరంగ నేల ? యిపు డహా ! ఏమి కావించుదాన ?

"ఎవనిచే కేగుదాన నిపు డీ కసుగందును జూచనేని మా
నాయన నైన మాటే ? చెలులు నవ్వకపోదురె ? చుట్టుపక్కముల
నీయనుకుందురే ? జనులు వెక్కిలి చూపరె ? దైవయోగమున్
ద్రోయగరాదు — ఈ శిశువు నొక్కగట్టితి లోకనిందలన్.

"ఈ పవిత్రాశ్రువులతోడ నింక నెంత
కాలు మీనేను దాల్తు ? గంగాస్రవంతి
కలుషహారిణి, యాతల్లి కడుపులోన
గలసిపోయెద నా కన్నకడుపుతోడ."

అనుచు పసివాని రొమ్ములో నదుముకొనుచు
కుంతి నదిలోనికిం దిగె — నంతలోన
అల్లె నట్టేటిలోనుండి పెట్టె యొకటి
కొట్టుకొనివచ్చుచుండె నా గట్టుకడకు.

మందసము రాక గనె నేమొ? ముందుకిడిన
కాలు వెనుకకు బెట్టి — బాష్పాల నెమ్మొ
గమ్ములో చిన్ని యాశాకణమ్ము మెరయ
నా పెనకె చూచు నామె కన్నార్పకుండ.

* * * *

"ఆత్మహత్యయు శిశుహత్య యనక, గంగ
పాలుగానున్న యీ దీనురాలిమీద
భువనబంధునకే జాలి పుట్టెనేమొ
పెట్టె నంపించి తెరువు చూపెట్టినాడు.

ఎటుల కానున్నదో యీశ్వరేచ్ఛ" యనుచు
సగము తడిసిన కోకతో మగువ తిరిగి
దరికి జనుదెంచి పేటికదరికి పోయి
మూత వెడలించి కంపించు చేతితోడ.

* * *

ఒత్తిగా ఘూర్ణిలుచునున్న నెత్తువెట్టి
మెత్తగా పొత్తిగుడ్డల మెత్త లునిచి

క్రొత్త నెత్తురింకను గారుచుండ, పేర్చి
ఒత్తుకొనకుండ చేతితో నొత్తిమోవి
ఎట్టకేలకు మది బిగబట్టి "ఇంక
నన్ను విడిపోదువే! నాయనా!" యటంచు
బాష్పముల సాముదడిసిన ప్రక్కమీద
చిట్టిబాబును బజ్జుండబెట్టె తల్లి.

చిన్ని పెదవుల ముత్యాలు చిందపడగ
కలకల మటంచు నవ్వునే గాని — కన్న
యమ్మకష్టము తనయదృష్టమ్ముగూడ
ఎరుగడింతయు నా యమాయకపుబిడ్డ.

ఎదరు గుండెను రాయిచేసికొని, పెట్టె
తలుపుమూయంగబోవును — వలపు నిలుప
లేక చెయిరాక — సుతు కౌగిలించి వెక్కి
వెక్కి యేడ్చును కన్నీరు గ్రుక్కుకొనును.

భోగభాగ్యాలతో దులతూగుచున్న
కుంతిభోజుని గారాపుకూతు నయ్యు,
కన్న నలుసున కొక్క పట్టెడన్నమైన
పెట్టుకొనగ జాలనైతి పాపిష్టిదాన.

పెట్టియలోన నొత్తిగిలఁబెట్టి నినుఁగ నదీయేటిలోనికిన్
నెట్టుచునుంటి తండ్రి! యిక నీకును నాకు ఋణంబుతీరె, ఏమా
బెట్టులనున్నదో మనయదృష్టము? ఘోరముచేసినాను నా
పుట్టుక మాసిపోను నినుఁబోలిన బిడ్డడు నాకు దక్కునే?

పున్నమచందమామ సరిపోయెడి ఆ పరిహాసమోము నే
నెన్నటికైన జూతునె! మరే, దురదృష్టము పట్టియున్న నా
కన్నుల కంత భాగ్యమును గల్గునె? ఏ యమృతమైన నింత సే
కన్నముబెట్టి యాయువిడినప్పటిమాటగదా కుమారకా!


పాలబుగ్గల చిక్కదనాల తండ్రి
వాలుగన్నుల చక్కదనాల తండ్రి,
మేలినీలి ముంగురుల వరాల తండ్రి
కాలుచెయిరాని తండ్రి, నాకన్నతండ్రి.

కన్నతండ్రి నవ్వులపాలు గొంపెజేసి
చిన్నినాన్నకు కన్నులు చేరెజేసి
చక్కనయ్యకు నెరికురుల్ జానజేసి
చిట్టిబాబుమైనిగనిగల్ వెట్టిజేసి
బాలభానుని బోలు నా బాలు నిదుర
గర్భమున మోచుచుంటి గంగాభవాని!
వీని నేతల్లి చేతిలోనైన బెట్టి
మాట దక్కింపుమమ్మ! నమస్తే...

"సూర్యభగవానుడా! ప్రభూ చూచుకొనుమా
ఈ కుమారు" నటంచు కుంతికుమారి
మరలు రేకెత్త బిడ్డను మరల మరల
నెత్తుకొంచు పాలిండ్లపై నొత్తుకొంచు.

బుజ్జగింపుల మమకార ముజ్జగించి
పెట్టెలోనుంచి జోకొట్టి—మొట్టమొదటుగా
మనసు బిగబట్టి "హరహరా" యనుచు కనులు
మూసికొని యేటిలోనికి ద్రోసి పెట్టె.

ఏటికెరటాలలో పెట్టె యేగుచుండ
సుదతి కనుచూపుమేరకు చూచిచూచి
"ఉస్సు" రని యొక్క వేడినిట్టూర్పు పుచ్చె
పైటపై రాలె రెండు కన్నీటిబొట్లు.





కలియుగమున [illegible]

ఇంక స్త్రీపురుషులు బాలబాలికలు అంతా ఆరోగ్య సుఖజీవనులు

గడుపవలెనన్నది మా ఉత్కృష్ట సంకల్పము

వ్యాధులచే సడలిన నరములకు దృష్టి యోగ్యతను, మానసికోల్లాసము, పుష్టి, ధైర్యము, తేజస్సు కలిగించగల వైనవి.

మీలో కర్తవ్యమైన—గౌరవనీయ మా పత్రికను ఈశ్వరలో జీవామృత సేవనముచేసి ప్రసిద్ధిగాంచ సంకల్పించుకొనుడు.

ఎంతటి బలహీనత, నీరసము, అలసట, విసర్జనములైనను పారద్రోలి, క్రొత్త శక్తి, నూతన యౌవనమును ప్రసాదించగలది

అల్ప వయసున పైత్యప్రకోపము వలన [illegible] లెక్కలేని కారణములవలన బాలబాలికలను అస్థలు పెట్టె 'లివర్ అండ్ స్ప్లీన్' వ్యాధులు పోక ప్రాణము తీయుచున్నవి.

పొట్ట ఉబ్బు, కాలుసేతులు సన్నగిలుట, కనులు పచ్చబడుట, మలబద్ధకము మున్నగు దుర్గుణములను పోగొట్టి ఆరోగ్యము నియ్యగలది బాలభాస్కర 'లివర్ అండ్ స్ప్లీన్' సంబంధమైన ఎంతటి కష్ట వ్యాధినైనను కుదర్చి సంపూర్ణారోగ్యము ప్రసాదించగల మహౌషధము

జీవామృతము

బాలభాస్కర

అన్ని మందుల షాపులలోను దొరకును

ఆయుర్వేదాశ్రమము

151 గోవిందప్పనాయకవీధి, మదరాస్.

మొగలాయి చక్రవర్తులు

విశ్వనాథ
నరసింహము

పదియురెండేండ్ల బాలుఁడై విదితయశుఁడు
గొన్న ధీశాలి, శౌర్యసాహసోన్నతుండు
హిందురాజ్యముల్ చీలుట నెంచి తఱిని
వేచియున్నట్టి మొగలాయి బాబరనఁగ.

వెల్లాకొన్న మృగేంద్రుఁ డాతఁ డొక సంఘర్షమ్మునన్ జేయుచున్
ఢిల్లీరాజ్యము పైఁబడంగ, నట లోడీ దుర్బలుండౌటచే
గల్లోలం బెసఁగెన్ రణాబ్ధి తను విఖ్యాతధ్వజం బెత్తె నా
యల్లా పైఁగలభక్తి బాబరున కాహా తోడుపాటాయెనే!

నాలుగువత్సరంబులు ఘనంబుగ రాజ్యమొనర్చినంతటన్
బాలకుమారుఁడున్ మిగుల వ్యాధిని సంపడియుండ, భక్తిస
చ్ఛీలుఁడు బాబరాతనికి చేటొనఁగూడక యుండ స్వీయజీ
వాలు పణంబుగా నిడెఁ బ్రాణము నిల్పఁగఁ బ్రాణమేగదా.

ఎన్నియో కష్టములఁ జెంది కన్నయట్టి
రాజ్యమెంతయో కాల మేలంగ లేదు,
విత్తమార్జించుటయ కాని పృథివి దాని
ననుభవించువానిని దెలియంగరాదు.

చిరతరకీర్తిసైన్యముల శిక్షణ మాదర పోషణంబులన్
గురుతను ధీరసంపదలకున్ వినుతింప మొగల్ ప్రభుత్వమున్
స్థిరముగ హిందుదేశమునఁ దెచ్చిన వీరవతంసుఁ డెన్న బా
బరు కద, వాని నామము ధ్రువంబు మనంబుల నిల్పఁగావలెన్.

కొలఁదిరాజ్యంబు మాత్రమే గలిగియుండె
నాలుగేండ్లలో బాబరంతట సుతుండు
జనకు గడపటికోరిక ననుజులకును
పాలుపంచెను తన రాజ్యభార మూనె.

బాబరిచ్చిన రాజ్యంబు ప్రియముతోడ
పాలనముచేయకే క్రొత్త భాగములను
ఆహుమాయూను గెల్వంగ, బాహుబలము
జూపనెంచె నా జతనంబు సైఁపలేక.

మనహుమాయూను బంగాళమును జయింప
నేగినంతట బీహారుభాగమందు
దిట్టరి మహమ్మదీయుండు, ధీరవరుల
సైనికుల నిల్పె నచట, షర్షాయనంగ.

సైనికుల న్మరల్చి రభసంబున వచ్చెడి ఢిల్లి పాదుషా
పై నిజసేనలన్ దగిలి యాలమునన్ విజయమ్ము గాంచె నా
ధీనిధి, పాదుషా మిగుల దీనతఁ జేరెను ముఖ్యపట్నమున్
గాని సహోదరుల్ దన కొకంతయు దోడ్పడఁ డయ్యె నక్కటా

మగటిమితోడ సైన్యముల మందగతిన్ గొని యొక్కరుండు దాఁ
బగవ హియించు వైరి నడఁపంగ కనోజికడన్ మొననిల్వ దై
వగతి, యరాతిసేనల ప్రభావము హెచ్చెను, పాదుషాకు వం
త గదుర నోటమయ్యె నరి తాఁ గొనె రాజ్యము నెల్లచోటులన్.

అంత షర్షాహ రాజ్యము నాక్రమించె
పాదుషా ప్రాణములకయి పరుగులెత్తె,
సైన్యముల్ దన్ను వీడంగ, శ్రమలనంది
కలఁగి తలఁదాఁచుకొనుటకు నెలవులేక.

అదిమొదలు నాతఁడెక్కుట
పదివత్సరముల్ నితాంత బాధాకులుఁడై
సుదతీమణి గర్భిణితో
నధమస్థితిఁ బొందె భీకరాటవులందున్.

వందలకొద్ది సాకరు లవార్యములౌ కష్టగండ్ల ప్రాణముల్
గొందకు వీడిన్ ప్రభువు గొందఱతోడ నెడార్లలోన ని
బ్బందులఁ బొందె, నంతఁ బ్రసవస్థితిఁ జేదనఁ బొందె పత్ని యా
నందముగన్ కుమారజననంబు భిస్థితిఁ దెల్పె ముందటన్.

తనచే రాజ్యము లేనియంత మగసంతానంబు జన్మించ, జే
బున కస్తూరియుఁ గొంచెముండుట మదిన్ మోదంబుఁ గైకూర్పఁ బం
చెను పుత్త్రోత్సవమందు భృత్యులకు హర్షింపంగ, తత్సౌరభం
బనకున్ సాటినిఁ బొందు పుత్త్రుఁ డనుచున్ బోధించి రవ్వారలున్.

వైరి బలంబువాసి వనపర్వతసీమల నార్తిఁ జెంద, దు
ర్వార పరాక్రమం డెసుమ ప్రాభవమొప్పఁగ రాజ్యమంది ష
ర్షా రహి రాజ్యమేలె, సరసంబుగ సర్వజనప్రమోద నీ
హారకరుండు నాఁగ సనయంబును మన్ననలంది పొందుగన్.

రాజ్యపాలనమున రమణీయశక్తిని
గన్నవాఁడు మెప్పుగొన్నవాఁడు
బీదసాదలందుఁ బ్రియము ముక్కటీతని
జూపినాఁడు వరమహీపుఁడతఁడు.

రైతులయొద్ద పన్నులను గాఁబడికిన్ దగినట్లు వేయుచున్
నూతుల ధర్మశాలలను నూతనమార్గములందుఁ గట్టి ధ
ర్మాంకురుఁడై విశిష్టమతి రాజ్యమొనర్చెను పంచవర్షముల్
ధాతదయన్ గనన్ మొగలుధాత్రివిభుల్ మఱి వచ్చియుందురే.

తనయనంతరమునఁ గుమారునివశంబు
నందు రాజ్యంబునిచ్చె నయంబుమీఱఁ
గొలఁదివర్షంబు లావలఁ గలహమొదవె
వారసులలోన మూఁకరువచ్చినంత.

సమయము వేచి పృథ్వి భుజశక్తిఁ గొనన్ హుమయూను డంకఁ దా
సమర మొనర్చి గెల్చి, గతసంపదఁ బొందెను పూర్వరాజ్యమున్
సమముగ నొక్కవత్సరము సాగ నదృష్టవిహీనుఁ డంతటన్
సమసెను మేడ శిస్థగతి సోపానములతోఁ ద్రెళ్లి వ్రాలిపోవుటన్.

తాత బాబరు రాజ్యంబు తా వహించి
వృద్ధిచేయుంగ, పేరు ప్రసిద్ధిఁ బొంద
వలయు నక్బరు పదుమూఁడువత్సరాల
బాలుఁడై పాలకుఁడు రాజ్యపదవి నందె.

వానియొద్దను బైరాముఖానుడను వెడి
మంత్రి సంరక్షకుఁడు రాజ్యతంత్రవిభుఁడు
నడపె నైదువత్సరములు నయముతోడ
పానిపట్టున గెలిపించె ప్రభునిసేన.

పదియునెనిమిదివర్షాల ప్రాయమందు
స్వయముగా రాజ్యపాలన ప్రభుత బూన్చి
బైరముని తీర్థయాత్రకంపంగ వాని
మడియఁజేసిరి శత్రులు మార్గమందు.

మిక్కిలి కీర్తిగాంచిన యమేయపరాక్రముఁ డెక్బరెంతొ నేర్
పక్కఁగ రాజ్యపాలనము సర్వజనప్రమదప్రదుండునై
పక్కనురాజ్యభాగములఁ దా విజయంబును గాంచి సాజగా
మక్కువమీరె హిందువుల మన్నన స్వీయమతస్థులౌనటన్.

వీరులు రాజపుత్రులరిభీకరులంచు నెఱింగి సఖ్య వెల
య్యారఁగ బంధుభావముఁ బ్రియమ్మొనరించెను వారితోడుతన్
భూరియశస్సుగాంచె రణభూముల వారల సాయమున్ బ్రతా
పౌర! విశిష్టతంత్రము తిరంబుగ కీర్తినిఁ గూర్చె వానికిన్.

అనిలోనఁ దన్నెదిర్చిన రాణి దుర్గావ
తిని గెల్చి రాజ్యంబుఁ గొనియె నతఁడు
జయపురాధీశుని స్వాధీనమునకు దా
తని కూఁతుఁ బ్రీతి నుద్వాహమాడె
చిత్తూరు కోటలోఁ స్త్రీ లగ్నిఁ జొచ్చిన
ధ్వంసంబుఁజేసి పంతంబుఁ జూపె
తగు సమయంబునఁ దా నాఫ్ఘనిస్థాన
మున శత్రులనడంచి కొనియె దాని
వీరవనితయౌ చాందు బీబీని దక్షి
ణాపథంబున నోడించి యేపుఁ జూపె
నాల్గువిధముల శత్రుల నీల్గఁజేసి
పాలనము జేసె నేకాతపత్రముగను.

మొగలురాజ్యంబు పరగణాలుగ సుబాలు
నాఁగ విభజించి పాలకోద్యోగి నొకని
నీమమొప్పఁగ సుబెదారునామ మొసఁగి
తమ ప్రతిష్ఠించి యక్బరు ఘనత కెక్కె.

మతములఁగల్గు సత్యమును మాన్యుఁడు గన్గొని యెంచి సర్వస
మ్మతముగ నోలగంబునఁ గ్రమంబగు వాదనలన్ గ్రహించి స్వ
చ్ఛమతమతంబు సర్వమతసారముఁ గూర్చెను దీనిలాహి నా
నతనిని సన్నుతించి మహితాత్ముఁడటంచు జనంబులెంచఁగన్.

సుందరి స్వీయభర్తృచితిఁ జొచ్చి గతించుట పున్నెమారయన్
హిందువులందు, తా నదిసహింపక నాతుల రక్షణార్థమై
పొందగు చట్టము న్నిలిపె భూపతి, బాల్యవివాహపాతకం
బుం దగ మాన్పఁజొచ్చె జనముల్ దనుమెచ్చి యశంబు హెచ్చఁగన్.

నౌరోజాయను నుత్సవంబు గడు విన్నాణంబుగా జేయుచున్
నీరేజాక్షిని రాజపుత్రయువతి న్వీక్షించె మోహాంధుఁడై
మారాకారముగు ర్తెఱింగి తగుసమ్మానంబు తాఁజేయ గం
భీరుండై ఋజుమార్గ మక్బరు గనెన్ ప్రేమంబు నేమంబుగన్.

జిజియాసుంకము మాన్పె హిందువులపై స్నేహంబు దీపింపఁగాఁ
బ్రజలందున్ దను రాజపుత్రులను గారామొందిరో మాపుచున్
స్వజనానీకముతోడ నన్పపదవుల్ భాగ్యంబుగా నిచ్చెఁ దా
విజయోత్సాహజనైక కీర్తుల నుర్విం బొందె నశ్రాంతముగన్.

మొగలు రాజుపాలందు సంపూర్ణవిభవ
శాశ్వతానంతకీర్తి చంద్రికా ప్ర
పారవిస్తారగరిమ రాజ్యంబు నేలె
సార్వభౌముడు అక్బరుచక్రవర్తి.

అక్బరుతరువాత నతనికుమారుండు
రాజపుత్రిసతికిఁ బ్రభవమంది
నట్టి జహాంగీరుఁ డా మొగల్ సామ్రాజ్య
మును వహించె ప్రజల మనము గాంచె.

స్వీయశక్తి యటుంచె దివిజవిలాస
భామినీమణులున్ దలవంచుకొనఁగ
రమణమణియౌ దివ్యచిత్రంబు, నూర్జ
హాను తనరాణి గాఁగ రాజ్యంబొనర్చె.

జనకుని రాజనీతిఁగల సత్యమెఱింగి మహామ్మదీయునిన్
ఘనరసపుత్రిసోము నధికారమునన్ సమబుద్ధినిల్పి, పా
లనమొనరించె స్వీయ చతురత్వము న్యాయపథానువర్తనం
బును మెఱయంగ రాజ్యము ప్రమోదముతో నభివృద్ధిచేయుచున్.

అసమలావణ్య నారాశి కుసుమశరుఁడు
ప్రాభవోపేతుఁడై రాజ్యవైభవముల
నూర్జహాన్ సతి గొల్వ వినోదగరిమ
నాజహాంగీరు నిత్యంబు ననుభవించె.

నవ్యరసానుభావ కథనంబున స్వీయచరిత్ర వ్రాయుచున్
దివ్యవిలాస భాసురగతిం దనరారెడి హృద్యసత్కళల్
భవ్యహృదంతర ప్రమదవైభవ సంపద గానశిల్పముల్
కావ్యరసానుమోద జనకంబుగఁ గీర్తివహించె నాతఁడున్.

ప్రాచ్యవిభుఁడు జహాంగీరుపాదుశాహి
సాయమున కాంగ్లదేశంపు రాయబారి
వచ్చి కానుకలతో విన్నపము లొనర్చెఁ
దనర పాశ్చాత్యులకు స్వతంత్రములనీయ.

తనసభ రాయబారి నుచితంబగుమన్ననలన్ దనుల్పుచున్
గననగువచ్చు హక్కులవి నా, నెఱపల్కుల నాదరించె నా
ఘనుఁ డెసవఁగుపా, తినదు కాలము నీల్గఁగ రెండువర్షముల్
మనమువిసుంబు నొందని నిజమార్గమువట్టె నతండు నుండియున్.

తనునివసించుకాలమునఁ దాఁగనుఁగొన్న విశేషవార్తలన్
జననదినోత్సవోపవన పర్వలసన్మణి భూషణాదిజాగముల్
ఘనవిభవప్రసంగ మెసఁగంగ రచించె నతండు కావ్యమున్
గనుఁగొనవచ్చు నయ్యధిపు కాలమునం గల వింత లందునన్.

మధుపానవ్రతదీక్ష రాజ్యము మల వామాక్షీవశంబందుఁ ద్రో
యు ధవుం డెంచుఁ దలంపనేల నతఁ డా యుద్ధంబులం జెల్ల సా

యుద్ధుఁడై దక్షిణదండయాత్ర సేయమం నుత్సాహము గ్రాపించే
విధులన్ రాజ్యము పెంపు నింపుచు మహావిఖ్యాతి గాంచెన్ జేసే.

అజహాంగీరు కొమరుండు షాజహాను
అధివసించెను మొగలు సింహాసనం
సకలవైభవములను రాజ్యంబు నేలు
నతనికాలాన సంపూర్ణ మయ్యె కీర్తి.

తండ్రి తాతలకన్న మతంబునందు
నధికభక్తివిశ్వాసంబు లావహిల్ల
నిజమతాభిమానం బవి నెగడునట్లు
హైందవుల దేవళంబులఁ బాడ్గొట్టి
క్రొత్త దేవళంబులఁ గట్టఁగూడదనియె.

క్రీస్తుమతమూని భక్తిఁ జరించు ప్రజల
నిడుమలం బెట్టి కొందఱ నేవగించి
ప్రాణములఁ గూడఁ దీయించె పాదుషాహి
క్రైస్తవులపయి వైరసాధ్యంబు గాఁగ.

రాజోద్యోగములందు హిందువుల నిల్పంబోక తొల్లింటి యా
రాజన్యుల్ పచరించు రీతి, కడు నైర్యాయత్తుఁడై పుత్రునిన్
బీజాపూరు జయింపఁ బంచె నతఁడు నుద్వేగంబు మై శత్రుఁ జే
జేజేల్వెట్టఁగ కప్పముల్గొనియె సాక్షీభూత వీర్యంబుగన్.

విక్రమాదిత్యు కాలాన వివిధగతుల
దేవభాషాభివృద్ధి సత్కృతులు నెఱసె,
ఆక్రమంబున శిల్పకళాభివృద్ధి
షాజహాన్ ప్రభు సత్కీర్తి చాటు నేఁడు.

అది నితాంతదివ్యప్రేమ కాస్పదంబు
విమలవిస్మృతిచిహ్నమై వెలుఁగు నేఁడు
శిల్పులెందఱ చాతుర్యజీవకళలు
మంజులతఁ జిల్కు దేవిసమాధియందు.

ప్రియవియోగాబ్ధి మున్గిన ప్రేమభిక్షు
వానిరంతశోకాకుల మానసుండ,
ఐహికంబగు రాజకార్యములయందుఁ
జింతచేయంగఁజాలక జీర్ణమందె.

నలుగురు స్వీయపుత్రులు ఘనంబగు రాజ్యము నాక్రమింప నా
శలవహియించి, చిత్తముల శాంతము గానక యుండ వారిలోఁ
బలుఁగడు సూక్ష్మబుద్ధి ధృతి వైభవసంయుత శేవనారతో
నల యవురంగజేబు కలహంబొనరించి జయించె రాజ్యమున్.

జనకుని రాజ్యపాలన వశంబున వింశతి వత్సరాలు ద
క్కనుపరిపాలనంబున నఖండపరాక్రమ వైరిభీకరం
బునఁ దనకీర్తిచాటిన ప్రభుం డురుశైవచర్యలందు మిం
చినయది శేవనార, యనిచేయుట గెల్పుటకేమి నోద్యమో.

దారా హైందవపక్షపాతి తగ నాతండంచు, షూజా మొరన్
జేరం జాలఁడటంచు, తా నచట ఖాజీసేకలం జేయ సం
సారంబున్ విడనుండ రాజ్య మతివిస్తారంబు పాలింపఁగా
మూరాదన్న ప్రమత్తుఁడయ్యె నని తాఁ బూనెన్ కుచక్రమున్.

అకమాన ప్రతిభావిరాజిత సముద్యత్కాంత సువ్యాప్తకీ
ర్తిసమారంభుఁడు సింహసత్తివయి వర్తింపంగ హిందూమతం
బన్నైజావ్యయ మాక రక్షణ బడి సంభావింపదన్నట్లు దా
నవిహాయ్యవనేకు హైదరాబా దాని యాదంగజే బుద్ధతిన్.

సుందర దేవాలయం బుమసితికిఁ గల్చి
ఇస్లామ దారుల సృష్టిచేసె
ఉజ్జయినీ వెల్సు బుద్ధిఁ గొలఁగించి
పాదుకొల్పె నొక మసీదు నందు
సోమనాథుని యాలయం బుర్వుపుంజేసి
మారుగాడు గజనీకి మరుమఁడయ్యె
కాశికాపురి కాలకంఠుని యాలేవ
ళంబు శిథిల నాశనంబొనర్చె
కటకటా! విధి మ్లేచ్ఛ పక్షము వహించె
కాలచక్రరయంబునఁ గలుగు మార్పు
లెట్లు తెలియంగవచ్చు, మహేశ్వరుండు
త్రిపురవైరికి నిద్దుర తెలివి రాదొ.

స్వీయ మతప్రచారము విశిష్టము బంచు మహమ్మదీయు ల
చ్చోయనునట్లు హిందువుల జన్ములఁ బెట్టె విశేషకష్టముల్
పోయె ప్రజాభిమానము నృపోత్తము దక్షిణ దండయాత్ర వ
మ్మాయె ధనంబు వాల నహహా! ఇటులేటికి పాదుశాహికిన్?

ప్రతికూలంబుగ హైందవప్రముఖులన్ బాధించి తద్వీరసం
తతిపై యుద్ధము పూని పన్నులను విస్తారంబు గావించి తా
మతమే పావనమంచు కాఫరుల నామంబేని లేకుండఁ జే
యుతలంపున్ వహియించె నాతఁ డకటా స్వోత్కర్షమున్.

రాజపుత్రులు మిగుల పరాక్రమంబు
గలుగువారలతోడుత కయ్యమూనె
స్వమతదీక్షాపరత్వ వశంవదుండు
ఆయలంగీరు మొగలుల యంతమునకు.

బలిమి మార్వాడరాజ్యంబు గలుపుకొనుట
వైరకారణమయ్యె నవ్వారలెల్ల
లేక మై హిందుమతమునుసాకుదీక్ష
తిరుగఁబడి కొక్కనొంగి నలంగిరునిమిషం.

అధికసంఖ్యాకులైనట్టి హైందవులను
వేయివిధములనొప్పించె వినుఁగులేక
తనసమాజులఁ గల తీవ్రతాపశక్తి
సర్వమంగళమయ్యె తాఁ జనినయంత.

ఒకట పరాక్రమంబున రణోద్ధతి నారసపుత్రవీర నా
యకులు దురంబు సేయఁ దమయంతట దక్కనులో మహమ్మదీ
యకుల జులున్ స్వతంత్రులయి యాలనొందర్చుచు నుండి రంతటన్
ప్రకటవిరోధం లేర్పడి రలంగిరుపాదుషహాకు మానికిన్.

హిందువులందు నాతని సహింపఁగలేని మరాటవీరు లం
దందఁగడంగి మ్లేచ్ఛవశమయ్యెడి రాజ్యము కొల్లగొట్టుచుం
డం దములోన సాహసదృఢవ్రతరమ్యయశోవిరాజ మూ
ర్తిం దన రాశివాజి ధృతిరేఁగ నలంగిరు ప్రక్కబల్లెమై.

షాజీపుత్త్రిం డితఁడు శి
వాజీయన హిందుమతము వర్ధిల్లంగా
జీజీబాయి పతివ్రత
తాఁజేసిన పున్నెమనఁ బ్రతాపము నెఱపెన్.

మాతృదేశాభిమాన సంపద హృదంత
రముల నెలకొల్పె మహారాష్ట్ర రాజ్యమందు
పూని వాత్సల్యమును నా భవానిదేవి
దీవనలనిచ్చి సిందూరతిలక మిడియె.

ఆబిజాపూరు సుల్తాను నాధిపత్య
మును విరోధించి చాటె స్వేచ్ఛను శివాజి
'కొండయెలుక' నా వైరి ప్రచండుఁ డెసగుచు
ఒక్కపోటున నఫజలు నుక్కడంచె.

కైతవంబున మొగలాయి నేత దన్ను
బంధితునిఁ జేయ కపటవర్తనముఁ జూపె
మరలె తన రాజ్యమునకు సమ్మానమొదవ
'సరికిసరి' యన మహారాష్ట్ర శౌర్యఘనుఁడు.

స్వీయబలమున రాజ్యాభిషేకమంది
"త్రోసిరాజ"నె బీజపూర్ శాసనంబు
నాయకుఁడు గల్గ హిందువుల్ చేయఁగలరు
రాజ్యసంస్థాపనం బను ప్రతిభ నెఱపె.

గోరిల్లాసమరంబుఁ జేయుచు మొగల్ క్షోణీశుపై దాడికిన్
ధీరస్వాంతుండునా శివాజి గడఁగెన్ తేజంబు పెంపొంద, న
వ్వీరాత్ముం డరివర్గదుర్గ [illegible] చేతస్కుఁడై
మీరె న్నాయకుఁ డాతఁడే యనఁగ బల్మిం జూపు తీరెంచఁగన్.

ఎనిమిదిలెక్క మంత్రులు సహేతుక మాసలహాలనీయ భూ
మినిఁగల పంటలం గొలిచి మేలగుచొప్పు వసూలుచేయుచుం
డెను, నిజరాజ్యమందు కులగివిదలంపక, విక్ర[illegible]
కని పదవుల్ నియామకముగా నతఁడిచ్చె వివేకసం[illegible].

* * * *

బీజపురమును సాధించి ప్రీతితోడ
గోలుకొండకై [illegible]
పిదప మహారాష్ట్రయోధుల [illegible]
మించి శంభాజి [illegible]!
పాదుషా [illegible] ప్రతిఘటింప.


కదనముతో నిరంతరము [illegible]
ముదిరె, ప్రజాహితాభిమతియుం [illegible]
బడి గతియించె [illegible]
ముదిమి వరించె [illegible]

సతులకు [illegible]
బతులితరు[illegible], తన [illegible]
ప్రతిరవివాదమందు, మహారాష్ట్రులు [illegible]
మితనుతి వంచరించిరని మిక్కిలి [illegible] ప్రాముఖ్యము.

పానము [illegible]
గానము [illegible]
జ్ఞానమున [illegible]
గానము [illegible]

అండలు [illegible]
అండలు శౌర్యసైపుణా [illegible]! [illegible] రాజ్యము
ముందటు వృద్ధిచేసిన ప్రముఖులు [illegible]
వందము విస్మరియింపుచు మనంబుల నింపెడ వారి [illegible].

ఆదిపురుషుఁడై చేబ రహంకరించి
స్థాపనమొనర్చె రాజ్యంబు సాహసమున
నూటయెనుబది వత్సరాల్ సాటిలేని
వైభవమునంద మొగలాయి వంశకీర్తి.



కవిప్రతిమా ప్రదర్శనప్రశంస

వడ్డాది సుబ్బారాయుడు

"భారతపారవేళను బ్రభావతిపెండ్లిఁ బఠించునప్పుడుం
గోరిక లూరఁ గూర్చఁగద, కొమ్మనతిక్కన సూరనన్ గనన్;
వారలనాఁటివార లలవారలరూపు లుపేక్ష నిల్పమిన్
నేరను గీఱ లోచు నవి నెమ్మది కుమ్మలికన్ ఘటించెడిన్.

—(వ. సు. రాయచాటు ప్రబంధము.)

శ్రీపతి కృపఁగాంచుత సుస్థాపిత వీరేశలింగ సంస్మారకరూ
పోపేత పృథూపల వీక్షాపేక్షాగత మహాజనాతత సమితిన్.

వేఁగీదేశపు రాజధానినగరిన్, వేయేండ్లక్రిందన్, వరం
బౌ గోదావరివారిఁ గైతవ్యవసాయం బూనె నన్నయ్య; త
ద్వాగీశుండు మొదల్గఁ, దత్కృషిని సల్పం బాయకారీలె కా
నీ, గాలించినఁ గానరాఁ డొకరుఁ డేనిం, బ్రోలికాఁ బెవ్వఁడున్.

ఈ కాలపుఁ గవులందు వివేక వివర్ధనిగురుండు వీరేశుఁ డొకం
డేకాని, వాసు, వ. సు., శుక, శ్రీ.కృష్ణులు పాయకారి సేద్యపువారే

కందుకూరి వీరేశలింగ గురువరుఁడు
పావిలాలాన్వయుఁడు వాసుదేవ గురుఁడు
నవల వడ్డాది సుబ్బరాయాంధ్రగురుఁడు
రాజ రాజేంద్రపురిఁ గవిత్రయ మిటివల.

కలిఁ బురుషాయువున్ మిగులు కాలముక్రిందటి పాఠశాలలో
జ్జలగుట వీర వాసు వ. సు. సంజ్ఞలు, నాఁ డిటఁ జూడ నెవ్వరున్
దెలుఁగునఁ బద్దెమల్లఁగల నేర్పరులుండమి, వారి మువ్వురన్
బిలిచిరి రాణ్మహేంద్రపుఁ గవిత్రయమం చలనాఁటి సజ్జనుల్.

నన్నయ తొల్కవిత్రయమునం బలె, నాధునిక త్రయంబునన్
మున్నగు పేరు గన్న కవిముఖ్యుఁడు భౌతికముం ద్యజించి కై
కొన్న యశశ్శరీరమునకున్ సయిదోడుగ రాణ్మహేంద్రమం
దున్ నెలకొల్పినార్ సుజనుల్ నడువీథిఁ గనన్ శిలాకృతిన్.

పల్లెలఁ దెల్గుఁగా కృతుల్ చదివి, భావిజనంబులు నేఁటి సత్కవీం
ద్రుల నిజరూపముల్ గనఁ గుతూహలమొందెదరంచు లోపమున్
దొలఁపను, రాణ్మహేంద్రసుజనుల్ కవిలింగము సాంగరూపమున్
శిలఁ దిలకింప శిల్పమున నిల్పిరి ప్రోల మహోపకారకుల్.

భాసుర పౌరమందిరము, బాలుర యున్నతపాఠశాల, యె
న్నో సరసంబులౌ కృతులు నున్నను, నామమె తెల్పుఁగాని, పె
న్వాసినిగన్న త న్నవి గనంబఱుపం గొఱగా వటంచు వి
చ్చేసెనొ వీరలింగకవి స్వీయపదంబున కీశిలాకృతిన్.

పలుకులకుం బ్రమాణ మగు పంచమవేదము పుట్టె మున్నెటన్
దెలుఁగున, శారదేందిర లతిస్థిరమైత్రి నెటన్ వసింతు, రి
న్నెలవునఁ గందుకూరి కులనీరధిచంద్రకవిప్రవీరు రూ
పిల గలయంతకాల మిట నిప్పరి నీశిల నిల్పుఁ గావుతన్.

శకవర్షంబుల వార్ధిభూతవసు భూసంఖ్యన్, యువాబ్దంపుఁ గా
ర్తికమాసాంత చతుర్దశీతిథి యుత శ్రీభానువారంబునం
బ్రకటింపంబడెఁ గందుకూరికులవారాశీందు వీరేశలిం
గకవిగ్రామణిగ్రావవిగ్రహము జోకన్ రాజమహేంద్రంబునన్.

రాష్ట్రమంతటఁ గడుఁబెద్ద, రాజధాని-చెన్నపురి; దానఁ బేర్వడ్డశిల్పివరుఁడు
సత్పినాగప్ప, వీరేశసత్కవీంద్రు-విగ్రహముశిలఁ జూపఱు వెఱఁగుపడఁగ.

రామానంద చటర్జి-నామ బ్రాహ్మమతమండన ప్రథితుఁడు, స
ర్వామోదకరముఁ దెఱచె, శిలామయ వీరేశలింగ లలితప్రతిమన్.

తనరూపంబు శిలామయంబుఁ బురి సంస్థాపించు నీయుత్సవం
బును, వీరేశకవీశ్వరుం డిట సజీవుండైన కాలంబునం
దునె కావించిరయేని, యెంతతఁడు సంతోషించియున్నోకదా
చను చర్చించెను స్వాప్నితంబు ప్రజకున్ సర్వస్వముల్ బ్రాజ్ఞుఁడై.

జననం బొందెను రాజమహేంద్రమున; శిష్యత్వంబునన్ దత్పురీ
ఘనవిద్యాలయమందె విద్దెఁ గఱచెం; గాలేజి నవ్వీటనే
తెనుఁగొజ్జయ్యె; దిగంత విశ్రుతియు నందే కాంచె సంస్కర్తనాఁ;
గనుఁడీ లింగకవీంద్రుఁ, డేఁడ చటనే గాంచెన్ శిలారూపమున్.

అభిజనంబునందు నధికసత్కారంబు-నందు నెంతవారి కైన నరిది;
రాజమహేంద్రపురిఁ జిరస్థాయిఁ గనె, శిలా-విగ్రహప్రతిష్ఠ వీరసుకృతి.

సమకాలిక సఖవీరే-శమహాకవి విగ్రహప్రశంస సభారం
గమున వ. సు. రాయఁడొనరుచుఁ-బ్రమదమునొందం దదాత్మ పరలోకమునన్.

వానఁదడియుచుఁ, జలికిఁ బొల్పడుచు, వీథి-నెండ కెండుచు రాయిదై యుండవలసె,
నిందుకీర్తి గడించిన నేరమునకుఁ-గందుకూరి వీరేశలింగ కవివరుఁడు.

హాళేబీడు దేవాలయశిల్పము

డా. పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు

మహమ్మదీయులు దక్షిణ హిందూ దేశముపై దండెత్తివచ్చినపుడు అందు విలసిల్లుచుండిన రాజ్యములలో హొయిసలరాజ్యము గూడ నొకటి. ఈ సామ్రాజ్యము రమారమి క్రీ. శ. ౧౧౦౭-వ సంవత్సరమునందారంభమై క్రీ. శ. ౧౩౪౩ వరకును, అనగా సుమారు ౨౩౬ సంవత్సరములు మహావైభవముతో వెలసెను. ఈ మహాసామ్రాజ్యమునకు రాజధానియై ఖ్యాతిగాంచిన ద్వారసముద్రనగరమే పాడుపడి నేడు హాళేబీడు అను నామమున బరగుచున్నది. హాళేబీడు అనగా పాతపట్టణమని యర్థము. మహమ్మదీయుల కీపట్టణము సులభముగ వశము కానందున కోపోద్దీపితులై తుదకిది తమచే జిక్కినప్పుడు సంపూర్ణముగ కొల్లగొట్టిరి.

ధన, కనక, వస్తు వాహనాదుల నిటనుండి కొనిపోవుటయేకాక ఇందలి శిల్పములనుగూడ కొంతవరకు నాశనమొనర్చిరి. పట్టణము శత్రువుల చేత జిక్కినందున హొయిసలరాజు తనరాజధానిని వేరొకపట్టణమునకు మార్చుకొనెను. కాని మహమ్మదీయులు వెడలిపోయినపిమ్మటగూడ ఈ పట్టణము మునుపటిస్థితికి రాలేదు.

హాళేబీడునందెన్నియో దేవాలయములు గలవు. కాని వీనిలో ముఖ్యమైనవి రెండే. ఇవి కేదారేశ్వరాలయము, హొయిసలేశ్వరాలయము. ఇప్పటికి కొంతకాలమునకు పూర్వము కేదారేశ్వరాలయ శిఖరమునందొక మఱ్ఱిచెట్టు నాటుకొని క్రమక్రమముగ పెద్దదై దేవాలయమును శిథిలము గావింపజొచ్చెను. మైసూరుదొరతనమువారీచెట్టును నరికించి ఈ దేవాలయమును పునర్నిర్మాణము గావించియున్నారు. ఇట్లు చేయుటలో కొన్ని భేదములేర్పడినందున పునర్నిర్మితమైన దేవాలయము సరిగా వెనుకటి యాలయమువలెనే లేదు.

హొయిసలేశ్వర దేవాలయము మాత్రము అధికముగ శిథిలముజెందక ఇంచుమించుగ హొయిసలుల కాలమందున్నట్లే ఇప్పటికిని గాన్పించుచున్నందున నాటి వాస్తు పద్ధతిని గాని, శిల్పసంపదనుగాని పరీక్షింపగోరువారి కిది యొక అమూల్యశాస్త్ర ప్రదర్శనాలయము.

ఈ దేవాలయమున నిజముగ రెండు సన్నిధులు గలవు. ఒకదాని యందు హొయిసలేశ్వరలింగమును, రెండవదానియందు శాంతలేశ్వర లింగమును గలవు. వీని కొక్కొక దానికిని ప్రత్యేకముగ సుఖనాసి, నవరంగమంటపములు గలవు. ఈ యాలయములు రెండును ఒకదాని నొకటి యానుకొని తూర్పు దిక్కున ముఖద్వార ముండునట్లు కట్టబడినవి. ఈ రెండు ఆలయములందలి నవరంగ మంటపములును మధ్య చేరిపోయి యున్నందున ఇవి రెండును ప్రత్యేకాలయములైనను ఒకటే యాలయముగ పరిగణించుట కాస్పదమున్నది. ఒకొక ఆలయమునకును ఎదురుగను ప్రక్కవైపునను ద్వారము లున్నందున మొత్తముగ ఇందు తూర్పువైపు రెండు ద్వారములును, ఉత్తర దక్షిణముల యందు ఒకొక ద్వారమును గలవు ఇందు దక్షిణద్వారముగుండ హొయిసలరాజు సాధారణముగ ఈ యాలయములను ప్రవేశించుచుండెనట. కాననే ఇతరద్వారములకన్న ఈ ద్వారమును, దీని చుట్టు శిల్పమును ఎక్కువ మనోహరములుగ గాన్పించుచున్నవి.

ఈ యాలయముల కెదురుగ రెండు నందిమంటపములు గలవు. దక్షిణము వైపున (అనగా హొయిసలేశ్వర సాన్నిధ్యమున) నున్న మంటపము నానుకొనియే మరియొక చిన్నయాలయము గలదు. ఇందున్న దేవత సూర్యుడు. ఈ విధముగనే ఉత్తరము వైపున నున్న నందిమంటపము నానుకొని ఒక చిన్నయాలయ ముండెననియు, అందు చంద్రుని ప్రతిష్ఠించి యుండిరనియు చెప్పుకొందురు. కాని ఇందున కెట్టి యాధారములును కానరావు.

ప్రధానాలయములలో నొక్కొక్కదానియందును ఒకగర్భగృహమును, దాని నానుకొనియే సుఖనాసియు, దానిని చేరి నవరంగమంటపమును గలవు. గర్భగృహ, సుఖనాసుల చుట్టునున్న గోడలు చాల మందమైనవి. నవరంగమంటపముల

రెండును కలిసిపోయి అచట ఒక పడసాలవలె నేర్పడుభాగమున కూడ పడమటివైపుగోడ చాల మందమైనది. ఈ పడసాలమధ్యయందే తూర్పు పడమరలకు చిన్నగదులున్నవి. తూర్పు వైపుననున్న గదిని చీకటి గదియందురు.

ఈ నవరంగమంటపములచుట్టును సరంధ్రములగుశిలాఫలకము లున్నవి. ఈ దేవాలయమును కట్టించిన ఆదిని ఈ శిలాఫలకములుగాని, నవరంగ మంటపమునకు ద్వారములు గాని లేవనియు, వీనిని మొదటి నరసింహుడే నిర్మించెననియు ఒక శాసనము వలన తెలియుచున్నది. ఈ దేవాలయము నెప్పుడు కట్టిరో తెలియదు. కాని శకవర్షము ౧౦౪౩ అనగా క్రీ. శ. ౧౧౨౧ యందు ఈ దేవాలయమునకు కొన్ని భూములను దానము చేసినట్లు శాసనము వలన తెలియుచున్నందున, ఆ సంవత్సరముననో, లేదా అంతకు పూర్వము ఒకటి రెండు సంవత్సరములకు మునుపో ఈ దేవాలయమును కట్టించియుందు రని తెలియుచున్నది.

౧-వ పటమునందు ఈ దేవాలయ ముఖద్వార మగపడును. సుమారు ౫ అడుగుల ఎత్తుగల దిబ్బపైచుట్టును కొంతస్థలము సుమారు ౧౫ అడుగుల వెడల్పువదలి ఈ దేవాలయమును గట్టి రని ఇందుండి తెలియుచున్నది. ఈదిబ్బ ౩ వ పటమునందు గూడ గాన్పించుచున్నది. భక్తులు విశ్రమించుటకును, గోడలపైచుట్టున్నన్న శిల్పమును జాగ్రత్తగ పరీక్షించుటకును ఈ దిబ్బ చాల నుపయోగకరము. ఈ దిబ్బ చక్కగ నాలుగుపక్షములుగ నుండక నక్షత్రాకృతిని నానాపక్షములు తీరియున్నందునను, పైనున్న దేవాలయముకూడ సరిగా నిదేయాకారముగ నున్నందునను దూరముననుండి చూచుట కీ దేవాలయము ఎంతో అందముగ నుండును. ఈ అరుగు నెక్కుటకు సుమారు ౮ మెట్లు గలవు. ౧ వ పటమును జూడుడు. ఈ అరుగుపైన ముఖద్వారమునకు క్రింద మరియొక మెట్లవరుస గూడ నున్నది. ఈమెట్లవరుసల కిరుపార్శ్వములందును చిన్నచిన్న విమానములున్నవి. ద్వారమున కిరువైపులనున్న ద్వారపాలకవిగ్రహములును, ఈ చిన్నవిమానములును, పటమున కుడివైపున గాన్పించుసరంధ్రము లగు శిలాఫలకములును ఎంతో యందముగ నున్నవి. ఈ శిలాఫలకములకు క్రింద వరుసలువరుసలుగ శిల్పము గాన్పించుచున్నది. ౬ వ పటమునందీ శిల్పమునందలి కొన్ని వరుసలు విశదముగ దెలియుచున్నవి. అడుగున కాన్పించు వరుసయందలి శిల్పము చాలవరకు శిథిలమైనది. కాని ఇది సింహములవరుస యని తెలియుచున్నది. దీనికి క్రింద ఏనుగులవరుస కలదు (౧౧-వ పటము చూడుడు) సింహముల వరుసపైన అశ్వారూఢుల వరుస గానవచ్చుచున్నది. ఈ వరుసకు క్రిందను, పైనను శిల్పి ఒక తీగెలవరుస నల్లినట్లు చిత్రించినాడు. ఈ వరుసకు పైన భారత రామాయణ భాగవతాదిగ్రంథములయందలి కథాసందర్భములు చిత్రితములైనవి. ఈ వరుసపైన మకరములును, వాని పైన హంసలును గనుపడుచున్నవి. ఒక్కొకవరుసకు మధ్య కొంత ఖాళీయుండుటవలన ఈ శిల్పపట్టికల కొక అపూర్వమైన అంద మేర్పడినది.

౧-వ పటమును జూచిన వీనియందము నూహింపవచ్చును. ఈ పటమున ఎడమవైపు గోడలో కొంత భాగము వపుగ నొక బురుజువలె ముందునకు ఉబికియున్నట్లు గనుపడుచున్నది. ఇదియే పైనజెప్పిన చీకటి గది. ఇచ్చటను శిల్పము వరుసవరుసలుగ గాన్పించుచున్నది. కాని ఈవరుసలపైన గోడమీద నానామూర్తులును, మూర్తులపైన కొన్ని కృత్రిమ స్తంభములును, ద్వారములును అగపడుచున్నవి. మిగతభాగమున నిట్లుగాక మరిమూడువరుసల శిల్పమును, పైన సరంధ్రములగు శిలాఫలకములును, స్తంభములును గనబడుచున్నవి. ఈ మూడువరుసలలోను మొదటిదానియందు మానవాకారములును, రెండవదానియందుచిన్నచిన్న గోపురములును, మూడవదానియందు స్త్రీ పురుష గ్రామ్యశృంగారసందర్భములును చిత్రితములయినవి. ఈ పద్ధతి దేవాలయములలో దేనియందైనను ఈ వరుసలలో కడపటిదానియందు ఇట్టిశృంగార చిత్రములే కాన్పించుచున్నవి. ౮-వ పటమునందీవరుసగాని, దీనిక్రింది రెండువరుసలుగాని కానరావు. కాని మూడవవరుసయందు ఏదోయొక యుద్ధము చిత్రితమైనది. ఇది భారత యుద్ధములో నేదోయొక భాగమైయుండును. ధనుర్ధారులు, ఖడ్గధారులు, రథములు, ఏనుగులు, రథమునకు కట్టినగుర్రములు, అన్నియు విశదముగ గాన్పించుచున్నవి. బలప

పురాతిని మైనమువలె నీ విధముగ దిద్దితీర్చగల ఆనాటిశిల్పు లెంతసమర్థులోకదా!

ఈ దేవాలయమునందున్న శిల్పమునంతటిని సమగ్రముగ వర్ణించుటకు ఒక ప్రత్యేకగ్రంథము వ్రాసినను సాధ్యముగాదు. ఇందున్న మూర్తులు ఒకటి రెండు గావు. పడమటివైపునందే సుమారు ౧౬౭ స్త్రీమూర్తులును, ౧౧౪ పురుషమూర్తులును గలవు. పురుషమూర్తులలో గణేశ, సుబ్రహ్మణ్య, ఉమామహేశ్వర, గజాసుర, జలంధర, అంధకాసుర, వేణుగోపాల, వరాహ, నారసింహ, వామన, త్రివిక్రమ, బ్రహ్మ, హరిహర, దక్షిణామూర్తి, భైరవమూర్తులు గలవు. స్త్రీమూర్తులలో కాళి, మహిషాసురమర్దని, పార్వతి, సరస్వతిమూర్తులు గలవు. ఇవిగాక ఇంద్ర, అర్జున, రావణ, మోహినీ మూర్తులు గూడ ఈ దేవాలయ కుడ్యములపైన అందందు గాన్పించుచున్నవి.

దక్షిణమువైపున నున్న మూర్తులలో మీనకట్టు అతి సులలితముగ చిత్రింపబడినది. గుర్రములజీను మొదలగువానిని చిత్రించుటయందును స్త్రీమూర్తు లొక్కొకచోట ధరించిన మేజోళ్లను, నానావిధములగు వేషభూషణాదులను చిత్రించుటయందును శిల్పి చాలనేర్పరితనమును జూపియున్నాడు. ఈశిల్పములనుచిత్రించిన వారిపేర్లు చాల చోట్ల గాన్పించుచున్నవి. మణిపాలకి, బల్లన,బోచన, కేశన, రేవోజా మొదలగునవి కొందరు శిల్పులపేర్లు.

ఇక ఒకటి రెండు మూర్తులను పరీక్షింతము. మన పరిశోధనను విఘ్నేశ్వరమూర్తితో ప్రారంభించవచ్చును (౫-వ పటమునుజూడుడు.) గణపతినిగూర్చిన ప్రస్తావన ఐతరేయ బ్రాహ్మణమునందే కలదు. అందు గణపతియే బ్రహ్మయనియు, బ్రహ్మణస్పతియనియు, బృహస్పతియనియు చెప్పబడియున్నది. సంస్కృతభాష యందలి పదముల నన్నిటిని వ్యాకరణశాస్త్రజ్ఞులు కొన్ని గణముల క్రింద విభజించియున్నారు. ఇట్టి గణములను ప్రాతిశాఖ్యలయందును యాస్కుని నిరుక్తమునందును చూడవచ్చును. గణములకు నాథుడే గణాధిపుడు, బ్రహ్మణస్పతి. క్రమముగ ఈ యభిప్రాయము వృద్ధియై గణపతియే విజ్ఞానమున కంతటికిని అధ్యక్షు డని కడ కేర్పడెను. గణపతినిగూర్చి ఇంకను ఎన్నియో పుక్కిటిపురాణములు గలవు. గణపతికి ఏనుగుతల ఏల కలదు? పొట్ట నేల పాముతో కట్టివైచుకొనినాడు? అను మొదలగు సంశయముల కాధారములగు కథలెన్నియోకలవు. ఏది ఎట్లున్నను గణపతి యందు అతని బలిసినపొట్టయు, విజ్ఞానతేజముతో దేదీప్యమానమగుచున్న ముఖమును ప్రధానములు. ౬ వ పటమునందున్న మూర్తియం దీరెండువిషయములును విశదముగ బోధపడుచున్నవి.

విఘ్నేశ్వరమూర్తిని ఎన్నియో విధముల చిత్రింపవచ్చును. బాలగణపతి, తరుణగణపతి, భక్తివిఘ్నేశ్వర, వీరవిఘ్నేశయని నాల్గురూపములుగ గణపతిని చిత్రింపవచ్చును. ఇందు వీరవిఘ్నేశునికి ౧౬ చేతులుండును. ఇవి గాక శక్తిగణపతి యని కొన్ని తరగతులమూర్తులు గలవు. లక్ష్మీగణపతి, ఉచ్ఛిష్టగణపతి, మహాగణపతి, ఊర్ధ్వగణపతి, పింగళగణపతి యనునవి ఇందు ముఖ్యములు. ఈ శక్తిగణపతిమూర్తులవద్ద సాధారణముగ నొకశక్తి యుండును. విఘ్నేశ్వరుడు పద్మాసనముపైని గూర్చున్నట్లును, ప్రక్కనున్న శక్తిని ఆలింగనము చేసికొనుచున్నట్లును ఈ రకము మూర్తులను చిత్రింతురు. ౫ వ పటమునందున్న మూర్తి సాధారణముగ గాన్పించు విఘ్నేశ్వరమూర్తియేకాని ఇట్టి విశేషమూర్తులలో నొకటి గాదు. చతుర్భుజములలో నొకటి విరిగిపోయినది. వాహనము గూడ గాన్పించుటలేదు. కాని నాగబంధము, మెడలోని హారములు, కిరీటమకుటము, ప్రభావళి యన్నియు విశదముగ గన్పడుచున్నవి.

ముక్కు, మొగము కొంచెము శిథిలమైనది గాని లేకున్నచో ౧౦ వ పటమునందున్న నృత్తమూర్తి ఈ దేవాలయమునందున్న ఉత్తమ మూర్తులలో నొకటి యని చెప్పవచ్చును. ఈ మూర్తికి ౧౦ చేతులు గలవు. ఒక్కొక్క చేతియందును నడిమివేలికి తప్ప మిగత యన్నిటికిని ఉంగరములు గలవు. ఈ చేతుల యందు నానా ఆయుధములును గలవు. కుడివైపు మొదటి చేతియందు అక్షమాల గలదు. రెండవ చేయి విరిగిపోయినది. మూడవదాని యం దేమియు లేదు. ఇది లంబహస్తము. నాల్గవదానియందు ఖడ్గముండెనేమో కాని అది ఇప్పుడు శిథిలమై పిడిమాత్రము గాన్పించుచున్నది.

సంగత రెండుచేతులందును ముసల మును, బాణమును గాన్పించు చున్నవి. ఇక కుడివైపు ఖట్వాంగము, ఖేటకము, ధనుస్సు, హలము, గరళ పాత్రముగాబోలు కనిపించుచున్నవి. ఒక చేతియందుమాత్ర మేమియు లేదు. చేతులందు కంకణ, కేయూర ములను, నూపురములను, హారము లను, జటామకుటమును శిల్పి చాల జాగ్రత్తగ చిత్రించియున్నాడు. ఈ మూర్తి కమలము మీద నిల్చుని పాదమకాలు ఒయ్యారముగ పైకెత్తి ఎడమకాలిని కొంచెము వంచి లలిత ముగ నాట్యము చేయుచున్నాడు. ఇరువైపులను ఇద్దరు మృదంగములను వాయించు చున్నారు. మరి ఇద్దరు తన్మయులయి నాట్యము చేయు చున్నారు. కుడివైపున మరియొకడు మురళీనాదము చేయుచున్నాడు.

దక్షిణదేశమున సాధారణముగ గాన్పించు లోహమయనటరాజ మూర్తులందు ఈ సౌకుమార్యమును, ఈ లాలిత్యమును గాన్పింపదు. జలు విరియబోసుకొని, చేత అగ్నిని బట్టు కొని, వ్యాఘ్రాజినధారియై, అపస్మార పురుషునిపై నాట్యము చేయుచున్నట్లు గాన్పించు ఈ లోహమయమూర్తు లలో రౌద్ర, బీభత్స, భయానక రసము లుప్పతిల్లినట్లు గాన్పించును. కాని విశ్వమునందలి అఖండశక్తిని ప్రతిఫలింపజేయుచు, సృష్టి, స్థితి, లయములనెడి త్రిభావములను స్ఫుటము చేయు శాంతమూర్తి ఈ పట మునందు గాన్పించుచున్నాడు

ఈ ప్రశాంతభావమే ౨-వ పట మున గాన్పించు నందివాహను లగు పార్వతీ పరమేశ్వరులందును గాన్పిం చుచున్నది. ఇరువైపుల గూళ్లయం దున మూర్తులును,నందియాకారము ను ఈ ప్రధానమూర్తులకొకయుత్తమ భూమిక (Back ground) నేర్పరచు చున్నవి. ౫వ పటమున గాన్పించు లక్ష్మీ, విష్ణుల మూర్తులుగూడ చాల రమ్యములుగ నున్నవి. చేయి ఒకటి విరిగిపోయినది కాని వికృతయన్ని విధములను ఈ మూర్తులు సర్వాంగ సుందరములుగ నున్నవి.

౭-వ పటమునందున్నది బ్రహ్మ యో, సుబ్రహ్మణ్యస్వామియో అని కొందరనుమానము తోచవచ్చును; కాని జాగ్రతగ పరీక్షించినచో కార్తికేయుడే యని స్పష్టమగును ఇతని వాహనమగు నెమలిని జాగ్ర త్తగ చిత్రించి, పింఛమును, పింఛము నందలి కన్నులనుగూడ శిల్పి విశ దము చేసినాడు.

౧౧-వ పటమునందు గాన్పించు మూర్తి ఎవరని విశదముగ తెలి యుట లేదు. కుడివైపున నున్నది చామరగ్రాహిణి యనుట స్పష్టము. ఎడమవైపున నున్నది మోహిని యేమో యని తోచుచున్నది. ఈ స్త్రీ మూర్తి వస్త్రవిహీనముగా నుండు టయేకాక, నాట్యముచేయుచు తన కుడిచేతిని తలపై నిడుకొనియుండు టచే ఇది మోహినిరూపమని తల చుట కవకాశమున్నది. కాళ్లకుచుట్టు కొని ఒక సర్పమును,ఎడమచేతిమీద నొక చిలుకయుగూడ ఈ పటము నందు గాన్పించుచున్నవి. ఈ దేవా లయము నందు మోహినీరూప మెన్ని యోచోట్ల గాన్పించుచున్నది. వీనియందు సాధారణముగ చేతుల విధముగ నుంచి, చిలుక కొండలగు నవి గాన్పించుచుండుటచేత ఇదియు అట్టిమూర్తులలో నొకటి యని తోచు చున్నది. కాని మోహినికి ప్రక్కను సాధారణముగ దక్షిణామూర్తిగాన్పిం చుచుండును. ఇచటమాత్ర మేలశిల్పి ఒక చామరగ్రాహిణిని చిత్రించెనో తెలియుట లేదు. ఈ పటమునందు మోహిని తొడుగుకొనియున్న పాద రక్షలు గమనింపదగును.

నగ్నస్త్రీచిత్రణమున హైందవ శిల్పి ఎవరికిని తీసిపోవువాడు కాడు. నగ్నచిత్రములును, గ్రామ్యశృంగార చిత్రములును హేయములని రసికు లెవ్వరును తలపరు. "సంపూర్ణ సౌం దర్యపిపాసు వగుటచేత శిల్పికి తన కళయందు జూపరానిది కాని, అను చితమయినదికాని యేదియు లేదు." ఉత్తమ సౌందర్యప్రదర్శనము నగ్న చిత్రములందు జూపగలిగినట్లు, శిల్పి మానవరూపమునకు ఎట్టి మనోహర వేష, భూషణాదులను కల్పించినను చూపజాలడు. ఈ కారణమున కళయందు నగ్నతామత మను నొక వాదము కలదు. దీనిని ప్రబలముగ జేపట్టినవారు యవనులు. వీరయినను నగ్నపురుషచిత్రములను నిర్మించు టలో అధికసామర్థ్యమును గడించిరి. కాని నగ్న స్త్రీచిత్రణమున అట్టిసా మర్థ్యమును జూపలేకపోయిరి. నగ్న పురుషచిత్రములందు స్థిరతా గాంభీ ర్యాదులు సువ్యక్తమగును. కాని సౌకుమార్యమును, లాలిత్యమును, లావణ్యమును నగ్న స్త్రీ చిత్రణము నందే వ్యక్తములుకాగలవు అట్టి అనమానభావములను శిల్పరూ పముగ ప్రదర్శనము చేయు టలో భారతీయశిల్పి అనన్యసాధ్య

మగు చాతుర్యమును జూపెను. ఆది నుండియు భారతీయశిల్పమున ఈ విశిష్టత గాన్పించుచున్నది. కాని కాల క్రమమున ఈవిశేషగుణములుఇంకను పరిపాకముచెంది హోయిసలుల కాలమునాటికి ఒక పరిపక్వదశకు వచ్చినవి. కాననే హైందవకళారసికులలో నగ్రగణ్యుడని చెప్పదగు ఫెర్గూసన్‌దొర భారతీయశిల్పమునుగూర్చి ఈ క్రిందివిధముగ వక్కాణించియున్నాడు: "తమ సమగ్రసౌందర్యముచే ప్రపంచమునందెల్ల నత్యుత్తమములుగ జెప్పదగిన శిల్పనిర్మాణములు భారతదేశమున ననేకములు గలవు. కాని భావనావిశేషమును బట్టియు, చిత్రణస్వాతంత్ర్యమును బట్టియు బేలూరు, హాళేబీడు దేవాలయములు వానినిగూడ మించుచున్నవి."

ఆకటిచిచ్చు

టి. వి. యస్. శర్మ.



విజయనగర సామ్రాజ్యస్మారకోత్సవము, హంపీ

(27-12-36)

శ్లోకరత్నములు

తోగర్చేటి భాస్కరశాస్త్రి

విద్యారణ్య మునీంద్రభాసురతపశ్శక్తి ప్రభావోదయా
దుద్యద్దివ్యసువర్ణవృష్టి రభితో యద్రాజధాన్యా మభూత్,
స్వస్వాతంత్ర్య సుఖైకవైభవయుతా నిత్యం యదీయాః ప్రజాః
సోఽయం సద్గుణమండితో విజయతాం శ్రీకృష్ణరాయప్రభుః.

భాస్వద్దేశీయభాషాభ్యుదయహితమతేరాంధ్ర కర్ణాటభాషా
ప్రోద్యత్పీయూషధారా గ్రహణయుత ముహుల్లంపట శ్రోత్రయుగ్మః
సంరక్షన్ యః కవీంద్రాన్ సహృదయహృదయానష్టదిగ్దంతి తుల్యాన్
స్మర్తవ్య స్సర్వలోకై స్సజయతు సతతం కృష్ణరాయక్షితీంద్రః.

హస్తో యస్య సమస్తయాచకతతే స్సత్కల్పశాఖాయతే
వాగ్దేవ్యాః కిల యస్య దివ్యరసనా శుద్ధాంతసౌధాయతే
భూదేవ్యాః పరమోహి యస్య సుభుజశ్శృంగార గేహాయతే
సోఽయం క్షత్రియవంశ దీపకమణి శ్శ్రీకృష్ణరాయ ప్రభుః.

కీర్తి ర్యస్య దిగంగనాకుచగిరిస్థానే దుకూలాయతే
శౌర్యం యస్య సపత్నశైలహననే దుశ్ఛేద్య వజ్రాయతే
బుద్ధి ర్యస్య వసుంధరావనవిధౌ శ్రీరామ రక్షాయతే
సోఽయం సంస్మరణైక పవిత్రచరిత శ్శ్రీకృష్ణ రాయప్రభుః.

యః ప్రతాపవిశేషతః కవివర్య పోషణకౌర్యతో
"మూరురాయరగండ" ఇత్యపి "చాంధ్రభోజ" ఇతీరితః
దైవభక్తిలతావృతాఖిల చిత్తవృత్తి విభూషితం
భావయే హృది తం సదా మమ కృష్ణరాయమహీపతిమ్.

జయతు జయతు విద్యారణ్య కారుణ్యధన్యః
జయతు జయతు కర్ణాటాంధ్ర భాషాభిమానః,
జయతు జయతు సర్వాశాంత విశ్రాంతకీర్తిః
జయతు జయతు మాన్యః కృష్ణరాయ క్షితీంద్రః.

త యా ర వు చు న్న వి

అద్భుతమగు రెండు తెలుగుటాకీలు

శ్రీ భారతలక్ష్మీవారి పౌరాణిక చిత్రము

రుక్మిణీహారన్

నటీనటులు:— మిస్ శాంతకుమారి, నరసింహం మిస్టర్ చొప్పల్లి సూర్యనారాయణ భాగవతర్, గిడుముక్కల సుబ్బారావు, ఈలపాట రఘురామయ్య, మాస్టర్ కల్యాణి వగైరా.

అరోరాఫిల్ము కార్పొరేషనువారి భక్తిరసపూరితమగు

విప్రనారాయణ


తారాగణము:—మిస్టర్ కస్తూరి నరసింహారావు, మిస్ కాంచనమాల, రమణీమణి వగైరా నటించిరి.

విడుదలకు సిద్ధముగా నున్నవి

తెలుగు:	అరవము:	హిందీ:	ఉరుదు:
సతీ-సక్కుబాయి	సతీ-సులోచన	డాకూకాలడాక్కా	పవిత్రలీలావతి
సతీ-అనసూయ	సతీ-సక్కుబాయి	ఒన్ ఫేటల్ నైట్	దిల్కీ-ప్యాస్
లంకాదహనము	పూర్ణచంద్ర	రాధాశ్యామ	కంట్రీగరల్
కృష్ణతులాభారం	దశావతారములు	చండీదాస్	మజును 35

Telephone: 3368 For Booking Apply to: Telegram: "Aurofilm"

AURORA FILM CORPORATION, 66, Armenian St., MADRAS.




వసంతము

— కొత్తపల్లి సుబ్రహ్మణ్యం —

హళేబీడు చిత్రములు


[K. P. S.]

౧. హొయిసలేశ్వర శాంతలేశ్వర దేవాలయముల దక్షిణ (ప్రధాన)ద్వారము



౨ పైద్వారమునకు కొంత పడమటగా వెలుపలిభాగమున ఎగువవైపుననుండు శిల్పరచన. - [వృషభవాహనముమీద శివ పార్వతులు]

3. నందిమంటపము. హొయిసలేశ్వరునిసన్నిధి కెదురుగనున్నది. ఇందు నగము నొక పెద్ద నంది ప్రతిమ కలదు.



౪. ఉభయదేవాలయములకు తూర్పువైపున శిల్పరచనగల వెలుపలిగోడ. (మధ్యభాగమునుండి ఉత్తరమునకు)

ORIGINAL VIZIANAGARAM MEDICINE

బిడ్డల లివర్ అండ్ స్ప్లీను

వ్యాధుల నివారించుటకు సిద్ధౌషధము

Banishes
Biliary
Cirrhosis

Use Bala Sanjeevini (REGD)
for Liver & Spleen Disorders

PILLA PAPIAH PATRUDU & BROR:
office: 98-99, Brodies Rd;
Residence: 11, Brodies Rd;
MYLAPORE, MADRAS.

అసలు విజయనగర ఔషధము

బాలసంజీవని

ఆంగ్ల ఆయుర్వేద వైద్యశిఖామణులిప్పుడు బాలసంజీవిని నే
హెచ్చుగ వాడుచుండుట దీనియొక్క ప్రాశస్త్యమునకు తార్కాణము

వివరములకు:

డాక్టరు పిల్లాపాపయ్య పాత్రుడు బ్రదర్,

98-99 బ్రాడీసురోడ్డు, మైలాపూరు, మదరాసు.

కెనరా [illegible]

[illegible]

అనుమతిపొందిన మూలధనము [illegible]
చందాలు చేసిన మూలధనము [illegible]
చెల్లించిన మూలధనము [illegible]

రిజర్వుఫండు [illegible]

మిక్కిలి అనుకూలమైన [illegible] హింపబడును. చెక్కులు, [illegible].

బొంబయి, ఫోర్టు, ఫిరోజిషా మెహతా రోడ్డు [illegible]

మిగతా వివరములకు వ్రాయుఁడు [illegible]

ఆదోని, హాస్పేట, బళ్లారి, హుబ్లి, [illegible], వయ్యనూరు, సాగర్, కార్కల్, [illegible], కుందపూరు, భట్కాల్, హొన్నావర్, కుమ్టా, సిర్సి, [illegible].

అపూర్వగ్రంథములు. [illegible]

శ్రీ అరవింద [illegible]

[illegible] యోగి అవతారమూర్తి [illegible] మలు తత్త్వసిద్ధాంతములు [illegible] గలవు.

శ్రీ అరవింద దర్శనము

లైఫ్ డివైన్ 'Life Divine' అని
శ్రీ అరవిందులు రచించిన
సారసంగ్రహమైన ఆంధ్రీకరణము

అనువాదకులు:
బ్రహ్మశ్రీ వేలూరి చంద్రశేఖరంగారు

శ్రీ అరవిందులు స్థాపించనున్న భాగవత జీవనము, భూలోకస్వర్గము ఏదో దీనిని చదివిన తెలియగలదు.

ప్రతిగ్రంథము ఒక్కొక్క రూపాయి. పో॥ వేరు.

క్రొత్త [illegible]

ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుశెట్టివీధి - మదరాసు.

[illegible]

[illegible]

[illegible] 20 [illegible] 21 [illegible] రు1-0-0

[illegible] సీసా 1-8 [illegible] 1-8-0. [illegible] వ్యాధులను, [illegible] అకాలబహిష్టు మొదలగు గర్భాశయరోగములను పోగొట్టి సత్సంతానము నిచ్చును.

ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.



౫. దక్షిణద్వారమున కెట్టయెదురనున్న విఘ్నేశ్వరుడు. ఇంచుమించు పదడుగులఎత్తుండును.



౬. దక్షిణద్వారమునకు తూర్పువైపున వెలుపలిగోడయందలి శిల్పరచన

[illegible] పైన శిరోజములు

కావలయునన్నచో

"[illegible]"

తలనూనె [illegible]

అనేకులు

యీ

తలనూనె

వాడి

శిరోజములకు

(టానిక్)

పుష్టికరము నిచ్చి, నిగనిగ లాడించు

శ్రేష్ఠమైన నూనె యని

పొగడుచున్నారు.

నేడే యొక సీసా కొనివాడుడు.

వెల 8 అణాలు.

[illegible] చర్మము [illegible]

[illegible] పొడ్డ, పొక్కులు

[illegible] చర్మవ్యాధులకు

"[illegible]దయం"

[illegible]

రాచినచో

మీ

చర్మముపై

యేలాటి

మచ్చలు

లేకుండనే త్వరలో గుణము

నిచ్చును.

నేడే యొక డబ్బి వాడిచూడుడు.

వెల 5 అణాలు.

అమృతాంజనం లిమిటెడ్,

మద్రాసు - బొంబాయి - కలకత్తా - రంగూన్.

౫౦-వ భారతజాతీయ మహాసభ

ఫెయిజ్‌పూర్ (27-12-36)

అధ్యక్షోపన్యాసము

సహచరులారా!

ఎనిమిదిన్నరమాసముల క్రిందట యీ అధ్యక్షపీఠమునుండియే నేను మీ కుపన్యసించియుంటిని. తిరిగి మీ యాజ్ఞను శిరసావహించి నే నీ పీఠము నధిష్ఠించితిని. అనురాగపూరితులై మీరు నాయం దుంచిన విశ్వాసభావమున కెంతయు కృతజ్ఞుడను. ఇట్టి మహాసంస్థల వ్యవహారబాధ్యతలను వహింపవలసిన పురుషులుగాని, స్త్రీలు గాని వర్తమానకాలమున అపారభారమును నిర్వహింపవలసినవా రగుచున్నారు ఇట్టి యుచ్చపదవులు అలంకారప్రాయములుగా నుండుట లేదు చాలమంది ఇట్టి పదవులను నిర్వహింపజాలక అశక్తు లగుచున్నారు. పరసీమలలో నిట్టి వ్యవహారబాధ్యత లెంతటి దుర్భరములో భారతదేశమునంగును అంతటి దుర్భరములేయనుట నిస్సంశయము. ప్రస్తుత మీ అధ్యక్షపదవీ నిర్వహణము కష్టసంభరిత మగుటయే గాక, భవిష్యత్కాల గర్భమునం దింకను మహోన్నత జటిలక్లిష్ట సమస్యలంతర్గతమైయుండగలవు. కనుక, మీ రందరును నాయం దనుగ్రహించి యొసంగిన యీ పదవిని స్వీకరించుటకు నేను కొంచెము వెనుకాడుటలో వింతయేమున్నది?

స్వర్గస్థుల సంస్మరణము—నిర్బంధితుల పరామర్శ

మనకుగల వ్యవహారసమస్యలను చర్చించుటకు పూర్వము, గడచిన కొలదిమాసములలో తనువువీడి మనల నెడబాసిన మనమిత్రులను, సంవత్సరముల తరబడి విమోచనావకాశములు లేకుండ చెరసాలలందును, ప్రవాసములందును బంధితులైయున్న మన సహచరులను మనము స్మరింపవలసియున్నది. ముక్తారు అహమ్మదు అన్సారీగారును, అబ్బాసు తయాబ్జీగారును, వీ రిద్దరును, మన కత్యంతాప్తులైన సహచరులు. కాంగ్రెసుచరిత్రయందు వారినామములు చిర గౌరవమును పొందినవి. అనేక క్లిష్టావస్థలలో వారు ధైర్యవివేకపూరితులై మనకు హితోపదేశకులై యుండిరి.

చెరసాలలందును, నిర్బంధ ప్రవాసములందును బంధితులైయున్న మన యనుంగుమిత్రులకు శుభవాదములను పల్కుచున్నాను. వారి కష్టము లింకను కడతేరలేదు. వారి కష్టపరంపరలు పెరిగి పెంపొందుచునే యున్నవి. ఇటీవలనే ముగ్గురు ప్రవాస నిర్బంధితులు ప్రవాసకష్టములను భరింపజాలక ఆత్మహత్య గావించుకొనిరను ఘోర వార్త వినియుంటిమి. అకళంకమైన రమ్య వంగరాష్ట్రములో వారికి జీవితము దుర్భరమయ్యెను! వంగరాష్ట్రపు బిడ్డలు, లెక్కకు మిక్కిలిగా స్త్రీలును పురుషులును, అంతులేని నిర్బంధశిక్షల ననుభవించుచున్నారు. ఇట్టి వైపరీత్యమునకు సాటి మరొకదేశములో కన్పించుచున్నది. నాజీప్రభుత్వ పరిపాలితమైన జర్మనీలో బంధితులకూటములనునవి వెలసియున్నవి. అచట ఆత్మహత్యలు పరిపాటియైయున్నవి.

గడచిన కాంగ్రెసుసభ జరిగినతోడనే, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు నాచే నియోజింపబడవలసినవారైరి. అప్పుడా కార్యవర్గసభలో మన సహచరుడగు సుభాసుచంద్రబోసును కూడ నేను చేర్చియుంటిని. కాని బొంబాయి రేవులో దిగగానే ఆయన బంధితుడై గొంపోబడెను. ఆరోగ్యము చెడి వ్యాధిగ్రస్తుడైనను తదాదిగా నేటివరకును ఆయన నిర్బంధ ప్రవాసమందే బంధితుడైయున్నాడు. అట్టి ధైర్యోత్సాహియైన సహచరుని సలహాలను గ్రహించవలెనను నాశతో నుంటిమి. కాని వారి సదుపదేశసంపద గడచిన సంవత్సరమంతయును మాకు లభింపలేదు. మన స్త్రీలును, పురుషులును ఈ రీతిని క్రుంగి కృశించుచుండగా, మన మందరమును దిక్కులేని దీనులమై కండ్లుపెట్టుకొని చూచుచున్నాము. కాని, మన అసహాయస్థితియే మన హృదయమును దహించి నిప్పులోకాలిన యుక్కుముక్కగా జేసి సోదరదేశీయుల దుర్భరావస్థలను తొలగించుటకై మన కచంచల శంకల్పబలమును కల్పించుచున్నది.

లక్నో కాంగ్రెసులో మనతోబాటు హాజరైయుండని మిత్రుడొకడు చిరకాల కారాగార ప్రవాసశిక్షితుడై నేడు తిరిగి మనవద్దకు వచ్చియున్నాడు. ఖాన్ అబ్దుల్ గపూరుఖానుగారికి మనము సానురాగమైన స్వాగత మొసంగుచున్నాము. ఆయన మహాధీరోదారుడనియే కాదు. భారతదేశ స్వాతంత్ర్యసమరమునందు వీరుడై నిలచి పశ్చిమోత్తరపరగణాలలోని ప్రజలను సమర్థుడై నడిపించెను. ఆ సరిహద్దురాష్ట్రవాసుల నిమిత్తమై వారికి మన మనఃపూర్వక స్వాగతము లర్పించుచున్నాము. ఆయన నేడు మన సమక్షమున సమ్ముఖమునకు విచ్చేసి

బ్రిటిషు గవర్నమెంటువారి ప్రస్తుతపు ఉత్తరువుల ప్రకారము స్వరాష్ట్రమును ప్రవేశించుటకుగాని, స్వగృహమున కేగుటకుగాని, పంజాబురాష్ట్రములో అడుగుపెట్టుటకుగాని ఆయనకు అధికారము లేదు. ఆయనరాష్ట్రములో నేటికిని కాంగ్రెసుసభలు అక్రమ సంఘములై యున్నవి. తదితర రాజకీయోద్యమము లనేకము నిషేధింపబడియున్నవి.

యువకుడైనప్పటికిని భారతదేశ స్వాతంత్ర్య సమరమునందు బిరుదుగట్టిన మేటియోధుడగు నొక ప్రముఖునకు మీ యందరి సమక్షమున స్వాగత మొసంగుచున్నాను. అతడే మన సఖుడగు యం. యన్. రాయిగారు. ఇనుములబడి-చెరసాలలో చిరకాలము గడపి మనవద్దకు మరల వచ్చినాడు. దేహస్వాస్థ్యము చెడినను, పదునుబెట్టిన బుద్ధిబలముతో, ఆత్మతేజముతో మరలివచ్చినాడు. విజయము చేకూరు నందాక విధివిరామరహితమై సాగింపబడు స్వాతంత్ర్య సమరములో మనతో చేరి పోరాడుట కుత్సాహియైయున్నాడు.

గుంటూరుమండల ప్రచండవాయువు

గడచిన కొలదిమాసములలో పంచభూతములును ప్రకోపించి ఉగ్రరూపమును దాల్చెను. వానలేమి, కరవులు, వరదలు పెక్కు రాష్ట్రములను పీడించి లక్షలకొలది ప్రజలను కష్టములపాలొనర్చెను. ఇటీవలనే దక్షిణమున గుంటూరుజిల్లాలో గొప్ప తుపాను చెలరేగి, అపారనష్టమును కలిగించినది. వేలకొలది ప్రజలకు స్థిరచరాస్తులు ధ్వంసమైనవి. వారు ఇల్లు వాకిలి లేక అల్లాడుచున్నారు. పంచభూతములను శాసించుట మానవ సామర్థ్యాతీతమైన విషయమగుటచేత మన క్షేమమియ్యను చేయజాలమని తలంప నేర్తుము. కాని, మనకు తెలిసిన కారణార్థములవల్ల వరదలు పలుమారు పునరావృత్తిగా సంభవించుచున్నప్పుడు మన బుద్ధికుశలతచేత వానికి పరిహారములనుగాని, ప్రతిక్రియలనుగాని చేసికొనవచ్చును. అనావృష్టి మున్నగు అరిష్టములవల్ల కలుగు బాధలను తొలగించుటకు తగిన ఆధారములను కల్పింపవచ్చును. ప్రకృతిసిద్ధమైన యిటువంటి మహోత్పాతములచే పీడితులైన ప్రజలకు తగిన సహాయ మొనర్చుటకు ఏర్పాట్లు చేయవచ్చును. కాని, మన యోగక్షేమములకు కర్తలైయున్న అధికారులకు మాత్రము ఈ వివేకము లేదు. ఎప్పటికప్పుడు గర్భదరిద్రులైయున్న మనదేశపు ప్రజల కిటువంటి యాపదలు మూడినయెడల వారు అడుగంటుటయే గాని మరల తలయెత్తుకొనజాలరు.

రానున్న ఎన్నికలు

త్వరలోనే ఆయారాష్ట్రములందు జరుగనున్న ఎన్నికల వ్యవహారములలో మన మందరమును ప్రస్తుతము నిమగ్నులమై యున్నాము. కాంగ్రెసు తరఫున వేయిమందికి పైగా అభ్యర్థులు ప్రతిష్ఠింపబడిరి. అనేకవిధములుగా ఈ ఎన్నికల సంరంభము మనల నందరిని ఏకము చేయుచున్నది. కాని, ఇదివరకు నేను లక్నో కాంగ్రెసులో హెచ్చరించియుండినరీతిగా అఖిల ప్రపంచ విచిత్ర భీకరనాటకరంగమునంత నొకమారు పరికింపవలసిన దని కోరుచున్నాను. మన యోగక్షేమములు ఆ ప్రపంచపరిణామమునే యనుసరించియుండును. భిన్నతత్వసిద్ధాంతములకును, భిన్నశక్తులకును సర్వత్ర జరుగుచున్న యీ పరస్పరసంఘట్టన ఫలితమునుబట్టియే తదితర దేశములతోబాటు మనదేశపు భావిభాగ్యోదయము కూడ నిర్ణయింపబడును. మనజాతీయ స్వాతంత్ర్యసమస్యయును, మన సాంఘికాభ్యుదయ సమస్యయును విశ్వవ్యాప్తమైన బ్రహ్మాండసమస్యలోని యంతర్భాగములైయున్న వనియు, మన స్థితిగతులను మనము సరిగా బోధపరచుకొనుటకు తదితరుల స్థితిగతులను కూడ మనము గ్రహింపవలసియున్న దనియు మీకు జ్ఞాపకము చేయుచున్నాను.

అంతర్జాతీయ వ్యవహారములు

కడచిన ఎనిమిదిమాసములలోను అంతర్జాతీయ పరిస్థితులందు చాల గొప్పమార్పు లేర్పడినవి. లోకాభ్యుదయకారకులును, తత్ప్రతికారులును అంతకంతకు సమీపస్థులై ఢీకొనుచున్నారు. మరొక ప్రపంచ సంగ్రామమహాగాధముదరికి మన మందరమును చేరుకొనుచున్నాము. ఈ మహాప్రళయము మనలను కబళించుటకు తన ముఖగహ్వరమును తెరచుకొనుచున్నది. ఐరోపాఖండమందు "ఫాసిజమ్" తత్వము అంతకంతకు జయపరంపరలతో విజృంభించుచున్నది. తనమాట కెదురులేకుండ ఆటసాగించుచున్నది. అంతర్జాతీయ వ్యవహారములలో బాహాటముగా నొకకుతంత్రపుటాట మేర్పడుచున్నది. ఈ వ్యాపారతంత్రమంతయును సమరావేశముతో, దౌర్జన్యములతో సాగింపబడుచుండుటవల్ల ప్రపంచ సంగ్రామమునకే దారితీయుచున్నది. సకాలములో ఈ కుతంత్రము నరికట్టబడి ద్రోహ మైన సంభవించిననే తప్ప మరొక ప్రపంచసంగ్రామ మికతప్పదు, అది అనివార్యము. ఆ వ్యవహార తంత్రమునకు అబిసీనియా ఆహుతియైనది. మనము కండ్లారచూచియే యున్నాము. నేడు స్పెయినులో ఘోర విషాదములు జరుగుట చూచుచున్నాము.

ఫాసిజం విజృంభణ

ధనాఢ్య ప్రాబల్యముగల ప్రభుత్వాహంకార మనదగిన యీ ఫాసిజంతత్వము ఇంత వేవేగముగా ఎట్లు విజృంభింప గల్గుచున్నది? ఈ ధనాఢ్య ప్రభుత్వాహంకారము (ఫాసిజం) యూరోపుఖండమునంత నావరించి ప్రపంచమంతటను ధ్వజ మెత్తెద నని బెదరించుచుండుటకు కారణ మేమి? ఈ విషయమును అవగాహన చేసికొనవలెనన్న బ్రిటిష్‌వారి విదేశాంగతంత్రమును గ్రహించవలెను. మూలకీలక మందులో కలదు. ఈ బ్రిటిష్ విదేశాంగతంత్రములోని వ్యవహారధోరణి పైకి ఎన్ని వేషములు వేసినను, ఎన్ని విధములుగా వెనుకం



శ్రీ పండిత జవహరలాల్ నెహ్రూగారు,అధ్యక్షుడు, ఏబదవ అఖిలభారత జాతీయ మహాసభ—1936, ఫైజుపూరు.

ముందంజవేసి నటించినను, జర్మనీలోని నాజీప్రభుత్వమునకే సదా సుముఖులై తోడునీడగా బ్రిటిష్‌వారు ప్రవర్తించుచున్నారు. ఇంగ్లీషు వారును, జర్మనీవారును నౌకాదళ ప్రమాణపత్రము నొకటి వ్రాసి కొనినతోడనే, జర్మనీవల్ల ముప్పు మూడునని భయపడుచున్న ఫ్రెంచి వారిక ఇటలీయండజేరిరి. ఇదే తరుణమని ఇటలీ అబిసీనియాను బలాత్కరించి నిరాటంకముగా చేపట్టెను. అబిసీనియా యుద్ధ కాలములో జాతిసమితివారు ఇటలీపై ఆంక్షలను ప్రయోగించెద మని ప్రగల్భములు పల్కిరి. కాని, సార్థకమైన ఆంక్షలప్రయోగమునకు బ్రిటిష్‌వా రెప్పుడును అంగీకరించియుండలేదు. కిరసనాయిలు ఇటలీ వారికి సప్లయి కాకుండ ఆంక్షను ప్రయోగించుటకై తోడ్పడగలనని అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము తెలియజేసినప్పుడు కూడ బ్రిటిష్‌వా రందు కంగీకరింపలేదు. అబిసీనియనులపై బాంబులను ప్రయోగించుచుండగా వారు మిన్నక చూచుచుండిరి. జాతిసమితి యొక్క సమష్టిసంరక్షణసూత్రము భగ్నమగుచుండగా వారు మిన్నక చూచుచుండిరి. బ్రిటిష్‌వా రెప్పుడును జాతిసమితినే ఆధార ప్రమాణముగా గ్రహించి మాట్లాడుచుండిరి. సమష్టిసంరక్షణ సూత్రమునే సమర్థించుచు మాట్లాడుచుండిరి. ఇదంతయు నిజమే. కాని, వారి క్రియలు వారి మాటలను బూటకము చేయుచుండెను. ఫాసిస్టు ప్రభుత్వపు దండయాత్రలు నిరాఘాటముగా సాగుచుండవలె ననియే బ్రిటిష్‌వా రట్లు ప్రవర్తించిరి. జర్మనీలోని నాజీప్రభుత్వమువారి ధాటికూడ ఒక్కొక్క అడుగు ముందుకు వేయుచు జాతిసమితిని తృణీకరించుచునే యున్నది; యూరపులోని కట్టుదిట్టములను తల క్రిందు చేయుచునే యున్నది. అట్లయ్యును ఇంగ్లాండులోని బ్రిటిష్ "జాతీయ" ప్రభుత్వము ఈ తృణీకరణమునంతను చూచి చేయునది లేక చేతులు జోడించుకొని, "తథాస్తని" చాటుగా తాళము వేయుచునే యున్నది.

ఇట్టితరుణములో అందరి తత్వములను పరీక్షించుటకు స్పెయిను లోని యుద్ధము తటస్థించినది. స్పెయినులో వెలసియున్న ప్రభుత్వము ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వము. కాని, దేశములో ఫాసిజం తత్వము గల ఫాసిస్టులు పరదేశముల కిరాయిపటాలముల సాయముతో ప్రభుత్వముపై తిరుగుబాటుచేసిరి. ఫాసిజంప్రభుత్వము గల దేశములు తిరుగుబాటుదారులకు సహాయము చేయుచున్నవి. ఇట్టి తరుణములో నానాజాతిసమితి యీ స్పెయిను దేశాంతఃకలహములో జోక్యము కలుగజేసికొనక తటస్థముగా నుండవలె నని ప్రకటించెను. ఇందలి ముఖ్యోద్దేశము కన్పించుచునే యున్నది. తిరుగుబాటు దారులను అణచివేయుటకు తగిన సామర్థ్యావకాశమును, సాయమును స్పెయినులోని ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు లేకుండజేయవలెననియే జాతిసమితి సంకల్పము.

ఈ విధముగా బ్రిటిష్ సామ్రాజ్యాధికారతత్వము కాలక్రమేణ ఫాసిస్టు ప్రభుత్వములతోనే అంతకంతకు చెలిమి చేయుచున్నది. కాని బ్రిటిష్‌వారి మాటలలో మాత్రము ప్రజాస్వామ్య ధర్మసూత్రము లుట్టిపడుచుండును. పుణ్యమూర్తులవలె ధర్మోపదేశము చేయుచుందురు. బ్రిటిష్‌వా రీరీతిగా చెప్పునది యొకటియు, చేయున దింకొకటియు నగుటచేత విరోపాఖండమనం దంతటనే గాక, ప్రపంచమంతటను కూడ బ్రిటిష్‌వారికి పరువుమర్యాదలు క్షీణించుచున్నవి. గత పురుషాంతరములంకంటె నేడు బ్రిటిష్‌ప్రతిష్ఠ చాలా చెడినది.

నేడు ప్రపంచమంతటను రెండు బ్రహ్మాండమైన శక్తిస్వరూపములు పరస్పరవిజయకాంక్షకై పెనగులాడుచున్నవి. ప్రజాస్వామ్య సాంఘికసమత్వములకై కృషిచేయువా రొకవైపునను, ఈ సామ్రాజ్యాహంకారముచేతను, ధనాఢ్యప్రభుత్వాధికారమును ఫాసిజంవలను ప్రజాస్వామ్యాభిలాషను అణగగొట్టి నలగొట్టవలెనని ప్రయత్నించువా రింకొకవైపునను ప్రత్యక్ష ప్రతికక్షులుగా వెలసియున్నారు. ఈ మహాసంక్షోభమునందు బ్రిటిషుప్రజాబాహుళ్యము మాత్రము అన్యథావర్తించినను, ఇంగ్లాండుదేశపు బ్రిటిషుప్రభుత్వము ప్రజాస్వామ్య వికాస ప్రతికూలపక్షముతో చేతులు కలుపుచున్నది. నేడు స్పెయినులో జరిగెడి యుద్ధమునందు ఈ రెండుకక్షలును స్పష్టముగా కన్పించుచున్నవి. సమర మతిభీకరముగా సాగుచున్నది. ఈ సమర పర్యవసానమునుబట్టి ఇకముందు ప్రపంచసంగ్రామమే రానున్నదో, ప్రపంచశాంతి సంస్థాపనమే జరుగనున్నదో నిర్ణయము కాగలదు. ఫాసిస్టులకే సర్వాధిపత్య మేర్పడునో, లేక ఫాసిజము, సామ్రాజ్యాహంకారము దగ్ధమగునో చూడవలసియున్నది. ఈ మహాసమరమువల్ల మన మొక మంచిపాఠము నేర్చుకొనవలసి యున్నాము. ప్రపంచములో పరసీమలతోబాటు ఆర్థికాభ్యుదయమును గాని, సాంఘికాభ్యుదయమును గాని పొందగోరినయెడలను, స్వదేశాంతర్గత విభేదస్పర్థలను సమన్వయింపగోరినయెడలను మన ప్రజాప్రతినిధులే స్వయంసామర్థ్యమున స్వయంకృషి చేసినంతమాత్రమున కోర్కె లీడేరజాలవు. కోర్కె లీడేరకుండుట దేశాభ్యుదయాభిలాషుల కృషిప్రయత్నలోపమువల్ల కాదు. ప్రజాప్రాతినిధ్యపద్ధతులనే అందరును అభిలషించుచున్నారు. కాని, సామాన్య జనాభీష్టములు స్థిరాధికారప్రాభవోపేతులకును ఆస్తిపరులైన సామంతులకును ముప్పు కల్పించు నని తోచినప్పుడు అట్టి ప్రజాభీష్టములకు వా రంగీకరింపరు, ఎదురుతిరిగి పోరాడెదరు. ఈ సామంతుల హక్కుభుక్తములకు భంగము రాకుండ వారికి సర్వాధిపత్యము నొసంగెడి ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వవిధానమునే వారు సదా కోరుచుందురు. వారికోరికల నీడేర్పజాలని ప్రజాస్వాతంత్ర్యపద్ధతి వారికి పనికిరాదు. అందువల్ల అట్టి ప్రజాస్వామ్యప్రభుత్వమును వారు నిర్మూలింప యత్నించెదరు. ఎట్టి కుతంత్రములనయిన పన్ని నిర్మూలింప యత్నించెదరు. విదేశాల సైనికబల సహాయమును కూడ తెచ్చుకొనెదరు. స్వజాతీయవికాస విముఖులగువారి నందరి నాశ్రయించెదరు. ఈ సామంతులు తాము దేశాభిమానులమనియు, జాతీయవాదుల మనియు చెప్పుకొనుచుందురు,

కాని, వీరు విదేశములనుండి కిరాయిపటాలములనైన తెప్పించి తమ సోదరదేశీయులమీదనే దండెత్తి తమవారినే తాము సంహరించి సాధించి బానిసలుగాజేయ జూచుచుందురు.

స్పెయినులో ప్రజాస్వామ్య వినాశనము

స్పెయినులో నేడు మనకందరికిని సంబంధించిన మహాయుద్ధము జరుగుచున్నది. మనము బయట నిలువబడి పరామర్శచేయు స్నేహితులవలె స్పెయినుదేశాంతఃకలహములను పరికించుట లేదు. ఆ మహాసమరములో మన యోగక్షేమములును, ఉత్తరగతులును అంతర్లీనమై యున్నవను హృదయావేదనతో గమనించుచున్నాము. స్పెయినుదేశములోని ప్రజల పౌరుష తేజములు మంటగలియుచుండగా చూచి మనము విచారహృదయములతో ఆ విషాదమును పరికించుచున్నాము. సర్వనాశనము కానున్న సమయములో స్పెయిను ప్రజాస్వాతంత్ర్య జ్యోతి దివ్యతేజముతో ప్రజ్వలించినది. ఇక తనకు జయము నిశ్చయమని లోకమునకు చాటినది. స్త్రీలు పురుషులు, బాలురు బాలికలు ప్రాణముల గోల్పోయిరి. స్పెయిను ప్రజాస్వామ్యము సజీవమై వర్ధిల్లవలెననియు, ప్రజా స్వాతంత్ర్యమును కాపాడవలెననియు ఆబాలగోపాలము సమరమున సమసిపోయిరి. స్వాతంత్ర్య దుర్గమును భేదించు శత్రుకర్గ మెప్పుడును లోకములో యుగ యుగములనుండియు ఘోరకార్యములను చేయుచునే యున్నది. ఆ విషాద నాటకమే యిప్పుడు స్పెయినులో జరుగుచున్నది. ప్రజల ఆత్మగౌరవ స్వాతంత్ర్యముల కెన్నిమార్లు లోకములో ముప్పు రాలేదు, ఎన్నిమారు లాముప్పు తప్పించుకొనలేదు? ఎన్నిమార్లు స్వాతంత్ర్య దుర్గము నాశనము చేయబడలేదు, ఎన్నిమార్లు పునర్నిర్మాణము కాలేదు?

స్పెయినులో ఇడుముల బడుచున్న మన మిత్రులకు మన మేదైన సార్థకమైన సహాయము చేయగల్గిన బాగుండును. మన మెంతటి హృదయావేదనను కనుబరచినను కేవలము నోటిమాటల సానుభూతికంటె మేలైన సహాయము ను చేయదగును. కష్టనష్టముల బాల్పడి పోరుచున్న స్పెయిను ప్రజలు సాయమునకై మొఱపెట్టుచున్నారు. మనలనుకూడ దేహియని యర్థించుచున్నారు. వారి మొఱల నిరాకరింపజాలము. కాని, అసహాయులమై అసమర్థులమై యున్న మనము, మనలను బంధించి పీల్చి పిప్పిజేయుచున్న సామ్రాజ్యాహంకార ప్రభావమునుండి తప్పించుకొనజాలక తన్నుకొనుచున్న మనము, వారి కేరీతి చేయూత నొసంగగలమో నాకే తెలియకున్నది.

కాబట్టి యిదివరలో నేను నొక్కి వక్కాణించియున్న విధముగా ప్రపంచములోని యితరదేశ పరివర్తనములకును మనకును గల అన్యోన్యాశ్రయసంబంధమును అంగాంగిభావమును గ్రహింపగోరెదను. ఒక్క ప్రాంతములో జరిగెడి వ్యవహార వర్తనమునుబట్టి తదితర ప్రాంతములలోకూడ పరస్పర పరివర్తనములు కలుగుచుండును. ప్రపంచ మంతయును ప్రత్యేక ప్రత్యేక భిన్నఖండములుగా భిన్నరూపములుగా వెలసియున్నను, ఈ భిన్నత్వమునందే ఏకత్వము కన్పించుచున్నది. ఈ విశ్వవ్యాప్త పరమార్థమునే గ్రహింపవలెనని నేను కోరుచున్నాను. దూర ప్రాచ్యదేశములలోను, ఐరోపాఖండము లోను ఒక్కటే విధమైన మహాసంక్షోభము జరుగుచున్నది. ఎక్కడ చూచిన నొక్కటే కల్లోలము. భారతదేశములో బ్రిటిష్ సామ్రాజ్యాధికార దాస్యమునుండి విముక్తినందుటకు భారతీయులు పోరాడుచున్నారు. పాలస్తీనాదేశములో అరబ్బులు, ఈ బ్రిటిష్ సామ్రాజ్యాహంకార ప్రభావమునుండి తప్పించుకొనవలెననియే తగవులాడుచున్నారు. ప్రపంచములో జరిగెడి మహాధర్మసంరంభమునందు ఈ రెండు కల్లోలములును అంతర్భాగములే. ప్రజాస్వాతంత్ర్యమునకును ఫాసిజం తత్వమునకును; జాతీయ స్వాతంత్ర్యమునకును సామ్రాజ్యాహంకారమునకును; సామ్యవాదమునకును, సాహుకార్ల ప్రాబల్యమునకును తత్వభేదము, పరస్పరసిద్ధాంతరాద్ధాంతము నిత్యము కలుగుచునే యున్నది. ఈ తత్వభేదమే వ్యవహారప్రపంచములో ప్రత్యక్షమైనప్పుడు ప్రజల వోట్లతోను ఇష్టానిష్టములతోను పనిలేదు. వాని స్థానే బాంబులు, బలమైన బందూకులు, వాడి మొనగల సన్నీలు తయారగును. ప్రపంచపరిస్థితులు తారుమారగుచున్నప్పుడు ఆర్థిక రాజకీయ రంగములలో మన కొక నూతన జ్ఞానోదయము కలుగవలెను. ఇట్టి నూత్న పరిజ్ఞానము త్వరలో కలుగనియెడల సంక్షోభము, సంఘర్షణ సంభవించుట తప్పదు. కాలక్రమేణ ప్రజల చిత్తప్రవృత్తి పూర్తిగా మారిపోవును. నూత్న ప్రజాతత్వము కార్యరూపేణ పరిణమించును. దినములు గడచినకొలది క్రొత్త కలతలు, కొట్లాటలు పుట్టుచుండను. అమలులో నున్న స్థితిగతుల స్తిమితము చెడిపోయినప్పుడు, క్రొత్త సంప్రదాయములవల్లనైనను స్తిమిత మేర్పడవలెను. అట్టి సమాశ్రయసూత్ర మొకటి ఏర్పడనియెడల అంతయును భ్రష్టమగును. పరస్పర ప్రతీకారములు జరుగును. మహావిలయమే వెలయును.

నవ్యసంకల్పములు - సంశయాత్ములు

ఇట్టి విలయమే నేడు ప్రపంచమును కబళింపజూచుచున్నది. యుద్ధము జరుగుట సిద్ధమని సూచించు బ్రహ్మాండ ప్రయత్నములు ప్రత్యక్షముగా జరుగుచున్నవి. ఫాసిజం తత్వము గల దేశాల ప్రభుత్వములు తప్ప తదితరు లందరును రాగల సమరమును గూర్చి వెరగందుచున్నారు. ఎట్లయిన నేమి, అన్నిదేశాలవారును వీరావేశముతో యుద్ధమున కాయత్తమగుచునే యున్నారు. ఇట్టి సన్నాహములను సాగించుచు, అటో ఇటో ఏదైన నొక కక్షలో జేరుచున్నారు. అటు యిటు గాక అర్థాంతరముగా నున్న వర్గములవారు ఊరుపేరు లేకుండపోవుచున్నారు. లేదా, ప్రేతభూతములవలె, సూక్ష్మరూపులై ఉపాధిలేక ఊగులాడుచు, అనిశ్చయులై, నిత్యసంశయాత్ములై, మాయలో బడితిమని తెలివిదెచ్చుకొని, ఆత్మావేదన పొందుచు,

ధారశూన్యులై అల్లాడుచుండ గలరు. మితవాదశాఖవారి గతి సర్వత్ర శ్లేష్టే యున్నది. భారతదేశములో మాత్రము మితవాదులమని చెప్పు నువారును, మితవాదతత్వము ననుసరించువారును తాము నమ్మినదే ధ్యేయమను అజ్ఞానాంధకారములోనుండి బయటకు రావలెను. వారి గతి ఎట్లున్నను, మన మిక —

"నవ్య సంకల్పములతోడ నడవవలయు;
ప్రాత యభిమాన సౌధనిర్మాణభూమి
మానవశరణ్యమను భ్రాంతి మాను డింక!
రెండునై పుణ్యజ్వాలలు మండుచుండ
ప్రేత భూతగణంబెవో సెలయనేర్చు."

ఈ నవ్య సంకల్పము లెవ్వి?:— యుద్ధ సంక్షోభములకు ప్రపంచమునంతను గంగవెఱ్ఱి యెత్తినట్లుగా పురిగొల్పి వేలకొలది జనులను హూల్చుచుండెడి అహంకారోన్మాదమును రూపుమాపవలెను. దుర్భర దారిద్ర్యమును నిర్వ్యాపారత్వమును తొలగించి ప్రజలకు శక్తిసామర్థ్యముల నొసంగి, మానవసౌఖ్యాభ్యుదయములకు వారి శక్తి సామర్థ్యములను సద్వినియోగ మొనర్పవలెను. జననాశనార్థమై జరుగు చున్న కృషికి స్వస్తి చెప్పి లోక కల్యాణమునకై సర్వము నిర్మించ వలెను. గడచిన ఎనిమిది మాసములలోను నే నీవిశాల భారతదేశ మంతట పర్యటన మొనర్చితిని. సామాన్యజనుల హృదయ మెట్లు పరితపించుచున్నదో గ్రహించితిని. వారు దుర్భర దురవస్థల దురపిల్లుచు దిక్కేది యని కండ్లుపైకెత్తి చూచుచున్నారు. ఇదియే మనదేశ దురవస్థ - ఇదియే మనలను బాధించుచున్న మహాసమస్య. తదితరవిషయము లన్నియును దీనికనుబంధములైన చిల్లరవిషయములే. ఈ మహాసమస్యను పరిష్కరింప గల్గుటకు సామ్రాజ్యాధిపతుల యధికార ప్రభావమును నిర్మూలించవలెను. వారీదేశపుప్రజలను, ఐశ్వర్యమును పీల్చి పిప్పిజేయకుండ కట్టుదిట్టము చేయవలెను. అయితే, మనలను పీడించుచున్న యీ సామ్రాజ్యాధికారతత్వ మెటు వంటిది? ఒకదేశమువా రింకొకదేశమును బలాత్కరించి వశపరచు కొనుటవంటిది కాదు. ఈ సామ్రాజ్యాధికారము ఈ దేశమునందే నాటుకొని వేరుపారియున్నది. ఈ నవయుగ సామ్రాజ్యాధికారము ధనాఢ్యప్రాబల్యోపేతమై యున్నది. శ్రీమంతులు సామంతులు లేని సామ్రాజ్యాహంకారము లేనేలేదు. ధనస్వాముల తృష్ణయే సామ్రాజ్యతృష్ణ.

కనుక, సామ్రాజ్యాధికారతత్వమును, సామ్యవాదమును తదంత రార్థములతో సహా మనము సరిగా గ్రహింపనియెడల మనదేశ సమస్యలు మనకు బోధపడజాలవు. దేశమును పీడించు ఈ వ్యాధి జీర్ణించియున్నది. అందువల్ల దీనికి దారుణమైన తీవ్ర చికిత్స జరుగ వలెను. సాంఘిక సమత్వమనెడి సమైశ్వర్య వాదమే (సామ్యవాదమే) జాడ్యాపహారామృతము. సాంఘిక సమత్వమునకై యీ దేశములో మన మింకను పోరాటము సాగించలేదు. సామ్యవాదసూత్రముల ననుసరించి మనలో వివాదములు ప్రారంభమగుట కింకను కొంత కృషిజరుగవలెను. అట్లయ్యును, అప్పుడప్పుడు ఏవైన కొన్ని సమస్య లను పరిష్కరించుటలో సామ్యవాద సూత్రముల ననుసరించియే ధర్మనిర్ణయము చేయగల్గుచున్నాము. స్వరాజ్యముయొక్క లక్ష్య లక్షణములను పరమార్థమును కూడ ఈ సామ్యవాద సూత్రముల ననుసరించియే గ్రహింపగల్గుచున్నాము.

కాంగ్రెసుతత్వము: ప్రపంచశాంతిమహాసభలో ప్రసక్తి

కాంగ్రెసుమహాసభ ప్రజాపరిపాలనమునే ప్రస్తుతము పరమా వధిగా స్వీకరించియున్నది ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వవిధానము కొరకే కాంగ్రెసుసభ ఆందోళనచేయుచున్నది. సాంఘిక సమత్వమునకై ఇంకను పోరాడుటలేదు. కాంగ్రెసుసభ సామ్రాజ్యాధికారమును ధిక్కరించుచు దానికి ప్రతిపక్షిగా నున్నది మనదేశీయుల ఆర్థిక సౌభాగ్యమునకును, రాజకీయ స్వాతంత్ర్యముకొరకును కాంగ్రెసుసభ కష్టించుచున్నది. కనుక, ఈ సంకల్పాశయముల సంసిద్ధికై మనము చేయుకృషి తప్పక సామ్యవాదమునకే దారి తీయును. కారణార్థము లన్నియును అటువైపునకే హేతుప్రమాణములతో సూచించుచున్నవి. భారతదేశారిష్టముల కది యొక్కటే పరమహంసక్రియగా కన్పించు చున్నది. కాని, ప్రస్తుతము మన మందరమును రాజకీయ స్వాతం త్ర్యముకొరకే ముఖ్యముగా తపించుచున్నాము. ప్రజాప్రాతినిధ్యము గల స్వపరిపాలనకొరకై ఆవేశన చెందుచున్నాము. ఇట్టి సంకల్ప ములు మనకు కలిగినవి గనుక, అఖిలప్రపంచవ్యాప్తమైన అభ్యుదయ ధర్మసూత్రములనే కాంగ్రెసుసభ కూడ చేపట్టవలెను. ప్రపంచశాంతి ప్రతిష్ఠాపనకే చేయూత నొసంగవలెను. ఇటీవల ఐరోపాఖండమందు బ్రుస్సెల్సు నగరములో గత సెప్టెంబరుమాసమందు అఖిలప్రపంచ శాంతి మహాసభ యొకటి జరుపబడెను. ప్రజాబాహుళ్య ప్రతినిధి వర్గము లనేకము చట సమావేశమయ్యెను. శాంతిసంస్థాపనకు పట్టు దలతో పూనుకొనిరి. ఈ పూనికవల్ల యుద్ధము రాకుండ తప్పిపోవునో లేదో మనము చెప్పజాలము. కాని, శాంతిప్రియుల కందరికిని ఇది శ్లాఘనీయమైన ప్రయత్నము. కనుక, ఈ సత్సంకల్ప మీడేరవలయు ననియే కోరదగును. మన కాంగ్రెసుసభ తరపున శ్రీ వి. కె. కృష్ణ మీననుగారు ఈ బ్రస్సెల్సు సభలో హాజరైరి. వారు పంపిన నివేదిక మీ యెదుట సమర్పింపబడును. సుస్థిరశాంతిప్రతిష్ఠాపనకయి నెల కొల్పబడిన యీ సంస్థలో మన కాంగ్రెసు కూడ ప్రసక్తివహించి ఆ మహాప్రయత్నమునకు శక్తివంచన లేకుండ తోడ్పడగల దనియే నా నమ్మకము. ఈ రీతిగా మనము తోడ్పడుటకు ముందు మన సందర్భావకాశములను మనము పూర్తిగా గ్రహించవలెను. సామ్రా జ్యాహంకారముతో ప్రసక్తి లేకుండ మనముగాని, యితర ప్రపంచము గాని శాంతిసంస్థాపన విషయమై యోచించుట సంభవము. యుద్ధ

కారణ బీజములను పూర్తిగా తొలగించుటకై, సామ్రాజ్యతృష్ణను పోగొట్టవలెను. ఇదివరలో వ్రాసికొనబడిన సంధిపత్రములు పవిత్ర ప్రమాణపత్రములే యగుగాక! కాని ఆ పత్రములు వ్రాసికొనబడినప్పుడు భారతీయుల కెట్టి ప్రసక్తి ప్రమేయమును లేదు. కనుక, ప్రమాణ పత్రములను ఉత్తరోత్తర మనము ఆమోదించిననే తప్ప, ప్రస్తుతము వానికి బద్ధులమై వానిని శిరసావహింపవలసిన యగత్యము మనకులేదు. యుద్ధప్రయత్నములను మనము ధిక్కరింపని యెడల శాంతి ప్రతిష్ఠాపనకై ప్రయత్నింపజాలము. సామ్రాజ్యాధిపతులు సాగించెడి యుద్ధములలో మనము పాల్గొనకూడదని కాంగ్రెసు సభ స్పష్టముగా తీర్మానించియున్నది. కనుక అట్టి యుద్ధములలో భారతదేశమునుండి అంగబలమును గాని, అర్థబలమునుగాని సామ్రాజ్యాధీశులు సంగ్రహించిన సహింపజాలము. అట్టి ప్రయత్నముల కడ్డుతగిలి ప్రతిఘటింపవలయును.

జాతిసమితి కపటనాటకము

జాతిసమితియొక్క ప్రతిష్ఠాగౌరవమ్ములు వమ్మయినవి. జాతిసమితి శాంతిసంరక్షణార్థమైన ప్రతిష్ఠాపనయని నిజముగా నెవడును నమ్ముటలేదు. జాతిసమితినిగూర్చి భారతీయుల కెవరికిని ఆశలు, ఉత్సాహములు లేవు. జాతిసమితిలోని భారతదేశప్రతినిధి నామమాత్రావశిష్టుడు. ఆ ప్రాతినిధ్యము కపటనాటకము. ఆ ప్రతినిధిని బ్రిటిష్ ప్రభుత్వమువారే నిర్ణయించి పంపుచున్నారు. మన మొక నిజమైన ప్రజాప్రాతినిధ్యము గల జాతిసమితిని ప్రతిష్ఠించవలెను. అది "నానాప్రజాసమితి" గా సార్థకమై యుండవలెను. ప్రస్తుతము అమలులో నున్న జాతిసమితి నిర్వీర్యమై నిరుపయోగముగా నున్నప్పటికిని శాంతిసంరక్షణార్థమై అది వినియోగపడునెడల దానిని కూడ మనము హర్షించెదము.

రానున్న ఎన్నికలు

పైజెప్పిన అంతర్జాతీయవ్యవహారధోరణిని గ్రహించి, గమనించి, తదనుగుణముగా జాతీయసమస్యలను పరిశీలించెదము గాక! 1935 సం॥ ఇండియా గవర్నమెంటు ఆక్టు ననుసరించి మన కిప్పు డేర్పడిన నూత్నరాజ్యాంగవిధానము కంటకమై కండ్లయెదుట కన్పించుచున్నది. మనలను తేరిపారజూచుచున్నది. మనము దీనిని నిరాకరించి తృణీకరించినను, ఈ కట్టుత్రాడొకటి మన కంటగట్టబడినది. ఈ నూత్నవిధానబంధనము నూతిగాగొని మనము రానున్న ఎన్నికలలో గెల్పొందజూచుచున్నాము.

ఈ ఎన్నికలలోనికి మనము ప్రవేశించుటకు కారణమేమో, ఈ నూత్నవిధానము నేరీతిగా చేబట్టదలంచితిమో అఖిలభారత కాంగ్రెసుకమిటీవారిచే ప్రకటింపబడిన ఎన్నికల ప్రతిజ్ఞాపత్రమునందు పూర్తిగా వివరింపబడెను. ఈ ప్రతిజ్ఞాపత్రమును మీరు ఆమోదింపవలయు నని కోరుచున్నాను. బ్రిటిష్ సామ్రాజ్యాధికారముయొక్క పరిపాలనాచక్రమునకు తోడ్పడుటకై మన మీ శాసనసభలో ప్రవేశించుట లేదు. ఈ క్రొత్తరాజ్యాంగచట్టమును ధిక్కరించుటకును, దానిని తుదముట్టించుటకును, భారతీయులను పీల్చి పిప్పిచేసి బంధించునట్టి యీ బ్రిటిష్ సామ్రాజ్యాధికారమును సకల విధముల ధిక్కరించి ఎదిరించుటకొరకే యీ శాసనసభలలో ప్రవేశించుచున్నాము. ఇదియే కాంగ్రెసుయొక్క ముఖ్యసంకల్పము. ఈ విషయమును కాంగ్రెసువాదు లెవ్వరును మరువరాదు. కాంగ్రెసు అభ్యర్థియైనవా డెవ్వడును మరువరాదు. ఈ సంకల్పధోరణికి అనుగుణముగానే మన వ్యవహారచర్య లన్నియు నుండవలెను. ఈ శాసనమునకు బద్ధులమై ప్రవర్తింపదలంచిగాని, రిక్తవ్యర్థ నూత్నసంస్కరణాభిమానముతోగాని మనము శాసన సభలలో ప్రవేశించుట లేదు.

ఈ ఎన్నికలలో ఏవిధముగానైన కాంగ్రెసు పక్షమున అధిక సంఖ్యాకులు లభింపగల్గుటకై ఇతర పక్షములవారితో కొంత సౌమ్యపద్ధతి నవలంబించుట యుక్తమని కొందరు తలంచుచున్నారు. ఇది చాల ప్రమాదకరమైన ధోరణి. అట్టిది జరుగకుండ నిరోధింపవలెను. కాంగ్రెసు ధ్వజమును మారుమూల కుగ్రామములలో కూడ ప్రతిష్ఠించుటకును, కాంగ్రెసు సందేశమును లక్షోపలక్షలైన వోటర్లకందర కుపదేశించుటకును, వోటర్లుకానివారికిగూడ బోధించుటకును, జనసామాన్య ప్రబోధ సంచలనమునే మరింత విజృంభింప జేయుటకును ఈ తరుణమును వినియోగించి ఎన్నికల ప్రచారమును సాగింపవలెను. ప్రజాబాహుళ్యము మనయండ నుండనియెడల, శాసనసభలలో మన కెంత యంగబలమున్నను ప్రయోజనము లేదు. శాసనసభలో మన బలము హెచ్చుటకై ప్రజాభ్యుదయవిముఖులైన భిన్నకక్షులవారితోగాని, ప్రముఖులతోగాని మన మెట్టి నేస్తములు కట్టినను, కాంగ్రెసు సంకల్పమును నాశనముచేసినవార మగుదుము.

జాతీయ సమావేశమును జరిపి నూత్నరాజ్యాంగమును నిర్ణయింపవలెను

క్రొత్త రాజ్యాంగచట్టమును ధిక్కరించుటకై కృషిచేయుచు, నవ్యమైన రాజ్యాంగవిధానము నొకటి ప్రజాభీష్టానుసారము నిర్ణయించుటకై యీ దేశములో యుక్తవయస్సు వచ్చిన ప్రతివాడు వోటునిచ్చి ఎన్నుకొనిన ప్రతినిధులతో కూడిన అఖిలభారతజాతీయ ప్రతినిధిసమావేశమును జరుపవలెనని మనము పట్టుబట్టి గట్టి యాందోళన చేయవలెను. అదియే నేడు కాంగ్రెసుసభ యవలంబించుచున్న వ్యవహారధోరణికి పట్టుగొమ్మ. మన ఎన్నికల యుద్యమము తత్సంకల్ప ప్రయోజనార్థమైయున్నది. ఆ రీతిగా జరుపబడు జాతీయసమావేశము బ్రిటిష్ సామ్రాజ్యాధికారముతో రాజీపడుటకొరకు కాదు. బ్రిటిష్ గవర్నమెంటువారి ప్రేరణమున జరిగెడి సమావేశమును కాదు. ఈ జాతీయ సమావేశము నిజమైన జాతీయసమావేశము కావలెనన్న ప్రజా

సంకల్పము, ప్రజాభీష్టము తదనుకూలముగా నుండవలెను. ఈ జాతీయ సమావేశము స్వతంత్ర భారత దేశముయొక్క స్వపరిపాలనా విధానమును తయారుచేయగల వ్యవహారాధికారమును ప్రజామోదపురస్సరముగా పొందవలెను. కనుక, ఈ ఎన్నికల ప్రచారమువల్లను, అనంతరము తదితర కృషిప్రయత్నములవల్లను, జనబాహుళ్యముయొక్క యండ మనకుండునట్లుగా కట్టుదిట్టము చేయవలెను.

ఈ జాతీయసమావేశమును జరుపవలసినదిగా మనము నొక్కి యడుగుటకును, క్రొత్తరాజ్యాంగచట్టములో ఢిల్లీ ప్రభుత్వమునకు సంబంధించిన ఫెడరేషనుపద్ధతి అమలులోనికి రాకుండ సాధ్యమైన సకల సాధనోపాయముల నవలంబించుటకును ఈ ఎన్నికలైనతోడనే వివిధరాష్ట్రీయ శాసనసభ్యులగు కాంగ్రెసువారు లందరును ఒకమారు సమావేశము కావలెనని కాంగ్రెసుకార్యనిర్వాహకవర్గమువారు సలహా యిచ్చుచున్నారు. ఈ సమావేశమునకు పై జెప్పిన శాసనసభ్యులేగాక కాంగ్రెసు కార్యవర్గమువారు తదితరులనుకూడ కొందరిని ఆహ్వానింపగలరు. ఇట్టి సమావేశములో అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యులు కూడ ఉండి శాసనసభలలోను, వెలుపలను మన పోరాటము నేరీతిగా ఏకముఖమొనర్చి నడిపించవలెనో సలహాల నొసంగదగును. ఈ రీతిగా సమాలోచన చేయుటవల్ల వివిధ రాష్ట్రములలోని కాంగ్రెసుపక్ష శాసనసభ్యులు స్వరాష్ట్రవ్యవహారసమస్యానిమగ్నులై ఆ యా ప్రాంతీయ భిన్నకక్షుల దగుల్కొని కాలక్షేపము చేయకుందురు. ఇట్టి సమావేశమువల్ల వారికి సవ్యమైన పర్యాలోకన మేర్పడును. అఖిల భారతదళముగా వారు సుశిక్షితులు కాగలరు. ఈసమావేశము జనబాహుళ్యమునకు సంబంధించిన యుద్యమములను సాగించుట కెక్కువగా నక్కరకువచ్చును. ఈ సమావేశపద్ధతి బహుఫలప్రదమైనది. కనుక కాంగ్రెసుసభవా రిందు కంగీకరించెదరని నా నమ్మకము.

ఫెడరేషను అత్యంతదుస్సహము

జాతీయసమావేశమును జరిపించి నూత్నరాజ్యాంగమును ప్రజాభీష్టానుసారముగా నిర్ణయింపవలెనని కోరుట ముఖ్యవిషయము. దాని తర్వాత ఫెడరేషను అమలులోనికి రాకుండ నిరోధించుటకూడ పెద్ద విషయమైయున్నది. ఈ నూత్నరాజ్యాంగ చట్టము సమూలముగా గర్హ్యమై యున్నది. అందులో ముఖ్యముగా ఈ ఫెడరేషను ప్రభుత్వభాగమే అత్యంత దుస్సహము. కనుక దీనిని ఛేదించుటకై మన సర్వశక్తులను వినియోగించి యీ రాజ్యాంగచట్టమును పూర్తిగా తుదముట్టించవలెను. బ్రిటిషు సామ్రాజ్యాధికారమునకు లోబడి యుండుటయేగాక స్వదేశసంస్థానాధీశులకు గూడ మనము దోసిలొగ్గి ప్రవర్తింపవలెననుట దుస్సహము. ఏది ఎట్లుమూడినను అదిమాత్రము దుస్సహము. భారతదేశములోని బ్రిటిషుపరిపాలన యవసానదశలోనికి వచ్చుచున్న దనుచున్నారు. ఇట్టితరుణములో ఈ దేశములోని ప్రజాభ్యుదయ ప్రతికూలపక్షములవారికనే బ్రిటిషు సమ్రాట్టులు తమకు చేయూతగా చేరదీసికొని, తమకు హస్తగతమైన యధికారమును కొంత సంస్థానముల నేలు సామంతులకు ఒప్పజెప్పుట విమర్శింపదగిన విచిత్రవిషయమై యున్నది.

ఈ ఫెడరేషను విధాన నిర్ణయము ముఖ్యముగా యోచింపదగినదై యున్నది. భారతదేశమునకు స్వరాజ్యము లభించినప్పటికిని ఈ స్వరాజ్యవిధానము భిన్నరాష్ట్రీయప్రభుత్వముల సమాఖ్యగానే యుండవలెను. ఎట్లయినను దేశమున కంతకును వర్తించెడి ఏకైక కేంద్ర ప్రభుత్వపీఠ ముండవలెను. కాని, ఇప్పు మన కంటగట్టబడుచున్న సమాఖ్య శృంఖలాబద్ధమైనది. దేశములోని జాతీయోద్యమవిముఖులై సాంఘిక వ్యవహారములందును రాజకీయములందును దేశమును వెనుక కీడ్చెడి తత్త్వముగలవారికే ఫెడరేషనులో అధికార ప్రాబల్య మొసగబడుచున్నది. సక్రమమైన బ్రిటిష్ పరిపాలన ఏర్పడని ప్రారంభదశయందు పందొమ్మిదవ శతాబ్దములో ప్రస్తుతపు ఈ స్వదేశసంస్థానములన్నింటికిని నామరూపము లేర్పడెను ఆనిరంకుశ స్వదేశరాజులతో కొన్ని యొడంబడికలు వ్రాసికొనబడెను. అవి అనుల్లంఘనీయములైన పవిత్ర ప్రమాణపత్రము లనియు, చేతితో ముట్టిన మైలపడు ననియు చెప్పుచున్నారు. ఆ సంధిపత్రములన్నియు అప్పుడు వ్రాసికొనబడినవే.

సంస్థానాధిపతుల నిరంకుశాధికారము

అప్పట్లో యూరోపుఖండ మెట్లుండెనో, భారతదేశ మెట్లుండెనో పరిపోల్చిచూచుట చాలమంచిది. అప్పుడు యూరోపునందు చిన్నచిన్న రాజ్యములు, సామంత రాజ్యములు అనేకము వెలసియుండెను. ఆ రాజులు నిరంకుశులైయుండిరి. రాజులకు పలువిధములైన ప్రత్యేకాధికారము లుండెడివి. పృథ్వీపతులు విష్ణ్వంశులైయుండిరి. గతించిన నూరు సంవత్సరములలోను యూరోపుఖండములో విపరీతమైన మార్పులు కలిగెను. వెనుకటి రాజ్యస్వరూపములు గుర్తించుటకైనను వీలులేకుండ తారుమారైనవి. అనేక ప్రజావిప్లవములు, పరివర్తనములు జరిగినవి. రాచరికములు మటుమాయమైనవి. కొలదిదేశాల రాజులు మాత్రము మిగిలియున్నారు. బానిసవ్యాపారము పూర్తిగా తొలగిపోయినది. ఆధునిక యంత్రాగార పరిశ్రమలు పెంపొంది వ్యాప్తిజెందినవి. అధిక సంఖ్యాకులైన ప్రజలకు వోటింగు హక్కులు విస్తరించి, ప్రజాస్వామ్య ప్రతిష్ఠాపనలు వెలసినవి. కాని, కొన్ని దేశములలో ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వములకు సర్వాధికార నియంతలగు డిక్టేటర్లు ఫాసిజం తత్త్వావలంబులై వెలసిరి. అన్నిటికన్న వెనుకబడియున్న రష్యా రాజ్యము ఒక్కపెట్టున సాంఘిక సమత్వ సముపేతమైన సోవియటు ప్రభుత్వమును ప్రతిష్ఠించినది. సర్వతోముఖమైన దేశాభ్యుదయ దాయకమగు ఆర్థిక సంప్రదాయములను ప్రవర్తింపజేసినది. ప్రపంచము మారిపోవుచునే యున్నది. మరొక నూత్న సంస్కారమునకు సంసిద్ధమగుచునే యున్నది. కాని,



శిశువులకు

సాధారణముగ

వచ్చు—

బల్ల, గడ్డ

(Liver and Spleen)

వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

(రిజిష్టర్డు)

అత్యద్భుత నివారిణి

మైలాపూరు, మదరాసు.



౩. దక్షిణద్వారమునకు ఇంచుక పడమటనున్న శిల్పఖండము। (బ్రహ్మ ప్రతిమ)



౨. హొయిసలేశ్వరాలయపు తూర్పుద్వారమునకు దక్షిణపుప్రక్కనున్న ద్వారపాలక విగ్రహము



౧. హొయిసలేశ్వరుని గర్భగృహమునకు పడమటి గోడమీద (వెలుపల)నున్న సుందర శిల్పఖండము

౧౦. శాంతలేశ్వరుని గర్భగృహమునకు వెనుకగోడ మీద (వెలుపల) నున్న తాండవమూర్తి



౧౧. పైశిల్పమునకు చేరువనేకల సుందర శిల్పరచన. ఎడమవైపున దిగంబర సుందర స్త్రీవిగ్రహము నర్తకి నాగములనుదాల్చి నర్తనము చేయుచున్నది. అవయవ నిర్మాణసౌష్ఠవముతీర్చిదిద్దిన ట్లున్నది. కుడివైపున చామరగ్రాహిణి.

రు 1000/-లు బహుమానము

కాపటెనా! అంగళ్లైన సేక్రింది కొంటుకము మా యొక్క కేసుగాగైన తృప్తికరముగ కని చెయ్యనట్లు నిరూపింపుడు.

అత్యాశ్చర్య కుష్ఠరోగనివారిణి

MESSRS LAKSHMI & CO

అష్టానికకుష్టులకు అమోఘమైనది 25 సంవత్సరములుగ అనేకరోగులు స్వస్థత గాంచిరి. ఈ మందువల్ల నిరాశ చెందినవా రొక్కరుగూడ లేరు. కోరిన వివరములు పంపబడును.

దివ్యసుందరి లేహ్యాం:—ముదుసలుల యౌవనులగ నొనర్చును. యౌవనుల సంతానపుష్టిగల చేయును. సంభోగశక్తిని హెచ్చించును. నీరైపోయిన వీర్యమును గట్టి పర్చును. కృశించిన దేహమునకు దారుఢ్యమును కలిగించును. 40 దినములకు పోస్టేజి ప్యాకింగు సహా రు. 5-7-0.

సెగరోగచ్ఛేదిని:—సమస్తవిధ సెగజాడ్యముల సంహరించును. ఏవిధ జాడ్యమైనను సరే, యెంతకాలమునుండి జీర్ణించియున్నను సరియే గ్యారంటీ గుణము.

40 దినములకు సరిపడు ఔషధము వెల రు. 5-0-0.

ఇతర ఔషధములకు పెద్ద కేటలాగునకు వ్రాయుడు:

లక్ష్మీ అండ్ కంపెనీ (రిజిష్టర్డు)

వాల్తేరు. ఆర్. యస్. పోస్టు.

బ్రాంచి:—286, చైనాబజారురోడ్డు, మదరాసు.

బోదకాలు చికిత్స

ఎంతకాలమునుండి జీర్ణించియున్నను 3 మాసములలో పూర్తిగా నివారణ కాగలదు. గుణములేని యెడల బుజువు చేయువారికి సొమ్ము వాపసు చేయబడును. ఒక్కసారి ఉపయోగించిన మీకే తెలియగలదు. పథ్యములేదు. వివరములకు ఈక్రింది యడ్రసుకు వ్రాయుడు.

40 దినములకు సరిపడు ఔషధము వెల రు. 30/-

రెడ్డి కుటీరం,

చర్మరోగచికిత్సానిపుణులు,

వాల్తేరు, R. S. పోస్టు.

పెన్సిళ్లు

కేవల మనని ...డగండి.

మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరి

మద్రాసు.

వ్యాధిని పోగొట్టుకొనుము

మనుజుల మూత్రద్వారమున గానోకోకై అను పురుగువలనమూత్రనాళమునందు కలిగెడి, సెగనీరుకారుట మూత్రముపోవుచున్నపుడు మంట, నరకపు పోటు, మూత్రము బొట్టుబొట్టునపడుట, మూత్రనాళము వాపు, నొప్పి, ఎరుపురంగు, పసుపు లేక ఆకుపచ్చ లేక రక్తముగల స్రావము, మూత్రము మలినముగ నుండుట, మూత్రము యొక్క ధారాళము తగ్గుట, మూత్రముపోవుచున్నపుడు శుక్లము తీగెవలెపడుట ఈ లక్షణము లున్న సెగ యని తెలుసుకొని వెంటనే 'గనోక్యూల్' చే పోగొట్టుకొనుడు. 'గనోక్యూల్' సేవించిన వెంటనే బాధ తగ్గి క్రమముగ ఎండి ఎక్కువ సుఖము నిచ్చును. చిరకాలము నుంచి యున్న సెగరోగములకు కూడ ధాతువులయందు ఈ మందు ప్రవేశించి అక్కడయున్న దోషములను పోగొట్టి వ్యాధిని కుదుర్చును. ఇతర ఔషధములకు లొంగని కేసులలో సహితము 'గనోక్యూల్' కుదుర్చును. గనేరియాకు కారణమైన క్రిములను సంహరించునట్టిదిగ సెగనివారణౌషధ ముండవలెనని అనేక సంవత్సరములు పరిశ్రమ చేసితిమి 'గనోక్యూల్' పురుషుల మూత్రద్వారమున పుట్టువ్యాధులందును మూత్రపిండముల నంటియుండు మూత్రమును వృద్ధిపరచి నొప్పిని పోగొట్టి వ్యాధిని గుణపరచును. ఇటువంటి దుష్టవ్యాధియందు 'గనోక్యూల్' మిక్కిలి బాధానివారకమై నరములకు చురుకుదనమును కలిగించి మూత్రాశయమునకు బలము రోగికి బాధానివారణయు సంతోషమును కలిగించును. సీసా 1-కి రూ|| 2—0—0.

ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.

శ్రీయుత జి. కే. మంగరాజుగారిచే పూనా సరస్వతీ సినీటోనులో

తయారుచేయబడిన బ్రహ్మాండమగు తెలుగుటాకీ

దశావతారములు


వ్యయమా?
రూ. ౨,౬౦,౦౦౦

ప్రయాసా?
2 వత్సరములు




గానము
వి. జే. గోపాలసింగ

డైరెక్షన్
యం. వి. రమణమూర్తి






అభినేతలా?
2000 నటీనటులు
ఉజ్వలతారలు

సెట్టింగులా?
కనీవిని ఎరుగని
బ్రహ్మాండమైన

నటీనటులు:— పారుపల్లి సత్యనారాయణ, జి. యస్. స్వామి, మంథా సుబ్బారావు, కొండేరుపస్తాదు రాజసోదరులు, తీగల వెంకటేశ్వర్లు, నగరాజకుమారి, రాజకుమారి, లక్ష్మీకాంతం ఇంకను వేలకొలది అభినేతలు.

బుక్కింగులకొరకు:— **క్వాలిటీ పిక్చర్సు, బెజవాడ.**

మన స్వదేశసంస్థానములు మాత్ర మట్లుకాదు. నిరంతర నూత్న వికాస సంచలితమైన యీ విశ్వమందు మన స్వదేశ సంస్థానములు మాత్రము 'స్థిరోభవ' యని స్తబ్ధముగా నున్నవి. కడచిన పదొమ్మిదవ శతాబ్దము నాటి వ్యవహారదృష్టితోనే నేటికిని వ్యవహరించుచున్నవి. తాతలనాటి ప్రాతసంధిపత్రములే వీరికి స్థిరప్రమాణములుగా నున్నవి. ఆ సంధిపత్రములు సంస్థాన ప్రజలుగాని, సంస్థాన ప్రజాప్రతినిధులు గాని వ్రాసియిచ్చినవి కావు. వారి నిరంకుశప్రభువులు యథేష్టముగా వ్రాసియిచ్చిన యొడంబడికలై యున్నవి.

ఇట్టి వ్యవహార పరిస్థితులను ఏ దేశవాసులును, సహింపజాలరు. నూరు సంవత్సరముల క్రిందట వ్రాసికొనబడిన ఆ పురాతన పత్రములను శాశ్వత శిలాక్షరములుగా నెవరును సర్వదా శిరసావహింప నొల్లరు. సంస్థానాధీశులు కూడ భారతజాతి కోరుచున్నట్టి స్వతంత్ర పరిపాలనావిధానమున కనుగుణముగా ననువర్తింపవలెను. మిగిలిన భారత దేశ మంతటను ఎట్టి పౌరస్వాతంత్ర్యములును, ప్రజాస్వామ్యములును వర్తించునో, అట్టి పౌరస్వత్వములను, ప్రజా స్వామ్యములను సంస్థాన ప్రజలకుకూడ విధిగా వర్తింపజేయవలయు నని కాంగ్రెసుమహాసభ నిర్వచించియున్నది.

చాలకాలమువరకు సంస్థానాధీశులకును, బ్రిటిష్ సమ్రాట్టులకును గల యొడంబడికలగూర్చిన ప్రస్తావన జరిగియుండలేదు. ఈ బ్రిటిష్ సామ్రాజ్యవ్యవహార చక్రములో తమకు గల హద్దుమేర లెట్టివో స్వదేశరాజులకు తెలియును. బ్రిటిష్ ప్రభుత్వము వీరిపై చలాయించెడి అధికార ప్రాబల్యము ఎప్పటికప్పుడు విశదమగుచునే యుండెను. ఇటీవల భారత దేశములో విజృంభించిన జాతీయోద్యమ వికాసము వల్ల ఈ సంస్థానాధీశుల కొక క్రొత్త పెత్తనము కృత్రిమ కల్పనగా ఏర్పడవలసివచ్చినది. ఎందువల్ల ననగా, దేశములోని జాతీయోద్యమమును అణచివేయుటకై యీ సంస్థానాధిపతుల సహాయమును బ్రిటిష్ ప్రభుత్వమువారు తరచు పొందవలసినవారైరి. బ్రిటిష్‌వారికి గల్గిన కార్యావసరమును, క్రొత్తధోరణిని స్వదేశరాజులును, వారిమంత్రులును కుశాగ్రబుద్ధితో గ్రహించి, తమ లాభము నీ తరుణములో చూచుకొనిరి. బ్రిటిష్ ప్రభుత్వమునకును, భారతదేశ ప్రజలకును వారు తరచు తగులాటములు కల్పించి యిరుదెసలనుండియు తమ కనుకూలించు అధికార సౌకర్యములనే సంపాదించుకొనిరి. ఈ విధముగా చాలవరకు వారియాట నిరాఘాటముగా సాగెను. క్రొత్త ఫెడరేషను విధానములో వారికి అపరిమితమైన అధికార ప్రాబల్యము లభించినది. వారు యథాతథముగా స్వస్థానములలో నిరంకుశప్రభువులై యుండగలరు. మిగిలిన భారతదేశమంతయును వారి యాటపట్టుజాలను, మీదుమిక్కిలి భారతదేశమంతకును సంబంధించిన వ్యవహారములలో కూడ వారికి గొప్పపలుకుబడి ఏర్పడుచున్నది. తాము సర్వస్వతంత్రుల మనియు, ఫెడరేషనులో చేరుటకు ముందు తమయిష్టానుసారము మరతు నియమములను నిర్ణయించెదమనియు చెప్పుచున్నారు. బ్రిటిష్ రాజప్రతినిధియైన వైస్రాయికి కూడ ఈ సామంతరాజులపై అధికారముండరాదని కొందరు వాదించుచున్నారు. దీని అర్థమేమనగా, అఖిల ప్రపంచములో అప్రతిహత నిరంకుశాధికారమును నిరాఘాటముగా తాము చలాయింప సమర్థులైయుండవలె నని వీరి కోరిక. ఏ రాజ్యశాసనమైనను వీరిని నిరోధింపకూడదని యర్థము. కొన్ని పెద్దసంస్థానములలో సర్వసమర్థమైన సైనికబలమును సమృద్ధిగా వృద్ధి చేయవలెనను రహస్యోద్యమము కూడ కలదు.

కనుక, నూత్నరాజ్యాంగచట్టములోని ఫెడరేషను విధానమును మనము ధిక్కరించుట కేవలము ధర్మసూత్రములకు మాత్రమే సంబంధించిన వివాదము కాదు. ఈ ఫెడరేషను మన జాతీయస్వాతంత్ర్య సమరమునకును, మన భవిష్యదభ్యుదయక్షేమములకును ప్రబలప్రతిబంధకమైన పెద్దవిషయమై యున్నది; ఈ నూత్నరాజ్యాంగ చట్టమును ధిక్కరించుటలో మన కిది ప్రధానాంశమై యుండవలెను. ఈ ఫెడరేషను విధానమును మనము ధ్వంసము చేయవలెను.

ఈనూత్నరాజ్యాంగచట్టమును అంతరింపజేసి తెల్లనికాగితముల మీద తిరిగి క్రొత్తచట్టము నొకటి తయారుచేయించవలెననియే మనము సంకల్పించియున్నాము. శాసనసభా కార్యక్రమము తప్ప మరొకటి గ్రహింపనేర్వనివారు చెప్పెడి దేమనగా, ఈ నూత్నరాజ్యాంగవిధానమును మనము భగ్నముచేయలేమనియు, ఎంతటి యధిక సంఖ్యాకబలముగల పార్టీ శాసనసభలో ఏర్పడి ప్రభుత్వమును ధిక్కరించుచున్నను, దానిని లక్ష్యముచేయక ప్రభుత్వమువారు తమవ్యవహారమును తాము సాగించుటకు వీలుగా ఈ రాజ్యాంగచట్టములోనే అనేక ప్రత్యేకాధికారములు బందోబస్తుగా కల్పింపబడియున్న వనియు వాదించుచున్నారు. ఈ బందోబస్తు లున్నవని మాకు తెలియును. అందువల్లనే ఈచట్టమును మనము నిరాకరించుచున్నాము. ఒక్కొక్క రాష్ట్రమునకు రెండేసిశాసనసభ లుండుటవల్ల, దిగువసభలో తీర్మానించినదానిని రద్దుచేయుట కెగువసభ లేర్పడియున్నవి. ఇది కూడ మాకు తెలియును. మనము శాసనసభలలో ప్రవేశించి, అనేక విషమావస్థలను ప్రభుత్వమువారికి కల్పింపవచ్చును. వ్యవహారములను స్తంభింప జేయవచ్చును. బ్రిటిష్ సామ్రాజ్యచక్రము సాగకుండ ఆటంకముల గల్పింపవచ్చును. ఎన్నిచేసినను ఇన్నింటిని తప్పించుకొని తిరుగుటకు వారికి అవకాశములు కలవు. కాబట్టి శాసనసభా వ్యవహార తంత్రములవల్ల మాత్రమే యీ రాజ్యాంగచట్టమును భగ్నము చేయ సాధ్యపడదు. ఈ సభల వెలుపలనే జనసామాన్యము విజృంభించవలెను. అది అత్యంతావశ్యకము. కనుక జనసామాన్యమును సంఘీభవింపజేసి జనబాహుళ్యమును ప్రదీపింపజేయుట మన స్వాతంత్ర్యోద్యమమునకు ఆయువుపట్టని సదా జ్ఞప్తియం దుంచుకొనవలెను.

మంత్రిపదవీ స్వీకరణము

శాసనసభా ప్రవేశమునుగూర్చి కాంగ్రెసు సభాసంకల్పమింకను స్పష్టముగా నిర్ణయింపబడలేదు. ఒక్కవిషయము మాత్ర మింకను నిర్ధారణ కాలేదు. అదేదనగా, మంత్రిపదవీస్వీకరణము. ఎన్నికలు పూర్తియైనతర్వాతనే యీ విషయ మాలోచింపబడునని నిలిపివేయ వచ్చును. నూత్న రాజ్యాంగశాసననిరాకరణమునకే పదవీస్వీకరణము ప్రత్యక్ష విరుద్ధమని లక్నో కాంగ్రెసులో నా యభిప్రాయమును సాహసించి చెప్పియుంటిని. అంతియగాక, ఇంతవరకును మన మనుసరించియుండిన 1920-వ సంవత్సరమునాటి నిర్ణయములను తలక్రిందు చేసినట్లగును. లక్నో కాంగ్రెసు జరిగినపిమ్మట ప్రకటింపబడిన ఎన్నిక ప్రతిజ్ఞాపత్రములో కాంగ్రెసుసభ తన భావములను మరింత స్పష్టీకరించినది. ఈ రాజ్యాంగచట్టమును కేవలమాత్రమును తోడ్పడజాలమనియు, దానికి తోడ్పడుటకై గాక, దానిని భగ్నము చేయుటకే మన మీ శాసనసభలలో ప్రవేశింపనున్నామనియు స్పష్టీకరించెను. కనుక నీ మంత్రిపదవీస్వీకరణ విషయము పైజెప్పిన కర్తవ్యసూత్రముచే నిబంధింపబడుచున్నది. మంత్రిపదవీస్వీకరణమునకు సుముఖులైనవా రున్నయెడల, అట్టి పదవీస్వీకరణమువల్లనే యీ రాజ్యాంగ చట్టమునకు మనము సహాయనిరాకరణమొనర్చి దానిని తుదముట్టింప గలమని బుజువుచేయవలసియుందురు.

కాబట్టి మన కాంగ్రెసు సభాతీర్మానములలోను, ఎన్నికల కొరకై ప్రచురించిన ప్రతిజ్ఞాపత్రములోను వ్యక్తీకరింపబడిన కాంగ్రెసు వ్యవహారధర్మమునుబట్టి పదవులతోను, మంత్రిత్వముతోను మన కెట్టి సంబంధము నుండరాదనియే సహేతుకముగా పర్యవసానము తేలుచున్నది. కనుక ఈ పర్యవసానమును మేరమీరి యతిక్రమించుటవల్ల మనసంకల్పమునే మనము తలక్రిందుచేయుట యగును. అట్టి మంత్రిపదవులను స్వీకరించుట యనగా, భారతీయులను పీడించెడి బ్రిటిషు సామ్రాజ్యాధికారములో మనము కూడ పాల్గొనుటయగును, నూత్న రాజ్యాంగ చట్టమును మన మధిక్షేపించుచున్నను కొన్నిపరతు మేరలకు లోబడి, ఆ చట్టములోని మూలసూత్రమును ఆమోదించినట్లగును. దేశాభ్యుదయకాంక్షులై ముందంజవేయువారిని అణగ ద్రొక్కుటకై యత్నించు బ్రిటిషు సామ్రాజ్యాధికారులను ఛీ యని రోయక చేయూత నొసంగినవార మగుదుము. ఇది వినా మరొక భావముతో మంత్రిపదవులను నిర్వహించుట అసంభవము. ఒకవేళ సాధ్యమైనయెడల, వెంటనే ప్రభుత్వవ్యవహారములు స్తంభించి సంఘర్షణ మేర్పడును. అట్టి ప్రతిష్టంభనములకును, వ్యవహార స్తంభనములకును మనము భీతిజెందబోము. అట్టి వొనగూడుట మంచిదనియే తలంతును. కాని, అట్టి ధోరణిలో నున్నప్పుడు మంత్రిపదవులను నిర్వహించు టెట్లని మనము యోచింపము. ప్రభుత్వమును స్తంభింపజేయు టెట్లనియే యోచించుచుందుము.

మనము మంత్రిపదవులను స్వీకరింపనియెడల, తదితరు లాపదవుల వహించెదరనియు, అట్టిచో మన స్వాతంత్ర్యోద్యమమునకు వారు ప్రతిబంధకములను కల్పించెద రనియు కొందరు భీతిజెందుచున్నారు. మనమే అధికసంఖ్యాకపక్షముగా నున్నప్పుడు ఇతరుల కుటిలవర్తనములు సాగకుండజేయవచ్చును. మంత్రివర్గమే యేర్పడకుండ నిరోధింపవచ్చును. కాని, కాంగ్రెసుపార్టీవారికి నిస్సంశయముగా అధికసంఖ్యాకులు సమకూడనియెడల, కాంగ్రెసువాదులు కానట్టి తదితరులతో కొంత సమాధానమునకు వచ్చినపిమ్మటనే మనము మంత్రిపదవులకై యత్నింపవలసియుండును. ఇది మన కాంగ్రెసు ఉద్యమమునకే ప్రమాదకరము. ఇతరపక్షములతో మనము చేరుటవల్ల నూత్న రాజ్యాంగశాసనమును నిరాకరించుటకుమారు తద్విరుద్ధముగా వ్యవహరింపకతప్పదు. కాంగ్రెసుసభా నిర్ణీత కర్తవ్యమునే ఉల్లంఘించినవార మగుదుము. శాసనసభలలో మన పార్టీయొక్క అంగబలము అధికసంఖ్యాకమైనను, అల్పసంఖ్యాకమైనను, కట్టుదిట్టమైన ప్రజాబాహుళ్యమే మనకు నిజమైన అంగబలముగా నుండవలెను. అట్టి జనసామాన్యము మనకు తోడునీడగా లేనియెడల శాసనసభలలోని కాంగ్రెసుపక్షము అధికసంఖ్యాకపక్షముగా నుండినను మనము సాధింపగల్గినదేమియు నుండదు. మనము శాసనసభలలో అల్పసంఖ్యాకులమై యుండినప్పటికిని, సామాన్య జనాంగబలము మనకు దండియైన యండగా నుండిన, నూత్న రాజ్యాంగచట్ట మికనములుజరుగుట కష్టసాధ్య మనిపించవచ్చును.

జాతీయసమావేశమును జరిపించి ప్రజాభీష్టానుగుణముగా నూత్న రాజ్యాంగవిధానమును నిర్ణయింపజేయుటయే మన ప్రథమకర్తవ్యము. రాజ్యాంగచట్టములోని ఫెడరేషను విధానము అమలులోనికి రాకుండ ధిక్కరించుట మన రెండవ కర్తవ్యము. ఈ రెండు కర్తవ్యములను సాగించుటకై ప్రజాసామాన్యమును ప్రబోధించి ప్రచారముచేయవలసియున్నాము. అట్టిచో మన మీ మంత్రిపదవీస్వీకరణ లంపటములో జిక్కి ఊగులాడుచుండినయెడల, పై రెండు కర్తవ్యములను సాధించుటకిక మన కేపాటి శక్తిసామర్థ్యము లుండనేర్చును ?

ప్రజాసామాన్యముతో సన్నిహితానుబంధము

మనము సాధింపవలసిన మహత్కార్యము లన్నియు ముందున్నవి. భారతదేశపు సమస్యలను, అంతర్జాతీయ సమస్యలనుకూడ మనము పరిష్కరింపవలసియున్నాము. ఇట్టి బ్రహ్మాండమైన సమస్యలను పరిష్కరింపగల సమర్థులింకెవరు గలరు ? ఏబది సంవత్సరములు కష్టించి సేవచేసి త్యాగ మొనర్చి త్రింశత్కోటి భారతీయుల రాయబారియై మాటలాడగల అధికారగౌరవమును గడించిన మన కాంగ్రెసు సంస్థతప్ప మరెవ్వరీ బ్రహ్మాండమైన సమస్యలను పరిష్కరింపగలరు ? ఈ కాంగ్రెసు మహాసభ ప్రజాభీష్టములను ప్రతిబింబింపగల నిద్దంపు

బద్ధముకాదా ? ఈ కాంగ్రెసు మహాసభ స్వాతంత్ర్య మంత్రము నుపదేశించు గురుపీఠము కాదా ? ఎదురొడ్డి భీషించి ఇచ్చుట కిచ్చగింపనివారి చేతులలో నుండి స్వాతంత్ర్యమును పెనగులాడి పెకల్చితీయుటలో ఆరితేరిన హస్త మీ కాంగ్రెస కాదా ? ధీరులైన యాదపురుషులు కొందరు చిన్న సమాజముగా నేర్పడి యీ కాంగ్రెసుసభను ప్రారంభించి యుండిరి. ప్రారంభదశలోనే తత్పూర్వచరిత్రానుగతమైన జాతీయోత్తేజమున కీసంస్థ లాంఛనముగా వెలసెను. భారతజాతీయాదరణాభిమానముల కది నిలయ మయ్యెను. సంవత్సరములు గడచినకొలది సభకూడ వర్ధిల్లుచుండెను. పురోభివృద్ధికై యత్నించినపు డెల్ల కాంగ్రెసుసభ తనలోని ఆంతరంగిక విభేదములను సమన్వయించుకొనవలసిన దగుచుండెను. కొందరు సభ్యులు ముందడుగువేయకుండ దానిని వెనుకకు బిగబట్టుచుండిరి. ముందంజవేయవలె నను సంకల్పబల మతితీవ్రమై యుండుటంజేసి, క్రిందినుండి జ్వాల పైకి విజృంభింపసాగెను. మార్పుజెందిన క్రొత్త సందర్భములకు సరిపుచ్చుకొనలేని కొలది పెద్దలు సభనువీడి వెడలిపోయినను, అనంతర మనేకు లీసంస్థలో సభ్యులుగా చేరిరి, భారతదేశములో ప్రజాప్రబోధమున కిదియే సభావేదికయై వెలసినది. కాని, అవయవస్వరూపము లేర్పడని పిండమువలెనే యుండెను. కాంగ్రెసుయొక్క అంగబలము కట్టుదిట్టముగా లేకుండెను. గాంధీజీ కార్యరంగమున ప్రవేశించినపిమ్మట పల్లెగ్రామములలోని ప్రజలు కూడ కాంగ్రెసులో చేరిరి. 1920-వ సంవత్సరములో నాగపూరు నందు గాంధిమహాత్ముని సదుపదేశము ననుసరించి, కాంగ్రెసున కొక నూత్నవిధాన మేర్పరుపబడెను. ఈ నూత్నవిధానమువల్ల కాంగ్రెసు మహాసభ కట్టుదిట్టము చేయబడెను. జనసంఖ్యాప్రమాణము ననుసరించి ప్రతినిధులసంఖ్య నిర్ణయింపబడెను. తదాదిగా, సమర్థముగా సమష్టిగా దేశమంతయును ఒక్కమాటమీద వ్యవహరింపగల సామర్థ్యావకాశము కొంత యేర్పడెను. వెనువెంటనే ఈ కార్యసామర్థ్యము ఆసేతుహిమాచల వ్యాప్తమైన మహోద్యమమునందు కన్పించెను. ఈ యుద్యమమే అటుపిమ్మట కూడ మరికొన్నిమార్లు సాగింపబడెను. కాని కాంగ్రెసుమహాసభ కేర్పడిన పేరుప్రఖ్యాతులనుబట్టి అయోగ్యులు కూడ కొందరీసంస్థలో చేరి కాంగ్రెసు నియమనిబంధనావళిలోని దోషములే మరింత వ్యక్తమగునట్లుగా ప్రవర్తించిరి. కాంగ్రెసు మహాసంస్థ అంతకంతకు అలవికానిదై పెరిగి, వ్యవహారములను చురుకుగా సాగింపలేకపోవుటవల్ల, ఆయాప్రాంతములలోని కొన్నివర్గముల వారి ప్రాబల్యమున కిది భుక్తియగుచుండెను.

రెండుసంవత్సరములక్రిందట తిరిగి గాంధీజీసలహామూలమున కాంగ్రెసునిబంధనావళియందు సమూలమైన మార్పులు కొన్ని చేయబడెను. ఆయాప్రాంతములలోని కాంగ్రెసుసభ్యుల సంఖ్యాప్రమాణమునుబట్టి కాంగ్రెసుసభాప్రతినిధులను నిర్ణయించిరి. ఈ మార్పువల్ల కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికల కొక సార్థకత్వ మేర్పడినది. కాంగ్రెసుసభయొక్క అంగబలము కట్టుదిట్టమైనది. అందుచే కాంగ్రెసుసభకు గల ప్రతిష్ఠాప్రాబల్యమునకు తగినంత కట్టుదిట్టమైన వ్యవహారప్రక్రమ సాంగోపాంగముగా నేర్పడనే లేదు. అందువల్లనే మన కాంగ్రెసుకమిటీలు ప్రజాబాహుళ్యముతో సంబంధములేనివై త్రిశంకు స్వర్గములో నూగులాడుచున్నట్లుగా వ్యవహరించుచున్నవి. కొందరకు ఈ లోపమును తొలగించుటమాత్రమే కాంగ్రెసుసభకు జనబాహుళ్యానుబంధమును కలుగజేయవలెనని లక్నో కాంగ్రెసులో తీర్మానింపబడెను. కాని, యీ జనసామాన్యసంబంధ మేరీతిగా ఏర్పడవలెనో సూచించుటకొరకయి నియమింపబడిన విచారణ సంఘము వారు దురదృష్టవశాత్తు ఇంతవరకును తమనివేదికను తయారుచేసి సమర్పించలేదు. లక్నో కాంగ్రెసు తీర్మానములో చెప్పబడిన యంశములకన్న ఈ సమస్యలో చాల విశేషాంశము లిమిడియున్నవి. కాంగ్రెసుసభ మరింత సన్నిహిత సహచరవర్గముతో, సుశిక్షితముగా సమర్థముగా వ్యవహారములను సాగింపగలదై యుండుటకు నియమావళినంతను పూర్తిగా మార్చవలెను. ఏఉద్యమవ్యవహారమైనను సర్వసమర్థముగా నుండవలెనన్న నది జనసామాన్యముచే సాగింపబడవలెను. ప్రజాబాహుళ్యమే కాంగ్రెసుయొక్క మూలబలముగా నెలసియున్నది. కాంగ్రెసుసందేశమును జనసామాన్యము శిరసావహించుటవల్లనే, కాంగ్రెసుకు జీవప్రతిష్ఠ యగుచున్నది. జనబాహుళ్యము అండగా నుండినప్పటికి, ఆ జనాంగము కట్టుదిట్టమైన సంఘబలముగా ఏర్పడియుండలేదు. అందువల్లనే కాంగ్రెసుసభయొక్క మహోద్యమములు దుర్బలములై కొనసాగుటలేదు. కాంగ్రెసుమహాసభ అధికులైన కులీనులతో ప్రారంభమై, కాలక్రమేణ మార్పుజెంది మధ్యతరగతిలోని క్రిందిమెట్టువారు కూడ విశేషముగా నిందులో చేరియున్నారు. ఇకముందు ప్రజాబాహుళ్య మంతకును కాంగ్రెసుసభలో ప్రాతినిధ్య మేర్పడవలసియున్నది. జనబాహుళ్యము నైపునకే అంతకంతకు కాంగ్రెసు మరలుచున్న తరుణములో కాంగ్రెసు సభారాజకీయధర్మము కూడ నూతనాకృతిని దాల్చినది. ఈ సంస్థ నాశ్రయించియున్న ప్రజల ఆర్థికావస్థననుబట్టియే యీ సంస్థయొక్క రాజకీయాశయములును మార్పుజెందవలయును. అది విధాయకము.

మన మిదివరలో గత్యంతరములేక ప్రజాసామాన్యమే కాంగ్రెసుసంస్థకు ప్రాణాధారమని ఒప్పుకొనియుంటిమి. ఆ జనాంగబలము లేనిచో మన సంస్థ కిక సత్తువలేదు. కనుక, మన మాసామాన్య జనాంగమునకు సలక్షణముగా కాంగ్రెసుసభలో కార్యాసక్తిని కల్పింపవలెను. చందానిచ్చెడి ప్రాతిపదిక సభ్యులకందరకును కొంత వ్యవహార స్వాతంత్ర్యమును, నిగ్రహణాధికారమును, నిత్యకృత్య కార్యకలాపములో అనేక వ్యవహారావకాశములను కలుగజేయవలెను. వేయిమాటలేల? ఒక్కముక్కలో మనవి చేసెదను. కాంగ్రెసుసంస్థను మరింత ప్రజాప్రతినిధిసంస్థగా వికసింపజేయవలెను.

ఈ విషయమునకు సంబంధించిన మరొకయంశము గత సంవత్సరమందు చర్చింపబడెను. జాతీయ స్వాతంత్ర్య లక్ష్యమునే గల్గియున్న కార్మిక కర్షకసంఘములు మన్నగువానిని కాంగ్రెసుసభకు అనుబంధించుటవల్ల సామ్రాజ్యాధికారప్రతికూలతత్వము ఏకముఖముగా కృషిచేయగల్గునుగనుక ఇది వాంఛనీయమా యను విషయమై చర్చ జరిగినది. ఈ కార్మికకర్షకవర్గములకు చెందినవారిలోనే చాలమంది నేడు కాంగ్రెసులో సభ్యులైయున్నారు. కాంగ్రెసు సభ్యవర్గములో ముప్పాతికవంతు కర్షకులైయున్నారు. కార్మికకర్షకజనులలో వారి వారి వృత్తులకు చెందిన స్వసంఘములేర్పడి ఆ సంఘముల తరఫుననే కాంగ్రెసుప్రతినిధు లేర్పడుట వారి కెక్కువ సార్థకముగా, ప్రయోజనకరముగా నుండునని వాదింపబడెను. కాని, యీ పద్ధతి కూడదని కొందరు ప్రతిఘటించిరి. అట్టి ప్రాతినిధ్య పద్ధతివల్ల కాంగ్రెసు సభలోనికి క్రొత్తరకములవారు వచ్చెదరనియు, రాజకీయ పరిజ్ఞానములేని సంస్కారశూన్యులకు గూడ కాంగ్రెసుసభలో పలుకుబడి ఏర్పడుననియు కొన్ని కారణములను చెప్పిరి. ఈ ప్రశ్న చాల ముఖ్యమైనదైనప్పటికిని, నిజ మాలోచించినయెడల, ప్రస్తుతము మన మేరీతిగా నిర్ణయించినను వ్యత్యాసమేమియు నుండదు. మన మిప్పుడు చేసెడి నిర్ణయము మన సత్సంకల్పములను మాత్రము విశదీకరించును. ఎందువల్లననగా, కాంగ్రెసుసభకు అనుబంధింపదగిన కట్టుదిట్టమగు కార్మిక కర్షకసంఘములు దేశములో అత్యల్పముగానున్నవి. కనుక కాంగ్రెసు సభ చిల్లరజనముతో నిండిపోవునను భయము ప్రస్తుతములేదు. అట్టిది జరుగకుండ నివారింపవచ్చును. కాని నా ఉద్దేశమునుబట్టి మొత్తము మీద ఇంకొకప్పుడైనను ఆయావృత్తిసంఘముల ద్వారా కాంగ్రెసు ప్రతినిధులు ఎన్నుకోబడవలెను. అది అనివార్యము. అవశ్యము వాంఛనీయము. అట్టి సంఘములు అసంఖ్యాకములుగా బుద్బుదప్రాయములుగా బయలుదేరి కాంగ్రెసులో ప్రాతినిధ్యమును సంపాదింపవలెనని మోసముచేయకుండుటకై, కాంగ్రెసుతో అనుబంధింపబడు సంఘములకు కొన్ని పరతునియమములను సులభముగా నిర్ణయింపవచ్చును. ఈ రీతిగా కాంగ్రెసుమహాసభ కనుబంధింపబడిన సంఘములతరఫు ప్రతినిధులసంఖ్య కొక గరిష్ఠప్రమాణమును నిర్ణయింపవచ్చును. సంయుక్తపరగణాల కాంగ్రెసుకమిటీవా రటువంటి సలహా నొకటి సూచించియుండిరి.

సామ్రాజ్యాధికార ప్రతికూలములైన సర్వశక్తులను కేంద్రీకరించుటయే మనకు ముఖ్యలక్ష్యమైయున్నది. ఇదివరలోనేగాక నేడు కూడ ప్రజలకందరికిని కాంగ్రెసుమహాసభయే పట్టుగొమ్మగా నున్నది. కాబట్టి జాతియంతయును ఏకముఖముగా వ్యవహరించుటకు కాంగ్రెసు మహాసంస్థయే ఆటపట్టుగా నుండవలెను. అట్టి మహాసంస్థలో కట్టుదిట్టమైన కార్మిక కర్షకసంఘముల ప్రతినిధివర్గముచేరి చురుకుగా పనిచేయుచుండినయెడల కాంగ్రెసు సంస్థకు మరింత బలము చేకూరగలదు. కనుక, అట్టి మార్పును హర్షింపదగును. కార్మికకర్షకులకును కాంగ్రెసుసభకును సాహచర్యసంబంధము వృద్ధియగుచున్నది. గత సంవత్సర మిదియొక ప్రత్యేక లక్షణముగా గమనింపదగియుండెను. ఈ ధోరణినే మరింత ప్రోత్సహింపవలసి యున్నది. సామ్రాజ్యాహంకారమును ధిక్కరింప సమకట్టిన జనసంఘముల భిన్నశక్తులను కేంద్రీకరించి ఏకముఖముగా సమకూర్చుటయే భారతదేశమునం దిప్పుడత్యవసరముగా జరుగవలసిన ప్రధాన కార్యమైయున్నది. కాంగ్రెసు మహాసభలో ఈ భిన్నశక్తులు వెలసియున్నవి. భిన్నస్వరూపములైయున్నను సమష్టి శ్రేయమునకే సంఘీభవించి తోడ్పడినవి. ఇటువంటి మహాసభోద్యమమునందు భిన్నప్రకృతులు సమశ్రుతిలో మేళవించుటయే యీ మహాసభకు జీవకళయై యున్నది. అట్టి సమైక్యభావమే మనలను చేరదీసి చేతులుకల్పి పనిచేయించుచున్నది. మన కందరకును స్వాతంత్ర్యకాంక్షయే మూలతత్వము. మన కందరకును సామ్రాజ్యతత్వవిముఖత్వమే సమలక్షణము. ఇప్పుడు వెంటనే మనముకోరునది అఖిలభారతజాతీయప్రతినిధిసమావేశము. ఈ జాతీయ సమావేశములో ప్రజలుకోరెడి రాజ్యాంగవిధానము నిర్ణయింపబడవలెను. ఈ స్వపరిపాలనము ప్రజాస్వామ్య సంకలితమై, జనసామాన్యమునకే అధికారము హస్తగతము కావలెను. ఇది సిద్ధించినతోడనే దేశమును పరాక్రాంతమొనర్చిన పరసైన్యనికాయము లన్నియును ఈ రాజ్యమును వీడి వెడలిపోవలెను.

దేశదారిద్ర్యము - నిర్వ్యాపారత్వము

పైన జెప్పినవన్నియు మన సంకల్పలక్ష్యములై యున్నవి. కాని, వానినిగూర్చియే తలపోయుచు నిత్యకృత్యములైన అనుదిన కష్టనిష్ఠురములను సరకుగొనకయుండలేము. మన కిప్పుడును ప్రత్యక్షబాధకములుగా నున్న ప్రజాదారిద్ర్యమును, లక్షలకొలది జనుల నిర్వ్యాపారత్వమును కండ్లకు గట్టినట్లున్నవి. పేదసాదకపు జనులేగాక సాధారణ మధ్యతరగతి కుటుంబములవారు కూడ నిరుద్యోగులై దుర్భరదారిద్ర్యబాధ ననుభవించుచున్నారు. ఈ నిరుద్యోగజాడ్యము సంఘశరీరమున పక్షవాతమువలె ప్రవేశించి మెల్లగా విస్తరించుచున్నది. ప్రపంచమంతటను పరస్పరవిరుద్ధములైన ద్వంద్వ లక్షణములయొక్క విషాదకర వ్యత్యాస వైపరీత్యములు కన్పించుచున్నవి. భారతదేశములో నున్న వ్యత్యాసవైపరీత్యములు మరెక్కడను లేవు. సామ్రాట్పీఠమైన ఢిల్లీనగరము బ్రిటిష్ ప్రభుత్వాధికారమునకు మూర్తిచిహ్నమై సకల సౌధాలంకార పటాటోప పరివేష్టితమై, మూఢజనాభరణాడంబరమువోలె అమిత వ్యర్థ దుర్వ్యయభరితమై వెలయుచున్నది. ఆ మహానగరమున కనతిదూరములోనే, భారతదేశ కృషీవలులు మట్టిగోడల పూరికొంపలలో ఆకలితో కడుపుకాలి కృశించుచున్నారు. వారు కాయకష్టముచేసి గడించిన స్వల్పసంపాదనలనుండియే ఆరమ్యహర్మ్యములు నిర్మింపబడినవి. అధికారులకు పెద్ద పెద్ద జీతబత్తెము లీయబడుచున్నవి. స్వదేశసంస్థానాధీశుడును, తన

మహోన్నత రాజమందిరములలో రమ్యవిలాసభోగములతో దుర్భర దారిద్ర్యనిమగ్నులైన తన ప్రజల మనమున విస్మరించుచు, తన పూర్వ సంధిపత్రములను గూర్చియు తదాధారముగా తన కేర్పడియున్న నిరంకుశాధికారస్వాతంత్ర్యమును గూర్చియు ప్రస్తావించుచుండెను. మనదేశములో నిటువంటి విపరీత వ్యత్యాసములను చిరస్థాయిగా నుంచుటకును, నిరంకుశాధీశులను సామ్రాజ్యాహంకారులను దేశమును నిరాటంకముగా పీల్చి పిప్పిజేయగల్గుటకును, క్రొత్తచట్టము క్రొత్త రాజ్యాంగవిధానమును నేడు మనకు సంప్రాప్తమైనవి.

బెంగాలు నాగపూరు రైల్వే సమ్మె

నే నిది వ్రాయుచున్న సమయముననే గొప్ప రైల్వే సమ్మె యొకటి జరుగుచున్నది. రైల్వే కార్మికులను చాలమందిని ఖర్చు తగ్గింపుకై పనిలోనుండి తొలగించి యుండుటవల్లను, వేతనములను తగ్గించియుండుటవల్లను రైల్వే కార్మికమండలి చాలదినములనుండి సంక్షోభించుచునేయుండెను. వాని నణచివేయుటకై ప్రభుత్వాధికార ప్రభావమంతయును సదా సంసిద్ధమైయున్నది. ఇనక నొకమారు బొంబాయిచేరువలో నున్న అంబరునాథు నిప్పుపెట్టెల ఫ్యాక్టరీలోని పనివాండ్లు మంచి మనస్థైర్యముతో సమ్మెచేసిరి. అది యొక విదేశకంపెనీ తాలూకు ఫ్యాక్టరీ. కాని, ఆ వ్యాపారపు కంపెనీకి అండగానుండి ప్రభుత్వమువారి సాధనసంపత్తియును, సిబ్బందియును అత్యద్భుతముగా పనిచేయుట ప్రత్యక్షముగా చూచితిమి. మనదేశములోని కార్మికులకు ప్రాతిపదికములయిన హక్కులింకను ఏర్పడవలసియున్నవి. దినమున కెనిమిదిగంటల పనిని నిర్ణయించు కాలప్రమాణ మింకను వారి కేర్పడవలెను. నిరుద్యోగావస్థకు అభయహస్తమైన భీమాలును, జీవనోపాధికి తగిన వేతనప్రమాణమున కభయహస్తములును వారి కింకను లభింపవలసినవై యున్నవి.

కార్మికులకంటె కర్షకుల కగ్రస్థానము

భారతదేశము వ్యవసాయదారుల కాలవాలమై వెలయుచున్నది. అందువల్ల కార్మికసమస్యలకంటె ఈ రైతుజన సమస్య లెక్కువ పెద్దవై ప్రబలమై బాధించుచున్నవి. ఈ విషయమును గుర్తించి, కర్షకజన సామాన్యమున కీకాంగ్రెసుమహాసభ సన్నిహితమై సమీపస్థమై యుండవలెనని యెంచి వెనకటివలె మహానగరములందు గాక, ఫైజుపూరను గ్రామములో నేడు మనము సమావేశమైతిమి. కర్షకజనోద్ధరణకై రాష్ట్రీయకాంగ్రెసు కమిటీలు కార్యవిధానములను నిర్ణయించవలసినదిగా లక్నో కాంగ్రెసుసభయందు నొక్కి వక్కాణింపబడెను. ఈ వ్యవహార మపారమై, క్లిష్టమై, సమగ్రపరిశీలన మావశ్యకమై యుండుటచేత వ్యవహారము సాంతముకాలేదు. కాని, విషయము జరూరుగా జరుగవలసినదగుటచేత వెంటనే పరిష్కరింపబడవలసియున్నది. సర్కారు శిస్తునిర్ణయముల విషయములోను, మక్తాశేట్ల నిర్ణయముల విషయములోను, సామంతాధిపతులు విధించెడి రుసుములను రద్దుచేయు విషయములోను సమూలమైన సంస్కరణములు జరుగవలెనని పెక్కురాష్ట్రములవారు తెలియజేసిరి. రైతుల ఋణభారము దుర్భరమై వారిని క్రుంగదీయుచున్నది. వారి ఋణవిమోచనకు కొంత కాలావధినొసంగి, బాకీ మొత్తములో కొంత రద్దుచేయుట అత్యంతావశ్యకమని సర్వత్ర మొఱపెట్టుచున్నారు.

పంజాబు రాష్ట్రములో ఋణపరిష్కార-పంచాయితీలు రైతుజనరక్షణార్థమై వేసినవి పైజెప్పిన మొఱలేగాక, ఇతరేతర కర్షకజన వాంఛితములును కలవు. రైతులు కష్టముల కోర్వలేక తపించుచున్నారనుటకు వారి సభాసమావేశములే తార్కాణములు. అయినప్పటికిని, భూస్వామ్యపద్ధతిని సాకల్యముగా సంస్కరింపక యీ రైతుజనబాధల నొక్కటొక్కటిగ తొలగింపగలమనుట చాల సంశయాస్పదము. అమలులోనున్న భూస్వామ్యపద్ధతి చిరకాలము వర్తింపజాలదు. సేద్యగానికిని, సర్కారుకును మధ్య నుండు నడుమంతరపు ఆసాములను తొలగించుటయే కర్తవ్యమై కన్పించుచున్నది. వారిని తొలగించిన పిమ్మట సమష్టి సహకారవ్యవసాయము అమలులోనికి రావలెను.

పారిశ్రామికాభివృద్ధి

పెద్దపెద్దయంత్రాగార పరిశ్రమలును, చిన్నచిన్న గృహపరిశ్రమలును కూడ పెంపొంది పనిపాటులులేని లక్షలకొలది జనులకు చేతినిండ పనికల్పించి, దీనులైన పేదజనులకు మంచి మనుగడ చూపిననే తప్ప భూస్వామ్య పద్ధతిని సవ్యముగా సంస్కరింపజాలము. ఈ పారిశ్రామికాభివృద్ధి తదితర వ్యవహార రంగములతో సంబంధించినదై యున్నది. విద్యాభివృద్ధి, జనావాస సౌకర్యాభివృద్ధి, రస్తాలు, రవాణాలు, శుచి పారిశుద్ధ్యము, వైద్యసహాయము, ప్రజాసౌకర్య విషయములు మున్నగువాని వికాసమునుబట్టి పారిశ్రామికాభివృద్ధి కలుగుచుండును. ప్రభుత్వమువారి ఖజానానిర్వహణ పద్ధతివల్లను, ఆర్థికవిధానమువల్లను దేశములో పరిశ్రమలు కృశించుచున్నవి. బ్రిటిష్ సరకులకు ప్రత్యేకశుల్కసౌకర్యముల గల్పించి యీదేశములో బ్రిటిష్ సరకులను ప్రభుత్వమువారు ప్రోత్సహించుచున్నారు. ఈవిధముగా లండనులోని పెద్ద సాహుకార్ల వ్యాపార లాభములను వృద్ధిచేయుచున్నారు. భారతీయు లెంత గొంతెత్తి యధిక్షేపించినను, రూపాయి మారకపురేటు యథావిధిగానే యున్నది. ఏటేట అపారపారావారముగా సువర్ణవాహిని పరసీమలకు ప్రవహించుచునేయున్నది. యావద్భారతదేశ మీ సువర్ణస్రవంతి నరికట్టవలెనని గగ్గోలొనర్చినను ఫలితము లేకున్నది. బ్రిటిష్ వర్తకమునకు గాని, బ్రిటిష్‌వ్యాపార సంఘములకుగాని, హానికరమైన అక్రమ భేదభావ సంకలిత వ్యవహార చర్యయని వైస్రాయికైనను గవర్నరుకైనను తోచినయెడల అట్టి

వ్యవహార చర్యలు జేసికొని మనము జరుపుటకు వీలులేదని క్రొత్త రాజ్యాంగచట్టము చెప్పుచున్నది.

యావద్భారత మహాసంకల్పవిధానము

కనుక, ఒకసమస్య యింకొకసమస్యయందు గంతర్లీనమగుచున్నది. ఈ విధముగా బహువిధబ్రహ్మాండజటిలసమస్యాసంకీర్ణమైన దేశ మీనాటి భారతభూమి. అయితే, యీ సమస్యల నన్నింటిని దేనికది పరిష్కరించుచు, చిల్లర మరమ్మతులను చేయుచు, అతుకుల బొంత నొకటి తయారుచేయబోవుచున్నామా? సుస్థిర హక్కుభుక్తములు కలవారందరును అడుగడుగునకును మన కడ్డుగాగులుచుండగా ఈ చిల్లర మరమ్మతులను జేయ దలపెట్టుచున్నామా? అది నిష్ప్రయోజనకరము. జాతీయ వ్యవహారకాండ కంతకును సంబంధ మేర్పరచి, వివిధవ్యవహారవిషయముల కొక సమాశ్రయసూత్రమును కల్పించి, జనబాహుళ్య శ్రేయస్కరమారీతి సమష్టి ప్రయోజనమునకై వివిధ వ్యవహార విషయములన్నియు నుపకరించున ట్లొనర్చి, యావద్భారత భూమికి వర్తింపగల మహాసంకల్పవిధానము నొకటి నిర్ణయింపవలెను. దూరాలోచనతో ధైర్యవిశ్వాసములతో అట్టిమహాసంకల్పవిధానమును ప్రవర్తింపజేయుటవల్లనే సర్వసమస్యా పరిష్కారమార్గ మేర్పడును. అయితే, సామ్రాజ్యాధికార పీడనమునకు పాల్పడి, సుస్థిరస్వామ్యాధికారములుగలవారిచే పీడింపబడి, నిరాశీవ్యాపార స్వాతంత్ర్యములచే దేశ మావరింపబడియున్నప్పుడు అటువంటి మహాసంకల్పవిధానములు సాగనేరవు. రాజకీయ సాంఘిక స్వేచ్ఛాస్వాతంత్ర్యము లనెడి భూసారమును వాతావరణమును గల దేశములోనే అట్టి మహాసంకల్ప విధాన బీజములు వికసించి విస్తరింపగల్గును.

ఇవన్నియును నేడు మనకు దూరస్థమైన గమ్యస్థానములు. కాని, కాలచక్రము గిర్రున తిరిగినయెడల, దవ్వుగాకన్పించు గమ్యస్థానములు దాపునకే వచ్చును. అవి మన కండ్లకెదురుగా ప్రత్యక్షము కాగలవు. స్వాతంత్ర్య సంసిద్ధియను గమ్యస్థానముమాత్రము తదితరములకంటె స్పష్టముగా చేరువలోనున్నది. అందువల్లనే, యూరోపు ఖండవాసులలో కలుగుచున్న విషాదకర విస్మయావస్థలును, నిరాశయును చాలవరకు మనల నావరించుట లేదు.

మనము దుర్బలులమువలె కన్పించుచున్నాము. కాని దుర్బలులము కాము. మనబలము వృద్ధిజెందు కొలది, బ్రిటిషు సామ్రాజ్యము తేజోవిహీన మగుచుండును. రాజకీయముగా ఆర్థికముగా మనము త్రొక్కివేయబడుచున్నాము. మనకు పౌరస్వత్వములుకూడ తొలగింపబడినవి. వందలాదిగానున్న మనసంఘములు అక్రమసంఘములుగా నిషేధింపబడినవి. వేలకొలది మనస్త్రీలును, పురుషులును చెరసాలలోగాని, నిర్బంధప్రవాసములలోగాని సదాబంధితులైయున్నారు. మనలోకపోకల ననుక్షణ మనేకరహస్యభటులును, గూఢచారులును పొంచి గమనించుచున్నారు. మనము పల్కిన మాటలలో రాజద్రోహ మెంతయని యెంచి నోటవచ్చినమాట నెల్ల శ్రద్ధగా వ్రాయుచున్నారు. ఇదంతయును, ఇతోధికమును జరుగుచుండుటచేతనే మన బలము క్షీణింపక తేజరిల్లుచున్నది. నిర్బంధ ప్రజాపీడన మెంత ఎక్కువగునో మన జాతీయోత్తేజ మంతగా విజృంభించును. యుద్ధము, విప్లవము ప్రపంచము నావరించుచున్నవి. ప్రతిఘాతియును దారితెన్నుగానక అయోమయములను ఆయత్తము చేసికొనుచున్నది. ఈ మారు యుద్ధమే సంభవించినను, లేదా మరొక క్లిష్టావస్థ సంభవించినను భారతదేశముయొక్క ధోరణి వేరొకరీతిగా నుండును.

మన విజయకీలకము మన చేతులలోనే యున్నది. సరిగా గ్రహించి కీలకమును త్రిప్పవలెను. ఈధైర్యవిశ్వాసము కలుగుచుండుటవల్లనే మన దేశీయుల నిస్పృహానిరాశలు చాలవరకు తొలగిపోయినవి.

ప్రస్తుతము రానున్న ఎన్నికల యాందోళనమునందే మన మనస్సులు లగ్నమై మన శక్తి లీనమగును. ఈ ఎన్నికల విషయములో కూడ అధికారులు అక్కరలేని జోక్యము కల్పించుకొనుచున్నారు. జోక్యము కల్పించుకొనుటలేదని వాదించుచు జోక్యము కలుగజేసికొనుచున్నారు. నిరక్షరులైన వోటరులు గుప్తముగా తమ వోట్లనిచ్చుటకు వీలులేకుండ తంత్రము పన్నుచున్నారు. వేర్వేరు రాజకీయపక్షముల యభ్యర్థుల వోట్లకాగితముల పెట్టెలను చదువురానివారు గ్రహింపగల్గుటకై వేర్వేరు రంగులను వేర్వేరుపెట్టెలకు ఆయారాష్ట్రములలో నిర్ణయించియుండిరి. కాని సంయుక్తపరగణాలలో ఇట్టి రంగుల పెట్టెల పద్ధతిని అవలంబింపలేదు. చదువురానివారు తమ వోట్లను పెట్టెలో గుప్తముగావేయుట కవకాశము లేకుండ ఈ రాష్ట్రమునందే ప్రత్యేకించి ఈ తంత్రాంగమును పన్నుచున్నారు. ప్రభుత్వప్రతిబంధకములును, సుస్థిరసామంతుల ప్రాబల్యమును ద్రవ్యబలమును, ఎన్నియడ్డమైన నెదుర్కొని మన మీ ఎన్నికలలో జయించెదము గాక!

కాని మనదీర్ఘయాత్రలో నిదియొక చిన్నియంగ. అష్టకష్టములును, అపాయములును మనచెంతజేరి చెలికాండ్రువోలె కలసినడువ మన మిక ముందడుగువేయుచు మహాయాత్ర సాగించెదము గాక! మనల నెడబాయకుండు నీ చెలికాండ్లు మనకు చిరకాలపరిచితులు. వారితో చెలిమి మన కభ్యాసమైనది. ఆసఖులు మనకు వశులైనచో జయలక్ష్మినే చేపట్టగలము.

వందేమాతరం.

ఉచిత నమూనాలను పరీక్షించి మీరే తెలిసికొనుడు

కామినియా ఆయిల్ (రిజిష్టర్డు)

తలవెండ్రుకల ఆరోగ్యమునకు

కొన్ని దినములు కామినియా తైలమును వాడిన [illegible] తలవెండ్రుకలు పొడిగావు. నానాటికి పుష్కలముగ పెరుగును, [illegible] ముసు చేకూర్చును. సీసా రు 1-0-0. 3 సీసాలు 2-10-0. పోస్టేజి వేరు.

నమూనాలకు 0-0-6 తపాలుబిళ్లలు పంపుడు.

ఆటో దిల్ బహార్ (రిజిష్టర్డు)

అత్తరులలో అగ్రగణ్యమైనది

కొన్ని చుక్కలు చేతిరుమాలుపై వేసికొని [illegible], చిరకాలము నిలచి [illegible] వాసన నలుగడల వ్యాపించును. ఆటో దిల్ బహారు [illegible] వాడి ఆనందించు అత్తరు. వెల. ½ ఔన్సు సీసా రు. 1-[illegible]-0. పోస్టేజి వేరు.

నమూనాకు 0-2-0 తపాలుబిళ్లలు పంపుడు.

ఆటో మస్క్ బహార్ (రిజిష్టర్డు)

హృదయాహ్లాదము గలిగించు కస్తూరివాసనలు దీనినుండి బయలుదేరును. ఈ ఆటో మస్క్ బహారునందు [illegible] నిజమైన కస్తూరి చేరియున్నది. వెల ½ ఔన్సు సీసా రు. 1-4-0. పోస్టేజి వేరు. ఉచితనమూనాకు రు. 0-2-0. తపాలుబిళ్లలు పంపుడు.

సోల్ యేజంట్లు:—దిఆంగ్లోయిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

285, జుమ్మా మసీదు, బొంబాయి 2.



జీవిత భీమా సంస్థలకు ఆదర్శప్రాయము.

వెస్టర్న్ యిండియా

లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, సతారా (ఇండియా).

ప్రశస్తమైన వాల్యుయేషన్ ఫలితములు.

7-వ వాల్యుయేషన్ విధానము ఇదివరకుకంటె ఎక్కువ కఠినపద్ధతులపై అవలంబింపబడెను. రు 7,23,872 లు బోనసు రూపముగా పాలిసీహోల్డర్లకు పంచిపెట్టబడుచున్నది.

బోనసురేటు	క్రొత్త వ్యాపారములో
అధికముగానే యున్నది	గణనీయమైన అభివృద్ధి.
3 సంవత్సరములకు రు.1000/- లకు	1934 1935
యావజ్జీవితమునకు	40 లక్షలు 51 లక్షలు
రు 75/- లు.	1936
ఎండోమెంటు రు. 60	65 లక్షలు.

వివరములకు మేనేజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

ఏజన్సీలకు:—కే. సోమబ్రహ్మం, ఉత్తరసర్కారుల ఆర్గనైజరు, ఏలూరుకు వ్రాయుడు.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేద ఫార్మసీవారి

గళరోగ నివారిణి TONSILS CURE

వేనకువేలు పసిబిడ్డలకును పెద్దవారలకును గొంతులో గ్రంధులు యేర్పడి చాలవరకు అపాయకరములుగ పరిణమించుచున్నవి. ఈవ్యాధి కింతవరకు ఆలోపతి విధానములో శస్త్రచికిత్స (Operation) చేయబడుచున్నది. ఇది ప్రతి సందర్భములందును పూచీయిచ్చుటకు వీలులేనిదిగను వ్యయప్రయాససాధ్యముగను వుండుటచే చిరకాల పరిశ్రమచే మాచే నీ యౌషధము కనిపెట్టబడి పేదసాదులకు అందుబాటుగ మిక్కిలి స్వల్పధరకు [illegible] ఆపరేషను అక్కరలేదు. (రసవిషగంధకాదులు చేరనట్టి అపూర్వయోగము) పథ్యము కఠినముకాదు. స్వల్పకాల సేవచేతనే గుణము తెలియును. ఇదిగాక మావద్ద ప్రభుత్వమువారి జి. వో. మేరకును ప్రాచీన శాస్త్రసంప్రదాయ సిద్ధముగను తయారుచేయబడిన అన్ని యౌషధములు దొరకును. కేటలాగు ఉచితము. గళరోగనివారిణి సీసా 1 కి వెల 2-8-0 ప్యాకింగు పోస్టేజి వగైరా ప్రత్యేకము. Dr. బి.వి.రంగాచార్యులు, (Regd)


తరకటూరు, కొాజపోస్టు, కృష్ణాజిల్లా.

అమృతాంజనము

బెణుకు, నొప్పులకున్నూ

వాపు, కురుపు, దెబ్బ

మొదలైన వాటికి → దివ్య ఔషధము




— అమృతాంజనము లిమిటెడ్. —

మదరాసు బొంబాయి కలకత్తా రంగూన్.

మద్రాసు సెంట్రలుస్టేషనువద్ద ఘనమైనస్వాగతము

కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్రదేశసంచారము



మద్రాసు
గోఖలే హాలులో
సివిల్ లిబర్టీస్
యూనియను ప్రా
రంభోత్సవము



చెన్నపురి
పురపాలకసంఘ
మువారి స్వాగత
స్వీకరణము



మద్రాసు
యూనివర్సిటీ
స్టూడెంట్సు
యూనియన్
సభలో





నిరీక్షణము

—దుర్గారావు.

శ్రీనాథుని జన్మస్థానము

ఎ. వి. ఆర్. సోమయాజులు

బహుళాంధ్రోక్తిమయప్రపంచమును వాగనుశాసనుడు సృజియింప, కుండలీంద్రుడు దానియునికి కాధారమై నిలువగా ప్రోచినవాడు శ్రీనాథుడు. ఈతడు బహుదేశముల దిరిగి బహుశాస్త్రములనెఱిగి, రసవత్కవిత రచించి, రాజాధిరాజులపూజలు గొని, విద్వద్గోష్ఠులయందు దారితేఱి, పూర్ణపురుషాయుషజీవియై దిగ్విజ కవివరుల గుండియలు దిగ్గురనునట్లుగా స్వర్లోకప్రస్థానము సల్పిన కవిసార్వభౌముడు. అట్టి మహాకవివరుని జన్మస్థానమును గూర్చి పండితులు భేదాభిప్రాయులుగా నున్నారు. కొందఱు కర్ణాటుడనియు, కొందఱు తెలుగువాడనియు, అందునుకొందఱు కృష్ణాజిల్లా వాడనియు, కొందఱు నెల్లూరుజిల్లా వాడనియు, మరికొందఱు కేవలము నెల్లూరునివాసియే యనియు తలపోయుచున్నారు. ప్రస్తుత మీతని జన్మస్థానమును గూర్చి నాయభిప్రాయమును సారస్వతలోకమున కీచిన్నివ్యాసరూపమున విన్నవింపదలచి పత్రికాముఖమునకు గొనివచ్చితిని. ముందు శ్రీనాథుని జన్మస్థానమును గూర్చి యున్న భిన్నాభిప్రాయములను, వాటి సారాంశములను పొందుపరచినతరువాత వాటిని విమర్శించి చివరకు నాయభిప్రాయమును విన్నవింతును.

శ్రీనాథుని జన్మస్థానము కర్ణాటదేశమని యుద్దేశించినవారిలో ప్రథములు శ్రీఅక్కిరాజు ఉమాకాంతము గారు. వీరు శ్రీనాథుని జన్మస్థానమును, బాల్యమునుగూర్చి యీక్రింది విధముగా వ్రాసియున్నారు. "జన్మస్థలము కొండవీటి సీమయని కొందఱు వ్రాసిరిగాని యావిషయమైకొంత సందేహముగ నున్నది. కర్ణాటదేశ మితని జన్మభూమి యైనట్లు పడును. సుప్రసిద్ధాంధ్రకవి కర్ణాటదేశీయుడనుట పలువురికి రుచింపకపోయినను, మీదుమిక్కిలి నాకు రుచింపకపోయినను యథార్థముగ గనబడుచున్నది. నమ్మకపోవుట సంభవింపనేరదు గాన నాయభిప్రాయమును తెలుపుచున్నాను.... శ్రీనాథుడు కాశీఖండమున 'చిన్నారిపొన్నారి'యను పద్యమున'కర్ణాటదేశ కటక పద్మవన హేళి'అనువిశేషణమును తనకుజేర్చుకొనినాడు. మఱియు భీమేశ్వర పురాణమున'నాకవిత్వంబు నిజము కర్ణాటభాష' యని చెప్పుకొని యున్నాడు. 'తల్లీ కన్నడ రాజ్యలక్ష్మి' యని వీధినాటకమున కర్ణాటకరాజ్యమును 'తల్లీ' యని సంబోధించినాడు. తల్లిదండ్రులతో నింటనప్పుడప్పుడు మిశ్రకర్ణాటకము మాటలాడుచుండినను నివసించునది కొండవీడు సీమగావున తెలుగువారితో గలసిమెలసి, తెలుగువారితో సహవాసముచేసి ప్రాతఃకాలము మొదలు సాయంత్రము వఱకు తెనుగులోనే మునిగితేలుచుండుటవలన చివరకు తెనుగుదేశస్థుడుగా మాఱియుండును. తనతాత యగు కమలనాభామాత్యుడు సముద్రతీరమందలి 'కాల్' అను పట్టణమున కధిపతియని చెప్పియున్నాడు. ఇది పశ్చిమసముద్రతీర పట్టణమై కర్ణాటక దేశములో జేరియుండును. శ్రీనాథుని కవితయందు కన్నడపదము లెక్కువగ గాన్పించుచున్నవి." ౧

కె.వి. లక్ష్మణరావుపంతులుగారు, చిలుకూరి వీరభద్రరావు పంతులు గారు, బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు, డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు శ్రీనాథుని జన్మదేశము తెలుగుదేశమనుటలో నేకీభవించినను 'కాల్'పట్టణముయొక్క యునికిని నిర్ణయించుటలో భిన్నాభిప్రాయులుగా నున్నారు.

కె. వి. లక్ష్మణరావు పంతులుగారు క్రీ. శ. 9వ శతాబ్దినాటి శాసన మొకదానియందు 'కలుపట్టణము' అను పేరును జూచి శ్రీనాథుని కాల్పట్టణ మిదియే యని నిర్ణయించిరి. ప్రస్తుత మీపట్టణము కలుపటము అను పేర మచిలీపట్టణమునకు తూర్పున సముద్రతీరమున కాళీపట్టణమునకు దరిదాపున నున్నది.

చరిత్ర చతురానన బిరుదాంకితులగు చిలుకూరి వీరభద్రరావు పంతులుగారును, రావుబహద్దర్ కందుకూరు వీరేశలింగం పంతులుగారును, భాషాతత్త్వశాస్త్ర సంబంధమగు నాధారముల (Philological Grounds) పై తమ సిద్ధాంతములను నెల

౧. పల్నాటివీరచరిత్ర పీఠిక (పేజీలు ౫౨-౫౩)

కొల్పజూచిరి. శ్రీ వీరభద్రరావు పంతులుగారు 'కాల్ పట్టణ మనగా కాల [కాల=నల్లని] పట్టణము. కాల పట్టణమే కృష్ణపట్టణము. ఇది నెల్లూరు చేరువ నున్న' దని వ్రాసియున్నారు. కాని యీ యూహ వారికే సంతృప్తి గూర్పనటుల గూడ వ్రాసియున్నారు. కృష్ణపట్టణమని చెప్ప గుదురక శ్రీనాథుడు కాల్పట్టణముగా మార్చుకొని యటులను కుదురక కాల్ పట్టణముగా మార్చుకొని నాడని చెప్పజూచుట వారికే యసంభవముగా దోచినట్లు కూడ అగుపడుచున్నది. కాని యేలనో వారు శ్రీనాథుడు నెల్లూరుజిల్లావాడనియే వ్రాసియున్నారు. శ్రీవీరేశలింగం పంతులుగారు కాల్పట్టణము కాదు-క్రౌల్పట్టణమని వుండవలయుననియు, క్రౌల్పట్టణమనగా ప్రకాశించు పట్టణమనియు, కొత్తపట్టణ మేదైనను ప్రకాశించును గావున క్రౌల్పట్టణమేదో కొత్తపట్టణము కావచ్చుననియు వ్రాసియున్నారు.౨

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు మచిలీపట్టణమునకు తూర్పున సముద్రతీరమున నిప్పుడు కాలీపట్టణ మను గ్రామ మున్నదనియు, అది ప్రాచీన పట్టణమనియు, ఇప్పుడు మిక్కిలి రూపుచెడి ప్రాచీన ప్రాభవ వైభవములను సూచించుచున్నదనియు, కాలీపట్టణ, కాలపట్టణ, కాళీపట్టణముల కంతగా భేదము లేదనియు, 'వారిధితటీ కాల్పట్టణాధీశ్వరున్' అని భీమఖండ పద్యపాదమున శ్రీనాథుడు తన తాతగారగు కమలనాభామాత్యుని నివాసభూమిగా పేర్కొనిన కాల్ పట్టణ మిప్పుడు కాలీపట్టణమని వ్యవహరింపబడుచున్న పై గ్రామము కాదగుననియు, శ్రీనాథుని జననమువది యగు దగ్గుబల్లిదుగ్గన యింటిపేరిటి గ్రామమగు దగ్గుబల్లి పదిమైళ్ల దూరమున నున్నదనియు, శ్రీనాథుని బంధువగు బెండపూడి అన్నయ మంత్రి ప్రభృతుల గ్రామములుగూడ దానికి జేరువగా నున్నవనియు వ్రాసియున్నారు.

డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు శ్రీనాథుని జన్మస్థానమునుగూర్చి వ్రాయుచు హరవిలాసమునందలి 'బాలసఖుడవు శైవప్రబంధ మొకటి, యవధరింపుము నాపేర నంకితముగ' అని తిప్పయసెట్టి శ్రీనాథు నడిగియుండుటవలన వారలిరువురకును బాల్యసఖత్వము కుదురవలయునన్నచో వారిరువురు విక్రమసింహపుర(నెల్లూరు)నివాసులైయుండవలయుననియు, కావున శ్రీనాథుడు విక్రమసింహపురప్రాంతమున శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు చూపిన యేకృష్ణపట్టణమువంటి గ్రామము వాడు కూడ కాకుండ కేవలము విక్రమసింహపురనివాసియే యనియు వ్రాసియున్నారు.[3]

పైన పొందుపరచిన సిద్ధాంతములన్నిటిలో శ్రీనాథుని జన్మస్థానము కర్ణాటదేశ మనువారివాదము వింత గూర్చుటవలన వారి వాదమును గూర్చి యించుక విచారింపవలసియున్నది. పైవారి వాగమున కాంధ్రులచరిత్రకారులు తమ యాంధ్రులచరిత్ర మూడవ భాగమున సమాధాన మిచ్చియున్నారు. 'కర్ణాట కటక పద్మవనహేళి' అను విశేషణము కర్ణాటాధీశుని (ప్రౌఢదేవరాయలు) ముత్యాలశాలలో డిండిమభట్టారకుని వాగ్వివాదమున నోడించి కనకాభిషేకమును గొనిన సందర్భమున ప్రభు పండిత సమ్మాన పూర్వకముగ కవిసార్వభౌమ బిరుదమును బడయుటయేకాక యక్కవి కర్ణాట రాజధాని యను కమలమునకు సూర్యుడైయుండె నను నభిప్రాయము తనకు గూర్చుకొనిన వాడుగాని స్వదేశమని చూపించిన యభిమానము కాదనియు, 'నాకవిత్వంబు నిజము కర్ణాటభాష' అను పద్యభాగమును గూర్చి శ్రీనాథుడు కొండవీటివాడగుటవలన రాజమహేంద్రకవు లితని కవిత్వమును కొందఱు సంస్కృతమనియు, కొందఱు కన్నడమనియు నెగతాళిచేయు సందర్భమున 'నెవ్వరేమన్న నాకేమి కొదువ, నాకవిత్వంబు నిజము కర్ణాటభాష' యని యుత్తర మిచ్చినాడనియు వ్రాసిరి. పాకనాటి బ్రాహ్మణుడగు శ్రీనాథుడు తన కవిత్వ మెందుకు కర్ణాటభాషయని చెప్పుకొనినాడని నచో రెడ్ల సామ్రాజ్య మంతరించిన వెనుక కొండవీడు కర్ణాట సామ్రాజ్యమున కలియుటవలన కొండవీడప్పటి కర్ణాటదేశములో నుండుటవలన శ్రీనాథుని పైవిధముగా వంకలుపెట్టుటయు, దాని కాతడు పై వాక్యముల జెప్పెననియు చరిత్రకారుని యభిప్రాయమైయున్నట్లు తోచుచున్నది. 'తల్లీ!

౨. కం. వీ. లిం. కవులచరిత్ర, ప్రథమ భాగము, పేజీ ౨౪౬.

3. భారతి సం. ౫; ఆంగీరస మాఘము; 'శ్రీనాథుని జన్మస్థానము'

కన్నడ రాజ్యలక్ష్మి' యను కర్ణాటదేశ మాతృసంబోధనము తన కాశయు లంటఱు స్వర్లోకయాత్ర కేగినవెనుక శ్రీనాథుడు కన్నడదేశమున కేగినపుడు, ఆదరములేని కారణముననో మరి యేసందర్భముననో 'తల్లీ! దయలేదా! నేను డిండిమభట్టారకు నోడించిన శ్రీనాథుడ'నని మొఱపెట్టుకొని తన్నెఱుకపఱచుకొనినయనియు 'కాల్వట్టణాధీశ్వరుక' అని తనయొక్క తాతగారి నివాసస్థలమును జెప్పుకొనిన శ్రీనాథుని వాక్యమును సమన్వయించుటలో పల్నాటివీరచరిత్ర పీఠికాకారులు వ్రాసిన 'పశ్చిమతీరపు రేవుపట్టణమై కర్ణాటదేశమున జేరియుండవచ్చు' నను వాదము నిరాధారమని త్రోసివేసి శ్రీనాథుడు పాకనాటివాడేయని నిర్ణయించియున్నారు. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారును కర్ణాటదేశస్థుడనువారి వాద ఖండమున కుపోద్బలకముగ 'పాకనాటివాడగు దగ్గుబలిదుగ్గనార్యుడు తన్నుగూర్చి 'శ్రీనాథకవి కూరిమినేయుమఱది' యని వ్రాసికొనిన వ్రాతలు గూడ చూపించి పైవాద మసంగతమని చూపించియున్నారు.

కర్ణాటదేశస్థుడనువాద మీరీతిగా ప్రధ్వంసకరుపబడినవెనుక తెలుగుదేశస్థుడనియు, కృష్ణా జిల్లాయందు మచిలీపట్టణమునకు తూర్పు సముద్రతీరమున నిప్పుడు కలుపట్టణ మనిపించుకొను గ్రామమువాడనియు, దానికి దరిదాపుగాగల కాళీపట్టణమువాడనియు చెప్పబడిన వాదములు మిగులుచున్నవి. ఈ వాదమొనరించువారందరును శ్రీనాథుని జన్మదేశము తెలుగుదేశమే యనియు, పాకనాటివాడే యనియు నేకీభవించుచున్నారు.

పాకనాడునందలి వారిధితటమున నున్న కాల్వట్టణము శ్రీనాథుని తాతగారగు కమలనాభుని, తద్వారా శ్రీనాథుని బాల్యదశయందు నివాసస్థానము. కావున మొదట పాకనాడేదో నిర్ణయింపవలసియున్నది. పాకనాడు పూర్వ మేకవింశతిసహస్ర (21000) గ్రామసంఖ్యాకమగు దేశమని మంచనకేయూరబాహుచరిత్రమువలన దెలియుచున్నది.[4] బ్రహ్మశ్రీ ప్రభాకరశాస్త్రిగారు పూగి, పూంగి, పోక, పాకపదములకు శబ్దార్థసంగతి కలదని చెప్పియున్నారు.[5] సంస్కృతమున పూంగి, పూగి యనగా పోకచెక్కయనియర్థము. 'పాక్' అనగా తమిళమున 'వక్క' యనియర్థము. 'పోక' నాడు నెమ్మదిగా పాకనాడై యుండవచ్చును. కావున పూంగినాడు పాకనాడగుచున్నది. పూంగినాటి విస్తీర్ణము ప్రోలయ వేమారెడ్డి యొక్క మదరాసువస్తుప్రదర్శనశాలయందలి తామ్రశాసనమం దొకదానిలో నీ క్రిందివిధముగా జెప్పబడినది: 'శ్రీశైలము తూర్పుటంచు నంటుకొని గుండ్లకమ్మనదికి నుత్తర దక్షిణపార్శ్వములందు సముద్రమువరకు వ్యాపించియున్న దేశము పూంగినాడు.[6] బ్రహ్మశ్రీ ప్రభాకర శాస్త్రిగారు పై శాసనమునందలి సరిహద్దులను ప్రస్తుతదేశచిహ్నములతో సమన్వయించుటలో కొంచెము పొరబడియున్న ట్లగపడుచున్నారు. వీరు 'పైన పూగినాడుకు జెప్పబడిన స్థలభాగమును ప్రస్తుత కర్నూలు, గుంటూరు, నెల్లూరు, కృష్ణామండలములలో సంక్రమించిన దనదగును' అని వ్రాసియున్నారు. కాని పై శాసనములో చెప్పబడిన స్థలములో కృష్ణాజిల్లావచ్చుట యసంభవము. కారణ మేమన, పాకనాటిలోని భాగముగా కృష్ణాజిల్లాలోని యే భాగమును ఏ శాసనమందును వ్యవహరింపబడియుండలేదు. కావుననే జయంతి రామయ్య పంతులుగారు పై పూంగిదేశమునకు దక్షిణోత్తరపు సరిహద్దులను స్థిరపరుచుటలో నెల్లూరి జిల్లాయందలి కందుకూరును, గుంటూరు జిల్లాయందలి కొండవీడును సరిహద్దులుగా నిర్ణయించి యున్నారు.[7] కాబట్టి పూంగినాడు (పాకనాడు) నందు కృష్ణాజిల్లా కలియుట కవకాశములేదు. కె. వి. లక్ష్మణరావు పంతులుగారు రేకారణమున నీ విషయమాలోచింపక పోయినదియు తెలియకున్నది. కాబట్టి శ్రీనాథుడు తన తాతగారగు కమలనాభామాత్యుని నివాసస్థలముగా పేర్కొనినటువంటి కాల్వట్టణము కృష్ణాజిల్లా యందు

---

4. "అరుదందన్ వెలనాటి నోడమనుజేంద్రాజ్ఞాపనంబూని దుస్తరశక్తిన్ జని యేకవింశతిసహస్ర గ్రామసంఖ్యాకమై ధరణింబేర్చిన పాకనాడు." (కేయూరబాహుచరిత్రము)

5. శృంగార శ్రీనాథము, పేజీ 5.

6. 'ఆ స్తేశ్రీగిరి పూర్వపాట నికటా దాపూర్వ పాథోనిధే ర్దేశః కుండితరంగిణీముభయతః శ్రీ పూంగినామాంకితమ్'

Ep. Ind. Vol. VIII Page 9.

7. Ep. Ind. Vol. V Page 59 No 9.

సముద్రతీరమునగల 'కాలీపట్టణము' 'కలుపట్టణములు' కానేరవు.

ఇక శ్రీనాథుని జన్మస్థానమును గూర్చి మిగిలిన వాదములు శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారి కృష్ణపట్టణ మనువాదము, డాక్టరు నేలటూరి వెంకటరమణయ్య గారి విక్రమసింహాపుర మను వాదము. శ్రీ వీరభద్రరావుగారి వాదము వారికే నచ్చలేదనియు, అదియును గాక కృష్ణపట్టణమని పద్యపాదమున జెప్పగుదురక కాల్పట్టణముగ మార్చుకొనెననియు, అటులను గుదురక కాల్ పట్టణముగా మార్చుకొని శ్రీనాథ కవి చెప్పినాడనుట యుచితము కానేరదనియు పై వాదమును బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రపాకరించియున్నారు. పోగా మిగిలినది డాక్టరు వెంకటరమణయ్యగారి 'విక్రమసింహాపురమే శ్రీనాథునిజన్మస్థానము, అతడు బాల్యమును గడపినచోటను వాద మొక్కటియే మిగులుచున్నది. వీరివాదన కాధారములే మన నెల్లూరుజిల్లా యంతయు పాకనాడున జేరుటయు, రెండవది హారవిలాసమున అవచిదేవసెట్టి కుమారుడగు తిప్పయసెట్టి (హారవిలాస కృతిపతి) శ్రీనాథునిజూచి 'బాలసఖుడవు శైవప్రబంధ మొకటి, యవధరింపుము నాపేర నంకితముగ' యనుటలు. దానిని వీరిక్రిందివిధముగా సమన్వయించియున్నారు. అవచి తిప్పయసెట్టి మూలపురుషుడగు పావాణిసెట్టి మొదలు తిప్పయసెట్టి వరకును వారు విక్రమసింహాపురమున నుండి వర్తకము చేయుచున్నట్లు తెలియుట వల్ల[8] శ్రీనాథునకును తిప్పయసెట్టికిని బాల్యసఖిత్వ మేర్పడవలయునన్నచో శ్రీనాథుడు బాల్యమున విక్రమసింహాపురనివాసియై యుండవలయునని స్థిరపరచిరి. అదియును గాక శ్రీనాథునకును తిప్పయకును గురువొక్కడే యనియును, అతడు పిల్లలమఱ్ఱిపెద్దన (పిల్లలమఱ్ఱిపినవీరభద్రుని తాత) యనియును చెప్పుచు నాతని గ్రామముగూడ విక్రమసింహపురప్రాంతమేయని చెప్పియున్నారు. 'పిల్లలమఱ్ఱి' వారు చూపిన చోటకాక నైజాము డొమినియన్సులో ఉన్నది. మరియు నీసందర్భమున వ్రాయుచు వెంకటరమణయ్యగారు శ్రీనాథుడు మరుత్తరాట్చరిత్రము, శాలివాహన సప్తశతి మొదలగు చిన్నగ్రంథములను పిన్నటనే వ్రాసి ప్రాపకము సంపాదించుకొనినవాడై కొండవీడు జేరెననియు, నటుపిమ్మట ప్రాభవము సంపాదించుకొని గాని విద్యాధికారి (Director of Public Instruction) పదవి నధిష్ఠింపలేదనియు వ్రాసియున్నారు. వీరిదృక్పథమున బహువాదములకు మూలమగు కమలనాభామాత్యుని కాల్పట్టణము సంగతి మటుమాయ మగుటవలనను, శ్రీనాథునికి తిప్పయకు పిల్లలమఱ్ఱి పెద్దన గురువగుటవలనను, శ్రీనాథుని తిప్పయసెట్టి బాలసఖుడ వన్న వాక్యమునే యాధారముగా గొని శ్రీనాథుడు బాల్యమున నివసించినది విక్రమసింహాపురమని నిర్ణయించుటవలన వాదనలోని శక్తి గట్టిది కాకపోవుటవలనను శ్రీనాథుని జన్మస్థానము విక్రమసింహాపురము కానేరదు.

ప్రస్తుతము శ్రీనాథుని జన్మస్థానమును గూర్చి నాయభిప్రాయమును తెలియపరచవలసి యున్నది. శ్రీనాథుడు కొండవీడున విద్యాధికారిపదవిని లేతవయస్సునబడయుటవలనను, పెదకోమటి వేమారెడ్డి మంత్రిదండనాయకుల కృతిపతులుగా నొనరించుకొనుటవలనను స్థూలదృష్టితో చూచినను, అన్యుడు పరదేశమునకు వచ్చి లేబ్రాయమున విద్యాధికారిత్వము బడయుట దుర్లభముగావున శ్రీనాథుని జన్మదేశము కొండవీడు సీమయే యని తోచకమానదు. లోక మెఱిగినంతలో సీతనికి మొదటి కృతిపతి పెదకోమటి వేమారెడ్డి మంత్రియగు మామిడిసింగామాత్యునియన్న పెద్దనామాత్యుడు ఈతని ప్రాపుబాల్యమునందే పడసినవాడగుటవలన శ్రీనాథుని వంశజులను పెగ్గడదండనాథు డెఱిగియుండవలయునుగదా! పెగ్గడామాత్యుడే ప్రాంత నివాసియో తెలిసినచో శ్రీనాథుని వంశమువారును ఆప్రాంతమువారే యగుదురు.


పెగ్గడామాత్య, సింగామాత్యుల పూర్వులలో చిటి పెద్ద ప్రభుడు నెల్లూరుపాలకుడుగా నున్నట్లు[9] తెలియనగుచున్నాడు. తరువాత మామిడి సింగామాత్యుని తాతయగు తూర్కరాజు 'నెల్లూరు తూర్కరా' జని చెప్పబడి

[8] హారవిలాసము ఆ. ౧- పద్యములు ౧౭-౩౦.

[9] శృం. నైషధము ఆ. ౭—పద్యము ౨౦౨.

మద్రాసు కాంగ్రెసుభవనమున విద్యార్థులు సమర్పించు కానుకలను స్వీకరింప బోవుట





మద్రాసు తిలకు ఘాటులో బ్రహ్మాండమగు బహిరంగసభ

మద్రాసులో గోకులమునందు హరిజన వాటికలను వీక్షింప బోయినప్పుడు




కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్రదేశసంచారము



మదరాసు పత్రికా రచయితలతో సల్లాప గోష్ఠి

కోడంబాకము (మదరాసు) పారిశ్రామిక పాఠశాలసభలో నుపన్యసించుట






పెరంబూరు (మద్రాసు)లో యం. యస్. యం. రైల్వే లేబర్ యూనియను సభలో నుపన్యసించుట

Bauer

బవర్

"రాక్సీ" సౌండ్‌హెడ్‌కు అమర్చబడియున్నది.



ప్రొజెక్టరులు, సౌండ్ సిస్టమ్సు నిర్దుష్టముగా అమర్చబడును. ఖరీదు లెక్కలోనిది కాదు.

నాణ్యదనమే ప్రధానమైనది.

1937 క్రొత్త టెక్నికల్ పర్‌ఫెక్షన్ వలయువారికి

ధరలు సహాయమైనవి.

ముఖ్యముగా

ఎక్కువ కాలము మన్నుటకు దృఢనిర్మాణమునకు శబ్దమునకు-నాణ్యదనమునకు


శబ్దప్రచార యంత్రముల చరిత్రములో ఒకముఖ్యమైన అధ్యాయము.

సోల్ యేజంట్లు:—

ఇంటర్ నేషనల్ టాకీ యెక్విప్‌మెంటు కంపెనీ

178 హార్న్‌బీ రోడ్ - - - - - బొంబాయి.

మిగతా వివరములకు దయచేసి దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనుడు.



SARASWATHI STORES

Mount Road **MADRAS**

EB

మౌంటురోడ్. **సరస్వతీ స్టోర్సు** మద్రాసు.

Sole Distributors for:—

MADRAS PRESIDENCY & MYSORE STATE

మద్రాసు రాజధాని, మైసూరు సంస్థానమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు

యున్నాడు. కాని మామిడి ప్రెగ్గడ సింగామాత్యుల తండ్రియగు పెద్దన 'అనవేమాధిపు రాజ్యభారకలనా దక్షుండుగను'[102a] అతని పిన తండ్రియగు నామన 'వేమక్ష్మాపతి రాజ్యభారకలనా విఖ్యాతధీశక్తి'[102b] యనియు పేర్కొనబడి యున్నారు. కావున మామిడన్న (సింగామాత్య, ప్రగడామాత్యుల తండ్రి) కాలమున వీరు కొండవీటికివచ్చి మంత్రిసామంత పదవుల నధిష్ఠించిరని తోచుచున్నది. కాబట్టి శ్రీనాధుని బాల్యమునుండియు కొండవీడుసీమనే వారి పూర్వుల నుండి తాత తండ్రులవరకు జన్మస్థాన ముగా గలిగియున్నారు. ఇక శ్రీ నాధుని తాతయగు కమలనాభామాత్యుని కాల్పట్టణముకోట క్రీప్రాంత మున, అనగా గుంటూరుజిల్లాయొక్క వారిధి తటమున వెదుకగా ప్రస్తు తము గుంటూరుజిల్లాకు జేరిన ఒం గోలు తాలూకాయందు సముద్రపు టొడ్డున 'కాల్ స్తన కోట' యను గ్రామ మొకటి కనుపించినది. అందు ఎత్తయిన భాగమున కోటయొకటి శిధిలముగా కనుబడుటవలన దానికి దిగువభాగమున పట్టణ శిధిలముల వోలె కన్పించు దిబ్బలుగల భాగమే పూర్వము కాల్పట్టణమని పిలువబడి యుండును. పట్టణము కాలగర్భమున నశించియుండుటవలన నందలి యున్న తమైన కోటయొక్క చిహ్నముగా ప్రస్తుత గ్రామము 'కాల్తినకోట' యని పిలువబడుచుండినట్లు కన్పడు చున్నది. ఈ 'కాల్తినకోట' యను పదము ప్రాచీనస్వామేచుకొనిన దగు టయేకాక కవితాగుంఫనము గల్గి కమలనాభామాత్యుని జన్మక్షితికి చెప్పు చున్నది. శ్రీనాధుని తాతయగు కమలనాభామాత్యుని కాల్పట్టణము సర్వవిధముల నిది యగునుగాక, కృష్ణాజిల్లాయందలి కలుపట్టణమును, కాళీపట్టణము ను కానేరవు.

శ్రీనాధుడు తన తాతనుగూర్చి 'వినమత్కాకతిసార్వభౌము' డని వచించుకొనియున్నాడు. 'కాల్తినన కోట' ప్రాంతమువాడగు కమల నాభామాత్యుడు ఓరుగల్లు రాజ ధానిగా పరిపాలించు కాకతీయసార్వ భౌముని వందన మెట్లు గైకొనుట కవకాశ మున్నదను శంక కలుగవచ్చును. పూర్వ మాంధ్ర దేశ మున మోటుపల్లి గొప్ప రేవుపట్టణమై యాంధ్రవర్తకస్థానమై ప్రఖ్యాతి వహించినట్లు తెలియుచున్నది గదా! అందు కాకతీయ ప్రతాపరుద్రుని శాసనము లున్నవి. కాకతీయ ప్రతా పరుద్రు డెప్పుడో మోటుపల్లికి వచ్చిన సందర్భమున కమలనాభా మాత్యునకు నమస్కరించియుం డును. దానికి శ్రీనాధుడు తన తాత 'వినమత్కాకతిసార్వభౌము' డని సగర్వముగా జెప్పికొనియుండును గాని యన్యము కానేరదు. కమల నాభామాత్యునకును ప్రతాపరుద్రు నకును గల సంబంధ మీపాటిదే. ప్రతాపరుద్రుని యాస్థానకవుల ననే కులను విరివిగా జెప్పు స్థానికచరిత్ర లలో నీతనినామము లేదు. కాక తీయ ప్రతాపరుద్రని యాస్థానమున గల కవులనందరిని పొగడిన గంగాం బచే పద్మపురాణ సంగ్రహకర్త యగు కమల నాభామాత్యుడు నిజ ముగా కాకతీయ ప్రతాపరుద్రుని యాస్థానమున నుండినచో పొగడబడి యుండెడువాడే.

హరవిలాసకృతిపతి యగు అవచి తిప్పయసెట్టికిని శ్రీనాధునకును గల బాల్యసఖత్వమును గూర్చి కొంచె ము ముచ్చటింప వలసియున్నది. విక్రమసింహపురవరాధీశ్వరు లగు అవచివంశజు లగు సెట్లు ప్రోలయ వేమారెడ్డి కాలమునుండియు సుగం ధద్రవ్యముల ద్వీపాంతరముల నుండి గొనివచ్చి యిచ్చుచున్నట్లు హర విలాసమునుండి తెలియవచ్చు చున్న దిగదా. అవచితిప్పయసెట్టి తనతండ్రి తోపాటు కొండవీడున కనేకమార్లు వచ్చిన సందర్భమున బ్రహ్మదత్తవర ప్రసాదు డగు శ్రీనాధుని కవితా మహత్వమునకు లొంగిపోయినవా డయియాతనితో సఖ్యము నెఱపి యుండును. వీరిరువురకును గలబాల్య స్నేహమిదియే గాని శ్రీనాధుడు నెల్లూరుగ్రామనివాసి యని చెప్పదగి నట్టిది కాదు.

నాసికేతోపాఖ్యానకర్త యగు దగ్గుబల్లి దుగ్గనార్యుడు 'తాను శ్రీనా ధు కూరిమి జేయుమరది' యని చెప్పుకొనుటవలన శ్రీనాధుని వంశ ముతో నాతనికి గల సంబంధమునే తెలియపరుపక యాతని గ్రామమున కీతని గ్రామ మనతి దూరమైయుండు నని తలపోయుట కవకాశ ముండుట వలన బ్రహ్మశ్రీ ప్రభాకర శాస్త్రి గారు 'కాళీ' పట్టణము దరిదాపులలో దగ్గుబల్లి, బెండపూడులు జూపియు న్నారు. దుగ్గనార్యున కింటిపేరు దగ్గు

102a & b శృంగారనైషధము, ఆ 1—22, 30 పద్యములు.

బలి యనుమాట నివాసగ్రామము ననుసరించి వచ్చియుండును. అట్టిదగ్గుబలి గుంటూరుజిల్లాలోని దగ్గుమల్లి గ్రామ మని శేకుమళ్ల అచ్యుతరావు పంతులుగారు చెప్పియున్నారు.౧౧ అదియునుగాక గుంటూరు జిల్లాలోని తెనాలి తాలూకాయందు దగ్గుమిల్లిపాడను గ్రామ మొకటున్నది. ఇదియైనను దుగ్గనార్యుని దగ్గుబల్లి కావచ్చును.

బ్రహ్మశ్రీ ప్రభాకరశాస్త్రిగారు 'కాలీ' పట్టణ మను గ్రామమునకు జేరువగనే బెండపూడి అన్నయ మంత్రిగ్రామ మున్నటులు దెల్పియున్నారు. కావున అన్నామాత్యుని బెండపూడిగ్రామమును గూర్చి యించుక విచారింపవలసియున్నది. కొమరగిరి రెడ్డిబావమఱదియును, సేనాధిపతియు, రాజమండ్రి రాజ్యస్థాపనాచార్యుడు నగు కాటయ వేమారెడ్డి జయించినటువంటి తూర్పుదేశగ్రామములలో బెండపూడి యొకటిగా నాతనికుమారగిరిరాజీయమను కాళిదాసకృత నాటకత్రయవ్యాఖ్యానమునందలి క్రింది శ్లోకమువలన దెలియుచున్నది.

> ఘాటీఘోటీఖురాగ్రక్షుటితగిరి టే
> యత్ర మాల్లేతిదుర్గం
> దుర్గం కిమ్మూర్మసంజ్ఞం దళితరిపుబలే
> దుర్గవం బెండపూణ్డిమ్,
> దుర్భేదం వజ్రకూటం జితవతి రభసా
> రామగిర్యాఖ్యదుర్గం
> విఖ్యాతం వీరఘోట్టం గళిత మనుహ్యాదాం
> దుర్గసన్నాహ ధార్ష్ణ్యమ్.

పై శ్లోకమున జెప్పబడిన గ్రామములన్నియు రాజమహేంద్ర ప్రాంతమునందలివిగా చరిత్రకారు లభిప్రాయపడుచున్నారు. అట్టియెడ రాజమహేంద్రవరము రాజధానిగా పాలించిన కాటయ వేమారెడ్డి జామాతయగు వీరభద్రారెడ్డి 'రాజ్యకలనావ్యాపారదక్షు' డగు అన్నామాత్యుని బెండపూడి పైశ్లోకమునందలి బెండపూడి యగునుగాని మచిలీపట్టణమునకు దూర్పున సముద్రతీరమున నిప్పుడు కాలీపట్టణ మను గ్రామమునకు దరిదాపున గల బెండపూడి కానేరదు.

శ్రీనాథుడు చిన్ననాటనుండియు సాహిత్యచక్రవర్తి యగు కమలనాభామాత్యుడు సేకరించిన తాళపత్ర గ్రంథములజదివి సంస్కృతప్రాకృత శౌరసేని ముఖ్యభాషాపరిజ్ఞానపాటవ మార్జించి, కొండవీడు ప్రాంతముల నివసించి 'చిన్నారిపొన్నారి చిఱుతకూకటినాడు' మరుత్తరాట్చరిత్రమును, నూనూగుమీసాలకాలమున శాలివాహనసప్తశతిని రచించి తగుభర్తల కంకిత మిచ్చి తద్ద్వారా ప్రగడయ దండనాథుని జేరు పలుకుబడి సంపాదించియుండును. తదుపరి నాతని పేర పండితారాధ్యచరిత్ర మొదలుగా గల కృతుల నంకిత మిచ్చి యాతని ద్వారా మామిడి సింగామాత్యుని పజ్జజేరి తననైషధము గృతియిచ్చి విద్యాధికారిత్వము బడసియుండును. అట్లుగాక శ్రీనాథుడే నిజముగా కొండవీడుప్రాంతమువాడే కాక యే నెల్లూరుప్రాంతమువాడో యగుచో విజయనగరరాజాస్థానము జేరియుండెడివాడు గాని కొండవీటి రాజుల పజ్జ జేరుట కవకాశము లేదు.

---

౧౧. భారతి సం. ౨ 'నాసికేతోపాఖ్యానము' శేకుమళ్ల అచ్యుతరావుగారు.

Foot note on the very first page

పొత్తు చదువు

ముడియం సీతారామరావు

ఈ యిరువదవ శతాబ్దమున స్త్రీలకు విద్య యక్కఱలేదని చెప్పువారలసంఖ్య యత్యల్పముగ నుండుననుట కేసందియము నుండదు. ప్రపంచమున నన్ని దేశములందును స్త్రీలకు విద్య యత్యావశ్యక మనువారల సంఖ్యయే యత్యధికము. కాని స్త్రీవిద్యావిధాన విషయమున భేదాభిప్రాయము లనేకములుకాంచనగు. బాలికల విద్యావిధానము ప్రత్యేకముగ నుండవలయునని కొందఱనుచున్నారు. కొందఱది తగదని దృఢముగ బల్కుచున్నారు. కొందఱు పొత్తువిద్య (Co-education) మంచి దనుచున్నారు మఱికొందఱది బొత్తిగా దగదనుచున్నారు. బాలికాబాలకులు వేర్వేఱుగ విద్యనభ్యసింపవలయునా, లేక కలిసిమెలసి యేకముగ జదువవలయునా యనునది వీరిలో మిగుల క్లిష్టమైన సమస్యయైయున్నది. దీనింగూర్చి వాదోపవాదములు చిరకాలమునుండియు జరుగుచునే యున్నవి. అయిన నిప్పటికింకను సర్వజనాదరణీయ మైన తీర్మానము చేకూరినట్లు కానరాదు.

అన్ని విషయముల వ్యయము తగ్గింపవలయునని ప్రయత్నము లంతట జరుగుచుండు నీయార్థికవిషమదశయందు బొత్తువిద్యావిధానము నాచరణములో నుంచినయెడల ఉన్నతవిద్యావిషయమున వ్యయ మెంతయైన దగ్గుననియు, అందుచేత నీపొత్తువిద్యావిధానమే ఆచరణీయమనియు అర్థికశాస్త్రవేత్త లేకగ్రీవముగ బల్కుచున్నారు. ఇట్లుండినను పాశ్చాత్యదేశముల నయితము జను లీవిషయమున నేకాభిప్రాయమున కేతెంచినవారలు కారు. సాంఘిక విషయముల ముందంజ వేయుచుండు పశ్చిమఖండవాసులే యిట్లుండ మనదేశమున నీసమస్య నంతసులువుగ బరిష్కరింపగలమా యను సంశయము మనవారలకు గల్గుట వింత కాదు. కావున మన మావిషయమున గర్తవ్యమాలోచింపవలసినసమయ మాసన్నమైనదనుట నిక్కువము.

మొదట మనదేశపు పూర్వచరిత్రను గమనింపవలయును అనాదినుండి వచ్చుచుండు మన సాంఘికాచార వ్యవహారముల బాటింపవలయును. మన జాతీయవ్యక్తిత్వము గాని, మన పూర్వసదాచారములుగాని వీడక, మన జాతీయాదర్శముల మఱవక, పూర్వపు దన్నునను విరళచేయక, నూతన సాంఘికపరిస్థితులకానుగుణ్యముగ గ్రొత్త పునాదులపై మన విద్యావిధానసౌధమును నిర్మింపగల్గితిమేని, మన జాతీయవిద్యాలయములు నూతనజాతీయాదర్శములకు నాకుభూములైయుండును. అప్పుడవి కేవలము పూర్వసాంఘిక విధానములను ప్రతిబింబితము చేయుటతో తృప్తినొందక ఉత్తమోత్తమములగు నాదర్శముల జూపుచు ప్రఖ్యాతి గాంచుచుండు దేశములలో మన దేశమునగూడ నొక్కదానిగ జేయగల్గును

బాధకములు

పొత్తుచదు వుచితమా, కాదా యను విషయము నాలోచించుటకుముందు స్త్రీ పురుషుల భౌతిక మానసిక విషయములనుండు సహజమైన భేదము నొకింత యోజించి వానింబట్టి పాఠశాలలందును, కళాశాలలందును స్త్రీ పురుషు లొక్కటిగ విద్యనభ్యసించుట తగునా యను నంశము ను జర్చింతము. బాల్యదశయందు బాలికాబాలకుల కంత భేదము కన్పట్టదు కాని బాలికలయెడ యౌవనము రెండుమూడు సంవత్సరములకుముందుగా సంభవించుట సత్యము. ఈకాలమున వారమిత వేగముగ నెదుగుదురు. అట్టిసందిగ్ధ సమయమున బాలికలకు కాయకష్టముగాని, మానసికశ్రమముగాని యధికమయ్యెనేని, వారు దేహారోగ్యమును గోల్పోయి మానసిక బలహీనులై చిత్తవిభ్రమాది జాడ్యములకు గుఱియయ్యెదరు. బాలురవిషయ మట్లుకాదు వారీ దశయందు కాయకష్టమును, మనఃపరిశ్రమను నెంతయైన సహింపగల్గియుందురు. కావున నీ దశయందు పొత్తుచదువు తగదని విశద మగుచున్నది.

ఇంతియకాక స్త్రీపురుషుల మానసశక్తుల విషయమున నయితము కొన్ని భేదము లున్నవట. బాల్యదశయందవి యంతగా కాన్పింపకపోయినను వా రెదిగినతరువాత నవి చెప్పక బహుల్పనుదుంసును. బాలురు సాధారణముగ నూతన నిర్మాణశక్తి కలిగి తమ వ్యక్తిత్వమును జూప కుతూహలులై యుందురు. స్త్రీ లట్లుకాదు. వారికి శ్రద్ధయెక్కువ. చెప్పినపని నెక్కువ యోపికతో జేయుచుందురు బాలికలు దృశ్యవిషయములయెడ నెక్కువయభిరుచి చూపగలరు. అదృశ్యవిషయములు వారికి సామాన్యముగ దలకెక్కవు. కావుననే బాలికలు భాషాప్రశంసలయందును, సారస్వత చర్చలందును అభినివేశము నెక్కువ గనబఱచుచుందురు. కాని గణితశాస్త్రమనిన వారికి సాధారణముగా దలనొప్పి వచ్చుచుండును. ఇట్లగుటచేత వీరి విద్యావిధానమున గొంత భేద ముండుట యుత్తమ మని తలంచుట కవకాశము కల్గుచున్నది.

సాధకములు

అయిన నీవిషయమున నమెరికా ఖండములోని మానసిక శాస్త్రజ్ఞులు భిన్నాభిప్రాయులై యున్నారు. మానసశక్తి విషయమున స్త్రీ పురుషుల కంత భేదము లేదనియు, పొత్తుచదువు సర్వవిధముల దగినదనియు వా రభిప్రాయపడుటచేత అమెరికాఖండమున బొత్తువిద్య కనువగు పాఠశాల లంతట సామాన్యములై యున్నవి.

పొత్తువిద్య కూడు ననుటకు మఱికొన్ని కారణముల జెప్పవచ్చును. సంపూర్ణపౌరజీవనమునకు విద్యయే ముఖ్యసాధనమగుటచేత బాలికాబాలకు లొక చోట గలిసిమెలిసి సమానపరిస్థితులలో జీవయాత్ర నడపుటకు దరిబీతగుట వారి భావిజీవనమున కెంతయో మేలుగ నందునుకదా. ఇట్టి సమిష్టిజీవనము వలన బాలుర కుచితప్రవర్తన యలవడుననియు, బాలికల కనావశ్యకమగు ఎక్కువ సిగ్గుబిడియముల వదలుకొని ధైర్యోత్సాహములతో బనిచేయ నేర్చికొందురనియు, అట్టి పాఠశాలలలో నేర్పడు మైత్రి కొందఱియెడ ప్రేమగా బరిణమించి యది శుభావహ వివాహములతో నంత్యమగుచుండు ననియు, వేఱువేఱు విద్యాశాలల సాగించుటకు చేయవలసిన వ్యయము తగ్గుటచేత ఉన్నత విద్యాశాలల బలపఱచి యేకొఱంతయు లేకుండ జరుపవచ్చుననియు జెప్పుచున్నారు. పొత్తువిద్య నభ్యసించినవారలు పెద్దవారయినపుడొండొరుల సుగుణముల సంఘజీవనమున కొసంగి

జాతి యున్నతికి దోహదమై యుందురనియు భావించుచున్నారు.

అనుభవము

వాదములు వేఱు, క్రియలు వేఱు. వాదరూపమున పొసగినట్టులవి మంచిచెడుగుల గొంత యోజించితిమి. క్రియారూపమున నది యెట్లుండుననదియు ఈ విధాన మాచరణలో నుండు దేశముల విద్యాప్రవీణుల యభిప్రాయములవలన మనకు గొంత తెలియగలదు. అమెరికా ఖండమున సుప్రసిద్ధుడగు లిండ్సే న్యాయమూర్తి (Judge Lindsay) పాశ్చాత్యవిషయమున జేసిన తీవ్రఖండన మందఱకును దెలిసినదే. డెన్వరు జువెనైల్ కోర్టు (Denver Juvenile Court) నందు జరిగిన విచారణలలో బహిరంగపడిన విషయముల నాలోచించిన యెడల నెట్టి వారలైనను భయకంపితులగుట తప్పదు. న్యూయార్కునగరమున సాల్వేషన్ ఆర్మీ (Salvation Army)కి సంబంధించిన మాతృగృహము (Maternity Home)న కధ్యక్షురాలగు ఎమిలీనేర్డు దొరసాని "ఇక్కాలమున నవివాహితలగు తల్లులలో (Unmarried Mothers) ౧౩-౧౮ సంవత్సరములలోపుగనుండు పాఠశాలల బాలికలు నూటికి నలుబదియిద్దఱున్నవారని వక్కాణించియున్నది. దీనికిక వ్యాఖ్యాన మెందులకు? పొత్తువిద్యాలయములలో గలుగుచుండు కష్టములవి విద్యార్థుల బుద్ధిభేదములవలన గాక సాంఘికవిషయముల చేతను, పరిపాలనావిషయముననుగలుగుచున్నవని యొకరనిరి. "పొత్తువిద్యాశాలలలోని బాలికల పనికంటె కేవల బాలికల విద్యాశాలలలోని బాలికల పనియే యెక్కువ తృప్తికరముగ నుండును" అని ఇంగ్లాండులో నొక పెద్ద బోధనాభ్యాసన కళాశాలాధ్యక్షురాలు వచించెను. "స్త్రీపురుషులకు ప్రత్యేక పాఠశాలలు తప్పక యుండవలయు" నని మరియొకరు చెప్పిరి. పొత్తువిద్యాశాలలో పనిచేసినవారలలో నొకరు "బాలురకును బాలికలకును వేఱువేఱుగ బోధించుటయే సుకర"మని నుడివిరి. ఈ విషయమున హిందూబాలికల నడుగ బరోడాలోని బాలికలును, కాశీ అలహాబాదు విశ్వవిద్యాలయ విద్యార్థినులును పొత్తువిద్య పనికిరాదనిరి.

మన పూర్వస్థితి

విద్యాధురీణుల యనుభవ మితర దేశముల నిట్లుండ మన దేశమున కర్తవ్యమెద్దియా యని యిక విచారింతము.

మొదట మన దేశపు చరిత్రనొకమారు జ్ఞప్తికి దెచ్చుకొని పూర్వకాలమున మనదేశమున విద్యావిధాన మెట్లుండెనో తెలిసికొందము. వేదకాలము నాటి విషయముల నాలోచింతము. ఆకాలమున గళలు, శాస్త్రములు మిక్కిలి యభివృద్ధి పొందియుండెను. విద్యావిషయమున గార్యము చురుకుగ జరుగుచుండెను. అప్పటి సంఘమున విద్య కేయభ్యంతరము లుండినవి కావు. స్త్రీలకు రాణివాస పద్ధతి లేదు. వేదములనుబట్టి చూచినను, మంత్రములనుబట్టి యోజించినను స్త్రీ లన్నిదశల యందును బురుషులతో సమానముగ వేదముల జదువుచు, మంత్రపఠనము గావించుచు నుండెడివార లని తెలియవచ్చుచున్నది. ఇంతియకాక స్త్రీలు బహిరంగ చర్చలలో గూడ బాల్గొనుచుండిరట! తత్త్వ విచారమున యాజ్ఞవల్క్యునితో గార్గీదేవి బహిరంగ సభలో వివాదము సల్పెను. మైత్రేయి, లీలావతి మొదలయిన నారీమణులు తమ బుద్ధికుశలతచేతను, పాండిత్య వైభవముచేతను నాకాలమున వాసిగాంచి యుండిరి. ఆ యున్నతదశ కప్పటికాలమున నే దేశీయులు కూడ వచ్చియుండలేదు. అట్లగుటచేత వేదయుగమున స్త్రీలు జ్ఞానవతులయి, విజ్ఞులగు తమభర్తలతో సమానముగ మెలగుచు దమవ్యక్తిత్వమును బోగొట్టుకొనక స్వేచ్ఛతో దమ యభిప్రాయముల దెలియబల్కుచుండిరనుట సత్యము.

బుద్ధునికాలమున స్త్రీలస్థితి దాదాపుగ నట్లేయుండినది. దేశమున నెన్నియో మఠములు ప్రబలి యవి విద్యాపీఠములై యుండినవి. దూరదేశములనుండి సయితము బాలికాబాలకులేతెంచి ఆకాలపు గళలయందును, శాస్త్రములయందును జ్ఞానము నార్జించికొనుచుండిరి. మిథిలాదేశమునందలి గౌతమమఠమునందును, విక్రమశిలామఠమునందును నాఱు కళాశాల లుండెనియు, అప్పటికే స్త్రీపురుషుల విద్యాప్రణాళికలయందు గొంత భేద మేర్పడియుండెననియు దెలియవచ్చుటయే కాక, ఈమఠమునగు స్త్రీపురుషులు కలిసి యొకటిగా విద్య నభ్యసించుచుండిరనియు విదితమగుచున్నది.

ఈ పరిస్థితులు మధ్యయుగమున మాఱుట తప్పదయ్యెను. స్త్రీవిద్య యెడ ముఖ్యముగా నీమార్పులు కలిగెను. మహమ్మదీయులు మన దేశము నాక్రమించికొని దానిని బరిపాలింప సాగిరి. వారివెంట రాణివాసపద్ధతియు నేతెంచెను. అందుచేత మహమ్మదీయ రాజుల పరిపాలనమున నుండిన యుత్తర హిందూస్థానమున రాణివాసపద్ధతి ప్రబలెను. కాని వారికి వశముకాని దక్షిణాపథంబునను, మహారాష్ట్ర దేశంబునను అది యంతగా వ్యాపింప గల్గినది కాదు. ఇక్కారణమున స్త్రీవిద్య సన్నగిల నారంభించెను. ఇందులకు దోడుపడిన కారణములు బాల్యవివాహములు, కులభేదములు, విధవావివాహనిరసనములునని చెప్పవచ్చును. ఇట్లగుటచేత స్త్రీవిద్య పసితనమునందే నిలిచిపోవుటవలన బాలికలకు వివాహానంతరము భర్తలయింట వృద్ధస్త్రీలేర్పాటు చేయు వ్రతాదులు, పూజాపురస్కారములు మొదలగువానివలన గల్గు నాధ్యాత్మిక శిక్షయే విద్య యగుచుండినది. కావున నవీనప్రకృతిశాస్త్రవిజ్ఞానముకాని, నూతన సారస్వతకళాపరిచయముగాని వారికి లభ్యమగుట దుస్తరమయ్యెను.

ఈ స్థితి మనదేశమున రమారమి ౧౯౧౯-వ సంవత్సరమువరకు జరుగుచుండినదనియే చెప్పవచ్చును. ఆసంవత్సరమున రాజకీయ సంస్కరణములు మన దేశమున ప్రవేశించె. దేశమునంతట రాజకీయసంచలన మేర్పడె. దానిఫలితముగ సంఘవిషయముల బురుషులదృష్టిపథము మారజొచ్చె. రాజకీయపరిస్థితులు మారినపుడు ప్రజలకు, ముఖ్యముగా నూతనవిద్యనెఱుంగని స్త్రీలకు ఓటు (Vote) నిచ్చు స్వాతంత్ర్యము చేకూరినపుడు స్త్రీలు విద్యావతులై పురుషులకు దోడుపడినగాని నూతన పరిస్థితులవలన గలుగవలసిన లాభము చేకూరదని విశాలదృష్టిగల పురుషులు స్త్రీవిద్యయెడ క్రియారూపమున దమ సానుభూతిని జూపుటచేత, గతించిన శతాబ్దమున స్త్రీవిద్య గంతులతో నభివృద్ధి గాంచినది. దాన నున్నతవిద్యకు గిరాకి హెచ్చినది. స్త్రీల కున్నతవిద్యాశాల లంతట స్థాపింప


బహువలయు నను సాంఘికోద్యమ మారంభమయినది. ఈ నూతనసమస్య నెట్లు పరిష్కరింపవలెనా యని కొందఱు విజ్ఞులాలోచించుచున్నారు. పొత్తువిద్యావిధానమే నూతన పరిస్థితులకు దగిన దని కొందఱు భావించుచున్నారు. "అది సరికాదు. అట్లొనర్చితి మేని భారతీయసంఘమున నింతవఱకెన్నడును లేని స్త్రీస్వాతంత్ర్యము, స్త్రీ పురుష సమాగమ సఖ్యముల కాస్పదమగు తరుణములను అధికముగ గల్పించినవార మగుదుము. అట్టిస్థితులు మనసంఘమున లేవుకదా, వాని నిపుడు నూతనముగ జొప్పించుటచేత సంఘశ్రేయమునకు మంచిదా" అను సందియము విజ్ఞులలో గొందఱకు గల్గుటచేత వారిపొత్తువిద్యయెడ సానుభూతిని జూపకున్నారు.

ప్రస్తుత కర్తవ్యము

స్త్రీలోకమం దిపు డధికసంచలనము కన్పడుచున్నది. ప్రాతపద్ధతులు, ప్రాతయాచారములు మూలలో బడి ప్రకృతిశాస్త్రజ్ఞానము పాశ్చాత్యనాగరకత లనువన్నులచే దప్తమగుచున్నవి. కులభేదబంధనములు సడలుచున్నవి. శారదాచట్టము బాలికల వివాహ వయఃకాలము నెక్కువజేసియున్నది. స్త్రీలు స్వచ్ఛంద జీవనము నభిలషించుచున్నారు. కావున జీవనాధారమునకైన ప్రాకులాటలు పురుషుల బాధించునట్లు స్త్రీలగూడ బాధించుచున్నవి. ఇట్టిస్థితిలో మనము కర్తవ్య మాలోచింపవలయును. ఈసమస్యను బరిష్కరింప వలసినవారు స్త్రీలా, పురుషులా యను సంశయ మిపు డంతగా బాధింప బనిలేదు. కాలక్రమమున స్త్రీలే దీనిని బరిష్కరింతురు. ప్రకృతపరిస్థితిలో బురుషులే దీనికి దగిన సమాధానము చెప్పవలసియున్నది.

ఆలోచించిచూడ బాల్యదశయందు దేహనిర్మాణమున గాని, మానసతత్త్వమున గాని బాలికాబాలకుల కంత భేదము లేకుండుటచేత పొత్తువిద్యయే యుక్తమని చెప్పవచ్చును. ఈ కాలమున బాలికా బాలకులొకచోట విద్యనభ్యసించుచు నొండొరులు గలసి మెలసి యుండవచ్చును. ఇట్లగుటచేత విద్యాశాలలకగువ్యయము తగ్గును. ఈవిషయమున భేదాభిప్రాయము లేదుగాన నిది యనుసరణీయమగు విధానమగును. రెండవదశయె యౌవనదశ. ఈ దశయందు బాలికలు త్వరగా నెదుగుదురు. దేహనిర్మాణభేదములు మాత్రమేకాక మానసభేదములు కూడ గన్పట్టుచుండును. కావున నీదశయందు విద్య వేఱువేఱుగ నిచ్చుటయే తగియుండును. ఇంతియకాక స్త్రీ లెక్కువ స్వాతంత్ర్యములతో మెలగుచుండు పశ్చిమఖండములలోనే పొత్తువిద్య యనుభవముచే బనికిరాదని తలంపబడుచుండ మనదేశమున నిపు డట్టి పద్ధతిని ప్రవేశపెట్టు టెంతయు ననర్థదాయకమగునను టకే సందియము నుండదు. మఱియు మనవారలలో స్వచ్ఛందజీవనులైయుండువారల సంఖ్య యింకను నత్యల్పము. అధికసంఖ్యాకులకు వివాహమే పరమాదర్శముగ నుండుటచే గృహిణులకుచితమగు విద్య గావలసియుండును. గృహకృత్యనిర్వహణమున కుపయుక్తములగు సంగీతము, పాకశాస్త్రము, కుట్టుపని, ఆరోగ్యశాస్త్రము, చిత్రకళలు ప్రాయికముగ నేర్పి, వారల మంచిగృహిణులుగను, సన్మాతలుగను చేయవలయును. కావున నీదశయందు ప్రత్యేక విద్యావిధానము, ప్రత్యేక విద్యాశాలలు ఉత్తమములు. స్వచ్ఛంద జీవనము నభిలషించు యువతుల విద్యావిషయమున నే బాధయు నుండదు. అట్టివారు యువకులతో గలిసి, వారివలె విద్య నభ్యసించి, పాశ్చాత్యదేశముల నుండునట్లు స్వతంత్రజీవన లయి యుండవచ్చును. అట్టివారలకు ప్రత్యేకవిద్యాశాలల యావశ్యకత ముండదు. కళాశాలావిద్యావిషయమున నంత బాధ యుండదు. యువతీ యువకులు యుక్తవయస్కులై మంచిచెడ్డల నెఱిగినవారయి యుందురుగాన వీ రేకముగ గళాశాలలో జదువవచ్చును. వీరిసంఖ్య యింకను జాలకాలము తక్కువగానుండక తప్పదు గనుక ప్రత్యేక కళాశాలల సాగించు వ్యయము చాల వఱకు తగ్గును.

కావున బాల్యదశయందు పొత్తువిద్యయు, యౌవనదశయందు ప్రత్యేకవిద్యయు, కళాశాలలందు మరల బొత్తువిద్యయు నిప్పుడు మన దేశమునకు దగిన పద్ధతులని నిరూఢిగ జెప్పవచ్చును.



S. S. S.

రాజప్రతినిధి : గవర్నరుజనరలు

నూతన రాజ్యాంగ విధానము

భావరాజు సత్యనారాయణ

బ్రిటిషుప్రభుత్వము మనకు విధించిన నూతన భారతరాజ్యాంగ విధానము ఒక అపూర్వనాటకమునుబోలి యున్నది. ఇందు కథానాయకుడు రాజప్రతినిధి, గవర్నరు జనరలు అను నామధేయములతో వర్ధిల్లును. ప్రతి రంగమునందును పలువిధములగు వేషములతో నతడు ప్రకాశించుచుండును. భక్తులను రక్షించుకొరకును, దుష్టులను శిక్షించుకొరకును, బ్రిటిషు భూభార బాధ్యతలను నిర్వహించుటకును ఇతడు ప్రతిరంగమునందును ప్రత్యక్ష మగుచుండును. ఇట్టి యీ కథానాయకుని పాత్రను కడు శ్రద్ధతో గమనించుట మన కెల్లరకును ఆవశ్యకము.

నూతన రాజ్యాంగశాసనము భారతదేశమున ఫెడరేషనును స్థాపింపబోవుచున్నది. ఈ ఫెడరేషనుకు గవర్నరు జనరలును ప్రధాన రాజకీయాధికారి(Head of the Government)గా నియమింతురు. ఫెడరలు ప్రభుత్వవిధానము ప్రస్తుతమురాష్ట్రములలో వ్యవహరింపబడుచున్న ప్రభుత్వమును బోలియుండును. దీనినే ద్వంద్వప్రభుత్వము (Diarchy) అందురు. మినహాయింపు అంశములను(Reserved Subjects)గవర్నరు జనరలు మంత్రులతో నిమిత్తము లేకుండ తానే పరిపాలించును. ఈ అంశములకు సంబంధించిన విధి కృత్యములను (Duties and Functions) నిర్వహించుటకుగాను గవర్నరు జనరలుకు సలహాదారులు (Counsellors) ఉందురు. స్వాధీనము చేయబడిన అంశములను (Transferred Subjects) గవర్నరు జనరలు మంత్రుల యనుమతిచొప్పున పరిపాలించును. ఇవిగాక వైస్రాయిఅధికారములను - అనగా సార్వభౌమునికి సంస్థానాధిపతులమీద గల అధికారములను(Powers of Paramountcy) గవర్నరుజనరలే రాజప్రతినిధి అను పేరుతో నిర్వహింపవలసియున్నది. ఈ కారణములవలన భారతప్రభుత్వ విధానమునందు గవర్నరు జనరలు త్రిపాత్ర ధారి యగుచున్నాడు :

i గవర్నరుజనరలు ప్రత్యేకము-మినహాయింపు అంశములు (Governor General and Reserved Subjects)

ii గవర్నరు జనరలు, మంత్రులు - స్వాధీనపు అంశములు (Governor- General and Ministers-Transferred Subjects)

iii రాజప్రతినిధి- సార్వభౌముని అధికారములు (Viceroy-Powers of Paramountcy)

ఇట్టి విధానము ఏరీతిగా పరిణమించునో సావధానముగా పరిశీలించుటయే యీ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము.

రాజప్రతినిధి- సార్వభౌముని అధికారములు

ప్రస్తుతము అమలులో నున్న ఆచార సంప్రదాయము ప్రకారము స్వదేశసంస్థానములపైన (Indian States) సార్వభౌముడు (Emperor) చెలాయించు అధికారముల నన్నిటిని గవర్నరుజనరలు - కార్యనిర్వాహకవర్గము కలిసి (Governor General in Council) నిర్వహించుచున్నారు. ఫెడరేషను ప్రారంభమయిన తరువాత గవర్నరుజనరలు-మంత్రుల సంయుక్తాధికారమునకు లోబడియుండవలసివచ్చు ననియు, అట్టిచో తమ సంస్థానముల కెట్టి ముప్పువాటిల్లు ననుభయము

చేతను, వైస్రాయి అధికారములను గవర్నరు జనరలు నిత్యకృత్యములను స్పష్టముగా విడదీసి వేరుచేయవలసిన దని సంస్థానాధీశ్వరులు కోరిరి. బట్లరుకమిటీ వారు తమనివేదికయందు సంస్థానాధిపతులు కోరినట్లు 'గవర్నరు జనరలు కౌన్సిలు గాక వైస్రాయిగారే యికముందు సార్వభౌమునిఅధికారములను చెలాయింపవలసిన' దని తీర్మానించిరి. నూతన-ఇండియాచట్టమందు ఈతీర్మానమున కనుగుణముగా వైస్రాయినే సార్వభౌముని ప్రతినిధిగ నియమించిరి.

ఫెడరేషనుకు సంస్థానాధిపతులు తమ ఒడంబడికపత్రముల మూలముగా (Instruments of Accession) వశముచేసిన అంశములందుగాక మిగిలిన అంశములందు సార్వభౌమునికి సంస్థానములపైన గల అధికారములను సార్వభౌముని ప్రతినిధిగా వైస్రాయి నిర్వహించును

వైస్రాయిపనులను, అధికారములను ఇవి యని నిర్ధారణచేయుట కష్టము. సంస్థానాధిపతులు సార్వభౌముని అధికారమును స్పష్టముగా నిర్ధారణచేయవలసిన దని కోరగ, బట్లరుకమిటీవారు అది వీలులేదని తెలిపిరి.

"Paramountcy must remain paramount; it must fulfil its obligations defining or adopting itself according to the shifting necessities of the time and the progressive development of the States"

(Butler Committee Report.)

ఏ పత్రమునందును స్పష్టీకరింపబడని యీసార్వభౌముని అధికారములను వైస్రాయి తన విచక్షణా వివేకముతో (Discretion) చెలాయించును. ఏఅంశమునందుగాని సార్వభౌమునకు అధికారము గలదని సూచించుటయందు వైస్రాయిబుద్ధిచాతుర్యములు వెల్లడియగును. వైస్రాయి తనంతటతానే సార్వభౌముని ప్రతినిధియై, ఆయనతరఫున ఆ అధికారములను నిరూపించును. సాధారణముగా వైస్రాయి కృత్యములు మూడుఅంశములందు విడివిగా నుండును :

1 సంస్థానాధిపతులకు ఒకరితో నొకరికి గల ఉత్తర ప్రత్యుత్తరములందును, వాటికి సంబంధించిన విషయములందును గల పరిశోధనాధికారము.

2 సంస్థానాధిపతులకు అభయమొసంగుట, వారి సంస్థానములను రక్షించుట మొదలగు వ్యవహారములు

3 అక్రమ పరిపాలన, దుష్ప్రవర్తన సందర్భమున జోక్యము కలుగజేసికొనుటకు అధికారము.

ఈ సందర్భములందు వైస్రాయిఅధికారము చాలఅధికముగా నుండును.

వైస్రాయి అను పదము ఏచట్టమునందును కనబడదు. ఆచార సంప్రదాయములనుబట్టి యీ పేరు భారత రాజ్యాంగసంస్థలలో వ్యవహరింపబడుచున్నది; సార్వభౌముని ప్రాతినిధ్యమును తెలియజేయుచుండుట వలన వాడుకలోనికి వచ్చినది.

గవర్నరు జనరలే యింతవరకు ఈ నామముతో గూడ పిలువబడుచున్నాడు. కాని యికముందు గవర్నరు జనరలుకు కార్యభారము అధికమగునని తోచినయెడల వైస్రాయిగా మరియొక అధికారిని నియమించుటకు అవకాశము కలదు. సాధ్యమైనంతవరకు గవర్నరు జనరలు వైస్రాయి నిత్యకృత్యములను ఒక్కడే నిర్వహించునని తోచుచున్నది.

గవర్నరుజనరలు - మినహాయింపు అంశములు

ఫెడరేషనులో మినహాయింపు అంశములను గవర్నరు జనరలు తన ఇంగితజ్ఞానముతో పరిపాలించు నని పైన చెప్పబడెను. ఆ మినహాయింపు అంశము లేవనగా

(1) దేశరక్షణశాఖ (Department of Defence)

(2) విదేశ రాజ్యాంగ శాఖ (Departmentof ExternalAffairs)

(3) మతాచార శాఖ (Department of Ecclesiastical Affairs)

ఇవిగాక గవర్నరుజనరలు ప్రత్యేకపు తనిఖీక్రింద (1) బ్రిటిషుబెలూచిస్తాను; (2) కమీషనరురాష్ట్రములు; (3) చట్టమునందు గవర్నరు జనరలు బాధ్యతకు లోబడిన విషయములును పరిపాలింపబడును. ఈ అంశముల పరిపాలనాబాధ్యత గవర్నరు జనరలు వహించి, భారత రాజ్యాంగ కార్యదర్శి (Secretary of State for India) మూలముగా బ్రిటిషు పార్లమెంటుకు సమాధానము చెప్పవలసి యున్నది. ఈ కార్యములను చక్కబెట్టుటయందు గవర్నరు జనరలుకు సహాయము కావలసియున్నది. అందుచేత అతనికి ముగ్గురు సలహాదారులను నియమించుటకుఅధికార మొసంగబడెను. ఆ సలహా

దారుల జీతములు, ఉద్యోగపు షరతులు బ్రిటిషు మంత్రివర్గముయొక్క ఆర్డర్ల మూలముగా నిర్ణయింపబడును. ప్రతికౌన్సిల్లరు ఉద్యోగరీత్యా (Ex-officio) ఫెడరలు శాసనసభలకు (Federal Chambers of Legislature) లదనపు ప్రతినిధిగా నియమింపబడును. వోటింగుహక్కుతప్ప తదితరహక్కులన్నియు వీరికి ఉండును. అన్నిచర్చలందును, వాదములందును వీరు పాల్గొనవచ్చును గవర్నరుజనరలుకు తప్ప వీరు మరియెవరికిని జవాబుదారీ కాదు. రిజర్వుడు డిపార్టుమెంటుల పరిపాలనా విషయములందు శాసనసభలలో వీరు గవర్నరు జనరలు ప్రతినిధులుగా (Spokesmen) పనిచేయుదురు.

ఈ రిజర్వుడు డిపార్టుమెంటుల పైన ప్రస్తుత రాజ్యాంగ విధానము ప్రకారము గవర్నరు జనరలు కౌన్సిలుకు గల అధికారమంతయు నూతన చట్టము ప్రకారము గవర్నరు జనరలుకు ప్రత్యేకము ఒసగబడెను. దేశరక్షణ బాధ్యత అంతయు గవర్నరు జనరలుమీాద ఆధారపడి యున్నది. ఇప్పటివలెనే సార్వభౌమునిచే ప్రధాన సేనాధిపతియొకడు నియమింపబడును. నూతనచట్టము ప్రకారము ఇతనికి శాసనసభలలో ప్రతినిధిగానుండుటకు గాని, చర్చలందు పాల్గొనుటకుగాని అధికారములేదు. గవర్నరు జనరలు ఆజ్ఞకు లోబడి ఇతడు దేశరక్షణ కార్యములను చక్కబెట్టవలెను. దేశరక్షణయందు ప్రస్తుతము పార్లమెంటుకు గల అధికారము నూతన రాజ్యాంగవిధానమందు గవర్నరు జనరలుకు స్వాధీనము చేయబడెను. అనగా భారతదేశరక్షణనిమిత్తమని రూఢిచేసి, విదేశములలో యుద్ధములకు ఇండియాసైన్యమును పార్లమెంటుఆజ్ఞ అక్కరలేకనే పంపుటకు గవర్నరుజనరలుకు అధికారమొసగబడెను. కాని తుదిని గవర్నరుజనరలు తాను నిర్వహించు అన్ని కార్యములకు పార్లమెంటుకు జవాబుదారీగా ఉండవలెను.

విదేశరాజ్యాంగశాఖ చాల ముఖ్యమైనది. ఇందు గవర్నరుజనరలుకు విశేషమైన అధికారము కలదు. ఇతరదేశములతో వర్తకవాణిజ్యపు టొడంబడికలను నిర్ణయించుటకును, విదేశములందు వాణిజ్యప్రతినిధులను (Commercial Agents), రాజ్యప్రతినిధులను (Consuls)నియమించుటకును గవర్నరుజనరలుకు ప్రత్యేకము అధికారము కలదు. ఈశాఖ రిజర్వుడు అయియుండుటవలన గవర్నరు జనరలు భారతదేశవిదేశవ్యవహారములన్నింటినితనయిష్టమువచ్చినట్లుచక్కబెట్టవచ్చును. కాని భారతరాజ్యాంగ కార్యదర్శి అదుపాజ్ఞలకు లోబడి, పార్లమెంటు అభిమతమును నెరవేర్చుటకు గవర్నరుజనరలు బాధ్యుడై యున్నాడు.

మతాచారశాఖ అంత ప్రముఖమైనది కాదు. ఈడిపార్టుమెంటు భారతీయుల మతాచారములను సంరక్షించుటకు నియమింపబడలేదు. ఉద్యోగరీత్యా భారతదేశమునకు దయచేసిన బ్రిటిషువారియొక్క (సైనికులు,సివిలుఉద్యోగులు) మతములు, ఆచారములు సరిగా వ్యవహరింపబడునట్లు చూచుట యీశాఖయొక్క ప్రధానోద్దేశ్యము. ఈ డిపార్టుమెంటు ఖర్చులు ౮౦ లక్షల రూపాయలకు మించకూడదని చట్టమునందు నిర్ణయించిరి.

ఇవిగాక గవర్నరుజనరలుయొక్క విచక్షణావివేకమునకు అనేకాధికారములను వశముచేసిరి.

గవర్నరు జనరలు - మంత్రులు

మంత్రులకు స్వాధీనము చేయబడిన శాఖలను గవర్నరు జనరలు మంత్రుల సహాయముతో పరిపాలించవలెను. మినహాయింపు అంశములు కానివి అన్నియును మంత్రులస్వాధీనమయిన విషయములుగా పరిగణింపవచ్చును — రివెన్యూ, ఆర్థికము, వాణిజ్యము, రైల్వేలు, విమానములు, దేశాభివృద్ధి (విద్య, ఆరోగ్యము మున్నగునవి). ఈ శాఖల పరిపాలనా బాధ్యతను వహించు మంత్రివర్గము పదిమందికంటె మించకూడదు.

తన ప్రత్యేక బాధ్యతలకు (Special Responsibilities) మంత్రుల సలహా వ్యతిరేకముగా తోచిన యెడల గవర్నరుజనరలు మంత్రుల సలహాను 'తోసిరాజ'ని తన విచక్షణజ్ఞానమును ఉపయోగించి కార్యములను చక్కబెట్టవచ్చును.

మంత్రులు గవర్నరు జనరలుచే నియమింపబడి వారి ఉద్యోగములకు గవర్నరు జనరలు దయకుపాత్రులై యుందురు. నియమింపబడిన మంత్రులు ఆరునెలలలోపున ఫెడరలు శాసనసభలకు ప్రతినిధులుగా ఎన్నుకొనబడవలెను; లేనిచో మంత్రిపదవిని గోల్పోవుదురు. గవర్నరు జనరలు నియమించుట అనగా శాసన



కాకినాడలో జమీందారు పైడా వెంకట నారాయణగారి ఆతిధ్యమును స్వీకరించునవసరమున



రాజమహేంద్రవరమున పెద్దలతో ఇష్టాగోష్ఠి.



తమ జన్మదినోత్సవమునాడు శుభాశంసనల నందుకొనుట

ఒంగోలు జిల్లాబోర్డువారి సన్మానపత్రము పరిగ్రహించుట




శ్రీ కాశీశ్వరరావుగారి యింటిలో విందుసందర్భమున



బెజవాడ ఆంధ్ర జింఖానా క్లబ్బు ఆవరణలో బ్రహ్మాండ బహిరంగసభ

కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్ర దేశసంచారము



బెజవాడ స్టేషనువద్ద దర్శనాకాంక్షతో సమావేశమయిన జనసమూహమున నొకభాగము



విజయనగరములో బహిరంగగోష్ఠి



నాయడుపేటలో స్వాగతస్వీకరణము



నాయుడుపేటలో బహిరంగసభ



నాయుడుపేటలో నుపన్యాసము

వెంకటగిరిలో సమ్మానము

సభలయందు ఘనత, ప్రాముఖ్యత వహించిన ప్రతినిధిని పిలిచి అతనిని మిగిలిన మంత్రులను ఎన్నుకొనమని చెప్పట. దీనినే కేబినెటును స్థాపించుట యందురు. మొదటి మంత్రుల జీతములు గవర్నరు జనరలుచే నిర్ణయింప బడును. మంత్రులు గవర్నరు జనరలుకు ఇచ్చు సలహాలను విచారణచేయుటకు న్యాయస్థానములకు అధికారము లేదు.

రాజనిర్దేశపత్రము (Instrument of Instructions) గవర్నరు జనరలు తనమంత్రులతో నేరీతిగా ప్రవర్తింపవలెనో ప్రకటించును. అట్లు ప్రవర్తింపలేదను పక్షమున గవర్నరు జనరలు అధికారము అధర్మమునుగాను, అక్రమముగాను ప్రవర్తింపబడదు. ముసాయిదా రాజనిర్దేశపత్రము నందు (Draft Instrument of Instructions) గవర్నరు జనరలు తన మంత్రులను ఎన్నుకొను విధానము వివరింపబడెను. "శాసనసభయందు బలాధిక్యము, తమతీర్మానములను జయప్రదముగా కొనసాగించు శక్తి కలిగి మంత్రిత్వ బాధ్యత వహింపగల వారిని మాత్రమే గవర్నరుజనరలు తనమంత్రులుగా నియమింపవలెను; సాధ్యమైనంతవరకు ఫెడరేషనులో జేరిన సంస్థానములకు (Federated States) ప్రధానమైన అల్పసంఖ్యాకులకు (Important Minorities) ప్రాతినిధ్యము నొసగవలెను. ఈ మంత్రులను నియమించుటలో గవర్నరుజనరలు ముఖ్యముగా సమిష్టి బాధ్యతాభావమును (Joint Responsibility) పెంపొందించుటకు అనువగు వాతావరణమును కలుగజేయవలెను."

మంత్రులు, కౌన్సెలర్లు ఏరీతిగా మెలగవలెనో, అందు గవర్నరు జనరలు ధర్మములెట్టివో రాజాజ్ఞపత్రమునందు ఇట్లు వివరింపబడెను: "గవర్నరుజనరలు, సలహాదారులు, మంత్రులు- వీరు ఐకమత్యము కలిగి, ఒకరితో నొకరు స్వేచ్ఛగా పరిపాలన కార్యములను గురించి సంప్రతించుటకు ప్రయత్నించవలెను. ఈ అన్యోన్యతను గవర్నరుజనరలు పెంపొందింపవలెను." "దేశరక్షణ శాఖయందు భారతీయులను ఉన్నతోద్యోగములందు నియమించుట, ఇండియా సైన్యమును పరదేశములకు పంపుట మున్నగు విషయములలో గవర్నరు జనరలుకు మంత్రుల సలహాను తీసికొను బాధ్యత కలదు." ఈ ఉద్దేశము లన్నింటికి గవర్నరు జనరలు బాధ్యుడై పరిపాలించవలెను.

మంత్రివర్గము కార్యనిర్వహణమును త్వరితముగాను, జయప్రదముగాను జరుపుటకు కొన్ని నిబంధనలు, కట్టుబాట్లు అవసరము. అట్టినిబంధనలను చేయుటకును, డిపార్టుమెంటులన్నిటిని మంత్రివర్గమునందు విభజించు విధానమును (Port-folio system) నిర్ణయించుటకును గవర్నరు జనరలుకు అధికారమొసగబడెను. ఫెడరల్ప్రభుత్వమునకుగాని, గవర్నరు జనరలు ప్రత్యేకబాధ్యతలకుగాని సంబంధించిన విషయములందు గవర్నరుజనరలుకు కావలసిన భోగట్టా యావత్తును తెలియపరచుటకు ప్రభుత్వకార్యదర్శులు (Secretaries of various departments) బాధ్యులై యుందురు. తనకు కావలసిన సెక్రటరీలను, గుమాస్తాలను నియమించుటకు గవర్నరుజనరలుకు అధికారము కలదు.

ప్రత్యేక బాధ్యతలు

గవర్నరుజనరలు ఫెడరలు ప్రభుత్వపరిపాలనలో కొన్ని ప్రత్యేక బాధ్యతలను వహింపవలెను. వీనినే సామాన్యముగా సేఫ్ గార్డ్సు (Safe-guards) అని అందురు. అవి:

(1) దేశమునందు శాంతి క్రమపద్ధతికి భంగము కలుగకుండ కాపాడుట.

(2) ఫెడరలు ప్రభుత్వముయొక్క ఆర్థిక ప్రతిష్ఠా స్థానమును నిలబెట్టుట.

(3) అల్ప సంఖ్యాకుల సవ్యమైన హక్కులను కాపాడుట.

(4) ఇండియా సివిలు సర్వీసు ఉద్యోగీయులయొక్క న్యాయమైన హక్కులను కాపాడుట.

(5) వాణిజ్యవిచక్షణకు సంబంధించిన చట్టములమీద కార్యనిర్వాహకవర్గమునకు గల హక్కులను చేకూర్చుట.

(6) గ్రేట్బ్రిటను నుండిగాని, బర్మానుండిగాని ఇండియాకు దిగుమతియగు వస్తువులపైన శిక్షారూపమైన విచక్షణతో సుంకములను విధింపకుండ నివారించుట.

(7) సంస్థానములకును, తదధిపతులకును గల హక్కులను, గౌరవములను కాపాడుట.

(8) గవర్నరుజనరలుకు ప్రత్యేకము - అనగా అతని విచక్షణజ్ఞానముచే పరిపాలింపబడుటకు - మినహాయించిన అంశముల ప్రభుత్వనిర్వహణమునకు తగిన సాధనములను చేకూర్చుట.

ఈ బాధ్యతలవలన గవర్నరుజనరలు మంత్రుల సలహాలను పెడచెవినిబెట్టి, తన కుశాగ్రబుద్ధితో నిరాఘాటముగా నిరంకుశాధికారమును చెలాయింపవలసియున్నది.

గవర్నరు జనరలు-శాసనసభలు

గవర్నరు జనరలుకు శాసనసభలందు గల అధికారములను గూడ గుర్తించుట అవసరము. శాసనసభలు సమ్మతించిన ప్రతి చట్టమునకు గవర్నరు జనరలు తన సమ్మతిని తెలుపుటకుగాని, అసమ్మతిని తెలుపుటకుగాని, సార్వభౌముని అనుజ్ఞకు ప్రత్యేకించుటకుగాని అధికారము కలదు. గవర్నరు జనరలు అనుమతి లేనిదే కొన్ని విషయములకు సంబంధించిన చట్టములను శాసనసభలయందు ఉపపాదించుటకు వీలులేదు. ఏ విషయములను గురించి కాని శాసనసభలందు జరిగెడి చర్చలు, వాదములు తన ప్రత్యేక బాధ్యతలకు వ్యతిరేకముగా నున్నట్లు తోచినయెడల అట్టి చర్చలను, తీర్మానములను, చట్టములను నిలిపివేసి, వాదములను చాలించి వాటిని రద్దుచేయుటకు గవర్నరు జనరలుకు అధికార మొసగబడెను.

అనిర్దిష్టాధికారములు (Residuary powers) గవర్నరుజనరలు వశముచేయబడెను.

ఆర్థికవ్యవహారములందు గవర్నరుజనరలుకు ఆఖరు అధికారము గలదు. గవర్నరు జనరలుయొక్క, మినహాయింపు అంశములకు సంబంధించిన ఉద్యోగీయులయొక్క జీతములను శాసనసభలు తగ్గించుటకు గాని, ఇవ్వకపోవుటకు గాని అధికారములేదు. అంచనా లెక్కలను తగ్గించినయెడల గవర్నరుజనరలు తిరిగి ఆ యావత్తు సొమ్మును చేకూర్చును. గవర్నరుజనరలు రాజకీయాధికారములకన్న ఈ ఆర్థిక సామ్రాజ్యాధికారమే బహుభీకరమైన దని చెప్పవలెను.

మంత్రుల సలహాతోను, అనుమతితోను చట్టతుల్యమగు ఉత్తరువులను (Ordinances) శాసించుటకును, మంత్రులతో నిమిత్తము లేకుండ తన విచక్షణజ్ఞానముతో కూడ చట్టతుల్యమగు శాసనములను శాసించుటకును, మంత్రులను, శాసనసభలను లెక్కచేయకుండ 'గవర్నరు జనరలు చట్టములను' ప్రకటన చేయుటకును, నిర్ణీతమైన రాజ్యాంగవిధానము నిష్ఫలమై కార్యభారములు కొనసాగనియెడల రాజ్యాంగవిధానమును మూడు సంవత్సరముల వరకును నిలిపివేసి తన నిరంకుశాధికారము చెలాయించుటకును గవర్నరు జనరలుకు సంపూర్ణాధికారమొసగబడెను. ప్రధానోద్యోగీయులను నియమించుటకు కూడ గవర్నరు జనరలుకు అధికారము కలదు. మంత్రుల యనుమతినొప్పన ఒక ఆర్థిక సలహాదారుని (Financial Adviser) గవర్నరు జనరలు నియమించును. ఈ ఆర్థిక సలహాదారు తన ఉద్యోగపరిమితికి గవర్నరు జనరలుదయకు పాత్రుడై యుండును. ఆర్థిక వ్యవహారములందు గవర్నరు జనరలుకు గల ప్రత్యేకబాధ్యతను నిర్వహించుటకు ఇతడు తోడ్పడును.

ఒక ప్రధాన న్యాయవాది (Advocate General) కూడ గవర్నరుజనరలుచే నియమింపబడును. గవర్నరు జనరలు తన యిష్టమువచ్చినపుడు ఇతనిని ఉద్యోగమునుండి తొలగింపవచ్చును. ఫెడరలు ప్రభుత్వమునకు చెందిన చట్టనిర్మాణకార్యములందు గవర్నరు జనరలుకు సవ్యమైన సలహాల నిచ్చుటకు నితడు బాధ్యుడగును.

ఫెడరలు రైల్వేబోర్డు అధికారులను, రిజర్వుబ్యాంకు అధికారులను నియమించుటయందు కూడ గవర్నరు జనరలుకు కావలసిన అధికారమొసగబడెను.

గవర్నరు జనరలుయొక్క ప్రాముఖ్యమును ఇంతస్వల్పమైన వ్యాసమున వర్ణించుట కష్టతరము. అతని అధికారములను ఒక పుస్తకమునందు ఇముడ్చుట కూడ దుర్లభమగునేమో! ఫెడరలు ప్రభుత్వమునకు గవర్నరుజనరలుఒక అంకుశమువంటివాడు. అతని యభీష్టముచొప్పున శాసనసభలు సమావేశమగును; ఆగిపోవును; పరిసమాప్తి నొందును. అతని యిష్టము వచ్చినపుడు శాసనసభలందుపన్యసించును; తనకు తోచినప్పుడెల్ల శాసనసభలకు సందేశములు పంపును. మంత్రివర్గముయొక్క సభలయందు గవర్నరు జనరలు అగ్రాసనాధిపత్యమును (తనకు నచ్చిన సమయములందు) వహించును.

ఇంతవరకు కేంద్రప్రభుత్వమునందు గవర్నరుజనరలుకు గల అధికారములను గ్రహించితిమి. ఇంక రాష్ట్రములందును, ఫెడరేషనులో చేరిన సంస్థానములందును అతనికి గల గూఢాధికారమును కూడ తెలిసికొనవలెను. రాష్ట్రాధికారులైన గవర్నర్లు, వారి నిత్యకృత్యముల కెల్ల గవర్నరుజనరలుకు జవాబుదారీగా నుండవలెను. గవర్నర్లందరును గవర్నరుజనరలు ప్రత్యక్ష-తనిఖీక్రింద పనిచేయుదురు. గవర్నరుజనరలు తలచిన ప్రతి కార్యమునకును వీరు చేదోడైయుండవలెను. దీనినే - అనగా నీ అన్యోన్యమునే కాబోలు ప్రొవిన్షియల్ అటానమీయందురు. ఫెడరలుఅధికారము సంస్థానములలో వర్తింపజేయుటకు గవర్నరుజనరలుకు ప్రత్యేకము అధికార మొసగబడెను. ఏ సంస్థానమైనను ఫెడరలుఅధికారమును ధిక్కరించినపుడును, ఫెడరలుకార్యములను ఆచరింపని సమయములందును గవర్నరు జనరలు తన విచక్షణ జ్ఞానమున కేమి తోచిన ఆ విధముగా ప్రవర్తింపవచ్చును. నూతన భారత రాజ్యాంగవిధానమున భారతదేశమును మూడు లోకములుగా భాగింతురు: బ్రిటిషురాష్ట్రములు, ఫెడరేషనులో చేరిన సంస్థానములు, ఫెడరలుప్రభుత్వము. ఈ మూడు లోకములలోను గల అధికారములనుబట్టి గవర్నరుజనరలుకు 'త్రిలోకసంచారి' అను నామ మిడిన ఆశ్చర్యము కలుగదు.

భారతీయులకు జవాబుదారీ కానట్టియు, పరదేశమునకు జెందినట్టియు వానికి గవర్నరుజనరలు పదవి నొసగి, తత్సంబంధమైన అధికారముల నొసగుటవలన అతడు భారత దేశాభ్యుదయమునకు తోడ్పడు నని రూఢిగా చెప్పజాలము. గవర్నరు జనరలు ప్రత్యేకబాధ్యతమి మంత్రుల కొసగిన అధికారములను నిరర్థకము చేయును. వారు శాసనసభలకు జవాబుదారీ కానేరరు. ఫెడరలు శాసనసభలలో సంస్థానముల ప్రతినిధులు గవర్నరు జనరలుకు పరిపాలనావిషయములలో సహాయముగ నుందురు. బ్రిటిషు ఇండియా యందు ప్రజాపరిపాలనాసంస్థను పెంపొందించుటకు గాని, దేశాభివృద్ధికి సంబంధించిన మార్పులను చేయుటయందుగాని, సంస్థానప్రతినిధులు బ్రిటిషు ఇండియాప్రతినిధులకు సహాయము చేయరు. సంఘబలములేని యీ శాసనసభలను గవర్నరుజనరలు లెక్కచేయక తన పరిపాలనమును కొనసాగించును. ఇట్టి భారతరాజ్యాంగవిధాన మనెడి రథమునకు గవర్నరుజనరలు ఆరితేరిన సారథి యగుచున్నాడు.

పైన వర్ణింపబడిన నూతనభారత రాజ్యాంగవిధానము భారతీయుల ఆశాలతలను పుష్పించి ఫలింపజేయునా యని సందేహము కలుగుచున్నది. భారతీయుని కెవ్వనికైనను గవర్నరుజనరలుపదవి నొసగినచో మనకు రాజ్యాంగవిధానముతో నిమిత్తము లేకయుండును; ప్రత్యేకబాధ్యతలు మనల నేమియు బాధింపవు. గాంధిమహాత్మునిగాని, మాలవ్యాజీనిగాని, జిన్నానుగాని, సప్రూనుగాని, మరి యేభారతీయునైనను గవర్నరు జనరలుగానియమించిననాడు మనము నూతనభారతరాజ్యాంగవిధాన చట్టమును జూచి భయపడ నక్కరలేదు. పరదేశీయుడు మనకు గవర్నరుజనరలుగా నున్నంతకాలము ప్రత్యేకబాధ్యత లేవిధముగా వ్యాఖ్యానము చేయబడునో, వాటివలన గవర్నరు జనరలు (బ్రిటిషు) అధికారము లేరీతిగా ప్రజ్వరిల్లునో, అతని నిత్యకృత్యము లెట్టిరీతిగా పరిణమించునో ఊహింపవచ్చును. బ్రిటిషుగవర్నరు జనరలు భారతదేశాభివృద్ధి కొరకు శ్రమపడుభావము కల్గి, వ్యక్తిస్వాతంత్ర్యము, వాక్స్వాతంత్ర్యమునుపాటించుచు భారతదేశమున అధినివేశ స్వరాజ్యము (Dominion Status) సాధించుటకు పాటుపడి ధర్మబద్ధుడగు ఆంగ్లరాజువలె ఉండినయెడల నూతన చట్టము కొంతవరకు రాణించును. కాని బ్రిటిషుప్రభుత్వమును ఆచంద్రార్కము, ఆ సేతుహిమాచల పర్యంతము భారతదేశమున నడిపించుటకు బ్రిటిషుగవర్నరుజనరలు ప్రయత్నించినయెడల ఈ రాజ్యాంగవిధానము గతి యేమగునో సూచించుట అనవసరము. కాబట్టి నూతనభారత రాజ్యాంగ విధానము ఫలించునా అను విషయము బ్రిటిషు గవర్నరు జనరలుయొక్క బుద్ధిచాతుర్యములు, విచక్షణాజ్ఞానము, సాహసౌదార్యములు, ఉదాత్తత, విశాలభావము మున్నగు సద్గుణములమీద నాధారపడియున్నది.



అంకితం

కొత్తపోకడలు అంటే
భయంలేనివాళ్లకు

***

అప్సర

శ్రీ మేనాకమనా
సుమనోదయ కోమల రమణా
కోరకహీరమణీరదనా
భారవికర పులకితకుసుమదా
ధారా జయ వసంత మాధవ—
విజయీభవ.

[ఓమూలనుంచి విలాసంతో, రెండో ప్రక్కకు నడిచిపోతుంది. తెర ఎత్తగా]

* ఒకటోరంగం *

[ఆశ్రమ ప్రాంత పుణ్యభూమి: విశాలమైన మఱ్ఱిచెట్టుమొదట వేదికమీద పలచని లేడి చర్మపు రజాయి జాగుగా పరచిఉంటుంది: ఒక చివరగా, అజంతా బొమ్మల్లో చూసే మధుకలశము, పానపాత్రమూ ఉంటవి: వాటి ప్రక్కన హుక్కా:

కొంచెందూరంలో, జాలువారుతూన్న సెలయేటి అంచున, అప్పుడప్పుడే అంకురిస్తూన్న బాలతృణాల్ని మునిపంట నొక్కుతూ, తిరుగుతూన్న ఆడలేడిని అనుసరించి, బాలకురంగం చెంగున గెంతుతూంది. విశ్వామిత్రుడు వేదికకు మరో అంచున ఠీవిగా కూర్చుని, ఆవంక చూస్తూంటాడు.

శిష్యుడు ప్రవేశిస్తాడు: కొంచెం బెదురుతూ దూరంగా నిలవబడి, ముందుకు రెండడుగులు వేసి, మళ్లా తటపటాయిస్తూ]

శిష్యుడు

జయము, జయము గురుపాదులకు!

విశ్వామిత్రుడు

[ఒక నిమిషం ఊరకుండి, తరువాత రవంత శిష్యుడి వైపుకు తిరిగి, చూసీచూడ*

నట్లుగా కొంచెం తల ఊపుతాడు రాజు దర్జాతో.]

శిష్యుడు

తమకోసం దూర్వాసమునీంద్రులు—

విశ్వామిత్రుడు

(పరధ్యానంగానే, చికాకుతో)

ఇప్పుడు వీలు లేదు : మరోమారు రమ్మను.

శిష్యుడు

మరి, వారు ఇప్పుడే—

విశ్వామిత్రుడు

పో.

[శిష్యుడు జంకుతూ వెనక్కి వెళ్లిపోతాడు. లోపల గలభా వినపడుతుంది—దూర్వాసుడు ముందుకు రాబోతూంటే, శిష్యుడు అడ్డుపడి వారిస్తున్నట్లు: క్రమంగా కేకలు దూరమౌతవి: తరువాత నిశ్శబ్దం.]

ఆ, చింతచచ్చినా పులుసు చావనంటూన్నదే? దేవతలందరూ నాకు జడిసి బ్రాహ్మణున్ని చేశారా? కాని, మళ్లా ఎంతలో మారిపోయినానూ? (లేచి, అటూ ఇటూ పచార్లు చేసివచ్చి మధువును సేవిస్తాడు; నిలుచునే హుక్కా గొట్టం అందుకుంటాడు.)

అవును, మారిపోయాను : మారిపోగలను. నా యథేచ్ఛావిహారం...లీల...(నవ్వి) నన్ను నేనే దిద్దుకుంటాను – మేనకకోసం –

[మేనక ప్రవేశిస్తుంది పదహారేళ్ల బాలెంతరాలు. మిసమిస లాడుతూంది. కొంచెం వెనుకగా ఒక అప్సర పొత్తిళ్లలో పిల్లను ఉంచుకువస్తుంది.

మేనకను చూసి అమితావేశంతో]

వచ్చావూ?

మేనక

[చిరునవ్వుతో సమీపించి, అతని భుజాల మీద చేతులువేసి, కళ్లల్లోకిచూస్తూ] ఆహాం.

విశ్వామిత్రుడు

ఐతే—తెచ్చావా?

మేనక

(అర్థంకానట్టుగా) ఏమిటి?

విశ్వామిత్రుడు

ఏమిటా? అంత వళ్లుమరచిపోయినావేం? చూశావా, ఎలా పెరిగిందో? (అని వాకంరోజుల మాపు కనబడుతున్న గడ్డం నిమురుకుంటాడు.)

మేనక

(తలవంచుకుని, నెమ్మదిగా) లేదు.

విశ్వామిత్రుడు

(ఉరుముతూ) ఎందుచేత?

మేనక

మరే—

విశ్వామిత్రుడు

మరీలేదు, గిరీలేదు, ఆమాటలు కట్టిపెట్టు. నేను పనివేళా, నారదుడిచేత కబురు పంపానుకూడా కొదూ? ఆవేధవ చెప్పలా? ఇంత మైమరపా?

మేనక

(మోకరించి) కోప్పడవద్దు: నేను మరచిపోలేదు. లేక-పట్టుకురాలేదు.

విశ్వామిత్రుడు

ఏం?

మేనక

అబ్బ! ఆలా, కసరకుండా వినండి: మొన్ననే సోమయాజులుగార్లందరూ, అప్సరలను వరించవచ్చని 'లా' అమలులో పెట్టారు: మీకు తెలియదూ?

విశ్వామిత్రుడు

ఆలాగేం: నేను సనాతనసభాసభ్యుణ్ణి కానులే: అందుచేత నాకు సర్క్యులర్ రాలేదు: ఐతే?

మేనక

ఏమీలేదు: వచ్చేవారందరికీ ఇచ్చేటప్పటికి అన్ని బ్లేడ్‌లూ అయిపోయినవి. తిరిగీ చేయడానికి- విశ్వకర్మకు ఒంట్లో బాగుండక అతడు పనిలోకి రావడంలేదు.

విశ్వామిత్రుడు

పోనీ, ఇంద్రుణ్ణి అడిగి అతనిదగ్గర ఏమైనా ఉన్నవేమో అడిగితీసుకురాలేకపోయినావా?

మేనక

బాగుంటుందా చెప్పండి, మీరే: ఆయనకు అక్కర్లేదూ?

విశ్వామిత్రుడు

అవును—'అఖిలాప్సరోంగనావిటుడు' కనుక అతనికి గడ్డం మాయకూడదు: నాలాటి ఏకపత్నీ...

మేనక

(అపవారించి) అది కాదండి.

విశ్వామిత్రుడు

అవును: ఆలాటివాడు నాకు రేజర్ ఎందుకు ఇచ్చాడు మొదలు: నీవు నన్ను గెడ్డం తీసేసుకోమని ఎందుకు బ్రతిమాలావు? ఇదివరకు నాకు దానిప్రసక్తి ఏమైనా ఉన్నదా? నీవు వచ్చేటప్పటికి గెడ్డం పెంచుకు కూచోనా? కబురు అందగానే పంపిస్తావనుకున్నాను: పోనీ, ఆలస్యమైనా, నీవువచ్చేటప్పుడైనా తీసుకువస్తావనుకున్నాను. అవును, నీకేం?

మేనక

ఎందుకూ—ఎదబపడగానే ఆలా కసురుతారు? (సమీపించి, సవిలాసంగా) మీరు, ఏలా ఉన్నా నాకు బాగానే ఉంటారు.

విశ్వామిత్రుడు

చాల్లే: నీమాయవేసాలు కట్టిపెట్టు.

మేనక

(మారు మాటాడకుండా, దూరంగాపోయి నిలుచుంటుంది.)

విశ్వామిత్రుడు

ఏం? మాట్లాడవేం?

మేనక

(క్రిందికిచూస్తూ, ఆలాగే ఉండిపోతుంది.)

విశ్వామిత్రుడు

ఈలా రా: కదలవేం? ఊఁ, రా ఇక్కడికి.

మేనక

(సమీపిస్తుంది.)

విశ్వామిత్రుడు

కనుక, నీవూ వాడూ ఆలోచించుకుని చేసినపని అన్నమాటా, ఇది?

మేనక

......

విశ్వామిత్రుడు

నా తపస్సు విఘ్నం చేయడానికి, నా బవిరిగెడ్డం, నా దీర్ఘజటాజూటం పోయేందుకు, నీవూ ఇంద్రుడూ పన్నిన పన్నాగమా ఇది? మీ అక్కర తీరింది కనుక—నేనిక ఏలా పోతే మీకేం? నా గెడ్డం మాసి, చేసుకునేందుకు బ్లేడు లేక, నేను ఎంత అవస్థపడుతూంటే మాత్రం నీకేం? అమ్మా, ఎంత వాళ్లూ అప్సరలు! మానవాంగనలకుండే కుత్సితాలన్నీ మీకూ ఉన్నాయే! (ఏమన్నా మేనక కిక్కురుమనక పోవడం చూసి) కానీ, మీపని చెప్తాను....శిష్యా!

శిష్యుడు

(వింగ్‌లోంచి తొంగిచూసి, తల ఊగిస్తాడు.)

విశ్వామిత్రుడు

ఓరి, శంభయ్యా! ఆలా దిక్కులు చూస్తావేం: మందుకురా: (శిష్యుడు సమీపిస్తాడు.) ఆశ్రమంలోకి వెళ్లి, తైత్తిరీయం రెండోకట్టచాటున రేజరున్నూ, సామసంహితలో పాతబ్లేడ్లున్నూ ఉన్నాయి, పట్టుకురా. (శిష్యుడు వెడతాడు)

ఎంతో అనుకున్నా: నీవు అమ్మాయిని, చిట్టితల్లిని ఎత్తుకువచ్చేటప్పటికి, చక్కగా షేవ్‌చేసుకుని అందంగా ఉండాలని: కానీ, ఇంతచేసిన తరువాత - నీవు నాకు అక్కరలేదు. నామీద మనసు తీరగానే నన్ను ఇలా పరాభవిస్తావేం? సరేలే: నీరేజరు నీవు పట్టుకెళ్లు: ఇంద్రుడి మొఖానకొట్టానని చెప్పు: ఎవడికెక్కువాలి: మళ్లా ఏ ఋషి నన్నా చెరపడానికి బయలుదేరేటప్పుడు ఉపకరిస్తాయి.

మేనక

(కంగారుపడుతూ లోపలికి సైగ చేస్తుంది. దాది పసిపాపతో ప్రవేశించగా, తాను అందుకుని, అతన్ని సమీపించి)నన్నుమన్నించండి. నేను చేయాలని చేయలేదు. మీకు గెడ్డం పెరగడం నాకుమట్టుకు ముచ్చటా? పోనీ, నామీద కోపమైతే, ఈ పసికందును, మన ప్రేమాంకురాన్ని చూసిఐనా ఊరుకోండి. చూడండి, ఏలా చేతులు జాస్తూ, ఎత్తుకోమంటూందో, బంగారుతల్లి. తీసుకోరూ?—ఆనున్ననిపాలబుగ్గలమీద, నవ్వితే, ఏలా సొట్టపడుతూందో! చూడమ్మా! మరేం,

నాన్నకే, కోపంవచ్చింది కాని...(పసిపాపను ఆతనికి అందీయబోతుంది.)

విశ్వామిత్రుడు

(రవివర్మబొమ్మలోపోజుతో ఓ చేయి నెత్తిమీదకు ఎగజాపి వారిస్తాడు.)

మేనక

(కొంచెం వెనుకకు తగ్గి) ఎంత కఠిను లండీ.

విశ్వామిత్రుడు

కఠినుణ్ణా?

మేనక

ఆఁ. తపస్సు కఠినం: ఆచరణ కఠినం: చివ రకు... మనస్సుకూడా.

విశ్వామిత్రుడు

అవును: కఠినమైతే—నీమెర మెచ్చులకు కరగిపోకుండా ఉండేదే. (శిష్యుడు వచ్చి, రేజరూ, బ్లేడ్లూ అందిస్తాడు భయపడుతూ) దౌర్భాగ్యుడా, ఎక్కడకు వెళితే అక్కడే పాతుకునిపోతావేం? (మేనకవైపు రేజరు విసిరివేసి) తీసుకుపో,—వెళ్లు.

మేనక

ఇది తగునా?

విశ్వామిత్రుడు

భేషుగ్గా.

మేనక

అవును: మనసు మారిపోయినప్పుడు... నెపం నామీదనే వేసి తప్పించుకోవాలని మీ పన్నాగం: నాకు తెలుసులెండి: వెళ్లి పోతాను.

విశ్వామిత్రుడు

శీఘ్రంగా.

మేనక

ఉండనులెండి. మీపాపను మీరు తీసు కోండి.

విశ్వామిత్రుడు

మీపాప- మాపాప! ఇష్టంలేకపోతే పార వెయ్యి.

మేనక

అలాగే. లేకపోతే, మనకు పిల్లలు ఎం దుకూ!

విశ్వామిత్రుడు

ఎందుకూ! నీవుచేసిన పనే, పెద్దదై అదీ చేయడానికి. కానీ, ఇది వృథాగా పోదులే. రేజర్ వల్ల నీకూనాకూ ఎడబాటైనది కదా. నీసంతానానికి అదేశాపం! రేజరే!

ఛీ! మాయలోపడి ఎంతతప ఫలం వ్యర్థం చేసుకున్నానూ!

(వెళ్లిపోతాడు. మేనక, అప్సర అలానిలవ బడి, కదలకఉంటారు)

***

* రెండో రంగం *

[కులపతి కణ్వుని తపోవనం.

అవతలగా ఆశ్రమ కుటీరములు కనబడు తూ ఉన్నవి.

మాధవీనికుంజముదగ్గర శకుంతల నిలు చుని ఉంటుంది.]

శకుంతల

(చేతిలో ఉన్న రేజర్ కనబడేటట్టు పట్టు కుని చూస్తూ)

బేజరూరు వగలేనా

మోజుతీరిపోయెనా

రేజరా

గడ్డమంటి చెప్పి వలపు

కాని పిలువనంప మనవే.

బ్లేడుకరుకు పూలులకుల

వాడి అబ్బ! సైపలేనే!

ఎన్నిమాయలు, ఎన్నినమ్మికలు, అన్నీ మర చిపోయినాడా! అంతఃపురాంగనల వలలో పడి, నన్ను అన్యాయంచేయడం—

(అనసూయ వచ్చి సమీపించి)

అనసూయ

ఏమి...చేయడం?

శకుంతల

....

అనసూయ

కదులు. మహూర్తం దాటిపోతుంది: కులపతి బ్రహ్మలోకానికి వెళుతూ న్నారు: నిన్ను శార్ఙ్గరవుని తోడు తీసుకోమన్నారు.

శకుంతల

(కోపంగా) నేను వెళ్లను. నగరుచేరకో గానే పిలిపించుకుంటాననిచెప్పి ఇలావంచన చేస్తాడా? పోనీ, తనపేరే తలుచుకుంటూ బ్రహ్మచారిణిగా ఆశ్రమంలోనే ఉండిపో తాను. అయనకు అంతజెట్టా?

అనసూయ

కాదమ్మా! రాచకార్యాలు—

శకుంతల

రాచకార్యాలు!! అవే నాకన్న ఎక్కు వైతే నేనెందుకేం? తేరగా కోరికొనని.ఏమీ తెలియనిదాననని అంకెచులకనగా చూస్తాడా? (ఏలితో బెదరిస్తూ) ఆమాట నావద్ద ఎత్తా వంటే—

అనసూయ

వినవూ?...నీమాటలకేమిలే, నేనుచూడటం లేదూ, ఎప్పుడెప్పుడని కాచుకొని కూర్చోడం? కొంచెం అలికిడి అయితే సైన్యం వస్తున్నా దని ఎదురుచూసి ఉలికిపోవడం (రేజరును చూపించి)- అదిగో, వెళ్లేటప్పుడు నీదగ్గర వది లేసుపోయి జ్ఞాపకానికి? దాన్ని ఒక్కక్షణ మైనా ఎడబాస్తున్నావా? ముసుపటిలాగా తీవలను కన్నతల్లిలాగా పెంచుకుంటు న్నావా? హరిణబాలలకు నవతృణాంకూర ప్రాశనము చేస్తున్నావా? నిదురలేచినది మొదలు రేజరును మెరుగుపెట్టడం, తలచుకుని మురియడం, ఎన్ని నేర్చుకున్నావమ్మా!

శకుంతల

(రేజరును దూరంగావిసిరి) నన్ను మోసం చేసినవాళ్లు-ఇంతే!

అనసూయ

(తీసి, అందీయబోతుంది.)

శకుంతల

అక్కర్లేదు: నీవు నాతోమాటాడవద్దు.

అనసూయ

మాటాడనులే: ఇక, మీ ఊరికిపోయి మహా రాణివైనతరువాత సరే, ఇప్పటినుంచే ఇంత అధికారగర్వమా? కానీలే—

శకుంతల

నాతో మాటాడవద్దు. ఇక్కడనుంచి వెళ్లి పోతావా, నేను వెళ్లనా?

అనసూయ

మెదలకుండా ఉంటానులే. నాకెందుకు, అయినా, మీదంపతుల సంగతి? మీలో మీకు ఏమేముఉన్నాయో, ఏం?

శకుంతల

....

అనసూయ

కూర్చో.

శకుంతల

ఊహుఁ.

అనసూయ

పోనీ, నవ్వు.

శకుంతల

ఊహుఁ. కూర్చోను, నవ్వను.—నీతో-

అనసూయ

మాటాడవు. అయితే ఏం చేస్తావు?

[దూర్వాసుడు వస్తాడు. శకుంతల, అనసూయఎడ పెడగా తిరిగి నిలుచుని ఉంటారు.]

దూర్వాసుడు

ఓం. శన్నో అస్తు...ద్విపదే

(ఎవరూ కదలరు.)

శం చతుష్పదే.

(విని, అటుచూడకుండా నవ్వుతారు.)

(దూర్వాసుడు కొంచెం చకిలిస్తాడు: ప్రయోజనంలేక, రాచుకునేట్టుగా సమీపించి)

నేను వచ్చాన్రా: (కొంచెం తటపటాయించి, వెళ్లి, మావిగున్న మొదల వేదిక మీద కూర్చుని,)

దూర్వాసుడు

అతిథిపూజ—

(శకుంతల, అనసూయ వినరు)

అర్ఘ్యం, పాద్యం—

(వాళ్లు వెనుకటిలాగానే ఉంటారు: ఆయన ధూమకుడుగా వాళ్లమీదకువెళ్లి)

తెస్తారాలేదా పూజాద్రవ్యాలు? (వాళ్లు చలించరు.) శపించనా ఇక తిరుగకుండా! —కాచుకోండి(కొంచెం తమాయించి) చిత్రప్రతిమలలాగా కదలరేం? మీకు మతి పోయిందా? దివ్యఋషిని—దర్శనం అనుగ్రహించాను. పూజించండి—తరించండి! ఇప్పటికీ చెప్తున్నాను. చెడిపోకుండా-(ఊరుకుని నిదానంగా) ఏమిటీవింత? (దివ్యదృష్టి సారించి) హుఁ. పడుచుదనం పొగరు! శకుంతలా ఈ అవజ్ఞకు ఫలం అనుభవించు. రాజును తలచుకునే కళ్లతో నన్నుచూడలేవేం? అతనిమీదకోపం నామీద చలాయిద్దామనుకున్నావేం? చూసుకో—(శాపోదకం, అభిమంత్రితం, విడుస్తూ)నిన్ను దుష్యంతుడు మరచిపోతాడు. (అంగలో దాటి పోతాడు.)

అనసూయ

చండకోపి—శాపం—అమోఘం.

శకుంతల

కానీ, ఎన్నికష్టాలు కస్తామో రానీ. నా విధి వ్రాత! (దుఃఖిస్తుంది.)

అనసూయ

రా. పోయి బతిమాలుకుని ప్రసన్నుని చేసుకుందాం.

(శకుంతలను బలవంతంగా లాక్కుని వెళుతుంది. స్టేజి ఒక నిమిషం ఖాళీ: అంతలో ఇద్దరూ తిరిగివస్తారు.)

శకుంతల

మాయమైనాడు.

అనసూయ

(తల ఊగిస్తుంది.)

శకుంతల

ఏంచేయను? ఎవరిని వేడుకోను? ప్రభూ! నీవు కనికరించనందున కదా ఈ దాసికి ఇన్ని అగచాట్లు! ఏలా బతుకను? ఎందుకు—

(కూలబడుతుంది)

అనసూయ

సఖీ! ధైర్యం తెచ్చుకో. అలావిచారించకూడదమ్మా! అన్నిటికీ గౌరీమహాదేవి ఉన్నది. ఆమెకు దయరాదా! (కళ్లనీళ్లు పెట్టుకుంటుంది)

(నారదుడు ప్రవేశం. వెంట గానం)

నారదుడు

లోకైకసుందరాననా-దురా
లోకశ్శ్వశురహితా
నాకవామలోచనా మ
నా కమలాసహితా.

(శకుంతలస్థితి చూస్తాడు: మహతిని తీసి) ఎప్పుడూ ఒక టెమ్రోతా!(కిందపెట్టి)కిక్కురుమనకుండా ఊరుకో, వేళాపాళాలేదూ (బిగ్గరగా) నారాయణ, నారాయణ!

శకుంతల

(లేచి నిలుచుని) నమస్కారం. దయచేయండి.

నారదుడు

కల్యాణి! భర్తృసహవాససిద్ధిరస్తు!

అనసూయ

(నవ్వుతూ) అయితే పెద్దపేచీ వస్తుంది!

నారదుడు

(ఉలికిపడి) ఏం?

అనసూయ

ఇప్పుడే—దూర్వాసమహాని శాపం ఇచ్చి వెళ్లారు!

నారదుడు

ఎందుకూ?

అనసూయ

ఎందుకేమిటి—శాపానికి? ఆయనకు అలవాటేకదూ? ఇవాళ మేం కనబడ్డాం!

నారదుడు

అయితే మాత్రం?

అనసూయ

కాలితొక్కిన పాము కరవక మానుతుందా? ఊరికే వచ్చి, ఒక్కశాపమైనా ఇయ్యకుండా వెళితే పరువుతక్కువకాదూ? అయినా, తెలియక అడుగుతాను, మీలో మీరు కూడబలుక్కోరా ఏం, కర్మం? ఒకరు శాపం, వారి వెనుక మరొకరు వరం! పేచీలు ఎందుకు పెంచుకుంటారు? పోనీ, పెద్దవాడు, ఆయన మాట గౌరవిద్దాం, మీ ఆశీర్వచనం ఉపసంహరించుకోండి!

నారదుడు

ఏమిటీ!—ఉపసంహరించుకోవడమే!—బ్రహ్మవాక్కు!

అనసూయ

మరి, దూర్వాస మౌనీంద్రునిది?

నారదుడు

ఆసంగతి తరువాత ఆలోచించుకోవచ్చును. అసలు, జరిగినకథ ఏమిటో.

అనసూయ

ఆఁ. పాడిందేపాట! నేను చెప్పలేను. మీరు యోగదృష్టితో—


నారదుడు

ఊహుఁ—తెలిసింది. మహామంచి పట్టులో చిక్కాడులే ముసలాడు: మరచిపోతాడన్నాడు కదూ. అవును బ్రహ్మచారికేం తెలుసును? కమండలు, జలం-ఉన్నాయికదా అని అవకతవకలు చేయడమే! కానీ, తెలిసివస్తుంది. నేనే గెలుస్తాను.

అమ్మాయీ! తిరిగీ ఆశీర్వదిస్తున్నాను. భర్తృ సమాగమ...

REO TRUCKS

రియో ట్రక్కులు



రియో 1937 మాడల్సు లోగడ రియో [illegible]లూరు నాటివన్నిటిని మించును. స్పీడు లోను, శక్తిలోను, చాలకాలము మన్నుటలోను పనిచేయుటలోను ఉత్తమమైనవి. ట్రక్కుల నిర్మాణములో గత 30 సంవత్సరములనుండి గడించిన రియో పేరు ప్రఖ్యాతులకు ఫలముగా ఈ క్రొత్త మాడల్సులో అభివృద్ధి గోచరించుచున్నది.

అమెరికాయొక్క అతి కఠినమైన ట్రక్కులు.

ప్రాతినిధ్యములేని జిల్లాలయందు గౌరవముగల యేజెంట్లు కావలెను

వెంటనే పూర్తి వివరములకు వ్రాసి కనుగొనుడు.

TELEGRAM :
"Autoworks"

TELEPHONE:
3595.

DISTRIBUTORS:

RANE (MADRAS) LTD.

MOUNT ROAD **MADRAS.**

డిస్ట్రిబ్యూటరులు:

రాణె (మదరాసు) లిమిటెడ్.

మౌంటురోడ్ మదరాసు.

తిరువాంకూరులో గాంధిమహాత్ముని పర్యటనము

౧. తిరువాంకూరులో మహాత్ముడు ఎజావా తెగవారికి హితబోధచేయుచుండుట యిందు కానవగును.



తిరువాంకూరు మహిళాసమావేశమువారు మహాత్మునికి స్వాగతపత్రము సమర్పించుట. శారదాదేవిగారు స్వాగతపత్రము చదువుచున్నారు

తమ సంస్థానమున హరిజన దేవాలయ ప్రవేశమునకు అనుజ్ఞయిచ్చిన శ్రీ తిరువాంకూరు మహారాజు గారికి
శ్రీ రాజగోపాలాచార్యులుగారు ధన్యవాదములర్పించుట



శ్రీ తిరువాంకూరు మహారాజాగారికి చెన్నపురి పురపాలక సంఘమువారు స్వాగతపత్రమును సమర్పించుట
(మహారాజాగారి ప్రక్కన మహారాణి శ్రీ సేతూబాయిగారుగలరు)

శకుంతల

అనసూయా! చూడు, ఆ లేడిపిల్ల తుంటరి తనం. తల్లిదగ్గరనుంచి పారిపోతూన్నది. పట్టుకుంటాను (తొందరగా వెళుతుంది.)

అనసూయ

అప్పుడే ఎందుకమ్మా అంత తొందర! (నారదునితో) పిచ్చితల్లి! సంబరం దాచేసుకోవాలని వెళ్లిపోయింది. రేజరు (వెదుకుతూ) ఇక్కడే పడవేసింది—ఈపొదలో.- అరే! ఏమైందీ?—శాస్త్ర, మీరుకూడా వెదకండి.

నారదుడు

ఏం రేజరు?

అనసూయ

ముందు వెదకండి.

నారదుడు

కాదు, చెప్పాలి! ఆఁ...అక్కర్లేదులే—నాదివ్యదృష్టిఉన్నదిగా!(తెలుసుకుని)ఓహోఁ ఇంకేం? సాధించాను! శకుంతలను మరచిపోయినా, రేజరు చూడగానే, దుష్యంతుడు యిల్లాలిని ఏలుకుంటాడు!- చూడు జాగ్రత్తగా (ఇద్దరూ వెదుకుతారు.)

అనసూయ

పోయింది

నారదుడు

ఊఁ. ఇంతలో ఏమవుతుంది?—శకుంతల పట్టుకువెళ్లిందేమో?

అనసూయ

లేదు. మనం చూస్తూనే ఉన్నాంకాదూ? ఇదంతా శాపమే! మళ్లా మహాసముద్రంలో—

నారదుడు

ఫరవాలేదు, నేను ఉన్నానుకదూ.

అనసూయ

ఏమైపోయిందంటారు?

నారదుడు

అదే చెప్పడానికి వీలులేకుండా ఉన్నది: విచారిస్తాను: దివ్యదృష్టి - ఒక విషయంలో రెండుసార్లకన్న పనిచేయదు. లేకపోతేనా—

అనసూయ

మీరే రక్షించాలి: ఇప్పుడు పెద్దదిక్కు ఎవరూ లేరు.

నారదుడు

మరేం భయంలేదు. శకుంతలను అత్తవారింటికి పంపించివేయవచ్చును. తరవాత భారం నాది.

అనసూయ

అలాగే.

నారదుడు

వెళ్లివస్తాను. (నిష్క్రమిస్తాడు.)

అనసూయ

ఇదిగో,—ఏమండోయ్ (పిలుస్తూ వింగ్ దాకా వెళుతుంది: నారదుడు వస్తాడు.)

నారదుడు

ఇప్పుడు వేళ లేదు,... తిరిగి మళ్లా....

అనసూయ

అందుకు కాదు, పిలిచింది! మీ-మహతిని వదిలివేసి వెళుతున్నారేం?— ఇదండి.

నారదుడు

(అందుకుంటూ, ఆలస్యంచేసి, అవతలకిస్తూ) మహతిని కాదు, మనసే మరచిపోయినాను. (ఇంకా కొంచెం దగ్గరకు జరుగుతాడు)

అనసూయ

కొంటెతనం - (నారదుని చెక్కిలిమీద చేయి అలా అని) శకుంతలను ప్రయాణం చేయాలి. (కన్ను ఎగురవేసి నవ్వుతూ పారిపోతుంది.)

(గానం)
మాలతీలలామదామ
భరణా, సురమోహనా
లోకైకసుందరాననా

నారదుడు

ఊరుకో: సంగీతం పాడినట్టుగానే ఉన్నది మనపని! (గానం ఆగిపోతుంది.)

(నడచి పోతాడు)

***

* మూడో రంగం *

[రాచనగరిలో. విహారమందిరం. సన్నజాజుల దండను పదిలముగా పుచ్చుకొని చేటి]

చేటి

(పరిక్రమించి) ఏదీ, ఇక్కడ ఎవరూ లేరేం? ప్రభువు ఈవైపు వచ్చినారని కంచుకి చెప్పాడే! ముసలితాతకు దృష్టి దోషం వచ్చిపోతూన్నది. కంటికి కనబడ్డవారందరూ మహారాజులే.

(ప్రతీహారి ప్రవేశించి, చేటినిచూసి)

ప్రతీహారి

మహారాజులే! నీ స్వయంవరానికి నేను చాలనూ!

చేటి

(తిరిగిచూసి) నీవు ఉన్నావు బాబూ, ఇక్కడ—

ప్రతీహారి

నీతో దుసిడను. నిన్ను చూడకుండా నిమిషం ఉండగలనా? సుదినం! జాలమాలకూడా ఉన్నది కదా - అన్నీ కలిసివచ్చినాయని స్వయంవరమన్నాను.— హైఁ (సమీపించి) ఎంత అందంగా ఉన్నావు?—నిన్ను... ఇహ... వదలిపెట్టలేను! జాజులు... రేకలు విచ్చినట్టుగా నీచిన్నారి పెదవులతో-ఏదీ ... చిరునవ్వు

చేటి

(నవ్వుతూ)
జాజులందమా-రవల
గాజులందమా-బావా

ప్రతీహారి

చందమామ వెలుగునీడ
సరసమందమా

చేటి

ఒరుల
కందరాని మోవితేనె
విందులందమా...

ప్రతీహారి

అందాలరాశివి— ఏ అందమైనాసరే! స్వయంవరందాకా ఆగలేను!—గాంధర్వం-(పట్టుకోబోతాడు)

చేటి

(చిక్కకుండా తప్పించుకుని) ఉండు, ఎవరన్నా చూస్తారు!—అమ్మోయ్!—మహారాజు! (దూరంగావెళ్లి నిలుచుంటుంది.)

(దుష్యంతుడు వస్తాడు: కుడిపక్కగా ఉన్న ఆసనంమీద కూర్చుని ఆలోచనతో)

దుష్యంతుడు

కుడి ఎడమ కన్నులు వంతులువేసుకొని అదురుతూన్నవి: ధర్మనిర్వహణంలో ఏమైనా లోపం చేశానా? మనసుకూడా కలవరపడుతూన్నదే! (ప్రతీహారిని చూసి) పురోహితులు సోమరాతులవారిని పిలుచుకునిరా.

(ప్రతీహారి వంగి, నమస్కరించి వెళుతాడు.)

చేటి

(ముందుకువచ్చి) దేవా! మహారాణి వసుమతీదేవి పంపిన ప్రేమోపహారము,

దుష్యంతుడు

(దండను మెడలో వేయించుకుంటూ) దేవితో, కానుకను కనులకు అద్దుకొన్నానని చెప్పు.

చేటి

(చేతులుజోడించి, వినయంతో) తమ దర్శనభాగ్యాన్ని కలుగచేయమని మనవిచేసి రమ్మన్నది దేవేరి.

దుష్యంతుడు

మంచిది, అలాగే.

(చేటి నిష్క్రమిస్తూండగా, సోమరాతుడు ఎదురు అవుతాడు : ఆయనకు నమస్కరించి, వైదొలగిపోతుంది. పురోహితునికి కొంతవెనుక ఒక రిద్దరు మునికుమారులు, శార్ఙ్గరవుడు,—శకుంతల—మేలిముసుగుతో.

వీరినిచూసి దుష్యంతుడు లేచినిలుచుంటాడు. సోమరాతుడు ముందుకు రెండడుగులువేస్తాడు. మహారాజు నమస్కరిస్తాడు)

సోమరాతుడు

వత్స ! ఆయుష్మాన్ భవ! (వచ్చినవారిని చూపిస్తూ) వీరు కులపతి కణ్వుని దగ్గరనుంచి శుభసందేశము తీసుకుని వచ్చారు. శ్రౌతవిధి చేత, ఉచితసత్కారములు చేసి, వెంటబెట్టుకునివచ్చాను.

దుష్యంతుడు

కణ్వసందేశమా? తపోధనులకు నమస్కారములు. ఇలా దయచేయండి.

(మునికుమారులు కూర్చుంటారు. శార్ఙ్గరవుడు, ఆతనివెనుక శకుంతల నిలుచునే ఉండిపోతారు.)

పూజ్యులైన కణ్వులకు కుశలమా ? మీ తపస్సు నిర్విఘ్నముగా సాగుతూన్నదా?

శార్ఙ్గరవుడు

ధర్మరక్షకులైన మీరు ఉండగా మాకు కొఱత ఏమిటి? గురుపాదులు కుశలపూర్వకంగా ఇలా కబురుపంపినారు...

దుష్యంతుడు

ధన్యుడను. వారి ఆజ్ఞ ఏమిటి?

శార్ఙ్గరవుడు

"నాయనా ! గాంధర్వాన నాకూతురిని వరించడం తెలిసికొని, సంతోషించాను. నెల మసలిన ఈమెను నీచెంతనే ఉంచుకోడం మంచిది" అని చెప్పమన్నారు.

దుష్యంతుడు

ఇవి ఏంమాటలు? ... (చిరునవ్వుతో) సాత్త్వికమూర్తులు — పరిహాసకుశలు లేనని తెలియచెప్పడమా?

శార్ఙ్గరవుడు

పరిహాసమా?

దుష్యంతుడు

కాదా, మరి? అయినా, కానీయండి. మీరుపూజ్యులు!(శకుంతలను చూపించి) ఈగర్భవతి యేనా కణ్వులు నాకు పంపినభార్య?



శార్ఙ్గరవుడు

ఈమెనే నీవు వరించినది.

దుష్యంతుడు

అబద్ధము!

శార్ఙ్గరవుడు

ఆఁ. శాపాయుధులమని మరచిపోతూన్నారు.

దుష్యంతుడు

లేదు: మహాప్రసాదము! కాని, కడుపుతూన్న పిల్లను భార్యగా పరించవలసిన దనే ఆదేశము—శిరసా వహించాలా, శాపానికి జడిసి ?

శార్ఙ్గరవుడు

ఈలా, అమాయకురాలిని వంచనచేయడం కూడా రాజధర్మాలలోదేమో? అరణ్యాలలో ఉండే మాకు ఏం తెలుస్తుంది? మాపని మేము చేశాం: ఇక నీయిష్టం: ఏలుకున్నా సరే, లేక-

(శకుంతలతో) ఏమమ్మా! చూశావా, ఈయనవాలకం! పోనీ, చూసిఅయినా పోల్చుకుంటాడేమో, ముసుగుతీయి: ఇప్పుడు సిగ్గుపడితే ఏలా? (ముఖం చూపిస్తుంది.)

(మహారాజుతో) చూడండి, ఈమె ఎవరో...

దుష్యంతుడు

ఈమె ఎవరు?

శకుంతల

నాథా!

దుష్యంతుడు

నాథా!—ఇంత విపరీతమా? అమ్మాయీ, నీవు పసిదానవులాగా వున్నావు: అప్పుడే ఇన్ని మాయలు ఏలా నేర్చుకున్నావమ్మా?

శకుంతల

మాయలా! ఎవరివి?

దుష్యంతుడు

తెలియడం లేదూ?

శకుంతల

మళ్లా అనండి, ఆమాట.

దుష్యంతుడు

అంటాను, నాకేమిభయం?

శకుంతల

అవును: ఇంత దుర్మార్గానికి, మోసానికి ఒడిగట్టినమీకు(దగ్గరకువెళ్లి)కోపమానామీద? మీరు ఎప్పుడు రమ్మంటారా అని కాచుకుని ఉండి ఉండి, స్వతంత్రించి వచ్చేసినందుకు, మన్నించండి.

దుష్యంతుడు

నాకేమీ అర్థంకావడంలేదు.

శకుంతల

అల్లాగా? ఏమీ తెలియనివారు, నన్ను మాయచేసి ఏలావరించి, నమ్మకలిచ్చి...

దుష్యంతుడు

ఊఁ. కథ అల్లు—

శకుంతల

పౌరవా! ఇది మీకుతగదు!—అప్పుడే మరచిపోయినారా? మనచెలిమికి సాక్షిగా సేఫ్టీ రేజరును, మాతండ్రి మాఅమ్మకు యిచ్చిన దానిని, మీకు నేను సమర్పించలేదా? ఆశ్రమంలో ఉన్నంతకాలం మీకు అనుదినమూ నేను అమరించియిచ్చేదాన్ని కాదా? అప్పుడు మీనున్నని చెక్కిళ్లు ఎంతముద్దొచ్చేవి? తోటి చెలికత్తెలు నన్ను చూసి ఎంత అసూయపడేవారు! జ్ఞాపకంలేదూ, మొదటిసారి మీరు రేజరు పట్టుకోవడం చేతగాక, గంట్లు పడితే, నేను మందారరేకలు తీసుకువచ్చి అద్దలేదూ? ఏం, చూడండి, మీరు షేవ్ చేసుకుని అక్కడపడవేసిపోతే తీసిదాచేసి, అల్లరిచేస్తే, 'రేజర్ ఒకయెత్తూ, నేను ఒక ఎత్తూ' అని మీరు నన్ను ఎంతబతిమాలుకుని, అనితరజనలభ్యమైనఆదేవప్రసాదాన్ని నేను నవ్వుతూ యివ్వగా, కళ్లకద్దుకుని, మీభాగ్యదేవతనని కౌగలించుకోలేదూ? ముద్దు పెట్టుకుందామని మీరు ఎంత ఉబలాటపడినా, మూడురోజులూ గెడ్డము పెరిగి గరుకుగా ఉన్నదని నేను తప్పించుకుంటే, నామీది మక్కువతో మీరు, సాయంకాలమైనప్పటికీ, ఎవరూచూడకుండా, అప్పుడప్పుడు గెడ్డం చేసుకుని, కలకలలాడుతూఉంటే, నిలువలేక నేనే మీ కౌగిలిలో వాలిపోయినాను కాదూ? చివరకు, మీరు ఇక్కడకు వచ్చేస్తూ, రేజరు వెంట పట్టుకువెళుతానంటే, మీనున్నని గడ్డం చూసి ఎవరైనా మాయచేసి వలలో వేసుకుంటారని, నేను ఇయ్యకుండా ఉట్టిచేతులతోనే పంపానుకాదూ? చూసుకోండి, ఎంత పెరిగిపోయిందో! అచ్చంగా, కిరీటం పెట్టుకుని, వేషం వేసుకున్న మనికుమారుడులాగా ఉన్నారు. (దుష్యంతుడు ఉలికిపడి గడ్డం తడుముకుంటా) ఏం, గడ్డముంటేఅయినా నేను జ్ఞాపకం వచ్చానా? (మీద చెయివేస్తుంది)

దుష్యంతుడు

(సంభ్రమంతో) రేజరు! ఏదీ రేజరు?

శకుంతల

(దీనంగా) లేదు, పోయింది!

దుష్యంతుడు

అవును, అలాగే పోయింది: ఎంత మోసం!

శకుంతల

నమ్మరూ, ఇంకా ఇప్పటికీ నమ్మరూ?—నిజంగానే పోయిందండీ.

దుష్యంతుడు

ఇక చాలించు—నీ వేషాలు. వచ్చిన త్రోవను నడు.

శకుంతల

ఎక్కడికి పోను?—మీ భార్యను,—

దుష్యంతుడు

ఆమాట అంటే ఊరుకోను. భార్యవా?

శకుంతల

కానా?

దుష్యంతుడు

నీవు ఎవరో నాకు తెలియదు. వెళతావా, లేదా?

శార్ఙ్గరవుడు

(ముందుకువచ్చి) ఏమిటయ్యా నీ ఆగడం? మీలోమీరు రాజీపడరా? ప్రణయకలహమేమోనని ఊరుకున్నాను, చూస్తా. పొగరుబోతుతనం మాని ఏలుకుంటావా సజావుగా, శపించనా? (చేయి జాస్తాడు.)

శకుంతల

వద్దు, వద్దు. నానాథుని ఏమీ చేయవద్దు. నన్ను చూసి అయినా—

శార్ఙ్గరవుడు

ఊహుఁ. వీల్లేదు. ఎత్తినచెయ్యి ఊరికే క్రిందకు దించకూడదు. శపించితీరాలి! ఏం, రాజా?

(నారదుడు, కణ్వుడు ప్రవేశిస్తారు.)

నారదుడు

(శార్ఙ్గరవునితో) ఏం, పిట్టకొంచెమైనా కూత ఘనంగానే ఉన్నదే? చదువంతా అయిపోయి, శాపప్రయోగాలదాకా వచ్చావూ?

(దుష్యంతునితో) ఏం, రాజా, క్షేమమా?

[illegible]

[illegible] ఉద్యానవనమంతా సమస్య [illegible]

శకుంతల

(సిగ్గుతో — కణ్వుని కౌగలించు కుంటుంది.)

నారదుడు

(నవ్వుతూ) మామా, ఊరుకుంటారేం? చెప్పిన మహకార్యం బయటపెట్టండి: వంగు, మీ పిల్లల్ని పలకరించండి.

కణ్వు

(శకుంతలతో) ఎందుకో తల్లీ! నీకేం భయం లేదు: అంతా నా పొరబాటు.

దుష్యంతుడు

పెద్దలు—నిలుచునే ఉండటం భావ్యం కాదు: పీట వేసి ఇలా—

కణ్వుడు

నాయనా! పెద్దల అభావ్యపు పనులే ఇంతవరకూ తెచ్చినవి. నాతిప్పు ఒప్పుకుని మీరందరూ క్షమిస్తేనే కాని కూర్చోను.

దుష్యంతుడు

పైవనములు—మీరు తప్పుచేయడం—

కణ్వుడు

విధివిధానం, బాబూ! ఆకలములతో జీవనంచేస్తూ, అడవిలో పడిఉండటం మాకు తగింది కాని, తగుదుమని నాగరికవేషం వేస్తే ఊరికే పోతుందా?

దుష్యంతుడు

మీ మాటలు వింతెగా ఉన్నవి.

నారదుడు

వినండి! ఇంకా ఉన్నవి విశేషాలు.

కణ్వుడు

మహాపరాధం—

సోమరాతుడు

మీరు మాటిమాటికీ అలా నిందించు కోవడం మహరాజుకు చిన్నతనంగాఉన్నది.

కణ్వుడు

(శకుంతలతో) అమ్మా! నన్ను మన్నించవూ?

శకుంతల

(ఆశ్చర్యంతో) అదేమిటండీ?

కణ్వుడు

కామతల్లీ! నీకు యిన్ని కష్టాలు వచ్చింది నా తెలివితక్కువతనం వల్లనే

నారదుడు

ఉపోద్ఘాతం తెగపెరిగిపోతూంది: ఇక నైనా ఉపక్రమిస్తారా, లేదా, అసలు విషయం? వళ్లా మనం.. (సైగతో ఏదో జ్ఞాపకంచేసి) వెళ్లవద్దూ—

కణ్వుడు

(నవ్వుతూ) చాల్లేవోయ్,—ఇక...

నారదుడు

ఉండండి: (జనాంతికంగా) ముందు చూపించవద్దూ? శాపమైకంపోయి జ్ఞాపకం రానిదే మీ మాటలు ఏలా నమ్ముతారు?

కణ్వుడు

అవును: (రేజరు తీసి సభఅందరికీ చూపించి, నిదానంగా, మహరాజు సమీపంలో బల్లమీద పెడుతాడు.)

శకుంతల

రేజరు!

దుష్యంతుడు

(నిద్రమేల్కొనినవాడిలాగా సంభ్రమంతో) రేజరు, రేజరు! (కలయజూసి) శకుంతల, నా శకుంతల!

(నారదుడు, కణ్వుడు ఒకరి నొకరు చూసి నవ్వుకుంటారు.)

శకుంతల

నాథా!

(కౌగలించుకుంటారు ఉభయులూ.)

నారదుడు

(కొంచెంసేపు ఊరుకుండి) ఇక, అందరం కూర్చుందామా?

(మహరాజు కూర్చుంటాడు. ఆయన సరసను శకుంతల—నిల్చుని. మిగిలినవారందరు ఎదురుగా కూర్చుంటారు. కణ్వుడు - కమండలం, దర్భాసనం శకుంతలకు అందిచ్చి, నిలుచునే-)

కణ్వుడు

రేజరు నేను తీశాను!

శకుంతల

మీరా?

కణ్వుడు

అవును!

నారదుడు

ఎందుకో అపహరేం ఎవరూను?

కణ్వుడు

నేనే చెపుతున్నాను కామా! బ్రహ్మలోకానికి యజ్ఞసంభావన తీసుకుపోనేందుకు వెళుతూ మా శకుంతలను చూద్దామని, ఇక ఇక్కడకు వచ్చేస్తున్నది కదా అమె, మునికుమారికలతో కలిసి పూలు కోసుకుంటూ న్నదని ఆ పైపుకెళ్లి కనబడకపోతే, ఎటు వెళ్లిందో అని అటూ ఇటూ అక్కడే తిరుగుతూండగా, పచ్చికలో తళతళ లాడుతూ ఈ రేజరు కనబడ్డది!

శకుంతల

నేను విరివేశాను, కోపంలో. (గుష్యంతుడు ప్రశ్నిస్తూ చూస్తాడు. ఆమె అతని చెంపలు నిమురుతుంది లాలిస్తూ)

కణ్వుడు

చూడగానే, మరచిపోయిందేమో- తీసుకువెళ్లి యిద్దామని తీశాను. కాని, అంతలో ఒక పిచ్చి ఆలోచన పోయింది: వెళుతూన్నది బ్రహ్మలోకంలో సభకు అక్కడకు రంభాదిదేవగాయనులు అభినయ ప్రదర్శనానికి వస్తారు కదా, ఎక్కగా గెడ్డం తీసేసుకుంటే బాగుంటుందని—

నారదుడు

ఓహో! ...మీ రూపం తలచుకుంటే టికే నవ్వువస్తూన్నది.

కణ్వుడు

రేజరును తీసుకువెళ్లిపోయినాను, వెనుక నుంచి ఎవరిచేతనైనా పంపించవచ్చును కదా అని.

నారదుడు

ఇంకా నయం: నేను కనబడకపోతే అలా చేసేవారనుకుంటా? కోతిమూక, మీ శిష్యులు మిమ్మల్ని బ్రతకనిచ్చేవారేనా?

(శార్ఙ్గరవునితో) నిన్నుకాదు లేవోయ్! నీవు చాలా యోగ్యుడవు, నెమ్మదైనవాడవు! నేను ఎరుగనా ఏమిటి?

కణ్వుడు

తీరా, అక్కడ ఏవో ఆటపాటలని వాణీధవుడు కదులనిచ్చాడు కాదు. ఏలాగూ ఆలస్యమైందికదా, శకుంతలనుచూసిపోదా మని వస్తూండగా నారదుడు సంగతి అంతా చెప్పేటప్పటికి—

నారదుడు

మా యింటిదగ్గర మిమ్మల్ని చూసేటప్పటికే అర్థమయింది నాకు: మా అమ్మ అడిగింది కూడాను, మీరు ఆలాతయారైనారేమని. నేను, తరువాత చెప్తానని తప్పించుకున్నాను.

కణ్వుడు

నాయనా, నీఋణం ఎలా తీర్చుకోగలను?

నారదుడు

తిరిగి గడ్డం పెరగనీయండి: తాపసులకు అందులో ఉన్నంత అందం (అందరూ నవ్వుతారు.) పోనీ, భార్య గర్భవతి గనుక, ఈ నవమాసాలూ మీ అల్లుడికి దానితో అవసరం లేదు గనుక, వాడిచూస్తారంటారా? ఊహుఁ. అమ్మో! వద్దులెండి. అది కనబడక పోతే, అమ్మాయిని మళ్లా మరచిపోతాడేమో? సరే, సమస్తసన్మంగళానిభవంతు! నేను వెళ్లి ఈ పట్టున దూర్వాసుడికి చెవులు ఎక్కూదీయాలి. ఎవరు గెలిచారో!

దుష్యంతుడు

నా ప్రాణాలు అంటుకుని—


నారదుడు

ఇక ను వీల్లేదు. భారతపాలకు ఎలాగూ వస్తాను కానీ ఊర్వశి నాట్యం చూడటానికి వెళ్లాలి. మా మామగారు ఉంటారుగా, నా వంతు కూడా ఆయనకే. మంచిది, వెళ్లి వస్తాను.

[అందరూ లేచి నిలుచుంటారు. నారదుడు వెళ్లిపోతూ ఉండగా—జవనిక]



S. S. S.



భావము

జొన్నలగడ్డ

సత్యనారాయణమూర్తి

కొమ్మపై చేరిన రెండు శకుంతములు కదా ఉపనిషత్తుల దృష్టి నాకర్షించినవి! ఎదుటి ప్రకృతిని విలోకించున దొకటి; తలవాంచి మెక్కునది వేఱొకటి. అది జ్ఞానపిపాసువు, ఆనందకామి. ఇది? భోక్త, భోగప్రియ. మానవులం దీ రెండురీతులవారును గలరు. తొలుతటి తెగువారే భావాంబరవీథి విశ్రుత విహారులు; ప్రతిభాసమన్వితులు; విజ్ఞానధనులు.

విజ్ఞానమువెస దొరకొనిపోవు వివిధపంథలను తర్కశాస్త్రము చూపుచున్నది. ఇవి పరిశీలనము, పరిమాణము, అనుభవము మున్నగునవి. తార్కికదృష్టిలోని వీనికిని, కళాదృష్టిలోనివానికిని ఎంతో వ్యత్యాస మున్నది. మన ప్రస్తుతసమాలోచనమున విశేషస్థానము నందునవి కళాంశములే!

విషయమెఱిగించు వ్యక్తిశక్తిని, గ్రంథశక్తిని అనుసరించియే ప్రమాణమునకు (Authority) సంబంధించిన భావము గైకొందుము. ఇట్టి భావము నిచ్చువానిలో మేటి-పెద్ద చరిత్ర... విజ్ఞానక్షేత్రమున ననుభవము విశాలాంగణము కలది. బహుళానుభవములు ప్రతిమానసమును మారొక్కనితీఱును. కొన్ని మనసులు ముత్తెపుచిప్పలబోలునవి; మఱికొన్ని మట్టిచిప్పల కెనయైనవి. వివిధానుభవములు వానియందు స్వాతివర్షబిందువులట్లు రాలి ముత్తెములు పోలు భావముల నీనును; అద్భుతసృష్టిని గనును! మట్టిచిప్పలందు నీటితుంపురులట్లు పడి అవి వానియం దదృశ్యమగును. వీనియందు సృష్టి కానుపించదు సరి కదా, మృత్యువు సిద్ధమైయుండును! ముత్తెపుచిప్పలు జిజ్ఞాసువులు కావున సౌందర్యమునగని, సృష్టికర్తలు కాజాలుచున్నవి.

నిష్ఠురానుభవములు గురుపరంపరలు. వీని సందేశములు ప్రేమసందేశములట్లు విజ్ఞానగర్భితములు. తీవ్రవేదనయందే కదా ముద్దుబిడ్డపుట్టును! గొడ్రాలునకు ప్రసవవేదనమే లేదు. కావున పండువంటి బిడ్డ నామె కనలేదు. కష్టభూయిష్ఠమైన అనుభవములన వలసినంతయాతనమునందు వారే సుందరభావడింభకముల గనెదరు. ఆయనుభవముల నంతగా గణింపనివారును గలరు. కొందఱు వీరికి మానులని పేరులుపెట్టి వీరి చుట్టు భజనచేతురు. భావచలన మెఱుగక, అనుభవమునందక బండరాళ్లకు మాఱుపేరులైన వీరు మృత్యువునకు పీఠస్థానము లందును. కఠినానుభవములను శత్రువులట్లు విలోకించి, భీరువులట్లు వారికి తలలొగ్గువారు తమ మనుష్యత్వమును చంపుకొందురు. మొండికట్టెలపై బడిన పూలవానవలె మనుష్యత్వమును మటుమాయ మొనరించుకొనిన మనసులపై బడు భావవృష్టి వ్యర్థమగును. ఆయనుభవములను నెచ్చెలులట్లు పరికించి, ఆత్మహృదయ కవాటములను తెఱచి వానికి స్వాగతమనువారు తమ మానసమంజూషములను భావమణులచే నింపుకొందురు. కఠినానుభవము లీశ్వరప్రేరితములని నానిశ్చితాభిప్రాయము. జగదీశుని నమ్మినవానికే ఇట్టి యనుభవములు లభించును. వేడిసెగలో తయారైన పాయసమువలె తీవ్రయాతనమున క్రాగిన మనసు మనుష్యజీవనమునకు మధురపాత్రములను ప్రసాదించును.

తీవ్రానుభవములు చిత్తములను సోకినపుడంచుక సంచలనము నంది, సంచలనమున కొంత పరిజ్ఞానము పడసి గడియలు కడచు కొలది సంచలనమును చావనిచ్చువారు తాత్కాలికముగ తామందిన జ్ఞానమును విస్మృతియందు జారవిడిచి తొంటితెన్నులందే నడతురు. పైబడిన వానదెబ్బకు ఒకమాఱు కదలి మరల పడియుండు బండ్రాళ్లకును వీరికిని దగ్గఱిచుట్టఱిక ముండును. ఈ మహానీయులు చిరమాంద్యమునకు మంగళసూత్రమును గట్టి, మానవులై పుట్టియు మృగములై చత్తురు. కష్టములను మఱచుట ఉచితమని పలుకువారు కొందఱున్నారు. ఇవి ప్రతికూలశక్తులని యెంచువారిట్టి ప్రబోధములకు కడంగవచ్చును. ఇష్టైంచువారును వీనికి మనసులొగ్గవచ్చును. ఈ యపోహవలన వీరు నెసలు నెఱుగరు: విజ్ఞానమును ఎఱుగరు. ప్రపంచ సారస్వతమును విప్పిచూడుడు. ఇష్టదేవత సాక్షాత్కరించినంతన నాతని చరణముల నంటి అక్కరైన వరము నందునంతదనుక

వానిని విడువకుండు భక్తులవలె, దుర్దాంతానుభవమును ఆత్మహృదయములందు నిలుపుకొని దానికరుణకతన చక్కని పాకముల నంది, వాని నాత్మజీవనములందు చిరాంకితములు గావించుకొనిన జిజ్ఞాసువులు, దివినుండి వ్రేలు దీపికలు తిమిరసంకులలోకము నాలోకిత మొనరించి గమ్యస్థానముదెస జను తెరువరి గమనమునకు తోడగులీల నా పాకములు కోటి వత్తులట్లు కాంతిలి తమ జీవనములపై మినుకులు రాల్చుచు, దృష్టిగల భాస్వదాశయము దెస జనుశక్తి తమకు తోడుపడుట గ్రహించి ప్రాప్తలాభముఁ గృతహృదయులైరని యెఱుగ జాలుదురు.

జిజ్ఞాసువు అవ్వలి యవనినుండియు, నంతరంగవిశ్వమునుండియు భావవిభవము నందును. ఇంద్రియద్వారములనుండి దీని కీతడు స్వాగత మిచ్చును. వీనినిగుఱించి ఎన్నెన్నియో అపోహలు తలసూపినవి. ఆత్మాభ్యుదయమున కింద్రియములు చెఱుపుదెచ్చునవనియు, వీనిని త్రొక్కియుంచుట గుణవంతుని ప్రధానకర్తవ్యమనియు పెద్దలనుచుందురు. గురుపరంపరనుండి దిగివచ్చు భావము నిలువఁజేసికొనునలవాటు మనయందే. ఎన్నడో పుట్టిన సంప్రదాయము నేడు ముత్తవ్వగాక జగన్మోహినివలె జవ్వనియైనిలిచెనేని ఆమెనిండుచక్కదనమునకు చేతులుజోడించుటకు మనము సంశయింపరాదు. చిరనూతనమైన సంప్రదాయమును గొలుచుట మంచిదే. కాని ఒకడు మ్రొక్కుమని శాసించెనని గాని, మఱొకడు దానిపై పూలుచల్లుచుండెనని గాని ఈ యారాధనమునకు కడంగితిమేని నిక్కంప్రవృద్ధిని కనులజూడము. ఏదో వుంత ఏర్పడినదని కండ్లుమూసికొని నడచువాడు తన బుద్ధిపై, సహజశక్తిపై, స్వతంత్రభావముపై అడుసులువేసి తీయును.* బానిస బంగారును బడసినను దానిచే ముకుటమును నిర్మించుకొనజాలడు. నిర్మించినను దాని నాతడు మనుష్యత్వమున కిచ్చి నక్కనిలువవలెను.

భావగ్రహణమునకు అక్కఱైనచేత ఇంద్రియ కవాటములను తెఱచియుంచలేకొను. ఇట్లెల్లరు చేయుచునేయుందురు. రమాసతివలె వాణి అవలీలగ ప్రసన్న గాదు. తెఱువబడిన ద్వారములన్నిట నామె ప్రవేశించుట కిచ్చగింపదు. తపించు కుముద్వతి హృదయమందే నగుమోముజాబిలి చొచ్చి నందనము నందు సృష్టించులీల ధ్యానమగ్నమైయున్న మానసమునే జగదీశుడు విశ్రాంతిగృహము గావించుకొనునట్లు తపించుహృత్తామరసమును సత్యలోక మొనరించుకొని వీణాపాణియైన దివ్యభావ మందు సౌందర్యమాధుర్యసౌరభసమన్వితయై వసించును.

పూవులందుగాక ముండ్లయందే తపసు పండునుగావున తాపసులైన వీరులును, కళోపాసకులును కంటకాసనములపై నుండియే కృతకృత్యులగుదురు. మానవరక్షణార్థము మనుష్యులందు జన్మింప జగదీశుడే తపించెనని కృష్ణజీవనమును పరిశీలించినపుడు గ్రహింతుము. తపసునందలి తత్త్వమును, కష్టమందలి మహత్త్వమును ప్రకటించినది కావుననే కృష్ణావతార మవతారములందు మిన్నయైనది. కైదులోని ఘోరారిష్టములు పసిబిడ్డయైన శ్రీకృష్ణునకు హాసులైనవి. ఆతని జీవనమునకు ముఖ్యమైనదియు మహాకష్టమే. "జగదీశునంతటి వానికే ఇక్కట్టులు తప్పనితఱి, నిక సామాన్యుల మాటేమి?" అని ఒక హిందీమహాకవి వాకొనినాడు. కృష్ణజీవనమును గాంచి నిట్టూరుపు వీడునాతడు దానియందలి భావామృతమును గ్రోలజాలినవాడు కాడు. ఈకవి పలుకున Pessimism నిండుకుండవలె నున్నది. జగదీశునంతటివానికిని, ఈశ్వరునిపై కన్నున్నవానికిని, పరిపూర్ణత్వముదెస కాలు సాగించునాతనికిని నెచ్చెలు లగుటకై యుఱుకు లెత్తుచు నరిష్టము లరుదెంచును.

జగదీశుడు సారథియై వల్గములను బట్టియుండ దశతేజులు క్రమపంథయందే చరించును. ఈశ్వరదృష్టియందు నిలిచి వృద్ధిగనిన ఇంద్రియములు ధర్మక్షేత్రమందును, కురుక్షేత్రమందును † విశేషప్రయోజనీయము లనుట నిస్సంశయము. ఇంద్రియరహితునకు సన్యాసాశ్రమమున ప్రవేశించుటకు హక్కు లేదు. ఇంద్రియవృద్ధి నందియే శ్రీకృష్ణుడు జితేంద్రియుడైనాడు. తజ్ఞులితని నిత్యబ్రహ్మచారి యందురు. ఇతడు పుట్టి పెరిగినది "గోకుల"లో కదా! ఇంద్రియవృద్ధి ఇందే కలిగెననునర్థ మీ పదమందు లేదా? ఇందుండియే కర్మవీరుడై ఆతడు కదలిపోయినాడు; కురుక్షేత్రమున గీతాచార్యుడైనాడు; గోవర్ధనమున చిటికెనవ్రేలిపై ఘోరారిష్టమును నిలిపినాడు; బృందావనమున మంజులగీతికాకళలను, మధురలలితకళలను వెలారించినాడు. తపసున

* 'మనుష్యాత్మ ముక్తిని కాంక్షించునది' యనికదా పలుకుచుందుము. ఇట్లని యభిలషించుటకు కారణము స్వేచ్ఛ దానికి సహజమగుటచేతనే! కర్మబంధమునుండి విడివడి తనకు సహజమైనదానిని, తన స్వంతమైనదానిని—స్వాతంత్ర్యమును—పడయుటకై ముముక్షువు తపించును. రక్కసియొండు గుండియను నొక్కిపట్టినపుడు దానిస్పందన మాగిపోవును; గుండెగొనము ఆత్మప్రకాశ మొనరించుకొనజాలదు; గుండెలోని ప్రాణశక్తియంతయే ఎగసిపోవును. బంధము ప్రజ్ఞను ధ్వంసముచేయునని, జీవనవినాశము గావించునని పెక్కుమాటల దెలుపనేల? సచ్చిదానందములును, "సత్యం, శివం, సుందరం" అని మనము పేర్కొను పరమాశయములును ఆత్మగుణములని యెఱుగుదుము. ఆత్మస్వాతంత్ర్యమునకు భంగము వాటిల్లినపుడీగొనములు స్వీయప్రకాశము గనజాలవు. ముక్తినందినవాడే పరమాశయములను ముంజేతికంకణములు గావించుకొనును. మునియేకాక, కళోపాసకుడును ముముక్షువని నా దృఢాభిప్రాయము. ఆదర్శకళోపాసకుల రచనలను పరికించినపుడు మనకీయంశము దినమణివలె స్పష్టమై తోచును. స్వాతంత్ర్యకాములయ్యే వీరు సత్యవ్రతులై, ఆనందోపాసకులై, సౌందర్యవ్రతులై అమృతజీవులైరి. ఈశ్వరదత్తమైన వీరిప్రతిభ అద్భుతముగ నాత్మప్రకాశము గావించుకొనినది. ప్రతిభాప్రకాశమునకై తపించిన మిల్టన్ (Vide: Milton's Sonnet to Syrak Skinner) స్వాతంత్ర్యకామికాడా? ఒరులశక్తిని తమగొడుగు జేసికొని, ఒరులరచనలకు దివిటీలు కొట్టుటందు సంతృప్తి నంది, ఒరులకు పదాతులై మనుగడగడపి, ఒరులబంగారుతో భుజకీర్తులు నిర్మించుకొని, ప్రపంచముమ్రోల నాటకమాడి కొంతకాలము కీర్తివంతులై కొందఱు వలికినను, వీ రెంగిలికూడు దినువారని, నీచులని, దొంగలని, బానిసలని కాలక్రమమున వీరిరచనలే జగతికి తెలిపివేయును.

జరించి, క్రమజీవనమున వృద్ధినందిన జ్ఞానము, భక్తి, కర్మ వేర్వేరైయుండక కలసిమెలసి యున్నప్పుడే మానవుడు పరిపూర్ణత్వము (Perfection) నందగలడని, నరుడు (Man) నరనారాయణుడు (Man-God) కాగలడని భారతమును, భగవద్గీతను విమర్శకదృష్టితో విలోకించినపుడు గ్రహింతుము. అధునాతన వసుంధరను పరికింపుడు. జితేంద్రియులు కాక, నీతిని నీటిలోగలిపిన 'జ్ఞానులను' కర్మక్షేత్రమునుండి పరుగిడిపోవు 'భక్తులను' గంభీరభావములను గుటించియు, సత్తమాశయములను గుటించియు గురుగంభీరోపన్యాసము లొనరించి క్రియాంగణమున చతికిలపడు జ్ఞానులను భక్తులను గుర్తింతురు. అధునాతన విద్యావిధానమున నాదర్శభావ ప్రబోధమునకు అవకాశంబయిన లేకుండుటచే ఆదర్శనిష్ఠాన మేమో, ఆదర్శజీవన మేమో ఎఱిగినవారిసంఖ్య ఇంచుమించుగ నిండు సున్నయైయున్నది.

కళోపాసనమునకు కావలసిన ఊహాసామగ్రిని మనసున నిండించుకొని, దాని నూతగా బంచుకొని నూతన భావసృష్టికి గడంగుటకు నింద్రియశక్తి ఎంతేని అవసరము. ఒరులకంటె తీక్ష్ణముగ చూచియు, ఎక్కువ మక్కువమెయి వినియు, ఆతురపాటున వివిధానుభవముల నందియు హృదయమును భావోద్వేగముచే నింపుకొని భావనావేశము నంది భగనాథునివలె దైవబలమును పడసి, బహుభువనముల నెగసియెగసికదా, ఆంతరంగికమైన తన మజిలీల సంపూర్ణోదంతమును ప్రజానీకమునకు తెలుపు మని తనకలమును, తనకుంచెను ఈతడు నియోగించును. బహుళానుభవముల నందిన కవిహృదియే కవిలేఖినియై అందుండి తన భావశైవలిని జగతిపై జాలువారించును. పాఠకవితాన మందు గ్రంథకలితి కవియందిన అనుభవములను దామును అందెదరు. సుడిగుమ్మమున ప్రవేశించినఅనంతరమున గర్భాలయమున దాదలపని అద్భుత దృశ్యములను విలోకించి భక్తుడు పట్టరాని ఆనందమున తన్మయనృత్యము సలుపును. వియత్తలమందలి రమ్యదృశ్యములను వీక్షించి, ఆవేశభరితహృదయుడై కబీరు అవిరళ కవితాధారలను భారతి సాహితీక్షేత్రమున వెడలింపగలిగినాడు. బ్రహ్మాండమునం దంతటను నిండియున్న సృష్టికర్త అద్భుత రచనలను గాంచియేకదా ఆదర్శకవులు వానిని మేలుబంతులు గావించుకొని, నక్షత్రమాల పోలు భావమాల్యమును సృష్టించి "దివ్య-మాంగల్యసూత్ర మిదిగో!" అని పలికి సాహితీ సీమంతిని గళమునకు దానిని గట్టుచుందురు! ఇంద్రియ ద్వారములను బంధించివేసినవో నీ కల్యాణమండపములోనికి దోకొనిపోవు దారులు కట్టుబడిపోయిన వని తెలుపనక్కర లేదు.

మిల్టన్ కవీంద్రుకు అంధుడగుట నిక్కమే. కాని అతడు పుట్టుగ్రుడ్డికాడు. కేంబ్రిడ్జిలో విద్యార్థియై యున్నపుడును, పదపడి ఇటలీశృంగాటకములందు మసలినపుడును. రెప్పవాల్పక రమ్యప్రకృతిపై కన్నుంచి ఆమె మోమునందలి సింగారమును తనయెడంద నిడికొనినాడు. ఆంతరంగిక ప్రోత్సాహమంది మహోత్సాహముతో నేదేని యుద్గ్రంథమును రచింప నిశ్చయించుకొనినాడు. తొలుత Arthur and the Knights of the Round Tableదెస తనదృష్టిని సారించినాడు.* ప్రాణాధికముగ బైబిలును ప్రేమించి, దైవప్రేరితుడై దివ్యభావములు సేకరించుకొని, యోచనామగ్నుడై బైబిలు పత్రములపై నిద్దురనొంది అపూర్వ స్వప్నముల గని, ప్రపంచసాహితికి వన్నెదెచ్చు మహోత్కృష్ట గ్రంథమును రచించినాడు.


అవ్వలనే గాక అంతరంగమందును జ్ఞానేంద్రియములు కలవు బాహ్యేంద్రియ మొక్కుమఱచూచిన దృశ్యమును లోగల కన్ను మక్కువగల యన్నివేళలందు విలోకింపగలుగును. అవ్వల వినిన తీయనిపాటను ఇచ్చవచ్చిన ముహూర్తములందు అంతరంగ గర్భాలయమున వినగల వీను లంతరంగమున గలవు. శిల్పమందును, కల్పనమందును సిద్ధహస్తులైనవారి రచనలను విలోకించినంతనే నంత రంగేంద్రియములు చాకచక్యముతో కదలును; అపూర్వ దృశ్యములను మానస యవనికపై చిత్రించును; ఆత్మ నవిరళానందముతో తనుపును. జిజ్ఞాసవలని ప్రేరణము నందిన ఇంద్రియములు పరిశీలన భావనములకు దారులు నిర్మించును. మనుష్యమానసమపు డపూర్వశక్తినంది, నూతనదృశ్య కల్పనమున నాటితేలును. మిల్టన్ మహాకవి అంధుడు కాకమున్ను హోమరు డాంటే ప్రభృతుల రచనలను పుంఖానుపుంఖముగ పఠించినాడు. బియాట్రిస్‌కై పొగిలిన డాంటే కరుణ పెంపున తానంతకుమున్ను గనని లోకమున కాలిడినాడు. నవశక్తి నిజాంతరంగమున మేలుకాంచుట గనినాడు. పరంజ్యోతిని ప్రస్తుతించినాడు (Vide: Milton's "Invocation to Light"). అంధుడయ్యునంతరంగ మాలోకప్లావితమై యుంట గని మిగుల మురిసినాడు. కల్పాంకురముల కెనయైన కల్పన లాత్మహృదిపై మేలిబిసల్లయి యుంట విలోకించి, తొంటియావేదననుండి (Vide: Milton's Sonnet "On his arriving at the age of twenty-three") కదలి ఆనందార్ణవమున లంఘించి అందు మున్కవేసినాడు. విశాల నిరయమును, Pandemonium ను కట్టెదుటజూచినట్లు వర్ణించి (Vide. "Paradise Lost") నాకవిభవమున కెగసిపోయి (Vide: "Paradise Regained") పతితుడైన మానవు డీశ్వరకరుణ కతన పునరుద్ధరణమునంది, ఈశ్వరసామ్రాజ్యమున ("Kingdom of God") స్వాగతమందుట గాంచి, నారాయణునిమ్రోల సృష్టి మొనరించిన దేవమునివలె తన్మయహృదయుడైనాడు సృష్టిచిత్రములందలి శక్తియనుడు, ప్రతిభాప్రదీప్తరచనలందలి శక్తియనుడు ఈ ఋషికవీంద్రుని హృదయమును తాకినంతనే, గోటిచే మీటినతోడన సప్తరాగములు వీణాహృదినుండి యుత్పత్తుగ లేమలీల, నందుండి భావవినోదనాదలహరి తెరలుతెరలై ప్రసరించినది.


దశహాయములకు సంధింపబడిన వల్గము శ్రీకృష్ణకరములకు లొంగులీల, నాత్మశక్తికి లొంగిన మనసునంటిన దశేంద్రియములు క్రమగతి జలించి విజయధ్వజమును గాంచు ననియు, అపుడే సౌందర్యభాసురమైన జీవనమును, సాహితియును గోచరించు ననియు సూచించియుంటిని గదా! భావములను పాంచజన్యమును, దేవదత్తమును పూరించి రనియు, వారితేరుపై కపిధ్వజము నిలచె

* ఈతనియనంతరము టెన్నిసన్ మహాకవి వీరిపై చూడ్కులు నిగిడించి వీరి ప్రజ్ఞ నతికౌశలముగా గుర్తించినాడు (Vide: Tennyson's Idylls of the King).


‘బృందావన’ చిత్రములు. కృష్ణరాజసాగరము, మైసూరు. —శంకర సుబ్రహ్మణ్యం

౧ కృష్ణరాజసాగరముకట్టక్రింది దక్షిణబృందావనము. బృందావనము దక్షిణపుచివరనున్న మంటపమునుండి కాన్పించు దృశ్యము.







౨ దక్షిణబృందావనము దక్షిణపుచివరనుండు మంటపముఖదృశ్యము. సాగరమునందలి నీరు గొట్టములగుండా దీని క్రిందనుండి బృందావనమునందలి కృతకసరస్సులలోనికి ప్రవహించుచుండును.



౩ మీద పేర్కొనిన మంటపమునకు పడుమటివైపునగల దక్షిణబృందావన దృశ్యము. ఎదుట సాగరముకట్ట, కుడియంచున కృతకజలాశయమున నీరెగజిమ్ముచున్న జలయంత్రములు కానవచ్చును.



౪ దక్షిణ - ఉత్తర బృందావనములనడుమ సాగరమధ్యమునుండి తూములగుండ ప్రవహించు కావేరి నది. కట్ట నానుకొని నదిమీద వంతెనయున్నది.




౫ సాగరముకట్ట దక్షిణపుటంచున గల ద్వారము. దీనిగుండ కట్టమీదికి పోవలెను. ఎదుట ఎడమప్రక్క సాగరము. కుడిప్రక్క బృందావనము.



౬. దక్షిణపు వైపునన్న సాగరము తూములు.



౭ దక్షిణ బృందావనము ఉత్తరపు చివర పడమటి పగమున నిరంతరము నీరు ఎగజిమ్ముచున్న జలయంత్రములు.



౮ ఉత్తరబృందావనము: ఉత్తరపు చివరనుండు మంటపమునుండి-కాన్పించు దృశ్యము. ఎట్టఎదుటనుండి కుడివైపునకు సాగియున్నది సాగరముకట్ట.

ననియు నెఱిఁగి, శబ్దములుపూరించుటవ వీర్య శక్తినిపూరించుటనియు, కవిత్వబీజమను పూనుటన జిజ్ఞాసన (Spirit of Inquiry) హృద్వీథిని నిలుపుటనియు గ్రహించితిమేని, ఉత్తమ జీవననిర్వహణమునకును, అదన్నభావ సృష్టికిని ఓజస్సును, అనిర్వాచ్య తేజస్సును, జిజ్ఞాసయును అనివార్యములని గుర్తింపజాలుదుము. ఈవిశ్వాసమునకు చాయలవనగు సంశయములు తొలుత గ్రీకుసారస్వతమున గోచరించినవి (Vide: The works of Plato and Socrates). పదపడి తోచిన పాశ్చాత్యతాత్త్వికుల హృదయములందును, కవుల యంతరంగములందును ఇట్టివిశ్వాసము కలదనుట కాధారములు కలవు. వీరు వివిధపదప్రయోగములను గావించిరంతియే! మెదడు నెంతమర్దించినను రవికిరణములు పోలు భావము లందుండి ప్రసరింపవని వీ రెఱుగుదురు. యోచనకుగాని, Ratiocination కు గాని, షెల్లీకవీంద్రుడనిన Owl-winged calculation కు గాని చేకుఱనిభావము Intuition కు లభించునని ఈతాత్త్వికు లనిరి. కొంద ఱీభావవిభూతి Instinct వలన చేకుఱునందురు బెర్ట్రాండ్ రస్సెల్ Instinct, Spirit, Mind ల Harmonious development ఉండవలెననినాడు (Vide: "Ideals of social Reconstructon" By Pertrand Russel.)

మాటలకందని ఈశక్తికై పాకులనివాడు రత్నదీపికపోలు రచనమును సృష్టింపజాలడు. పండువెన్నెలపగిది భావము, గులాబితోట కేడసుపులు, తేనెతేరటమున కెనయైనమాట, జాతిరతినమును కేలిచేయు జాతీయము యోచించి, యోచించి, తలమొట్టికొని, అంతరంగమున నెంతో బాధపడి ఏ సీమయందును, ఏకాలమందును, ఏకవియును సృష్టింపలేదు. కలముచేబూని రత్నపురచనమును చెక్కుదననిచెప్పి నెగ్గినవా డెవ్వడును లేడని నా యభిప్రాయము. పరీక్షకై కెడలు విద్యార్థివలె ఎంతో చెమటనోడ్చి సాహితీ క్షేత్రమున నసంతవిజయమును పూరింపజాలిన వా డెవ్వడును లేడు. చదివి చదివి వ్రాయువాడును, ఇంటికడ నిండుగ దయార్ద్రై యుపన్యసించువాడును సామాన్యులే యని నా భావము. కంఠస్థమొనరించిన పలుకులు, బహులందు నేర్చుకొనిన యాసలు, పెద్దలు దిగవిడిచిపోయిన మెతుకులు, నిఘంటువులు ప్రసాదించిన పిండములు స్వంతవస్తువు లెట్లు కును? బహుకన్నుల తపసుచే నంజశక్తి వృద్ధిగావించుకొనిన రచయితయును, కర్తయును మహత్తమమగు కర్తలు. కవికి నాక వానిని, ఒడలెఱుగకుండ మెచ్చి చేతులెత్తి మ్రొక్కి "ఇది నా వ్రాతలో జనానిని సహృదయులును, సత్యవ్రతులు కావలెను, మొక్కలును, కనులుగనివారు మెచ్చుదురు; వారినుడువులు మెఱుపులవి ప్రకాశించును! కన్నుగల రసజ్ఞులును, సాహితీ త్రైవి నెఱిగిన జిజ్ఞాసువులును ఇది యెట్టిదా యని మెప్పులని గ్రహించి వారికి జోహారులు కొల్పుదు. సాహిత్యపరుల పొగడ్తనందె పెద్ద పటువుగా కంసురూపులతో గోచరించు ఈ బడిపు రచయితలకు చిలుకలను పులకితులు కీర్తి లభించునుగాని చిరంజీవులైన కళోపాసకులందు కాదు అమృతకలశముకై పొగిలిన అమరనివాసముకై వడి భావామృతమునకై ఆతురపడి, హృదయావేగము నీశ్వర చరణోపాంతమున సమర్పించి, ఆత్మజీవనములందు కళలనీను పసిడిపంటల దర్శింపుమని వేల్పుకాపును వేడుకొనుచు, పూవులందును, చుక్కవెలుగులందును, చిరుతరగలందును, కమ్మతెమ్మెర సుసుసలందును వెలయు శక్తి ప్రసన్నతకై తపనుచేయువారే తోచాహింపజాలని మంగళమహార్ద్రమున సుస్వర పూరితహృదయులై దేవత్వము నంది, మయూఖ మండితాంతరంగులై, జ్యోతిర్మయ జీవులై, తమరచనలందు దీపావళీ మహోత్సవమును ప్రదర్శింతురు; ఈ యద్భుతసృష్టికి తమ్ములను నిమిత్తములు గావించిన దివ్యశక్తి ఎట్టిదో కదాయని వీ రబ్బురపడుదురు.

భక్తుడు కానివాడు, నిర్మలహృదయము లేనివాడు, సచ్చరిత్రుడు కానివాడు, ఆత్మశక్తిని వృద్ధిగావించుకొననివాడు కలముబట్టినచో తన గ్రంథములను చెత్తతోను, చెదారముతోను నింపివేయునని ఒకమాటు కాదు వేయిమాటులు కంఠమెత్తి వచింతును. సాహిత్యము జీవనపుముద్భవమని యెఱిగినవారు కంపుగొట్టు బ్రదుకు కంపుగొట్టు సాహితినే కనునని గ్రహింపకపోరు. మురికిగుంటలో పుట్టునది మశకముగాని మరాళమా? విషాక్తమైన మనసున నుదయించునది రాబందుపగిది దుర్భావముగాని కలకంఠబోలు సద్భావమా? కమలాకరమే కదా కలహంసను కనును! కొండ్రు తామరయేకదా నాల్గుమోముల భృంగమును గనినది! ప్రణయబంధుర వ్రజధామమే కదా బహాళ కృష్ణసేవకులను గనినది! పుణ్య దక్షిణేశ్వరక్షేత్రమే కదా పరమహంసను గనినది!

భాగవతమును రచించుటకున్న పోతరాజు శక్తికి రత్నకై తపించినాడా. ఈతడు నిన "పురవర్తుల మాలపుట్టమ్ము" శక్తి కాదా? "దుర్గమాయమ్మ, యచ్యుతమహత్త్వ కవిత్వ పటుత్వసంపదల్" అని ప్రస్తుతించి, కృతకృత్యుడై ఈతడు తనరచనయందు దివ్య దీపకళికలను వెలిగించ జేయలేదా? పోతన యొకనికి పెక్కునము నంగవేసిని, ఆతనిబ్రాతలందు వ్యాకరణస్ఖాలిత్యము లున్నవని మన విమర్శకు లనిరి. శిలాశాసనములు పోలు వ్యాకరణసూత్రములను చేపట్టి సారస్వతతత్త్వమేమో ఎఱుగని ఈయయ్యలు పోతనఅక్షరములమీదనే కన్నుంచిరికాని, ఆయక్షరహృదయములను భేదించుకొనిపోయి, వానియందు గల సుందరముగాని మహితభావమణిమంజరిని గుఱుతించిరి కారు. వ్యాసుడిచ్చిన సరుకునకు తెలుగురూపిచ్చి తృప్తినందక, తన సహజ రచనమున నీరు దుడుకురాళ్ళపోలు స్వతంత్రభావ రాజిని నిలిపెనని వీరు గ్రహింపరైరి. తత్త్వ చింతయం దాడతేలిన భారతీయులలో నిట్టి విమర్శకులు తలనూపుట దురదృష్ట మందును. గంపెడుగులాబు లెదుటనుండ నిందుందు దోచిన ముండ్లను చూచి వెక్కి వెక్కి యేడ్చువాడును, "ఛీ!" యనువాడును నెట్టివారు? విజ్ఞానదృష్టి గలవారును, విశాలహృదయులును ఆంగ్లవిమర్శకులందు తోచుటచే ప్రతిభాసమన్వితులైన ఆంగ్లకవులు సాహితీ వియత్తలమున నేడు నక్షత్రపుంజమట్లు కాంతిలుచున్నారు. కవులు గానివారు తమడొంకలలో తమ దూతీ అదృశ్యులైరి. షేక్స్పియరులో గల కొలదిమాత్రపు నెరసులను వా రంతగా లెక్కింపక ఆతనియందు తేజరిల్లిన దివ్యజ్యోతికి చేతులుమోడ్చిరి. ఇట్లని బుజువు చేయుటకెన్నెన్ని దృష్టాంతములను పేర్కొనగలను. షేక్స్పియరు రచనలందలి అత్యద్భుతమైన భాగము Hamlet నాటకమందలి "To be or not to be" మొదలుగల యంశమందును. కాని దీనిలో వ్యాకరణస్ఖాలిత్యమున్నది; అలంకార శాస్త్రము సమ్మతింపని వచనరచన మున్నది. "Take up arms against a sea of troubles" అనుట కూడునా? ఆంగ్లవిమర్శకు లీయంశమునే గణించిరికారు. సూర్యుని గాంచి, వానినోపలున

హస్తి నల్లమస్తకా యాంత్రికమువల్లనో, తంత్రము వలనో కనుగొని "ఇతను నా ఒకప్ర తెప్పలు ఒకట్లైన అప్పాసని నమ్మించిరి కొందరు. పత్రిక ద్వారా యనుమ, పత్రికా ముద్రాసనము తం నేలలో తలవాపసంతపనుక నిక్కి ఉంపుకవులు కోళ్లబుట్టలో నడగియున్న మణులట్లు దాలబడియుండెదరు; చీటికి మాటికి చిందులు త్రొక్కుచు మాంగలకు వచ్చువారును, జేతమును ఖిక్ష్యమును ఇచ్చి భట్రాజులను నియోగించువారును ఒకపరి తా మొసలకు పదాతులై వేఱొకమారు కొండయోధులను పదాతులను గావించుకొని పదియొనగి మంచి మాటలు కొనువారును కలలెత్తుదురు; organised advertisement ఆవిర్భవించును; ఆత్రేయపు జీవన మిల్లుగట్టుకొనుచు. సమాజమైన కవనకుంభలముల కై తిరంపక బిచ్చమెత్తి కుండలములను దెచ్చుకొనువారు అవతరింతురు; మువ్వలను, గవ్వలను, గంటలను బూని కొమ్ములు పెంచుకొనువారు ఉద్భవింతురు. దుగ్ధధారలవోలు కవితాధారలను వలూరించు వారిని కామధేనువులని వారి మ్రోల సాగిలపడెదము; అట్టి ధారల సృష్టింపలేక సొంత కార్ఖానాలో తయారైన బిరుదులుదాల్చి, సొంతమగ్గములందలి రంగుగుడ్డలు పైగొని, సేవకుల బూరాపాటలకును, డోలువాయింపులకును పరిపదులీల తలలూపుచు నూరూర దిరుగు వెంకన్నలు తోచుచెడల నవ్వుకొనమా?

కాళిదాసునలె పోతనామాత్యుడే శక్తిని "దుర్గ" యని సంబోధించి ప్రస్తుతించినాడో ఆశక్తినే మఱికొందఱు "వాణి"యని కీర్తించిరి. "వాణి నారాణి"యని వచించిన వ్యక్తి భక్తప్రవరుడై, భవ్యగుణభాసురుడై, దివ్యశక్తిని హృదీశ్వరి గావించుకొని, దాని వాత్సల్యము పెంపున కవిత్వమహత్త్వము నందినాడు.

"మురళీరవ తరళీకృతముని మానసనలినం
మమఖేలతి మదచేతసి మధురాధర మమృతమ్"

అని సంస్తుతించిన మహాకవియు దివ్యశక్త్యోపాసకు నాత్మహృది నిడికొనియే మధుర రచనకు సృష్టికర్త యైనాడు.

ఈశ్వరోపాసనములేని కళోపాసనము ప్రాచీన భారతావనియందు లేశ లేదు; మహాత్ములు గాని కవులును, తాత్వికులును మన నేలలో జనింపనేలేదు. వసుంధర ఇపుడు తల్లక్రిందులైనది. పరిస్థితులు తాఱుమాఱైనవి.

అనసాతనసాగినకత దొంగ యని ఈశ్వరుని తఱిమికొట్టినది; కండకా, పెదవను ఇలు వేలుపులు గావించుకొనినది; ఆత్మశక్తినిగూర్చి విశ్వాసము గోల్పోయినది. కావున నేటి ప్రపంచజీవనమందుగాని, సాహిత్యమందుగాని జ్యోతిర్లింగ దృగ్గోచరము గుఱుతంటలేను కొంచెమాత్రపు ఆధ్యాత్మికశక్తులు భారతభూమియందు తోచి పడియుండుమన బుదుంగుమను భూగోళమును గట్టిగ బట్టియుంచినవి.

ఇట్టిశక్తి తొలుదొలుత రవీంద్రుని రచనలం గుత్తికమైనది. రవికవి భారతీయులలో భారతీయుడు. ఉపనిషచ్ఛిఖరములపై శైశవక్రీడలు సలిపి, దేవమునివలె గంభీరభావవిభూతి నీతడు నిజాంతరంగమున నింపుకొనినాడు. ఋషిసంప్రదాయ మీతనియందు పునర్జన్మ మందినది * కేవలము లేచి, జగదీశు నుపాసించియే రవితాకూరు కలమును చేబూనెను. అధునా తన విజ్ఞానవసుంధరనయనములకు మిఱుమిట్లు గొలిపిన "గీతాంజలి" రవీంద్రుడీశ్వరునకు భక్తిపూర్వకముగా సమర్పించిన కావ్యకుసుమాంజలి కాదా? ఈకుసుమాంజలి నర్పించునపుడు దివ్యశక్తి నుద్దేశించి, అంజలి ఘటించి ఈత డేమనెనో కనుగొనుడు:

"At the immortal touch of thy hands my little heart loses its limits in joy and gives birth to utterance ineffable."

కారణకార్యములకు అవినాభావసంబంధ మున్నదని కదా తర్కశాస్త్రము తెలుపుచున్నది. ఈశ్వరశక్తిసముద్భవమైన భావము ఈశ్వరుడుండునంతకాలము (అనంతకాలము) నిలుచును. కాలము కదచుకొలది ఇది క్రొంగ్రొత్తరూపులం దవతరించును. కళకు కావలసినది నవీనత్వము. జగదీశుడు కూడ వేర్వేఱు వేళలందు వేర్వేఱురూపుల, వేర్వేఱు తెఱగుల నవతరింపలేదా? నవయుగమున నవీన రూపున తేజరిల్లు సాహితి గోచరించుటొప్పు. ఇవి దివ్యభావముల నాత్మహృదయములం దిడికొనిన వసువో, నీభావములు వెనుకటివని వీనిపై కారములను మిరియములను నూఱిపోయరాదు. "ప్రతిపదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యామ్", "క్షణేక్షణే యన్నవతాము పైతి తదేవ రూపం రమణీయతాయాః" అను వాక్కులు కళోపాసకులకు విదితమేకదా! నిత్యనవీనములైన భావములను, అనవరతము విలాసరసభాసురమై యుండు దృశ్యములను అపరద్మి కొని పరికించుటొప్పు. వెనుకటివని ఇట్టివాని నిరసించువారనేకులు నేటి విద్యాధికులందు గలరు. సృష్టిచిత్రములు వెనుకటివని వానిని చూచి వెక్కిరించువారు ఎట్టివారు? ఈ చిత్రములు సనాతనములే! ఇవి నిత్యనూతనములు కూడ గావా? వీనికి బూజుపట్టునా, త్రుప్పుపట్టునా? ఈశ్వరుడున్నాడని ప్రాచీనుల దెఱు నమ్మిరి. ఇది ప్రాక్వభావమని, ఈవిశ్వాసమును బూడ్చిపెట్టవలె ననుట ధర్మమా?

నవయుగాచార్యుడైన రామమోహనుని బోధామృతమును గ్రోలి, ఆతని యనంతరము తన కవితకతన నవయుగాచార్యుడైన రవీంద్రుడు నిత్యసంజీవములైన భావములను, సంప్రదాయములను గుఱుతించి వానిని తనపూజాపీఠమందు సాలభంజికల గావించుకొనినాడు.† ఏ యుగమున జనించినను మహావిజ్ఞానులందఱు నిట్లే కావించిరి. నిన్న తయారై నేడు పులియునది తరవాణి. ఎన్నడో ఉదయించిన అమృతమున కీపాటు వాటిల్లదు. ఈశ్వరారాధకులై, ఈశ్వరకారుణ్యముకతన నాత్మహృదయముల నమృతకలశములు కా

---

* "In his insistence on the supremacy of spiritual values as central to good life and social order, Rabindranath is at one with the long tradition of Indian thinkers." (Vide: Page 131 "East and West in Religion" By Sir S. Radhakrishnan).

† "When I look back upon those days, it seems to me that unconsciously I followed the path of my Vedic ancestors, and was inspired by the tropical sky with its suggestion of an uttermost Beyond" (Vide: Rabindranath Tagore's Hibbert Lectures for 1930 or "The Religion of Man", Chapter on "The Vision" page 92).

వించుకొనిన కళోపాసకులు అమృతజీవులై సుధాబంధురరచనలను సృష్టించిరి.

మహిమోపేతమైన జీవనమును, మహత్తరమైన సాహితీసృష్టియును మిక్కిలి యరుదైన నేడీయంశము నెల్లఱు గుర్తించుట పాడి. కాని ఇట్లుగుఱుతించిన మహనీయుల సంఖ్యను వ్రేళ్లపై లెక్కింపవచ్చును. రవీంద్రు డొక్కండని తెలుపనే తెలిపితిని. ఈతనిగనిన మహర్షి మఱొక్కండు. రామకృష్ణ వివేకానందులును, గాంధి మాలవ్యాలును, రాధాకృష్ణ భగవాన్దాసులును, వాస్వానీ అరవిందులును, విద్యాసాగర అశుతోషులును తక్కుంగలవారు. స్వర్గీయుడైన ఈశ్వరచంద్ర విద్యాసాగరు డీవర్గమున కాది చెప్పదగినవాఁడు. పాశ్చాత్యులయ్యు భారతాంబకు పెంపుడుబిడ్డలైన బెసెంట్, ఏండ్రూస్, కజిన్సు లీ విజ్ఞాన యాత్రికులందు జేరుకొనిరి. వీరి జీవనములను, రచనలను విలోకించితిమేని, వీరు సత్యము నారాధించువారని, సౌందర్యోపాసకులని, ఆనందవ్రతులని, నిత్య సంజీవములైన భావములపై పూలచెండులు విసరువారని, అమరజ్యోతి బోలు నొకానొక సంప్రదాయముచుట్టు భక్తిపూరిత హృదయులై భజన చేయువారని గుర్తింతుము. ప్రపంచకవులు కీర్తించు Love and Harmony ఈ భజనలందున్నవందును. రవీంద్రుడు తెలిపిన "Designers of Paradise" ఈ భాగవతులే యని రూఢిచేతును రవీంద్రు దృష్టి నాకర్షించిన వేఱొక కవీంద్రుడు వలిన "Music-makers", "Dreamers"* వీరే యని ఋజువుగావింతును.

మంచుకొండలలోని లోతులోయలలో నల్లనల్లన ప్రవహించు గంగానది రొమ్ముమీది పిల్లకెరటాలు దివ్యశింభకములగుచు సచ్చిదానందముల జొక్కుచుండి, మలయ హిల్లోల స్పర్శచే కదలికదలి, జనయిత్రీబోధకు వీనులొగ్గి, తారకమును గుసగుస జపించుచు మంత్రోదకమునకు నిభృతానందమును సహకరించి భావపిపాసువులదెస నాపూత పూరమును పుత్తెంచు లీల, రామకృష్ణుని జీవనమును ప్రాపానరించుకొనిన దుర్గ, తొల్లింటి రామకృష్ణు లీమఱొక్క పరమహంసయై యవతరించుట గుర్తించి, రాముని దశప తారకమును జపించి, కృష్ణపరమాత్మ నలరింప భగవద్గీతను పఠించి, పునీతమైన జీవనమును మహంత పని తపంబుగావించి, అందలి భావధారలను జిజ్ఞాసువుల మానసవీథులలోనికి బుత్తెంచిరి.

ఈశ్వరిచే రామకృష్ణున కుపాధ్యాయిని యైనది. దివ్యశక్తి కటాక్షమునకే ఆనిరుపెడ మహావిజ్ఞాని యైనాడు. అతడు గ్రంథపఠన మెఱుగడు. ఎల్ల జనులవలె చదువుసంధ్య లెఱుగడు. కాళిదాసుగూడ నిట్టివాడే! ఏవన్ నదీకూల స్థిత ప్రకృతియందు విరాజిల్లిన దివ్యశక్తికరుణ నందియే షేక్స్పియరు నావులీ కవిసమ్రాట్టయినాడు. గ్రంథములను గ్రంథములనుండి కదలిపోయినగాని నైసర్గిక ప్రతిభాసమన్వితునకు గతిమోక్షములు లేవు.

గ్రంథపఠనమును పూర్తిగ నిషేధింపను గాని విజ్ఞానార్జనమున నది ప్రధానాంగము కాదని వాదింతును. మానసికదార్ఢ్య మున్నచో, ఎన్ని వేలపుటలనో కంఠస్థ మొనరించుకొన జాలుదుము; ఎందఱెందఱి భావములనో మనసున జేర్చుకొనగలుగుదుము. సహజశక్తి సమన్వితుడు పాండితితో తనపని చాలించుకొనడు. వాడియైన త్రివ్యగోలయై, లోగల బంగారును వెలువఱచునంతదనుక పాండితి యాదరింపదగినది. పైనుండి దిగుమతియగు సరకున కంతకుమించిన తావుండరాదు. కసవు మెసవు ఆవు కసవునే గాక సహజమై, స్వంతమై, శుచ్యమైన దుగ్ధధారల నిచ్చులీల, పాండితినందిన వ్యక్తి పాండితినే గ్రక్కివేయక, దానిని జీర్ణించుకొని, మానసికశక్తిని వృద్ధిగావించుకొని స్వంతమై, సహజమై, రుచ్యమైన భావధారలను వెడలింపవలెను. కొందఱీపాండితిని గూడ నందక తొలిభవమందే ఆంతరంగికమైన పరిపాక మందియుండుటచే, నావేశభరిత మంగళముహూర్తమున నాచంద్రతారార్కము నిలుచు భావములను వ్యక్తీకరింపగలరు. ఇట్టివారిలో రామకృష్ణు డొక్కడు. ఈతని "కథామృతము"న నిట్టిభావములు కొల్లలై యున్నవి.† ఏదేని రమ్యదృశ్యమునో, సుందర సంఘటనమునో పరిశీలించినంతన నీతని మనసున నపూర్వసంచలన ముదయించెడిది. మానససరోవరమందలి మానసౌకము మాడ్కి ఈతని హృదయకల్హారమందలి ఆత్మ శిరమెత్తి కృతజ్ఞత నొసరించి అనంతానందమున నొప్పుచుండెడి. కృష్ణస్పర్శచే చలించుమురళికరణి హృదయము కదలునప్పుడే అందు భావోద్వేగ ముదయించును; అప్పుడే అందుండి మధురగీతికాపంక్తులు వెడలును. ప్రణయస్పర్శ మంజులభావప్రసవిని యగుట తప్పుకాదు. ప్రేమబంధుర రవికరస్పర్శకతన పులకితయై, పరవశయైకదా శిశిర స్మిత సరోజిని దివ్యభావశ్రేణుల నీను! సుందరదృశ్యమందలి ఈశ్వరశక్తి పరమహంస హృదయమును స్పృశించి, అగణితసృష్టికి నిమిత్తమయ్యెడిది. రామకృష్ణు డొకప్పుడు కొంగలు కొన్ని నీలాకాశమున నెగయుట జూచి తన్మయభావమున బుగుంపున మునింగినాడట! నీలపు మిన్నువెన్నుపై తెల్లని విసిరపంక్తులు వ్రాలినవి! ఆహా! ఎట్టి సుందరదృశ్యము!

సౌందర్యసృష్టికి వ్యతిరేక గుణములాలుమగలై యుండవలెను కాబోలు! పురాణదంపతులను విలోకింపుడు. నల్లని దేవదేవుని మెడయందుపై కనకలతవలెచేయు కమల శోభిల్లెడి! దేవతలందు చాలబడిన దొరవలె తెల్లనైన శివునకు నల్లచెల్వ అర్ధాంగియైనది! రంగువ్యత్యాసముననే నే నుల్లేఖించుట లేదు. రెండుతీఱుల శక్తులు కలిసినవి కావుననే అద్భుతమైన విశ్వసృష్టి సాధ్యమైనది. వానకారున మిన్నుదెస కన్నువేసిన నీయంశము మఱింత స్పష్టముగ హృదయంగమ మగును. విహాయసవహస్యమున సౌదామిని నల్లని మొగులుమగని కవుంగిలించుకొనుట గాంచి గాంచి చూడుడు. ఆసంశ్లేషమున నెంతో సౌందర్యము సృష్టియగుట గాంచి పులకితాంగులు కారా? అపరిష్వంగము మధుర భావధారలకు సృష్టికర్తయగుట గమనించి, ఆధారలకు వానచినుకులను ముద్దుపేరిడరా? సంతప్తమైన విశాలభూదేవి హృదయముపై పోయుగురిపించునది చినుకులోని కడలేని చల్లదనమే కదా! చినుకులోని శక్తి సమాగమమువలనగదా వసుమతి సుందరమై సస్య శ్యామలమగును.

ఆవేశభరితమనస్కలై వ్రజనారీమణులు భుజమ్మృణాళముల జాచి శ్యామసుందరు నాలింగన మాచరించుకొన జర్విడునట్లు నీల విహాయసముదెస కొంగ లెగయుటను, రామకృష్ణుని కనుల బడినప్పుడు అద్భుతభావ స్పర్శచే నాతనిహృదయము చలించినది. నీలాకాశమనంతమైనది. ఈశ్వరశక్తియు నట్టిదియే! తెల్లకొంగలు? అనంతశక్తి నందిజాచు

* "We are the music-makers, we are the dreamers of dreams."

† "సంపూర్ణ భక్త విజయ"మను నాగ్రంథమున పరమహంస జీవనమునుగుఱించి వ్రాయుతఱి ఇందలి సుధాబిందువులనందు కొన్ని జల్లియుంటిని.

జిజ్ఞాసువులందురు. తాదాత్మ్యము సాన్నిధ్యము జేసికొని యుండెనో పసంపడి పరమహంస తెలిసియుండలేను. కొందరు ముముక్షువులను, గగనమందు జగదీశ్వరుని అతడు విలోకించియుండును. జీవాత్మ పరమాత్మల సంగమము గాంచి, తన్మయభావమున నాతడు మునింగియుండును. సృష్టికర్త వలె గంభీరభావమొందు ఆపవిత్రముహూర్తమున సంచలిత హృత్సరసీజంబున నవతరించినది. రామకృష్ణుడు పరమహంస యందురు, మహాభక్తుడందురు, అతడు మహాకవియని నే బలికిన నెదురాడువా రెవరు?

సుందర దృశ్యములను చూచి రవీంద్రుడెన్నిమారులో తన్మయచిత్తుడై అద్భుత భావసృష్టి గావించినాడు. ఆకవీంద్రుని పలుకుల నాలింపుడు:

"When I was eighteen, a sudden spring breeze of religious experience for the first time came to my life and passed away leaving in my memory a direct message of spiritual reality. One day while I stood watching at early dawn the Sun sending out its rays from behind the trees, I suddenly felt as if some ancient mist had in a moment lifted from my sight, and the morning light on the face of the world revealed an inner radiance of joy. The invisible screen of the commonplace was removed from all things and all men, and their ultimate significance was intensified in my mind; and this is the definition of beauty. That which was memorable in this experience was its human message, the sudden expansion of my consciousness in the Super-personal world of man." (Vide: Tagore's Hibbert Lectures on "The Religion of Man" page 94).

భావమును తెలిసికొనుటకంటె భావానుభవము నందుట మహత్తరమైన విషయము. తెలిసికొనువాడు భౌతిక శాస్త్రవేత్త; అనుభవించువాడు కళోపాసకుడు. నేర్పుమెయి ఈతడు సుందర భావమును హృదయానందనము లోనికి దోచానిపోయి, కల్పకమునిచే జేరి, దానితో నానందపక్షివలె పలిపిపలికి, మధుర కల్పనా సూనముల తల్రబాలు చేసికొని, పోతన తెలిపిన కల్యాణాత్మకమైన కథలను సృష్టించి ఆత్మప్రకాశమున సృష్టిగాంచును. మిన్ను గూడి వింతవింత యుద్గులను చూచి భౌతిక శాస్త్రజ్ఞుడెన్నో విషయములను తెలిసికొని, తేటతెల్లమైన శైలిలో నుపన్యాస మీయగలడు. ఈతనిది మెదడుపని; ఈతనిమాటలు మెదడునే తట్టును. సుందరదృశ్యమును పరమహంసయు, కవియు చూచుతెఱ గెట్టిదో చదువరు లెఱుగుదురుకదా! వీరు కనునది Vision. బహుళకాంతి గర్భితమైన సూర్యకిరణమువలె Vision మనుకులీను పెక్కుతలపులతో నిండియుండును. కవివరుని దివ్యసామగ్రి ఈకళ్ళే! ఈతనిసృష్టి ఈసామగ్రి నుండియే నిర్మాణమగును! కావుననే బహుయుగములు దీనికి జోహారనును. మిన్నుమీద పెంగొంగల ముగ్గులందు రతనపు గీతలను, ముత్తెపుజేరులను, వైఢూర్యములీను చాలును, గోమేధిక పాళిని, మరకతద్యుతుల కోవను వాల్గంటితళుకుల కెనయైన దివ్యచ్ఛాయను తనివారచూచిచూచి వీని నంతరంగవిపుత్తలమున జేర్చుకొని, ఆత్మానుభవమున జొక్కి తాను భావపరవశుడైయున్న మంగళముహూర్తమందే తనసృష్టిం గడంగును కన్నున్న విమర్శకుడీ సృష్టిని గాంచి, అది బహురత్నద్యుతి ఖచిత చిత్రవిహాయసమునకు ప్రతిబింబమని గుర్తించి, గుండెగలవాడు కావున అనంతానందమున నృత్యము సలిపి, "చూడరండి! చూడరండి!!" అని జిజ్ఞాసగల భువనములను చెంతకు పిలుచుకొనును.

కవిహృదిగలవాడే ఆదర్శ విమర్శకుడగును. ఆతని యనుభవమునకును ఈతని యనుభవమునకును వ్యత్యాసమే యుండదు. కవివిమర్శకుడే విమర్శకులందు తలమిన్న యందును. భావతత్త్వమును విజ్ఞానలోకమున కెఱుకపఱచు మహార్థమున కవి విమర్శకుడగును; మహత్తరమైన ఈతని యనుభవము దివ్యప్రాదమును పోలునది యందును. ఇందు గ్రుంకులిడినపుడే ఈతని యాత్మ సౌందర్య తిలకయై, దివ్యమంగళవిగ్రహ యగును.

సౌందర్యమును నేను దివ్యమంగళవిగ్రహ యనుటకు కారణము లేకపోలేదు. సౌందర్యము జగదీశుని బాహ్యవ్యక్తీకరణమందును. ఈశ్వరగుణములన్నియు సౌందర్యమున గలవు. అది యనంతము; అద్వైతము; ఆనందమయము; అనురాగపూరితము. సృష్టిగల ప్రతిదృశ్యమందును ఈ దివ్యగుణములు దృగ్గోచరమగును. ఉజ్జ్వల శారద రాత్రులందు గభీరసింధువును విలోకింపుడు. ప్రతి తరంగమందును చంద్రకళ తళుక్కుమనును; గాంతురు చందురు డొక్కడే! అట్లయ్యు చిన్నిచిన్ని తరగమీదను, అందుండి రాలు నొక్కొక్క నీటితుంపురునందును సొగసుకత్తె చిఱునవ్వువలె నెనలేని హాయిగులుకు తళుక్కుమను చంద్రిక ముక్కవేయుచు నక్షత్రాంతలూగుచు నసంఖ్యాకములై చూపట్టును! కడలిచుట్టుగల కడళ్లను తెగగొట్టి దాని ననంతముచేయును. అనంతవీచికలం దనంతద్యుతులు కాంతులు చుంట కాంతురు. ఈ యనంతకళలు సౌందర్యముయొక్క అనంతగుణములే! తెరవలులు చిన్నవియే! ఒక్కొక అల పరిమితి గలదే! కాని తరగలందు విరాజిల్లు సౌందర్యమనంతమైనది అందలి పొందు మాధుర్యమయమై (Full of harmony), అద్వైతమై, అవిద్యావినీయమై, అనురాగపూరితమై, ఆనందమయమై, అనంతమైనది! ప్రతి ప్రకృతిచిత్రమును ఇట్లే పరికింపుడు. గిన్నెనుండి దిగజారు పాలపొంగువలె కన్నుదుపునంచి యుప్పొంగు కరణకరణి, గగనాంతరంగమునుండి పొంగి పొరలు నీలిమము చూపువ, నిర్మలాత్మ పుత్తెంచు సద్భావసుభంగి, హృదీశ్వరి హృదయమునుండి ప్రవించు ప్రేమతరంగిణి పోలుపున, గంగాభవాని యుచ్చరించు నాశీస్సు చందమున ననంతసౌందర్య పరిశోభనల నాత్మ ప్రకాశము గావించుకొనుట గ్రహింతురు. అది భౌతికశాస్త్రవేత్త యూహాయందు జొరబడదు. ఈతని మహోన్నతమేధస్సు దివినిచుంబించునది కాదు కావున దాని నంట జాలదు. ఈతడు చేబూను కొలబద్దెకు గాని, యంత్రమునకు గాని అది లొంగదు. ఈశ్వర మహిమ, ఈశ్వరమహత్త్వము, ఈశ్వరశక్తి మూరలకును, బారలకును తలయొగ్గునని తలచువా రెవరు?

ప్రఫుల్లపద్మినీహృది జొచ్చు సూర్యభగవానునివలె, పిట్టబిడ్డపై మేఘభిత్తినుండి చివాలున వ్రాలు విహంగమాత మాడ్కి, భక్తిభరిత మధురహృదయదళములం దవతరించు దేవదేవుని కైవడి, చక్కని మోముపై వ్రాలు రాగరంజితదృష్టివలె, పరమహంసమాళిపై జలజలరాలు నక్షత్రాక్షతలట్లు

అనంతసౌందర్యము పైన నుల్లేఖింపబడిన హృదయానుభవమునకే వశమగును!

సృష్టి చిత్రములలో స్త్రీ మిన్న. సౌందర్యమును, అనురాగమును భట్టుమూర్తి యనిన "లతాంతము తావియు" వలె కలసి మెలసి వర్తించు ననునంశము స్త్రీసృష్టియందు ప్రఘాటముగ ప్రస్ఫుటించుచున్నది. కావుననే దాంపత్యజీవనమున నీయదృశ కుసుమము చేరినగాని అది గంధబంధురము కాజాలదు.

సౌందర్యమున కాపురమండునది సౌరభమేకాదు; నెచ్చెలియైనకాంతి దానిగూడియే యుండును. వన్నెచిన్నెల చిన్నె గిన్నెవలె నుండు అమల కమల హృదయమును విలోకింపుడు. సౌందర్య సౌరభముతో వండు ప్రతిపెడు కాంతి తొలుకాడుచుండదా? పాలు, చక్కెర, శిక్షణ కలిసినపుడే '[illegible]' తయారగును. సౌరభ సౌందర్య కాంతుల సమ్మేళనమున నపూర్వపానీయము తయారగును. అర్ధాంగీభుజ మృణాలమునుండి విరిసిన పూలపానపునుండి దిగకమున్న కళోపాసకుడు ప్రేయసీవదన వనరుహమను నీదివ్యపానీయమును తనివార నేత్రాంజలి గ్రోలియే, భావభరిత చుంబనమున నప్పుదీర్చుకొను నని చెప్పిరే, కావ్యకృత్యకులు నెఱుఘకొని తన టీకప్పు నాశ్రయించును.

ఈ దివ్యపానీయ మంతరంగమును కేరింత నంపి నంతమైన యానందపీడక లుపాంగును. ఇదియే నాటి యూతని రచనయందు తెరలుతెరలై ప్రవహించును. కావున నాదర్శ కళోపాసకుడు పతియై తీఱవలెను. పతికాని వాడు కళ యెట్టిదో యెఱుగనే యెఱుగడు. బ్రహ్మచారికి సాధ్యమైనది శాస్త్రోపాసన గాని కళోపాసనము కాదని నానిశ్చితాభిప్రాయము.

దివ్యప్రదీప మీశ్వరాలోకమునకు పర్యాయపదమే! ఇట్లని యెఱిగియే పూతదాంపత్యద్యుతిచే నాత్మజీవనములను ప్రభాకలితములు గావించుకొన గాంక్షించు యువతులు నోములందును, పూజలందును అఖండమును వృష్టిసమ్ముఖమున నిడికొందురు దివ్యప్రదీపకళికను తనుపు తైలము ప్రణయము. వైకుంఠధామమున వెలుగు నీ 'యఖండము'నుండి ప్రసరించు కొండొక మరీచిక వసుప్రభవలె వసుమతిపై తళుక్కొత్తుచుండును. సూర్యకాంతి నాత్మహృది గొనునరవిందము పూర్వభవమున నెన్నో బొమ్మలనోముల నోచియుండును. కావుననే కవిని నిజే గా బసెరి దివ్య[illegible]కము [illegible] ప్రేమా[illegible]కనంది, [illegible] తమస్[illegible] [illegible] ముదయశ్యింగా[illegible] మనవి[illegible]మండనదు [illegible]

నోములు నోచుటన భాస[illegible] [illegible] రించుటని నే నర్థము చెప్పెదన. [illegible] జన్మలనుండియో స్త్రీ [illegible] [illegible] యానంద ప్రతి మొనరించుచున్న [illegible] నా యభిప్రాయము.

ఉపాసకుడు [illegible] [illegible] జీవిత [illegible] ప్రేమ[illegible] న్యాయమున గ్రహించును. [illegible] [illegible] అంతరంగిక పరివర్తనమునకు, [illegible] [illegible] జ్యమునకు ప్రధానద్వార మిట్టిదృష్టియే! సృష్టియం దెట్టి[illegible] [illegible]త్వ మున్నదో [illegible] [illegible] చిరా? "ఏ[illegible]నిని భావింతునో అదియే [illegible] గుదు. కావున బ్రహ్మ[illegible] భావింపు[illegible] అనికదా ఈశోపనిషత్తు [illegible] చెప్పుచున్నది. భావోపాసన మొనరించు యువతి భావనాయు[illegible] యెట్టియందక్కజ మేమున్నది? భావ[illegible] సదా సౌందర్యతిలకయే! ఆమె [illegible] మమృతకలశము కావున నామెపలుకులందు గానమ్ఝురి తొలుకాడుచుండును.

కళోపాసకుడు సౌందర్య [illegible] కావున సంపూర్ణ స్వాతంత్ర్యముతో తన యర్ధాంగి వదనమునుండియు, హృదయము నుండియు, నెన్నో భావములు గ్రహించి మధురకల్పనలకు కన్నతండ్రియగును. మస్తాబై నీరెండలో నుద్యానమున నిలిచి, ఈశ్వరోచ్చరిత శబ్దములైన పూవులను, కిరణములను విలోకించుచు పిపాసాయత్తహృదయులమండి వానిలోని దివ్యభావముల [illegible]కొనుచు, ఆవేశభరిత హృదయయై శారదవలె తన ప్రేయసి గీతిక నాలాపించుచుండ, మత్తికాంతను కనిన ట్లెత దలగును. ఆమె మోము మీద బంగారు నెచ్చెలియైన సంధ్యా స్వర్ణ మరీచికతో మేల మాడుచుండ, దివినుండి అమృతంపు జిన్కు[illegible] [illegible] [illegible] నామెపెర [illegible] [illegible] నామె [illegible] [illegible] మంజు[illegible] [illegible] ముద్దులో కవితను [illegible] [illegible] కాంతులను [illegible] [illegible] సుందరకావ్య సృష్టి గావించుచుండ, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కవిత (Suggestive Poetry) మిన్నులు [illegible], [illegible] [illegible] [illegible] [illegible] ననిచియుండె [illegible] ఇతడు [illegible], [illegible] [illegible], [illegible], [illegible] పడియుండునా? "కలహంసకు కలకంఠకంఠ మొసగి కలకంఠికావించి కన్య కౌశల్యమునకు మేలుబంతిగా [illegible] కమలభవు [illegible] నాకప్పన మిచినాడు! ఈకల్యాణి నా భాగ్యలక్ష్మి" యని తత్త్వానంద [illegible]రితాంతరంగుడు కాడా? "నీవు నా సర్వంబైతి" వని ఆమెను హృత్పీఠి కేర్పఱచుకొని, భావగ్రహణమున చొక్కియుండడా?

దాంపత్య జీవనమందలి ప్రణయశక్తిని, ఆధ్యాత్మికమహాత్త్వమును గుర్తించియే శ్రీచైతన్యుడు శ్రీకృష్ణుని హృదయేశు గావించుకొనినాడు. అర్ధనిమీలిత నేత్రుడై దివ్యదృశ్యమున గోపీనాథు నవలోకించి, తన్మయచిత్తుడై "నాథా! నాథా!!" యని నృత్యముచేయుచుండెను. గౌరాంగ దృష్టాంతము, గౌరాంగ జీవన మెందరెందరి హృదయముల నానందానురాగములతో నింపివేయలేదు? ఎందరెందరి కవుల హృద్వీణల మీటి మధుర కవితా నినదములను వెడలింపలేదు? నది యానవద్వీపములందెట్టి యద్భుత సాహితిని సృష్టింపలేదు? ప్రణయతత్త్వ మహత్త్వమునేకదా జయదేవ చండీదాసులు కీర్తించిరి!

---

* ప్రేమ దివ్యాలోకమయమైనదను భావము భారతీయులది. ప్రపంచ మహాకవులు భారత విజ్ఞానమును ఎట్లో చవిచూచిరని తెలుపుచుండును. ఒక దృష్టాంతమును గమనింపుడు: "The light eternal, which to view alone
Ne'er fails to kindle love."

(Vide: Dante's "The Vision" Chapter on "Paradise", Canto V lines 8 and 9).

దీనిని వీక్షింపుడు: "And yet the light that led astray was light from heaven." —Robert Burns.

సౌందర్యమునకై మనుష్యాత్మ తపించు నట్లె మనుష్యాత్మకవలని మనుజానుభవమునకై (భక్తుని సఖ్యమునకై భగవంతు డాతురంపడు నట్లు) సౌందర్యము- సౌందర్యమున వ్యక్తమగు దివ్యశక్తి యెంతో తపించును. దాంపత్యజీవన మున ననుకూలమైన యొజ్జ లభించెనని మరియు నెచ్చెలివలె, తన పాత్రుని గాంచి ఈశక్తి యెంతో యుప్పొంగును. అంతియగాదు; ఈ వ్యక్తి జీవనమును, ప్రేమను లీల యద్భుత సృష్టికి నిమిత్త మొనరించుకొనును. రామ కృష్ణ రవీంద్రప్రభృతుల పొందుకతన నీశక్తి ధన్యమైతినని యుప్పొంగినదని నొక్కివచిం తును. హృదయమునకు విదొనరించు వన మాలిపొందునకై వ్రజవనావు పొంగిలినట్లే, వల్లవసుందరిపొందుకై వంశీధరుడును పొంగులు వారు. నీటుగ గొల్లమిటారి యొత్తు తెరవు నుండి చనుచుండ జూచి, ఆ గొల్లచెలువ చెలువమున కెరి, పరుగుపరుగునబోయి, హాసన్ముఖుడై, గోరశిఖామణి వ్రజవీధియం దాపైదలిజవను చివాలున బట్టుకొనినాడట! సుందరియైన జీవాత్మ నందుటకై పరమాత్మ పరుగులెత్తుకొనివచ్చునుగదా!

పరమహంసహృదయమునకు వివేకానం దుని యెడంద దగ్గఱిచుట్టము. ఆతనివలెనే ఈతడును సౌందర్యోపాసకుడు; సత్య వ్రతుడు; శివాత్మక జీవనమునై కన్నిడిన మహాత్ముడు, పరమాశయములందలి సృష్టి పటుత్వమును సత్తెజగిన మనీషి; ఆనందపిపా సువు; భావోత్సాగ పూరితహృదయుడు. ఈతని ప్రతిభకు, నీతని యద్భుతభావసృష్టికి వైదుఖండములు జోహారనలేదా?

ఆధునిక సౌందర్యోపాసకులందును, సత్య వ్రతులందును గాంధిజీకి గల మహోన్నత స్థానమును టాల్‌స్టాయినాటగోలె సభ్యజగతి సులుతించినది. పూహస్తులట్లు చుక్కలు, వేలు చుండ వియత్తలమును విలోకించుచు నీతడు పర్యుండడు; మధురగీతికకు వీను లొగ్గియే, ఆత్మతృప్తినిపియే మహాత్ము డాహారమును గొనును. గాంధిజీ కావ్యకర్త కాడు; రతనపురచనలను సృష్టించువాడు కాడు. కాని ఈతని జీవనమే యొక మహాకావ్య ము. అది యమరదీప్తికి పర్యాయపదము. రాజకీయ సాంఘిక రంగములం దీతని కతన నవజీవనదీప్తులు రేవర్తకులట్లు తళుక్కొ త్తుచున్నవి. ముందంజవేయు మహాత్ముడు భారతగతముకడు చేతులు మొగిచినాడు కాని "తూ!" యని దానిని తిట్టలేదు; కొట్టలేదు. ఋషి సంప్రదాయము, ప్రాచీనమహాత్త్వము నీ సంయామీంద్రునియందు మూర్తీభవించి నవి. హిందూమత మాహాత్మ్యమును, ప్రాతిభారతి సభ్యతా తత్త్వమును మాలవ్యా పండితుని జీవనమంగు మహోన్నత మందిర ముల మాడ్కి గోచరించుచున్నవి. తన గంభీ రాశయములు పూర్ణమగుట కింకను పదేండ్లు పట్టుననియు, అంతదనుక తనియుండుననియు, మరణించుట కిపుడు తనకు సమయములేదని యనుగదా ఇటీవల దన డెబ్బదియాఱవ జన్మ దినోత్సవమునాడు వారణాసియందీతడు వాకొనినాడు!

భారత దిగ్వలయమున దోచిన మహా విజ్ఞాని రాధాకృష్ణుడని కదా సర్ ఫిలి యమ్ యంగ్‌హజ్‌బెండ్ అనినాడు. ఈ మహామనీషి సజీవులైన భారత తాత్త్వికులందు తలమానిక మని నిన్నగాక మొన్ననే కదా గ్రీవ్స మహాశయుడు లండనులో తెలిపినాడు. ఈతడు గద్యప్రాయు రవీంద్రుడని నేను ఋజువుచేయగలను; సౌందర్య పిపాసువైన కళోపాసకుడని యూథీగావింపజాలుదును. ప్రాచీ ప్రతీచీ విజ్ఞాన మహోదధుల దన గుండి యలం దింకించుకొని, ప్రతీచీసభ్యతయందు ప్రత్యక్షమగుచున్న జుగుప్సా గర్హితదృశ్యము లను పలుమాఱు గట్టిమాటలతో గర్హించి, * మనవ్య హృదంతరాళమున తేజరిల్లు పరంజ్యోతిపై కన్నువేసి, మహిత భావో పాసనమునకు గడంగినగాని, దుర్గతియందు క్రుంగికూలుచున్న జగతి సత్వర సముద్ధ రణమును కనజాలదని బహుళరంగ స్థల ములపండి జలద గంభీరస్వరమున నీయాంధ్ర మహాపురుషుడు వచించుచున్నాడు. పాశ్చాత్యవిజ్ఞాన కేంద్రస్థలమున నాచార్య పీఠము నధిష్ఠించి భారత వేదాంతమందలి బ్రహ్మం మెట్టిదో దశదిశలకు చూపుచు న్నాడు. "East is east and west is west and ne'er the twain shall meet" అనుకొన్నమునకు కిట్స్‌కవి ప్రాంగణమున దహనసంస్కారము నెఱపి, కాలక్రమ మున ప్రాక్పశ్చిమఖండలయోద్వాహ మహో త్సవ మంగళముహూర్తమున పురోహితుడు కాగలుగుచో నీతనికి, ఈతనిహయాలమున జరి తార్థయగు భాసమాన భారత భావలక్ష్మికిని భావియుగములు జేజేలుపాడును. భగవాన్ దాస్ ప్రజ్ఞాధురీణుడైన తాత్త్వికుడై, నిజరచన లందు చక్కనిభావశబలతజూపుచు నేను ప్రజా భ్యుదయమునకై నడుముగట్టినాడు. వాంఛాని కవియు, నాచార్యుడును, తాత్త్వికుడునునై వరలుమహర్షి. సాహిత్యమును, తత్త్వశాస్త్ర మును దిగమ్రింగిన అద్భుతభోక్త అరవిందుడు. ప్రాచీన ఋషితల్లజుల దృష్టాంతములను గృష్టికం దిడికొని, చాలకాలమునుండి

* "The nations plead for peace and prepare for war. They are not ready to give up the cast of mind that leads to strife……Each nation in the late war claimed to be the only one engaged in the defence of civiliztion. In its name each nation justified everything, excused everything, massacres and destruction. ……By a judicious circulation of half-truths and untruths and apersistent misrepresentation of other nations and their cultures, the people are roused to the temper of the jungle……When the trumpet of war blows, the pretences of civilization disappear and man helplessly reels back into the beast………So long as this devil-dance does not disgust us, we cannot pretend to be civilized……To approve of warfare but criticize its methods, it has been well said, is like approving of the wolf eating the lamb but criticizing the table-manners. War is war and not a game of sport to be played according to rules….. It is true that we have the League of Nations, but it is only a mechanical frame and the soul has still to grow into its body. The spirit of ill-will and distrust is widespread."

(Vide: Sir Radhakrishnan's "Kalki" or "The Future of Civilization." Pages 32 to 36).

ఈ మహావిజ్ఞాని పరమాశయముల నారాధించుచున్నాడు. యోగాగ్నినుండి వెడలు జ్ఞానశిఖలందు భారత పునరుద్ధరణమును గాంచునని ఈతడు గట్టిగ నమ్ముచున్నాడు. ఈశ్వరచంద్రుడు విద్యాసాగరుడై, మూర్తీభవించిన పురాతన భారతసంప్రదాయమై, సంఘసంస్కర్తయై, వంగసారస్వత ప్రధానాచార్యుడై, నిజహృదయమును దీనుల ధర్మసత్రముగా నెంచి, స్వాతంత్ర్యాభిలాషియై, కీర్తి విరోధియై, యాత్మశక్తిలో మొదటివాడై వరలినాడు. కలకత్తా మహానగరమున నొకకళాశాలను (Metropolitan college, now named as Vidyasagar college) స్థాపించి, హిందూసంప్రదాయము ననుసరించి, అందు సరస్వతిని ప్రతిష్ఠించి, ఉత్తమాశయముల నందు కోటివస్తువులు చేసినాడు ఆనర్ఘ్య పట్టమునందుకొనుటకు ఇంటరుకళాశాలగతిమొదలు నాలుగేండ్లు మందిరమున విద్యార్థినై, ఇందలి ప్రతిమను పాల్గొనుభాగ్యము నా కొదవెను. పూర్వపశ్చిమార్ధభూగోళములను జోడుచుండి ద్రాక్ష భాగముల నట్లు ప్రమింగినవానివలె ప్రాచీప్రతీచీ మహావిజ్ఞానములను గుటుక్కున నొక్కమారు నిజమానసమున గబళించిన ఆషుతోషుముఖోపాధ్యాయుని ఆశయము లెవ్వియో సభ్యజగతి ఎఱుగనేరదు. ద్వాదశాదిత్యులబోలు నీ విజ్ఞానులు భారతదిగ్వలయమున నుదయింపకున్న, భారతావనియేకాదు - సమస్త వసుంధరయును తమోసంకటమున బొరలియుండెడిది.

పాశ్చాత్యులయ్యు భారతమాతయనుంగుబిడ్డలందుజేరి భావనాదీప్తమైన భారత సంప్రదాయమును మెక్సీమల్లరుగారాదులవలెనారాధించి, తనుయున్నతో దేశసిద్ధికై ఆత్మార్పణ మొనరించుకొనదలపడిన మువ్వురు మహావ్యక్తు లున్నారు. వీరిలో నగ్రగణ్య బెసంటుసతి. హిందూమత మనసీమెకెంతో ప్రియ*మైనది పర్యాయము హిందూదేశమందే జన్మింతునని తెలిపిన యీమె దివంగతయైనది. దీనబంధు ఏంఢ్రూస్ గాంధీజీ యనుగుజోడుల నంటి సహచరుడు, ప్రపంచమున నిండుపాస మేర్పరచుకొనిన భారతభాగములకు సేవ సలుపుచున్నాడు. డాక్టర్ కజిన్స్ పెక్కేండ్లనుండి భారతాశయములను తన ప్రాణాపిరమండలి దీపికలుగా భావించుకొని, భావోపాసన మొనరించుచున్నాడు. భారత సంప్రదాయమును తనదిగా భావించుకొనుటకై ఇటీవల నీతడు హిందూమతమును స్వీకరించి జయరాముడైనాడు.† ఈతడు సౌందర్యోపాసకుడని, ఆనందప్రభుడని, మహాకవియని చదువరు లెఱిగియే యుందురు. ఉత్తమసారస్వతసృష్టికిని, ఆదర్శజీవన నిర్వహణమునకును గభీరతాత్త్వికపరిజ్ఞానమును, మతవిజ్ఞానమును అనివార్యములైన బంధములనిక దానే దెలుపుచుందును. కజిన్సు ప్రభృతుల జీవనవిధానములు నావాక్యములోని నిక్కమును రూఢిగావించుటలేదా ?

యోగనాపరులైన భారత మహాపురుషులలో (Great Indian Thinkers) జిడ్డు కృష్ణమూర్తి యొకడు. ఇతడు అద్భుతమైన మేధాశక్తి నలవరచుకొనినాడు. తనున్నంతగల మేధావంతుల నొకరీతి, ఈతని నొకరీతి. భావస్వాతంత్ర్యమునను పెక్కుమంది దేనినైనగాని గ్రంథము, మతశాస్త్రముగాని, తత్త్వశాస్త్రముగుగాని తన కభినివేశము లేదని ఈతడు తెలుపుకొనుచుండును. ప్రాచీవిజ్ఞాన విభవమున కీతడు తలయొగ్గిన నిదర్శన దృష్టాంతములు కానరావు. ఏమి వ్రాసినను, ఏమి వ్రాసినను సొంతకీర్తింతుని ఇతడు తప్పు జారడు.‡ ఇది మిక్కుటమైన గుణమనుట నిస్సంశయము.

భావదాస్యమును గర్హించువారిలో నే నొకండను. ఉత్తమాశయముల నారాధించు వారిలో నొకండను. కృష్ణమూర్తి ఆంధ్రమాత కనినబిడ్డయని గర్వించువారిలో నొకండను. ఈతని క్రమశిక్షణపై, ప్రజ్ఞపై ప్రాలుచల్లువారిలో నొకండను. కాని, కృష్ణమూర్తి చెప్పినదానిని తూచాతప్పక గ్రహించుటకు నే నంగీకరింపను. అతని నుడువులను ఖండింపక, అందలి భావములను తీక్ష్ణదృష్టికి గురిగావింపక ఆతనికి ధనమును శిరసావహించుటకు నేను సమ్మతింపను.

భావదాస్యముయొక్క నెత్తిని మొత్తి మొత్తి వదలుదును. ఇట్లని భక్తియనున దొక్కండు లేదని నే దెలుపను. భక్తిప్రాతిపదిక న్యాయమునూ, దాస్యము నిలువెల్లుప జేసికొనినవాడును రూపులందును, చూపులందును ఒకేరీతిగ నగపడవచ్చును. అంతరంగికముగ వీరియందు వంగియుండు 'నాకాశ

---

* "Hinduism is my natural mode of aspiration."

—Dr. Annie Besant.

† భారతవిజ్ఞానమును, భారతసంప్రదాయమును చూచి వెక్కిరించువారికి కజిన్సుమహాశయుడు ఇటీవల ఉచ్చరించిన ఈ వచనములు చక్కని గుణపాఠమును జెప్పును: "The Upanishadic vision of unity has been the inspiration and guide of my own thought and action for forty years……I have long made the philosophy, and modes of worship of Hindu India my own……It has long been my conviction that there can be no drastic movement towards the attainment of a true world civilisation, until the spiritual evaluation of life which is the basis of Hinduism becomes universal and spontaneous the world over……My own long studies of Indian philosophy, my familiarity for twenty-one years with intimate Hindu life, my frequent participation in Hindu ceremonies, exposition of Hindu culture abroad, my intense interest in Hindu arts, my long practice of Yoga, my forty years of vegetarian living, my efforts to fulfil my *dharma* and attain *moksha* in Vedic sense seemed to indicate that I was qualified to claim the right of temple- entry in Travancore."

‡ "I am not going to be bound by anyone. I am going on my way, because that is the only way. I have found what I wanted." (Vide: Page 18 "Who Brings The Truth?" By J. Krishnamurti) "Life is not meant to be traditional" (Vide: Page 6 "The Purpose Of Education" By the same author).

పాతోక ప్రభేది'మున్నది. ఈతడు తనలోని కెపులను గడ్డిపరకలట్లెంచి, తన మనుష్యత్వ మును మంచుపోలిపి పూవులందు పెద్దద్దియు వధి ష్ఠించును. అతడో? భాస్వదాశయముపై చూడ్కినిలిపి, స్వాత్మగోజమును తెలిచి, ఆయాశయము నాపయోజగృహములోని కాహ్వానించి, దాని నంగు భృంగిగావించియైది, నిరంతర మధుర భావపుష్పరసముల కాత్మీకర్ణ ముల నొసగి, నిజజీవనము సానందమయ మొన రించెఅమృతజీవి యగును. ప్రపంచ మతగ్రంథ ములను, భక్తపరేణ్యుల జీవనచారిత్రములను పరికింపుడు. అరుణతరణికి నాయకరణి ఈమం శము మానసగోచరమును. భక్తిస్వాదాస్యమను ఒకేముసుగును గూర్చి బడితిబాజాకు గనపట తెగను. ఖైదీని బంధిఖానాలో పెట్టునట్లు భక్తునిపెట్టుట కూడునా? పెట్టినను భక్తుని బంధింపగల సంకెల లేవి? భక్తున కడ్డుగిలువ జాలు భిత్తికలెవ్వి? భక్తిప్రణయములకు భగ వంతుడే లొంగియుండ నికనన్యశక్తులబండార మెంత పెచ్చిల్లగలదు? కారాగారాంధకార మున, — అంతేకాదు బంధితభక్తుని స్వప్న ద్వారమున జగదీశుడే ప్రవేశించి, దివ్యరత్న ప్రభలనందు పెదపల్లి అందిలి ముక్తిజపమును స్పృశించును. ఈశ్వరస్పర్శ నందిన తపను కిరణస్పర్శనందిన మొగ్గవలె సహస్రదళముల నాత్మప్రకాశ మొసరించుకొనును. ఆమంగళ ముహూర్తమున దీనిశక్తి సౌరభవీచికవలె ననంతవిశ్వమును విహారభూమి గావించు కొనును. ఏయంకిలి నెఱుగక తపస్వి బ్రహ్మాం డమున పూలరంగడై వెలయును గావున ముక్తి నందిన మహావ్యక్తి ఈతడని వచింతును.

భక్తినెఱుగనివా డాత్మప్రకాశమునెఱుగక తనలోదాను ఖైదీయై పడియుండును. చదలు నాధారము జేసికొనియే రవిసుధాంశులు తమ దివ్యదీప్తులను భువిపై నురిపింతురు. భక్తినాధా రముగా గొనియే ఆదర్శపురుషుడు తన మహత్త్వమును ప్రకటింపగలడు.

భక్తిప్రేమలు సామాన్యములుకావు. అవి దివ్యములు. భావమున కాలోకమును, అమర త్వమును ఇచ్చున విదియే! ఇవి ప్రపంచము నుండి నిష్క్రమించుచో, అది దుర్గుణములను కనిపెంచు క్రుళ్లుగోయి యగును. ఇవి సాహి త్యక్షేత్రమునుండి తరలుచో, అందు విష భావములు విడిదిచేర్పఱచుకొనును.

మహితసంప్రదాయమునకు మనుష్య హృదయమును లగించు నాధ్యాత్మిక సూత్రము భక్తి ఈసూత్రము తెగుచో, చేతినుండి యెగసిన గాలిపడగవలె నా సంప్రదాయ మెందో ఎగసిపోవును.

శమంతకసహితుడైన అవతారపూరుషుని వలె భాస్వదాశయ సహితమైన సంప్రదాయ మొంగు కొలశిఖరమున చిరప్రదీప్తమైయుండ, ప్రేమమెయి దీనికి చేతులు మొగుచుట భావో పాసకుని కర్తవ్యమని తెలిపెదను. రాత్రిప్రతిమ వలె బిఱ్ఱబిగిసిన సంప్రదాయమును వెనుకటి రాళ్లగుట్టయందు ద్రోసి అదిబ్బను డి ముంగుల కులుకుడని తోడి జిజ్ఞాసువులను పురికొలుపు దును. పిడుగనగను, బియ్యమనగను నొక మంత్రమనువానివాదమును తునియలుచేతును. భావస్వాతంత్ర్య మన చేబెడు నిప్పులు కాదు పూవులందు చేరిన పురుగులను తొల గింపుడు; అందు జొరబడిన మలినమును తటిమి కొట్టుడు. ఇవి వెనుకటినుండి ఉడయించు చునే యున్నవని నీనిపై నిప్పులు గుమ్మరిం చుట తగునా? నిన్నటినుండి వాడలుచున్నదని సుగంధమును కారుపాగకడుపున బెట్టుట న్యాయమా? సీతమ్మతల్లివంటి పువ్వును దహింపగల కట్టికిశక్తి యేద? కుసుమము నిర్వ్య జీవియందును. ఈ పూవును ఆ పూవును హంత కుడు నలిపినను నలుపుగాక, పుష్పజాతికి ప్రతినిధిను పూవును చెండాడగలవా డెవడు? సృష్టి చచ్చిననాడే ప్రసవజాతి మడియును. సృష్టిబీజమును గర్భమందిడికొనిన సంప్ర దాయమునుసమయింపగలుగువాడెడి? ప్రళయ కాలమున సమస్తము ధ్వంసమగునని విందు ము. తదుపరి సృష్టికివలసిన బీజములను జాగ్రత బెట్టుకొనియే దేవదేవుడు డింభకరూపుదాల్చి పాలవెల్లిపై తేలియాడు వటపత్రముపై విశ్ర మింప వెడలునను నంశమును మఱువరాగుజుడీ!

భారతగతముకంటె భారత భావికాలము ఘ నతరమై యుండవలెనని ఆపేక్షింతునుగాని, భారతగతముపై గోరీకట్టవలెనను మనిసిని నే ను క్షమింపను. తెలిసంద్రులు దివంగతులైరని తాను స్వయంభువునని మిట్టిపడువాడెట్టివాడు? దివము చచ్చిననాడే దివంగతులును చచ్చిరం దురు. దివమునకు మాఱుపేరు అమరభూమి కదా! అందున్నవా రమరులుకారా? అందు జేరినవారికి చావెందుండివచ్చును? రూపుమా సెను, అనంతవిశ్వమందలి వేఱొక యగారమున ప్రవేశించిన రూపమనుటని అర్థము జెప్పవాడు హైందవ తత్త్వార్థమును గ్రహింపలేదని వచిం తును. గతమునకు చావులేదనియు, అది భవ్య మైనటనియు బుఙ్గనొనరించుచు, దాని ప్రస్తు త భావవృద్ధి కంటకైనబలమును చేకూర్చు బాధ్యత మనయందు గలదని తోడియువకుల కెఱిగింతును.

మహిమోపేతుడైన ఆచార్యుని కీవనమం దును, ప్రబోధమందును సుధాధారలు జాలువా రుట గాంచియు, అతడు పుట్టిపెరిగిన తేదీలను పరికించి అతడినాటివాడు కాడని అతని స్మ ప్తాంతముపై తిశేర్చుట కుద్యమించువా డెట్టి వాడు? ఉద్యమించినను, సుధాసంసిక్తమైన దగు దు, అది యంటుకొనునా? మహాత్ముల కు చావులే నిన మనుష్యాత్మ సమున్నతమైన భా వములకు మృత్యు వెట్లు దాపురించును? నూతన జీవనసృష్టికి, నూతనకళాసృష్టికి ఇది కన్నతల్లి కాదా? *ఇదెట్లు బూదియగనుకి అట్లూర్వ సము వర్తి యొకం డావిష్కరించి దానిని బూది యు గలిగినను, గూడినంతి లేచిన ఫిలా షెల్ అను పక్కివలె నది సజీవయై లేచును.


బుద్ధప్రబోధ మిప్పుడు Out of date అను వా డెట్టివాడు? బుద్ధుడుల్లేఖించిన "బ్రహ్మ విహారము" అనంతభావవిహారమే సుమీ యని నే నెఱుగ త్తివచింతును. కృష్ణప్రబోధము కృ తయుగమునుండి దాటిరాకూడ దనుచు ఉచిత మా? కురుక్షేత్రమున తెలుపబడిన భగవద్గీతను పాతబొత్తమని పెంటపాలు చేయువాను మ నుష్యు డనిపించుకొనునా? 'ధమ్మపదము'ను దునుమాడ నుంకించువా రెవరు? ఏసుప్రబోధము నేడేంలననిబై బిలును బుట్టదాఖలాచేయువా రెవ రు? ప్రాడ్ఫి పెట్టబడిన ఏసు మూడుదినాలలో లేచెనని క్రయిస్తవులేయందురు ఈ యంశము నున్న దానినున్నట్లుగ పరిగ్రహింపము గాని ఏసు మునివరుని బోధనలను, తక్కుంగల గూఢా ర్యుల ప్రబోధములకువలె, మృత్యువు లేదని గ్రహింతుము. క్రయిస్తవప్రపంచమున నేడేను బోధనలకు చోటులేనందున, నడ మృత్యు జీవ తకు విహారాంగణ మగుచున్నది. బౌద్ధప్రబో ధమునకు బలాదూరనువారు, అహింసా వ్రతమునెడల నవిశ్వాసము జూపువారు, మతమనుష్యకపై కత్తిదేయువారు నే డెస్త్రీతిలో నున్నారు? వీరు మాధ్యమునకు మంగళ సూత్రముకట్టి బహుభారిష్టములకు కన్నతండ్రు

---

* The new in art is always formed out of the old" (Vide: Emerson's Works: Page 77).

౮ సాగరముకట్ట మీదినుండి కానవగు ఒకానొక సుందరబృందావనదృశ్యము.






౧౦ దక్షిణ బృందావనమున కావేరి ఒడ్డుననుండు ఒకానొక జలయంత్రము.



౧౧ సాగరముక్కట్టయందు వెలుపలి వైపునగల మంటపమునందలి 'కావేరి' దేవతాప్రతిమ. చేతనున్న పాత్రికనుండి నిరంతరము నీరుబికి పారుచుండునట్లు కల్పింపబడినది. ఈ ప్రతిమ దక్షిణబృందావనమున కెసవ నున్నది.




౧౨ దక్షిణ బృందావనమున కృత్రిమజలాశయ మధ్యమున ఛత్రాకారముననుండు జలయంత్రము.




౧౩ ఉత్తర బృందావనము మధ్యభాగమునగల కృతక జలాశయము; అందలి జలయంత్రములు.



౧౪ దక్షిణబృందావనము మధ్యభాగమునకు పడిగా సాగరము ·ట్టునానకొనియుండు మేనకా విశ్వామిత్రుల శిలాప్రతిమలు. మేనక తపము చేయుచున్న విశ్వామిత్రుని ప్రలోభింపచేయు రంగము.



౧౫ ఉత్తర బృందావనము ఉత్తరపుదివర నుండు మంటపము యొక్క పశ్చాద్భాగ దృశ్యము. సాగరమునుండి గొట్టముల ద్వారా మంటపము క్రిందనుండి వచ్చెడి జలము జలపాతము వలె నడిమిభాగమున పడుచున్నది.



౧౭. శ్రీ బృందావనమునందలి కృతకజలాశయము; అందలిజలయంత్రములు.

లగుటలేదా ? కృష్ణబోధామృతమును చవి జూడనొల్లనివారిని జూచి వెక్కి వెక్కి యేడ్చుచు "అభాగులారా ! భగవద్గీతను చేకొనుడు ! మురళీ సంజాతగీతామృతమునకు మనసు నొడ్డుడు. నడుముగట్టి కురుక్షేత్రమున లంఘించి విజయులై నా దుస్థితిని బాపు" డని భారతాంబ వేడుకొనుచుంటలేదా ?

ఆత్మసంజాతముగాక, గుండెయందు యమలోకము నిముడ్చుకొని, రంగారువన్నె గలిగి, బంగారు అక్కరములం దొయ్యారముగ దోచి, దృష్టిదోషముగలవారి నవలీలగ మాయావాగురమునగూల్చి విధ్వంసహేతువగు సారస్వతమే కాలహరణము కాకమున్న శ్మశానవాటికను జేరుకొనవలయుననియు, మహామతి యొకంతు పృథ్వ్యంగమునుండి తరలుతజి ఆతనిదృష్టాంతమును, ఆతనిరచనలును సహగమనముసేయ దొరకొనక మిత్తిగొంగలై యుండుననియు, ఈశ్వరప్రతినిధియై యవతరించిన భావముగాని, వాణీవీణెబోలు సంప్రదాయముగాని స్థలకాలాంగణములందు పెంపొందు చీకుచింతలకును, రవులొక్కను చితికిని, చెలరేగు చిటచిటలకును తలయొగ్గదనియు గుర్తింపనివారు సృష్టికల్యాణమునకును, చిర మానవాభ్యుదయమునకును, ఉత్తమాశయసిద్ధికిని, అమృతజీవనమునకును తోడుపడరు. స్వాతంత్ర్యము మహత్తరమైనదే! రెప్పవాల్చక మానవుడు దానిని గుర్తింపవలెను. స్వతంత్రయోచనమని చెప్పి, భావగ్రహణ మొనరించుపట్ల పరిత్యజింపవలసినదానిని పరిత్యజించి, పరిగ్రహింపదగు దానిని పరిగ్రహించుటకై మాపవలయు స్వాతంత్ర్యముపై గట్టిదెబ్బవేయుట న్యాయమా ?

భావసమాలోచనమున పాఠకులదృష్టి నాకర్షింపవలసిన ప్రధానాంశములు ఇందు నే నుల్లేఖించుచు వచ్చిన దర్శనానుభవములు (Spiritual insight and Ezperience), హృదయనైర్మల్య నైసర్గిక ప్రతిభలు (Purity of heart and Natural genius), ఆంతరంగికశక్తి భావనావేశములు (Intuition and Divine inspiration). ఇవి యమరజ్యోతులు బోలునవి. వీనినుండి యుదయించిన భావసంప్రదాయములు (వీనిజాతక మెప్పటిదైనను) చీకుగాని చీకటిగాని, జరగాని మరణముగాని యెఱుగక, నూతనశక్తి నంది, కాలము కాంక్షించు రూపులుదాల్చి, నవ్యసృష్టిగని మనుష్యజీవనమును, సారస్వతమును ఎనలేని వెలుగులచే తళుక్కొత్తించును. ఈ విషయమున కవగతులైనవారు గతముకతనను, సంప్రదాయములనను * స్వాతంత్ర్యమున కెగ్గుకలుగునని యడలరాదు.

"సంప్రదాయ" మనిన, "గత" మనిన, "నాచార్య"మనిన కృష్ణమూర్తికి గిట్టదు. ఏ యాచార్యునివలన మేలు చేకుఱదని, సంప్రదాయగతములు బంధనకారణము లని, Conditioned life ను దెచ్చిపెట్టునవని పలుమాఱీతడు పలుకుచుండును. అసాధ్యములను సాధ్యము లొనరింపజాలు సంకల్పశక్తికి, మనుష్యహృదయమున కాపురముండు ఈశ్వరశక్తులలో నొక్కండైన ఈ యద్భుతశక్తికి స్వంత అర్థము జెప్పుచు కొరడా చేబూని దాని కెదుట నీతడు నిలుచును. ఈతనిమాటలందు Emotion కంటె Intellect అధికమైయుండును. గుండెను పొకు అంశములకంటె మెదడును తట్టు సామగ్రు లందెక్కుడుగనుండును. కావున నవి పామరులకు గాక ఏ కొలదిమంది పండితులకో హృదయంగమము లగును. మానవహృదయములందు నవసంచలనమును జనింపజేయ నాత్మజీవనములను వినియోగించిన జగద్గురువులు తమ తలపులను

* సనాతనమైనదని ప్రతీతిపడసిన హిందూమతము క్రైస్తవమతమట్లు మానవసంఘము నుద్ధరింపజాలు ఇలువేలుపు తానే యని వాకొనక, బహుళమతములను మన్నించి, భిన్నయుగములందు వేర్వేఱుజాతులు తనచెంత జేరినపుడును, పెక్కుసంపర్కములు తన యెక్కుకెక్కినపుడును తన ప్రధాన నియమములకును, ముఖ్యసిద్ధాంతములకును భంగము కలుగనీకయుత వానివాని కనుకూలించు సందేశము లొసగుచు, వానినుండి నూతనాంశములు గైకొనుచు, నిత్యనవ్యమై నిత్యజీవియై వరలుచున్నది. శతాబ్దులును, సహస్రాబ్దులును కడచినవి. ఎన్నో నాగరకతలు విన్నువఱకు పెరిగి భూమిపై డుల్లిపడినవి. కాలపురుషునిచే గల గద హైందవసభ్యతను తాకలేక వంగి వందన మొనరించినది. హిందూతత్త్వమహత్త్వమును పాశ్చాత్యజగతికి సదుద్బోధించిన మహామనీషులు వివేకానంద రాధాకృష్ణుల వచనములను విలోకింపుడు: "The principles of religiou that are in the Vedanta are unchangeable Why ? Because they are all built upon the eternal principles that are in man and nature ; they can never change.........Not one jot of the principles of our religion will be changed : they will remain intact." (Vide: The complete works of Swamy Vivekananda, Part III, page 121)

"It is essential to every religion that its heritage should be treated as sacred A society which puts a halo of sanctity round its tradition gains an inestimable advantage of power and permanence The Vedic tradition became surrounded with sanctity, and so helped to transmit culture and ensure the continuity of civilisation. The sacred scriptures makes the life of the spirit real even to those who are incapable of insight."

(Vide: Sir Radhakrishnan's "The Hindu View of Life" page 18.)

"Hinduism is a movement; not a position; a process, not a result; a growing tradition, not a fixed revelation Its past history encourages us to believe that it will be found equal to any emergency that the future may throw up, whether on the field of thought or of history......Leaders of Hindu thought and practice are convinced that the times require, not a surrender of the basic principles of Hinduism, but a restatement of them with special reference to the needs of a more complex and mobile social order Such an attempt will only be the repetition of a process which has occured a number of times in the history of Hinduism." (Page 130, The Same Book.)

భావనమున జొనిపి చక్కనికథలను సృష్టించి, సామాన్యప్రజల మానసనేత్రములముందు చిరసందీప్తములై యుండు రూపములను నిలిపిరి. కావుననే పల్లెవాండ్రుకూడ ఏసుబోధనలకై పరుగిడివచ్చువారు. ఏసు సంయమీంద్రుని Parables, * బుద్ధుని జాతకకథలు, బహుళపురాణగాథలు, ఈనాటి రామకృష్ణపరమహంస కథలు భావనస్నాతములగుచు, గట్టిదైన తత్త్వఘోషకే చెందక ప్రపంచసారస్వతమున కపూర్వ సౌందర్యము నొసగునవి యైనవి. గంభీరభావవ్యక్తీకరణముగాని, ఈశ్వరచింతనముగాని హృదయోద్వేగమును, ఆధ్యాత్మికావేశమును, భావనాశక్తియును గలిసినపుడే సాధ్యమగునని నొక్కి వచింతును. వీని ప్రసన్నతనందని వ్యక్తి కళోపాసకుడు కాలేడని, మహాత్ముడు కాజాలడని, ఆనందదాత కాలేడని, సౌందర్యసృష్టి గావింపలేడని, నిత్యజీవి కాజాలడని నా దృఢాభిప్రాయము.

కృష్ణమూర్తిభావములన్నిటికి జేజేలుపాడము. నిజమే! కాని ఏదుటిభావము శ్రీరాముని పోలినను పోలకపోయినను చివాలున అరసున్నలవలె వంగి వందనమను కోతిమూకలు తండోపతండము లగుచుండుటచే, "తందానపాటలందు"ను, "భళాభళి" రాగములందు బ్రదుకుల నెగురగొట్టువారి సంఖ్య తెగ బలిసిపోవుచుండుటచే, నైసర్గిక ప్రతిభ ప్రత్యేక ప్రజ్ఞలు పరియెఱుగక అంతరంగమున త్రుప్పుబట్టియుండుటచే వ్యక్తిత్వము కుళ్లుచబడి, మనుష్యత్వము మటుమాయ మగుచుండుటచే, ఎందఱెందఱి యెడందలందో భయసంశయములు ఇండ్లుగట్టుకొనుచుండుటచే, ధృతిసహితుడైన ఒకవ్యక్తి హెచ్చరికచేయు టెక్కెలి యక్కఱయైయున్నది. అభిప్రాయభేదము లగపడుట యనుచితముకాదు. ఇవి చేవగలవారిలో తలసూపును గాని గంగిరెద్దులందును, గొఱ్ఱెలందును గాదు. మేధావంతుని బోధనలోని బంగారును చేకొనుట పాడి. కృష్ణమూర్తివంటి వ్యక్తి నేడెంతయు ముఖ్యమైయున్నాడు. ఇతడు క్రమత పసుకావించుచున్నాడు, అంధకారమున దీపస్తంభము కాగలడేమో! †

ప్రత్యక్ష ప్రపంచమందును, సారస్వత వసుంధరయందును చాందస పీడితులైనవారి కీతని ప్రబోధమున అక్కఱైన కషాయము కొంత లభించితీఱును.

ఒకవైపున గతమున గన్నులెఱ్ఱజేయువారున్నట్లే వేఱొకతట్టున గతమే ఇష్టదైవమని యెంచు చాందసు లున్నారు. గతము గగనచుంబి మహోన్నతము మాడ్కి దేయైనను అది వర్తమాన ... ములకు మెట్టుకావసినదే కాని వాని ... ముల గాంతిలు మణిమకుటములు ... ను. మనదృష్టిని తనువున వీడుకుటస్థ ... కదా! "The heights attract us, not the steps there to" అను గెటే కవీంద్రునివాక్కు భావభరితమైనది కదా! పుష్టిగలదయ్యు మన కక్కఱైన శక్తినంతను గతమీయజాలదు తల్లిదండ్రు లిచ్చిన రక్తమాంసములకు క్రొత్తసత్తువను చేర్చుకొననివారు మనుష్యులెట్లయ్యెదరు? పురిటింటిలోనే పోరుపెట్టుచు తుదకు వీరేయెన్నెమ్మపాట్లలోనో జారిపడరా?

గత సంజాతమైన సంప్రదాయము విజ్ఞానగర్భితమైనదో, మాధుర్యబంధురమైనదో, దివ్యడింభకము బోలునదో, గర్భమందే మడిసిన బిడ్డవంటిదో పరిశీలింపక కన్నులుమూసికొని దానిని గొలుచుటందే యావజ్జీవమును వెచ్చపెట్టువారు గోరీనుండి ఒకపరి లేచి మరలనందు సర్దుకొనువారి బోలువారు. ఆరాధ్యవస్తువెట్టిదో ఆరాధకుని మనసును అట్టిదే యగును. గంగగోవని చచ్చినగొడ్డును పూజించువారు చచ్చుపీనుగులుకారని ఎవ్వరందురు? కంపులోనే బ్రదుకీడ్చు రాబందుకు రుచించునది క్రుళ్లేకాదా? దుర్భావలకు మానసాంజలిని ఘటించువాడు ఉన్నత పిశాచపీఠమునకే అభ్యర్థియగునుగదా! సత్తువకి మనసిచ్చు ఆనందవ్రతుని దివ్యసింహాసనమున కీపీఠ మెంతదూరమందో యుండునని ఎవ్వరెఱుగరు? మట్టిదిబ్బ మహాదేవుడని యెంచి ఆత్మజీవనములను దానికి నిత్యనైవేద్యముల గావించువారు తుదకు దిబ్బలేయగుదురని చెప్పవలెనా?

యోగులు కాక ‡ ఆధ్యాత్మిక జీవనమున తొలితరగతి నున్నవారు విగ్రహారాధన మొనరించుకొనవచ్చునని హిందూమతమనుట నిక్కమే! విగ్రహారాధన మన రాతిబొమ్మ జగదీశుడని నమ్మి దానిని పూజించుట కాదు. ఏకాగ్రదృష్టి తన చరణవాశీకముల నంటినపుడే ఆచూడ్కిని రజ్జువుజేసికొని దివ్యభావ మంతరంగగర్భాలయమున నవతరించుననియు, ఈ రీతి చూడ్కి యలవడనిచో మన సుదుండగుని వడువున నిందందు పరుగిడుట తథ్యమనియు, ఉత్తమాశయము దాకిలోంగక ఉడురాశిలో నెందో నక్కియుండునుగాని సూర్యమండలమునుండి యవతరించిన శమంతకమట్లు మదిజొచ్చి ప్రత్యహమును భావసర్గమును సంచితమొనరింపదనియు నెఱిగి దృష్టిసూత్రమును బలపఱుచుట కక్కఱైన శిక్షణమును తొలుదొలుత మనసునకిచ్చుటకై మనమతము విగ్రహారాధనము నిర్ణయించినది. ప్రాణప్రతిష్ఠయనిన భావప్రతిష్ఠయనియు, శంకుస్థాపనమనిన భావస్థాపనమనియు నాయభిప్రాయము. భావప్రతిష్ఠ నెఱుగని విగ్రహము బండరాయి. పరిమళసందేశమంపి ఆధ్యాత్మికశక్తి నాంతరంగిక దృష్టిలోని కాహ్వానించుటకే ఉపాసకుడు పూలను చేగొనును. ఈ దృష్టిలో దివ్యశక్తి ప్రవేశించినపుడే ప్రసన్నభావము ధ్యానమున జొచ్చెనందును. సూర్యోదయమునుండి స్రవించు కనకరశ్మి గవాక్షమార్గమునుండి ధారధారలై యగారమున ప్రవేశించి ఆనందసృష్టి గావించునట్లు, ఈశ్వరహృదినుండి జాలువారు ప్రసన్నభావము ధ్యానపథమునుండి ధారాళముగ నంతరంగమున పొంగిపొరలి అందు సౌందర్యప్రపంచమును సృష్టించును. ప్రత్యక్షావనిదోచు పూతకావ్యము లోకస్రష్టి డీ పరస్సులో పుట్టిపెరిగి, పెంపొందిన దివ్యగానసౌకములే సుడీ! ప్రత్యక్షజీవనమును సోకు ఆనంద సమీరాంకురము లీకాసార వీచికల ప్రేమసందేశముల వహించిన నెచ్చెలులేసుడీ! ఈ యారాధనలోని యాధ్యాత్మికార్థమున కవగతులు కాకుండుటచే భారతదేవమందిరములందలి పూజారులనేకులు వికృతశీలురై, జగదీశునందుండి తటమికొట్టుచున్నారు.

భావము జీవము; జీవము భావము. భావరహితమైన రాతికి సాగిలపడుటెట్టిదో, జీవరహితమైన భావమున "జేజే!" యనుటయు నట్టిదే! దానిని గొలుచువారివలన హిందూమతమున కెంతో ఎగ్గు వాటిల్లుచున్నట్లే, దీనికి ప్రణమిల్లువారికతన సారస్వతమున కెనలేని చెఱుపు కలుగుచున్నది.

---

* "Without a parable spake he not unto them."

† "ఆంధ్రమహాపురుషు" లందు కృష్ణమూర్తికి నిస్సంశయముగా నున్నతస్థాన ముండును. కావున నీతని ప్రబోధములను పదంపడి విపులముగా విమర్శింతును.

‡ "శివం ఆత్మని పశ్యంతి ప్రతిమాసు నయోగినః."

ఈ యంశమునకు వంగీయులు సకాలమున నవగతులైరి. నవయుగ భాస్కరుడై రామమోహనుడు పూర్వ దిగ్వలయమున నుదయించినాడు. భారత భావస్రవంతి కడ్డుగ నిలిచిన గట్టుల నీతడు తెగగొట్టినాడు బహుమతములను, బహు సారస్వతములను మథించి వానిలోని మీగడతఱకను మనసున కెక్కించుకొనినాడు. సారస్వతమునకును, మతమునకును, తత్త్వశాస్త్రమునకును, మనుష్య జీవనమునకును అవినాభావసంబంధమున్నదనితొలుత గుర్తించిన ఆధునికమహాపురుషు డీతడే!

ఉత్తమ సారస్వతము ఆదర్శమతబోధకునినాభికమలమునందే యుదయించును. ఇట్లు ఉద్భవింపని సాహిత్యమున బ్రహ్మబోలు భావముండనే యుండదు. ప్రపంచ చరిత్రలను పరికింపుడు. ఈ యంశము దినేశరశ్మివలె దృగ్గోచరమగును. శంకరరామానుజ చైతన్య కబీరాదుల యడుగుజాడలందు ప్రఫుల్ల శారదాంభోజమట్లు భారత సాహితి ప్రస్ఫుటించినది. లూథర్, జ్వింగ్లో, కేల్విన్, జాన్ నాక్స్ మున్నగు ఆచార్యుల పదాంకములందే కదా Western Renaissance కుసుమించినది. భావము సహస్రపత్ర సమన్విత సరోజము పోలునది. Renaissance లో గంధబంధురములైన ఉద్యమము లెన్నో తలసూపినవి కావుననే పాశ్చాత్య జగతి నవజీవన సౌరభస్నాతయైనది. ఈ యద్భుత దృశ్యము రామమోహానుని కన్నులకు మిఱుమిట్లుగొలిపినది. కావుననే ఈతడు Indian Renaissance కు Luther కాగలిగినాడు.

ప్రాచీ ప్రతీచీ సాహిత్యములను దిగ్రమింగిన ఈ యపూర్వభోక్త, బాలకుడై యుండగనుపనిషచ్ఛిఖరములపై చెండ్లాడిన ఈ మహావిజ్ఞాని డేవిడ్‌హేర్ మున్నగువారి గూడినూతన విద్యావిధానమునకు శంకుస్థాపన మొనరించి సంస్కృతమును ప్రక్కను నిలుపుటవింతగ తోపవచ్చును. భారతీయులందు భారతీయుడు, భాషాసేవకులందు తలమిన్న సంస్కృత విరోధియని తలపజెల్లదు. East is east, west is west అను కొందఱు భారత కిప్లింగుల దృక్పథమును మార్చుటకై తొలుత నీతడు ప్రతీచీభావోద్యమ దృష్టాంతమును భారతవాసులకు జూపినాడు. కావున సంస్కృతప్రబోధము నీతడు కొంతకాలము స్థగిత మొనరించినాడు. ఇంటబుట్టి, ఒంటబట్టిన విజ్ఞానమునకు ఈ యల్పకాలమున చెఱుపురాదనియే ఈత డూహించినాడు. ఈతనిపురోభాగమం దున్నది బ్రహ్మాండము బోలు నుద్యమము. ఒకతరగతినుండి వేఱొకతరగతిలోనికి నడచువిద్యార్థివలె సంస్కరణకర్తఒకశ్రేణినుండి వేఱొకశ్రేణికరుగుచు, దనయుద్దేశసిద్ధికై నూతనప్రణాళిక నవలంబించును. మానవు డనంతజీవి కాదు కావున కొంతదూర మరిగి దురదృష్టవశాత్తు విశ్రాంతి బ్రిస్టలులోనో తన మజిలీ చాలించుకొనవచ్చును. ఈతని యడుగుజాడలందు నడచిన కర్మరులు ఈతడు వీడిచనిన చోటునుండి నూతనాంగణములలోనికి ఉద్యమస్యందనమును నడపుదురు. దేవేంద్రనాథ శివనాథశాస్త్రి ప్రభృతులిట్లొనరించిరి. తాత్కాలికముగ ప్రక్కను నిలుపబడిన సంస్కృతమును మరల పురోభాగమున కాహ్వానించిరి.

రామమోహనుని ఉద్దేశములను మెకాలే ప్రభృతు లిట్లు గ్రహించిరికారు. నూతన విద్యావిధానమనిన, సంపూర్ణప్రతీచీ విద్యావిధానమని వీ రర్థము జేసికొనిరి. సంస్కృతమును ప్రక్కనిలుపుటకాదు, దానిమచ్చు మాపివేయవలెనని ఈ యోధాగ్రేసరు లుద్దేశించిరి. ప్రాచీవిజ్ఞానవిభవమును తనబొజ్జయం దిముడ్చుకొనిన సంస్కృతమును మన్నుపా... అమున్నపై మిన్నుముట్టు పాశ్చాత్య ... భవనమును నిర్మింపవలెనని వీరు నిశ్చ... వీరును వీరిసంతతివారును భౌతికప్రపంచమున బలము సంపాదించుకొనుటచే జెబ్బగొట్టి తమ పనియందు నెగ్గవల నందిరి. మెకాలే మహాశయుని జోస్యము పండినది!

ప్రతికూలశక్తు లెట్లున్నను, దేవేంద్రనాథ ప్రభృతులు కూలనోల్లని జోదులు. వీరువిశాలదృష్టిగల మహర్షులుకూడ నగుదు, ప్రతీచీ విజ్ఞానమును దఱిమికొట్టక, నిలుపదగు తావలమున అతిథిని నిలిపి, ప్రాచీవిజ్ఞానమును పూజాపీఠమం దుంచి సారస్వత వ్రతమునకుగడంగిరి; జిజ్ఞాసగల డింభకుల నెందఱినో ఈయుపాసనమున దీక్షితుల గావించిరి. వీరిలోనగ్రగణ్యు డు నేటి పృథుకవీంద్రుడు రవీంద్రుడు.

ఒకే నొసలున దోచిన శివకేశవులట్లు * ప్రాచీప్రతీచీ విజ్ఞానము లీ మహాపురుషుని రచనలందు నొకేముఖమున గోచరించుచున్నవి.

రామమోహనుని గంభీరవాక్కులు వీరేశలింగం హృదయమున ప్రతిధ్వనులు లేపినవి. కావున నవభావోద్యమ కేతనము నీతడు కేలబూనినాడు. వంగీయులకువలె ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము లేకుండుటచేతను, ప్రతినిమిషము ప్రపంచముతో గాఢసంబంధముగల కలకత్తాపోలు మహానగర మాంధ్రావనిలో లేకుండుటచేతను, నిరుపేదయై ప్రపంచపర్యటన సలుపజాలు సత్తువను దానందజాలకపోవుటచేతను, ప్రపంచ మహావిద్యాంసుడుగాని ప్రపంచ ప్రవక్తగాని కాజాలు తరుణములు వీరేశలింగమునకు లభింపలేదు. ఈతడు ప్లీడరు గుమాస్తాయై యుండవాడు. కాని మహావీరున కుండవలసిన సరుకు పుట్టువులోనే ఈతనియంతరంగమం దుండెను. రామమోహనుని దృష్టాంత మీసరకును కదలించినది. ఈతని హృదయమున నద్భుతమైన సంచలన ముదయించినది. అగ్నికుండమువలె జిజ్ఞాస ఈతనిగుండెలందు రవుల్కొనినది. ప్రతికూలపరిస్థితులు కాల్లుకుక్కలవలె పైబడుచున్నను, తన దుస్థితిలోనున్న మఱొక మానవమాత్రుని గడగడవణకింపజాలు దొడ్డపనిని సాధించుటకై ఈతడు నడుముగట్టినాడు.

ప్రాత పుంతయందే ప్రాకులాడుట కలవడినవారు క్రొత్త తెన్నుజూచి ఉలికిపడుదురు. ముండ్లను, మోకులను, దుమ్మును వమ్మునుదెచ్చి నూతన పాఠమును ప్రబోధించునాచార్యుని ఉత్తమాంగమున కప్పనముందురు. అత్యాచారమునకు గుఱికానివారి సంఖ్య మహాపురుషులందు సకృత్తు. తొలుత మహాత్ములను పాపాత్ములని ఎంచినవారి సంఖ్య వివిధ యుగములందు ప్రపంచమందంతటను మిక్కుటమై యుండెను. పరార్థజీవులకు విషపాత్ర మిచ్చినవారును, నూతనసందేశ మొసగినవారిని శిలుమునకు సమర్పించినవారును, భేదాభిప్రాయములను వ్యక్తీకరించిన వ్యక్తుల దుమ్ములను

* కడుంగడు ముఖ్యమైన ఈ హిందూమతాంశమును దృష్టాంతీకరించు నొక చక్కని కథ కలదు. శైవుని జూచి కను లెఱ్ఱజేసిన వైష్ణవు డొకడు విష్ణువిగ్రహమునకు సాగిలపడినంతన, విగ్రహముఖము రెండుభాగములైన ట్లయ్యెను. ఒకభాగమున శివముఖమును, వేఱొకభాగమున విష్ణువదనమును గోచరించెను. ఒక్కండైయున్న రెండుమోములు చిఱునవ్వు నగి ఎదుటిభక్తు నుద్దేశించి "మే మిరువురము వేఱుగాము సుఖీ" అని పలికెను.

దుమ్ముజేసినవారును, ఉత్తమాశయముల నుద్బోధించినవారిని చింతనిప్పులందు చొప్పించినవారును ప్రపంచచరిత్రలకు ఎన్నెన్నో రక్తాక్షరములు సప్లయిచేసిరి. ఉన్నతోద్దేశములకై శ్రమించినవారి తలపైబడిన ధూళి కాలక్రమమున రవీంద్రుడనిన స్వర్ణభస్మమో (Vide: Tagore's famous Essay on Nationalism) పుష్పాడిరో యగుట తథ్యము.

ప్రతికూలశక్తులు వీశేశలింగమును మార్కొనినవి. కాని, ఈ వీరవతంసము తనగుండెలను చలింపనిచ్చినాడుకాడు. దక్షిణభారతావనిలో నూతన భావోద్యమమున కాచార్యుడైనాడు. ఆంగ్లమున గూడ ప్రవేశమందిన ప్రథమాంధ్రపండితు డీతడే! ఆంధ్రసారస్వతక్షేత్రమున క్రొత్త పద్ధతులకు తెరవుజూపిన వా డీతడే! భాషాసేవయందు (ముఖ్యముగ నవలారచనమున) ఈతని సమీపమున నిలిచిన మనీషి చిలకమర్తి పంతులు. ఈతిడును ఆతడును తమ పత్రికలవలనను, ఉపన్యాసములవలనను తెలుగుగుండెలందు నూతిన సంచలనము నుదయింపజేసిరి నవ్యభావోద్యమమును దృష్టియందిడికొని సారస్వతాంగణమున వీరికి చేదోడైనవా రెవ్వరును లేకపోయిరి. ఆధునిక విద్యావిధానమండలి లోపముల నెదుర్కొని, దేవేంద్రనాథాదులవలె సంస్కృతవిద్యాసముద్ధరణమునకై, ప్రాక్పశ్చిమవిజ్ఞాన వివాహ మహోత్సవమునకై కంకణము గట్టుకొనిన వా రెవ్వరును ఆంధ్రావనిలో నవతరింపలేదు. ఫలము ప్రత్యక్షమైనది. మన నేలలో నొక రవీంద్రు డుదయింపలేదు. సంస్కృతమందును, ఆంధ్రమందును, ఆంగ్లమందును (తక్కిన భాషలమాట దేవుడెఱుగును) ఘనపాండితినంది, వీనిలో పరిశోధన మొనరించి, వీనికి సంబంధించిన బహుళ విజ్ఞానశాఖలను విమర్శకదృష్టితో పరికించి, భాషాంగణమున నవజీవన దుందుభులను మారుమ్రోగించిన రచయితగాని వక్తగాని ఆంధ్రవసుంధరలో పొడనూపలేదు. బంకించంద్ర, ఈశ్వరచంద్ర, నవీనచంద్ర, రమేశచంద్ర, శరచ్చంద్ర, గిరీశచంద్ర, ద్విజేంద్ర, హేమేంద్ర జలధర ప్రభృతులు ప్రాచీప్రతీచీవిజ్ఞానములనందియే వంగసాహిత్యవధూటిని సేవించి, ఆమెకీర్తి చంద్రికలనుదిగంతములకు పుత్తెంచిరి. నూతన భావోద్యమ ముదయింపక మున్ను వంగావనిలో (మైమెన్సింగుపాటమాట తక్క) సాహిత్యమే లేదనవచ్చును.

నేడు వంగసాహితి విదేశ విశ్వవిద్యాలయములలో పఠనీయమై యున్నది. Italian of the East అని పేరందిన మనభాష ఉన్నతి నందకుండుటకును, మొన్న మొన్నటివఱకు "పుట్టుపూర్వోత్తరము"ల నెఱుగని భాష మహోన్నతి నందుటకును కారణములను చదువరు లూహించియేయుందురు.

దిగ్గజములవంటి బ్రహ్మసమాజికులు మనలో తోచుట నిక్కమే! కాని వీరు మతము కొందఱు విద్యాధికులకే సంబంధించినదే గాని జనసామాన్యమునకు గాదని ఊహించిరేమో యని భావించుట కనవసు లీల నింగ్లీషులో అద్భుతపాండితి నంది, ఇంగ్లీషులో గ్రంథములు రచించి, ఇంగ్లీషులో గంభీరోపన్యాసములొసగి మాతృభాషను మంగునకైన ముట్టరైరి. కావున వీరి భావోద్యమము రాజమండ్రి కాకినాడల బ్రహ్మసమాజసభాంగణములయంకి దాటిపోలేదు. వీరి యుద్దేశములు మహత్తరములని యెఱిగి వీరిహృదయములకు ప్రణమిల్లుదుముగాని తమగంభీరాశయములు అసంఖ్యాకులైన ప్రజల మనసులందు ప్రవేశించుట కక్కరైన విధానమును వీ రవలంబించిరికా రని విషాదపూర్వకముగ దెలుపుచు నీ సింహావలోకనమును వీరు విశాలదృష్టితో పరికింతు రని విశ్వసించుచున్నాను. బహుముఖములగు ల బ్రహ్మమతమండలి సంపూర్ణాభిప్రాయములను తేటతెలుగున పల్లెపల్లెయందును, వీథివీథిలోను వీరు ప్రచార మొనరించినయెడల నీమతిమునుసుజించిన దురభిప్రాయము లెన్నో తుత్తునియ లగుటయు, నవ్యభావోద్యమము జనసామాన్యమునకు హృదయంగమ మగుటయు, క్రొంగ్రొత్తకళల నీను సారస్వతము తెలుగుతోటలో వెలయుటయు సుసాధ్యములయ్యెడివి. ఇపుడు కాకినాడలో "సాధన" ఉదయించినది. కాని ఇది రెండేండ్ల పసిబిడ్డ. "Papa!" "Mamma!!" అనుచున్నది. ఆంధ్రావనిలో నూతన భావోద్యమ మెట్లు నడచుచున్నదో గురుగంభీర భాషణంబులతో సభ్యజగతి కిది తెలుపగలదని నమ్మెదను. కాని "అమ్మా! అయ్యా!!" అను ముద్దుపలుకులతో నాంధ్రమాతనలరించు "సాధన" కూడ ఉదయించి, క్రమాభివృద్ధినంది ప్రతి తెలుగుగుమ్మముమీద దన సౌందర్యసందీప్తోద్దేశము లివియని తెల్లముచేయు పసుపు కుంకుమలనునిచి నవ్యభావగీతికల నాలాపింపవలెను. వంగావనిలో కొంతకాలముండి రామకృష్ణ, రామస్వామి, ప్రకాశరాయుడు ప్రభృతులు నవభావ వ్యక్తీకరణమునకు మాతృభాష అనివార్యమైనమార్గమని గుర్తించియే యుందురు. తెలుగున చక్కగ నుపన్యసింపగల శక్తి మిత్రుడు రామస్వామికి కలదు. తేటతెలుగున వ్రాయగలశక్తి ప్రకాశరాయునకు గలదు. ఆంధ్రమున మధుర గీతికల నాలాపించు కళాకౌశలము కృష్ణశాస్త్రికి కలదు. పల్లెవాసుల నుద్బోధింపగల సామర్థ్యము వేంకటనారాయణ వీరభద్రరావుల కున్నది. భావప్రకాశమున కక్కరైన హృదయము కల్యాణస్వామి కున్నది. ఉత్సాహమును, ఉద్బోధమును, ఉదారభావములకు చిత్తమువచ్చినరీతిని వీరికీయజాలు ప్రజ్ఞ వేంకటరత్న మనీషి కున్నది. తమ కురుక్షేత్రము పల్లెప్పత్తికలలోను, కన్నతల్లి కట్టెదుటను, అభాగుల నట్టిండ్లలోను, విశాల సారస్వతాంగణమందును ఉండుట గుర్తించి వీ రికనైన నందు తమ శంఖములను పూరింతురా?

ఉత్సాహమునకు పరిపక్వ విజ్ఞానము లేనివారు సాహితీపరిజ్ఞానమును, తాత్త్విక పరిశీలనమును, మతపరిశోధనమును, మన వ్యమానస రహస్యములను ఎఱుగనిలీల నూతనభావోద్యమము (భావము బ్రహ్మకావున, నూతన బ్రహ్మోద్యమ మనినను అనుడు) హిందూమతమునకు విరోధియని భావించి, కడుంగడు ముఖ్యమైన హిందూమత సిద్ధాంతములను దుర్విమర్శనలకు గుఱిచేసి హైందవ సంఘీభావముపై మఱొక దెబ్బగొట్టి ఇంకొక చీలికను తెచ్చిపెట్టిరి సారస్వత రాజకీయ సాంఘీకారిష్టములకు కన్నతల్లులగునవి ఇట్టి చీలికలేకదా!

యుగములు పరమాశయముల దెస జనుయాత్రికులు కడచినయుగముకంటె ప్రస్తుత యుగము గమ్యస్థానముదెస మఱికొంత దూరము నడచుటను గమనించుటొప్పు. ఈ యభివృద్ధిపంథ (Path of Evolution) యందు నవ్యప్రబోధ మొనరించి, నూతనక్రియా ప్రణాళికను చూపు నూతనాచార్యు లుదయించుచుందురు. "సంభవామి యుగేయుగే" యని కదా గీతాచార్యు డనినాడు. దశావతారములను విమర్శకదృష్టితో వీక్షింపుడు. మత్స్యము, కూర్మము, వరాహము, నరుడు (రాముడు), నరనారాయణుడు (God-man, కృష్ణుడు) క్రమాభివృద్ధి నియమమును సూచించుట లేదా? జగదీసు డొకొకయుగమున వివిధక్రియలు నెఱపుటకై వివిధవ్యక్తులై యవతరించినను

అవతరించు నని త్రేత ద్వాపరములు తెలుపుచునే యున్నవి. నవయుగమున నాల్గుచేతులతో నెవ్వఁడును ఇంకను ఆవిర్భవింపలేదని పల్వురు నింగిదెస జూచుచున్నారు కాని ఎప్పటివలె సర్వేశుడు భారతావనియందే నవయుగమందును అవతరించినాడు. బహురూపములం దాతడు వ్యక్తమగుట నెందఱో గుర్తించిరి కారు. రామకృష్ణ వివేకానందులను, రామమోహనగాంధులను నల్వురం దవతరించిన జగదీశుఁ డందునను. ఇట్లనియెఱుఁగక కొందఱు రామమోహనుని వేలుచేసిరి. ఆతఁడుద్బోధించిన నవ్యభావోద్యమము హిందూమతముయొక్క అధునాతన సంపుటము గాని (Modern Edition) ఎందుండియో దండెత్తి వచ్చిన మతము కాదని గుర్తింపరైరి.

నెల్లువవలె ఖరవేగమున కాలము కడచుచుండ నెక్క నిలువగలవా రెవ్వరు? నిలుతుమను ఛాందసులు పెక్కండ్రుండుట నిక్కమే! కాని నిలువగలవాఁ డొక్కండును ఉండడు. ఉన్నను, కడువృద్ధులు కావున "జవసత్త్వ"లను గోల్పడిరి గావున వెనుకటి యొడ్డున శిలావిగ్రహములట్లు వీరు పడియుందురు గాని గతకందరములలోని కెగురీతను వీరీదజాలరు. "Orthodoxy is the grave of Intelligence" అని కదా Bertrand Russel వచించినాడు "Mechanical orthodoxy as much asblank negation has no future" (Vide: Radhakrishnan's Kalki or "The future of civilization") అని కదా మన రాధాకృష్ణుడనినాడు. "ఊఁహూఁ! మేము కదలము. మేము సనేమిరా గాండ్రము. మామాటే మాకు వేదవాక్కు" అని కాళ్లకు తిమ్మెరలెక్కించుకొని, తిరుగటిరళ్లను పాదుకలు జేసికొని, బ్రదికినను చచ్చినట్లే యుండు అభాగులను జూచియే రస్సెల్ ఘాటైన ముక్కను ప్రయోగించి యుండును.

కాలనియమమే తోడ్పడుచుండ నవతారపూరుషు డవలీలగ నగ్రసరుడు కాగలడుకదా! మన స్తత్త్వ పరిజ్ఞాన మంది, మెలకువమెయి ప్రజలగుండెలను నిమ్మురుచు, తాబలుకు ప్రబోధవాక్కులను తన ప్రవర్తనమున ప్రవేశపెట్టి, ధైర్యత్యాగముల నాత్మజీవనమున నూతకోలలు గావించుకొనుచు నీతడు కృతకృత్యుడగును. క్రియకైకాక మాటకై పెనగులాడువారే మనుష్యలోకమున బహుసంఖ్యాకులైయున్నారు.

ఈ మూర్ఖుల మనసులెఱిగి మాటలు నెచ్చింపక బుద్ధిమంతుడైన నాయకుడు వారిష్టమైన మాటను గైకొని, తన క్రియకు దానిని కట్టుపుట్టముజేసి, ఆ క్రియ దెస వారి యాదరదృష్టి నాకర్షించి, ఉద్దేశసిద్ధి నందును. హరిజనులను దేవాలయమున ప్రవేశపెట్టుచ, శతాబ్దులనుండి పెరిగి పెంపొందుచుండిన అత్యాచారమును, మౌఢ్యమును అత్యల్ప సమయములో సమయించి నేటి సంఘసంస్కర్తలలో నగ్రగణ్యుడైన గాంధీజీ తాను హిందువునని తెలుపుకొనక, తన సంస్కరణోద్యమము హిందూమత తత్త్వము ననుసరించినదే యని పలుకక, తా నన్యమతావలంబి నని వచించి, ప్రజ లందఱు అట్లే పలికి ఈ యీశౌయువుకు గడంగవలెనని పట్టుపట్టియున్నచో జయమును గాక అపజయమునే గాంచియుండును. ఈతని మతమునకును బ్రహ్మమతమునకును భేదమే లేదు. పక్కాగడసరి కావున పనికే ప్రాముఖ్యమిచ్చి నెగ్గుదలనందుచున్నాడు. బ్రహ్మసమాజికులమని యనుకొనువారిలోకంటె బ్రహ్మసమాజమను పేరెత్తనివారిలో బ్రహ్మసమాజికు లధికసంఖ్యాకులై యున్నారు. కొందఱు పాశ్చాత్యులు గాంధి నేటిక్రయిస్తవులలో అగ్రగణ్యుడనినారు; కొందఱు బౌద్ధులీతడు బౌద్ధప్రవరుడన్నారు. ఆగాఖాను ముసల్మానులలో నీతడు దొడ్డవాడన్నాడు. నేను హిందువులలో హిందువుడనని గాంధి తెలుపుకొనుచున్నాడు. సత్యమొక్కటే, నామము లనేకములు; మత మొక్కటే, పేళ్లు పెక్కులు; ఈ పేళ్లే పెనగులాటలకు తలిదండ్రులు.

భావసంచలనము కలిగినది కావుననే గాంధియుగమున సంఘసంచలన ముదయించినది. ఈ సంచలన మాంధ్రసారస్వతమందును గోచరించుచున్నది. తూరుపున కెంపుకాంతి కొంత తోచుచున్నను, చీకటులు తమ వెనుకటి గుహలలోనికి తా మింకను తరలిపోలేదు. బ్రహ్మోపాసకులనబడు భావోపాసకుల ఉషఃకీర్తనము వంగవిషయమున శ్రుతిగోచరమైనట్లర్ధశతాబ్దికి మున్నే ఆంధ్రావనియందును వీనులకు విందొనరించియుండినచో, మన సాహిత్యోద్యానమునగూడ నీవఱలోనే అపరంజిమరీచికలు తళ్కొత్తియుండెడివి; ఉల్లమును పల్లవించు చారుపల్లవము లెన్నో అందు రాశిరాసులై నెలసెడివి.

భావోపాసనము నెఱుగక ప్రాణప్రతిష్ఠ నెఱుగని సరుకునకు ప్రాంజలులైనవారి సంఖ్య పలుచబడలేదు. భాషాంతరీకరణమును, అసభ్యశృంగారముతో తుందిలమైన ప్రబంధరచనావిధానమును, కేవలము గణబద్ధమై, క్లిష్టపదభూయిష్ఠమైన వ్రాతయును, అవధానవిధమును, ఆశుకవనమును ఆంధ్రావనిలో సాహిత్యసృష్టి యనిపించుకొనుచున్నవి. ఒకప్పుడు భాషాంతరీకరణ మక్కరైన యుగముండుట నిక్కమే! విలాసామోదములకు జొక్కి మధుపాత్రమును చేతికందించు రచయితలను, గతిలేక మతిలేక కడుపుకక్కరితికై రేబవళ్లు వందిమాగధులై యుండు వ్రాయసగాండ్రను మాత్ర మాదరించువా రున్నపుడు ఒకమాదిరి ప్రబంధసృష్టి అక్కరైన యుగముండుటయు నిక్కమే! ప్రత్యేక ప్రతికూల చారిత్రక సాంఘిక కారణము లనివార్యమైయున్నప్పటి ఘోష రివ్వురివ్వున శతాబ్దులు కడచినపిదప గూడ శ్రుతిగోచరమైనచో, మనసు దురంత సంతాపముచే కుందదా? నాఁడువలె నేడును ఈ ఘోష అనుకరణీయ మగునెడల సహజశక్తికి తలవంపులు రావా? స్వతంత్రశక్తికి చెఱుపు రాదా? ప్రాణసంచలనమునకు భంగము వాటిల్లదా? అభివృద్ధిమార్గమున నడ్డుగోడలు నిలువవా? జ్ఞానసదనము కృష్ణపక్షతిమిరమువలె ఘనీభవింపదా? అనుసరణమే శరణ్యమని ఎంచువారు తాతలందలి సిరిని గానక చీడనే కొంచి దానిని పట్టించుకొందురు. పెద్దన్న ప్రతిభగాని, రామరాజభూషణుని భావనాశక్తినిగాని, సూరకవి రచనాకౌశలముగాని, వెంకటకవి కవితానైపుణ్యము గాని ఎఱుగక మొదటివాని "శ్రీవక్షోజ" వర్ణనమును, రెండవ వ్యక్తి శ్లేషోన్మాదమును మనసునకు బట్టించుకొని, చంద్రమతినిగుఱించి అడిదమువారును, అర్జుననిగుఱించి చామకూరవారును గావించిన అనుచిత వర్ణనాకథనములను హృదయంగమమొనరించుకొని, శ్రీనాథుని ధారాళవాగ్ధాటి నెఱుగకున్నను, అతని చరిత్రలోని లోపముల నౌరవళ్లు గావించుకొని గ్రంథరచనకు గడంగినవా రెందఱో మననేలలో దోచిరి. లోకమాతను వర్ణించుపద్ధతికిన్ని, "లోకతాతను" వర్ణించుపద్ధతికిని వ్యత్యాసముజూపని "కవివరేణ్యులు" మన నేలలో లెక్కకు మిక్కిలియై యుండిరి.

తొల్లింటివారు తొడిగి పాఱవైచిన గుడ్డలను దాల్చువారు కొందఱున్నారు. వారు విడిచిన తొడవులను తీసి భాషాయోషకు గట్టసమకట్టినవారును గలరు. ఎరువువలువలు దాల్చుట సిగ్గుచేటు. ఎరువునగలుబరువుచేటు.

అంతేకాదు. అవి సరిపోవుకదా! అందును భాషాలంకారము ఎరువునకును, దొంగటికము నకును లొంగునదికాదు. నాలుగు బంగారు ముక్కల నతికించిన నొకనగ కావచ్చును. నాలుగుమాటలను కలిపికుట్టిన నొక భాషాలంకారము కాదు తల్లికడుపున తొమ్మిదినెలలు పెరిగి పెంపొందు బిడ్డవలె, కవిహృదియం దీశ్వరసంపర్కమున జనించి పెరిగి పెంపొందు దివ్యభావమే, దిగ్యాంబరధారియై వెడలి భాషాలంకారమని పిలువబడుచున్నది. కాని, అలంకార మనునభిధేయమును తొలుత దీని కెవరిచ్చిరోకాని ఇది సరియైనదికాదు. పైన మెఱయుదానిని నగ యనవచ్చునుగాని ప్రాణసృష్టిని, అందును దివ్యశింభికము నిట్లనరాదుకదా! చదువరులారా! సృష్టికర్తయైన రచయిత అలంకారమునకును, ముచ్చిలి తెచ్చికొనిన నగకును ఎంతవ్యత్యాసమున్నదో చూచితిరా?

చోరశిఖామణులు కాముకులు కూడ నగుట విడ్డూరముకాదు. మోసగాండ్రగుటయు అబ్బురముకాదు. ఎట్లెట్లో వింతరూపములను బనాయించి వీరు భాషారంగమున నిలువుటయు గలదు. తట్టెడు షేసుపవుడరులో మొగమును పడిమాఱులు దొరలించి, ఎఱువునగలనో, దొంగనగలనో, గిల్టుమెఱుగు నగలనో దాల్చి, చీర సింగారించుకొని నిలుచు పడపుకత్తె అందకత్తె యనిపించుకొనునా? ఎన్నడైన పణ్యాంగన పతివ్రతకు ప్రతిచిత్రము కాజాలునా? క్రుళ్లుకాల్వమీదితెయ్య త్యాగరాజనిన "చిత్రరత్నమయ శేషతల్ప" మగునా? సాహితీ జగతిలోని తెయ్య కాజాలునా? రంగురంగుల మేలి ముసుగులో నడగియున్న కొరకంచు రమణీమణి యనిపించుకొనునా? బూడిదపూత నందిన మట్టిసిబ్బి మహాదేవుడు కాగలుగునా? త్యాగయ్యపల్కుల నాలింపుడు:

"కామినివేషధారికి సాధ్వీనడత
తెలియునా?"
"తనసౌఖ్యము తానెఱుగక
యొరులకు తగుబోధన సుఖమా?"
"ఘనమగు పులి గోరూపమైన
త్యాగరాజనుత! శిశువు బాలు గల్గున?"
"రామ! నీయెడ ప్రేమరహితులకు
నామరుచి తెలియునా?"

పైమెఱుగు, మైపూత, ఎరువుతళుక్కు, వేసంపుబెళుకు సౌందర్యసామగ్రి యనిపించుకొనవు. స్వతంత్రభావసముద్భవ, సహజశక్తి సంజనిత, సజీవ సందీప్త, సత్యసంశోభిత, సదాశయసమన్విత, సచ్చిదానంద సంయుత, సదాత్మభవసృష్టియే సౌందర్యము. నవనవోన్మేషమైయుండు నిట్టి సృష్టి అనువాద, అనుకరణ, అనుసరణ, అపహరణములనుండి పుట్టగలుగునా? "In our fine arts, not imitation but creation, is the aim" అనికదా మహావిజ్ఞాని ఎమర్సను మహాశయుడు వాకొనినాడు (Vide: Emerson's Essays: Page 77).

సాహిత్యసృష్టి, కళాసృష్టి ఇట్టిదని ఎఱిగినవారిసంఖ్య మనదేశములో నత్యల్పమై యుండుటచే నెన్నియో కుత్సితంపు టూహలు పరగంగలవలె నాంధ్రహృదిపై దాడిసేడలుచున్నవి దుర్భావగర్భితమైన పాత్రములు పెరిగి పెంపొందులందు పెంటపోగులతో పందెముగట్టుచున్నవి ఇందుండి వెడలు విషవాయువులు ఎన్నిమనసులందో మాపుగాని మరిడి జాడ్యమును దెచ్చిపెట్టును. ఈ యరిష్టమును నెట్టింపవలెననిన నీచేత్తకు సత్వరమే నిప్పంటించి తీఱవలెను.

ఇందులకు గడంగుటకు మాఱు అనుభవజ్ఞులే, ఆదర్శపురుషులు కావలసినవారే మనస్సునకు దురంతసంతాపమును కలిగించుతీఱున ప్రవర్తించుచున్నారు. ఇది మనదురదృష్టము. కయ్యములకును, పరస్పర దూషణములకును ముందంజ వేయువారు, అమృతబిందువులతో గాక కూడని తుంపురులతో భాషాంగణమును నింపువారు, ఒండొరుల ఎగ్గును క్షమింపజాలనివారు, ఎదుటివాని యొగ్గునకు వేయి మడుంగులు చెఱుపుజూప నెంచువారు, కక్షలకే వేడిమాటలకే మనసిచ్చువారు, సదాశయముపై కన్ను నిలుపక క్షుద్రాంశమునకే బాషికము కట్టువారు పవిత్ర కళాసామ్రాజ్యమునుండి కదలిపోదురు గాని యిందుండ దగుదురా? గభీర సింధువునందే రత్నము లుండునట్లు, గభీర నీల గగనమందే వజ్రపు తునకలట్లు నక్షత్రములు కాంతిలునట్లు గభీర హృదయములందే సుందర భావసృష్టి వెలయుని, ఇట్టి సృష్టికి కర్తలగువారే యీ సామ్రాజ్యమున సక్రాంత మారాధ్యదేవతలై యుందురని ఎవ్వ రెఱుగరు?

ఆంధ్రభాషాంగణమున కొంతమార్పు, కొంతసంచలనము అక్కఱయై యున్నదని వీరేశలింగముగారలెనే గుర్తించిన మహావ్యక్తి గిడుగు వేంకట రామమూర్తి. ఆంధ్రపండితులం దీత డగ్రగణ్యుడు. భారతమహాపండితులం దీతనికి నిక్కమైన తావున్నది. సంస్కృతాంధ్రములే కాక ప్రపంచమున నింకను ఎన్నో భాషలున్నవని తెలిసికొని శతాబ్దులనుండి అవి నడచు తెఱగు నెఱుగ నిశ్చయించి, అందులకై నిద్రాహారములకు బలామారనిన ఆంధ్రు డీత డొక్కండే! ధనాఢ్యుడు కాకపోయినను, తనకు మేలుబంతి కాజాలునాతం డింకొక్కరుండు తనప్రోల దొరకకున్నను, అన్యసీమలందలి పండితులతో సంపర్కము నందుటకై వలసిన తరుణముల నందకున్నను, తనచుట్టుప్రక్కల ననుకూలవాతావరణము లేకున్నను, బహుళగ్రంథముల చెలిమినిచ్చు మహానగరము వాసస్థానము కాకున్నను, కేవలము స్వయంకృషివలన, నిచ్ఛాశక్తివలన, దృఢనిశ్చయమువలన (భాషాసంచలనము గావలెనను నుద్దేశము నిండుపండువలె పూర్ణమగుట జూడనెంచి) నీతడు సర్వతోముఖమైన పాండితిని సంపాదించినాడు. ఇతడు తపస్వి, మహావీరుడు చెదపుర్వుల పొట్టలందుగూడ ప్రవేశించి, ఒక్కొక్క తెలుగక్కరముయొక్క 'పుట్టుపూర్వోత్తరము'ల నెఱిగి ప్రత్యక్షరజీవనచరిత్రను గ్రహించిన మేటిదిట్ట ఇతడు. ఈక్రియయందే ఈతని ప్రజ్ఞయంతయు నిమిడియున్నది. భాషాకాయమందలి ధమనిస్నాయువులను పుంఖానుపుంఖముగ నీతడు పరిశీలించినాడుగాని, దాని యంతరంగములోనికి తొంగిచూచినాడు కాదు. సారస్వతశరీరము మనుష్యశరీరమును బోలునదే! దేహమే మనుష్యుడు కాడు. అక్షరసముదాయమే సారస్వతముకాదు. రెండింటిలోను మన సున్నది; ఆత్మ కలదు. మనశ్శాస్త్రము, ఆత్మపరిశీలనాపరిజ్ఞాన మొసగు తత్త్వశాస్త్రము, మతవిజ్ఞానము భాషాశరీరశాస్త్రముతోబాటు సారస్వతోపాసకునకు హృదయంగతము కావలెను. Doctor, Mesmerist, Philosopher, Prophet, Saint వేర్వేఱు వ్యక్తులుగాక ఒకేవ్యక్తియై యుండగలిగనేని, అతడే ఆదర్శసారస్వతోపాసకుడు కాజాలును. రామమూర్తి పైయాకరణుడు, అభినవవాగనుశాసనుడు. కావ్యకన్య ఈతనిని వరించినదికాదు.

"శబ్దార్థశాసనజ్ఞానమాత్రేణైవ నవేద్యతే,
వేద్యతే సహి కావ్యార్థతత్త్వజ్ఞైరేవ కేవలం"

మన్న సువాక్కుల నానందవర్ధనాదులు వాకొనినారు. ఇవి సర్వత్ర సత్యములని నేను విశ్వసింపను. శ్రీరామమూర్తిగారియెడల సత్యమై

గోచరించిన దెమో యని వగచుచున్నాను. వృద్ధుడయ్యు నీతడు తన యుత్సాహమును గోలుపడలేదు. వీరయువకునివలెనే ఇంకను తన కురుక్షేత్రమున ముందంజ వేయుచున్నాడు. ఇంతదనుక భావను సుజించిన Physiology లో Analysis లో ఆంధ్రావనియం దజేయు డనిపించుకొనినాడు. ఇంకను Phraseology కధనమునుండి కదలిపోలేదు. Synthesis Psychology, Ideology, Metaphysics, Religi ous Idealism లీతని కీవఱలో నవగతములు కాకున్న నేమి, ఇకముం దీతనిసొమ్ములు కాగలవని నమ్మెదను

రచనావిధానమున గణింపఎగినది కేవలము శబ్దసామగ్రిమాత్రమే కాదు. సౌందర్య తిలకయే కళాసామ్రాజ్యమున నాయకి కాగలదు. ముద్దుగొలుపు శైలికే సాహితీజగతియం దాదరానురాగములు లభించును. వాడుకలోలేని తిరుగటిరాళ్లకుగాని, వాడుకలో నున్న తాటియాకులకుగాని సాహిత్యవసుంధరలో స్థాన ముండదు. సహజ సౌందర్య సృష్టికి అక్కరైన ప్రతిభను పడయుటెట్లో, ఆంధ్రభాషాయోష కపూర్వరూపు నొసగుటెట్లో నవయుగ రచయితలకును, కళోపాసకులకును శ్రీరామమూర్తి ఇక దెలుపవలెను. స్వతంత్రరచనమున పాటింపవలసిన విధులెవ్వియో, ఆధునిక భావశైవలిని వ్యక్తీకరింపజాలు శైలిసృష్టికై అవలంబింపవలయు లక్షణసూత్రము లెవ్వియో ఈతడును, అభివృద్ధిని గాంక్షించు తక్కుంగలమనీషులును నిర్ణయింపవలెను. కర్ణాటక సంగీతమున కళకు కావలసిన సామగ్రికంటె శాస్త్రమునకు వలసిన సామగ్రి అధికమైయున్నట్లే, ఆంధ్రపద్య రచనమున నీ రెండవరీతి పరుకు విశేష ప్రాముఖ్యము నందియున్నది. నన్నయ కాలమందలి ఛందస్సే నేడును పద్యరచనమున చక్రవర్తియై యున్నది. గజనీ మహమ్మదు సోమనాథ దేవాలయమును పసులగొట్టినపుడు పుట్టిన లక్షణశాస్త్రమే ఆంధ్రావనిలో నేడును జోహారందుచున్నది. ప్రపంచమందలి ఇతర సారస్వతములను పరికింపుడు. ఇంతకాలము ఛత్రపతియైన ఛందస్సు లేదు. ఇన్ని కట్టుబాట్లుగల ఛందస్సులేదు అరువదేండ్లనాటి వంగభాషా ఛందస్సునకే రవీంద్రుడు త్రోసిరాజని సహజభావసృష్టి కక్కరైన స్వీయ ఛందఃపద్ధతులను సృష్టించుకొన్నాడు. కటువను సాంధ్రఛందస్సును లొంగదీసికొనుటందే మన కవులు తమ జీవనములను సంపూర్ణముగా వెచ్చపెట్టుచున్నారు. కొంతకుగొంత ఈ కౌశలము నందినవారే మనలో కవులని పిలువబడుచు ఘనసమ్మానముల నందుచున్నారు. తిక్కనాదుల పద్యములందు గూడ పడికట్టురాళ్లగపడుచున్నవి. ఇవి భావపూరముపై బడు బండరాళ్లు. కాని పాదపూరణమున నివి పెద్దపెద్దలకే అనివార్యమగుచున్నవి. రాజనరేంద్రుడు చచ్చి స్వర్గము చేరిన నాటినుండి ఆరవ జార్జిసార్వభౌముడు సింహాసనము నధిష్ఠించినప్పటివఱకు దేశచరిత్ర, మనుష్య చరిత్ర, వివిధభాషాసంపర్కము మన ఆంధ్ర భాషకెన్నెన్నియో నూతనశబ్దముల నిచ్చినవి; నూతన రచనాపద్ధతులను జూపినవి. వీనికి వలసిన రచనాసూత్రములే నేడు పనికివచ్చును గదా! వెనుకటిసూత్రములు నేడుసంకెలలే యగునుగదా! తాతలు తొడిగివిడిచిన లాగులు, అంగీలు మనకు నేడు సరిపడునా? ఛందస్సూత్రములు మధుర వ్యక్తీకరణమునకే ఉద్దేశింపబడినవి. Harmony, Rhythm, Symphony లను వ్యక్తపఱుచు పదసంయోగ సృష్టికి అవలంబనీయములగు నూతన ఛందోనిబంధములను రామమూర్తి ప్రభృతులు నిర్మింపవలెను. నవరభావకే సూత్రము లేర్పఱుపగల మహామనీషి కీకర్జము కష్టభూయిష్ఠమైయుండదు. అప్పకవీయ సంస్కరణముతో నీతడు మిన్నకొనరాదు. గురజాడ అప్పారావు మొదలిడి వీడిన కర్తవ్యమును గూడ నీతడు కొనసాగింపవలెను. తనప్రతిభ పండకమున్నే, ఆంధ్రయువకవులకు అక్కరైన ఆదర్శరచనలు దృగ్గోచరము కాకమున్నే ఆతడు దివంగతుడైనాడు కదా! భాషాంగణమందలి నేటి పొరపొచ్చెముల నంతరింపజేయుటకై ఇక శ్రీరామమూర్తి నడుముగట్టవలెను. నిండుకుండలకు ఛిండన మెందుల కుండును? లోపమున్నపుడే ఇవి జీకొనును. ఆగ్రహభావ మీ లోపములను పెంచి పెంపొందజేయును. వీనిని మడియించునవి విశాలదృష్టియు, నౌదార్యబుద్ధియును. కలహ మెందైన కూడివచ్చునేమో కాని సరస్వతిసమ్ముఖమునగాదు. దేవి నారాధించు పవిత్రప్రదేశమున శాంతివీచికలే వలయవలెనుగదా! రాజమండ్రి ఆంధ్రభారతి యొక్క పీఠస్థానము. నేడు రామమూర్తి అచటిభక్తుల గలిసికొనినాడు. భక్తబృంద మాలాపించు ప్రేమగీతికను చెవులార వినవలెనని యావాణి ఆతురంపడుచున్నది.

హిందూమతమువలెనే ఆంధ్రభాషాసతి బిఱ్ఱబిగిసిన సంప్రదాయమందే ఖైదీయైయుండ నిచ్చగింపదు. ఆమె కాలానుసారమైన గతి నపేక్షించు తల్లి. ఈతల్లికక్కరైన గతిమోక్షములు చేకూర్ప నింకను దపించుచో రామమూర్తి కృతకృత్యుడు కాగలడని నాయాశ; అడ్డుగట్టులవలన బహుళయువక హృదయములనుండి పైకి నుఓకి రాజాలకున్న కవితాస్రవంతులను వెలువరింపజేసి విశాలాంధ్ర సాహితీ కేదారమున నీతడు క్రొంగ్రొత్త పైడిపంటలను పండింపగలడని, తెలుగుతోటనందనమున కెన కాగలదని, ఎనలేని హాయియలున శోభిలజాలునని ఎంతో ఆశపడుచున్నాను.

భాషోద్యానమున వసంతోత్సవము నెఱపి, నూతన జయగీతిక నాలాపింప యువకులెందఱో పరుగుపరుగున వచ్చుచున్నారు. ఎంతోయుత్సాహము జూపుచున్నారు. యువకుడు యాత్రికుడు కదా! వట్టి యుత్సాహము బుడగవంటిదే! ఎంతో తపస్సు, ఎంతో మననము, ఎంతో నిదిధ్యాసనము, ఎంతో భావనము, ఎంతో అనుభవము, ఎంతో పరిజ్ఞానము, ఎంతో యోపిక, ఎంతో తీతిక్ష, ఎంతో పట్టుదల, ఎంతో భక్తి ఈ యుత్సాహమునకు తోడుపడవలెను. అపుడు గుండెయం దడగియున్న సహజశక్తి సహస్రముఖముల నాత్మప్రకాశ మొనరించుకొనగలదు షెల్లీప్రభృతుల సామగ్రిని, వంగగాయకుల పరుకును పట్టిప్రాకులాడు టొప్పుకాదు. సాహితీసృష్టి కనుకరణమే కూడదుకదా! ఈశ్వరుని ఎంగిలియైనను ఎంగిలియే!

ఆంధ్రభాషాంగణమున నచిరములో సంపూర్ణ సంస్కరణము గోచరించినగాని ఇపుడిపుడు మొలకలెత్తు ప్రతిభాంకురము మడియును; పారితోషికములందు చెత్తయే వృద్ధియగును; పరిశీలనా శక్తి నెఱుగనివారికిదియే యొజ్జఒంతి యగును; తన దుర్గంధము నిది భావియుగములకుగూడ బుత్తెంచును; సభ్యజగతియం దాంధ్రభారతికి నగుబాటు దెచ్చును. ఆధునిక విద్యావిధానమున పరివర్తనము కలిగినగాని ఈ సంస్కరణము తల సూపనేలేదు.

ప్రపంచమందలి దూరప్రదేశములకు నేడు సైన్సుపడసిన వృద్ధికతన దగ్గఱిచుట్టఱికము కలిగెను. Radio, Trunk telephone ల కతన నొకేయగారమందలి వ్యక్తులవలె భూగోళవాసులు ప్రసంగించుకొనుచున్నారు.

వాయువిమానములు దైనికజీవనమున రాయబారులైనవి. వార్తాపత్రికలు వృద్ధినందుచున్నవి స్థలకాలములు మిగుల గుఱుచబడుటచే నేకకుటుంబస్థులవలె భువనభావములు కదలుచున్నవి. ఈ భావసంపర్కమునుండి ఏజాతిగాని, ఏసాహితిగాని తొలగిపోజాలదు. ప్రపంచవిద్యావిధానమున మార్పుతోచినగాని మన విద్యావిధానమందును ఇది గోచరింపదు.

నైడెనుఖండముల నేలుచున్నది సైన్సు నర్థాంగి గావించుకొనిన యూరపుఖండమే! మనుష్యాభ్యుదయమునకై కాక, మానవకల్యాణమునకై కాక, మారణహోమమునకే నేడు సైన్సు వినియోగపడుచున్నది. ఐరోపాఖండమునుండి వెడలు విషవాయువులే నేడచటి విద్యావిధాన మెట్లున్నదో, భావసంచలన మెట్లున్నదో చెప్పకచెప్పుచున్నవి. ఆత్మశక్తి ఇంచుమించుగా నందుండి నేడంతర్థానమైనది. ఆత్మశక్తి సముద్భవసారస్వతమునకుగాని, ఆత్మశక్తి సందీప్త జీవనమునకుగాని అందు స్థానమేది? అం దివెట్లుగోచరించును? పరంజ్యోతిని భావమున నిలుపుకొని దాని వెలుగున కళ నుపాసించువారేరి? వెలుగురేకలను రచనాపంక్తుల గావించుకొని ఆలోకప్రదీప్త గ్రంథముల నవని కర్పించు నానందవ్రతు లేరి? సైన్సే అన్ని హక్కులను పడయుటచే, శరీర మానసములే వృద్ధి నందుచుండ, Spirit ఆదరమందక ఆకలిబాధకు లోనై కృశించుచున్నది. జిజ్ఞాస అడుగంటినది. Spirit of Inquiry ఎందో అంతర్హితమైనది. మనుష్యత్వము గజగజలాడుచున్నది. మిషను ముకుటధారియైనది. నైసర్గిక ప్రతిభ తలయెత్తకముందే అంతరంగమునుండియే ఎందో తరలిపోవుచున్నది. స్వతంత్రశక్తి ప్రయోగములేనిదై, ప్రయోజన రహితమై త్రుప్పుబట్టుచున్నది. సహజశక్తి అవివాహితయైన అందకత్తెవలె తన బ్రదుకును వ్యర్థము గావించుచున్నది; ఆ భాగినియైన వితంతువువలె తన సోయగమును మిత్తికి గోరుముద్ద గావించుచున్నది. హృదయసంపదను మేధాశక్తి కాలిక్రింద నొక్కిపట్టినది!

ఈ దోషములను కేవలము విశ్వవిద్యాలయముల తలలకే కట్టరాదు. కలుష వాతావరణమున మునిగి అవి కలుషితము లగుచున్నవి. విశ్వవిద్యాలయములందు జొరబడక, అందలి లోపములను గుటుక్కున మ్రింగక బాగుపడితినని బెర్నార్డ్‌షా తెలుపుకొనుచుండును. ప్రపంచమహాపురుషులలో నీత డగ్రగణ్యుడని కొంతకాలమునకుము న్నాంగ్లేయులు పాణింధమము మ్రోగించి పలికిరి. తాను షేక్స్పియరుకంటె ఘనుడనని బెర్నార్డ్‌షా తెలుపుకొనుచుండును. తన పాదములకు వందనముకొనుటందే నేడీతడు విశేష సమయమును వ్యయమొనరించుచున్నాడు. ఈతనికి అద్భుతమైన మేధాశక్తి యుండుట నిక్కమే! కాని ఆనందవ్రతుని మ్రోల నుండవలయు దివ్యజ్యోతి ఎట్టిదో ఈత డెఱుగడు. మనుష్యమహత్త్వముపై నీతనికంతగా విశ్వాసము లేదు. ఈతనిరచన లాత్మసముద్భవములు కావు; అవి మేధశ్శిఖరమునుండి దొరలిపడిన శిలలు. మణికాంతిగాని, ఉడుగమిగాని, దివ్యదీపకళికగాని కన్నుపొడుచుకొనినను వానిలో కానరాదు. హెచ్. జి. వెల్స్‌దృష్టి జ్యోతిపైగాక ఆటవస్తువులపై వ్రాలియున్నది. హార్డియనుడు, జయస్ అనుడు, ఛెస్టర్‌టన్ అనుడు, కిప్లింగనుడు ఆత్మదీపికపై జిజ్ఞాసాపూరితమైన చూడ్కి నిలిపి సారస్వతోపాసనమునకు గడంగి రనుట కెట్టి నిదర్శనములును కానరావు.

తమసారస్వత మిట్టిస్థితిలోనున్నను, దీనితో నవినాభావ సంపర్కమున వరలుచున్న తమ నాగరకత నేడు వికృత నృత్యము సల్పుచున్నను, తమ విద్యావిధానమును గుఱించి, తమవిద్యా ప్రచార మహత్త్వమును గుఱించి పెద్దకబురు లుచ్చరించు ఆంగ్ల విద్వాంసులు లేకపోలేదు. మహారాజశ్రీ రస్సెల్ గారి మాటలను చిత్తగింపుడు. "Men trained under Dr. Keate and similar pedagogues made our England what it is and extended the blessings of our civilization to the benighted heathen in India and Africa. I do not want to belittle this achievement" (Vide pages 30 and 31 "Education and the Social Order" By Bertrand Russell.) "Benighted heathen" అను ముక్క అసలైన కారుకూత. తన జయభేరియందు లెక్కకుమించినచిల్లులున్నవని ఈతడు గుర్తించుట పాడి.

కాని ప్రాచీన సభ్యతకు, భారతమహత్త్వమునకు జోహారనుచుండు సత్యవ్రతులు నేడును కొలదిమంది ప్రతీచీ ప్రపంచమున లేకపోలేదు. వీరిలో ముఖ్యుడు రోమెయిన్ రోలండు. భారతావనినుండి రివ్వురివ్వన వీచు విజ్ఞానవాతూలమున కీతడు నిజహృదయము నొడ్డినాడు. కావున నందలి ప్రతిభావల్లి పుల కితయై ఊగాడి, చక్కని ననలను ప్రోవించి సాహితిపై జలజల రాల్చినది కావున నది పరిమళప్లావిత మైనది. ప్రపంచశాంతికై, ప్రేమ సామ్రాజ్యస్థాపనమునకై ఈ మహాత్ముడు తపించుచున్నాడు ఆత్మనారాధించు మహాపురుషుడు కావుననే ఈతడు రామకృష్ణ రవీంద్రులకు, వివేకానంద గాంధిమహాత్ములకు భక్తి సుమాంజలిని సమర్పించుచున్నాడు. విషవాయువులందును, కారుపొగలందును భావబంధురములైన ఈతని పలుకులు నేడు అగ్గిలోదుముకు పూలరేకులట్లు రాలుచున్నవి.

అనలమందు లంఘించినను సుందర భావము మాడునది కాదని కదా తెలుపుచుందను. పతివ్రతయైన సీమంతినీచూడామణి రణి నిది స్వీయమహత్త్వమును ప్రకటించుకొనగలదు.

సుందరభావము జగన్మోహినిబోలునది ఇది యుంతు నెలవున (అది కళాజగతిలోనిదైనను, మనుష్యజీవనాంగణమందలిదైనను) నానందము గంగాభవానివలె పొంగి పొరలును. దీనికతన నెన్నో పూవులు పూయును; ఎన్నో పండ్లు పండును సూర్యకిరణము సోకినపుడు అంధకార మంతరించునట్లు, సుధాబిందువు రాలినపుడు దుర్గంధము చచ్చి నిరయమును చేరు లీల, సద్భావము (సుందరభావమే సద్భావము కాదా?) విరాజిల్లినపుడు కుత్సితంపు టూహలు మంటబడిన మిడుతలవడువున దగ్ధమగును. జగదీశుడును, పిశాచమును ఒకే తావలమున కాపురముండరు స్వర్గ నరకములు ద్వీపపసంక్తులపగిది కలసి మెలసి చరింపవు. పాపపుణ్యములు సౌందర్య మాధుర్యములమాడ్కి, పవిత్రదంపతులపగిది నొకేశయ్యపై వెలయజాలవు. సద్భావమున్న స్థానమే బృందావనమని పిలువబడును. ఇది జగదీశున కాటపందిరి కాదా?

సద్భావముయొక్క కటాక్షమునందువలె ననిన ముకుళితమైన హృత్సరోజము ఆత్మకవాటమును తెఱచుకొని జగదీశుచరణములను నాహ్వానింపవలెను. ఊరక నీశ్వరనామము నుచ్చరించినంతన నాతడు కదలిరాడు. వేయియేండ్లు శ్రమించి, గజేంద్రుడు గావేద నాదగ్ధహృదయుడై అఱచినపుడేకదా "సిరికిం జెప్పక, శంఖచక్రములను జేదోయిసంధింపక" పరుగు పరుగున బోయి, జగదీశు డాతని జేరుకొన్నిదా

సింప్లెక్సు


టాకీ పరికరములు

అనగా

మేలుకరము | సర్మకము | సులభము

సింప్లెక్సు
పోర్టబుల్
అండ్
సెమి ప్రొఫెషనల్
టాకీ పరికరములు
జగత్ప్రఖ్యాతి గాంచినవి
ట్రావెలింగు
సినిమాలకు
పర్మనెంటు
థియేటర్లకు
ఉపయోగపడును.

సెమి ప్రొఫెషనల్ మాడల్



ప్రస్తుతం స్టాకులో నున్నవి.

ఆర్. సి. ఏ.
సినర్
అండ్
సింప్లెక్సు
ప్రొజెక్టర్ల యొక్కయు
ఆంప్లిఫయర్సు
యొక్కయు
విడి భాగములు

కొలంబియా
కార్బన్సు

కన్వర్టర్సు
స్క్రీనులు
ఫిలిం సిమెంటు లెన్సు.

2000 అడుగుల మాగజైన్, ఆటోమాటిక్ ఆర్కులాంపు, మరియు వినుగల్గిన ...

ఇండియా, బర్మా, సిలోన్ దేశములకు సోల్ డిస్ట్రిబ్యూటరులు

THE CENTRAL TALKIE EQUIPMENT Co.,
48, Central Avenew (south) CALCUTTA.
Telegrams: "Centauto" Telephone B. B. 301

టెరిటోరియల్ రిప్రజెంటేటివులు

NORTH:—SOUND EQUIPMENT CORPORATION,
CHANDNY CHOWK, DELHI.

WEST:—EVER GREEN PICTURES,
BALLARD ESTATE, BOMBAY.

SOUTH

చమిరియా టాకీ డిస్ట్రిబ్యూటరులు

20 వేపేరి హైరోడు, పి. టి. మద్రాసు.

Telegrams: "Chamriya" Telephone 2675

గుంటూరు-యువజన-మహాసభ-అధ్యక్షులు : హెచ్. డి. రాజా



ఆంధ్రదేశ దేశీయభీమాకంపెనీ ఏజెంట్ల తృతీయమహాసభ, గుంటూరు

పశ్చిమకృష్ణామండల రాజకీయమహాసభ, బెజవాడ
అధ్యక్షురాలు : శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతి




ఆంధ్రరాష్ట్ర సామ్యవాద మహాసభ-కార్యనిర్వాహకవర్గము, ప్రతినిధులు

డు. మనసులోని మొసలి అవలీలగచచ్చునా? ఈనక్రము దురంతమైన క్రౌర్యము గలదికావుననే, మనుష్యహృదయముయొక్క సహజమహత్త్వము నంతగానుగ్గడింపక, క్రైస్తవమతము మానవుడు సహజముగ పాపియనిచెప్పి హారపడినది. మనుష్యమానసము దివ్యప్రాహమైననేమి, అందు చేరుకొనిన మకరమును చంపుటకై నరుడు విశేషతపము జేసినగాని, శంఖచక్రధారియైన భావముయొక్క కటాక్షము నందజాలడు. దీని నీతడందిన సుభముహూర్తమున దిక్కామినులు మంగళగీతిక నాలాపింతురు; జయభేరిని మ్రోగింతురు. అంతరిక్షము నుండి కుంభవృష్టిగ వెలుగువాన కురియును. తనివార నీదిన్కులను గ్రోలుకువలయము ఎన్నెని పైపైకుల నీనును పిట్టలట్టు లెన్నో యుగములు వానిపై వ్రాలి కడుపార దివ్యాహారము గొనును. ఇష్టదేవతను జూచి తన్మయనృత్యమొనరించు పరమహంసవలె, ప్రాణపతిని పరికించి పులకితాంగి యగు పతివ్రతపగిది, కమలాకరమును కాంచి అనంతప్రమోదమందు నంచపిండువడువున, అందకాడైన తపసిప్రోల నాట్యమాడు దేవనర్తకిలీల, ఆవేశభరిత ముహూర్తమున కవిరసనమున దేలియాడు మధురోక్తులమాడ్కి, తేనెతుంపురులుగ్రోలి ఆత్మవిస్మృతినంది పూరేకులపై చిందులు త్రొక్కు తేటిగుంపులట్లు, ముద్దుమోముచూచి భావోద్వేగమున చెక్కిలిచేరు అధరోష్ఠముల చాడ్పున, హృద్వీణనుమీటుచు సంతససంచలన మందిన గిరికయంగుళుల కగణి, గిరికంపరములందు కడలేని హాయినినింపు వరూధినీ కలస్వనముకై వడి, కాసారతల్పము మీది నగుమోము నాళీకముదెసకు కవినేత్రముల నుండి కడువడిగ పరతెంచు దృగిందిందిరముల చందమున సద్భావస్పర్శనందిన మనుష్యాంతరంగము ప్రమోదసంభరిత మగును.

భావకరుణ నందుటకై ఆంధ్ర జిజ్ఞాసువునే డెంతో తపను చేయవలెను. పాశ్చాత్య నాగరకత, దోషభూయిష్ఠ విద్యావిధానము, సముచిత సంచలనాభావము, చలనరహిత సంప్రదాయము, రాజకీయ సాంఘికార్థిక కష్టపరంపర సంఘీభావరాహిత్యము, ఛాందస నిరంకుశత్వము మున్నగు ప్రతికూలశక్తులెన్నో ఈ యాత్రికుని మార్గ్కానుచున్ననేమి, సజీవ సందీప్త సంప్రదాయారాధకులై, ఉత్కృష్టశేయ బోధకులై, ఆదర్శ కళోపాసకులై, బహుగుణమండిత జీవులైన రవీంద్రాదులు భావనాయకులై, సాంద్రతమసము..లి దీపావళివలె నేడును కట్టెదుట దోచుచుండుటచే సాంగ్ర జిజ్ఞాసువుగాని, మఱే యాత్రికుడుగాని నిరాశజెందరాదు. ఈభావనాయకు లీశ్వరసందేశమును వసుంధరయందు ప్రచారమొనరింప నపుడపు డవతరించు రాయబారులు. వీరివాక్కు లీశ్వరవాక్కులు. కాలవియత్తలమున నివి సదా ప్రతిధ్వనించుచుండును. తొల్లింటివయ్యు, నిత్యము ప్రతిగోచరము లగుచు డుటచే, నివి నిత్యనూతనములు. వీనికి వీనులొడ్డిన సారస్వతములు సౌందర్య సంశోభితము లగుచుండును. వీనిని గ్రహించిన జీవనములు సత్య సందీప్తము లగుచుండును.

తఱచుగ నీ భావనేతలు భారతావనిలోనే యుదయించుట మన భాగ్యము. ఎల్లయుగములందును భారతవిజ్ఞానమే, భారతప్రబోధమే, భారతకళయే, భారతసభ్యతయే, భారత జీవనమే, భారతదృష్టాంతమే సమస్త భూవలయమున నిత్యశృంగార నిత్యసౌందర్య నిత్యతేజ నిత్యానందములచే నిండించి, ఈశ్వర సామ్రాజ్యమునందు నెలకొల్పును గదా!

“యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవవా, తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్.”





తూరుపారబోత

— శర్మ —

పది ప్రశ్నలు

అలెగ్జాండరునకును హైందవ తార్కికులకును జరిగిన సంవాదము

గొబ్బూరు వెంకటానంద రాఘవరావు

అలెగ్జాండరు మహా మహుడు దిగ్విజయము చేయుచు హిందూదేశముపై దండెత్తివచ్చి, పురుషోత్తమునితో జీలమ్‌నదీతీరమున పోరి, భరతవీరుల ధైర్యపరాక్రమముల చవిచూచినపిదప అతని సైన్యములు ముందునకు పోనొల్లకుండెను. అందు కాతడు వారితో విచారించి, తూర్పుగా మగధదేశముపై వెడలు ప్రయత్నము చాలించుకొని దక్షిణముగా సింధుసముద్రతీరమునకు వెడలుచుండెను. మార్గమున మహావీర్యవంతులగు మల్లనాయకులు అలెగ్జాండరు నెదుర్కొని మహాహవము చేసిరి. వారి కోట లగ్గలుపట్టుదమని అలెగ్జాండరు కొందరుసైనికులతో నిచ్చెనమెట్లెక్కి గోడమీదకు వచ్చెను. అంతలో నిచ్చెన విరిగి ముక్కలైపోయెను. మల్లనాయకులు శరవర్షము కురియించిరి. గోడమీద నిలువనోపక అలెగ్జాండరతిసాహసముతో అటనుండి క్రిందకు దుమికెను. అతడు చూపిన నిరుపమ ధైర్యసాహసములకు మల్లనాయకులు మెచ్చి, నివ్వెరపడి ఒకక్షణ మట్టె స్తంభించి నిలిచి, పిమ్మట నాతనిపై బడి బాహాబాహి పెనగజొచ్చిరి. అలెగ్జాండరెంతనేర్పుగా పోరినను, మల్లశూరుల కత్తినరుకులకును, ఈటెపోటులకును జంకెను. అతని కవచము తూట్లుపడెను; శరీరమునకు గట్టిగా దెబ్బలు తగులుచుండెను. దూరమునుండి ఒకవిలుకాడు ఆకర్ణాంతము దిగిచి అద్భుతలక్ష్యముతో ప్రయోగించిన దారుణశర మొకటి అతనికవచమును భేదించి, ప్రేగులదిగువ గర్భాశయమున లోతుగా చొచ్చి నిలిచెను. ఆదెబ్బకతడు చలించి, మోకాలూదిపడెను. అతనికి తోడ్పడవచ్చిన గ్రీకుయోధు లిరువురిలో నొకనిని మల్లనాయకులు చంపిరి. రెండవవానికి బలమైన గాయములు తగిలెను. అంతలో తెప్పిరి, అలెగ్జాండరొక మల్లయోధుని నేలగూల్చెను. ఆలోన నతనికి మరికొన్ని దెబ్బలుతగిలెను. అయినను తూలిపడిపోకుండ అతడు కోటగోడకు వీపుచేర్చి ఆనుకొని, మల్లయోధుల కెదురై నిలబడియేయుండెను. అప్పటి కాతని సైనికులు పరుగునవచ్చి, అతనిని పట్టుకొని క్షేమముగా శిబిరముచేర్చిరి.

అతనికి శరీరముమీద స్మృతి తప్పెను; చనిపోయినా డని సేనలో కింవదంతులుకూడ బయలుదేరెను. అతని గర్భాశయమున చొచ్చిన శరము దారునిర్మిత మగుటచేత వెలుపలనున్న భాగమును శస్త్రచికిత్సకులు రంపముతో మెల్లగా, నేర్పుగా కోసివైచిరి; అతి ప్రయాసముతో కవచమును దేహమునుండి వెడలించిరి; ఇక లోపల గ్రుచ్చుకొనియున్న అలుగుమొనను ఊడదీయవలసియున్నది; లోపలిమొన మూడు వ్రేళ్లవెడల్పున, నాలుగువ్రేళ్లలోతున ఎముకలోనికి దిగబడియున్నందున దానిని పైకి తీయుట శస్త్రచికిత్సకులకు మిక్కిలి కష్టసాధ్యమయ్యెను. చికిత్సకు లామొన వెడలించునపుడు అలెగ్జాండరు గాఢమూర్ఛలో మునిగి చచ్చినంతయై, పులినోటిలోని కండవలె మృత్యుముఖము వెడలివచ్చి బ్రతికిబైటపడెను.

ప్రాణముల కపాయము తప్పినను అతడు బహుదినములు అతినీరసస్థితిలో నుండి, జాగ్రత్తగా పథ్యపానములు పుచ్చుకొనుచు, వ్రణము మాన్పుకొనుటకు ఏకాంతముగ నొక్కడును మంచముపై పడియుండెను. ఇంతకాలము ప్రభుని చూడకుండ సైనికులు ఎప్పుడును ఉండలేదు. రాజదర్శనార్థము యోధులందరును అతడున్న శిబిరమును చుట్టుముట్టి అల్లరిచేయసాగిరి. ఆసంగతి తెలుసుకొని, వారి యాతురతమాన్పవాడై అలెగ్జాండరు వదులుగా దుస్తులుధరించి సేనలకు దర్శనమిచ్చి దేవపూజ చేసి, మరల ఏకాంతమునకు జనెను. సైనికులు తృప్తిపొందిరి.

మల్లయోధులను ఇట్లు తనపై యుద్ధమునకు పురికొల్పి ఇంతమట్టుకు తెచ్చినవారు తత్త్వవేత్తలైన బ్రాహ్మణవిద్వాంసు లని అలెగ్జాండరునకు తెలియవచ్చెను. ఆవిద్వద్బృందములో ఎన్నికగన్న తార్కికుల నొక పదిమందిని వెంటనే అలెగ్జాండరు తన సముఖమున కాహ్వానించెను. వారు వచ్చినపిమ్మట తాను వారిలో నొకొక్కరి నొకొక్కప్రశ్న

చెప్పిన పదిప్రశ్న లడిగెద ననియు, ఆ ప్రశ్నలకు ఒక్కొక్కరే జవాబులీయవలయుననియు, తనప్రశ్నలకు సరిగా జవాబులు చెప్పలేనివారిలో అధముని మొదట చంపించి, పిమ్మట తక్కిన వారిని చంపెంతుననియు నతడు సమయము చేసి, వారిలో వయోవృద్ధు నధ్యక్షుని చేసెను. పిమ్మట నతడు తన కఠికఠినము అని తోచిన యీ క్రింది ప్రశ్నలను వరుసగా నడుగుచు రాగా విద్వాంసు లొక్కొక్కరే తగిన జవాబు లిచ్చుచువచ్చిరి.

1. చచ్చినవారా, బ్రతికియున్నవారా అధికసంఖ్యాకు లెవరైయున్నారు?

బ్రతికియున్నవారే అధికసంఖ్యాకులైయున్నారు. చచ్చినవారు లేనే లేరు కనుక వార లున్నవారు కాజాలరు.

2. జంతువులన్నిటిలో మిక్కిలి పెద్ద జంతువులు భూమి మీదివా, సముద్రములోనివా?

భూమిమీదివే. ఏమనగా సముద్రముదిగువ భూమి ఉన్నది. సముద్రము భూమిమీద ఒకభాగము. కనుక సముద్రపుజంతువులు కూడ భూమిమీదివే అగుచున్నవి.

3. జంతువులన్నిటిలో ఏజంతువు తాను వంచి పడక ఇతరులను వంచింపగలతెలివి, కొంటెతనము, పెంకెతనము కలిగియున్నది?

దేనిస్వభావము మనుష్యు డింకను సరిగా తెలిసికోలేకున్నాడో, దేనినైసర్గికతత్త్వము మానవునికి దురవగాహముగా నున్నదో ఆజంతువే (అనగా మనుష్యుడు; ఆత్మవివేకము దురవగాహమని ధ్వని).

4. మీ మీద యుద్ధమునకు ఆయోధులను మీ రేల పురికొల్పినారు?

వీరులైనవారు పగర గెల్చి గౌరవముగా జీవించుమని, లేక కీర్తిప్రదమైనశస్త్రమున చచ్చి, ఒక్కమారే భయముబారినుండి తప్పించుకుని సుఖపడుమని యుద్ధమునకు పురికొల్పినాము.

5. ఏది ముందు? పగలా, రాత్రియా?

పగలే-ఒక దినము ముందు; రాత్రే-ఒక రాత్రి ముందు.

"ఎందుచేత" అని అలెగ్జాండరు కారణమడుగగా "అగ్రాహ్యప్రశ్నకు దుర్గ్రాహ్యప్రత్యుత్తరమ" అని తార్కికుడు మారు పల్కెను.

6. జనానురాగము పొందుటకు మేలుమార్గ మేది?

నీవు బలవంతుడవై అధికారము కలిగిఉన్నప్పుడు నీవు జగద్భయంకరుడవు కాకూడదు. అట్టిచో నీవు మిక్కిలి ప్రజానురాగము పొందగలవు.

7. మనుష్యుడు ఏలాగు దేవుడు కాగలడు?

మనుష్యమాత్రునకు సాధ్యముకాని ఘనకార్యము చేయుటవలన.

8. దేనికి బల మెక్కువ? జీవమునకా, మృత్యువునకా?

నిస్సందేహముగా జీవమునకే; ముమ్మాటికి జీవమునకే బల మెక్కువ. ఏమనగా, ఇన్నికష్టముల కోర్చి నిత్యమును ఇంతమందితో ఇన్నివిధముల పోరిపోరి ధైర్యముతో నిలబడునది జీవమే గనుక.

9. మనుష్యుడు ఎంతకాలము జీవించియుండుట మంచిది?

"ఇక బ్రతుకకూడదు; చచ్చిపోతే చాలు-బాగుండును" అనిపించేవఱకు బ్రతుకుట మంచిది.

అప్పుడు అలెగ్జాండరు అధ్యక్షునివంక తిరిగి "ఏమండీ! వీరి జవాబులను గూర్చి మీ అభిప్రాయ మేమి?" అని అడిగెను.

అధ్య—ఛీ ఏమీ బాగు లేవు. నన్నడిగితే వీరు ఒకరికంటె ఒకరు పాడుజవాబు లిచ్చినారని నేను చెప్పుచున్నాను.

అలె—అలాగైతే నిమ్మల్నే ముందు కడతేర్చవలసి ఉంటుంది.

అధ్య—అలాగు చేస్తే మీనిర్ణయమునకు స్వవచన వ్యాఘాతదోషం కలుగుతుంది. చూచుకొండి.

అలెగ్జాండరు మహామహుడు వారి ప్రజ్ఞకు మిక్కిలి ప్రీతుడై వారల నందరను తగువిధమున బహూకరించి వీడ్కొల్పెను.

ఈ ప్రశ్నోత్తరములు జరిగి ఇప్పటికి రెండువేలరెండునూర్ల సంవత్సరములకు పైగా అయినది. ఈ నాటి తత్త్వవేత్తలును, వైజ్ఞానికులును ఈ ప్రశ్నల కింతకంటె మంచిజవాబులు చెప్పగలరా?

* * *

మిలేటస్‌లో నివసించుచుండిన మహాతత్త్వవేత్తయగు ఒక ఋషిసత్తమునకు కొందరు కొంటెతార్కికు లిచ్చిన ప్రశ్నలును, ఆతని జవాబులునుగూడ ఈ సందర్భమున మనము గమనింపతగియున్నది.

1. వయస్సున నన్నిటికంటె పెద్ద దని చెప్పదగిన దేది ?

భగవంతుడు. భూత భవిష్యద్వర్తమానములను త్రికాలములందును శాశ్వతముగా నుండువా డతడొక్కడే.

2. సమస్తవస్తువులలో మిక్కిలి సొగసైన దేది ?

విశ్వమే. విశ్వముకంటె సొగసైనది భగవంతుని సృష్టిలో మరొకటి లేదు.

3. సమస్తవస్తువులలో గొప్ప దేది ?

ఆకాశము. సృజింపబడిన సమస్తమును అందు ఇమిడియున్నది.

4. అన్నింటిలో చెడక నిలుచున దేది ?

ఆశ. మనుష్యునికి తక్కిన వన్నియు పోయినను ఆశమాత్రము పోదు.

5. అన్నింటిలో మంచిదని చెప్ప వలసిన దేది?

సత్ (Virtue) అది లేని దేదియును మంచిది కాజాలదు.

6. అన్నింటిలో వేగవంతమైన దేది ?

యోచన. అది ఒక క్షణములో ఎంత దూరమైనను పోగలదు.

7. అన్నింటిలో బలవత్తరమైన దేది ?

అవసరము. అవసరమును బట్టియే మనుష్యు డెంతటి అపాయములనైన నెదుర్కొని పోరుచున్నాడు.

8. అన్నింటిలో సులభమైన దేది?

ఒకరికి సలహా చెప్పుట.

9. అన్నింటిలో కష్టమైన దేది?

తన్ను తాను తెలిసికొనుట. ఆత్మ వివేకము.


శ్రీ మేనక నృత్యము

కొమాండూరి వేంకటాచార్యులు

౧. మేలిమి బంగరుసొగసూ
మనసున కింపగు సొబగూ
మేళతాళములు
మేళవించగా
కాళ్ల గజ్జియలు
* కదలియాడగా
చేసింది
* * మేనక నృత్యము చేసింది.

౨. రాధిక ప్రణయము చూపింది
రసికుల హృదయము కరిగింది
ముఖకమలంబున
జిరునవ్వొలయగ
జంత్రగాత్రములు
* చెరగిబారగా
చేసింది
* * మేనక నృత్యము చేసింది.

3. రాగరాగిణుల రక్తిగ గొల్పింది
భక్తిభావముల *మీరను మించింది
మననాగరికత
తారలు మీటగ
* మీరాబాయి. ఖండాంతరముల
* ఖ్యాతిగడించి
పోసింది
* * విద్యకు జీవము పోసింది.



సంతర్పణ

— మరింగంటి సీతారామాచార్యులు —

శ్రీషేణనరేంద్రుఁడు చాలకాలము
ప్రజారంజకముగఁ బరిపాలన మొనర్చి
యైహికభోగములపై విరక్తి గలిగి
పుత్రుని సింహాసనాసీను గావించుచు
నీయమూల్యోపదేశము నొసంగెను.

ఉపదేశము

దివాకర్ల వేంకటావధాని

(వీరనంది సంస్కృతమునుండి)

వ్యయశీలుండవుగాక దుర్జనవచోవ్యాసంగము ల్మాని దు-
ర్ణయవృత్తిన్ దిగఁద్రావి యేలుకొనుమీ రాజ్యం బిఁకన్ భాస్కరో
దయమున్ గాంచుచుఁ జక్రవాకములు మోదం బందునట్లే త్వదు-
చ్ఛ్రియమున్ గాంచుచు నుండఁగావలెఁ బ్రజాసామాన్య మెక్కాలమున్.

చారులవల్ల నీ వఖిలసంగతులన్ బరికించుచుండి దు-
ర్వారుల నెల్లశాత్రవుల బాహుబలంబున నుక్కడంచుచున్
గోరిన కోర్కు. లన్ని సమకూర్చుకొనందగు నెల్లకాల మీ
చారులె భూమిపాలురకుఁ జక్షువు లంచు నెఱింగి పుత్రకా!

సంపదలు లేక రాజ్యమే సమసిపోవుఁ
గానఁ దత్సంగ్రహార్థమై కడఁగవలయు
నైన నీరాజ్యమం దున్నయట్టి ప్రజల
బాధపెట్టంగవలదు లవమ్ముగూడ.

నీతివిదు ల్వచించు టది నిశ్చయ మెందుఁ బ్రజానురాగమే
హేతువు సర్వసంపదల కెమ్మెయి నద్ది నశించుపట్ల స-
ర్వాతిశయప్రతాపుఁ డగునట్టి నరేంద్రుని రాజ్యమైన వి
ఖ్యాతికిఁ దక్కి నాశనము నందు విపత్తుల కెల్ల నెల్లమై.

జనులు విధేయులై నెగడఁజాలుటయే సుఖ మిచ్చు భూమిపా-
లునకు భృశమ్ము, వారల విరోధమె దుఃఖపరాభవమ్ములన్
మునుకొనఁ జేయుచుండు, సుఖమున్ గనఁగోరి కృతజ్ఞుఁడేని భూ
జను లనురక్తు లౌదురు విశాంపతియం దని నమ్ము మాత్మజా!

సర్వసుగుణంబులన్ గృతజ్ఞత నయంబు
రాజ్యసంపత్ప్రసక్తికి రాజునకును


ప్రజయె ప్రాణంబు గావునఁ బ్రజలయందు
మనుజవిభుఁడు కృతజ్ఞుఁడై మసలవలయు.
అవనిభర్త త్రివర్గమ్ము నర్థకామ-
ములకు ధర్మమ్మునకుఁ బోరు కలుగకుండ
నడుపుకొనఁజాలెనేని యేల్బడికి నేమి
యిహాపరంబుల రెండిటి నెనయఁగలఁడు.

గురువుల వాక్యసారమును గ్రోలుచు వారి యనుజ్ఞమీఁదనే
తిరిగెడు భూమిపాలునకు దేవవిభున్ బురుడించు సంపద
ల్వారలుఁ; బ్రమాద మబ్బ నలువంకలఁ దద్వ్యతిరేక మైనచోఁ,
నఱమఱ లేక నీవు వినయంబున వారలఁ గొల్వు మాత్మజా!

చేయుకార్యములు ఫలంబుచేతనే బ-
హిర్గతంబులు గావలె నింకఁ బరుల
యత్నములు ముందుగాఁ దెలియంగవలయు
నట్టిరాజు విరోధుల యగడు వడఁడు.

నీగతినే చరించెడు వినీతులు భృత్యులు లేనిచో భవ-
ద్యోగము తారుమారగు సుతుండ! ప్రజావనదీక్ష లేని యు-
ద్యోగుల సర్వదా తొలఁగఁ ద్రోయుటయందు నొకింతయేనియున్
జాగొనరింపఁగాఁ దగదు సర్వవిధమ్ముల వారె శాత్రవుల్.

నీ ప్రతాప మొకప్పుడు నీరజాప్తు
వేఁడిమి విధానఁ బ్రజలకు వెట్టగలుగఁ
జేయునది యైన వారల సేమమునకె
యుపకరించినచోఁ జాలు నోకుమార!




ప్రజలకు సేవచేయుటయే మా ముఖ్యోద్దేశము

మేలు రకములు! న్యాయమైన ధరలు!!

అందమైన సులోచనములు

కంటి అద్దములకు సంబంధించిన పరికరములు సుప్రసిద్ధమైన గిలకాణము వారిచే పూచీ నివ్వబడును.



మేలురకము సులోచనములు, కంటి అద్దములు ఇచ్చట దొరకును

కంటి అద్దములకు సంబంధించిన పరికరము లన్నిటికిని ముట్టుమొదట మా సలహాను పొందుడు. మావి న్యాయమైన ధరలు. ఒకసారి మావద్ద లావాదేవిచేసిన అన్నియును విశదమగును.


మెసర్సు విక్సన్ అండ్ కో.,

కంటి అద్దముల వ్యాపారస్థులు, 173, బ్రాడ్వే, మద్రాసు.

లీవర్ ముంజేతి గడియారము


రు 1-11-0 లు మాత్రమే

5 సంవత్సరములు గ్యారంటీ



స్ప్రింగుతో నెం 2 రు 2-15-0 నెం 1 రు 4 4-0 రేడియం రు 5-0-0 గోల్డుగోల్డు నెం 2 రు 4-?-0 నెం 1 రు 5-8-0 రెక్టాంగ్యులర్ రు 7-8-0 పాకెట్ వాచ్ రు 1-15-0 టైంపీస్ రు 1-11-0 పోస్టుఖర్చులు అణాలు 7 ప్రత్యేకం ఒకేసారి 3 గడియారములు కొన్నచో తపాలఖర్చు ఉచితము.

దినము రూ 5 లు ఆదాయము



ఈ కెమెరా సాయముతో ఫోటో తీసికొనవచ్చును. పనిలేకకష్టపడుచున్నవారు దీనివలన దినమునకు రు 5లు సులభముగ సంపాదింపవచ్చును. ఒక ఫిలిం 12 కాగ్దాలు, మందులు, పనిచేయు విధము మున్నగునవిగల పుస్తకము ఉచితము. ఫోల్డింగు కెమెరా రు 4-0 0 లు బాక్సు నెం 2 రు 2-12-0 లు నెం 1 రు 3-12-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

TRADING CORPORATION (A)
10-A, Jorabagan, CALCUTTA.

ప్రపంచఖ్యాతిగనిన

బాద్‌షాహి సబ్బు

సువాసనతో కూడినది. ఎల్లపుడు నుపయోగింపుడు

నవీన రోమనాశని

వెంట్రుకలను రాల్చివేయు రకములలో నీసబ్బు ఒక్కటియే మిక్కిలి శ్రేష్ఠమైనది

నిరుపయోగమైన నమూనాలను జూచి మోసపోకుడు

నాజూకైన టిన్ను పెట్టెలలోగల 3 బిళ్లల వెల రు. 1-0-0 పోస్టేజి ప్రత్యేకము.

ప్రతిచోటను విక్రయింపబడును.

C. C. MAHAJAN & Co., Bombay 2

Madras Agents:—J. M. SHETH,
3 Bunder Street, Madras.

ఈ జాబితానుండి మీ 1937 చిత్రముల నేరుకొని

నూత్న వత్సర సుఖసంతోషముల బడయుడు

ప్యారమౌంటు	**వారనర్ బ్రదర్సు**	
ది క్రూసేడ్సు (సెసిల్ బిడిమిల్ ప్రొడక్షన్)	కేప్టన్ బ్లడు (ఎల్లియన్ డాలర్)	
లైవ్సు ఆఫ్ ఏ బెంగాల్ ల్యాన్సర్ (విలియం డాలక్ ప్రొడక్షన్)	సెంట్రల్ ఎయిర్ పోర్టు (ఎయిర్ త్రిల్లర్)	ఏ క్ష న్
మిల్కీ వే హారాల్డు లాయిడ్సు కామెడి	42వ స్ట్రీట్ మ్యూజికల్	త్రిల్లర్సు
మగ్గల్సుయిన్ దిజూ(ఆశ్చర్యము,విస్మయము)	మాయాబజారు (తెలుగు)	ఎవెంజింగ్ వాటర్సు (కెన్ మేనార్డు)
డెవిల్ అండ్ దిడీప్ (గేరీ కూపర్సు ఫిలిం)	తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు.	
డిజైన్ ఫర్ లివింగ్ (ఫ్రెడరిక్ మార్చి & గేరి కూపర్)	సావిత్రి (తమిళము)	ఫర్బిడెన్ ట్రయల్ (బక్ జోన్సు)
మర్డర్ ఎట్ దివ్యానిటీస్ (మ్యూజికల్)	మిస్ టి. పి. రాజ్యలక్ష్మి.	స్పీడు వింగ్సు (టిమ్ మాక్ కోయి)
వన్ అవర్ విత్ యు (మారిస్ చెవలీర్ & జేనెట్ మాక్డానాల్డు)	అహల్య (తెలుగు)	[illegible] జన్సు (బక్ జోన్సు)
యీగల్ అండ్ దిహాక్ (ఫ్రెడరిక్ మార్చి)	**కొలంబియా**	
కడపటి ఔట్ పోస్టు (వార్ పిక్చర్)	ఆఫ్రికా స్పీక్సు	
వాగన్ వీల్సు (వెస్టరన్ త్రిల్లర్)	జంగిల్ త్రిల్లర్-తిరిగి తీయబడినది)	
ఫేర్ వెల్ టు ఆరమ్సు (వార్ పిక్చరు)	బ్లాక్ రూమ్ (బోరిస్-కార్లాఫ్)	
	డెవిల్సు క్రాస్ లేక రాబిన్ హుడు (ఏక్షన్)	
	క్రైమ్ అండు పనిష్ మెంటు (పీటరు లారి ఏక్షను త్రిల్సు)	

ఇవిగాక యింకను 6 సి జార్జి రాజు ప్రోగ్రామ్మీ రీలుకూడ దొరకును.

ఇవన్నియు దొరకుస్థలము :


జనరల్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగు కంపెని,

టెలిఫోన్—4254. 48 ఆర్మీనియన్ వీథి, :: జి. టి. మద్రాసు టెలిగ్రామ్సు—GENFILMS



ప్రేమగీత


మా. గోపాలకృష్ణ గోఖేల్.



౧. దక్షిణభారత హిందీప్రచారసభలో ఆరవవార్షిక హిందీ పట్టప్రదానోత్సవము - స్నాతకోపన్యాసకులు: బాబూపురుషోత్తమదాసు టాండనుగారు. సభ కధ్యక్షతవహించిన గాంధీమహాత్ము డుపన్యసించుచుండుట యిందు కానవగును.



౨. అఖిలభారత హిందీసాహిత్య-సమ్మేళనము, మాంబళం - మదరాసు
(అధ్యక్షుడు: మహాత్మగాంధి—కాకా కలేల్కరు ఉపన్యసించుచుండుట యిందు-కానవగును)



3. అఖిలభారత, హిందీసాహిత్యసమ్మేళనము, మాంబళము - మదరాసు
(ప్రతినిధులు, ఉపన్యాసకులు, కార్యనిర్వాహకవర్గము)

౪.- అఖిలభారత హిందీసాహిత్యసమ్మేళనమున పట్టములను బడసిన స్నాతకబృందము
(నడుమ టాండనుగారు కూర్చొనియున్నారు)





౫. హిందీప్రచారస్నాతకోత్సవమునకు అరుదెంచుచున్న మహాత్మునికి వి. భాష్యమయ్యంగారు ఎదురుకోలుపోవుట



౬. బాబూపురుషోత్తమదాసుటాండనుగారికి సెంట్రల్ స్టేషనువద్ద స్వాగతము



౭. శ్రీమతి లీలావతిమున్షీ (తెల్లచీరకట్టినవారు) హిందీప్రదర్శనమును తెరచుట



తెనాలితాలూకా ఈమని గ్రామ శైవసంఘ గణార్చనా సమావేశము

మనోల్లాసమునకు ధనసంపాదనమునకు

సుఖప్రదమైన ఉగాది కానుక	బుకింగు	సుఖప్రదమైన ఉగాది కానుక

సినిమా ప్రదర్శకులు త్వరపడుడు.

మీకు లాభకరమైన సంవత్సరము	ధన పేటిక	మీకు లాభకరమైన సంవత్సరము

వీరి టిక్కెట్ల గదులలో కుప్పం కొలది రూపాయలు ప్రోగుచుండును.



ది న్యూ థియేటర్సు లిమిటెడ్., (కలకత్తా)

ఇప్పుడే బుకింగు చేసికొనుడు.

రూపలేఖ లేక	దూప్ చహాన్ లేక	దులారి బీబీ.	మాయ
మొహబత్ కి కసోటి	భాగ్యచక్ర.	నను క్షమింపుడు. Excuse me Sir	ప్రెసిడెంటు
డాకు మన్సూరు.	మిలియనీర్ లేక	భోజరాజ (అరవము)	ఇక్ సాంగ్
దేవదాస్.	క్రోర్ పతి.	దేవదాస్ (అరవము)	ఒక వెన్నెల రాత్రి

ది న్యూ థియేటర్సు న్యూ యిండియా ప్రొడక్షన్.
(కలకత్తా)

కర్వాన్-యే-హాయత్. బ్లాక్ ఫ్యాక్ లేక జోసి మె-ఇంటికం.

కన్వాల్ మూవీటోన్ లిమిటెడ్, బొంబాయి.

కవ్వన్-యే-హూర్ పెయింటెడ్ సిన్ లేక స్త్రీ ధర్మ.

సుధాపిక్చర్సు లిమిటెడ్, బొంబాయి.

కాల్ కూట్ (కిస్మత్ కి - భూల్)

స్టేట్ ఫిలిం కంపెని, బొంబాయి.

హ్యామ్లెట్, ఖూన్ కా - ఖూన్.

ప్రతిభా ఫోటోటోన్, బొంబాయి.

పతితపావన్ లేక (అహల్యోద్ధర్)


కొల్హాపూరు సినెటోన్ కంపెనీ, కొల్హాపూరు

జీవిత కీర్తనలు. సంఘు అనాధబిడ్డలు. కాళీయమర్దన్, వుమన్ సు చాలెంజి ఆకాశవాణి.

ఆర్. కే. ఓ. రేడియో పిక్చర్సు, ది లాస్టు ఫ్రాంటియర్ (సీరియల్ 24 రీలు)

వ్యాన్ బ్యూరెన్ ప్రొడక్షన్

వివరములకు:— కలకత్తా ఫిలిం యెక్స్చేంజి, 50, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.



ప్రతిబింబము S. S. S.

'తృణకంకణ' విమర్శనము

శిరోమణి సన్నిధానము
సూర్యనారాయణశాస్త్రి

పాశ్చాత్యసభ్యతాభూకంపము వచ్చి మన వేషభాషామతాచారములను వలెనే మన సారస్వతమును దాఱుమాఱు సేసినది. ఆభూకంపమునకుం గారణభూతమగు మహాశక్తి విరమింపక యువకులహృదయములందుం బ్రవహించుచు నిరంతరము క్రొత్త క్రొత్తమార్పులను గలిగించుచున్నది నిన్నటిమార్పు నేఁడు కాదు నేఁటిమార్పు రేపు లేదు.

అట్టిసమయమున రమారమి యిఱువది లేక యిఱువదియైదేండ్లకాలముక్రిందట నీ యభినవాంధ్రసారస్వతసౌధమునకు స్తంభప్రతిష్ఠ సేసిన మహనీయుఁడు కీ. శే. గురుజాడ అప్పారావుపంతులుగారు. వారిపిమ్మట నా సౌధనిర్మాణకార్యమును గొనసాగింపఁబూని యుడుతభక్తితోఁ బెక్కండ్రు యువకులు రాళ్లు, సున్నము, కంకర మొదలగునవి తోలుచు శ్రమపడుచున్నారు కాని యింతదనుక నా సౌధరాజము నిర్మింపఁజాలిన సమర్థుఁడగు వాస్తుశాస్త్రజ్ఞుఁడు (Engineer) లభింపలేదనుట సత్యదూరముగాదు. ఈ యువకుల శ్రమను ఫలింపఁజేయుశిల్పి యెప్పుడు వచ్చునో? అనన్యసామాన్యముగా, అత్యుత్తమముగా, ఆదర్శప్రాయముగా, హృదయాకర్షకముగా నా సౌధము నెపుడు నిర్మింతునో?

ఆ పైఁ బేర్కొనఁబడిన యువకులలో ఉస్మానియా యూనివర్సిటీ తెలుఁగుప్రొఫెసరు శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారొకరు. సారస్వతోపాసకులగు నాంధ్రుల కందఱకును వీరు సుపరిచితులు. వీరు భావకవులలో నందె వేసిన చేయియని చాలమంది చెప్పుదురు. పెక్కురు శ్రీ సుబ్బారావుగారొక్కరే యీ యాంధ్రసారస్వత సౌధరాజమును నిర్మింపఁజాలిన మహాశిల్పి యనియు, గ్రంథమూలమున వారికార్యమును నిర్వహించిరనియును జెప్పుదురు. మఱికొందఱు సుబ్బరావుగారే నవీనాంధ్రయువకులకుఁ గవితాభిక్ష పెట్టిరనియు, వారికావ్యము లాచార్యపీఠమని యుపచరింతురు. ఈవిధముగాఁ బ్రకృతకాలపుయువకు లెల్లరును సుబ్బారావుగారిని భావకవుల యిలువేల్పుగా, ప్రోడువడ్డ యీ యాంధ్రసారస్వతోద్యానమునకు వసంతునిగా భావించి వారి ననుకరించుచున్నారు. వారి కావ్యములను గానము సేయుచున్నారు. కవితాస్వారస్యములను దీయుచున్నారు. మొత్తముమీఁద నిప్పటియువకులకు భావకవిత్వజ్వరము తీవ్రమై ప్రలాపము (Delirium) లోనికి దింపినదని చెప్పుట సత్యేతరము గాదు.

శ్రీ సుబ్బారావుగారు రచించిన గ్రంథములు నాకుఁ దెలిసినంతవఱకు లలిత, కష్టకమల, తృణకంకణము, తెనుఁగుఁదోఁట, స్నేహలత, జడకుచ్చులు. ఇంకను గలవేమో తెలియదు. ఈగ్రంథములలో 'తృణకంకణము' ముకుటాయ

మాన (master - piece) మని నామిత్రులు కొందఱు చెప్పఁగా వింటిని. దానిని మెచ్చుకొని పిఠాపురము మహారాజాగారో, మ రెవరో వేయినూటపదాఱులో, అంతకన్న నధికమో బహుమాన మొసఁగిరనియుఁ జెప్పఁగావింటిని. కావచ్చును, మహారాజావా రుదారులుగదా.

నేను సుబ్బరావుగారి కావ్యములను బలుమారు చదివితిని. కాని కొంత అర్థమయికొంత యర్థముగాక యు న్నవి. కావున నితరులవలె నీకావ్యములరసాస్వాదనము సేయ లేకున్నాను. నామిత్రులు కొందఱు 'తృణకంకణము' మహాటాయమానమనియు, దానిని జదివినచో సుబ్బరావుగారికవిత్వసంపద తెలియు ననియుఁ జెప్పి నా కాపొత్తము నిచ్చిరి. మొదట దాని నొకతూరి చదివితిని. మరలఁ జదివితిని. మరల మరలఁ జదివితిని రమారమి యిరువదిసారులు చదివితిని. పిమ్మటఁ గొంతమంది విద్వాంసులతోఁ జర్చించితిని. ఎన్నిమారులు చదివినను అర్థ మస్పష్టముగానే యుండెను. ఒక్క పద్యమున కైనను నిష్కృష్టార్థ మవగతము గాలేదు. సుబ్బరావుగారి కవిత్వమును గ్రహించుశక్తి నాకడ లేదని విశ్వసింతును. కాని యెల్లవిద్వాంసులును నావలె నశక్తులేనా అని సంశయింపవలసియున్నది. నేనా గ్రంథమును జదువఁగాఁ బొడకట్టిన శంకల నీవ్యాసమునఁ దెలుపుదును. శ్రీసుబ్బరావుగారుగాని వారి యనుయాయులుగాని వీనిని దీర్చినచోఁ గృతార్థుఁడ నయ్యెద. భావకవిత్వమునుగూర్చి వెలువడిన వ్యాసములలో సుబ్బరావుగారి కవితాప్రాశస్త్యమును దెలుపని వ్యాసములు లేవు. కనుక నావ్యాసకర్తలయిన నాయీ శంకలను దీర్తురని నమ్ముచున్నాను.

'తృణకంకణము'న నిరూపింపఁబడినవిషయ మొక "పడుచుజత" (young couple అను ఆంగ్లపదమున కొంధ్రానువాదము) యొక్క భగ్నప్రణయము. ఇందుఁ గవి వివరించిన ప్రేమతత్త్వము పరతత్త్వమువలె దురవగాహముగా నున్నది. కవిహృదయమునఁ బ్రవేశించుద్వారములు బంధింపఁబడియున్నవి. మార్గాంతరములు సూచింపఁబడలేదు.

"దైవనియతిం బ్రసక్తమైన నిర్గతప్రణయము విశుద్ధప్రేమముగాఁ బ్రతిఫలించు ప్రకృతిరహస్యమే యిందు వర్ణింపఁబడినది. ఇందు అభిప్రాయములు నిగూఢభావ జనితములు" అని గ్రంథప్రకాశకులు వ్రాసిరి. ఇదియు బ్రహ్మవిద్యవలె దుర్బోధముగా నున్నది.

భావగీతమునకు భావపీఠిక యుచితమే కదా.

ఈ గ్రంథమును సవిమర్శముగాఁ జదువఁగా నాకు గోచరించిన శంకలు—

౧. అపశబ్దములు, ౨. అన్వయదోషములు, 3. అలంకారదోషములు, ౪. పునరుక్తులు, ౫. అర్థదోషములు, ౬. దుష్టసమాసములు, ౭. వ్యాకరణదోషములు, ౮. ప్రకృతివిరోధములు.

అపశబ్దములు

కం. ....అని స్వగతవిలాపములన్ ...యొక్క యౌవనుఁడు కం|చెనుదాటుట కాననయ్యె సీమంతినికిన్.

యౌవనుఁడుగాదు యువ లేక యువకుఁడు అని యుండవలెను.

చ చిటికెనవ్రేల.........
......పాణిబంధమునఁ బూన్చిన పచ్చని పట్టుతోరమున్.

పాణిబంధము గాదు మణిబంధము అనవలెను. పాణిబంధమనఁగాఁ బెండ్లి.

కం. ఆపుణ్యవతి సొబంగుల మొగమున్.
సొబగులో నజుకున్న లేదు.

గీ. తమి విదారించు నవచంద్రధవళరోచి
రుదయములు పోని మాపులు...

తమిని విదారించునవి చంద్రకిరణములుగావు, సూర్యకిరణములు. తమమును విదారించునవి చంద్రకిరణములు. తమిగాదు, తమము అని యుండవలయును. తమి=రాత్రి, తమము=చీఁకటి ఒకవేళ భావకవులు తమమునకును దమికిని భేదమును బాటింప రనుకొందము, అట్లన్నను ఇంకను నీప్రకరణమునఁ జీఁకటిపస లేదు. చీఁకటిలేనపుడు చీఁకటిని హరించు చూపులనుటయు ననుచితము. ఔచిత్యము చక్కఁగాఁ బాటింపఁబడలేదు. మరియు నిచటఁ బ్రకృతివిరోధదోషము గలదు. దాని నాశీర్షిక క్రిందనే నివేదింతును.

కం. సఖుల మనఃప్రియబంధము
లఖండము లటంచు విందు...

ప్రియబంధ మనుటకన్నఁ బ్రణయబంధ మనుట లెస్స.

గీ. దైవికం బగుసుకృతినిఁ దక్క నవని
జతలప్రేమోదయంబు సంగతము గాదు.

సుకృతి యనఁగాఁ బుణ్యాత్ముఁడు. సుకృతము అనవలయును. శబ్ద రత్నాకరము చూడుఁడు.

గీ. ఆత్మ తన్మయ మందవచ్చు.
తన్మయత్వ మనవలయును.
ఇట్టి వింకను గొన్ని గలవు

అన్వయ దోషములు

కం. ఆమో, హసహరిణంబును ముద్దిడి
కొనియెను దృణపరిమళము గుబులొక్కన
మొగమున్.

ఇట 'ముద్దిడుకొనియెను' అను క్రియాపదమునకుఁ గర్మ యేమి? హరిణమా, మొగమా? రెండునా? హరిణమైనచో మొగమున కన్వయ మెక్కడ? మొగమైనచో హరిణమున కన్వయ మెక్కడ? ఉభయమైనచో హరిణమును ముద్దాడుట యన నేమి, దాని మొగమును ముద్దాడుట యన నేమి? మధ్యపతితమైన "ముద్దిడుకొనియెను" అనుపదము రెంటిలోని కెట్లన్వయించును? శాస్త్రపంక్తులలో దేహళీదత్తదీపన్యాయానుసారముగా నిట్టి యన్వయములు గల వని వాని ననుసరింతమన్న నీ తృణకంకణము శాస్త్రము గాదుగదా, ఆన్యాయ మిచటఁ జెల్లదు.

గీ. ఉదయలక్ష్మికి నటుత నొప్పెదము సొంపు
మంచిముత్యాలదండ సౌ మంచుబోట్లు
సాంధ్యకాంతాపయోగ బొమ్మలు గాఁగ
మాటు లేటుఁగవో! సృష్టిమర్మములసరణి.

సృష్టిమర్మములసరణి దేనితో నన్వయించును? 'ఎఱుఁగవో' అను క్రియ మాటుటతో నన్వయించెను గదా.

అలంకార దోషములు

గీ. భావభరమైనహృదయబింబంబునందు
రక్తి లిఖియించుకొంటి వే రమణిరూపు
అదిరొ ముదమీక యలఁత కాస్పదమయ్యె
గ్రహణగతమైన చంద్రుని కళవిధాన.

హృదయమును ఫలకముగా రూపించి యందుఁ బ్రియురాలినిఁ జిత్రించుకొన్నట్లు వర్ణించుట హృద్యమగుమార్గము. హృదయమును బింబముగా రూపించుట క్రొత్తవిషయము. బింబమునఁ జిత్రించుటయుఁ గ్రొంగ్రొత్తవిషయము. ఇఁక "గ్రహణగతమైన చంద్రుని కళవిధాన" అను ఉపమానము సరిగా సమన్వయింపదు. హృదయగతయగు ప్రియురాలు గ్రహణగతయగు చంద్రకళవలె ముదమీయక యలఁతగలిగించు చున్న దన్న ఉపమానస్వారస్యము శూన్యము. స్వారస్యము లేకున్న నౌపమ్య మెందులకు? హృదయగత

యగు ప్రియురాలితో గ్రహణగతయగు చంద్రకళ నెవ్వరును ఉపమింపరు. క్రూరునిచేతఁ జిక్కి కాని, కారాగృహ బద్ధురాలయి కృశించి కాని యున్న ప్రియురాలిని గ్రహణగత చంద్రకళతో నుపమించుట స్వారస్యము. గ్రహణగతచంద్రకళ ముద మీయకపోవచ్చును. అలఁత యేల కలిగించును? ముద మీయక పోవుటయే యలఁతయందురా? అప్పుడామాట యును వ్యర్థమే! మరియు గ్రహణము పూర్ణిమ నాఁడు వచ్చును. ఆనాఁడు పూర్ణచంద్రుఁ డుండును గాని చంద్రకళ యుండదు. అనఁగా గ్రహణగత చంద్రకళ యుండదు. ఇంకను ప్రియురాలిఁ జంద్రకళతోఁ బోల్పవలయును గాని ప్రియురాలిరూపును గాదు. దీనివలన లింగౌచిత్యము నష్టమైనది. భావసౌందర్యము తఱిఁగినది.

స. మిసమిసలాడు జవ్వనపు
మేలిమి మేనసొబంగు లొల్కఁగా
ని సొగసు వాడినట్టినళినిం దలఁకించెదు...

జవ్వనపుమేలిమి మేనికిసొబగుఁ గూర్చుచున్నది. కాని సొగసు వాడినట్టి నళినిం దలఁకించుచున్నదఁట. సాదృశ్యమువలన స్మృతి కలుగును. మనము చంద్రునిఁ జూచినపుడు సాదృశ్యమునుబట్టి ప్రియాముఖమును స్మరింతుము. కాని యొకవానరమునో వృషభమునో స్మరింపము. ఇచ్చట ఆయువకుని జవ్వనపు మేలిమిఁ గాంచుచున్న కవికి సొగసువాడిన నళిని స్మృతికి వచ్చినది. జవ్వనపు మేలిమికిని సొగసువాడిన నళినికిని సాదృశ్య మనుభవవిషయేతరము. అట్టియెడ స్మృతి యెట్లు కలిగెనో? పోనిమ్ము! జవ్వనపు మేలిమి సొబగుఁగూర్చుచు సొగసులేని నళినినిఁ దలఁకించుచున్నదన్న నర్థ మేమి? ఏమిసారస్యము? సుందరమైన జవ్వనపు మేలిమి గల యాతనిదేహము విరహవేదనచేఁ గృశించి వాడిన నళినివలె నున్నదని కవియాశయము కాఁబోలు! అప్పుడు సొగసువాడినయనుట తప్పు. అనౌచిత్యము. వాడినయన్నఁ జాలును. విరహవేదనచే దేహము కృశించినను సౌందర్యము దగ్గదని కాళిదాస మహాకవి చెప్పినాఁడు.

శ్లో. సమస్తాపః కామం మనసిజనిదాఘప్రసరయోః, నతు గ్రీష్మస్యైవం సుభగమపరాద్ధం యువతిషు.

(Translation) Granted! The distress of love and the advance of summer is same with young woman; but the transgression of heat is not so charming.—Saradaranjan Ray) శాకుంతలము.

మరియు స్త్రీ దేహమును నళినితోఁ బోల్చుట యౌచిత్యము గాని పురుష దేహమును నళినితోఁ బోల్చుట యనౌచిత్యము అసాంప్రదాయికము. "రమణీరూపు" అన్న పై పద్యము నందువలెనే యిచ్చటను లింగౌచిత్యము చెడి సారస్యము వైరస్యముగాఁ బరిణమించినది.

"అనౌచిత్యాదృతే నాన్యద్రసభంగస్య కారణమ్,
ప్రసిద్ధౌచిత్యబంధస్తు రసస్యోపనిషత్పరా."
—ధ్వన్యాలోకము.

ఉ. నాయనుఁగుం జెలీ! చెలిమి నాటిన
చిత్తమె యార్ద్రమందు నా|శాయత రంజనం
బయి ప్రియం బెనయించిన యాదశల్ కదుం|
దీయగులేమి చెప్పు? విడ|దీసినరేకుల పూవు
చందమై పోయినమైత్రికే గతులు పోవల
వంతలు దక్క నీభువిన్.

ఇందలి యుపమానమగు విడఁదీసినరేకుల పూవుచందము ఏ యుపమేయముతో సమన్వయించునో?

కం. కడిగిన మృగమదపాత్రిక
విడువని పరిమళముపగిది విధినియమములన్
విడుపందియు వారల పెం
పుడు మైత్రీప్రేమబంధములు తెగవవురా!

విడువనిపరిమళముపగిది వారిప్రేమబంధములు తెగవు అని యర్థము. ఈ యుపమానము భిన్నవాక్యములతోఁ జెప్పినచో పరిమళము తెగదు, ప్రేమబంధములు తెగవు అని యుండును. పరిమళము తెగుట కనివిని యెఱుఁగము. పరిమళము విడువనట్లు ప్రేమబంధము విడువదన్నఁ గొంత బాగుగా నుండెడిది. ఇచ్చట భిన్నవచనరూపమగు ఉపమాదోషముగూడ గలదు. భావకవు లిట్టియలంకారౌచిత్యములను పాటింపరేమో!

చ. ప్రా|యమును గ్రసించుఁదాపవిష మక్క-
ట! యెక్కడి చెల్మితీయముల్.

తాపవిషము ప్రాయమును గ్రసించునఁట. విషము గ్రసింపఁబడును గాని యొకదానిని గ్రసింపదు. ఈ రూపకమునకుఁ బ్రయోజన మేమి? ప్రాయమును హరించుఁ దాపవిష మన్న సముచితముగ నుండును.

ఇంకను మరికొన్ని యిట్టి రచనలు గలవు.

అలంకార శాస్త్రమర్యాద నెఱుంగనిచో నిట్టి యనౌచిత్యదోషములు సంభవించును. వానివలన రసభంగ మగును. రసాపకర్షకత్వమే దోషలక్షణము. ఆంగ్ల సారస్వతమున నిట్టి మర్యాద లుండు నందురేమో? అం దుండవచ్చును. ఆ భాష కవి యౌచిత్యాపాదకములుగా నుండవచ్చును. చంద్రశబ్దమును ఆంగ్లేయులు స్త్రీలింగముగా వాడుదురు. అట్లే మనమును నా సంప్రదాయము నిందుఁ బ్రవేశపెట్టినచో నెంత యనౌచిత్యమును గలిగించును? అట్లే మన సారస్వత సంప్రదాయములు ఆంగ్లేయభాషలో ననౌచిత్యాపాదకములు గావా?

అర్థదోషములు

ఈ గ్రంథమునందలి ముప్పాతిక మువ్వీసమీ శీర్షిక క్రింద నుదాహరింపవచ్చును. గ్రంథవిస్తరభీతిచేఁ గొలఁదిగా వ్రాసెదను.

కం. పసినిమ్మపండుచాయలఁ [డల్
గొసరెడు నాకుసుమగంధి కుందనపుటొ
కసుగందిన కందుక మన
వసివాళ్వాడెన్ నిదాఘపరిపీడనచేన్.

'పసినిమ్మపండుచాయల' అను పదము తోడనే గతార్థ మగుచుండఁగా కుందనపుపద మేల? ఇందలిసారస్య మేమి? ఇది పునరుక్తిదోషదూషితము కాదోటు!

గీ. కన్నెగేదంగిచెండు నాఁ గళుకు లొలయు
నావెలందియొడల్ నగ లేవి లేక
జాలుచెమ్మటముత్యాలసరులచేత
సహజసౌందర్యమును వెదజల్లుచుండె.

ఈ పద్యము పై "పసినిమ్మపండు"పద్యము క్రిందిది. కసుగందినకందుక మన వసివాళ్వాడినశరీరము కన్నెగేదంగిచెండు నాఁ గళుకు లొలయుచున్నదఁట. నిదాఘపరిపీడనచే వసివాళ్వాడినశరీరము కళుకులొలయునా? విరహవేదనచేఁ గృశించిన సౌందర్యము తగ్గదు. కాని నిదాఘపీడచే సౌందర్యము గూడ తగ్గును అని కదా వెనుకఁ గాళిదాసుని ప్రయోగము తెలుపుచున్నది. కనుక నిచ్చటఁ "గన్నెగేదంగిచెండు నాఁగళుకులొలయు"చున్నదనుట యెంతపూర్వాపరవిరోధము! ఎంతరసాభాసము! మరియు నొడలియందు నగలు లేవు. కాని చెమ్మట ముత్యాలసరు లున్నవఁట. అనఁగా నొడలియందు నగలు ధరింపఁదగినస్థానములందుఁ జెమ్మటముత్యాలసరు లున్నవన్నమాట. నగలు ధరింపఁదగినస్థానములు కర్ణములు, కంఠము,

కరములు, కౌను, కాళ్ళు, నాసిక, శిరము. ఈ స్థానములందు (కంఠమునందెక్కు) ముత్యాలసరులు ధరించుట వినము. అట్లు ధరించుట సహజసౌందర్య మేమో నాకుఁ దెలియదు. ముత్యాలసరులు కంఠమున ధరింతురు. కాని యొసిలిశబ్దమునకు లక్షణ నాశ్రయించి కంఠమని యర్థముచెప్పినను చెళ్ళుచుముత్యాలసరులు కంఠమునఁ బయ్యెదవేసికొనియున్నపు డెట్లు కానఁబడెనో కవికి? ఈ పద్యమున కింత యనర్థమును దెచ్చిపెట్టినది మూఁడవపాదము. అది లేనియెడలఁ బద్యమున సహజసౌందర్యముండెడిది.

గీ. పదియునాల్గువసంతముల్ వదలనట్టి
వయసుసొగసుందనం బామెపయి నెసంగ
బాల్య మెడలినఁ గదియుజవ్వనపుఁబసలు
ఒడలియం దందముగ నట్టిపడుచునుండె.

పూర్వార్థమందముగనేయున్నది. పూర్వార్థమునకు నుత్తరార్థమునకును గల యర్థభేదమేమి? పదునాల్గువత్సరములవయస్సు ఆమెకు సౌందర్యమును గూర్పఁగా జవ్వనపుఁబస యామెశరీరమున నందముగ నున్నదని యర్థమగుచున్నది. ఇందలిసారస్యము నాకు గోచరించుటలేదు. పునరుక్తిదోషముకన్న సారస్యమన్య మున్నదా యని శంకించుచున్నాను.

పదునాలుగుసంవత్సరముల వయస్సు గల యువతినిఁగూర్చి తెలుపునపుడు సీమంతిని, పడఁతి, గరిత మొదలగు పదము లనుచితములు గావు. తరుణి, యువతి, కోమలి మొదలగు పదము లుచితములు. పూర్వకవిప్రయోగము లున్న వందురేమో? వారు పూర్వకవులు. వీరు భావకవులు. భావకవులు పూర్వకవుల మార్గమేల త్రొక్కవలయును? వారిప్రయోగములు వీరికి శరణమేల? భావప్రధానమైన కవిత్వముగదా వీరిది!

ఔచిత్యానౌచిత్యములఁ ద్రోసిపుచ్చి యర్థానర్థములను విచారింపక యాపాతమధురమైన మోహనము, కుమారుఁడు, స్నిగ్ధము, రక్తి, ఆర్ద్రము, ఉదయము, పస, చెరిగి చెరగని, విడిచివిడువని, తనిసి తనియని మొదలగుకొన్ని జిరాయితీమాట లుపయోగించిన నది భావకవిత్వము కాబోలు!

గీ. జిలుఁగుపూలకలంకారిచీర జాఱఁ
జిందు సందెడుకుచ్చెళ్లు చెదరనీక
మాటికిని గాలికడియాలు మలపుకొనుచు
కూఁతవేటిటుచని దరికొనియె వనము.

'చీరజాఱఁగాఁ జిందుచున్న కుచ్చెళ్లు చెదరనీక' అనఁగాఁ గట్టుకొన్న చీర ఊడుచుండఁగాఁ బడిపోకుండ నొకచేతఁ గుచ్చెళ్లు పట్టుకొని యొకచేతితోఁ గాలికడియాలు మలపుచున్నదనియా సారస్యము? స్త్రీ చీరజాఱుచుండఁగా సవరించుకొనక మార్గమునఁ బోవుచుండునా? పోయిన నెంతదూరము పోవును? కూఁతవేటు దూరము పోవునా? అది సహజసౌందర్యము కాఁబోలు! ఇట్టి సహజసౌందర్యము నా కనుభూతముకాలేదు. వెనుక "నొడలియందు నగలేవిలేక" యనిచెప్పి యిపటఁ గాలికిఁగడియాలు పెట్టినాఁడు కవి. మిగిలిన యేయవయవములకును నగలులేక కాలికిఁ గడియాలు మాత్రము ధరించుట సహజసౌందర్యము కాఁబోలు! లేక కడియాలు కర్ణములకుఁ గవచకుండలములవలె నామెకు సహజములా? అట్లయిన నది సహజసౌందర్య మగును.

కం. ఆ|నీలాలకయొక్క పోకనీడకుఁజనియెన్.

పోకచెట్టున కెంతనీడయుండును? నిదాఘకాలములో జాముప్రొద్దువేళఁ జల్లఁదనమునకై పోకనీడ నాశ్రయించువా రుందురా? మనుచరిత్రమున వరూథినివలెఁ బోఁకనునుబోదియఁ జేర్పక కవి యీపెకు సారస్యవిశేషమునకుఁ గాఁబోలు నీడకుఁ జేర్చినాఁడు.

గీ. స్కంధకూలంకషంబుగ జాలువాఱు
పొడుపుసొనపయిఁ బ్రాగభిముఖపుసరణిఁ
బూలకొమ్మల నింపుసొంపులు వహించు
శాఖయొక్కండు వంతెన జాఁగిపోవు.

"స్కంధకూలంకషంబు" చెట్టు మొదలానుకొనియనిక వియాశయముకాఁబోలు. కూలంకషము = ఒడ్డు లొరయునది యని యర్థము "స్కంధమును కూలమును నొరయునట్లుగా" అని యర్థము వచ్చును. కాని నదులు వర్షాకాలమునఁగాని కూలంకషంబుగాఁ బ్రవహింపవు. ఈ గ్రంథమున నిరూపింపఁబడినకాలము నిదాఘకాలము. కనుక ఆసొన కూలంకషముగాఁ బ్రవహింపదు. స్కంధకమన్నఁ జాలును. కూలపదము వ్యర్థము. అపార్థము నిచ్చును. లేక "స్కంధమును దాఁకి తాఁకక జాలువాఱు" అని యన్నను సరిపోవును. తాఁకి తాఁకక, విడిచివిడువక, చెరిగిచెరగక, ఇట్టి నానుడులు (Phrases) ఈ కవిసంప్రదాయములుగదా. ఇఁకఁ 'బొడుపుసొన' యన నేమో? సొన = ఊటకాలువ. పొడుపుసొన యనఁగా నేమి? పొడుపు = (౧) పొడుచుట, (౨) ఉదయము, (3) పోటు. అని మూఁడర్థములు శబ్దరత్నాకరమునఁ గలవు. ఈమూఁడును నిచటసరిపడవు. మఱొకచోట 'పొడుపుశేఁగు' అని కలదు. ఈ యర్థములతో సంబంధములేని సంజ్ఞావాచకములా యివి? అట్లయిన నీగ్రంథములో నాయికానాయకులకే నామకరణము చేయలేగు కవి. సొన కీనామకరణమహోత్సవమేల? సంజ్ఞావాచకము కాకున్న నర్థమేమి? సెలయేఱు, ఊటకాలువ అని యర్థమేని సొన యన్న జాలునే? పొడుపుపదసార్థక్యము బోధగాకున్నది. ఇఁకఁ బూలకొమ్మలతో నిండిన శాఖయఁట. పూలగుత్తులతో నిండిన శాఖ యనఁగూడదా? అంతకన్నఁ జక్కఁగా లేదా? పునరుక్తిదోషము పోవునే? కొమ్మ, శాఖ పదములు సమానార్థకములు గావని కవిగారి యభిప్రాయమా? తేటతెల్లము గాకున్నది. ఇఁకఁ బ్రాగభిముఖమఁట. అభిముఖ మన్నఁ జాలును. లేకున్నఁ బ్రాఙ్ముఖమనుట యుచితతరము. ఇది సాంప్రదాయికపదము. ఇఁక 'వంతెనజాఁగిపోవు' అనుచోట 'గా' అని యుండుట లెస్స.

గీ. సందెసాఁగినకాలఁడిఁ బ్రశాంతమగుచుఁ
జలువయును మాంద్యమును దమ్మ్రనలమి
కొనఁగ
..................ప్రదోషపవన
మల్లనల్లన వీచె................

సందెసాగినకాలఁది యనఁగా సందెగడచిన కాలఁది, మొత్తముమీఁదఁ జీఁకటిపడినకాలఁది యని యర్థమువచ్చును. ఇచ్చటఁ గిట్టి చీకటి పడువఱకును రాలేదు. 'సందె డాసినకాలఁది' అన్న సారస్యముండును. ఒకవేళఁ గవి యాంగ్లసంప్రదాయానుసారముగా P. M. అను నర్థమున సందెపదమును బ్రయోగించెనేమో? మధ్యాహ్నము ౧౨ గంటలు దాటినపిమ్మట మరల రాత్రి పండ్రెండు గంటలు సమాప్తియగువఱకు P M. అని ఆంగ్లసంప్రదాయము. అట్లే ౧౨గంటలు దాటినపిమ్మట మరల రాత్రి పండ్రెండు గంటలవఱకు సంద శబ్దమున కర్థమయినచో 'సందె సాగినకాలఁది' అనుమాట సార్థకమగును.

గీ. ముగ్ధమధురంబయిన లేడి ముద్దుఁగాఁట,
లోలపవనాహుల లతావలోకనంబు,
పొడుపుటేటిమెలపు, జాలుపొద్దువలపు
నాయమ నొకానొక వికారమందఁజేసె

పూర్వార్థము యథోచితముగా నున్నది. ఆమెకు వికారముఁ గూర్చునవి "పొడుపుటేటి మెలపు" ఏమి? "జాలుప్రొద్దువలపు"

ఏమి? పాయుపుచేటి మెలపులో మెలపుతీసి వగియనియు, జాఱుగొద్దువలపు తీసివేసి పై పద్యములోని ప్రదోషపవనమనియు నన్నచో బాగుగా నుండెడిది. ఆ మెలికారమునకుఁ బూర్వార్థము గారణ మయినట్లు మూఁడవ పాదమునందలివిషయము గాకున్నది. మెలపు, వలపు అను అనుప్రాసముకొఱకై కవి సారస్యము భగ్నము గావించినాఁడు. అర్థహీన మయిన యనుప్రాస మేల?

గీ. లలితలావణ్యపూర్ణ మా లలన చెలువు
   నెదుటఁ గన్పట్టుచుండె నెల్లెడల నాకు.

చెలువు అనఁగా నందము. లావణ్యము అన్న అందము. మొదటిపాదమునకుఁ జక్కని చక్కఁదనముతో నిండిన స్త్రీయొక్క చక్కఁదనమని యర్థము. ఇందలి సారస్య మద్వితీయము!

గీ. రుచిర వేణునాదోదయ శ్రుతులఁ గలిసి
   పాఱుచిఱుసోన బిలబిలధ్వనుల నణఁగి
   కపల వినరయ్యె నప్పు డాకంఠరవము
   గద్గదక్లాంతి నను తాపకలన నిట్లు.

వేణునాదోదితశ్రుతు లనవలెను. ఒకకంఠరవమున కెన్నిశ్రుతులు గావలయును? పెక్కుశ్రుతులున్నఁ గంఠరవ మెట్లు వినవచ్చును? శ్రుతులు అను బహువచనసారస్య మేమి? చిఱుసోన బిలబిలధ్వనుల నణఁగినదఁట ఆకంఠరవము. వేణునాదము శ్రుతిగా నున్న కంఠరవము చిన్న సెలయేటి బిలబిలధ్వనులలో నెట్లణఁగిపోవును? అణఁగిపోయినచోఁ గడల నెట్లు వినవచ్చును? ఎంత పూర్వాపరవిరోధము! గద్గదక్లాంతియన నర్థమేమి? గద్గదశబ్దము విశేషణవాచకము. క్లాంతిపదము విశేష్యవాచకము. గద్గదపదము క్లాంతిపదముతో నన్వయింపదు. గద్గదమైన క్లాంతియన్న నర్థము లేదు. ఇట్టిదొక సమాసమే కుదరదు. అనఁగా గద్గద క్లాంతి యను సమాసమే ఘటిల్లదు. ఇఁక గద్గద పదమును కంఠరవముతో నన్వయింపవలయును. క్లాంతిపదమును దేనితో నన్వయింపవలయును? రవముతో దాని కన్వయము లేదు. క్లాంతిపదము దేనితోడను అన్వయింపదు. ఇది వ్యర్థమును, అనన్వితమును. క్లాంతితీసివేసి గద్గదంబయి అన్న బాగుండెడిది. ఇఁక అనుతాపకలన యనఁగాఁ బశ్చాత్తాపము చేతనని యర్థము వచ్చును. ‘పశ్చాత్తాపోనుతాపశ్చ’ అని యమరము. ఇటఁ బశ్చాత్తాప మేమి గలదు? స్వయంకృతాపరాధమునకుఁ బశ్చాత్తాప ముండునుగాని “విధినియమములకా విడు పందిన ప్రేమ”కుఁ బశ్చాత్తాపమేమి? ఈపద్యమున సారస్యము సున్న, నైరస్యము మిన్న.

గీ. నయనముల మూలరుచులు స్విన్నంబులయిన
   వేల? చెల్లెల!

మూలరుచులు గాదు, కోణరుచులు అనవలయును. మూల తెలుఁగుపదము. దుష్టసమాసమగును. పోనీ, మిశ్రసమాసమని సమాధానపడుచుకొందము. రుచులనఁగాఁ గాంతులు. కోణకాంతులు స్విన్నము లగుట శ్రోత్రవిషయము భావకవుల దృష్టుల కాస్విన్నత గోచరించును.

గీ. తేటవలపులు మొలక లెత్తినది మొదలు
   నిలిపితిఁ బవిత్రరాగ మాలలనయెడలఁ
   దుదకు భగ్నమనోరథదోషి వగుచు
   నేటి కారాటపడ మరు లెత్తి మనస!

మనసు భగ్నమనోరథదోషియఁట! ఈ సమాసమునకు విగ్రహవాక్య మెట్లు? ‘భగ్నమనోరథం చ తద్దోషి చ’ అనియా? ‘భగ్నమనోరథం అతఏవదోషి’ అనియా? మఱొకవిధము నాకుఁ దోఁచకున్నది. మనసు భగ్నమనోరథము గావచ్చునుగాని దానివలన నది దోషియగునా? మన మొకవస్తువు నభిలషించితి మనుకొనుఁడు. అదిమనకు లభింపలేదు. అందువలన మనము దోషుల మైతిమా? ఆదోష మేమి? భగ్నమనోరథత్వము దోషముగ గణింపఁబడునా? భగ్నమనోరథ మన్నఁ జాలదా? దోషిపదముచేఁ గవి దోషి యగుటలేదా?

గీ. హృదయమోహనమయి ప్రేమమృగుళమైన
   తావకీనలీలా సుధాదళపుటంబు
   మామకీనప్రణయభంగమధుకశాళి
   విడిచెడువిరక్తిబాష్పముల్ విడుచుపోల్కె.

నీలీలా సుధాదళపుటము విరక్తిచేత బాష్పములను విడుచునట్లు నా ప్రణయభంగమధుకశాళిని విడుచుచున్నది అని దీనియర్థము. దీని యభిప్రాయము బుఱ్ఱబద్దలు గొట్టుకొన్నను దెలియకున్నది. ఇది భావకవితాసరస్వతికిఁ గిరీటము. ఇట్టివి పెక్కు లీగ్రంథమునఁ గలవు.

చ. క్రమ మని యక్రమం బని ప
      రస్పర భిన్నమనోవికార సం
   భ్రమములఁ గొన్నినాళ్ళు వల
      వంతలఁ జిక్కితి; దేశకాలపా
   త్రము లని కొన్నినాళ్లు నిశి
      తవ్యథనొందియుఁ బాసికొంటివా
   కమలదళాక్షిపై మమత............

ఇట దేశకాలపాత్రము లన నేమి? దేనితో నన్వయము?

గీ. ఎదఁ గృశించెడు నీయరుంతుదవియోగ
   దహన దందహ్యమానమై............

అరుంతుదవియోగ మన్నఁ జాలును. దానిని దహనముగా రూపించుట యనుచితము. అరుంతుద వియోగదహన మనుటకన్న నరుంతుదవియోగశల్య మన్న నర్థసారస్యము మెండు. దహనము కాల్చివేయును. శల్యమన్నచో మర్మములను వేధించునన్న యర్థము వచ్చును. అరుంతుదము = Cutting or wounding the vital parts అని Apte నిఘంటువు.

కనుక నరుంతుదవియోగమును దహనముగా రూపించుటచే నున్న సారస్య మూడ్చిపెట్టుకొని పోయినది. ఇక దందహ్యమానము అనఁగా మిక్కిలి కాలినది అని అర్థము. భృశార్థమున యఙ్ ప్రత్యయము వచ్చినది. మిక్కిలి కాలిన వస్తువు కృశింపదు. భస్మమగును. నశించును. కనుక ఎద కృశించెను అనుట అసమంజసము. ప్రకృతివిరుద్ధము.

సీ. తన గుణలతలు పూచిన శోభలోయనఁ
      జిఱునవ్వు వెన్నెలచెండ్లు విసర

శోభ లన పొప్పు చిఱునవ్వు అన్నఁగాని అర్థము కుదురదు. లేనిచో ‘శోభలోయన’ అనునది ‘విసర’ అనుక్రియతో నన్వయించును. లతలు శోభలను బూచునో, పుష్పములను బూచునో?

సీ. తనమనోలీల గాంచిన రాగమధు వనఁ
      బలుకు బంతులు పూలపాలనీయ

మనోలీల అనఁగా నేమో? అర్థ మగమ్యముగా నున్నది. ఉత్తరార్థ ముపనిషద్రహస్యమువలె నున్నది.

గీ. విడిచి విడువనిమౌగ్ధ్యంబు వడయు లజ్జ

అనఁగా మౌగ్ధ్యము మెల్లమెల్లఁగా విడుచుచున్నది. లజ్జ పొడముచున్నది అని యర్థము. “లజ్జావిజితమన్మథా” అని ముగ్ధాలక్షణము. లజ్జ అధికమై అభిలాషము అణఁచివేయునవస్థ గలది ముగ్ధ. “మౌగ్ధ్యంబు వడయు లజ్జ” యనఁగా ఇంతవఱకు లజ్జలేదనియు, మౌగ్ధ్యము వదలుచుండఁగా, అనఁగా మధ్యావస్థలోనికి వచ్చుచుండఁగా లజ్జ పొడముచున్నదనియు నర్థము వచ్చును. ఇది ప్రకృతివిరోధదోషము.

కం. విశ్వాసబాష్పాంజలిలను నించెన్.

ఆనందబాష్పములు, దుఃఖబాష్పముల ను వింటిమి. విశ్వాసబాష్పములు క్రొత్తవి. పాశ్చాత్యదేశము నుండి దిగుమతియైనవేమో?

చ. కలసినగాటపుం జెలిమి
కాంక్షలు పెంచఁగ రేప్రవల్ తలం
పులను మమేకమైన వల
పుల్ కసరున్ గవగండ్లుపాలుగాఁ
గలిసినజంటయందు సఖి
కంఠమయ ట్లాదవెన్ ప్రదోషదో
హలమయి తోడనే యతని
యార్తవనొగత తోఁచె నిట్టులన్.

సఖికంఠమయట్లాదవెన్ - ఇట నవధారణార్థక ప్రయోజన మేమి? ప్రదోషదోహలమనఁగా అర్థమేమి? దోహలము = ఉత్సాహము అని శబ్దరత్నాకరము. ప్రదోషమందలి యుత్సాహము అని అర్థమగుచున్నది. కంఠము ప్రదోషదోహలమాయెననఁగా నర్థము బ్రహ్మభేద్యముగా నున్నది.

శా. ......బాష్పజ్ఞానవిద్యార్థి నై
కాలంబున్ వయసున్ వ్రయించెదను ...

బాష్పజ్ఞానవిద్యార్థి అనఁగా బాష్పము లెట్లు విడువవలయునో అట్టిజ్ఞానము వడయు విద్యార్థి, అనఁగా రోదనవిద్య నభ్యసించువాఁడనియా యర్థము? ఈవిద్యార్థికి గురు వెవరు? ఎంతరసవత్తరమైనపద్యము! 'వ్రయించు' కాదు, 'వ్యయించు' అని కదా యుండవలయును!

చ. వదలనికాంక్షమై వలపు
బాజీననెయ్యముఁ బెంచుకొన్న నీ
హృదయము కక్కసించు నల
యింపులు ప్రాప్తము లయ్యెఁ బ్రేమముల్
పెదిరిన శూన్యభావము
లిసీ! రుచియింపవు రక్తిలేమినో
ముదిత! వియోగమం దమృత
మున్ విషమున్ సమవృత్తి లేసుమీ?

హృదయము వలపుఁబాజీన నెయ్యముఁ బెంచుకొన్నదట. హృదయము నెయ్యమును బెంచుకొన్నదట. వట్టినెయ్యము గాదు. వలపుఁబాజీన నెయ్యము. సరిక్రొత్తభావము. దీని సారస్యము పరమరహస్యము.

గీ. ప్రియతమంబగు వస్తుసంప్రీణనమునఁ
బ్రాణికిని హాయిఁ దురు; నాపయిఁ బ్రశాంతి
యొదవు; నజ్జీవశూన్యమౌ బ్రదుకునకును
లేదు తన్మయోన్మీల నామోదసుఖము.

వస్తుసంప్రీణన మనఁగా వస్తులాభమని కవి యుద్దేశము కాఁబోలు. అట్టియర్థము రాదు. ప్రీణనమన సంతోషపఱచుట యని యర్థము. ఉజ్జీవశూన్యమనఁగా నేమో బోధపడకున్నది. తన్మయోన్మీల నామోదసుఖమనఁ బ్రతిపదార్థము స్పష్టము గాకున్నది.

గీ. విగతకాలుష్యముదితమౌ జగతి విడిచి
కాలగతిమెయి శోభలెచ్చటనో డాచి
కాంతసంపూర్ణ చంద్రనిశాంతములను
మంచుకన్నీళ్లు కార్చవే మబ్బులతివ!

ప్రథమ తృతీయపాదములకు అర్థ మేమి? ఇందలి భావరహస్యము చిదంబరరహస్యము వలె నున్నది.

గీ. మోహనవసంతునకు మోదమును ఘటించు
మసృణముగ్ధంబయిన మావిపసుపుటాకు
హిమకుమారుఁడు రక్తిమాయింపఁజేయుఁ
డే? సఖీ! కాలచపలున కేది నీతి?

మావి పసుపుటాకు వసంతునకు మోదమును ఘటించునఁట. దానిని హిమకుమారుఁడు రక్తితో మాయించునఁట. ఇందలి భావము దేవరహస్యమువలె నున్నది. హిమమును కుమారుఁడని రూపించుటలోఁగల సారస్య మేమి? పైని వసంతుఁడు అని యుంటవలన హిమము అనఁగా హేమంతర్తువు అని అర్థమేమో? ఈ రూపక ప్రయోజన మేమి? రమణీయత్వము లేని రూపణ మెందులకు? కాలచపలుఁగు అనఁగూడదు. చపలుఁడగుకాలుఁడు అనవలయును. సంస్కృతభాషా సంప్రదాయము తెలియమిని నిట్టి దోషఁగులు సంభవించును. సంస్కృతపదములు నాలుఁగు దెలిసినంతమాత్రమున సమాసముఁజేయ వీలు లేదు. సంప్రదాయము దెలియవలెను. 'విశేషణం విశేష్యేణబహుళం' అను సూత్రముచే విశేషణమును సమాసములో ముందుఁ బ్రయోగింపవలయును. ఇట్లే యేయే పదము లెట్లు సమాసమునఁ బ్రయోగింపవలయునో వ్యాకరణశాస్త్రమువలనఁ గాని తెలియదు. అది తెలియకున్నచో మహాభారములో అది పర్వతమని చెప్పి మా'త' మాట వచ్చినదన్నట్లుండును.

మ. ప్రేమఁబోకించుక జీవితాంతమునఁ బ్రే
మ ప్రేమ బాష్పాంజలిన్.

ప్రేమప్రేమబాష్పాంజలి అనఁగా నేమి? ఈ ద్విరుక్తియొక్క సార్థక్యము వాచామగోచరము కాఁబోలు.

మ. మఱవంబోకుము పూర్ణరాగ పరిణా
మజ్ఞాన సిద్ధాంతమున్.

ఇది Darwin గారి పరిణామ సిద్ధాంతమునకుఁ బ్రతిగా బయలుదేరిన సిద్ధాంతమో?

ఉ. పొందినటించు ప్రాణివల
పుల్ సాలయించినవేళ నింద్రియా
లిం దనియింప స్థౌతికమ
లీమసమౌ; నటఁ బక్షదర్మపుం
బందము లీడ్చి యీడ్చి పరి
పాకము గానఁగ లేక హేతర
క్తిం దగులాని ప్రేమగుచి
కిన్ వెలియాట లెఱుంగవో చెలీ!

ఈ పద్యమునందలి వేదాంతము ప్రాణాంతకముగా నున్నది.

గీ. చైత్రుతో వచ్చు పల్లవసంచయంబు
హిమవదాగమమున నశియించునట్లె
పడుచుదనముతో నుదయించు వలపులెల్లఁ
గలు కెసలి కృశించును జరాక్రాంతదశను.

పడుచుదినమున నున్న ప్రేమ వార్ధక్యమునఁ గృశించునఁట. అట్టియెడ నది విశుద్ధప్రేమ యగునా? భవభూతి యేమి చెప్పినాఁడో చూతము.

శ్లో. అద్వైతం సుఖదుఃఖయో రనుగుణం
సర్వాస్వవస్థాసు యత్ విశ్రామోహృదయ
స్యయత్రజరసా యస్మిన్నహార్యోరసః,
కాలేనావరణాత్యయాత్పరిణతే య
త్స్నేహసారే స్థితం భద్రంప్రేమసుమా
నుషస్య కథమప్యేకంహి తత్ప్రాప్యతే.

Translation:—With great difficulty indeed is gained that unique and benificient love of a good creature that is unchanged in weal and we, obliging under all circumstances, where there is the heart's repose, the ard our of which is not to be netigated with age, which develops into the mature cone of affecti on through the wearing off of the coating by timc. (of reserve)

దీనినిఁబట్టి యీ పద్యమునందలి యుక్త్యర్థ మసంబద్ధముగా నున్నది.

చ. తన్మయయోగ్యమైనమూ, నునుడిశయే కృతార్థమయనున్ బుసివాణి.

ఇచ్చటి ఋషిరహస్యమును గవియును రహస్యముగనే యుంచెను. 'దళయే కృతార్థమ' యను నీరెం డవధారణవాచకములకును సారస్యము గగనకుసుమము.

గీ. తేటవలపులు మొలకలెత్తినది మొదలు,

గీ. వలపునిండిన యకలుష భావవృత్తి

ఈ మొదలయిన తావుల వలపును ప్రేమకుఁ బర్యాయముగా వాడి

గీ. తాపనేటికి నింక నాధ్యాత్మికంబు
ప్రేమ నైతికమగు వికారించువలపు

అను పద్యమున వలపును మోహమునకుఁ బర్యాయముగాఁ జెప్పినాఁడు కవి. పోనీ! ప్రేమమోహములకు భేదమును బాటించినాఁడేమో యన్న నదియు మృగ్యము. చూడుఁడు.

గీ. అకట! వంచించెవిధి, మోహమా! విఫలమ
నోరగ్నుఁడు వీఁడు.

దీనిఁబట్టి కవి పదప్రయోజనము బాటించుట లేదన్నచోఁ సత్యదూరము గాదు.

గీ. నష్టమైనట్టి ప్రేమఖండముల కొక్క
సుకవిమత్కర జీవగీతికయ చాలు.

ప్రేమఖండములఁట. ఇది యపూర్వప్రయోగము. అక్షర జీవగీతిక అనఁగాఁ బ్రతిపదార్థ మూహ్యముగా లేదు.

గీ. నిమ్మచెట్టులేఁ గొమ్మ పందిళ్లక్రిందఁ
బుస్తకపుఁ బేటికలను నాహస్తగదిత
చిత్రసూత్రమునందు వసించియున్న
నోయి! యింకాఁ కమన ప్రేమయును స
ఖుంత!

మన ప్రేమ పుస్తకపుఁ బెట్టెలలో నాహస్తగదిత చిత్రసూత్రమునందు వసించియున్నదని యర్థము. అనఁగా నేమి? ఏమో? పుస్తకపు పేటికయన పుస్తకముల పెట్టెయనియా? లేక పుస్తకమను పెట్టెయని రూపకమా? రూపకమయినచోఁ బ్రయోజనమేమి? దాని నిర్వహణ మెట్లు? హస్తగదితచిత్రసూత్రమనఁగా హస్తము చేత వ్రాసిన చిత్తరువు అనియా? లేక చిత్రమైన త్రాడనియా? లేక చిత్రము అను సూత్రమని రూపకమా? ఏమో! అభేద్యముగానున్నది. హస్తగదిత మనఁగా నేమి? గదితమనఁగాఁ జెప్పఁబడినదని సాంప్రదాయికార్థము, వ్రాయఁబడినదని కాదు. 'గదవ్యక్తాయాం వాచి' అను ధాతువునుండి నిష్పన్నమగు భూతార్థక విశేషణ మీగదితశబ్దము. హస్తముచేఁ జెప్పఁబడిన చిత్రసూత్రమన నేమో?

ఉ. ఆమృదుశిలపాణి......

ఇట శిలపద మేలొకో? మృదుపాణియన్న బాగుగానున్నది. శిలపదము ఆఱవవ్రేలివలె నున్నది.

ఉ. ఆ। కోమలరాగసూత్రమున
కుఁ బరమావధి గానరాని.

రాగసూత్ర మననేమి? రాగము సూత్రముగా రూపించుటవలన వచ్చిన సారస్యము నాకు గోచరింపకున్నది.

ఉ..................వీ
చీమయమైన సోనవయిచెక్ ...

అనఁగా అనిర్వాచ్యము.

గీ. పదియడుగు లీవలావలఁ గడయనడిచి
చిటికెలో పలఁ గలిసి రుత్కటభరాప్తి.

ఉత్కటభరాప్తి- ఈసమాసము నెట్లు భేదింపవలయును? ఉత్కటమైన దేని యొక్క భరము?

గీ కాలిచల్లాటు పెంపుడు కానఁ బడిన
పసుచుజింకపడంతి నా నడచు నాపె.

పెంపుడు కాన - ఎంత హృద్యమైన భాషీయము! పెంపుడుకుక్క, పెంపుడునెమిలి మొదలగు తావులలోని పెంపుడు పదమునకుఁ 'బెంచుకొన్న' అను నర్థము గలదు. పెంపుడు కాన అనఁగాఁ బెంచుకొన్న యడవి. ఎవరీయడవినిఁ బెంచుకొన్నారు?

కం. పెం। పుడు మైత్రీ ప్రేమబంధములు
తెగవవుగ!

పెంపుడు మైత్రి, పెంపుడు ప్రేమ- ఎంత చక్కని జాతీయములు (Idioms)!

గీ క్రిక్కిఱిసియు కొమ్మలాకల నెక్కి చలువ
దట్టమగు నీడపందిళ్లు గట్టుచుండ

చలువపందిళ్లు అన్నఁజాలునే? ఎందుల కీ ద్రావిడప్రాణాయామము? పడికట్టు రాళ్లువేసి పద్యమును బూరించుట తప్ప సారస్యమావంతయు నగపట్టను. ఇట్టి యర్థదోషములు మరియుఁ బెక్కులు గలవు.

ప్రకృతివిరోధదోషములు

గీ. వలపు మొగ్గలు దొడిగిన వయసుటనఁటి.

అనఁటి మొగ్గలు దొడిగినదని యెవరును వచింపరు! అనఁటి పువ్వువేసినదందురు. చెట్టు మొగ్గదొడిగినదన్నచోఁ జెట్టంతయు మొగ్గలతో నిండినదని యర్థమువచ్చును. అరఁటి కొక్కటే పెద్దపువ్వు వేయును. ఇట్టిచో అనఁటి మొగ్గలు దొడిగినదనుట యెంత ప్రకృతి విరోధము!

గీ. తమి విదారించు నవచంద్రధవళరోచి
రుదయములు పోనిచూపులు...

నవచంద్రుఁడనఁ బ్రతిపచ్చంద్రుఁడా? అతని కాంతి తమిని విదారింపఁజాలునా? ఉదయ చంద్రుఁడా? అట్లయిన నతనికాంతి ధవళమా?

వెనుకఁజూపిన "కన్నెగేదంగిచెందునాఁ గళుకులొలయు" "మిసమిసలాడు జవ్వనపు మేలిమి మేన సొబంగులొలుకఁగాని సొగసు వాడినట్టి నళినిం దలపించెదు" "ఎదగ్రుళించెదు నీయరుంతుదవియోగ దహనదందహ్యమానమై" మొదలగు తావులందును ఈ ప్రకృతి విరోధ దోషము గలదు. ప్రకృతినే యారాధించు భావకులకీ ప్రకృతివిరోధ దోష మేల సంభవించెనో! భావకవి ప్రకృతిని మాతగా నారాధించునని యిటీవల శ్రీ సుబ్బరావుగారు రాజమహేంద్రవరమునఁ దమ యధ్యక్షోపన్యాసమున సెలవిచ్చినారు. కాని వారికీమాతతో విరోధ మేలకలిగెను? ప్రకృతి విరోధముగూడ భావకవులకు రసోపస్కారక మేమో?

దుష్టసమాసములు

గీ. ఆజననబద్ధబాంధవమైన చనవు
చిరసమేళన కాంక్షావిచిత్రరక్తి
బలవదాశావిభిన్న తాపంబు నాప
డు మజతను నేమి సేయునట్టులఁ బొనర్చె.

రెండవపాదపు సమాసమున కర్థ మనిర్వాచ్యమధురము. సమ్మేళనముగాని సమేళనము గాదు. కాదు, సమేళనము తెలుఁగందురా? దుష్టసమాసమగును. కాంక్షారక్తి శబ్దముల కిట నర్థభేదమేమో? కేవలరక్తిగాదు. విచిత్ర రక్తియఁట. సమాసమును, దానియర్థమును నతి విచిత్రముగానున్నవి. మూఁడవ పాదమునందలి సమాసమున కర్థమేమి? బలవదాశచేఁ దాపము విభిన్నమైన దనఁగా నేమి?

గీ. చిరిగి చిరుగని వలపుల దొరయువగలు
విడిచివిడువని మార్గ్యంబు వడయు లజ్జ
సమయ భరమును వ్యక్తిప్రసన్నబుద్ధి
యొండొరుల గడవంబడుచుండ నాపె.

సమయభరమన నేమి? వ్యక్తి ప్రసన్నబుద్ధి యను నీ సమాసమునకు విగ్రహవాక్య మెట్లు?

గీ. అస్ఖలితమగు ప్రేమరహస్య తత్త్వ
విశదతత్పరత విదగ్ధకుశలయగుచు

ఈ సమాసములకు విగ్రహవాక్యము లెట్లు? విదగ్ధకుశల శబ్దము లేకార్థకములు గావా? విశదతత్పరతయన నేమి?

గీ. సాంధ్యకాంతావియోగబాష్పములు గాఁగ.
సంధ్యాకాంత యనవలయును.

గీ. స్తన్యమోహనమైన వాత్సల్యశక్తి.

స్తన్యమోహనము - ఈసమాసమునకు విగ్రహవాక్యమెట్లు? స్తన్యమువలె మోహనమయిన దనియా? స్తన్యముచేత మోహనమయిన దనియా?

చ. మృదుళంబగు ప్రేమసమేళనన్
ఇట విగ్రహమెట్లు?

గీ. అపు డదృష్ట దేవత కరుమందునుండి
జాఱు పావనదీవనాచయము లనఁగ.

ఇట దీవన అచ్ఛికము. పావనచయ శబ్దములు సాంస్కృతికములు. రెంటినడుమను దెలుఁగు పదమును బెట్టి బిగించినాఁడు కవి.

గీ. వకుల సుకుమార తరుమతల్లికలనుండి.

వకులతరువుమధ్య సుకుమారపద మెందులకో! విగ్రహవాక్యమెట్లు? మరియు మతల్లికాది శబ్దములు స్త్రీలింగశబ్దములతోఁ గలసి శ్రేష్ఠార్థవాచకములగును. అది సత్కవిసంప్రదాయము. కాంతామతల్లి యన్నట్లు. తరుమతల్లిక, పురుషమతల్లిక, కాంతా తల్లజుఁడు, లతాతల్లజుఁడు మొదలగునవి తదితర సంప్రదాయములు. ఆలంకారికులు పదములను వాచక లక్షక వ్యంజకములని మువ్విధములుగా భాగించిరి. భావకవుల పదము లీమూఁడు తరగతులలోనికిని చేరవు. ఏలన, వీరి పదముల కాలంకారికులు నిర్ణయించిన వాచ్యలక్ష్యవ్యంగ్యార్థములుగాక క్రొత్త యర్థమున్నట్లున్నది. సంప్రదాయ సిద్ధమగు నర్థమును విద్వాంసులు గ్రహింపక పోరు. ఈ భావగీతమునందలి పెక్కుపద్యములు విశ్వప్రయత్నముచేతను సమన్వయింపకున్నవి. భావకవికిఁ బ్రకృతి సంప్రదాయములు, భాషాసంప్రదాయములు, అలంకారసంప్రదాయములు, వ్యాకరణసంప్రదాయములు, అన్వయ సంప్రదాయములును బూర్వులవానికన్నఁ గడుంగడు భిన్నములుగాఁ గన్పట్టుచున్నవి. పోనీ యిట్టి భిన్నతయు నెల్ల భావకవులయం దేకవిధముగాఁ గానరాకున్నది. ఒక్కొక్క భావకవి సంప్రదాయములు వేఱు. విశ్వనాథ సత్యనారాయణగారి సంప్రదాయములు వేఱు. కృష్ణశాస్త్రిగారి సంప్రదాయములు వేఱు అనుగతమగు ధర్మము భావకవుల మొత్తమునకు లేదు. ప్రాచీనుల కట్లుగాక యనుగతధర్మ మున్నది. క్రొత్త రీతులు, క్రొత్తభావములును జొప్పించినను ఆ సంప్రదాయములకు భంగముకలుగకుండఁ జూచుకొనవలయును.

ఇందలి ప్రతిపద్యమును విమర్శించి శాస్త్రీయ ప్రమాణములతోపాటు కావ్యనాటకాదులనుండి దృష్టాంతములను జూప మొదలిడినచో గ్రంథ మిఁక నాలుగింతలు పెరుగును. స్థాలీపులాకన్యాయముగాఁ గొన్నిమాత్రమే విమర్శించిచూపితిని.

కవి వ్రాసిన యెల్ల గ్రంథములు నొక్కతీరున నుండవు. కవి బాల్యమున వ్రాసిన గ్రంథములకన్నఁ బిదపఁబిదప వ్రాసిన గ్రంథములెంతయు హృద్యతరములై యుండును. పింగళి సూరన బాల్యమున వ్రాసిన ప్రభావతీప్రద్యుమ్నముకన్నఁ బిదప వ్రాసిన కళాపూర్ణోదయము రసవత్తరముగా సహృదయులు దలంతురు. కనుక విమర్శకుఁడొక కవి కావ్యముల విమర్శింపఁబూనినచో నాతని యుత్తమగ్రంథమును బ్రధానముగాఁ దీసికొని విమర్శింపవలయును. కవియొక్క సామర్థ్యవిశేషము మా ప్రధానకావ్యము (Master piece) లో లీనమైయుండును. అట్లని శ్రీ సుబ్బారావుగారి యితర కావ్యములఁ గాక ప్రధానమును, మకుటాయమానమును, ఇతర భావకవులకు స్తవనీయమును, అనుకరణీయమును నగు 'తృణకంకణము'నే విమర్శింపఁగడఁగితిని వీరి యితర భావగీతములను, ప్రకృతకాలమునందున్న మరికొందఱు భావకవులయు గ్రంథములను యథావకాశము విమర్శింతును.

కాని భావకవు లెల్లరు నిదేవిధముగా వ్రాయుచున్నారనుట పెద్ద తప్పు. శ్రీదువ్వూరి రామిరెడ్డి, పింగళి లక్ష్మీకాంతము, కాటూరి వేంకటేశ్వరరావు, తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి ప్రభృతులు వ్రాసిన కావ్యములు సుబ్బారావుగారి కావ్యములకన్న రసవత్తరములై యున్నవని యంగీకరింపకతప్పదు. వీరి భావగీతములందుఁ గన్పించినన్ని దోషములు వారి కావ్యములం దగపడవు. కొలఁదిగానున్నను అవి రసాపకర్షకములుగా లేవు. అట్టిదోషము లెల్లకవులకును సామాన్యమే. ప్రపంచములోనే కావ్యమును నిర్దుష్టము కాఁజాలదు. కాళిదాసాది గ్రంథములలోఁ బెక్కుదోషములున్నవి. కాని వానిని విస్మరింపఁజేయు కౌశలము కవితలోఁ గలదు. రసభంజకము గాని దోషములు కొంతవఱకు సహింపవచ్చును. 'తృణకంకణము'నను అట్టిదోషములు సహింతము. కాని రసభంజకమైనచో నాదోషము క్షంతవ్యము గాదు. మొత్తముమీఁద పైవారి కవిత్వము సంప్రదాయసిద్ధముగా నున్నది. కాని యీ సుబ్బారావుగారి కవిత్వమువలె నసాంప్రదాయికముగా లేదు.


ఈ పైఁజూపిన దోషావళి భావకవితాసరస్వతికి భూషావళియే యన్నచో వారికి నా సాష్టాంగదండప్రణామము.



విడుదలకు సిద్ధముగా నున్నవి.

"సేతుబంధన్"

బ్రహ్మాండమైన పౌరాణిక ఆంధ్ర టాకీఫిలిము



శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్

„ తెన్నమ్మ

„ అంగముత్తు

సి. బి. రంగాచారిగారు

విద్వాన్ నాట్ అన్నాజీరావుగారు

యం. డి. పార్థసారథిగారు

యం. ఆర్. సుబ్రహ్మణ్యన్

యం. యస్. రామచంద్రన్

కులతుమణిగార్లు.



దర్శకుడు : ఆర్. పద్మనాభన్‌గారు.

మాలవ నాటకముగను సిద్ధముగా నున్న ఫిలిములు:—

ఇంకాసీల్ సన్యాసంగల్:—లేక ధీరపత్నిత్వం

సుగంధిని గత్నాబాయి సోదరీమణులు:—యితరులు

సుయమాంబజాకు లేక శశిరేఖా పరిణయము

మిస్. యం. యస్. విజయాల్, దక్షిణయిండియా సంగీతపు పట్టి — విద్వాన్ శ్రీనివాసన్ వగైరా.

గరుడగర్వభంగము :-

యం. యస్. మోహనాంబాల్ ఆఫ్ మద్రాస్ రేడియో, విద్వాన్ శ్రీనివాసన్ వగైరాలు.

ఆంధ్రదేశమునందు ఆబాలగోపాలము ప్రశంసించిన ఫిలిము రాజములు

దిగవవాటిక సౌత్ యిండియాలో డిస్ట్రిబ్యూటరులు:

నళిని సినటోన్, కొల్హాపూరు, గొప్ప హిందీ, ఉరుదు చిత్రములు

మరియు

కలకత్తాలోని హనుమాయన్ ప్రాపర్టీస్ లిమిటెడ్ వారి పేరుగాంచిన బ్రిటిష్ చిత్రములు

సిద్ధముగా నున్నవి:—Richard Talmadge పోరాటములు ఉద్రేకజనితములగు దృశ్యములు

"Now or Never" and "Live wire"

సోల్ యేజంట్లు for:—సీమన్సు బెస్టు బయో కార్బన్సు 7 × 10 and 8 × 12

ఫిలిం సినిమాటుకు స్టాకిస్టులు.

For booking apply to:— ORIENTAL FILMS, 9, Stringers Street, P. T. MADRAS.

ప్రేమసామ్రాజ్యమునకు పృథివీసామ్రాజ్యమును అర్పించిన
శ్రీ. ఎనిమిదవ ఎడ్వర్డు- ఆతని ప్రేమనిధానము
శ్రీమతి సింప్సను



(ఒక మోటారుబోటులో విహారము)


ఖండాంతరయాత్ర సలిపివచ్చిన శ్రీ. మైసూరు సంస్థానాధిపతి



(విదేశములందు ఒకానొకవైమానికప్రముఖునితో కరస్పర్శగావించుచుండుట)




శ్రీ ఔంధ్ సంస్థానాధిపతి, వారిమనుమరాలు శ్రీమ[redacted]్కా సాహేబు - పూర్వాచారపరాయణుడగు నీప్రభువు ఇటీవల అభూతపూర్వముగ ఇంగ్లండునకు పయనమయి వచ్చిరి



ఎ. రంగస్వామిఅయ్యంగారి స్మారక మందిరము, మాంబళము



కింగ్స్వేలోని హరిజన సేవకసంఘనిలయము యొక్క ఆవరణలో క్రొత్తగా నిర్మింపబడిన పారిశ్రామిక విద్యాశాల భవనములు. ఈ నిలయమందు ప్రదేశమనసే పూర్వము కీ. శే. పంచమజార్జి చక్రవర్తి పట్టాభిషేకోత్సవము జరిగినది.




చెన్నపురి విశ్వకళాపరిషత్తు గ్రంథాలయపు నూతనభవనములు।



(1)

శతవార్షికోత్సవమునాటికి చెన్నపురి క్రైస్తవ తాంబ్రములో

ని ఈ నూతన భవనములను ప్రవేశించినది.



మానవధర్మసూత్ర మను గ్రంథ ముండెనా?

జటావల్లభుల పురుషోత్తము

ప్రస్తుతమనుస్మృతి శ్లోకరూపమున నున్నది. ఒకానొకప్పుడు మానవధర్మసూత్ర మనుగ్రంథ ముండెడి దని మాక్సుముల్లరు, బుహ్లరు మున్నగు పాశ్చాత్యపండితు లూహించిరి. ఈ యూహకు కారణము లేవన :

(౧) ముందు బయలు దేరిన ధర్మగ్రంథములు సూత్రరూపమునను, పిమ్మట బయలుదేరిన ధర్మగ్రంథములు శ్లోకరూపమునను నున్నట్లు గన్పట్టుచున్నది. గౌతమ ధర్మసూత్రము, ఆపస్తంబధర్మసూత్రము మున్నగునవి ప్రాచీనములు. యాజ్ఞవల్క్యస్మృతి, పరాశరస్మృతి మున్నగునవి శ్లోకరూపమున నున్న నవీన గ్రంథములు. మనుస్మృతి యనేక హేతువులచే ప్రాచీన ధర్మగ్రంథ మని చెప్పవలసియున్నది. గౌతముడు, బోధాయనుడు మున్నగు ప్రాచీను లందఱు మనుధర్మములను పేర్కొని యున్నారు. కావున మనువు వారి కంటె ప్రాచీనుడు కావలెను. అంత ప్రాచీనమైన మనుధర్మశాస్త్రము సూత్రరూపమున నుండుటయే సహజము

(౨) శ్రౌతసూత్రము, గృహ్యసూత్రము, ధర్మసూత్రము అను మూడును కలసి కల్పసూత్ర మనబడును. దీనికే చరణ మని పేరు. ప్రస్తుతము మనకు ఆపస్తంబకల్పసూత్రము, బోధాయనకల్పసూత్రము, హిరణ్యకేశికల్పసూత్రము కలవు. మానవశ్రౌతసూత్రము, మానవ గృహ్యసూత్రముకూడ నేడున్నవి. ఇక మానవధర్మసూత్ర మొక్కటియే లోపించియున్నది. అదికూడ నుండుచో మానవచరణము పూర్తియగును. అట్టి దొకప్పు డుండెడి దనుటకు ఆపస్తంబ, బోధాయన, హిరణ్యకేశిచరణముల సాదృశ్యమే సాక్ష్యము. మరియు పై ముగ్గురు ఋషులును నొక్కొక్క సంప్రదాయమునకు మూలపురుషు లగుటచే వారికి పూర్ణచరణము లున్నవి. మనువుకూడ నొక సంప్రదాయమునకు మూలపురుషు డని తేలుచో మానవ చరణముకూడ పూర్తిగ నుండవలెనని తేలగలదు 'మంత్రిపరిషదం ద్వాదశామాత్యాన్ కుర్వీతేతి మానవాః'(కౌటిల్య ౧-౨) మున్నగు స్థలములలో 'మానవాః' అని ప్రయోగింపబడుటచే మానవసంప్రదాయమువారు కొంద ఱున్నా రను భావము వచ్చుచున్నది గాన మనువు కూడ నొక సంప్రదాయమునకు మూలపురుషుడే యని తేలును. అట్లగుచో మానవధర్మసూత్రము కూడ నుండుట సహజమే యగును.

(౩) కొన్ని స్మృతులలోను, నితర గ్రంథములలోను మనువచనములుగ నుల్లేఖింపబడిన వాక్యములు నేటి శ్లోకరూపమనుస్మృతిలో కన్పట్టకపోవుటయే కాక నేటిమనుస్మృతికి వ్యతిరేకములుగకూడ గన్పట్టుచున్నవి గాన నా స్మృతికారులకును నితరగ్రంథకర్తలకును తెలిసియున్నది. నేటిమనుస్మృతి కాక మఱొక గ్రంథమైయుండవలెను. అదియే మానవధర్మ సూత్రము కావచ్చును.

(౪) వసిష్ఠ ధర్మసూత్రములో 'పితృదేవతాతిథిపూజాయా మప్యేవ పశుం హింస్యాదితి మానవం' (౪-౫) అని యుండుటచే ఇట 'ఇతి మానవం' అనుటకు పూర్వమందున్న మాటలన్నియు మనువునుండి యుల్లేఖింపబడినట్లు స్పష్ట మగుచున్నది. ఈ మాటలు శ్లోకరూపమున లేవు; సూత్రరూపముననే యున్నవి. ప్రస్తుతమనుస్మృతి శ్లోకరూపమున నున్నది కాన నీ యుల్లేఖ మీ స్మృతినుండి కాదు. కాన నీ మాటల నుల్లేఖించిన వసిష్ఠుడు మానవధర్మసూత్ర మను గ్రంథము నెఱిఁగియుండవలెను. అట్లే వసిష్ఠ ధర్మసూత్రములో నుల్లేఖింపబడిన యీ క్రిందివాక్యముగూడ మానవ ధర్మసూత్రమునుండియే కావలెను. "అథాపి బ్రాహ్మణాయ వా రాజన్యాయ వా భ్యాగతాయ మహోక్షాణం వా మహాజం వా పచేదేవ మస్మా ఆతిథ్యం కుర్వన్తీతి" ఈ వాక్యములోని 'ఇతి'కి పూర్వమునందున్నదంతయు మానవధర్మసూత్రమునుండి యుల్లేఖము కావలెను.

మానవధర్మసూత్ర మను గ్రంథ మొకప్పు డుండె ననుటకు పైన తెల్పబడిన యుపపత్తులు సమంజసములుగ లేవు; సరికదా యిందు కొన్ని యుపపత్తు లీ సిద్ధాంతమును బాధించునవిగనే యున్నవి. ఈ యుపపత్తులలో దెల్పబడిన యంశములు సత్యదూర

ములుగ నుండుట వీని దౌర్బల్యమునకు మఱింత హేతువు. ఈ యుక్తులలో నొక్కొకదానినే యెత్తికొని దాని బలమును పరిశీలింతము.

(౧) సూత్రరూపమున నున్న గౌతమాపస్తంబాదుల ధర్మగ్రంథములు శ్లోకరూపముననున్న కొన్ని స్మృతులకంటె పూర్వములని స్థిరపడినంతమాత్రమున మనుస్మృతికంటెను గూడ నవి పూర్వములే యని చెప్పుట తప్పు. ఏ యంశమును ఋజువుచేయవలసియున్నదో దానినే 'ఉండియుండవలె' నని యూహించి తుదకాహేతువుచే దానినే సిద్ధాంతీకరించుట హాస్యాస్పదము. సూత్రగ్రంథములకు పూర్వమునగాని, సూత్రగ్రంథములు బయలుదేరుచున్న కాలములోగాని శ్లోకరూప ధర్మగ్రంథములేవియు బయలుదేరలేదనుటకు తగిన ప్రత్యక్షవాక్యమేమియు గాన్పింపనప్పుడును, బయలుదేరినవని యూహించుటకు దగిన యాధారము కొంతయున్నప్పుడును మన మాకాలములో శ్లోకరూప ధర్మగ్రంథములు బయలుదేరినవని చెప్పుటయే యెక్కుడు సమంజసము. సూత్రములకు పూర్వమున గూడ శ్లోకరూప ధర్మగ్రంథము లుండెడివనుటకు యాస్కుని నిరుక్తములో నుల్లేఖింపబడిన యీ క్రిందిశ్లోకమే యాధారము.

అవిశేషేణపుత్రాణాం దాయోభవతి ధర్మతః
మిథునానాం విసర్గాదౌ మనుఃస్వాయంభువో
ఽబ్రవీత్.

ఇట యాస్కుడు దాయభాగవిషయములో మనువు నుల్లేఖించుచున్నాడు. ఇది శ్లోకరూపమున నున్నది కాన యాస్కునకుగూడ శ్లోకరూప ధర్మగ్రంథములు తెలిసియుండె నని స్పష్టమగుచున్నది. యాస్కుడు పైన తెల్పబడిన సూత్రగ్రంథములకు తర్వాతివాడు కాడు. కాన నీసూత్రగ్రంథములకు బూర్వమున కూడ శ్లోకరూప ధర్మగ్రంథము లుండెడివనుటకు బలము గల్గుచున్నది. ఈ శ్లోకము మనువుదేయని చెప్పబడినను ప్రస్తుతమను స్మృతిలో లేకుండుట మనలను బాధించు నంశము గాదు.

కావున ధర్మసూత్రములలో మనువు పేర్కొనబడి యుండుటచే ధర్మసూత్రములకంటె శ్లోకరూప మనుస్మృతియే పూర్వ మని తేలుచున్నది. గౌతముడును, ఆపస్తంబుడును, బోధాయనుడును, వసిష్ఠుడును గూడ మనువును పేర్కొనియున్నారు. కాన వీరందఱును మనుస్మృతి నెఱిగియే యుండిరి. వీరు మనువునుండి యుల్లేఖించిన విషయములు నేమనుస్మృతిలో గన్పట్టుచుండుటచే వారెఱిగియున్నది శ్లోకరూప ధర్మగ్రంథమే కాని సూత్రరూప గ్రంథము కాదని స్పష్టమగుచున్నది.

(౨) మనువొక సంప్రదాయమునకు మూలపురుషుడనియు, మానవగృహ్యశ్రౌతసూత్రములు నేడుండుటచే మూడవదగు ధర్మసూత్రము కూడ నాదిలో నుండియుండు నట సమంజసమే యనియు తలచుటకు వీలు లేదు. ఏలన: మానవసంప్రదాయ మనునది యెన్నడును నుండినట్లు కన్పింపదు. కౌటిల్యుడు 'ఇతి మానవాః' అని చెప్పినంతమాత్రమున మానవసంప్రదాయమువా రుండినట్లు కౌటిల్యుడు తలచెనని చెప్పుటకు వీలులేదు. అట్లు చెప్పినో శంకరాచార్యులవారు కూడ నట్లు తలచెనని చెప్పవలసివచ్చును. ఏలన: శంకరులు గూడ 'ఇతి మానవే' అని యుదాహరించినారు. శంకరుని కాలములోగూడ మానవసంప్రదాయ మొకటి యుండెనని దీనివలన తేలగలదు. కాని యట్లు చెప్పుట కాధారమేమియు లేదు; సరికదా ఆసంప్రదాయమే యుండియుండినదో మానవధర్మసూత్రములుగూడ నప్పటికి నిలచియుండవలె ననవలసివచ్చును. కాని శంకరులేకాక శంకరులకు పూర్వముండిన కుమారిలభట్టకూడ మనుశ్లోకములనే కాని మనుసూత్రముల నుదాహరించియుండలేదు. ఈ యంశములవలన నానాటికి మానవసూత్రములేకాక మానవసంప్రదాయముకూడ లేదని తేలుచున్నది. కాన 'మానవాః' అని ప్రయోగించిన కౌటిల్యునినాటికివి యుండవలెనని చెప్పుటకు కూడ వీలు గలదు

(3) మనువాక్యములుగ కొన్ని స్మృతులలో నుదాహరింపబడిన వాక్యములు నేటి మనుస్మృతిలో గన్పట్టకపోవుటచే నవి మానవగృహ్యసూత్రమునుండి గ్రహింపబడినవని మాక్సుముల్లరు మున్నగువారు చెప్పినమాటలో బలమును, సత్యమునుగూడ లేదు. నేటి మనుస్మృతిలోనున్న యంశములనే లేనట్లుగ వీరు భ్రమించిరి. వసిష్ఠధర్మసూత్రములో నీక్రిందిశ్లోకము గన్పట్టుచున్నది.

ప్రాక్సంస్కృతప్రమీతానాం స్వవంశ్యానా
మితి స్థితిః,
భాగధేయం మనుః ప్రాహ ఉచ్ఛిష్టోచ్ఛేషణే
ఉభే (వసిష్ఠ ౧౧-౨౨)

ఇట మనువుగ నుదాహరింపబడిన యీ యభిప్రాయము మనుస్మృతిలో లేదని బుహ్లారుపండితుడు చెప్పినాడు. కాని మనుస్మృతిలోని యీ క్రింది రెండుశ్లోకములలోను నీయభిప్రాయమే కాక చాలవఱకు పదములుగూడ గన్పట్టుచున్నవి.

అసంస్కృతప్రమీతానాం త్యాగినాం కుల
యోషితామ్,
ఉచ్ఛిష్టభాగధేయం స్యాద్దర్భేషు వికిరశ్చయః
ఉచ్ఛేషణం భూమిగత మజిహ్మస్యాశఠస్యచ,
దాసవర్గస్యతత్పిత్ర్యే భాగధేయం ప్రచక్షతే.
(మను. 3-౨౪౫,౨౪౬)

అట్లే వసిష్ఠధర్మసూత్రములోని యీ క్రిందిశ్లోకములకు మనుస్మృతిలో నాధారము లేదని చెప్పుటకూడ భ్రమమూలకముగ నున్నది.

అహఃప్రాసారస్యాన్న త్తమహారేకమయాచితం
అహఃపరాకం తత్రైక మేవం చతురహో
పరైః,
అనుగ్రహార్థం విప్రాణాం మను ర్ధర్మభృతాం
వరః,
బాలవృద్ధాతురేష్వేవం శిశుకృచ్ఛ్రమువాచహ.
(వసిష్ఠ. ౨౩-౪౨, ౪౩)

దీనికి మూలముగ మనుస్మృతిలోని యీ క్రిందిశ్లోకము గలదు.

త్ర్యహంప్రాత స్త్ర్యహం సాయం త్ర్యహమ
ద్యా దయాచితమ్,
త్ర్యహంపరంచ నాశ్నీయా త్ప్రాజాపత్యం
చరన్ ద్విజః.
(మను. ౧౧-౨౧౧)

ఇతర స్మృతులలో మనువాక్యములుగ నుదాహరింపబడిన కొన్ని వాక్యములు నేటి మనుస్మృతిలోని కొన్ని శ్లోకములకు వ్యతిరేకముగ నున్నవని చెప్పుట గూడ సత్యదూరముగ నున్నది. 'త్రయీవార్తాదండనీతిశ్చేతి మానవాః' అని కౌటిల్యుడు చెప్పియుండగ మనువు ఆన్వీక్షకిని గూడ పేర్కొనుటచే నీరెంటికిని వైరుధ్య మున్నదని బుహ్లారు చెప్పినాడు. కాని ఆన్వీక్షకిని త్రయిలో నంతర్భూతముగ కౌటిల్యుడే యెంచినాడు. కాన వైరుధ్యము పరిహరింపబడుచున్నది. ఇట్లే యితర వైరుధ్యములును కొన్ని పరిహరింపబడవచ్చును. కొన్ని వైరుధ్యములు పరిష్కరింపబడజాలని వైనను గూడ నా యంశము మానవధర్మసూత్రముండెడి దనుటకు బలము నొసగజాలదు. ఏలన: స్మృతులలో నచ్చటచ్చట ప్రక్షిప్తములున్నవను నంశము నందరు నంగీకరించుచునే యున్నారు. అట్టి శ్లోకములను ప్రక్షిప్తముగనో, పాఠాంతరములుగనో మనము భావింపవలెను. కాని యీ స్వల్ప వైరుధ్యములను గోరంతలు కొండంతలుచేసి వీనికిమూలహేతువు మానవధర్మసూత్ర మని చెప్పుట సాహసము.

(౪) ఇక వసిష్ఠ ధర్మసూత్రములోని ౪-౫ లో 'ఇతి' అని యుండుటచే నది యక్షరశః మనువునుండి యుదాహృతమని చెప్పుటలోని యౌచిత్యమును విచారింతము. ఈ సూత్రమునకు పిమ్మట నీ క్రింది రెండు శ్లోకములును గన్పట్టుచున్నవి.

మధుపర్కేచ యజ్ఞేచ
పితృదైవతకర్మణి,
అత్రైవచ పశుం హింస్యా
న్నాన్యథే త్యబ్రవీ న్మనుః.
నాకృత్వా ప్రాణినాం హింసాం
మాంస ముత్పద్యతే క్వచిత్,
నచ ప్రాణివధః స్వర్గ్య
స్తస్మా ద్యాగే వధో௨వధః.
(వసిష్ఠ. ౪-౬,౭)

ఈ రెండు శ్లోకములును మనుస్మృతిలోనే (౫-౪౧,౪౮)యున్నవి. ఈ రెంటి తాత్పర్యమే "పితృదేవతాతిథిపూజాయా మప్యేవ పశుం హింస్యాత్" అనుచోట (వసిష్ఠ ౪-౫) నున్నది. ఈ యభిప్రాయము మనువుదని చెప్పుటకు వసిష్ఠుడు 'ఇతిమానవమ్'అనుమాటలచే సూత్రమును ముగించుచున్నాడు. ఇట్లు సంగ్రహముగ మనుభావమును తెల్పినపిమ్మట వసిష్ఠుడు మనువాక్యముల నక్షరశః ఉదాహరించుచు రెండుశ్లోకములను గన్పఱచినాడు కావున 'ఇతి'కి పూర్వమందున్న భావమును, దానికి పరమందున్న అక్షరములును మనువువని మనము తెలిసికొనవలెను. 'ఇతి'కి పూర్వమందున్న యక్షరము లే మనువువని భావింపరాదా యనః అపుడు శ్లోకములగతి యేమను ప్రశ్న వచ్చును. అదికూడ మనువువేయనుచో వసిష్ఠసూత్రమునాటికే శ్లోకరూపమనుస్మృతి యుండెననియు, దానినుండి వసిష్ఠు డుదాహరించెననియు తేలును. ఇట్లు సూత్రకాలము నాటికే శ్లోకరూపస్మృతి యుండెనని తేలుచో మానవధర్మసూత్ర ముండెనని యూహించుటకే యవసరము పోవును. ఈ శ్లోకములు మనువువి కావనరాదా యనిన నేటి మనుస్మృతిలోనవి గన్పట్టుచుండ నవి మనువువి కావనుట యెట్లు పొసగును? వసిష్ఠుడు మనువుభావమును సంగ్రహముగ వచనములో చెప్పినపిమ్మట మనువాక్యముల నుదాహరించినాడ

నుటయే సమంజసముగ నుండును. ఇక 'అథాప్రబ్రాహ్మణాయ' మున్న గుసూత్రము మనువునుండి యుదాహృతమగుట కేమియు నాధారము లేదు. దాని చివర 'ఇతి' యని యుండుటచే నది కొంకణి భావమని వసిష్ఠు డుద్దేశించినట్లు మాత్రమే తెలగలదు. ఇట్టిస్థలములలో నొక్కొక్కప్పుడు 'ఇత్యేకే' అని యుండుటయు గాంచనగును.

ఈవిధముగ బరిశీలించి చూడ మానవధర్మసూత్ర మను గ్రంథ ముండెనను నూహ కేవలము నిరాధార మని తెలగలదు. మానవధర్మసూత్ర ముండెనని మనపూర్వులు నమ్మిన శైలిచ్చటను గాన్పింపదు. అంతియే కాక శ్రీ శంకరాచార్యులవారిశిష్యు లయిన సురేశ్వరాచార్యులు మానవ చరణము లేదని స్పష్టముగ వ్రాసి యున్నారు.

సాయంకాలపు నీడలు

K. P. S.



జైత్రపాలుడు - కాకతీయులు

మారేమండ రామారావు

అనుమకొండ యేకశిలా నగరములనుండి యాంధ్రదేశమును పరిపాలించిన కాకతీయులకును, దేవగిరినుండి రాజ్యముచేసిన యాదవులకును కొన్ని పురుషాంతరములకాల మెడతెగని పోరాటము జరిగెను. ఇందు యాదవ జైత్రపాలునికిని కాకతీయులకును జరిగిన యుద్ధములు మిక్కిలి ముఖ్యమైనవి. వానిని గూర్చి యిటీవల కొన్ని నూతనసిద్ధాంతములు బయల్వెడలినవి. చారిత్రకాధారముల సాహాయ్యమున వానిని విమర్శించుటయే యీవ్యాసముయొక్క ముఖ్యోద్దేశము.

జైత్రపాలునికిని కాకతీయులకునుగల సంబంధము యాదవ రామచంద్రదేవుని పైఠాను శాసనమునందును[1], హేమాద్రివ్రతఖండము నందలి రాజప్రశస్తియందును[2] గాంచనగుచున్నది. ఈ రాజప్రశస్తిలో జైత్రపాలుడు తిల్లింగాధిపుడగు రుద్రుని బలవుగ నుపయోగించి యుద్ధభూమిలో పురుషమేధమును చేసెనని చెప్పబడియున్నది. పైఠానుశాసనమునందీజైతుగియే త్రికలింగరాజునొకనిని జంపి, యతనిరాజ్యమును గైకొని, కరుణాంతరంగుడై గణపతిని చెరనుండికొనితెచ్చి రాజ్యమున నభిషిక్తుంజేసెనని చెప్పబడినది. ఈ రెండాధారములనుండియు దెలియనగు నంశములను బట్టి జైతుగిచేజంపబడిన రుద్రుడెవడు? ఇతనిచేతనే సంహరింపబడిన త్రికలింగరాజెవడు? అతనిచే చెరనుండి విడిపింపబడిన గణపతి యెవడు? ఈ గణపతి యెవనిచే నెప్పుడు ఏ కారణమున చెరబెట్టబడెను? జైతుగి యీతని నేలవిడిపించెను? అను ప్రశ్నలు బయల్వెడలుచున్నవి.

II

జైత్రపాలునిచే యుద్ధమున జంపబడిన రుద్రుడు తిల్లింగాధిపతియని వర్ణింపబడినాడు. ఈ జైతుగికాలము క్రీ. శ. 1191-1209 నడుమ తెలుగుదేశమున కేలికయని పేర్కొనదగినంత ప్రబలుడును, రుద్రదేవుడను పేరుగలవాడును నగు రాజు కాకతీయవంశజుడు, ననుమకొండపురవరాధీశ్వరుడు నగు రుద్రదేవమహారాజుగాక మరియొకడు గన్పింపడు. అంతియగాక రుద్రదేవునిరాజ్యము యాదవరాజ్యవిస్తరణమున కడ్డమువచ్చుటయు[3] నీతనికిని జైత్రపాలునికిని శాత్రవమేర్పడుటకునొక కారణమగును. మరియును రుద్రదేవుని రాజ్యాంత్యకాలమునందతనితమ్ముడగు మహాదేవరాజు కొంతయశాంతిని గలిగించెను.[4] స్వరాజ్యవిస్తరణకాంక్షియై, కంటకమువలెనున్న కాకతీయరాజ్యము నెప్పుడు కబళింతుమాయని వేచియున్న జైత్రపాలుడీ యదనును గనిపెట్టి యనుమకొండరాజ్యముపై దాడివెడలెను. అప్పుడు జరిగినయుద్ధములో కాకతిరుద్రదేవుడు మరణించియుండును. ఈతని ప్రశంస శా. శ. 1117 కు సరియగు 1196 కు పిమ్మట గన్పింపకుండుటచే[5] నీవృత్తాంతమా సంవత్సరముననే జరిగెనని యూహింపవచ్చును.

ఇదియిట్లుండ శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు తామిటీవల ప్రకటించిన "కాకతీయాంధ్రరాజ యుగచరిత్రము" నందు జైతుగి రుద్రదేవునిజంపెనని వర్ణించినది "అతిశయోక్తి"యు, "నింద్యము" నని వ్రాసినారు[6]. కాని యదేగ్రంథమున వారే యీ యూహను పూర్వపక్షము చేసికొనిరి[7].

III

జైత్రపాలుడు యుద్ధములో సంహరించిన త్రికలింగరాజెవడు? అను ప్రశ్నకిటుపై సమాధానము నొసగవలసియున్నది. ఈ సందర్భమున ముఖ్యముగ గమనింపదగినవి రెండువిషయములు గలవు. అందు మొదటిది జైతుగి పై త్రికలింగరాజును చంపి యతనిరాజ్యమును వశపరచుకొనెననునది. రెండవవిషయము జైతుగిచే కారాగారమునుండి విడిపింపబడిన గణపతి కాకతీయగణపతిదేవుడే యని పండితాభిప్రాయమైయుండుట. అగుచో పై త్రికలింగరాజు రుద్రదేవుడు కాజాలడు. అట్లనుటకు రెండు ప్రతిబంధకములు గలవు. రుద్రదేవుడు త్రిలింగ లేక తెలుగుదేశమున కేలికయని పైఠానుశాసనమున జెప్పబడియున్నాడు. అతనికి త్రికలింగరాజబిరుదమున్నటు లెచ్చటను చెప్పబడలేదు. అంతియగాక రుద్రదేవుని మరణానంతర మతనిరాజ్యము జైతుగిచే నాక్రమింపబడక నతనితమ్ముడగు మహాదేవరాజుచే పాలింపబడెను. ఈ కారణములను బట్టి పై త్రికలింగరాజు మహాదేవరాజే యగునని నే నిదివరలో వ్రాసియుంటిని. ఈ యూహ క్రిందియాధారములుకూడ గలవు.

(1) జైతుగి కాకతీయరాజులలో రుద్రదేవ మహాదేవ గణపతిదేవులకు సమకాలికుడు[8]. అందు రుద్రదేవునితో బోరి యతనిని చంపి, యీ జైతుగి గణపతిదేవుని బంధవిముక్తుని జేసెనని యిదివరలో చెప్పియుంటిమి. అప్పుడీయిర్వురు కాకతీయరాజులకును నడుమగల మహాదేవరాజుతోగూడ జైత్రపాలుడు యుద్ధముచేసియుండుట అసంభవము కానేరదు.

(2) మహాదేవరాజు మూడు సంవత్సరముల కాలమే రాజ్యముచేసి మరణించుటచే[9] నది హఠాత్సంభవమేయని తోచుచున్నది.

(3) స్థానికగాథలయందును, ప్రతాపచరిత్ర సోమదేవరాజీయాదులందును గూడ మహాదేవరాజు యాదవరాజధానియగు దేవగిరిని మూడుమాసములు ముట్టడించి, యచటజరిగిన "యసమగజయుద్ధము"న మరణించెనని చెప్పబడియున్నది.[10] గణపతిదేవునినాటి గారవపాడు తామ్రశాసనముగూడ పై దేవగిరి ముట్టడిని పేర్కొనుచున్నది.[11] దీనినిబట్టి యీ ముట్టడిలో నప్పటియాదవరాజగు జైత్ర

---

1. Ep. Ind. 111. p. 113.

2 Bhandarkar: Early Hist. of the Dekkan. (3rd Edn.) p. 243.

3. కల్యాణీనగరమునుండి ధర్మపురి మంతెనలమీదుగా మాల్యవంతమున కొకగీత గీసిన యెడల నీనాటి కాకతీయరాజ్యపు పశ్చిమోత్తరసీమ యేర్పడును. దానికావల యాదవులుండిరి.

4. ప్రతాపచరిత్రము

5. తెలంగానాశాసనములు. కాక. నం.7.

6. పుట 3౬౮.

7. Ibid పు. 3౭౦.

8. రుద్రదేవుడు 1158-1196 } 1191-1209. జైత్రపాలుడు
మహాదేవుడు 1196-1198 }
గణపతి 1198-1261 }

9. సోమదేవరాజీయము-౩ ఆశ్వాసము.

10. నా "కాకతీయాంధ్ర రాజయుగచరిత్ర విమర్శనము" పుట 52.

11. Ep. Ind. X

పాలుడే మహాదేవరాజును గజయుద్ధమున చంపెనని యూహించుట మిక్కిలి సమంజసముగ నుండునుగదా!

ఇట్లు స్పష్టముగ దెలియదగు నీయంశమును గూర్చి యిటీవల గొన్ని విమర్శనలును, దానితో బాటుగ గొన్ని నూతన సిద్ధాంతములును బయల్వెడలినవి. శ్రీవీరభద్రరావుగారు మహాదేవరాజు రాజ్యముచేయనే లేదని యొకసిద్ధాంతమును ప్రతిపాదించినారు.[12] వారిటీవల ప్రకటించిన "కాకతీయాంధ్రయుగచరిత్రము"ను విమర్శించుచు "అ. రా." యను మరియొక పండితులు నీయూహ నామోదించినారు.[13] శ్రీ కుంపూరి ఈశ్వరదత్తుగారు పైరానుశాసనమునందలి త్రికళింగరాజు కాకతిమహాదేవరాజు కాజాలడని వ్రాసినారు.[14] ఈపండితుల యూహలన్నియు విమర్శార్హములై యున్నవి.

శ్రీవీరభద్రరావుగారు మహాదేవరాజు రాజ్యముచేయనేలేదనుటకు జూపిన కారణము మిక్కిలి బలహీనమైయున్నది. అతడు తన యన్నయగు రుద్రదేవునికాలమున దిరుగుబాటుచేసెననియు, నంతట నీసోదరులిర్వురకును యుద్ధముజరిగెననియు, నందు మహాదేవరాజు రుద్రదేవునిచేజంపబడెననియు వీరిసిద్ధాంతము. దీనికి స్థానికచరిత్రము, ముఖ్యముగా బ్రతాపచరిత్రము ఆధారమట! ప్రతాపచరిత్రమునందెచ్చటను పై వృత్తాంతము గన్పింపదు. అంతియగాక నాగ్రంథమున మహాదేవరాజు రుద్రదేవుని యనంతరము రాజ్యమునకువచ్చి, మూడేండ్లు పరిపాలనమొనర్చెనని చెప్పబడియున్నది. ఇట్లు ప్రతాపచరిత్రమునకే గాక శ్రీవీరభద్రరావుగారి సిద్ధాంతము శాసనములకుగూడ విరుద్ధముగనేయున్నది. కాకతీయులశాసనము లనేకములు మహాదేవరాజు రాజ్యముచేసెనని స్పష్టముగ దెల్పుచున్నవి. అంతియగాక రుద్రదేవుని రాజ్యము క్రీ. శ. 1196 లో నంతమయ్యెననియు, గణపతిదేవుని రాజ్యము 1198 లో ప్రారంభమయ్యెననియుం వీరి నిర్ణయము.[15] ఇది వాస్తవమేయై మహాదేవరాజు రాజ్యముచేయకనే మరణించి యుండినచో క్రీ. శ. 1196–1198 నడుమగల కాలమున కాకతీయరాజ్య మరాజకమై యుండెనా? మరియును శ్రీవీరభద్రరావుగారే తమ నూతనగ్రంథమున నొకచోట[16] రుద్రదేవుని యనంతర మతని సోదరుడగు మహాదేవరాజు "౧౧౯౬ నుండి ౧౧౯౮ వ సంవత్సరమువరకును బరిపాలనముచేసి యాసంవత్సరమున దేవగిరిరాజయిన చైత్రపాలునితో జరిగిన యుద్ధమునందు మృతినొందెను" అని వ్రాసినారు. దీనినుండి వారిసిద్ధాంతము స్వకపోలకల్పితము, నవిశ్వసనీయము నని స్పష్టమగుచున్నది.

మహాదేవరాజు రాజ్యము చేయలేదనుటకు "అ. రా." గారు చూపిన కారణములును వింతగనే యున్నవి. "అతడు రాజ్యమునకు రాలేదనే అభిప్రాయముతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. మిక్కిలి విశ్వాసార్హములయిన ఉప్పరపల్లి, ఏకామ్రనాథ, పాలంపేట శాసనములలో రుద్రుని తరువాత గణపతి రాజ్యమునకువచ్చినట్లు స్పష్టముగా కనబడుతున్నది. పాఖాల, కుందవరంశాసనములలో మహాదేవరాజును గూర్చివ్రాసినది కవుల యత్యుక్తి అని భావించవలెను." అని యీ పండితుని యభిప్రాయము. ఇందిక్రింది భ్రమప్రమాదములు గలవు.

(1) ఉప్పరపల్లి, ఏకామ్రనాథ, పాలంపేట శాసనములు మిక్కిలి విశ్వాసార్హములట. ఇతర కాకతీయశాసనము లన్నిటికంటెను వీనియందుగల విశిష్టతయేమో? అవి "అ. రా." గారి విపరీతసిద్ధాంతమున కనుకూలములని వారేచెప్పియుండుట తప్ప మరియొకకారణ మేమియు గన్పింపదు. అటులే పాఖాల కుందవరము శాసనము లత్యుక్తిపూరితములనుటయు నసమంజసమేయగును. ఈ రెండుశాసనములేకాదు, మల్కాపురగారవపాడు శాసనములును, మరియెన్నియో యితరములును, వాఙ్మయమును, ప్రతాపచరిత్రాదులునుగూడ మహాదేవరాజు రాజ్యముచేసెననియే తెల్పుచున్నవి. వీనినన్నిటినిగూడ నత్యుక్తిపూరితములనియే "అ. రా." గారు త్రోసిపుచ్చ సాహసింతురా?

(2) వీరు "మిక్కిలి విశ్వాసార్హము" లని విశ్వసించెడి ఉప్పరపల్లి, ఏకామ్రనాథ, పాలంపేట శాసనములలోని యేకామ్రనాథశాసనము[17] నందలి 9 వ శ్లోకము రుద్రదేవుని ప్రశంసించుచున్నది. పిమ్మట "తదనుజ గణముఖ్యః" యని ప్రారంభింపబడి 10 వ శ్లోకము మహాదేవరాజునుగూర్చి చెప్పుచున్నది. అటుపై 11 వ శ్లోకములో గణపతి ప్రశంస గలదు. దీనివలన రుద్రునియనంతరము గణపతియే రాజ్యమునకువచ్చెనని యేర్పడుటలేదే! ఈ విషయమున "అ. రా." గారు మిక్కిలి పొరబడిరి.

(3) పాలంపేటశాసనము[18] రుద్రదేవుని యనంతరము కాకతీయరాజ్యమున కపాయముగలిగెనని చెప్పుచున్నది. అందైనను రుద్రునికిపిమ్మట గణపతి రాజయ్యెనని లేదు.

(4) కాకతీయుల చరిత్రమునకు సంబంధించిన యాధారములన్నియు బాహుళ్యముపై మహాదేవరాజు రాజ్యమేలెననియే చెప్పుచుండ దానిని తిరస్కరించుట మిక్కిలి సాహసకార్యమేయగును. శాసనములలో పూర్వీకులను పేర్కొనునపుడు కొందరిప్రశంస మానుటయు గలదు. పెక్కు కాకతీయశాసనములు రెండవబేతరాజునుండియే వంశావళిని ప్రారంభించుచున్నవి. దానినిబట్టి యాతనికి బూర్వముండిన మొదటిప్రోలి, మొదటిబేతరాజులు రాజ్యమేలలేదనుట సమంజసముకాదుగదా! అటులే ఉప్పరపల్లి శాసనములో[19] గణపతిదేవుడు "రుద్రనరేంద్రసుపుత్రుండును" అని వర్ణింపబడినాడు. ఇతరాధారములన్నియు నతడు మహాదేవరాజు పుత్రుడనియే చెప్పుచున్నవి. అప్పుడు పై యుప్పరపల్లి శాసనము "మిక్కిలి విశ్వాసార్హ"మని యెంచుట హాస్యాస్పదమగును గదా!

ఇక మిగిలినది జైతుగిచేచంపబడిన త్రికళింగరాజు కాకతిమహాదేవరాజు కాదను శ్రీ ఈశ్వరదత్తుగారి వాదము. ఇట్లనుటకు వీరు పేర్కొనినకారణము మహాదేవరాజునకు త్రికళింగరాజబిరుదము లేకుండుటయే. అయినను పైసమన్వయము నీక్రిందికారణములచే సమర్థింపవచ్చును.

(1) త్రికళింగరాజ బిరుదము తూర్పు గాంగులకును, చేదిహైహయులకును నుండిన

---

12. "కాకతీయాంధ్రరాజయుగచరిత్రము" పుట ౩౮౦.

13. ప్రతిభ. సం I–సం. i.

14. ఆం. సా. ప. ప.

15. "కాకతీయాంధ్రరాజయుగచరిత్రము" పుటలు ౨౩౬, ౩౮౩.

16. Ibid. పుట ౩౩౯.

17. Ind. Ant. XXI. p. 200

18. Hyd. Arch. Sur. No. 3.

19. Ibid. 27–28 పంక్తులు.

మాట నిజమే. కాని వారిలో నెవడైన నొక రాజు యాదవజైత్రపాలునిచే జంపబడెననుట కాధారములేవియు గానరావు.

(2) కళింగమున నుత్తరకళింగము, మధ్యకళింగము, దక్షిణకళింగము నను విభాగము లుండెడివి. తూర్పుగాంగు లీమూడుభాగముల పైనను గూడ తమయధికారమును నెరపనప్పుడు సహితము "త్రికళింగాధిపతి" బిరుదమును వహించిరి. అట్లే చేదిరాజులును కళింగమునకొంతభాగమునే యేలినను పై బిరుదముతోడనే వ్యవహరింపబడిరి. దక్షిణమున కళింగదేశమునకు గోదావరీనది సరిహద్దుగ నుండెను. కాకతిరుద్రుని శాసనములు ద్రాక్షారామమునందుండుటచే[20] నాప్రాంతి మతనిచే జయింపబడెనని తెలియుచున్నది. అగుచో రాజమహేంద్రవరమునుండి ద్రాక్షారామమువరకునుగల కళింగదేశభాగము మహాదేవరాజునకు సంక్రమించియుండును. ఈవిధమున చేదిగాంగరాజులవలెనే యితడుగూడ కళింగదేశపాలకుడగుటచే త్రికళింగాధిపతి యగును.

(3) అంతియగాక ద్రాక్షారామమున తూర్పుగాంగుల శాసనము లెన్నియో గలవు. రుద్రునికాలమునకే కాకతీయరాజ్య మిచటికి విస్తరించియుండుటచే గాంగులకును కాకతీయులకును నిచట సంఘర్షణ జరిగియుండుట కవకాశ మేర్పడెను. పూర్వ మొకరాజు తన శత్రువును ధిక్కరించుటకై యతనిబిరుదములను తాను వహించు టాచారమైయుండెను. అట్లె తూర్పుగాంగులను ధిక్కరించుటకై కాకతిమహాదేవరాజు వారి త్రికళింగరాజ బిరుదమును తాను గైకొనియుండవచ్చును.

ఈ చర్చనుబట్టి కాకతిమహాదేవరాజు రాజ్యముచేసెననియు, నతడు దేవగిరిని ముట్టడించెననియు, నప్పుడు జరిగినయుద్ధమునందు యాదవజైత్రపాలు డతనిని చంపెననియు స్పష్టమగుచున్నది.

IV

ఇక మిగిలినది గణపతిదేవుని జైత్రపాలుడు బంధవిముక్తుని చేసినవిషయము. ఈగణపతిమహాదేవరాజపుత్రుడును, కాకతీయరాజులలో నగ్రగణ్యుడునునగు గణపతిదేవుడేయనిపండితులందరు నంగీకరించియున్నారు. అగుచో నితనిని చెరబెట్టినవారెవరు? జైతుగి యితని నేల విడిపించెను? గణపతి చెరలోనుండిన స్థలకాలములేవి? అనుప్రశ్నలు బయల్వెడలుచున్నవి.

పెదతండ్రియగు రుద్రదేవుడే గణపతిని చెరబెట్టెనని శ్రీవీరభద్రరావుగారి యభిప్రాయము.[21] అందులకు వారు చూపెడికారణము గణపతి తనతండ్రి మహాదేవరాజుతోజేరి తిరుగుబాటుచేయుటయే. ఈ వృత్తాంతమే యాధారమునందును లేకుండుటచే విశ్వసనీయముకాదు. గణపతిదేవుని శాసనములెన్నియో రుద్రదేవుని పెక్కువిధముల పొగడుచున్నవి. ఉప్పరపల్లిశాసనమునం దతడు "రుద్రనరేంద్రసుపుత్రుండును" అని వర్ణింపబడినాడు. దీనిని బట్టి వారిద్వరకునుగల యనుబంధము స్పష్టమగుచున్నది. ఇంతకంటెను జైతుగియే గణపతిదేవుని చెరబెట్టెననుట సమంజసముగనుండును. మహాదేవరాజును జంపి యనంతరవారసుడగు గణపతిదేవుని చెరబెట్టినచో నరాజకమై కాకతీయరాజ్యము విధ్వంసమగుటయు, తనమార్గము నిష్కంటకమగుటయు జరుగనను నుద్దేశముతోడనో, లేక తమయేలికను బందీకృతునిజేసినచో కాకతీయరాజ్యప్రజలు యాదవుల యధికారము నంగీకరింతురను నుద్దేశముతోడనో జైత్రపాలు డట్లు చేసియుండవచ్చును. అంతియగాక నటు రుద్రుడు నుగాక నిటు శత్రురాజ్యపాలకుడును, మహాదేవరాజహంతకుడునగు జైత్రపాలుడును గాని చో గణపతిదేవుని చెరబెట్ట నవసరముగలవారింకెవ్వరును గన్పింపరు. జైతుగి గణపతిని విడిపించెనని యున్నదిగాని పైరాను శాసనములో నతనిని చెరబెట్టెనని లేదని శ్రీ ఈశ్వరదత్తుగారి మరియొకయాక్షేపణ. కాని యా శాసనముననే జైతుగి గణపతిని చెరబెట్టెనని యూహించుట కవకాశము గలదు. అందు జైతుగి "కరుణావరుణాలయః" అని వర్ణింపబడినాడు. దీనినుండి యతడు గణపతిపై కరుణించి యతనిని బంధవిముక్తునిజేసెనని చెప్పవచ్చునుగదా. ఎవరోమరియొకరు చెరబెట్టగా జైతుగి గణపతిపై కరుణించెనా? అట్లనుట కాచెరబెట్టినవారెవరో తెలియుట లేదు. అందువలన మహాదేవరాజును జంపి జైతుగి యతనితనయుడగు గణపతిదేవుని చెరబెట్టి, కొంతకాలమైనపిమ్మట బంధవిముక్తిని చేసెనని చెప్పుటయే సమంజసముగనుండును.

గణపతిదేవుడు చెరలోనుండిన దెచ్చట? అనునది మరియొకప్రశ్న. జైత్రపాలుడే యతనిని చెరబెట్టెనని పైన చెప్పియుంటిమి. అట్టియెడ కాకతీయులకు ప్రబలవిరోధియగు జైత్రపాలుడు గణపతిదేవుని నాంధ్రదేశముననే చెరయందుంచుట సంభవముకాదు. అట్లైనచో శత్రురాజులందరను పారదోలి కాకతిరాజ్యలక్ష్మి నకాలప్రళయమునుండి కాపాడిన రేచర్లరుద్రసేనాని మున్నగువారలు గణపతిదేవుని వెంటనే విడిపించియుందురు. అంతియగాక జైత్రపాలు డంత తెలివితక్కువవాడై యుండడు. కాన గణపతిదేవుని కారాగృహనివాసము ఆంధ్రదేశమునగాదనియు, బహుశః దేవగిరిలోనై యుండుననియు చెప్పవచ్చును. మరియును పాలంపేటశాసనములో రుద్రదేవుని మరణానంతరము కాకతీయరాజ్యముపై నెందరో శత్రురాజులు దండెత్తివచ్చి దానిని విధ్వంసముజేయ యత్నింప, రేచర్లరుద్రుడు వారిని పారదోలెనని చెప్పబడినది. ఈ శాసనమున పైయుపద్రవములు జరిగినకాలమునం దెవరు రాజుగనుండిరో చెప్పబడలేదు. గణపతి యాకాలమున రాజుగనుండి, స్వదేశముననే యుండినచో యీవిప్లవములుజరుగుట సంభవము, ఒకవేళ జరిగినను వానిని వర్ణించునపుడు గణపతిప్రశంస వచ్చియేయుండును. ఇదియు నాకాలమున గణపతి దేశమున లేడనియే సూచించుచున్నది.

గణపతిదేవుడు చెరలోనుండినకాల మేది? మదరాసుశాసనశాఖవారు రీరాజు మొట్టమొదటి శాసనము క్రీ. శ. 1209 నాటిదనియు, నందతని 10 వ రాజ్యవత్సర మున్నదనియు, నంతకు బూర్వపుశాసనము లేవియు గన్పింపకుండుటచే క్రీ. శ. 1198–1209 నడుమ గొంతకాల మీతడు చెరయం దుండియుండవలెననియు నూహించియున్నారు.[22] కాని యీ వృత్తాంతము నింతకంటెను తక్కువకాలమునకు దీసికొనిరావచ్చును. నైజాం రాజ్యమునందలి పిల్లలమఱ్ఱిగ్రామములోని శా. శ. 1124 నాటి యొకశాసనమునందు గణపతిదేవునిరాజ్యము "శమితసకలోపప్లవపారిధరాజ్యం" అని వర్ణింపబడినది.[23] ఇంతవరకు నిదియే గణపతినాటి మొదటి

20. S. I. I, IV.

21. "కాకతీయాంధ్రరాజయుగచరిత్రము" పుట ౩౦౦.

22 M.E.R. 1906 part II. p. 80.


23. తెలంగాణాశాసనములు, కాక.నం.9 పుట 29. 34–35 పంక్తులు.

శాసనము. దీనినిబట్టి యీ రాజు కారాగృహ నివాసము క్రీ. శ. 1198 లో మహాదేవ రాజు మరణించిననాటినుండి యీ శాసనకాలమగు క్రీ. శ. 1202 వరకునుగల నాలుగేండ్ల కాలమునందైయుండునని తెలియుచున్నది. ఈ శాసనమున పేర్కొనబడిన ఉపప్లవములు పాలంపేటశాసనములోని శత్రురాజులవిజృంభణమునకే సూచనలని చెప్పవచ్చును. వీనిప్రశంస 1202 నాటి యీ శాసనమునందుండుటచే నీవిప్లవము లాసంవత్సరమునకో, యంతకు గొంచెముముందుగనో జరిగెననియు నూహింపవచ్చును.


పైన చర్చింపబడిన విషయములనుబట్టి జైత్రపాలుడు కాకతి మహాదేవరాజునుగూడ జంపెననియు, నతనిపుత్రుడగు గణపతిని చెరబెట్టి క్రీ. శ. 1202 ప్రాంతమున కరుణించి విడిచెననియు చెప్పవచ్చును.



దాగుడు మూత —శర,—



హరిజనవార్షికోత్సవము, గుడివాడ



హరిజన భోజనవసతిగృహము, తణుకు





కాకినాడ హరిజనబాలికావసతిగృహ విద్యార్థినులు

మైలాపూరు యువతీసమాజము, తృతీయవార్షికోత్సవము



మహాలక్ష్మీ పఠన మందిర చతుర్థవార్షికోత్సవము, గుంటూరు





మైలాపూరు యువతీ సమాజముయొక్క నూతనభవన ప్రవేశోత్సవము



చెన్నపురి సేవాసదనమందు స్థానిక మహిళాసమాజముయొక్క 11-వ సమావేశము

శరీరయజ్ఞము

[క్రీ. శ. 1561-1562 ఏండ్లనాటి చరిత్రకు సంబంధించిన నవల]

కథకుడు: విద్వాన్ టి. ఆర్ముగం పిళ్లై

హుమయూన్ చక్రవర్తి మరణించునప్పు డక్బరు పదుమూఁడేఁడుల యర్భకుఁడు. ముక్కుపచ్చ లారని యా పిన్నవయసుననే యతఁడు తన గురు వగు బహరాంఖానుని సాయమున సికందర్ షా, అడాలీ, విక్రమాదిత్య బిరుదనాముఁ డగు హీమూ మొదలగు ప్రబలశత్రువర్గమును రూపుమాపి తనతండ్రిసింహపీఠిక నధిష్ఠించెను.

బహరాంఖానుఁ డక్బరు పదునెనిమిదేఁడులవయస్కుఁ డైనప్పుడు కూడ తన నిరంకుశాధికారమునఁ గొన్ని యత్యాచారములచేత నతని మనస్సును నొప్పించుచుండినందున చక్రవర్తి రాజ్యవ్యవహారములను స్వయముగ స్వతంత్రించి నడుపనారంభించి, తత్సంకల్పమునకుఁ దొలిపూజగ బహరాంఖానుని మక్కా ఫకీరుగ నొనర్చెను.

అట్లు స్వతంత్రించిన అక్బరుపాదుషా పాలనమును సహింపక మాళవము నేలుచుండిన బాజ్ బహాదూరనెడి వాఁడు తిరుగుఁబాటు సూపి చెలరేఁగెను. ఆతని నణఁగఁద్రొక్కుటకు ఆదంఖాన్ అనెడు తన సరదారు నొక్కనిఁ బంపఁగా నతఁడు సారంగపురము సమీపమున బాజ్ బహాదూరును సంపూర్ణముగ నోడించి, మాళవముఖ్యనగరమగు ఉజ్జయినీ పట్టణమును జేరుకొనియెను.

బాజ్ బహాదూరున కొక హైందవ భార్య రూపసి, రూపమతియనునది కలదు. ఆమె కోటతలుపులుమూసికొని యాదంఖాను నెదురించి పోరెను. ఆతఁ డా ప్రహరిగోడ నొకచోఁ బగిల్చి యాశిథిలములచే నగడ్తఁ బూడిచి యశ్వారూఢుఁడై పురప్రవేశ మొనర్చెను!

రాణి రూపమతీదేవి ధైర్యసాహసములు తాన చూచి యాశ్చర్యచకితుఁడైన యాదంఖానుఁడు తిన్నఁగ నామె రాణివాసముఁ జొచ్చి తన్నుఁ బరిణయ మాడినచో నామె రాజ్ఞీపదవిని స్థిర మొనర్చెదనని యామెకుకబురంపెను. రూపమతి వాని బారినుండి విమోచన మందు మార్గ మెఱుఁగక నాఁటిరాత్రికి రమ్మని చెప్పి పంపెను.

నిర్దిష్టసమయమున కాతఁ డత్యంతోత్సాహపరవశుఁడై యంతిపురికేగుదెంచి రాణిగారున్న గదిలోనికి వెళ్లెను. హంసతూలికాతల్పమున రాణి సాలంకృతయై మేలి వెలిచీరముసుఁగిడియొక ప్రక్కఁ గొరగికూర్చుండి యాతనిరాకకై యత్యంతసంతోషమునఁ బ్రతీక్షించుచుండినట్లు వ్యక్తముకాఁగా నాదంఖానుఁడు తన నోము ఫలించెనని యుబ్బిళ్లూరుచు, బిరబిర వెళ్లి యామె ప్రక్కన కూర్చుండెను.

పాప, మా మెరు సిగ్గధికము కాఁబోలును, మౌనముగా నుండెనని సరసంపు హావభావములు వ్యక్తపఱచుచు నామెముసుఁగును స్వతంత్రించి తీసివైచినాఁడు. రూపమతీదేవి విషపానము చేసి చచ్చియుండెను!

* * *

హుమయూన చక్రవర్తి కనేక భోగస్త్రీ లుండిరి. వారిలో మాహం అంగా యనునామె యగ్రగణ్యా.



ఆమెయొక్క అపత్య మాదంఖాన్ సరదారుఁడు. కావున నక్బ రాతని మిక్కిలి విశ్వాసపాత్రుఁడనియే నమ్మి యుండువాఁడు. అదియుఁగాక మాహం అంగా తన పాలకజనని కావున నామెపుత్రుఁడు తన కత్యంతము కూర్చువాఁ డని యెంచియుండెను. ఆదంఖానుఁడు గొప్ప శూరుఁడు. కావున నాతఁడు పాదుషావారి విశ్వాసమున కెంతయుఁ దగినవాఁ డనియే యనవలయును. మాళవదేశమును జయించినాఁడు కావునఁ దాత్కాలికముగ రాజప్రతినిధియై రాచకార్యములఁ జూడ నారంభించెను.

అక్బరుపేర శాసనము లనేకము సృష్టింపఁబడెను. రాష్ట్రమున విప్లవకారుల రూపుమాపవలయు నని ఆదంఖానుఁడు చేయ లసిన సమస్త శాసనములను జేసి యాచరణ కుంచెను. ధర్మవ్యవస్థను జక్కఁగా నెలకొల్పవలయు నని, దయాదాక్షిణ్యములులేక, స్త్రీవృద్ధ శిశువివక్షలేక, విద్రోహులని యనుమానమున్నంత మాత్రమునఁ బూర్వాపరవిచారణ లేక వారి నందఱ నతిదారుణముగఁ జిత్రవధ గావించెను. న్యాయాచరణ మను నెపమున నాతఁ డొనరింపని యక్రమములు లేవు

రాజద్రోహు లని పరిగణింపఁబడినవారిలో నుజ్జయినీనివాసి యగు విష్ణుపండితుఁడను యువకుఁ డొక్కఁడు. ఆతఁడొనర్చిన విద్రోహమేదియో విస్పష్టపడలేదు. కాని యాతని వ్రాలున్న లేఖ యొక్కటి బాజ్ బహాదూరునింట లభించినదే గొప్ప నేరముగ నిశ్చయింపఁబడినది.

సింహావేదికపై సుఖాసీనుఁ డయి నిండోలగమున్న రాజప్రతినిధియెదుట పెడరెక్కలు విఱిచికట్టఁబడిన విష్ణుపండితుఁడు నిలువఁబెట్టఁబడెను. నిమ్మపండువంటి మైచాయ; సుందరమైన విగ్రహము; చెక్కితీర్చినట్లుండు నవయవస్ఫూర్తి; నూనూఁగుమీసలు; చక్కని బ్రాహ్మణతేజ ముట్టిపడుచుండ నాతఁడు భగవత్సాక్షిగఁ దానెట్టివిద్రోహులతోడను జేరియుండలేదని ప్రమాణ మొనర్చెను.

దొరకిన జాబువిషయమై ప్రశ్నింప నతఁడు చిఱునవ్వు దొలఁకాడుచుండఁ దానా తేదీనాఁ డుదయపూర్వమున నవోఢయైన తన భార్యతోఁ దొలికూటమిసంబరమున మునిఁగి యుంటి ననియు, మానవుని జీవితమున నట్టి మహదానందదాయకమయిన వేళ నట్టి విద్రోహములనైనఁ దలఁపెట్ట నవకాశ మేర్పడుట హాస్యాస్పదమనియు నుగ్గడించి, తానట్లు చెప్పికొనవలసివచ్చినందుకు యువకులకు సహజమైన సిగ్గును వ్యక్తపఱచు నొక్క చిన్నినవ్వు నవ్వెను.

ఆ నవ్వు తురుష్కునకుఁ గనుఁ గ్రుచ్చెను. "కాఫిరు" లెవ్వరుకాని తన యెదుట నవ్వుటయన్న నది తనవ్యక్తిగౌరవమునకును, నుద్యోగగాంభీర్యమునకును లోపమును సూచించునని వాని నిశ్చితాభిప్రాయము. రాజభీతి లేమిచే వా రట్లు ప్రవర్తించుచుండిరని యాతని మతము.

బొమలు ముడివడ ఖయిదీని గుండె లవియునట్లు తీవ్రదృక్కుల చూచి "జాబులోని నీ సంతకమున కేమందువు?" అని ప్రశ్నించెను.

"అది నా పేరుమాత్రమే సంతకముమాత్రము ముమ్మాటికిఁ గాదు"

"ఏమి తెలివి! అందున నేమిభేద మున్నది? వ్యక్తపఱుపుము."

తన కెంతమాత్రము భయములేదనుకొని యాపాఱుఁడు చాపలమునఁ గొంత యధికప్రసంగము చేయుటకు సాహసించెను. నిరంకుశరాజిత్వము తనకు బాసటయై యుండఁగా నక్బరుసార్వభౌముని సామ్రాజ్యమునఁ దా నెవ్వరికి భయపడవలయును? అందున నీతఁడిట్టి తెలివిని సంప్రశ్నించుచుండెను. కావున ముందువెనుక లాలోచింపక "ఈ మాత్రపుఁ దెలివిడి ఇచ్చట మూఁగియున్న నీ ముష్కరసభ కున్నఁదేని నీ కేసరువుపెట్టఁగలఁడు. అడిగి చూడుము." అని ప్రతివచన మాడెను.

ఆదంఖానున కంతమాత్రమున నసహ్యమయ్యెను. దేహ మంతయు వేయితేళ్లు కుట్టినట్లు మండిపోయినది. కన్నులు నిప్పుకలు గురియ "ఛీ, కాఫిరుగాడిదా, నోరుమూయుము. నీ బొంకటక్కులు నాయెదుట విప్పకుము. ఎవరి తెలివి యెవరి నేమి చేయునో తెలిసికొందువు, కానిమ్ము" అని, సేవకులకు "ఈ సూకరమును చెఱయందుంపుఁడు. తరువాత వీని పని చూచెదము." అని యాజ్ఞాపించెను. ముష్కరులగు తురుష్కులాతని బిరబిర నీడ్చికొని వెళ్లుచుండ సచివుఁ డొక్కఁడు "ఆతని మాటల యాథార్థ్యము గనుఁగొనుట కెంతసేపగును? ఆతని భార్యనో, బంధువులనో యడిగినఁ జాలదా?" అని యుపపాదనము చేసెను.

"దర్యాప్తు చేసి చూడుఁడు. వాఁడ సత్యవాది యనియే తీర్మానము కాఁగలదు."

అట్టి దర్యాప్తేదియు జరుగలేదు. మరునాఁటి సంజకడ విష్ణుపండితుని భార్య, ఇందిరాదేవి యాదంఖానుని దర్శించెను. "ప్రభూ, నా పతి నిరపరాధి. రాజద్రోహ మొనర్పఁడను దలపెట్టి యెఱుఁగఁడు. దైవసాక్షిగ నేను ప్రమాణ మొనర్చుచున్నాను ఆ జాబులోని తారీకున నామగఁడు నా తల్లిగారింట నుండెను. ధర్మదాతలు నా పలుకులను విశ్వసించి నా భర్తను విడిపించి రక్షింపుఁడు." అని యతిదీనముగ రెండుచేతులు సాఁచి వేడుకొనియెను.

అశ్రుకణవిభాస్వంతమయిన యా సుందరకపోలములఁ జూచి, వెడఁద కందోయి సొంపు నెంచి, తరుణారుణాధరబింబమును బెకల్చుకొని వచ్చుచుండు మల్లెమొగ్గవంటి దశన కాంతులఁ గని యాదంఖానుఁడు నిస్పృహుఁడై కొంతసేపట్టె తెప్పవేయక నోరు దెఱచుకొని తేఱిపాఱఁజూచుచుండెను. అనిర్వాచ్యమైన మందహాస మొక్కటి యిగురెత్తి వాని పెదవులనడుమ నిటునటు దుందుడుకు సేయ నారంభించెను. క్షణక్షణమున కాతని నేత్రద్వయ మా సౌందర్యరాశి గొల్పుచున్న మిఱుమిట్లచేఁ గాఁబోలు దిగ్భ్రమ సూచింపుచుండెను. ఎట్టకేల కాతఁడు,

"కాంతామణీ, నీ మగఁడు దోషియేయని ఋజువొనర్చు ప్రబల సాక్ష్యమున్నది. దానిని నీవ చూడు" మనుచు లేచి సమీపముననున్న యొక బీరువా తెఱచెను. అందొక లేఖ నెత్తి యంచలి "చేవ్రాలు" మాత్ర మగపడునట్లామె కట్టెదుట దానిని బట్టి "ఈ పేరెవ్వరిదో చదువుము" అని నుడివెను.

బాష్పధారాప్లావితమైన వదనారవిందమును దుడిచికొని ఇందిర తోడనే "పేరుమాత్రము నా మగనిదే కాని వ్రాలుమాత్ర మాతనిది కానేరదు. లోకమున నెందఱు విష్ణుపండితులు లేరు?......" అని విస్పష్టముగఁ జెప్పెను.

ఆదంఖానుఁ డొక్క వికటవికృత హాస మొనర్చెను. సంపూర్ణచంద్రసన్నిభమయిన ఆమె వదన పుండరీకమును గబళించివైచెదునట్లుచూచుచు నిలుచుండెను. ఆ చూపుల యంతరార్థ మామె కవగతము కాలేదు. సహజముగ స్త్రీజనమునకు ప్రకృతిలో నట్టిచూపులయందే విపత్తిమిడియున్నదో యెఱుకతట్టుట కలదు. తా నొక్క యగాధమయిన భయంకర వాపీతటమున నొంటికాలిపై నిలిచియుంటి నని యామెకు తట్టెను. దేహ మాపాదమస్తకము కంపించిపోయెను. వాని కపటదృష్టి యువతీజనప్రాణాధికమైన జీవనసర్వస్వమును గబళింపఁగోరుచుండెను.

"అనుపమాంగీ, నీ వచనముల విశ్వసించితినేని విష్ణుపండితుఁడు విమోచితుఁడే. కాని..... "

"విశ్వసింప కేల పోవలయును? నా మాటలలోని యాథార్థ్యమును బలపఱచుటకు మా బంధుకోటి యున్నది."

"బేలా, నా కొక్కనిసాక్ష్య మేల కావలయును?" అని నర్మగర్భముగఁ గనుఁగొని "వలచితినేని, నీ మాటలను నమ్మకున్నను, నీకొఱకై యీ వ్రాలు నీభర్తది కాదని యొప్పుకొందును."

పాప మాయువతి కాతని పలుకు లర్థము కాలేదు. కాని యాతని ప్రవర్తన మతివిచిత్రముగ మాత్రము వ్యక్తమగుచుండఁగా నామె బాష్పసిక్తనయనములు కొలఁదిదృష్టుల నిరోధించుచుండ నట్లే కొయ్యవాఱి నిలుచుండెను.

"మోహనాంగీ, ఇదిగో — ఇటు చూడుము. నీ ప్రాణేశ్వరుని యసువులను నీ సుందరకరారవిందములయందుంచెదను. నీ యిష్టము, దాని నేమయినఁ జేసికొనుము. నాశనముచేసెడు నిర్దయాత్మువు కా ననుకొందును." అని తన స్వాధీనమున నున్న మార్దవ మంతయుఁ గేంద్రీకరించికొని యల్లనల్లన వహింపుచుఁ దనకున్న ప్రసన్నభావము నంతయుఁ బ్రదర్శించి యామెను మిక్కిలి సమీపించెను.

ఇందిర వానిసామీప్యమును గుఱుతించులోపున నాగుఁబామువలె వాని దక్షిణహస్త మామె మేఁగౌనునఁ బ్రాఁకులాడెను. కెవ్వున నొక్క చావుకేక వైచి యాసాధ్వి విలవిలఁ దన్నుకొని వానిచేతిని విదల్చివైచి దూరముగఁ బాఱిపోయెను.

తన మనోరథ మీరీతి భగ్నము కాఁగా నవమానకశాఘాత బాధితుఁడై కోపానల జ్వాలలు ప్రజ్వరిల్ల నాతఁడు కర్కశస్వరమున "మఱొక్కసారి బిగ్గఱగనైన నూపిరి విడిచితివా నీ మగనికండలు గోసి కాకులపాలఁ బడవైచెదను. జాగ్రత్త సుమా" అని

క్రౌర్య ముట్టిపడ కఠినముగ గద్దించెను.

"నన్నావలికి పోనిండు" అని యిందిర ద్వారము వరకుఁ బరువిడెను. ఆదుష్టుఁ డేదియో తోఁప వెనుక నుండి యదలించి తఱుమువానివలె "అసత్యవాదినీ, నవిట్టి యబద్ధముల నాకడఁ జూపరాకుము. పొమ్మావల" అనుచుండెను. ఆమె వానిమాటలను వినిపించుకొనక తనదారిని తాను వెళ్లెను.

ఆమె యిలు సేరుటయే తడవుగ రాజభటుఁ డొక్కఁడేతెంచి "మఱునాటి వఱువాత విష్ణుగుప్తుఁ డురితీయింపఁబడు"నని రాజాజ్ఞఁ జదివి వినిపించి వెళ్లెను.

విశ్వ మంతయు నా సతీమణికి గాఢాంధకారమయమయి కన్పట్టెను. ఇఁకేమున్నది? తన ప్రాణాధికుఁడైన పతిదేవుఁ డిఁక లేఁడు. ఆమెలోని జీవనజ్యోతి యాఱిపోవును. ఆపై లోకమునఁ దన బ్రదుకు సర్వశూన్యమై పోవును.

అంతలో నామెకు మఱొక్క యాలోచన స్ఫురించెను. "పాణిగ్రహణము దొట్టి దృఢతమానురాగముతోఁ దన్ను సౌఖ్యాంబుధినిఁ దోప్పఁదోఁగఁజేసినయాతనితో సహగమన మొనర్చి యేల వెన్నాడరాదు? ఇదియే చక్కని యుపాయము."

అట్లామె యానాఁ డంతయు జలమయిన ముట్టక ఉపవసించి, సాయంసమయము కాఁగా నొకపరిచారికను వెంటఁబెట్టుకొని తనమగఁ డున్న చెఱసాలకడ కేఁగెను.

కారాగృహాధికారికిఁ దన్నెఱిఁగించుకొని తన జీవితేశ్వరుని గడసారి చూచిపోనిమ్మని వేఁడెను. కారాపతియుఁ గొంతసే పాలోచించి నిరాకరించునట్లు తన కేయుదనపు టుత్తరువును లేమి చేనామెను విష్ణుపండితుఁ డున్న భూగర్భస్థమైన గదిలోఁ బ్రవేశపెట్టెను.

ఇఁకఁ గొన్ని గంటలలో మృత్యువు వాతఁబడకతప్పదని సంపూర్ణముగ నెఱిఁగిన యాపాఱుఁ డాపాదమస్తకము పాలిపోయి జీవచ్ఛవమై పడియుండెను. తన నిర్దోషత్వముతో ధన యౌవనములు, నాత్మవిశ్వాసము ముప్పిరిగొన్నప్పు డాత్మగౌరవముఁ గాపాడుకొనుటకై చాపలమున నిసుమంత యధికప్రసంగము గావించి రాజప్రతినిధికోపాగ్నియందు శలభప్రాయుఁడై పాతికేఁడు లయిన నిండని పసితనమున నకాలయమునినోటఁ బడవలసివచ్చెనుగదా యని చింతచేఁ గుమిలిపోవుచుండెను. ఆనాఁ డరిభీకరుఁ డగు నాదంఖానుని ధ్వణీకరించి యాత్మగౌరవమును గాపాడుకొనఁ దెగింపుతో నిట్ట నిలిచిన చట్రాతిగుండియ జన్నిగట్టాతఁడు నేఁడు కాఁడు.

నిష్ఫలకోపమున మాటిమాటికిని గఱవఁబడి కాటులువడి కందిపోయిన పెదవులును, నిష్ప్రయోజనమైన తన జీవితగాథను దలఁచి తలఁచి యుద్వేలావేగమున నూడఁబెఱికికొని శేషించి చెల్లాచెదరై ముఖమండలమును గప్పియున్నట్టి కేశములును, నాసన్నమరణమునకై భయముపడి పొరలాడి పొరలాడి పీలికలుగా నయిన వస్త్రములును, ధూళిధూసరితశరీరమును గల యా యువకుఁ డతిదైన్యమున చూపఱులగుండె లవిసిపోవున ట్లొంగలార్చుచుండెను.

తన ప్రాణాధికయైన యిందిరను జూడఁగాంచినదే ఒక్కగంతు వైచి యామెకంఠమును గట్టిగ కౌఁగిలించి తన యుత్తమాంగ మామెవక్షస్థలమున నిడి బాలకునివలె వెక్కి వెక్కి యేడువసాఁగెను. ఆ బాలయుఁ దన జీవితేశ్వరుని హృదికిఁబట్టి కన్నీరు నిబ్బికొనుచు నా సతిమాత్రముగ రోదింపఁజొచ్చెను.

ఒకరిమొగ మొకరు చూచి చూచి యాదంపతు లెంతసే పేడ్చిరో తెలియదు.

పాప మెఱుఁగనివానిపై రాజద్రోహ-నేరము మోపిరిగదా యనియు, నిందలపాలయి యాథర్మూపముగఁ జావవలసివచ్చిన విధివిధానమును దూఱుచు, నాదంఖానుని దౌష్ట్యమును నిందించియు, నెట్టెట్లో ఊరటఁదెచ్చుకొనఁ బ్రయత్నించి విఫలుఁడై యాతఁడు రోదనమును శరణము నందెను.

ఇందిర యింక నోర్వలేక "పరమేశ్వరా, నా జీవితేశ్వరునిజీవము లఱచేతఁ బడియుండ నబ్బానిఁ బాఱవైచినట్టి నా బేలతనము నేల సహించెదవు?..." అని ప్రలాపించుచుండ విష్ణుపండితుఁ డులికిపడి లేచి "ఏమంటివి? ఏమంటివి? నా రక్షణోపాయము నీ యఱచేతఁ బడెనా? దానిని నీవు వమ్ముచేసితివా?-ఏమి?-ఎట్లు?-ఏల?" అని వేయిప్రశ్నల నూపిరాడకుండ నామె నడిగెను.

"నాథా, సత్యము. కాని దానికిఁ బ్రతిమూల్యము..."

"మూల్యమా? మూల్యమునా యోచించుకొని నన్ను కటికవాని కర్పించితివి? ఛీ, భార్యా రూపముననున్న పిశాచమా? నీముఖము చూచిన దురితము. హా మ్మావలకు, హా మ్మానవల" కని యామె నున్మత్తుండై చావబాదెను

పాప మాసుకతి దెబ్బలు తినుచునే నడచిన సమస్త వృత్తాంతమును నివేదించెను.

ఆమెకథ నంతయు మెట్టుమెట్టుగ విన్న యాతని కానరాధమునిపైఁ గలిగిన క్రోధమునకు మేర లేదు. నిలువెల్లఁ గంపించుచుండ నాతఁడు లేచి పండ్లు పటపటఁ గొఱికి "లంజాయాః పుత్రుండు" అని మేసుగర్జన మొనరించి, నిర్ధనుని యాటోపమువంటి యీన వ్యర్థకోపమునకై తత్క్షణము సిగ్గుపడెను.

ఆతని హృదయపరివర్తనమును గమనించి యా పతివ్రత "హృదయేశ్వరా, యీ మహావిపత్తునుండి విమోచనమార్గ మగపడదు. తొలుత మీ రట్లయిన నాదృశ్యమును నేను జూడనోపను, వినఁజాలను. తొలుత నే నెట్లయిన మరణించెద. కాన నేను మిమ్మచటఁ గలసికొనుటకై ప్రతీక్షించుచుండవచ్చును." అని యేడ్చెను.

మృత్యుదేవత మహాభీకర మైన తన వదనగహ్వరము తెఱచికొని కరాళదంష్ట్రిం ధాళధళ్యమున కన్నులకు మిఱుమిట్లు గొల్పుచు నాలుక చాచి ఒక్క కబళమున మ్రింగివేయుటకై యెదుట లొట్టవేయుచుఁ బొడకట్టుచున్నది. క్షణక్షణమునఁ దా నాదీర్ఘజిహ్వాకాపాశమునఁ జుట్టుకొనఁబడుచు ముఖము వైపున కాకర్షింపఁబడుచు పలుమొనలచే క్షతుండై నుఱుగ చీల్పఁబడి కరకరనమిలి వేయఁబడుచున్నాఁడు. పంచేంద్రియములు స్వాధీనమున నున్నప్పుడే చిత్రవధ గావింపఁబడి యాతన ననుభవించుచుండెను. తల దిమ్మెక్కినది. మహా దారుణముగ నిట్లు మరణింప నాతనికి మనసొప్ప లేదు. ప్రాణము లత్యంతమధురము లయి యున్నవి. యౌవనపు ముచ్చటలఁ దనివార నొక్కపరియైనఁ జవిచూచి యెఱుఁగఁడు. ప్రిదిలిప్రిదిలి వచ్చు దుఃఖమున బావురుమని యొక్క పెద్దయేడుపేడ్చినాఁడు. జీవితేశ్వరి నట్టె యదిమి కౌఁగిలించుకొని "ఇందిరా, ఇందిరా, నా... నాకు మతిపోయినది. అయ్యో, నిరపరాధుఁడను నే నీపాడుచావు చావలేను. ప్రాణసంరక్షణార్థమై యేమొనర్చిన నేమి? దోషాదోషము లెంతవఱకు మనల నంటియుండును? ఒకవేళ నీ వట్లొనర్చితివే యుండిన—హృదయమునకును మనసునకును సంబంధము లేని యా ప్రవర్తన మొక-ఒక-శరీరయజ్ఞముగఁ బరిణమించి...పరిగణింపఁబడవచ్చునేమో! ......అబ్బ నాకు నిజముగ మతి తప్పిపోవుచున్నది......" అని యాతఁడు తన పలుకుల నైచ్యమునకుఁ దానే క్రుంగిపోయి కూలఁబడినాఁడు.

లోకమున నెట్టిపౌరుషహీనుఁడయినను ధర్మపత్నితో నిట్టిమాటలాడియుండకపోవచ్చును. పౌరుషమునకును మేరయనునది యొక్కటున్నది. ఎట్లున్నను మొత్తముపయి నాతఁడు నొక్కమానవుఁడేకదా!

ఇందిర భర్తకేసి చూచుచు నట్టే చైతన్యశూన్యమై నిలిచెను.

ఆతని పలుకు లొక్కొక్కటియు నామెహృదయమున దృఢముగఁ బాదుకొనినవి. ఆతని యాతనఁ జూచి గుండియ లవియ నామెకేమియో తోఁచినది. నివాలున లేచి మొగము మూసికొని విలపించుభర్తను నిదానించి పరికించి చిటుకుపాటుకు మనకుండ బిరబిర వెడలిపోయెను.

చెఱసాలవాకిట నిలిచియుండిన తన పరిచారిక నింటికిఁ బంపెను. ఆ నిశీథమున నామె లీనమైపోయినది.

ఆదంఖానుఁ డప్పుడే శయనాగారమున కేఁగుచుండెను. ద్రాక్షారసపానమత్తుఁడై కన్నులరమూసికొని కాళ్లీడ్చుకొనుచు నాతఁడు పక్కఁజేరి యందొఱఁగెను. అట్టి వేళయం దాతని యెదుట ఇందిర ప్రవేశపెట్టఁబడెను. ఆమెదర్శనమున నాతఁ డులికిపడి యున్మత్తతపటాపంచలగుడు "కామినీ సేవకున కేమి యాజ్ఞ?" యని వికటవినమ్రుఁడై వికృతముగ మోఁకరించెను.

ఆమె వాని కుటిలతను నిరసనభావమునఁ దృణీకరించుచు "ఒక్కక్షణ మేకాంతసంభాషణమున కనుజ్ఞ కావలయును" అని కట్టెవాఱిన మొగముతో నడిగెను. వాఁడు తనగది నొక్కపరి చుట్టును పరికించునంతలో నెక్కడి పరిచారిక లక్కడక్కడ అదృశ్యులైపోయిరి. మరల నతఁడు కృత్రిమమును, హేళన మిశ్రితమును నయినస్వరమున "ఆజ్ఞ" యని గుంజెళ్లుంచువానివలె నరమోఁకరించెను. జుగుప్సాకరములైన వాని సర్వ

చేష్టల నామె గుండె జాయి చేసికొని సహించినది. "అయ్యా, నా భర్త బ్రదుకు తెరవాకుండీ యుదయమున సూచన మొనర్చితిరి......"

విస్మయాద్భుతములచే నతఁడొకింత తొట్రుపాటు పొందినాఁడు. వెంటనే "పతివ్రతా శిరోమణీ, నీ వమితకుశాగ్ర బుద్ధివి. పతిసేవన మద్వితీయము. ఇదిగో ఒక్క సూక్ష్మము గ్రహింపుము-నీభర్త జీవింపఁగలఁడు.

"మాళవమున నేఁడు నేన సమస్త ప్రాణుల రక్షింపను శిక్షింపను దక్షుఁడను. ప్రత్యక్ష పరమేశ్వరుఁడను. అట్టి యాశక్తిని నీ మగనివిషయమయి, నీ యఱచేత నిడుచున్నాను. నాయెడ నీకృపాకటాక్ష మున్నదని వచింపుము. చాలును. ఇదిగో నీ మగఁడీ క్షణమున చెఱవిడివడినాఁడు." అనెను.

"నా పునరాగమన మా మాట వినిఁచినట్లే." అని యా బ్రాహ్మణి నిరంతర మేకధారగా ప్రవహించుచున్న బాష్పములను గోనగోట మీటికొనుచు ప్రతివచియించెను.

* * *

* * *

అరుణోదయ మింకను కాలేదు. ఉజ్జయినీపుర కారాగారకవాట పాటనమునకయి యది బ్రద్దలగురీతి నిందిర దబదబ గ్రుద్దెను. ఇట్టివేళ నెవ్వరా యని చెఱనాయకుఁడు తలుపులఁదెఱచెను. అతనిచేత నత్యంతావసరముగ నిందిర యొక ఫర్మానాను దుఱిమి "క్షణమైన నాలసింపకు" మని మందలించెను.

అతఁ డాపత్త్రిమును జదివి యామెను దేఱిపాఱఁజూచి యాడు విఱిచెను. అతని ప్రవర్తనమున కచ్చెరువడుచుండు నామెయెదుట విష్ణుపండితుఁ డుండినగదితలుపు తెఱవఁబడియుండుట కన్పట్టెను. తోడనే యామె యా చీకటికొట్టున దూఱి "నాథా, నాథా" అని బిగ్గఱగ నేదో చెప్పరాని లోదడ కుత్తుకను నిరోధించుచుండ నఱచెను.

ఆమె కా గాఢాంధకారమునఁ దన ప్రతిధ్వని వెక్కిరించుచున్నట్లుండెను. బదులు లేదు.

ఇంతలో చెఱసాలయధికారి మినుకుమినుకు మనుచున్న దీపముతో నాగదిఁ బ్రవేశించెను. ఆ యల్ప వెలుఁగున గదినడుమ త్రాడు మెడఁజుట్టి వ్రేలాడుచుండిన విష్ణుపండితుని శవము కన్పట్టెను ఆ యువతి కాఱుమని చావుకేక వైచి నిట్టనిలువునఁ గూలిపోయినది.

స్పృహనందినవెంటనే యామెకు తనచేత నున్న రాజాజ్ఞను జదువవచ్చెను. అదు "విష్ణుపండితుని అర్ధరాత్రముననే ఉరిదీసియుంచవలయు" నని యున్నది.

నీచాతినీచమును, ఘోరాతిఘోరమును నగు నట్టి యాయమానుషమున కామె భీషణరోషానలదందహ్యమాన మానసయై తీవ్రతర ప్రతిహింసచేఁగాని తనకసి తీర దని దారుణముగ ప్రతిజ్ఞచేసికొనెను. ప్రతిహింసానమయప్రతీక్షణమే యామె ప్రకృతకర్తవ్యముగ తీర్మానించుకొన్నది. వేఱొండు ఆలోచన ఆమెకు లేదు.

ఆదంఖానుఁడు హాయిగ హుక్కా పీల్చుచు చెక్కుచెదరక యేదో కాలక్షేపము చేయుచుండెను. ఇందిర యావేళకే రాజోద్యోగు లందఱకు విఖ్యాత యైనకారణమున నామెకు రాజసౌధమున నాటంకమనునది లేకపోయెను. శరవేగమున నా యువతి సరసర రాజప్రతినిధి యొద్ద కేతెంచి క్రోధసంక్షుభితమైన వక్షస్థలి నిమ్నోన్నతి మగుచుండ మహారోషము నొందిన కాలభుజంగివలె బుసకొట్టుచు నిశితాతర దృక్కుల నాతనిశరీరమును శూలఘాతబాధితముగ నొనర్చుచు నిలుచుండెను.

ఆదంఖానుఁ డామెయందు కలిగిన పరిపూర్ణమైన సౌందర్య వ్యక్తీయమునకు స్వాంతమున విస్మయ మందకపోలేదు. తేజోరాశిగ నుండిన యాకాంత చూపునందున ప్రేమము వలె నాతనికి పొడగట్టెను. వాని నివ్వెఱపాటును తిరస్కరించికొని యామె వానిని గక్కుమిక్కుమన కుండ చావదట్టెను. తిట్టితిట్టి యలసిపోయినపిదప నామెను జూచి మోటు సరసముగ "ఏమి —" విష్ణుపండితుఁడు కారాగారవిమోచన మందినాఁడు కాఁడా? అట్టి సంపూర్ణ స్వేచ్ఛ వాని కెవ్వ రిచ్చియుండరు?—ఇందిరా, నా వ్యామోహరా! మనదాంపత్యసుఖమున కంతరాయముగ నుండువానిని మననిచ్చునంతటి తెలివిలేనికార్య మాచరింతునా? —" అనుచుండఁగా నా యువతి గిరుక్కునఁ దిరిగి పాఱిపోయెను.

నాఁటి నడిరేయి యిందిర యెవరికిని తెలియకుండ చంబాల్‌నదిలో నొకపడవ నెక్కి పయనము సాగించెను. చంబాల్‌నది యమునకు నొక యుపనది; ఉజ్జయిని నానుకొని పాఱుచున్నది. అట్లామె

కొన్నాళ్లలో కాళిందీముఖమున నాగ్రాపట్టణము దాటి ఢిల్లీనగరమును జేరెను.

ఢిల్లీపట్టణమున నాఁడు శృంగాటకము లన్నియు జనవికీర్ణము లయి అలజడి నందుచుండెను. శృంగాటకములే కాక వీథులన్నియుఁ గూడ ప్రజల గుంపులు గుసగుసలాడుచుండఁ బొంపిరివోవుచుండెను. "ధూనాధూక్ వారు దారుణముగ వధింపఁబడిరి." అని వారు రహస్యముగ నొకరితో నొకరు చెప్పుకొనుచుండిరి.

ఇంతలోఁ గొందఱు రాజకీయోద్యోగు లొకజట్టుగఁ గూడి ప్రజలవేకులు తమ్మనుగమింప రాజభవనమును సమీపించిరి. వారందఱొక్కమాటగ రాజదర్శన మపేక్షించి యాతనినోట సత్యాసత్యముల వినఁ గుతూహలము గనుపఱచిరి.

అప్పుడు చక్రవర్తి తన ప్రజల కౌతూహలమును దీర్పుట కనుమతించి తన సౌధపు డాబాకడ కేతెంచి "చక్రవర్తి, చక్రవర్తి" అనుచు, "సర్దు, సర్దు" అనుచుఁ గిక్కిరిసిన పౌరుల నొక్కపరి పరికించెను. నిశ్శబ్దమయ్యెను. చక్రవర్తి దుఃఖరుద్ధకంఠముతోఁ,

"మా గురుస్వాములు మక్కాయాత్రఁ జేయుచు భౌతికశరీరమును వదలినమాట మా కెల్లరకును హృదయవిదారక మయ్యెను. మీ రెల్లరు నాతని యాత్మశాంతికయి యథోచితముగ నచ్చటచ్చట దుఃఖసూచకములగు రీతులఁ బ్రవర్తింపుకొనుఁడు. సాయంకాల మగుడు మేము జుమ్మా మసీదున వారిజీవములకు శాంతిఁ గోరుచుఁ బ్రార్థన చేయవచ్చెదము."

అని నుడివి అశ్రుసిక్తనయనములతోఁ బ్రజ లెల్లరను మఱొక్కపరి తిలకించి మరలెను.

ఆ క్షణముననే జనమధ్యము నుండి "సార్వభౌమా, ధర్మభిక్ష ధర్మభిక్ష" అని యతిదీనమైన యబలాక్రోదనము వినఁబడెను.

చక్రవర్తి మరలినకాలు మరల్చికొని ప్రజాసముదాయము వంకఁ జూచెను.

రూపముగ్ధులై ప్రజలు తమంతతా మిరుపాయలై వెనుక కొదిగి నిలుచుచుండ నిందిర పాదుషాకనులఁ బడునట్లు నిలిచి రూపెత్తిన దైన్యమనునట్లు, బాహుద్వయము సాఁచి "ప్రత్యక్షజగత్సంరక్షణా, అభయము. శరణు. శరణు. న్యాయభిక్ష. అండలేని జనము నెడఁ గావించిన పైశాచికాపరాధమునకై ధర్మభిక్ష దయసేయుఁడు" అని ప్రలాపించెను.

వజీరులు, ఉమ్రావులు, సర్దారులు మొదల లాబాలవృద్ధ మామె సౌందర్యమును, దైన్యమును జూచి యాశ్చర్యోత్సుక్యచకితులై యట్టె చూచుచు నిలిచియుండిరి.

"కాంతామణీ, ధర్మభిక్ష మడుగఁబడిన తక్షణము పంచిపెట్టవలసినది మా ధర్మము. దేశకాలపాత్రముల యోజన మక్కఱలేదు. కాని యింటివి కదా, మా నేటి శోకవార్త" అని ప్రవచించుచు, నామెదుఃఖము తన కంటెను మించియే యుండవలయునని గ్రహించి "తల్లీ, మా దివాణపు ప్రాంగణములోనికి రమ్మా. నీయభాగ్యమును విని మరియు వెళ్లెదము." అని నుడివి లోనికి వెళ్లెను.

ప్రజాళి విస్మయమంది యామెను బరివేష్టించి దివాణమువఱకు వెంబడించెను. రాజాజ్ఞచేఁ గాఁబోలును భటులా జనమును వడఁబోసి యామెను చక్రవర్తిదర్శనమునకై ప్రవేశింపఁజేసిరి.

పాదుషావారిసమక్షమున యావద్వృత్తాంతము బూసగ్రుచ్చినతెఱఁగున నివేదింపఁబడెను. ఆమెవిషాదగాథ విన విన నక్బరునకు మరేదానిపైనను యోజనపోలేదు. బొమలు ముడివడుచుండ, మొగ మెఱ్ఱబాఱుచుండ, ఊపిరి వెచ్చఁబాఱి వడివడి యగుచుండ నోడుగఱచి సాంతము వినినాఁడు.

"సాధ్వీ, నీ మాటల యాథార్థ్యము దృఢపఱుప సాక్ష్య మున్నదా?"

"సార్వభౌమా, ఇదిగో యాతఁడు నా జీవితేశ్వరుని నాకర్పింపవలసినదని చెఱసాలపాలకున కిడిన యానతిపత్రము; ఆతని స్వహస్త పరిలిఖితము. తిలకింపుఁడు.

"అర్ధరాత్ర మప్పుడే యిరితీయవలయునని యారాత్రి నాకనుబ్రాఁమి పంపిన మఱొక్క యాజ్ఞాపత్రమును దమరు కోరినచో నా కారాగృహాధికారి చూపఁగలఁడు; నివేదింపఁగలఁడు.

"మహాప్రభూ, నాభర్త నిర్దోషుఁడని లోక మెఱుఁగును. తుదకాదంఖానుఁడే నమ్మినాఁడు. నమ్మియే నా గొంతు కోసినాఁడు" అని యాసాధ్వి యాక్రందించెను.

సార్వభౌముఁ డా పత్త్రిములపుచ్చుకొని చక్కఁగ పరిశీలించినాఁడు.

"అమ్మా, పాపమునకుఁ బ్రతిఫలము ననుభవింపఁగలఁడు. ఖండిత

ముగ మేము ధర్మ మొనర్చెదము." అని ధైర్యముచెప్పి యామెను బంపి వైచెను.

పీర్ ముహమ్మద్ షిర్వానీ యను సర్దారుఁడు ఆదంఖానుని బదలీ చేసి ఢిల్లీకిఁ బంపెను. రాజాజ్ఞ ననుసరించి, విషయ మిది యని తెలుపలేదు.

మాళవము నవలీలగ జయించిన శూరునకు నూతనగౌరవము లేవో వర్షింపఁబడనున్నవని మురియుచు పాదుషాసందర్శనము చేసిన యాదంఖానునకుఁ దనదురదృష్టము పొడ కట్టినది.

కటికవానికంటెను మిక్కిలి యధముఁడై తా నొనర్చిన ఘాతుకకృత్యములు పేర్కొనఁబడి వరుసగ తెలుపలేనన్ని ప్రశ్నలు వేయఁబడెను. బాజ్‌బహద్దర తటిని ద్రోహిని పావాక్రాంత మొనర్చిన తన్నట్లు ప్రశ్నించుట సార్వభౌమునకుఁ దగవు కాదని యాదంఖానుఁ డనుకొనుచుండెను. సార్వభౌముఁడు తనకొక్కవరుసలో భ్రాతృసముఁడైనను, మొగము వాచునట్లు వానిని తీవ్రముగ దూషించెను.

అతఁ డిదంతయు నేదోయొక రాజకీయతంత్ర మనుకొని, తనపదవిని శంకించుకొనుచు, నందుపై తన్నన్యాయముగ నాతఁడు నిందలపాలు సేయుచున్నాఁడని ప్రతివచించెను.

"ఒక కాఫిరువిద్రోహి ప్రాణములు దీసినంత నేమాయెను? ఒక కాఫిరు నిల్లాలిని జెఱచినంత మాత్రమునఁ బుట్టిమునిఁగిపోయిన దేమి?

"గోరంతనుకొండంతలుగఁ జేసి తనపై నెవరో కుట్రపన్ని చాడీలు మోపియున్నారు. ఇది రాజబంధువులయెడఁ బాటింప నవసరములేదు" అని యాతఁడు నుడివినాఁడు.

పాదషాకు వాని నెట్లయినను ఆత్మద్రోహ మొనర్చుకొనునట్లు చేయవలయు నని యుండెను. తోడనే యాతఁడు,

"కావునఁ బరిస్థితులగమనింపఁగా నీ విష్ణుపండితుఁడు నిర్దోషుఁడైయుండ వచ్చును కాదా?" అని మార్దవముగ నడిగెను.

"చిత్తము. అసలు విద్రోహ మొనర్చిన విష్ణుపండితుఁడు వేఱొక్కఁడు మాకుఁ దసవాత దొరకినాఁడు. ఈ విష్ణుపండితునిచావు వాని దురదృష్ట మనవలసినదే!"

అక్బరుప్రవర్తన మున్నట్లుండి సంపూర్ణముగమాఱిపోయెను. కన్నుల విస్ఫులింగములు గురియ కఠినస్వరోద్ఘోషిని "ఛీ, సూకరమా, దురదృష్టమా? అంత చులుకనగఁ బోవుచుంటివా? గడ్డపార మ్రింగి సొంటికషాయమా?" అని భీకరముగ గర్జించెను. పిడుగులవంటి యాను డుగుల కొకింత వెనుతగ్గి గొంతు సర్దుకొని వాఁడు "వాని నరిదీయు నప్పుడు ద్రోహియనుకొని నాధర్మమును నిర్వర్తించితిని." అని సమర్థింపఁజూచెను.

"అట్లయినచో నిది యెందులకు సృష్టింపఁబడెనో వచింపుము" అని వాని ముక్కునకు సరిగ నిందిరారమణిద్వారా వాఁడు వ్రాసి యిచ్చి పంపిన ఈ పత్రమునుంచి "పశువా, వచింపుము."

అని జలధరమాలా గంభీర గర్జనమున నదలించెను.

పుట్టినదాది యాదంఖానుఁ డెన్నఁడు నట్లు బెదరింపఁబడి యుండలేదు. మాహాంఅంగా తన్ను రాజకుటుంబమున నొక రాజువలెనే పెంచెను. రాజమర్యాదల నాతఁ డనుభవించుచుఁ గూడ నుండెను. నేఁ డాతఁ డొక్క తుచ్ఛపు నేరస్థునిమాడ్కి సంప్రశ్నింపఁబడుచుండ వానికి దిక్కులు తోఁచలేదు. తన యకృత్యముల ప్రతిఫల మాతని కప్పుడే తట్టినది. గ్రుక్కిళ్లు మ్రింగికొనుచు నట్లే నిట్ట నిలుచుండెను.

"మా పేరను, పవిత్రమైన మా వంశగౌరవము పేరను నీ వాచరించుచుండిన పరిపాలనమా యిది? మా యపకీర్తికిఁ గారణభూతుఁడవై మా పరిపాలనము నిట్లు కళంకపఱచిన నిన్ను కండలుకండలుగ కోసి కాకులకు వైచినను పాపములేదు.

"విష్ణుపండితుని ద్రోహిగ నీవు నిశ్చయించియుండిన దీని నేల వ్రాసితివయ్యా!

"అదియు నెట్టి పరిస్థితులపైన— అబ్బ! నే నెఱుఁగుదను. జుగుప్సాకరము!

"పోనిమ్ము. అంతటి యధమాధమవ్యాపారముఁ జేసికొంటివి కాదా, దాని నట్లే నిలుపుకొనరాదా? అంతటి ఘాతుకకృత్య మేల చేయవలయును?"

అవమానము, సభఃకరణము భారాతిభారమై తన్నుఁగూల్చి వైచుచుండ నాదంఖానుఁ డెట్లో యొండి ధైర్యము దెచ్చికొని "నే... నేను ధర్మవ్యవస్థతోఁ బాటు—"

"ఛీ, తుచ్ఛశ్వానమా, నోరు మూయుము. ధర్మవ్యవస్థతోఁ బాటు

దక్షిణ భారతసంగీతమహాసభ నాల్గవ వార్షిక సమావేశము, చెన్నపురి

దక్షిణాఫ్రికా రాయబారవర్గమునకు చెన్నపురి పురపాలకసంఘమువారి ఆదరణ




తిలకు వర్ధంత్యుత్సవము, చెన్నపురి









ప్రబంధ విరహాము


—క్రొత్తపల్లి సుబ్రహ్మణ్యము.

ఆయిదవ ఆంధ్రహోమియోపతిక్ వైద్యమహాసభ, అనంతపురము



జన్నాడ వైద్యవిద్యార్థి పట్టప్రదానోత్సవము





ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠపు ౬-వ వార్షికోత్సవము, ఉండి



కృష్ణామండల ద్వితీయానువంశీయాయుర్వేద వైద్యమహాసభ, గుడివాడ

శ్రీ సనాతనవిద్యాల
యము, అష్టమ వార్షి
కోత్సవము, రాజమండ్రి



కాకినాడ విద్యార్థినీ
సమాజవార్షికోత్సవము





రాజమండ్రి దేశీయ
విద్యాలయవార్షి
కోత్సవము



గుంటూరుజిల్లా
బాలికాభట
సమ్మేళనము

ఆత్మనైచ్యలాభ పరాయణత్వమును సమ్మిళిత మొనర్చుకొంటివి కాఁబోలును! నీ వేమొగము పెట్టుకొని మాయెదుట బదులాడసాహసించుచుంటివో యెఱుకపడదు."

"ప్రభూ—" క్రోధపరవశత్వమున నేమోయనుటకు నోరెత్తినాఁడు.

"నరాధమా, నీవు కామాంధుఁడవై, మందుఁడవై యొనర్చిన పైశాచికకృత్యమునకు గుఱియైన యాసాధ్వి యిటనే యున్నది. నీ పాపపరిణామముగ నీ తుచ్ఛశిరము నొక్కవ్రేటునఁ ద్రుంచి యామెయొసఁగి సమర్పింప నాత్రపడుచుంటిని. కాని యామెకు నీవొనర్చిన పరిభవ దవానల మట్లుపశాంతిబొందునా యని సందేహమునఁ బడ పోయుచున్నాను"

ఏ కర్మప్రతిఫలమో కాని యాదంఖానున కొక యుక్తితట్టినది. ఇందిర సుందరాకార మాతని హృదయమునఁ బ్రతిబింబించుచుండఁగాఁ బోలును "సార్వభౌమా, ఇందిర విత౦తు వయిపోయినది. ఎట్లయిన నే నామెను సతంతువుగ నొనర్తును. నేను యావజ్జీవ మవివాహితుఁడనై యుండవలె ననుకొనియుంటిని. ఇప్పుడునఁ దమ రనుమతించినచో నామెను నిక్కా చేసికొనెదను." అనియెను.

వానిమాటలకు అక్బరునకుఁ జిఱునవ్వుతోఁచినది. కాని యతఁ డొక్కక్షణ మాలోచనానిమగ్నుఁడై "నీవు చేసిన ఘోరపాపమున కిది తగుమైన ప్రాయశ్చిత్తము గాకపోవుట యటుండ నీయాత్మలాభ మినుమడించుచునే యున్నది. అయినను ప్రస్తుత మది యే కొంతవఱకు సమంజసమై యామెను గొంత ఆదరణీయగ నొనర్పఁగల మార్గముగ నగపడుచున్నది.

"నీ కొక్కవారము గడువొసఁగితిమి. అంతలో నవాకు ననునయపఱచి వివాహమునకు, మతాంతరప్రవేశమునకు సమ్మతింపఁ జేసికొనుము. సమ్మతింపనిచో నీగతి పిదప కలదు." అని వచించి కక్ష్యాంతరప్రవేశ మొనరించెను.

ఇందిర కిది గోరుచుట్టుపైని రోఁకటి పోటు. ఎవ్వనిపై తీవ్రతరప్రతిహింసాప్రతిపాలనమునఁ గాని కషాయితరోష ముపశాంతింపదో అట్టి యధమాధముని, మతాంతరప్రవేశ మొనర్చి, పాణిగ్రహణ మొనర్చుకొనుటయా? అమానుషము. అంతకంటెను సజీవముగ కార్చిచ్చు నాత్మానందమునఁ బ్రవేశింపవచ్చును.

అక్బరామె నేకాంతముగఁ బిలువనంపి కొన్ని రహస్యముల నచ్చఁ జెప్పెను. అతని వాక్యములలోని ప్రతిహింసాప్రక్రియ తనకు లాభకారి యని తోఁచినవెంటనే ఇందిర తాత్కాలికముగ నాదంఖాన పిశాచమును బెండ్లాడఁ దన యంగీకారమును సూచించెను.

అక్బరుసొంతమహాలున నాతని సమక్షమున వివాహము నిరాడంబరముగ జరిగెను. పెండ్లికూఁతు రొక జీవన్మృతకళేబరమువలె కన్పట్టెను.

మాహం ఆంగా కిదంతయు కడుప్రమోదము. మాళవమున కాతనిని పట్టాభిషిక్తు నొనర్పవలయు నని యామె యక్బరు నెన్నోసారులు మందలించుచుండినది. ఇట్టి యధమ వివాహ మామెకు మిక్కిలి హీనముగ తోఁచెను. వివాహము జరుపరాదనియు, వెంటనే తన పుత్రునకు మాళవము నభిషేకింపనిచో నంతఃపురకల్లోలము కలిగింతు ననియు నామె అక్బరు ముఖ్యామాత్యుఁడయిన షామ్సుద్దీనుని మందలించెను. ఆ వృద్ధుఁ డా పలుకుల నొక లెక్క సేయలేదు. ఆమెకినుక తత్క్షణ మొక ఘోరతరప్రళయకార్యముగ పరిణమించెను.

వివాహవేదికను వీడి మాతృదేవ్యాశీస్సు లంద నేతెంచిన పుత్రు నొక ప్రత్యేకగృహభాగమునకుఁ బిలిచి వాని కష్టపరంపరల కన్నింటికిని షామ్సుద్దీన్ కారకుఁ డనియు, వాఁ డంతమొందినఁగాని యక్బరు చక్రవర్తి యాతనియెడఁ బ్రసన్నుఁడు కానేరఁ డనియు నుద్బోధించెను. కోఁతికి కల్లుపోసిన ట్లామెపలుకులు వానికి శివ మెత్తించినవి. ముందు వెనుకలుచూడక వాఁ డాక్షణముననే మేడపై కేఁగి నమాజు చేసికొనుచుండిన యావృద్ధసచివుని తల తెగనఱికివేసెను. బయట కొంచెము దూరమున నుండిన ప్రెగ్గడబంటు లాతఁడు లోనికేఁగివచ్చుటఁ జూచిరి. ఆశీస్సు లందుట కేఁగినాఁ డనుకొనిరి.

ఇంతలో సేవకుఁ డొక్కఁ డేతెంచి యాదంఖానుని చక్రవర్తి రమ్మనుచున్నారని పిలుచుకొనివెళ్లెను. ఇంతలో నీ రహస్య మెవ్వ రెఱుఁగరని నమ్మకముతో నాతఁడు హృదయావేగమును జంపివైచికొనుచు నక్బర్ పాదుషాయెదుట నిలిచెను. ఆతని సమీపమునఁ దన యధమము, నమంగళకరము నగు వదనము నగపడనీక మతాంతరశరణమున లభించిన మేలిముసుఁగున రూపెత్తిన సమస్త

ముఖములవలె నిందిర నిలిచియుండెను.

"ఆదంఖాన్, నీకొఱకై తనసర్వస్వమునైన మానధనమును వమ్ము చేసికొని మతమును పరిత్యజించి తన శరీరము నేయర్పించుకొన్న యీసుదతీలలామవివాహపుటోలి నీవేమియు నొసంగలేవు ఇద్దాని నొసంగెదనని మాటమాత్రమైన నాతో ననలేదు."

ఆ ధోరణియందాతఁడు తనపరిణయవేళయందేదో గొప్పబహూకృతి సేయనిచ్చగించి యుపన్యసించుచుండెనని యాతఁడు విశ్వసించి "చిత్తము, ప్రభూ, నన్నే యర్పించుకొంటినికాదా!" అని సరసములాడెను.

"ఇదిగో, నీ వన్నది నిజమే యగునో, నీ పత్త్రిమున సంతకమొనర్పుము. నీ విదివఱ కార్జించియున్న సమస్తము నీమెవశమగుచున్నది."

సార్వభౌముఁడు తన్నన్యాయమొనర్చుచున్నాఁడని యాతఁడు తలఁచెనుగాని పాదుషా తీక్ష్ణదృక్కులలోని తీవ్రత తన్ను భయకంపితునిగఁ జేయుచు బలవంతపెట్టుచున్నందున తప్పించుకోలేక వణఁకుచున్న హస్తముతో సంతకమొనర్చినాఁడు.

ఇంతలో షామ్సుద్దీనుని హత్యాసమాచారము రాజప్రాసాదమున ఘోషించెను. అతనిబంధుమిత్ర పరివారకోటియొనర్చిన హాహారావము సార్వభౌముని చెవిలోఁ బడినది. ఆ యలజడికి నెదుటనున్న ఆదంఖానుని వ్యక్తిత్వమున వింతవింత భావోద్రేకములు కలిగి, ఆతనిముఖవికాసములు వికృతాకారముల సూచించినవి.

అతికుశాగ్రబుద్ధియగు నక్బరు కిటి చక్కఁగ నేరస్థుని పట్టియిచ్చినది. నిశితతరదృక్కుల నాతని సమస్త దిశల శూలఘాతములవలెఁ గ్రుచ్చుకొనునట్లు పఱపుచు వజ్రకఠినమైన పలుకుములుకు లుట్టిపడ "ద్రోహీ, నకరవాల మిట్లిమ్ము." అని యడిగెను.

అంతరంగ ముత్తుంగతరంగితము కాఁగా దోషి చుట్టును బరికించిచూచి యావలికే తన్ను వలయాకారముగఁ బరివేష్టించియున్న షామ్సుద్దీన్ సేవకులు (తన్నప్పుడు చూచినవారు) కంటఁబడఁగాఁ దనప్రయత్నమెట్లును విఫలమగునని తీర్మానించి, తనకటారిని పాదుషాకయివశము గావించెను.

రక్తసిక్తమయిన ఆ ఖడ్గమును జక్కఁగఁ బరిశీలించి చూచి,

"ఈరుధిర మమాత్యునిదే కదా? నిక్కము వచింపుము." అని కర్కశముగఁ బ్రశ్నించినాఁడు.

"…………"

పిడి నొకచేత, మొన నొకచేతఁ బట్టి నడుమ మోఁకాలువంచి యక్బరా పాడుకత్తిని రెండుగ విఱిచివేసెను.

సమీపమున నిలచియున్న దండనాధిపతిని జూచి,

"ఈ ఘోరపాపుని త్రో లాలిచి నడివీధుల నూరేగించి, పురశృంగాటకమున వీనితలను నఱికి వ్రేలఁగట్టుఁడు" అని యాజ్ఞాపించెను.

"గుండుదెబ్బదిని తుపాకీవైపునకుఁ బాఱుతెంచు బెబ్బులివలె బొబ్బరించుచు ఆదంఖానుఁ డక్బరుమీఁది కొక్కదుముకున నెగిరి పైఁబడెను. ఇట్టి సన్నివేశమును బ్రతీక్షించియే యుండిన యా యువకచక్రవర్తి యొక్క చిన్నియుపాటున వానిపాటును దప్పించి గుఱిచూచి యొక్క గ్రుద్దు బలముగ వాని కడుపుపైని గ్రుద్దెను. ఆపోటున కాతఁ డొక్క యఱపఱచి నేలఁగూలెను.

తత్క్షణము చుట్టుపట్టులనున్న పరిజనము దగ్గఱిమిపిడి వానిపైఁబడి యదిమిపట్టి కాలుసేతులు బంధించివైచిరి.

"వీనిఁ గొంపోయి కోటకొమ్మ మీఁదనుండి నేలపైఁ బాఱవేయుఁడు. నేలపై వాఁడు పడుచోట సహస్రశూలములఁ బాతియుంచి వానిపైఁబడి కాకులు గ్రద్దలు కాహారముగ చిత్రవధ నందనిండు." అని యక్బ రాజ్ఞాపించినాఁడు.

ఊరిచౌకున వానిని గట్టియుంచి వచ్చిపోవువారిచేతులయం దొక్కొక్క కొఱవి నిచ్చి వానిచేఁ గొంచెము కొంచెము కాల్పించి యుసురుబోసుకొనుట మంచిదని యచటనున్న వారందఱును సలహా నిచ్చిరి. కాని ఆదంఖానుఁడు కోటకొమ్మనుండియే శూలారోహణము గావింపఁబడెను.

* * *

ఇందిర తనపని ముగిసినదని చితినెక్కి తనతొలిమగనిఁ జేరుకొనవలయునని సంకల్పించియుండెను. అక్బరామె నా కార్యమునుండి విరమించునట్లనేకవిధముల నుద్బోధించి యుజ్జయినికిఁ బంపెను.

మతాంతరప్రవేశమున కామె క్రుంగిపోవుచుండెను. ఇష్టజన బంధువర్గ మామెను దమలోఁ జేర్చుకొనలేదు. పగసాధించెనను గొప్పదనము

సైతము మామెకు బంధువు లొసంగ లేదు.

అప్పుడప్పుడు పీర్ మహమ్మద్ షిర్వానీ మాళవపతిమాత్ర మామె నోదార్చుచుండెను. రాజకీ యోద్యోగు లామెను సార్వభౌముని సోదర మందినదని గౌరవింప మొదలిడిరి.

ఎట్లో షిర్వానీ యామెహృదయమును దనవశ మొనర్చుటయందు సఫలీకృతమనోరథుం డైనాడు. అనతికాలమున సార్వభౌముని యాధ్వర్యమున నుజ్జయినీనగరమున నిందిరాషిర్వానీల పాణిగ్రహణమహోత్సవ మతివైభవముగ జరుపబడెను.

అరిగోలు

— (హంపివద్ద తుంగభద్ర నదిలో) — D. A. R.



టాకీ పరిశ్రమ: దాని భవిష్యత్తు

ఎ. వి. సీతారామయ్య

వర్తమాన కాలంలో ప్రపంచంలో ముఖ్యమైన పరిశ్రమ టాకీపరిశ్రమ. ప్రతి దేశంలో వర్తకశిఖామణులంతా తమ దృష్టిని ఈ వ్యాపారమునందే నిల్పి మిక్కుటమైన ధనము నార్జించుచున్నారు. మన దేశంలోని పెట్టుబడిదారులుకూడా దీని విలువనుగ్రహించి ఈ వ్యాపారమునే పెంపొందించుకొని లాభములను పొందటానికి ప్రయత్నిస్తున్నారు. మొట్టమొదట ఈ ఫిలిం వ్యాపారానికి మన దేశంలో శంకుస్థాపనచేసినది ఫాల్కే. ఆయన 1913 లో మనదేశంలో ఫిలిములు తయారుచేయడం ప్రారంభించాడు. తరువాత 1931 లో ఇంపీరియల్ ఫిలింకంపెనీవారు మొదటి టాకీ తయారుచేశారు. ఫిలిం ప్రదర్శనశాల మొదట కలకత్తాలో 1907 లో జె. యఫ్. మీదన్ కట్టించాడు. అనగా మనదేశంలో ఫిలిములు తయారుచేయుడం మొదలెట్టి 23 సంవత్సరాలైనది ప్రదర్శించడం మొదలెట్టి 30 సంవత్సరాలైనది. కాని మన పరిశ్రమ యింకా శైశవావస్థయందే వున్నదని చెప్పవలసివుంటున్నాము.

ఫిలిము తయారున కయ్యే ఖర్చు

విదేశములలోని ఫిలిముల కయ్యేఖర్చులటుంచి మన ఫిలిములనుగురించి ఆలోచిస్తే సగటున మనఫిలిమున కొక్కొకదానికి రు. 60,000 లు కావాలి. ముడిఫిలిము లాబరేటరీఖర్చులు వగైరాలకు ఒక రు. 18,000; స్టూడియో అద్దెకు రూ. 12,000; నటుల జీతాలు రు. 15,000; దుస్తులు వగైరా రూ. 10,000; ప్రకటనలకు రు. 5000- అనగా మొ. రు. 60,000 లవుతుంది. ఇది మామూలుగాతీయబడే ఒకహిందీఫిలిమున కయ్యేఖర్చు. ఒక్కొక్క సమయంలో తలవని తలంపుగా వచ్చే యిబ్బందులవలన పెరుగుట కూడా కద్దు. ఏనాయిక పాత్రధారిణికో శరీరంలో అస్వస్థత ఏర్పడి ప రోజులు పనిచేయలేక పోతే కొన్నివేలు నష్టమొస్తుంది గదా!

మన ఫిలిం వ్యాపారము

ప్రస్తుతం మనదేశంలో ఫిలిములను తయారుచేసే కంపెనీలు 110. ఫిలిములను పంచిపెట్టే కంపెనీలు (Distributing Offices) 99. సినిమా ప్రదర్శనశాలలు 670. మొత్తం ఈ మూడుశాఖలకు వినియోగింపబడిన పెట్టుబడి 5 కోట్ల రూపాయలు. ఈ వ్యాపారంలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 25,000. ఈ లెక్కలు ఒక సంవత్సరం కింద తయారుచేసినవి. ఇప్పుడు చాలా పెరిగివుంటాయనటానికి సందేహం లేదు. కాని మన పారిశ్రామికులు ఇంకా మన పరిశ్రమ శైశవావస్థయందే వున్నదంటున్నారు.

మనదేశంలో ఫిలిములను చూచే అలవాటు తక్కిన దేశములలో మాదిరే రోజురోజుకు పెరిగిపోతున్నది ప్రజలలో. అందువలననే దేశీయ విదేశీయ ఫిలిములు ప్రదర్శింపబడుతున్నవాటి సంఖ్యకూడా పెరిగిపోతున్నది. 1935 లో మనదేశంలో చూపబడిన ఫిలిములు:—

	పెద్దవి	చిన్నవి
స్వదేశీఫిలిములు	297	92
ఇంగ్లీషు	39	575
అమెరికా-హాలీవుడ్ వగైరా	311	823
జర్మనీ	1	
ఫ్రెంచి	3	
బెల్జియను		3
స్విస్సు		1
డేనిషు		1
ఆస్ట్రేలియన్		3
జపాను		1

4000 అడుగులకు పైన పొడవుగల ఫిలిములు పెద్దవాటికింద పరిగణిస్తారు. అంతకంటె తక్కువవాటిలో హాస్యరసచిత్రములు, వార్తాచిత్రములు, పింతలు వగైరా లుంటాయి.

మనదేశంలో ముడిఫిలిం (Raw film) ఈవిధంగా దిగుమతి అగుచున్నది:—

	అడుగులు	వెల రూ.
1933-34	869,17 201	1519755
1934-35	60101131	2149240
1935-36	60669534	2102262

ఈ దిగుమతిచేయబడిన ముడిఫిలిముల మీది సుంకము వలన ప్రభుత్వమువారికి రాబడి:—

సం॥	1933-34	రు.	364666
,,	1934-35	రు.	479000
,,	1935-36	రు.	438280

చిత్రపట ఫిలిములు (Exposed Films) అనగా తయారు చేయబడిన చిత్రపటములు మన దేశములోనికి ఈక్రిందవిధముగా దిగుమతి చేయబడినవి:—

సం.	అడుగులు	వెల రూ.
1933-34	10826366	2779462
1934-35	9026731	2488818
1935 36	8537589	2411048

ఈవిధముగా దిగుమతి చేయబడిన విదేశీయ చిత్రపటముల మీది సుంకములవలన ప్రభుత్వమువారికి రాబడి:—

సం.	రూ.
1933 34	916571
1934-35	880483
1935-36	964486

మనదేశములో ఫిలింవ్యాపారము ఈ విధముగా వృద్ధి పొందుచున్నప్పటికిని ఇంగ్లాండులోని ఫిలింపరిశ్రమతో పోల్చిచూచినట్లయితే మనము చాలా వెనుకగా నడచుచున్నామని తెలియగలదు. ఇంగ్లాండులో 4300 కు పైగా సినిమా ప్రదర్శనశాలలున్నాయి. 1934 లో ఆ ప్రదర్శనశాలలలో $91\frac{1}{2}$ కోట్ల టిక్కెట్లు అమ్ముడుపోయినాయి. దానివలన రాబడి 55 కోట్ల రూపాయలు ప్రభుత్వము వారికి అందువలన రాబడి $9\frac{1}{2}$ కోట్ల రూపాయలు. ఇంతకీ మనదేశంలోని జనసంఖ్యలో ఇంగ్లాండులోని జనసంఖ్య ఏడవవంతు వుంటుంది. దీనివలన ఈ పరిశ్రమలో ఎంత లాభమున్నదో, దీనిని సరిగా ప్రోత్సహించినట్లయితే ప్రభుత్వానికి ఎంతలాభమో కూడా తెలుస్తుంది కాని ప్రభుత్వం సరిగా సాయం చేయటం లేదని అనుకుంటూ తమకుతామే ఓదార్చుకుంటూ కూర్చునేకంటే తామే ఈ పరిశ్రమాభివృద్ధికి చేయగల కృషి చేయుచున్నామాయని ఫిలింపారిశ్రామికులు ఆలోచించుకోవాలి. కాని వారట్లు చేసేందుకు సిద్ధంగా వున్నారా అనేదే ప్రశ్న!

ఉద్దేశములను- మంచివి గానీయండి చెడ్డవి గానీయండి- ప్రచారంలో పెట్టడానికి ఫిలింవంటి యంత్రం మరొకటి లేదని రూఢి అయిపోయింది ఉద్దేశముల ప్రచురణయేకళ. కాని అటువంటికళ ఏమైనా మన ఫిలిములలో కనబడుతున్నదా అంటే శూన్యమని చెప్పాలి. ప్రస్తుత పరిస్థితులలో మన హైందవ సినిమా ఎప్పటికైనా కళావిముఖకంగా పరిణమిస్తుందా అని సందేహం కలుగజేస్తుంది.

టాకీపరిశ్రమ: దాని భవిష్యత్తు

ఫిలిం పరిశ్రమలో ఉపయోగింపబడుతున్న యంత్రాలు వగైరా అన్నీ అన్ని దేశాలలోనూ ఒక రకపువే. చక్కని ఫిలిములు తయారు చేసేందుకు అనువైన శీతోష్ణాది పరిస్థితులు విదేశములకంటె తీసిపోవు. విదేశములలోని శాస్త్రజ్ఞులవంటి శాస్త్రజ్ఞులు మనదేశంలో వున్నారు. వ్యాపారానికి కావలసినంత పెట్టుబడి వున్నది. విదేశీయ నటులకు తీసిపోనినటులున్నారు. ఫిలిం ప్రదర్శన యంత్రములు, వాటిని నడుపువారు, ఫిలిం వ్యాపారమందు అనుభవము జ్ఞానము కలవారు వున్నారు. మరి ఇన్ని వుండి మనపరిశ్రమ ఈవిధంగా యింకా శైశవావస్థయందే వుండటం ఎందుచేత?

పరిశ్రమ సరియైన వ్యాపార పద్ధతులమీద నడపబడకపోవడంవలన.

పెట్టుబడిదారుకు ఈ పరిశ్రమ విషయమై కొంతవరకైనా తెలిసివుండాలి. పరిశ్రమలో ఏ గేమందు కొంత దానివిషయమై జ్ఞానం సంపాదించుకోవడం చాలా అవసరం. లేకపోతే ఏశాఖకు ఎవరిని నియమించాలో, ఏశాఖ ఏవిధంగా పరిపాలించాలో తెలియక జీవితంలో వెంటనతికిన్న పాత అనుచరులను తనవ్యాపారంలో విభిన్నశాఖాధ్యక్షులుగా నియమించడం వారికీ అంతా కొత్తగా వడంచేత పని పాడవటం జరుగుతుంది. లేక పరిశ్రమలో అనుభవజ్ఞుల్ని నియమించినా ధనాశచేత వాడు పెట్టుబడిదారుయొక్క అజ్ఞానాన్ని ఆధారంచేసుకొని పని పాడుచేయవచ్చు. అందువలన పెట్టుబడిదారుకే కొంత జ్ఞానంవుండటం అవసరం ఈపరిశ్రమలో. ఇది మన హైందవఫిలిం పారిశ్రామికులలో ఏ ఒకరిద్దరికో తప్ప తక్కినవారిలో మృగ్యం.

వ్యాపారాన్ని ఆరంభించదలచుకోగానే పరిశ్రమలోని అనుభవజ్ఞులను జ్ఞానం కలవారిని కలుసుకొని వారితో సంప్రదించి తనవ్యాపారంయొక్క వివిధశాఖలకు ఆయాశాఖలలో అనుభవమూ, జ్ఞానమూ కలవారిని అధ్యక్షులుగా నిర్ణయించి తాను వ్యాపారదృష్టిని అజమాయిషీ చేసుకుంటుండాలి. అంతేకాని మనవాళ్లను పైకితీసుకురావలెననే ప్రసిద్ధాదర్శంతో మనవాళ్లని వుంచితే త్వరలోనే వ్యాపారం కట్టివేయవలసివస్తుంది. కాని మన ఫిలింపరిశ్రమలో ఎక్కువచోట్ల యిదే జరుగుతున్నది.

పరిశ్రమ ప్రారంభించినతరువాత, అనగా ఉదాహరణగా- ఫిలిం తీసే సమయంలో తన అభిరుచులు, తన యిష్టాయిష్టతలు తీసుకుపోయి ఫిలిం తయారుచేయుచున్న శాస్త్రజ్ఞులను చికాకుపరచి తన అధికారమును గర్వ నియోగము చేయరాదు. మనఫిలిములలో నిది యెక్కువగా జరుగుచున్నది. డబ్బుపెట్టువానియిష్టము ననుసరించినటుల నెన్నుకొనుట మొదలు పాటలను కూర్చుటవరకు జరుగవలె. పరిశ్రమవిషయమై జ్ఞానముగల పెట్టుబడిదారులు లేకపోవుటయే దీనికి కారణము.

ఈ కారణముచేతనే సరియైన శాస్త్రజ్ఞుల నెన్నుకొనలేకపోవుట. డైరెక్టరును సయితము సరియైనవానిని ఎన్నుకొనగల సమర్థులు మన పారిశ్రామికులలో బహు కొద్దిమంది వున్నారు. ఫిలిం తయారైనతరువాత దానిని పంచుటలో (Distribution) జ్ఞానముగల వారిని నియమించి సరియైన ప్రదర్శనశాలలలో ప్రదర్శించునట్లు చూడాలి చాల చిత్రములు ప్రదర్శనశాలాలోపములవలననే పాడైపోతున్నాయి.

ఫిలిము మొదలుపెట్టినది లగాయితు ప్రచారములో పెట్టిన కొంతకాలమువరకు ప్రచారణ చక్కగా జరగాలి. దానికిగాను ప్రత్యేకముగా ఒకడు నియోగింపబడి ఆపని పర్యవేక్షిస్తుండాలి.

అప్పుడే చిత్రము బాగుంటుంది. ధనము బాగావస్తుంది.

కాని మనవాళ్లు ఏశాఖకు ఎంత ఖర్చు చేయాలో తెలియక, ఏశాఖలో ఎవరిని నియమించాలో తెలియక, ఎట్టివారి పర్యవేక్షణమున ఫిలిము తయారుచేయుట- ప్రదర్శకుల కిచ్చుట చేయవలెనో తెలియక ఎట్టి ప్రదర్శనశాలలలో ప్రదర్శించవలెనో తెలియక పరిశ్రమను పాడుచేశారు, పాడుచేస్తున్నారు.

23 సంవత్సరముల అనుభవము తరువాత పరిశ్రమ శైశవావస్థయం దున్నదంటే సిగ్గుచేటు. ప్రభుత్వమువారు సహాయము చేయలేదని చెప్పటం పారిశ్రామికులకు రివాజైపోయింది. కాని తమచేతిలో నున్నంతవరకు తాము చేయుచున్నారా? ఎవరైనా ప్రశ్నిస్తే తాము తీసే ఫిలిములు పామరజనము కొరకని ఒక తెలివితక్కువ జవాబు యిస్తారు. వారికి కళావిషయకమైన ఫిలిము ఆనందించడం చేతకానట్లు. విదేశఫిలిములు దేశమున దిగుమతి చేయనీయరాదనీ, విదేశీయకంపెనీలవారిని మనదేశమున-ప్రదర్శనశాలలు కట్టనీయరాదనీ ఒకప్రబలఆందోళన జాతీయభావం పొంగిపోతున్నట్లు అంతేకాని వారిఫిలిములూ, వారి ప్రదర్శనశాలలూ అనవసరములయేట్లు తా మెందుకు తయారు చేయరాదో? బొంబాయిలో ఒక విదేశీయకంపెనీవారు ప్రదర్శనశాల నొకదానిని కట్టడానికి ప్రయత్నిస్తుంటే ఈ మహాజాతీయనాయకు లంతా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వంవారు ఆకంపెనీకి ప్రదర్శనశాల కట్టుకొనుటకు అనుమతి నివ్వరాదని. కలకత్తాలో మెట్రోసినిమా కట్టదలచినపుడుగూడా ఇటువంటి ఆందోళనే చేశారు. కాని యిప్పుడు ఆ ఆందోళన చేసినవారుగూడా అక్కడిఫిలిములు చూడటానికి పోతుంటారు. ఆసినిమాలో 100 కి 50 మంది కనీసము దేశీయులే. అంత సౌందర్యవంతము, అంత సుఖవంతము అయిన ప్రదర్శనశాల అంతకుముందే నిర్మించి వున్నట్లయితే మెట్రో సినిమా అనవసర మయేదేగా! ఒకడు స్టూడియో పెడితే యిక అందరూ స్టూడియోలు పెట్టేవారే. ఒకడు ఫిలింతీస్తే అంతా ఫిలిములు తీసేవారే. ఒకడు చక్కని ప్రదర్శనశాల, కట్టించడం, ఒకడు చక్కని ముద్రాక్షరశాల, ఒకడు ఫిలింనటులకు కావలసిన రంగులు, దుస్తులు వగైరా తయారుచేయడం, మరొకడు మరొకశాఖ-ఆవిధంగా పరిశ్రమ నాధారంచేసుకొని పరిశ్రమను బాగుపరచి తాము బాగుపడరాదూ? రంగుల దగ్గరనుంచీ విదేశంమీద ఆధారపడవలసినదేనా యిప్పటికీ? వేలకు వేలుగా టాకీలు తీస్తున్నారు. ఒక ఫిలిమునకైనా మచ్చునకైనా చక్కని పోస్టర్లను తయారుచేసిన కంపెనీ వున్నదా. పాశ్చాత్య ఫిలిముల పోస్టర్లమాదిరి?

ఈ విధంగా జరుగుతే కొంతకాలం మన ఫిలింపరిశ్రమ ఏమవుతుంది?

దానికి జవాబు యిప్పుడే వస్తున్నది మనవారి ప్రదర్శన శాలలున్నా అనేకముగా విదేశీయ మెట్రోసినిమాకే ప్రేక్షకులు చేరుకుంటున్నారు. మన ఫిలిములు యిన్ని తయారవుతున్నా విదేశీయ ఫిలిములలోని ఆఖరు రకపువాటితో సమానంగా కూడా తయారుగావడంలేదు కొద్ది మినహాయింపులతో. ఇప్పుడు గనక మనపారిశ్రామికులు నిద్రమేల్కొని మన పరిశ్రమను ఫిలిము తయారుచేయడం మొదలు ప్రదర్శించడం వరకూ పాశ్చాత్య సంస్థలతో సమానంగా చేయకపోతే మన పరిశ్రమ విదేశీయ కంపెనీలపోటీకి నిలువలేక పడిపోతుంది.

విదేశీయ కంపెనీలు ప్రదర్శనశాలలు కట్టుకుంటుంటేనే హడిలి సంరక్షణలు కోరుతున్న మన పారిశ్రామికులు ఇతరదేశపు కంపెనీలు వారి ధనముతో వారి శాస్త్రజ్ఞులతో మన దేశంలో మన నటులతో మన కథలను మన భాషలలో తీసి తాము నిర్మించిన ప్రదర్శనశాలలలోగనక ప్రదర్శిస్తే మన ఫిలింకంపెనీల గతి ఏమగునో వూహించుకోవాలి. వారి ఫిలిములను రానీయకూడదని కొట్టుకుంటే లాభం లేదు. నిజంగా మన ఫిలింకంపెనీలలో కొన్ని అయినా కష్టపడి చక్కని ఫిలిములను తయారు చేయడానికి కారణం విదేశఫిలిముల ప్రదర్శన, అందువలని పోటీయే. వారు ప్రదర్శనశాలలు నిర్మించడం ఆరంభించినతరువాతనే మనవాళ్ళు మేల్కొన్నారు ప్రదర్శనశాలల విషయమై. అప్పుడే విదేశీయకంపెనీలవారు తమ యంత్రములతో తమశాస్త్రజ్ఞుల సహాయమున మా ఫిలిముల నిచ్చి తయారుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. మనవాళ్లు ఈవిధంగానే కదులుతుంటే వారు మనల్ని వెనక్కుత్రోసి పరిశ్రమను స్వాధీనపరుచుకుంటారు.

తీరికగడియలు —వాసన్.



"పుణ్యాత్ములు!"

బొడ్డు బాపిరాజు

జడివానకు మిడిగాలికి
అడగని పెనుగిడుపుమాట కడుగు తడబడం
దడికట్టిన చీకటి నె
ద్దడి జనుచున్న దొకబిడ్డ తన జనకునితో.

'నా' యనువారు లేని తన నాయనకుం దనరుణ పరస్పరా
ప్యాయన సాంత్వనమ్ములె క్షుధానలశాంతులుగా, పురాభవా
దానము పాప మోపికన్ దాలుడి తద్వ్యధిసర్గజీవితా
ధ్యాయములందు 'సౌఖ్యప్రద'మన్న దొకానొకచోట నున్నదా?

ఆరేడేళ్లవయస్సు చిన్న దది ఒయ్యాం బ్రాపుగా చూపుగా
పారాడుచున్ ముదవస్థు; అయ్యాతని సేవాభావ మొక్కండె వ్యా
పారంబైనది యా కుమారికకు; అవ్వారిద్ద రొకరంత ప్రా
గ్ద్వారం ద్రొక్కని గుమ్మ ముండదు చివాట్లో తిట్లో పాటించుచున్.

కొడుకులగన్న ఏజననికో దయపుట్టగ పెట్టె డోగిరం
బొడి నిడ, ఒక్కపూట కరవో అరలో సరవో క్షుధాగ్ని త్రో
పక, సులభంబు లంబువులు పారణగాగ కొరంతదిన్చు నా
బుడుగులు గోడు దేవునకె పట్టగలే దనవచ్చు గట్టిగా!

తొలికోడిన్ జతగూడి లేచిన మొదల్ దోగాడుచున్ ప్రొద్దుపో
కలదాకన్ నగరంబునన్ 'భవతి! భిక్షాం దేహి' యం చార్చి, జో
లెలు కన్నీళ్లను నింపు వారి గతి లాలింపంగ పాలింపగా
చలిమిన్ దగ్గరచుట్టము లేవగిది వచ్చెం గాలియు న్వానయున్!

జలనిధి బాడబమ్ము నవి చావని లోపలిమంటతో, నర
మ్ములై పయి పూడురీతి నఖపుం జలిగాలిని, పాడువడ్డ కొం
పలనలె నున్న అక్కటికిమబ్బు క్రిందుగ సాగిపోవు దు
ర్బలుల కొకింత వెల్గు కనుపట్టదు పో బ్రదుకుల్ తరింపగా!

సత్త్వవసన్నమై నడువజాలక, గాలికి తేలిపోవుచున్
బూర్తిగ నిల్వలేని పదముల్ పడనెట్టెడి చిన్నిబొట్టెకేల్
మెత్తన వెంబట్టి బడిని మెల్లగ పోవు తదంధభిక్షు నా
పత్తుల కడ్డమౌ నాకనివాసము కన్నులువిచ్చి చూచెడిన్.

తమి రెట్టింపగ కొందరయ్యలట శ్రద్ధాభక్తులే భిన్నభి
న్నములై మూర్తులుదాల్చినట్లుల పురాణగ్రంథపారాయణ

ప్రమదామత్తత నున్నవార, లన లీబాహ్యప్రపంచమ్ము వా
రి మనోభావములందె లే; దడిగినారే సాక్షి ? ఆ దేవుడే !

'ఏమమ్మయ్యలు ! గుప్పెడన్నముచు పెట్టించండి !' యం చాగలే
కామూలమ్ముగ గూలిపడ్డ దరె ! ఆయమ్మాయి; గగ్గోలుగా
'ఏ మమ్మా ?' యని వృద్ధుడుం బడియె నత్లే నిల్చుపాళాన. లే
డా మందన్ కలికాన కొక్కరుడు 'కట్టా !' యన్న పాపాత్ముడే !

'ఎక్కడ దాపురించితిరి యీ నడికేతిరి ? వండి వార్చిరే !
గ్రక్కున బెట్టగా ముడుపుగట్టితిమా ?' యన గేస్తు; కొంద 'రే
ప్రక్కకొ పొండు, మంచికథపట్టిననే చెడగొట్టిరే ! మిముం
డొక్కలలాగు పెంచుటకునో యిగ మాపసి రేపుమాపులున్ !


పోవోయీ !' యన, గోడుగోడునను 'బాబుల్ ! మీ కటాక్షమ్ములెం
డీ వేళన్ మెదు కింతయుం గొరుకలేనేలేదు, పస్తయ్యె; మా
దైవమ్ముల్ తమ రాగ్రహింప కిడు డేదైనన్ కలో గంజో' యం
చా వృద్ధుం డటు రాతిగుండె కరగన్ యాచించి చేసాచినన్.

చిటపటమంచు చిందిపడు చిన్కులవే కరుణాబ్ధియశ్రులో !
అట హరిభక్తులందరికి 'ఆగిన దయ్యె పురాణ' మన్న పె
న్నటకట యొండె కాని, చెవి నాటదు వృద్ధుని కాకిగోల, అ
క్కటికి జనింప దింత; పయిగా పడగెంటు డసంగజాలి రే !


ఉన్నావా భగవంతు డన్నఘనుడా ? ఊకొట్టి యార్తధ్వనుల్
విన్నావా ? పరమార్థచింతకుల తద్వృత్తంబు సొంతంబు గ
న్గొన్నావా ? అటులైన నేటి కిటు జాగుల్ ? నీ సదాస్తిక్య మో
యన్నా రూఢి యొనర్చుకోదగును రమ్మా ఏల తాటస్థ్యముల్ ?

విడివిడనట్టి గుండెదడ, వేసట వాయకమున్న లేచి, కాల్
తడబడ తండ్రిచేయి పదిలమ్ముగ పట్టిన పట్టి, పాప, మ
య్యెడ నిలుచుండ కేగుచు "బలే, ప్రభు లన్నము పెట్టకున్న కొ
ట్టెడి, నిక నేమి పున్నియము, లేమి పురాణము !"లంచు నూర్చినన్.

"అమ్మ ! మన పాపమే; వారి ననగనేల ?
పెట్టి పుట్టిన పుణ్యాత్ము ! లట్టుగాక;
కుడిచి కూర్చుండి సద్గ్రంథగోష్ఠి వారి,
కెపుడు పొట్టకూటికి దేవురింపు మనకు !"




చెన్నపురిలోని గవర్నమెంటు స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రవిద్యార్థి సంఘపు చతుర్థవార్షికోత్సవము



అణ్ణామలై విశ్వవిద్యాలయమందలి_ఆంధ్రసంఘము



నెల్లూరులో మొల్ల జయంత్యుత్సవము,



ఆంధ్రభారతీతీర్థ సమావేశము, [విశాఖపట్టణము] (అధ్యక్షులు: శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు.



ఆంధ్రమహిళా గానసభ చతుర్థవార్షిక
సమావేశము, రాజమండ్రి

పరిణామ, జన్మాంతరసిద్ధాంత విమర్శ

ప్రకృతిపరిశోధన అన్నిశాఖలంగును విరివిగ సాగుచున్నది. జీవశాస్త్రవేత్తలు పరిణామ సిద్ధాంతమును మిగుల అభిమానించుచున్నారు. వారి పరిశోధన ఫలితములను విచారింతము. సకలజీవులును రెండు రకములుగ నున్నవి: ఏకకణజీవులు, బహుళకణజీవులు. ఒక్కజీవకణముగా పుట్టి, ఒకే జీవకణముగా పెరిగి, అటులనే అంతరించు జీవులు ఏకకణజీవు లనబడును. అనేక జీవకణములు చేరి వివిధావయవములు గల శరీరములతో నొప్పునవి బహుళకణజీవులు. ఇవియు ప్రప్రథమున ఏకకణజీవులుగనే జీవయాత్ర మొదలు పెట్టును. ఆ జీవకణము గర్భధారణము పొందును. అప్పుడది రెండుగా విభజనమగును. ఆ రెండును రెండేసిగా చీలును; నాలుగగును, ఆ నాలుగును అదే తీరున ఎనిమిదగును. ఇట్లు ద్వివిభజనపద్ధతి సాగుచుండ అనేక కణములు ఏర్పడును. ఏకకణజీవులందివి వేర్వేరుగానే స్వతంత్రజీవులైపోవును. బహుళకణజీవులందివి వేర్వేరు ఇంద్రియగోళములుగను, అవయవములుగను ఏర్పడి, సమష్టిని తల్లిజీవినిపోలు క్రొత్త జంతువుగా తయారగును.

ప్రతి జీవకణమును సజీవమగు మఱొక కణమునుండియే పుట్టవలయును. ద్వివిభజనమందు జీవకణము కొంచెము పొడుగుగ సాగును. దానిమధ్యనుండు జీవాంకురము రెండుభాగము లగును. ఆ జీవకణము నడుమను ఒక గాడి యేర్పడి, క్రమముగా లోతై, దానిని రెండు జీవకణములుగా చీల్చును. ఆ చీలిక యేర్పడునప్పుడే అందలి జీవాంకురపు సగభాగములు ఆ రెండు నూతనకణములను ఆక్రమించుకొనగా అవి స్వతంత్ర జీవకణము లగును. అవి మరల నిటులనే ద్వివిభజనము నందును. ఇటుల ఒక జీవకణమునుండి మఱొక జీవకణము పుట్టునప్పుడు, మధ్య అంతరము లేకుండ జీవయాత్ర సాగివచ్చును. మధ్యమరణమనునది లేదు. ఇప్పుడు లోకమునగల చెట్లలోగాని, తృణములందుగాని, పశువులలోగాని, పక్షులందుగాని, నరులలోగాని, క్రిమికీటకాదులందుగాని ఏదేని జీవకణము ఆధారము లేకుండ స్వతంత్రముగ పుట్టిన జీవకణమొక్కటైనను లేదు. ఇట్లీ వంశవృక్షము వెనుకను యుగములుగ పెరిగి వ్యాపించి యున్నది; ముందునకును యుగములు దాటి సాగగలదు.

పైని పేర్కొనిన గర్భధారణము రెండు విధముల సంభవించుచున్నది. ఏకకణజీవియందు, పరసంభోగము లేకయే, వయఃపరిపాకమువలన ఒకరీతి ఉద్రేకము గల్గును. అప్పుడది గర్భధారణమయినట్లు ద్వివిభజనమగుట సాగించును. దానికి అన్యప్రేరణ మక్కఱలేదు. బహుళకణజీవులలోను కొన్ని సంభోగరూపమున అన్యప్రేరణ లేకయే గర్భధారణము చేయుచున్నవి. ఒకానొక పరిపాకదశయందు, తల్లిశరీరమునందు ఒక జీవకణము వేఱుపడును. ఇది నూతన జీవోత్పత్తికి మూలాధారమగును. ఈ మాతృకాజీవకణము ద్వివిభజనపద్ధతిని సాగించి తల్లిజంతువుబోలు ఒక నూతనప్రాణి సిద్ధమగుటకు ఆధారభూతమగును.

ప్రకృతిశాస్త్రవేత్తలు ప్రశంసించు పరిణామసూత్రము స్థూలదేహ సంబంధమైనది; జన్మాంతర సిద్ధాంతము సూక్ష్మశరీర సంబంధమైనది.

తత్వానంద స్వామి

సంభోగమూలమున గర్భధారణమగువిధము రెండవది. తల్లిగర్భాశయమున ఒక జీవకణము ప్రత్యేకముగ నేర్పడును. ఇదియే శోణితబిందువు. సంభోగసమయమున తండ్రివలన ఒక జీవకణమువచ్చి దీనితో చేరి మిళితమైపోవును. ఇది శుక్లబిందువు. ఇట్లు శుక్లశోణిత బిందుద్వయముచేత నేర్పడిన బిందువు పుట్టబోవు జీవికి మాతృకాకణమగును. ఈ రెండు కణములందలి జీవాంకురములును ఏకమైపోవును. ఇదియే గర్భధారణము. అంతట ఈ జీవకణము ద్వివిభజనము సాగించును. నూతనజీవి యేర్పడి యుక్తకాలమున తల్లిగర్భాశయమునుండి వెలువడును. అండజములలో పరిణతిపొందిన గ్రుడ్డుమాత్రమే తల్లిగర్భాశయమునుండి వెలువడి వచ్చి, కొంతకాలము పొదుగబడి, అందుండి నూతన జంతువు పుట్టును. ఈ జీవోత్పత్తివిధానమందంతటను ఒక్కజీవకణము తల్లిజీవిలో ముమ్ముందు ఏర్పడుచున్నది. దీనిని మాతృకాజీవకణ మందురు. ఇది తల్లిజీవియొక్క మాతృకాజీవకణమునుండి పుట్టుచు, అందుండు జీవరసధాతువును పంచుకొనుచున్నది. ఇట్టి మాతృకాజీవకణములనుండియే నూతన జీవోత్పత్తి సాగివచ్చును. ప్రతిజీవియందును ఇట్టి మాతృకాజీవకణము ఒక్కటుండును. ఒకదీపము వేలుదీపములను వెలిగించుచు తాను కొఱవడనట్లు, మాతృకాజీవకణము నూతనజీవోత్పత్తికి మూలమగుచును తాను క్షయమునందదు. దీనియందుమాత్రమే జీవరసధాతు వుండును. దీని ప్రభావముచేతనే నూతనజీవోత్పత్తి వెలయుచుండుట. దీనినుండి ద్వివిభజనపద్ధతిని జనించు ఇతరజీవకణములందు జీవరసధాతువు చేరదు. ఈ కణములు శరీరావయవములను నిర్మాణము చేయుటకు వినియోగపడునేకాని, నూతన జీవోత్పత్తిని కల్పింపజాలవు. మాతృకాజీవకణములకును తక్కిన జీవకణములకును భేద మిదియే. శుక్లశోణిత బిందువులందలి జీవాంకురములు కలిసి ఒకేజీవాంకురముగ నేర్పడుటయందును, ఆబిందుద్వయముకూడి ఏకకణమగుటయందును గల మర్మము ఇంకను జీవశాస్త్రవేత్తలకు విశదముకాలేదు. ఇటుల జీవవంశవృక్షము సాగిపోవుచుండగా, ఆయాపరిస్థితులనుబట్టియు, అవసరములబట్టియు జీవులందును వాని శరీరావయవములందును పరివర్తనములు జరుగుచుండును. నూతనసంస్కారములు కల్గుచుండును. ప్రాతవి మారుచుండును. దీనినే పరిణామసిద్ధాంత మందురు. ఈ సిద్ధాంతానుసారమే చిన్న ఏకకణజీవిసంతానమునుండి, అనేకవేల పరివర్తనములు సంస్కారములు సంఘటిలుచురాగా, క్రిమికీటకాదులు, పశుపక్ష్యాదులు, నరులు పుట్టుకొనివచ్చిరనెడు పరిణామవాదము నిరూపణమైనది.

పైనుదాహరించినద్వివిభజనక్రియను మనము కల్పన చేయవచ్చును. మంచినీటిలో "ఎమీబా"అను ఏకకణజీవి కలదు. అది అత్యంతము చిన్నదగుజంతువు. ఆ ఒక్కకణమునందే అవయవములన్నియు అవ్యక్తములై కూడియున్నవి. ఒక "ఎమీబా"ను సునిశితమగు శస్త్రముతో రెండుగా ఖండించినయెడల ఆ రెండుభాగము

బను వెంటనే రెండు "ఎమీబా" లగును. వానిని మరల ఖండించుచో అవియు నాలుగు స్వతంత్రములను, పూర్ణవికాసముగల ఎమీబా లగును. ఇట్లు ఎన్నిసారులు ఖండించినను "ఎమీబా"ను చంపలేము సరిగదా దానిసంతానసంఖ్య అపరిమితముగా పెరిగిపోవును. తారచేపను ఖండించినను ఇటులనే జరుగును. ఖండింపబడిన ముక్కలు వెనువెంటనే అవయవములనుసయితము సృష్టిచేసికొని, పూర్తియగు తారచేప లగుచున్నవి. వానపామును నఱికినయెడల దానిముక్కలు స్వతంత్రజీవు లగుచున్నవి. సహజముగ నేర్పడని, ఇట్టిసంతానవృద్ధిని కల్పన చేయవచ్చును. ఇట్టి జంతువు లన్నిటియందును ఎక్కడినుండి జీవాత్మలు వచ్చి చేరుచుండగలరు? వారి జన్మాంతర ప్రాప్తికి వారికర్మ ఆధారమను టెట్లు? అను ప్రశ్నలు కలుగుచున్నవి.

స్థూలశరీరములు లేకుండ జీవులు సూక్ష్మ శరీరములతో నుండునా? జీవుడులేనిది చేతన కర్మలు సాగజాలవుగదా! జీవకణముల చలనమునకును, వాని ద్వివిభజనక్రియకును జీవాత్మయే కర్తయగునెడల, క్రొత్తగా నేర్పడిన జీవకణములలో జీవుడు ప్రవేశించులోపల అది మృతమై తిరిగి బ్రతుకుచున్నదా? లేక నూతనజీవుడు ముందు ప్రవేశించియే, తానొక భాగమును మొదటి జీవకణమునుండి వేఱుచేసికొనునా? మఱియు సంభోగముచే సంతానవృద్ధి యగుపట్ల, మాతృకాజీవకణములు రెండు ఏకమగుచున్నవి; వానిలోని జీవాంకురములను మొట్టమొదట ఏకమై, జీవయాత్రను ప్రారంభించుచున్నవి. అప్పుడు రెండు జీవాత్మలు ఏకమై, మరల విడిపోవు మన్నారనవలయునా? అట్లగునెడల వారి విశిష్టములగు సూక్ష్మశరీరము లనెడు ఆవరణల గతియేమి? ఆ జీవాత్మల వ్యక్తిత్వములు క్షణకాలము నాశమంది, పునర్భవము లగునా? జీవకణ విభజనలతోపాటు జీవాత్మలును ఖండములై పెరిగిపోదురా? అప్పుడు వ్యక్తిత్వ మెక్కడ? ఈ సంశయములును ప్రకృతిశాస్త్రమును బాధించుచున్నవి.

జన్మాంతర సిద్ధాంతమునుకూడ విచారింతము. జీవుడు, లేక జీవాత్మ అనేక జన్మలను పొందుచున్నాడు; అనగా వేర్వేఱు శరీరములను ధరించుచున్నాడు; అవి అనుకూలములు కానప్పుడు వానిని విడిచి క్రొత్తక్రొత్తవానిలో ప్రవేశించుచున్నాడు. ఇట్టి జనన మరణములు అసంఖ్యాకములై, పెద్దగొలుసులోని కడియములవలె ఒకదానినంటి ఒకటిగా వచ్చుచున్నవి. ఈ కడియములు చిన్నవి పెద్దవిగ నుండవచ్చును. అనగా జన్మకాలములుగాని, మరణకాలములుగాని (అనగా ఒకజన్మాంతమునకును మఱుజన్మ ప్రారంభమునకును మధ్యకాలములుగాని) హెచ్చుతగ్గులుగా నుండవచ్చును. చెట్లగింజలను ఉదాహరణగ చూడుడు. కొన్ని గింజలు సత్వరము పెరిగి పరిపక్వతగాంచి తిరిగి మొలకయెత్తుటకు సమర్థములగునంతవఱకు, వాని మొక్కలును స్వల్పకాలము జీవించునవిగనే యుండవచ్చును. మఱికొన్ని చెట్లగింజలు పరిపక్వమగుటకు నెలలు సంవత్సరములుకూడ పట్టును. అవి మొలకలెత్తుటకును చాలకాలము పట్టును. అటులనే జీవుల జన్మపునర్జన్మల తీరును గ్రహింపవలె నందురు.

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి,
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ,

మానవుడు శీర్ణములయిన బట్టలను తీసివేసి క్రొత్తవానిని ధరించుతీరున జీవుడు జీర్ణములయిన శరీరములను విడిచివేసి క్రొత్తవానిని ధరించుచుండును. మరణకాలమున జీర్ణములయిన తనువులు, అనగా అక్కఱకురాని వానినుండి వెలువడి, జననకాలమున క్రొత్తతనువులందు, అనగా తనపురోగమనమునకు అనుకూలించునట్టి శరీరములందు ప్రవేశించును. ఇది స్థూలశరీర ప్రశంస.

ఈరీతిగా స్థూలశరీరములు మారిపోవుచున్నను జీవుడు అంతరించిపోక తన వ్యక్తిత్వమును నిలుపుకొనుచు జీవయాత్రను అనంతముగా సాగించును. వీని వ్యక్తిత్వమును దేనినిబట్టి గుర్తింపగలము? మరణసమయమందు విచ్ఛిన్నమైపోక, జననకాలమునందు మారిపోక జీవుని అంటివచ్చు సూక్ష్మశరీరమొకటి కలదు. దానిని లింగశరీర మనియు పేర్కొందురు. దశేంద్రియములు, పంచప్రాణములు, అహంకారము, మనస్సు అనువానితో ఈ లింగశరీరము ఏర్పడియుండును గీతలో దీనియందు దాదశేంద్రియములుమాత్ర ముండునని చెప్పబడియున్నది.

మమైవాంశో జీవలోకే
జీవభూతః సనాతనః,
మనష్షష్ఠానీంద్రియాణి
ప్రకృతిస్థాని కర్షతి.

"సనాతనమగు నా ఈశ్వరాంశము జీవలోకమునందు జీవుడై మనస్సుతోగూడ ఆఱింద్రియములను ఆకర్షించుచున్నది."

శరీరం య దవాప్నోతి
యచ్చాప్యుత్క్రామతీశ్వరః,
గృహీత్వైతాని సంయాతి
వాయుర్గంధానివాశయాత్.

"ఇట్లు జీవరూపము దాల్చిన ఈశ్వరుడు శరీరమును ధరించునప్పుడును విడుచునప్పుడును, వాయువు తననివాసములగు పుష్పాదుల వాసనలను వెంటదీసికొనిపోవుతీరున, మనస్సును, ఇంద్రియములను తనవెంట తీసికొనిపోవుచుండును.

శ్రోత్రం చక్షుః స్పర్శనంచ
రసనం ఘ్రాణమేవచ,
అధిష్ఠాయ మనశ్చాయం
విషయా నుపసేవతే.

"ఈ జీవుడు చెవులు, కన్నులు, చర్మము, నాలుక, ముక్కు, మనస్సు అనువానిని ఆధారము చేసికొని ప్రపంచవిషయభోగములను పొందుచున్నాడు.

సాంఖ్యులు మున్నగువారు ఈ లింగశరీరాంగముల సంఖ్యను వేఱువిధముగ పేర్కొనుచున్నారు. కాని ఎల్లరును దీనిని ప్రపంచానుభవముల భాండాగారముగ అంగీకరించియున్నారు. దీనియందు దైవాంశరూపుడగు జీవు డుండును. ఈతడు ప్రపంచానుభవములచే గడించు ఫలితార్థములు ఈ లింగశరీరమున ముద్రితములై యుండును. ఈ ముద్రలనే జన్మసంస్కారములు, పూర్వవాసనలు అందురు. ఈ సంస్కారముల ననుసరించి యింద్రియములకు రాగద్వేషములు అభిమాన తిరస్కారభావములు అలవడుచుండును. వేర్వేఱు వ్యక్తుల అభిలాషలందును, అభిప్రాయములందును, అభిరుచులందును భేదములు కాన్పించుటకు హేతువులు ఈ సంస్కారములే. ఇవి ఆయా జన్మలందు కావించు కర్మల ననుసరించియు, వాని వలన గల్గు కష్టసుఖముల ననుసరించియు, ఇవి ఆధారముగా లభించు నైతికశిక్షణము ననుసరించియు సంస్కారములు మారుచుండును. ఇటుల లింగశరీరము పరివర్తనము పొందుచుండును. ఇది సూక్ష్మశరీరపరిణామము. ఈ పరిణామదశలకు అనుకూలముగా జీవుడు స్థూల

శరీరములను మార్చుకొనుచుండును. స్థూలశరీరములు తఱుచుగా మారిపోవుచుండ, సూక్ష్మశరీరము అటుల పూర్తిగ మారిపోక పరిణామము పొందుచుండును. జీవుని వ్యక్తిత్వమునకు ఈ సూక్ష్మ శరీరమే ఆధారము. జీవులందు గోచరించు స్వభావభేదములకును ఈ సూక్ష్మ శరీరమందలి సంస్కారములే మూలము.

ప్రకృతి జీవశాస్త్రజ్ఞులు స్థూలశరీర పరిణామమును, తద్ద్వారా జరుగు జీవాంకుర యాత్రను పరిగణింతురు. వారు గమనించు జీవయాత్ర తెంపులేని ప్రవాహరూపమున సాగుచున్నది. సృష్ట్యాదిని ఎటులో పుట్టిన జీవకణము సతతము సంతానవృద్ధి గాంచుచున్నది. దాని సంతానమునకు అంతులేదు. ఆసంతానము స్థూలపరిణామము పొందుచుండును. కాని పరమావధి ఏమో తెలియదు. ప్రకృతిశాస్త్రజ్ఞులు మాతృకాజీవకణమునందలి జీవాంకురమునే జీవు డనుచున్నారు. జన్మాంతరసిద్ధాంతులు "జీవుడు జీవాత్మ అనునది జీవాంకురము కాదు. ఈ జీవాంకురము స్థూలచరిత్రగలది. జీవుడు దీనిని అధిష్ఠించి, దీని ద్వారమున పనుల చేయించుకొనును. జీవుడు మానసిక నైతిక చరిత్ర గలవాడు. స్థూలోపాధి లేక జీవాంకురము మనజాలదు. స్థూలోపాధలేకయు జీవుడు మనగిలడు. స్థూలశరీరము నరరూపము తాల్చుటతో జీవాంకురము నడపు పరిణామము ఆగిపోవునట్లున్నది. జీవుని పరిణామము దీనిని అతిక్రమించి చాలవఱకు సాగిపోవును. అనేక నరజన్మల నెత్తివగాని జీవుడు పరమాత్మని చేరడు. జీవునకు భౌతికమగు పరిమాణాకారములు లేవు. వానికి పరిమాణ మనునదియే లేదు. ఇక ఆకార మెక్కడిది? అతడు కేవలము భావగమ్యుడు. ఆత్మస్వరూపి" అనుచున్నారు.

మఱొక విషయము. సాధారణముగా జంతుశరీరములందుండు చేతన పదార్థమును సావయవపదార్థ మందురు. ఇం దొకరీతి నిర్మాణవిశేష ముండును. ఇట్టిదే వృక్షజాతులందును కలదు. ఇది ప్రాణిచేష్టలకు ఉపాధిగా అక్కఱకు వచ్చుచున్నది. ఇదికాక లోకములో జడపదార్థమనునది కలదు. ఇందు చేతనలక్షణములు గోచరింపవు. పరిణామచిహ్నములు లేవు. నిర్మాణవిశేషమును ప్రస్ఫుటముగ నుండదు. ప్రకృతిశాస్త్రజ్ఞులు దీనిని కేవలము జడమందురు. కాని చేతనములందలి సజీవ పదార్థముతో చేరి, అందు లీనమై, ఇదియు సచేతనము కాగలదు. అదెట్లు ఘటిల్లుచున్నదో తెలియుట లేదు. భూమిలోపలి జడధాతువు లెన్నియో చెట్టుచేమలలోనికి పోయి, వానితో సారూప్యముపొంది సచేతనము లగుచున్నవి; జంతువులశరీరములలోనికి పోయి, అందు లీనమై, సచేతనపదార్థము లగుచున్నవి. ఇంతేల, జీవకణద్రవ్యములుగను, జీవాంకురములుగను కూడ పరిణామము పొందుచున్నవి. ఇటులచూచు నెడ చేతనములకును జడములకును నడుమ హద్దులను నిర్ణయించుట ప్రకృతిశాస్త్రజ్ఞులకును సాధ్యము కాకున్నది. జగదీశచంద్రబోసుగారు లోహపాషాణములందును జీవమున్నదనియు, జగమున జడపదార్థమనునదియే లేదనియు నిదర్శనములు చూపుచున్నారు. 'సర్వమిదం ఆత్మమయం' అను శ్రుతి ప్రకృతిశాస్త్రముద్వారమునను రుజువుకాగలస్థితి వచ్చుచున్నది.

సామాన్యముగా జడము, అచేతనము అని వర్ణింపబడు పదార్థముల స్థితియు కొంత విచారింతము. పదార్థవిజ్ఞానశాస్త్రజ్ఞులు వాని అణువుల పరిశోధనలు చేసి, వానియందును కూడ నిర్ణీతనిర్మాణక్రమము మున్నదని కనుగొనిరి. వేర్వేఱు అణువులు భిన్నభిన్న నిర్మాణములు కలవై జాతిభేదముగా నొప్పుచున్నవని చెప్పుచున్నారు. ఇట్టి స్థిరతరజాతీయ నిర్మాణముండుట చేతనము లలక్షణములలో ప్రథమలక్షణముగ సంగీకరింపబడుచున్నది. మఱియు ఈ అణువులందు అంతర్గతమైన సంచలనమున్నదట. ఈ చలనము సంయితము నిర్ణీతమైయుండునట. ఇందువలనను అణువులందు జాతిభేదము పాటింపవచ్చును. ఇదియును సచేతనవస్తులక్షణమే. ఈ లక్షణములందు పరివర్తనములగల్పించు నెడల ఒకజాతిఅణువు వేఱొకజాతి అణువుగా మారుననుచున్నారు. హీలియము మను పదార్థాణువు రేడియము మను పదార్థాణువుగను, రేడియము పదార్థాణువు సీసపు నలువుగను మారగలదనుచున్నారు. అటువంటి మార్పు పరిశోధనలు చేయుచున్నారు. చేతనాచేతనము లను విభేదము నవీనశాస్త్రపరిశోధనలవలన అంతరించి పోవుచున్నదని జనరలు స్మట్సుగారు ప్రవచించుచున్నారు. ఈ విశ్వములో ఏపదార్థమును, ఏ శక్తియు తత్త్వతః మఱొకదానినుండి భిన్నముకాదని విశ్వసింపబడుచున్నది. ఇక పదార్థములందలి జాతిభేదము అజ్ఞానజనకము. అవస్థాభేదమేగాని వానియందు జాతిభేదములేదు. ఉష్ణము, కాంతి, విద్యుచ్ఛక్తి, గమనశక్తి, కాంతిశక్తి అనునవన్నియు ఒకేశక్తియొక్క రూపాంతరభేదము లని ఆధునిక శాస్త్రములు ఒప్పుకొనుచున్నవి మఱియు పదార్థ మనునది శక్తియొక్క గతిభేదముచె ఆభాసముగ కల్పిత మగుచున్న దనియు కొందఱు విజ్ఞులు రుజువు చేయబూనియున్నారు. ఇది "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అను శ్రుతివాక్యమునకు చేరువగ వచ్చుచున్నది.

ఇప్పుడు "ప్రాణము" అని మనము చెప్పుకొనునది ద్రవ్యరాశియందు అంతర్యామియైపరగు ఆత్మయొక్క ప్రథమ ప్రకాశ చిహ్నమే! చేతనపదార్థములు తమయందు ఆత్మకలదను నిదర్శనమును సూచించుచున్నవి. అచేతనపదార్థములు తమయందు గల ఆత్మ ప్రకాశమును మాటుపఱచుచున్నవి. ఇటుల దాచబడియున్న ఆత్మప్రకాశమును క్రమక్రమముగా గోచరింపజేయు పరివర్తనమే పరిణామ మనబడుచున్నది. ఆ పరిణామము పూర్తియై, సకలావరణలు తొలగి ఆత్మ ఆత్మగా ప్రకాశించుటే పరమగమ్యము. ఈ పరిణామక్రమమున జడద్రవ్యము అప్రాథమదశయు, జంతుపదార్థము లేక జీవరసము అనునది మాధ్యమికదశయు, ఆత్మ పరమోత్తమదశయు నని అలంకారికభాషలో చెప్పుకోవచ్చును. వీనినడుమ అసంఖ్యాకములగు అవస్థాభేదములు కలవు.

ప్రాథమిక చేతనావస్థలందు సయితము మనస్సును, ఆత్మయు నుండునని పృథముగ వక్కాణింప వీలుపడుటలేదు. అనుమానప్రమాణముతో ఉండితీరవలయు నని వచించుచున్నాము. వీని నామరూపక్రియలు స్పష్టమగుటలేదు. పరిణామక్రమములో ఏదశయందు ఆత్మప్రకాశము నిస్సందేహముగా గోచరింప మొదలిడునో నిర్ణయింపజాలకున్నాము. స్వస్మృతి జీవలక్షణమని చెప్పుదురు. ఈ స్మృతి ఏదశయందు ప్రభవమగునో నిశ్చయింపబడుట లేదు. ప్రతి జీవకణమునందును, ప్రతి శుక్లబిందువునందును, ప్రతిశోణితబిందువునందును జీవు డుండుట సంశయాస్పదము. చేతనచర్య యున్నంతనే జీవుడు కల డనలేము. నరునందుమాత్రమే జీవుడు, లేక జీవాత్మ కలదని వాదించు మతములనేకము కలవు. ఊహాపోహలు, తర్కసామర్థ్యము, వాక్చాతుర్యము మున్నగునవి జీవాత్మ లక్షణములని వారి వాదన. ఈ నరుడే పూర్ణ పరిణతమూర్తి యనియు వారి విశ్వాసము. కాని

నిత్యమును దాటిన పరిణామావస్థలు కలవని గుర్తించుకాలము రానున్నది.

ఇప్పటికి మూడంశములు నిర్ధారణమైనవి:

(౧) ప్రతి జీవకణమునందును (అది ప్రథమ జీవ పరిణామదశకు చేరినదైనను కూడ అందు) జీవాత్మ కలదనుటకు వీలులేదు.

(౨) జీవ పరిణామదశలందు ఉత్తమస్థితిలోనే జీవుడు ప్రకటనమగును.

(౩) జీవచేష్టలు గోచరించిన చోట్లనెల్ల జీవాత్మ యుండితీరవలయునను వాదన నిరాధారము.

సంభోగమువలన కూడిన రెండు జీవకణములు ఏకమగుటకు పూర్వము వాని రెండింటను ప్రాణమున్నను, జీవుడు కలడను వాదన చెల్లదు. జీవాత్మలేనిది జీవచేష్టలుండుట అసంభవము కాదు. జీవాత్మ ప్రవేశముచేతనే జీవచేష్టలు ప్రారంభమగుటలేదు. జీవోత్పత్తికి మూలమగు మాతృకా జీవకణమునందు, సృష్ట్యాదిని వెలసిన జీవకణమునుండి పారంపర్యముగవచ్చి సంక్రమించు జీవరస ధాతువు ప్రవేశముగాంచు తరుణమున, ఆత్మ, లేక జీవుడు ప్రవేశించుననుట సమంజసమే. కాని జీవచర్యలు గోచరించు తావులందెల్ల జీవాత్మ కలదను వాదన విపరీతముగ నున్నది. అప్పుడు నరుని శరీరమునందెల్లెడల అసంఖ్యాకములగు జీవాత్మలుండు ననవలసివచ్చును.

జడద్రవ్యమునను ఆత్మ నామరూపక్రియారహితమై అవ్యక్తముగ నుండును. అప్పుడు దానిని వర్ణింపజాలము. దానికి జీవుడను నామము నిడజాలము. సచేతన పదార్థముల ఉత్తమ పరిణామదశలందు ఆ అవ్యక్తాత్మ స్వస్మృతిని బడయుచున్నది. అందు అహంకారము, నేనను భావము గోచరించును. పిమ్మట ఆ ఆత్మ పూర్ణస్మృతిని ప్రకటించును. విషయపరిశీలనాశక్తి, తనను గూర్చిన అభిమానము, ఇచ్ఛాద్వేషములు స్వస్మృతి లక్షణములే. ఇవి ప్రస్ఫుటముగ గోచరించు చోట జీవాత్మ కలదని ధైర్యముగ వచింపగలము. ఇట్టి పరిణామమునకు అనుకూలమగు ఉపాధి లభించునప్పుడే జీవుడు అందు ప్రవేశించుచున్నాడు. కాని అంతకు పూర్వము జీవుడు ప్రవేశింపడు అనవచ్చును. జీవరస ధాతువు సయితము ఒక జీవకణము జీవోత్పత్తికి అర్హమగు పక్వదశకువచ్చినప్పుడే అందు ప్రవేశించుచున్నది. ఇట్టి జీవకణములు నూతన జీవోత్పత్తికి అనువగుదశయందే తల్లిశరీరమునందును, తండ్రి శరీరమునందును ఏర్పడుచుండును. శుక్లశోణితబిందువు లన్నియు జీవోత్పాదనకు అర్హములగు జీవకణములు కావు.

జీవుడు స్థూలోపాధిలో ప్రవేశించుటకు పూర్వమును సచేతన వ్యక్తియే; స్వతంత్ర జీవనచరిత్ర కలవాడే. ఆ స్థూలోపాధి నాశనానంతరము సయితము స్వతంత్ర జీవనము కలిగియే యుండును. అతడు దీర్ఘమగు తన జీవయాత్రలో, శరీరములనెడు బసలలో వాసము చేయుచు, వానిని విడుచుచు పోవును. జన్మాంతరసూత్ర మిట్లు తెలుపుచున్నది. జీవాత్మ దైవాంశయు, సనాతనము నైయున్నది. సృష్టి అనాది. అది కల్పసమయమున వికాసము నందుచు, లయకాలమున బీజప్రాయమై అవ్యక్తమున కలిసిపోవుచుండును. కాబట్టి జీవునకును సృష్టికిని ఎప్పుడు సంబంధమేర్పడినది, ఎప్పుడు జీవుడు సృష్టిలో ప్రవేశించినాడు? అను సమస్యలు మనను బాధింపవు. వానిజోలి మన కక్కఱలేదు. ఆసక్తి పెట్టుకొనినను మనబుద్ధిబలముతో వానిని పరిష్కారము చేయజాలము. మనబుద్ధి కొంత వికాసమును పొందినవెనుకనే ప్రకృతిపరిశోధనకు కడంగ గల్గుచున్నాము. మఱియు ఆ ప్రకృతినిసయితము ఒకానొక పరిణామదశనుండి మాత్రమే గుర్తింప గల్గుచున్నాము. కావున అంతకు పూర్వదశ దశాంతరములను గ్రహించుటకు అనుమానప్రమాణమే ఆధారమగుచున్నది.

స్థూలోపాధులను, అందలి జీవ పరిణామదశలను తనకు అనుకూలములగునప్పుడే జీవుడందు ప్రవేశించుచు, అవి అనుకూలముగ లేనప్పుడు విడిచివేయుచు నుండునని గ్రహించితిమి.

సరే! ఇటుల జీవుడు, లేక జీవాత్మ ప్రవేశించును, నిర్గమించును అనుట కూడ ఆలంకారిక భావమేగాని వాస్తవికవచనము కాదు. జీవాత్మ దేశపరిమాణము, ఆకారము గల భౌతిక వస్తువు కాదు. అది భావగమ్యమగు అంతఃకరణ సంస్కారరాశి. అది ఒకతనువున ప్రవేశించుట, దానిని అతిక్రమించుట విడుచుట నిజముగా పొసగదు. జీవాత్మ ఒకానొకపరిణామదశయందున్న ఉపాధిని అభిమానించి, దానితోడి ఐక్యభావమువహించి, దానిని వశము చేసికొని, తన ప్రయోజనమునకై కొంతకాలము వినియోగించుకొని, పిమ్మట మానుకొనును. ఈ నటలో కొంతఅర్థమున్నను ఆత్మ అనిర్వాచ్యమగుటచేత ఇదమిత్థమని ఖచితముగ వక్కాణింపజాలము. ఈపైని పేర్కొనిన స్వీకరణ విసర్జనములనే జన్మాంతరయాత్రయని చెప్పను. ఈయాత్రయందు అంతఃకరణమున చేరియుండు సంస్కారములు, లేక వాసనలు పరివర్తనము నందుచు పరిణామమును సాగించును. అదియే జన్మాంతరములు పడయుటకు ఫలితార్థముకూడను.

కావున పరిణామక్రమము జడదశనుండి చేతనదశకు, చేతనదశనుండి స్మృతిదశకు, స్మృతిదశనుండి యింద్రియజ్ఞానదశకు, ఇంద్రియజ్ఞానదశనుండి స్వస్ఫురణదశకు, అందుండి కైవల్యమునకు నడుచుచుండును. కైవల్యమును ముక్తియనియు, మోక్షమనియు, బ్రహ్మనిర్వాణమనియు పేర్కొనదగును. కించిద్భావభేదములున్నను ప్రస్తుతము మనము విచారింప నవసరము లేదు.

కైవల్యదశయందు ఆత్మకు దేహావసరముండదు. అప్పుడు జీవుడు జీవభావమును, వ్యక్తిత్వమును పాటింపడు. వాని సంస్కారములు, వాసనలు వ్యయమునై చనును. అతడు తనను సంకుచితమగు సూక్ష్మలింగపు ద్వారమున చూచుకొనక, నిరావరణదృష్టితో తన అఖండాకారమును స్మరించును. తాను జీవాత్మననుకొనుట భ్రాంతియనియు, తాను నిజముగా అఖండ సచ్చిదానంద పరమాత్మనే యనియు తెలిసికొనును. 'బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి' అను జ్ఞానముతో అతడు పరమాత్మయే యగును. సముద్రమునుండి వేఱుపడిన ఉప్పుకల్లు సముద్రమున మునిగి లయమగును. ఇంక ఉప్పుకల్లను మాటలేదు. ఇది దాని నాశమా? కాదు కాదు. దాని సంపూర్ణ వికాసము; అఖండస్వరూప ప్రాప్తి. అటులనే జీవునకు మోక్షప్రాప్తివలన నష్టము గాని, నాశము గాని లేదు. వానికి పరమార్థప్రాప్తియే గలిగి కృతకృత్యుని చేసినది. ఇప్పుడు మనము ప్రస్తావించుచు వచ్చిన పరిణామదశలు లింగశరీరమునకు సంబంధించి నడచినవనియు, జన్మాంతరయాత్రయు దానిదేయనియు, ఈ పరిణామ జన్మాంతర విధానములకు పరమావధి జీవుని మోక్షమనియు గ్రహింపవలయును.

రథోత్సవము

క్రొత్తపల్లి సూర్యరావు

కృష్ణదేవాలయంబుచేఁ గీర్తిగనిన
దగుటఁ గృష్ణాపురం బనునాఖ్య నొప్పి
కృష్ణపుర మాంధ్రమునను బ్రాగ్దిశను గలదు
సంజ్ఞలను వ్యాకరణసూత్రచర్చ వలదు.
శ్రీరామాలాండ్రీ సీ
తారామాక్షౌరశాల దశరథరామా
స్టోరుసు నాంజనేయా
పౌరాలయమనుచు దీర్ఘభాక్త్వము లేదే.
ధనికు ల్దాతలు వర్తకు ల్గురు క్షే
త్రస్వాములు న్వైద్యులున్
ఋణదాత ల్గల రన్నిజాతుల ప్రజల్
శ్రీ కృష్ణభక్తు ల్దయా
ళువు; లాయూరికిఁ జాలు న్యాయసభలుం
గార్యాలయంబు ప్రభు
త్వానివేశంబులు నున్న వన్నమిడు స
త్రంబు ల్బడుల్ రాజిలున్.
పండితుఁడుం గవీంద్రుఁడు స్వ
వర్ణహితైషి మతాభిమాన యు
క్తుం డట నెల్లవారు; డటకుఁ
గొందఱు క్రైస్తవులేగుదెంచి యుం
డుండఁగ నూరిబైటఁ గల
నూషరభూములు గొన్ని కొంప మం
చుండఁగ నమ్మివేసి రుప
యోగము లేదని వానిస్వాములున్.
ఊరిబైట నొక్కయూరఁ గట్టిరి వారు
స్పర్ధనో యనంగ భగవదాల
యంబు వైద్యశాల యర్భకులకు నున్న
తంపుఁబాఠశాల దానఁగలదు.
విద్యకొఱకు నెల్లవిద్యార్థు లాయూర
నున్నవారుఁ బ్రక్కయూళ్లవారు
వచ్చి పురమునిండ బసలకు బాధలు
పడఁగవలసివచ్చెఁ బలువురకును.
పాఠశాలప్రక్క బైటను గ్రైస్తవుల్
బసలకొఱకుఁ గొన్ని "బోరకీచు"
లంచుఁ గట్టి రందు నాయూరిగ్రామ వి
ద్యార్థు లద్దెలచ్చి యధివసింత్రు.
తక్కినవెల్ల నేటికిఁ బ్ర
ధానముగా నటనుండు బాలకు
ల్మిక్కిలి బుద్ధిమంతులయి
మిత్రత వాటిల నెల్లవారుఁ దా
మొక్కకుటుంబ సంభవుల
యోజ మెలంగుదు రిచ్చటం గడు
న్మక్కువతో నభేదగతి
మజ్జన భోజన భాజనాదులన్.
బుద్ధిమంతులెల్ల బుద్ధిమంతులె యెప్డు
లేనివార లడ్డి లేనివారె
పాయసాంశములను భరతాదులైనట్లు
మైత్రి వారువారు మసలుచుంద్రు.
అనవరతాదరంబున స్వ
యం కృషిచే వివిధార్థసాధన
ల్మునుకొని చేయువారలును;
బాత్తము ముట్టక యాటలాడఁ బ
ట్టనముల వెంటఁ బోవుచు "బ
డాయిలు" గొట్టెడువారు; రెంపమూఁ
డునుసమ లొక్కకత్యనె క
డుం బ్రియమొప్పఁగ నుండువారలున్.
నిష్ఫలమంటలం దుఱుక
నేర్పరులు న్విశభోజనంబుల
న్మెక్కి గడించువారుఁ గడి
మిం దమకంఠము రైలుక్రింద నే
చప్పుడులేక పెట్టు నతి
సాహసులు న్బడియుక్యవారిపైఁ
దప్పలు మోపువారు వివి
ధంబుల బాలకు లుందు రచ్చటన్.
వారిలోన నొక్కవైఖరివార ల
త్యంత గర్వదృష్టి నహరహంబు
బూతులేనిమాట పొరపాటుగానైనఁ
బలుకకుండువారు పలువు రుంద్రు.
అట్టివారితోడ నాయూరిబాలుఁ డొ
కండు మైత్రి సల్పి కలసి మెలసి
వారుచేయుచుండ వారితోఁదానును
దారుణములు చేయఁ దగిలియుండు.

జనసమ్మర్దమునందుఁ ద్రోసికొనుచు
  న్నం దేహము న్వీడి వే
చనుచుఁ గ్రావ్యముగాని పాటలను "ఘ
  న్నాటంబు"గాఁ బాడుచుం
గనుగీటు ల్చేయువారు లొప్పఁగను సం
  ఘర్షంబు గావించుచు
న్వెనుక ల్ముందులు లేక త్రిమ్మరుదు రా
  స్వేచ్ఛార్థులౌ బాలకుల్.
చెప్పవారు లేరు చెప్పిన వినువారు
గారు-బ్రాహ్మణులను గాఱు లఱచు
టయును స్త్రీలఁ జూచి నయహీనపుంబ్రసం
గములు చేయువారు గర్వవృత్తి.
ఒరీ! నేనుం మాల ముట్టుకొని యా
  యుర్వీసురుం దాఁకితి
న్నారు లొక్కందఱు నిల్చినప్పు డెవఁడో
  నామీఁదఁ బడ్డట్లుగాఁ
గాఱుల్పేలుచుఁ దూలి మీఁదఁబడితిం
  గాల్దొక్కితిం జూడన
ట్లూరేగింపగు దారిలో నిలిచి మూ
  త్రోత్సర్జనం జేసితిన్.
బుద్ధిలేదు రాగిబొమ్మలు వేల్పులా
యేఁట నేటఁ బెండ్లి యేమి ఛాంద
సం బటంచుఁ దుగాని చక్కఁ జూడరు తాము
చేయు పనులలో విశేషమేమొ.
తోటపెద్దుబెదరేఁ దోలఁగుండు త్రొక్కిన
టంచుఁ దేలు పామటంచు గుంపు
గాఁగ నతివలున్న కడ నటునిటుఁ జుట్టు
కొని 'యభాసు'చేయుచును జరింత్రు.
ఆవచ్చుదానిఁ జూతుఁ గ,
తోవచ్చెడువాఁడు మగఁడు దుష్టటిలాగుం
డీవంక వచ్చుఁ బిమ్మట
నావెలదుక నేడిపింత మనుచు న్నగుచున్.
ఏమిర కన్నుఁగానన ప
  డెంబడెదంచు పగుం దెమల్చి, పో
పో మఱి ప్రేలకంచుఁ; బుప్పుఁ
  బోఁడిని గన్గల తామె త్రోసికొం
చీమెయి నర్ధరాత్రమునఁ
  గృష్ణు రథాంతికమందు గుంపులోఁ
హాము చరింత్రు చెప్పఁ గల
  దా యొకరైనను వారి కింతయున్.
తేరుమీఁది కెక్కె దేవుఁడు, కుంభము
బోసి త్రాడులాగఁబోవునప్పు
డూరిలోని వారు లొక్కొక్క సంఘమై
చూడవచ్చి రచటి శోభనంబు.
మా జట్టువారి కచ్చటఁ
గనఁబడుటయె లేదు కన్న, కాయముస్వై
జనియెను స్వేచ్ఛావిహార్తిం   [హాయిం
జినతనమో కష్టకాలచేష్టయొ యెఱుఁగన్.
మధుపనము చూఱపుచ్చిన మర్కటముల
కంటె నధికంబుగా నుండఁగా నొకింత
వేళఁ జనుదెంచి రామూరి వెలఁదు, లందు
జట్టులోనున్న చినవాని జనను గలదు.
జట్టు గూడి వీడి స్వైరవిహారంబు
సలిపి తాముఁ దాము సంగ్రహించి
నట్టి కొంతనపుటానవాళ్ళగు కొన్ని
వస్తువులను గొంచు బసకుఁ జేరి.
ఒకరిప్రజ్ఞ యొకరి కుప్పొంగి చూపుకొం
చుండ నూరిలోన నుండు బాలు
చెల్లి చేతిలోని చేరుమీఁ లుపహరిం
చినయతఁడు సూపె స్నేహితులకు.
చిన్నమనియె మనసు చిన్నవానికి, సోద
రికిని సఖుఁడొసర్చిన కృతి కప్ప
జేమి యనకపోయె నింటికి మఱునాఁడు
జట్టుఁగూడరాఁ డసహ్యమునను.
ఏలర రానటం చడుగ
  నింటికడంబనియున్న దం చనున్
శాంకు వచ్చియు న్మోగము
  చాఁటగు నేస్తుని జూచినంతటం
జాలఁగ నిశ్వసించు నతి
  సాహసముం బొనరింప నెంచున
న్వేళ లిఖించు నొజ్జలకు
  వే సెలవిమ్మని వేఁకి వంకగన్.
ఇటులుండం బ్రియమిత్రుఁ డొక్కఁడు సఖా
  యిట్లేల నీవుంటి వె
ప్పటియట్లేటికి రావు మాకడకుఁ జె
  ప్పంగూడదా యెవ్వరే

నటన ల్సల్పిరో నన్నుఁ జంపుకొని తి
  న్నట్లేను, దానెంత దు
ర్ఘట మాకార్యముగాని చెప్పఁగ నినుం
  బ్రార్థింతు నన్నంతటన్.

చెలిమికాఁడ నన్నుఁ జీకాకు పెట్టకు
కడపినంత నోడలు కంపమొందుఁ
గ్రోధమూర్తినగుదుఁ గొన్నినాళ్లారక
యుండు మవలఁ దెలియకుండఁబోదు.

అనిన న్మిత్రుఁడు వల్కెఁ జాలు నిటు వే
  దాంతంబు నాతోడఁ జె
ప్పవిదే యేమియు సాహసంబుడుగు మా
  స్వార్థంబుగానీ, విరో
ధినిమిత్తంబునఁ గాని తొందరను సా
  ధింపంగ నత్యాహితం
బు నసాధారణకష్టము ల్దొడరుఁ బో
  వుం బుద్ధిక్రోధంబునన్.

ఏమియు లేని వేదన యి
  దేటికి నీ కపశంబుగాఁగ రాఁ
గా మనశక్తికి న్మిగిలి
  కార్యము మించినయప్డు గాదె నీ
కేమొయి దుఃఖపాటు కత
  మేమి యొకింత యోచరించెదని నీ
నేమియొనర్చినాఁడ వది
  యెల్లను జెప్పుమ యుక్తి సెప్పెదన్.

అనవుడు మిత్రమాయిది ర
  హస్యము నీహృదయంబులోన నే
యునుపుము, నాఁటిరాతిరి ర
  థోత్సవమప్పుడు స్వైరలీలల
న్మన మొనరించినట్టి యవ
  మానపుఁ జేతలు కారణంబుగా
మన తెగవారలందఱు న
  మానులె దీనికిఁ గర్త లౌటకున్.

అనిన న్నేనును గారకుంకనొ నరే
  యుక్లేని వృత్తాంత మె
ల్లను వాక్రుచ్చుచు క్రొత్తవారమ యిదే
  లా, యిట్లుగానంచు నీ

నన రాదా యెవరేమి చేసిరో త్వదీ
  యాంతర్యముం దెల్పకే
మని మాలోపము వెల్లడింతు మది స
  త్యంబైనఁ గాదందుమా?

సంశయంబు వలదు చావుమటన్న నేఁ
జత్తు యుష్మదర్థ మిత్రెఱంగు
వాఁడ నగుదుఁగాదె పరికింపలేదె యి
న్నాళ్లనుండి నీవు నాఁగ నతఁడు.

అందఱము నొక్కబడిలోన యభ్యసించి
నార, మనుకొననేల యెవ్వారికైన
ననుభవముమీఁద నే తెలియంగ నగును
జెప్పఁగాఁ దలకెక్కదు చెడ్డవేళ.

అనిన నీకేమి యనుభవంబునను దెలిసె
మాకుఁ దెలియనిదేమి యీ మర్మమేమి
చెప్పు మన మిత్రుఁ డిట్లని చిన్నవాఁడు
నొడివె నెంతయు నానాఁటి దుడుకుఁదనము.

ఒకనారికొంగు వేఱొకపూరుషుని చెంగు
  ముడివైచితివి బ్రహ్మ యుడిగ నీవు
ఇరువురు తరుణుల శిరసులందలి బెండు
  చెండులు మార్చి నృసింహరావు
పల్లవాధరి యోర్తు పిల్లాండ్లు సద్దుకో
  నొరఁగినఁ దమ్మపై నుమిసె గోపు
నడ్డిపై చెయి నిల్పిన యొకర్తుదండకుఁ
  జేతివేత్రపు వంపుఁ జేర్చె సింగు
మరువమును దమనంబని యఱచె నీను
బాదుషాహిసోపో యని వాగినాఁడ
నేను బదిమందిస్త్రీలున్నచో నిలఁబడి
యాగడంబున హద్దు మర్యాద లేక.

నీయమ్మ యాఁడుదే మఱి
నాయమ్మయు నాఁడుదే మనకుఁ గొంటెతనం
బీయర్థము స్ఫురియింపం
జేయని కతమున నసభ్యశీలత వొడమెన్.

ఒకనిభార్యను జీకటి నొడిసిపట్టి
సీదుభార్య నొకండు మన్నించు నొక్కఁ
డుండగీఁ డెందు నెఱిఁగియుఁ దొల్లుదోవ
నెఱుకవారలకడ సంశయింపవలదె.

వ్యర్థ్వ నారిగాఁడు పదిమందిలోన నా
సోదరిని నెఱింగియును గ్రహించెఁ
జేతిలో గుమాలు, చెయివ్రేళ్ళ కంఁచిన
ట్లున్నదల్లము కడు నుపకు చేత.

ఎట్లు విగ్రహింతు నీకు రాభవమున
కర్మాశిక్షనేసి ానుచుఁ గృశత
నున్నవాఁడ నిదియ యున్నయథార్థంబు
మార్గమేమి చెప్పుమా సఖుండ.

అనిన న్మిక్కన వ్రేలుపెట్టుకొని య
న్నా నారిగాఁడా యొన
ర్చిన దీరీతిని, వేఁడు గన్గొనుము నే
శిక్షింతు నామూర్ఖ నో
క్కనినేకాదు సమస్తమిత్రులనుజ
క్కంజేయుదు న్రాత్రి నీ
వును రమ్మిక్కడ కొక్కసారి విడిపో
వుం జిక్కు శీఘ్రంబుగన్.

అనుచు మిత్రుఁడు పల్కి రాత్రివఱకున్
వ్యక్తంబుగాకుండ నుం
చి నిజస్నేహితు లందఱిం బిలిచి తె
చ్చెం దత్ప్రసంగంబు సి
గ్గున నారాయణుఁ డట్టె వాంచెఁ దల; నీ
కున్ బుద్ధిలేదాయటం
చును నల్వుర్న్రలుతల్ల దూసికొని తిం
చుం దిట్టి రా పిమ్మటన్.

కొంటెతనమునకును గొలఁది యుండదొ పరి
చయుఁ గన్నచోటఁ జలుపఁ దగునె
పురుషులొద్దనైనఁ బోవునుగాని యా
వనయు మిత్రుచెలియ లనినఁ దగునె.

రేపు నీ చెల్లెలే వచ్చునోపుడువారా
చూచి యొరుచేయు నవమతి శుద్ధమూఢ
ని న్ననఁగనేల మేమేమి నీతిపరుల
మెంతపని చేసితిమి మన మిందఱమును.

వీఁడగుటం బ్రశాంతమతి
విన్నఁదనంబున నూఱకుండె నె
వ్వాఁడొ పగండె యైన నినుఁ
బట్టి వధింపఁడె, మేలు, నేను, నీ
తోడని యొట్టువెట్టుకొని
తొందరమాన్పితిఁ గాకయుండిన
న్నేఁడొ మఱొక్కనాఁడొ యిది
నిశ్చయమే యయియుండకుండు నే.

వీఁడు కనుకఁ దీఱెఁ బెద్దలే విన్నచో
నేమి జరగియుండునో మనగతి
చదువు చెప్పటకునో చట్టుబండలఁ జేయ
నోయటంచు దొరలనే యడిగిన.

సత్యమార్గమునకుఁ జదువు చెప్పెదము దు
ర్మార్గమొనరుపంగ మరఁగినారు
నడత చెడిపోఁగాన నడువుండు మీ రన
నెవరు చేర్చికొంద్రు హీనగుణుల.


తండ్రు లంపుసొమ్ము తగులఁబెట్టుచు నడ్డ
గాడిదల విధమునఁ గానిపనులు
చేసి చదువు మంటఁ జేరిచి తిరుగంగ
వచ్చినామొ యిందుఁ జచ్చులార.

మనజట్టులోన నెవ్వఁడుఁ
గనఁబడఁ డొకఁ డేఁడుఁ గ్రమముగాఁ బైమెట్టె
క్కినవాఁడు సిగ్గులేచే
యెనినాళ్లిట్లుండు మెఱుక యేమియులేదే.


ఈనాఁడాదిగ నిట్లుచేయ మిది నీ
వెవ్వారికిం దెల్పఁబో
కోనెయ్యుండ యటంచు నీతనికిఁ జే
యుండా సమస్తిట్లు నా
తో నొక్కించుక చెప్పఁబట్టికద యీ
దుఃఖంబు వారించుకోఁ
గానయ్యెం బెడదారినుండి తొలఁగం
గాఁ బోవనయ్యెం గదున్.

నామాట లిష్టముండని
యామీరలు తొలఁగిపోవుఁ డాలకుమాతోఁ
బ్రేమమున నుండువారలు
ప్రేమింపుం డితనినను చుఁ బ్రియమునఁ జెప్పెన్.

ఎల్లవారు నొప్పి రేకవాక్యంబుగా
మంచివేళయగుట మంచిదనుచు
బుద్ధిగలిగి మనిరి, పోలదె నదుబ్ధి
విశ్రుత మిత్రునుండి విహితులకును,



శ్రీ సుజనసమాజము, మౌల్మేను (బర్మా)



దక్షిణాఫ్రికా ఆంధ్రమహాసభ పంచమవార్షికోత్సవము



ఈడ్పుగంటి రాఘవేంద్ర రావుగారు
కొంతకాలము గవర్నరుపదవి నలంకరించి
ప్రస్తుతము ప్రధానామాత్యపదవి (సం. రా.)
నాక్రమించిన ఆంధ్రుడు



శ్రీమతి డి. శాండిల్య, శ్రీమతి డి. రామచంద్రరావు సతి
సర్ యస్. రాధాకృష్ణన్‌గారి కుమార్తెలు. ఉన్నతవిద్య బడ
యుటకై తల్లిగారితో (నడుమ) కూడ ఇంగ్లండుకుపయనమైరి.



కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు
కొంతకాలము గవర్నరుపదవి నలంకరించి
ప్రస్తుతము ప్రధానామాత్యపదవి (మదరాసు)
నాక్రమించిన యాంధ్రుడు




కోకా లక్ష్మీ నరసింహారావు నాయుడుగారు
ప్యారిసులో శిల్ప, లలితకళల ప్రొఫెసరుగానుండు ఆంధ్రుడు
(ఫ్రెంచిభార్యతోను, కుమార్తెతోను)



వంగల శివరాముగారు - వారిభార్య, కుమారీ కుమారులు
లక్నో విశ్వకళాపరిషత్తు ప్రొఫెసరుగానుండి జెనీవాలోని నానాజాతి
సమితి యుద్యోగిగ నియమింపబడిన ఆంధ్రుడు

విజయనగరసామ్రాజ్యషట్ఛతవార్షికోత్సవము, హంపి

౧. చారిత్రక మహాసభ అధ్యక్షుడు డా. యం. హెచ్. కృష్ణగారికి స్వాగతము



మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ. డా. కుర్తకోటి శంకరాచార్యులవారు అధ్యక్షోపన్యాసము గావించుచుండుట



భవభూతి   ఉత్తరరామచరిత్ర

క్రొవ్విడి రామం

మానవజీవితములోని వివిధ ప్రవృత్తులను ఆహ్లాదకరంగా నిరూపించడమే సాహిత్యము యొక్క పరమావధి. జీవితమునకు సంబంధించిన మహోన్నతమైన భావములను, అప్రతిహతమైన కళాచాతుర్యాన్ని కూడా వ్యక్తీకరించేటందుకు అనుకూలముగానుండే సాహిత్యాంగములలో నాటకము ఒకటి. సంస్కృతసాహిత్యములోని రచనావిధానము లన్నిటిలోనూ నాటకం అగ్రస్థానాన్ని అలంకరించింది. కాబట్టి కాళిదాసు, భవభూతి మొదలయిన మహాకవీశ్వరులు ఏసంఘటనలో ఏవిశిష్టమైన కళాచాతుర్యాన్ని విజృంభింపచేసి, తమనాటకాలకు అమృతత్వంసిద్ధింపచేసినారో పరిశీలించినట్లయితే, వారినాటకాల్లో వుండే గొప్పదనం మనం పూర్తిగాగ్రహించడానికి అవకాశం వుంటుంది. అనేక సంవత్సరముల క్రిందటనే సంస్కృతనాటకముల ఉత్కృష్టతను అన్ని దేశములవారూ గ్రహించినారు, కనుక తిరిగీ ప్రస్తుతం వాటి విమర్శన అవసరంలేదని భ్రమపడటం చాలాపొరపాటు. ఆధునిక పరిశోధకులలో ఆంగ్లేయులు తమపాశ్చాత్యవిజ్ఞానంచేత యితరదేశములలోని మహాకవీశ్వరుల రచనలను, రచనావిధానములనుకూడా గమనించడానికి తగిన అవకాశంవున్నది. కాబట్టి ప్రాచ్యపాశ్చాత్య విమర్శనాదృష్టితో సంస్కృత నాటకములను పరిశీలించినట్లయితే, సంస్కృతనాటకములందు మనకుండే విజ్ఞానాన్ని అభివృద్ధిచేసుకోడానికి అవకాశం వుంది.

కవిశేఖరులలో అగ్రస్థానాన్ని అలంకరించినవాడు భవభూతి. ఈయన ఉత్తర రామచరిత్రలో మొదటనుంచీ కొసవరకూ తన ప్రత్యేకవ్యక్తిత్వాన్ని పూర్తిగా నిరూపించినాడు. కేవలం కరుణరసాన్ని రమ్యంగా పోషించినంతమాత్రముచేతనే భవభూతి సుప్రసిద్ధుడైనాడని భావించడం అంత సమంజసం కాదు. మహోత్తమమైన అనుభవములు, గంభీరమైనభావములు, అప్రతిహతమైన కళాపోషణ యితనిగొప్పదనానికి కారణాలు. ఈనాటకములో వచ్చేపాత్రలన్నీకూడా మహోత్కృష్టమైనవే. అంగరసమైన శృంగారాన్ని యీకవి అతిరమ్యంగా పోషించినాడు. భోగలాలసత్వానికిగాని, నీచకార్యాలకుగాని ఉపక్రమించిన పాత్ర ఒకటికూడా యీనాటకంలో మనకు కనబడదు.

సీతారాముల ప్రేమను యొక్క ఆదర్శప్రాయముగా యీకవి ప్రదర్శించినాడు. భవభూతి మూడు నాటకములు వ్రాసినప్పటికి ఉత్తరరామచరిత్రమాత్రమే తన కీర్తిని చిరస్థాయిగా జేసినది. ఒక్క మహాకావ్యమువల్లనే నిశిత ప్రతిభావంతుడని ఈ కల్పాంతమువరకూ ప్రఖ్యాతిని సంపాదించే భాగ్యము యీ మహాకవికి మాత్రమే లభించింది.

ఉదారభావములు గల పురుషుడు తన ఆశయాల్ని సాధించవలసివచ్చినప్పుడు భౌతిక విషయాలతో తనకు తటస్థించే సంఘర్షణను ఈకవి చాలా చక్కగా నిరూపించినాడు. యీ సంఘర్షణ బాహ్యంగాను, ఆంతరంగికం

గాను కూడా రామునిపాత్రలో మనకు కన పడుతుంది. రాముడు తన హృదయమును సీతకు అర్పించినాడు. సీతకు రామునికి అవినాభావసంబంధ మన్నది. కాని కొన్ని పరిస్థితుల ననుసరించి లోకకల్యాణంకోసం రాముడు సీతను విడిచిపెట్టవలసి వస్తుంది. అప్పుడు రాముని మనస్సునకూ అంతరాత్మకూ గల సంఘర్షణ భవభూతి అనన్య సామాన్యమైన కళానైపుణ్యాన్ని విజృంభింపచేసి ప్రదర్శించినాడు. పాత్రల శీలావ్యాపనము, వారి వారి వివిధ మానసిక ప్రవృత్తుల నిరూపణ యీ నాటకంలో అహమహమికా భావంతో శోభిస్తున్నవి. మహాకవి షేక్స్పియరుకూడా 'మేక్‌బెత్' మొదలయిన నాటకములలో ఇటువంటి కళానైపుణ్యాన్ని కొంతవరకు నిరూపించినాడు.

ఉత్తర రామచరిత్రయొక్క ప్రప్రథమం లోనే నాటకముయొక్క ప్రధాన రసమును సూచించినాడు. మహాకవి భవభూతి ప్రస్తావనఅయినతరువాత నాయికా నాయకులు రంగస్థలముపైన ప్రవేశిస్తారు. రాముడు పితృవియోగమునకు ఖేదపడుతూన్న సీతను "దేవి, సమాశ్వసిహి. ఏవ మేతే హృదయమర్మచ్ఛిదః సంసారభావాః" అని ఓదారుస్తాడు. సీత కూడా "జానామ్యార్యపుత్ర! కింతు సంతాపకారిణో గురుబంధుజనవియోగా భవన్తి" అని అంటుంది. ఈ మాటలు ప్రేక్షకులకు కరుణరసావిర్భావాన్ని కలుగచేస్తాయి. పాశ్చాత్య కవీశ్వరులుకూడా నాటకములలో ప్రధానరసమును మొదటి రంగంలోనే సూచిస్తారు. దీనినే వారు "The key-note of the play" అని అంటారు.

సీతాపరిత్యాగము ఈ నాటకములో ప్రధానస్థానాన్ని ఆక్రమిస్తూన్నది. ఈ అపూర్వమైన కార్యాన్ని నిర్వర్తించడానికి తగిన పరిస్థితులు ప్రథమాంకములోనే మనకు కనపడతాయి. గురువైన వశిష్ఠుడు, కౌసల్య మొదలైన పెద్దలు యాగసందర్శనార్థము అయోధ్యనుంచి వెళ్లేరు. కాబట్టి సీతను త్యజించేటప్పుడు రాముని అరికట్టగలంతసమర్థులు ఇంటివద్ద యెవరూ లేకపోయినారు. ఇంతే కాకుండా సీతను ఋష్యాశ్రమ సందర్శన మనే మిషపైని అడవులలో వదలిపెట్టినాడు. సీతకు ఋష్యాశ్రమ సందర్శనాసక్తి కలుగచేయడానికి కూడా మొదటి అంకములోని చిత్రపట దర్శనమే కారణమైనది శ్రీరాముని తొలూరు మహదాశయాల్ని కూడా కవి యీ అంకంలోనే వ్యక్తీకరించినాడు. వశిష్ఠుని సందేశానికి ప్రత్యుత్తరంగా రాముడు "స్నేహం దయాంచ సౌఖ్యం చ యదివా జానకీమపి, ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మేవ్యథా" అన్నప్పుడు రామునియొక్క త్యాగశీలతా, లోకారాధనాసక్తీ మనకు స్పష్టముగా బోధపడుతూన్నవి.

ఈ అంకంలో నాయకుని మనోభావాలను భవభూతి అతిరమ్యంగా వర్ణించినాడు. సీత అగ్నికంటె పవిత్రమైనదనిన్నీ, తన ప్రాణము కంటె ప్రియతమమైన దనిన్నీ రామునికి తెలుసును. కాబట్టి "ఇమాం భద్వ్రనా పరిదదామి మృత్యవే సౌనికో గృహశకుంతికా మివ" అని సీతావియోగసమయమునందు పరితపిస్తాడు. కాని తండ్రియైన దశరథుడు లోకకల్యాణం కోసం అతని ప్రాణములనూ రామునీ కూడా విడిచిపెట్టినాడన్న సంగతి జ్ఞాపకం తెచ్చుకుంటాడు. "సతాం కేనాపి కార్యేణ లోకస్యారాధనం మతం" అని నిశ్చయించి, సీతనూ తన జీవితమందలి సౌఖ్యాన్నీ కూడా ఒకేసారి విడిచిపెడతాడు. ఇక్కడ రాముని మానసిక ప్రవృత్తిని గమనించిన ప్రతిరసికుని హృదయమూ ద్రవించిపోతుంది. మొదటి అంకం పూర్తి అయేసరికి సీతాపరిత్యాగము మొదలయిన కొన్ని క్లిష్టపరిస్థితులు సంభవించడము చేత ప్రేక్షకులకు కథయందలి ఆసక్తి యెక్కువై వారుముందుకథను తెలుసుకోడానికి ఆతురతపడతారు.

ప్రథమాంకాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే కవి కొన్ని సంఘటనలలో అప్రతిహతమైన కళానైపుణ్యాన్ని ప్రదర్శించినాడని మనకు తెలుస్తూన్నది. చిత్రపట వర్ణనంలో ప్రస్రవణగిరి, జృంభకాస్త్రములు, గంగానది మొదలైనవాటికి ప్రాధాన్యం ఇచ్చినాడు. నాటకం పూర్తిఅయేవరకు నాయకునకూ పైన చెప్పినవాటికీ అత్యంతమైన సన్నిహిత సంబంధంవుంది. అష్టావక్రసందేశంలో భవభూతి అమోఘమైన లౌకికవిజ్ఞానాన్ని చూపించినాడు. శాంత, వశిష్ఠుడు మొదలయినవారు వారి వారి పాత్రలకు ఉచితములయిన సందేశములనే సీతారాములకు పంపించినారు. వశిష్ఠుడు "యుక్తం ప్రజానా మనురంజనే స్యాత్, స్వస్మాత్ యశో య త్పరమం ధనం వః" అన్న సందేశాన్ని పంపి, రాముని లోకారాధన శక్తిని పెంపొందించినాడు. గర్భవతియైన సీతయొక్క కోరిక ననుసరించి ఆమెకోరిన పదార్థముల నీయవలసినదని శాంత మొదలయినవారు స్త్రీల కుచితమైన సందేశమును పంపినారు.

రాముడు చిత్రపటంలో సీతన పూర్వవృత్తాంతాన్ని చూచి "ప్రత్యావృత్త స్సపునరివమే జానకీ విప్రయోగః" అని అంటాడు. అప్పుడు తనకు సీతావియోగం కలుగుతుందని రాముడు కలలోనైనా అనుకోలేదు. కాని అంకంపూర్తికాకపూర్వమే జానకీవియోగం తటస్థించినదని మనకు తెలుస్తుంది. దీనినే ఆంగ్లేయభాషలో 'Dramatic Irony' అని అంటారు. మహాకవుల కవనంలో మనకు ఇటువంటి సమత్కృతి కనపడుతుంది. మహాపతివ్రత అయిన సీతయొక్క శీలము అనుమానింపబడినదని బహిరంగంగాచెప్పడం కళారాధకుని ధర్మంకాదు కనుక ఆవిషయం యెప్పుడు చెప్పవలసివచ్చినా పాత్రలచెవిలో రహస్యంగానే చెప్పించినాడు మహాకవి భవభూతి.

సీతారాముల ప్రేమనుకూడా యీ అంకంలో కవి చాలావిపులంగా వర్ణించినాడు. ఇంత ప్రేమగల దంపతులు వియోగాన్ని పొందవలసివచ్చినది గనుకనే ప్రేక్షకులకు వారియందు సానుభూతి కలుగుచున్నది. సీతారాముల ప్రేమను కవి గంభీరరమ్యంగా వర్ణించినాడో మచ్చునకు ఒకసంఘటన చూపెంచి. సీత ఋష్యాశ్రమ సందర్శనానికి వెళతానన్నప్పుడు వెంటనే రాముడు ఆమెకోరికను అంగీకరించి, దానికి తగినయేర్పాట్లు చేసినాడు. అప్పుడు సీత రామునితో "యుష్మాభిరపి అగంతవ్యం" అని అంటుంది. "అయికఠినే కిమేత దపివక్తవ్యం" అని రాముడు జవాబిస్తాడు. పై సంభాషణవలన సీతారాముల గాఢమైన అనురాగం మనకు తెలుస్తుంది. వారిద్దరకు అత్యధికమైన ప్రేమవుండడంచేత రాముడు సీతతో ఋష్యాశ్రమమునకు వెళ్లడం సహజమనిన్నీ తనను, ప్రత్యేకంగాపిలవడం అనవసరమనిన్నీ రాముని పైవాక్యములయొక్క భావము.

రెండవ అంకంలోనూ, దానికి ముందుండే శుద్ధవిష్కంభంలోకూడా భవభూతి యొక్క కళానైపుణ్యాన్ని ప్రదర్శించినాడు. ఈ అంకంలో కథను కొంతవరకు పెంపొందించి మూడవ అంకంలో సంభవించే పరిస్థితులకు తగిన యేర్పాట్లను చేసేడు. శంబూకవధ విషయమై రాముడు దండకారణ్య ప్రాంతములకు వస్తాడు. అప్పుడు పంచవటీ మొదలయిన

ప్రదేశాలు మారడం జరుగుతుంది. ఆ ప్రదేశాలు సీతారాములకు చిరపరిచితములేకనుక వియోగావస్థలోవున్న రామునికి యెక్కువ వుద్రేకాన్నీ, శోకాన్నీ కూడా కలుగచేస్తాయి. యింతే కాకుండా సీతను పరిత్యజించిన తరువాత రాముడు ఆమెకోసం యే విధంగా తపనపడుతూవున్నదీ మనకు యింతవరకూ తెలియదు. కాని "రామస్య గాత్రమసి నిర్దయగర్భభిన్న సీతావివాసనపటోః కరుణా కుతస్తే" అని రాముడు అనేసరికల్లా ప్రతి రసికుని హృదయం ద్రవిస్తుంది. శూద్రకుడు వెళ్లినతరువాత రాముడు ఒంటరిగా వుండడం తటస్థిస్తుంది. అప్పుడు అతను తన మనోవేదనను మరింత యెక్కువగా వెల్లడించి తన పరితాపాన్ని నిరూపించినాడు.

విష్కంభంవల్ల సీత యిద్దరు పిల్లలను ప్రసవించినదనీ, వారికి పాలు త్రాగే వయస్సు దాటగానే వాల్మీకిఆశ్రమంవద్ద విడిచి పెట్టబడినారనీ మనకు తెలుస్తున్నది. దీనివల్ల సీత ఆటవికులచేత గాని, క్రూరమృగములచేత గాని చంపబడలేదని గ్రహించవచ్చును. నాలుగో అంకం మొదలు రమారమి నాటకం ఆఖరువరకూ కథంతా వాల్మీకి ఆశ్రమంవద్దనే జరుగుతుంది. కుశలవులుకూడా యిక్కడనుండి రాబోయే కథలో ప్రాధాన్యం వహిస్తారు. కాబట్టి వాల్మీకి ఆశ్రమం గురించీ, లవకుశులను గురించీ విష్కంభంలోనే కవి కొంత వరకు సూచించినాడు. ఇంతే కాకుండా మొదటి అంకానికీ, రెండవ అంకానికీ మధ్య రమారమి పన్నెండు సంవత్సరములు గడచినవనికూడా మనకు బోధపడుతుంది.

మూడో అంకం యీ నాటకానికి హృదయంవంటిది. ఇక్కడనే నాయకుని ఆవేదన మిన్నుముట్టి పోతుంది. ఈ అంకంలో నిశితప్రతిభావంతుడైన భవభూతియొక్క నాట్యకళా ప్రపూర్ణత మనకు కనపడుతూంది. రాముడు సీతను పరిత్యజించినతరువాత తనను గురించి ఆయన ఏ విధముగా తపనపడుచున్నదీ యింతవరకు సీతకు తెలియలేదు. కాబట్టి యీ అంకంలో నాయికానాయకులను యిద్దరినీ భవభూతి యిక్కడ ప్రవేశపెట్టినాడు. రాముని ఆవేదన సీత ప్రత్యక్షంగా చూసినది కాబట్టి ఆమెకు కూడా హృదయం కరిగిపోయి "ఏవం మందభాగిన్యహం పునఃపునర ప్యాయాసకారిణ్యార్యపుత్రస్య" అని అంటుంది. సీత యిప్పుడు రాముని పరితాపాన్ని ప్రత్యక్షంగా చూసింది గనకనే తిరిగీ ఆమెకు రామునితో సమాగమం కలిగినప్పుడు, రాముడు తనపై అపనిందవేసి అన్యాయంగా పరిత్యజించినాడన్న భావం మనస్సులో పెట్టుకోకుండా పూర్వం కంటె యెక్కువ అనురాగంతో భర్తను కలుసుకుంది. సీతకు ఇంత క్లిష్టమైన పరిస్థితులు సంభవించి, వియోగదుఃఖంతో కృశించి పోతూన్నప్పటికీ రామునియందు మాత్రము ఆమెకు పూజ్యభావం తప్ప మరొకటి లేదు.

ఇదిగాక "దళతి హృదయం గాఢోద్వేగం ద్విధా తు న భిద్యతే" మొదలయిన శ్లోకాలు రాముడు చదివినప్పుడు ప్రేక్షకుల హృదయాలే ద్రవించి స్రవించిపోయి, కన్నీటిని విడవడానికి తగిన అవకాశంవుంది. అటువంటి సమయంలో రాముని హృదయం యెక్కడ పగిలిపోతుందో అని మనకు అనుమానం కలుగవచ్చును. కనుక నాయకునికి యేవిధమైన ప్రమాదం రాకుండా చూడడానికి రాముని దగ్గర ఒక వనదేవతను సృష్టించినాడు భవభూతి. గ్రీకు నాటకాలలోకూడా దేవతలు నాయకులపక్షం వహించి క్లిష్టపరిస్థితులలో వారిని కాపాడుతూన్నట్టు మనకు తెలుస్తుంది.

ఇంతేకాకుండా యీ అంకంలోని కరికలభ వృత్తాంతానికి యెంతైనా ప్రాధాన్యం వున్నది. కరుణరసంతో యింతవరకు పొంగి పొరలుతూవుండే హృదయాలకు ఏనుగుల యొక్క శృంగారచేష్టలు కొంతవుపశమనాన్ని కలుగచేస్తాయి. దీనినే ఆంగ్లభాషలో "Dramatic relief" అని అంటారు. ఇంత క్లిష్టమైన పరిస్థితులలోకూడా "లీలోత్ఖాతమృణాల కాండకబలచ్ఛేదేషు సంపాదితాః, పుష్యత్పుష్కరవాసితస్య పయసో గండూష సంక్రాంతయః" మొదలైన శ్లోకాలు ప్రేక్షకులకు ఆనందాన్ని కలుగజేస్తాయి.

రామునికి దుర్భరమైన హృదయపరితాపాన్ని కలుగచేయడానికి కారణభూతమైనవి యిదివరకు సీతారాములు కలసి సంచరించిన ప్రదేశములేనని మనవిచేసినాను. అక్కడ కదళీవనంలో వున్న శిలాతలం, గిరిమయూరం మొదలైనవి రామునియందు అణగియున్న వియోగదుఃఖాన్ని వేయిరెట్లు ప్రేరేపించినాయి. వాసంతికూడా సీతనుగురించి ప్రసంగిస్తూ "త్వం జీవితం త్వమసి మే హృదయం ద్వితీయం. ఇత్యాదిభిః ప్రియశతైరనురుధ్య ముగ్ధాం తామేవ" మొదలైన శ్లోకాలచేత రాముని యెత్తిపొడుస్తుంది. అప్పుడు రాముడు "హా! జానకి! క్వాఽసి" అని క్రుంగిపోతాడు. ఆ సమయంలో తన దుఃఖం హృదయాన్ని భేదించి, భూమ్యాకాశాలనుకూడా ఆవరిస్తున్నదా అనిపిస్తుంది. రాముడు తాను అశ్వమేధయాగం చేస్తానని యీ ప్రదేశాన్ని విడిచివెళ్లినప్పుడు సూచించినాడు. ఈ విషయం మనకు యిక్కడ తెలియకపోయినట్లయితే నాలుగోఅంకంలో వచ్చే యాగాశ్వాన్నిగురించి మనం పూర్తిగా అర్థం చేసుకోడానికి తగిన అవకాశం వుండదు.

మొదటి మూడంకములలోనూ కవి అమితమైన కరుణరసాన్ని నిరూపించినాడు కనుక ప్రేక్షకులకు కొంత ఉపశమాన్ని కలుగజేయడానికి భవభూతి చతుర్థాంకంలో కొంత హాస్యరసాన్ని ప్రదర్శించినాడు. వటువులు ఋష్యాశ్రమాలలో యేవిధంగా తమ విద్యార్థిదశలను గడిపేవారో భవభూతి యిక్కడ చక్కగా నిరూపించినాడు. "పశ్చాత్పుచ్ఛం వహతి విపులం" మొదలయిన వటుల అమాయకపు మాటలు ప్రేక్షకులకు అమితానందాన్ని కలుగజేస్తాయి.

సీతావియోగం జనకునకు, కౌసల్యకు యేవిధమైన క్లేశాన్ని కలిగించినదో మనకు నాల్గో అంకంలో తెలుస్తూన్నది. యిక్కడ కౌసల్యపాత్రను అద్భుతంగా పోషించినాడు భవభూతి. సీతయందుండే ప్రేమచేతనే ఆమె అయోధ్యను వదలి వాల్మీకిఆశ్రమానికి వచ్చినదని మనకు తెలుస్తున్నది. కౌసల్యను జనకునీ కూడా వాల్మీకిఆశ్రమానికి తీసుకొనిరావడంలో ప్రత్యేకప్రయోజన మున్నది. సీతారాములకు తిరిగీ సంయోగం కలిగినప్పుడు రాజబంధువు లందరూ దగ్గరవుండాలి గనుక జనకునీ కౌసల్యనూ కూడా భవభూతి యిచ్చట ప్రవేశపెట్టినాడు. ఈ అంకంలో జనకుని ప్రవర్తన కొంచెం విచిత్రంగా కనపడుతుంది. సీతావియోగంచేత తాను అమితంగా తపనపడుతూ ఉంటాడు. అప్పుడు తాను కౌసల్యనుచూసి ఆమెకూడా తనవలెనే ఖేదపడుతూన్నదనే సంగతిని గమనించకుండా "ప్రజాపాలకస్య మాతుః" మొదలయిన మాటలచేత ఆమెను కొంచెం ఆక్షేపిస్తాడు. తరువాత

ఆమె స్వభావాన్ని గుర్తించి, పూర్వం తనకూ వశిష్ఠునికీ ఉండే సంబంధమూ, అప్పటి కౌసల్యాశోభా మొదలయినవాటిని జ్ఞప్తికి తెచ్చుకొంటాను. పిమ్మట పూర్వం వలె పూజ్యభావాన్నే ఆమెయందు చూపిస్తాడు.

ఇంతవరకూ కథాసంవిధానముయొక్క అభివృద్ధినే మనము గమనించినాము. ఇప్పుడు ఐదారు అంకములలో సంభవించే సంఘటనలు కథయొక్క సంపూర్ణత్వాన్ని సిద్ధింపచేయడానికి తోడ్పడుతాయి. రాముడు, కుశలవులు, చంద్రకేతువు యీసమయంలో ప్రాముఖ్యమైన స్థానాన్ని ఆక్రమిస్తారు. వీరికిగల పరస్పర సంబంధము స్పష్టముగా వారికి తెలియకపోయినప్పటికీ, వారందరున్నూ ఒక అపూర్వమైన ప్రేమసంబంధముచే చుట్టబడినారని మాత్రం గ్రహింపగలిగేరు చంద్రకేతువు, లవుడు కలుసుకున్నప్పుడు వారికి ఒకరియం దొకరికుండే భావాలను వ్యక్తీకరించడంలో భవభూతి అపూర్వమైన కళానైపుణ్యాన్ని విజృంభింపజేసినాడు. వారిద్దరికీ అత్యంత సన్నిహితమైన సంబంధము వుండటంచేత ఒకరిపై ఒకరికి ఒకేవిధమైన అభిప్రాయాలు కలుగడం సహజం. ఈ విషయాన్ని నిరూపించడానికి భవభూతి చంద్రకేతునిచేత, లవునిచేత ఒకే శ్లోకాన్ని చదివించినాడు. "యదృచ్ఛాసంవాదః కిము గుణగణానా మతిశయః పురాణోవా, జన్మాంతరనిబిడబద్ధఃపరిచయః, నిజోవాసంబంధః కిము విధివశాత్కోఽప్యవిదితో మమైతస్మిన్ దృష్టే హృదయ మవధానంరచయతి" అని ఒకరిగురించి ఒకరు ఒకేరీతిగా ఒకేసారి అనుకుంటారు. ఈ విధమైన కళాచాతుర్యాన్ని ఆంగ్లకవీశ్వరులుగాని, ఆంధ్రకవీశ్వరులుగాని ప్రదర్శించలేదనియే చెప్పవచ్చును.

కాని యింతస్నేహము వారికి వున్నప్పటికీ కథాసంవిధానానికి యుద్ధ మవసరంగనుక, రాముని పరాక్రమప్రశంసనే వారియుద్ధానికి బీజంగా ప్రదర్శించినాడు భవభూతి. కాని లవుడు ఒక్కడూ మహాసేనతో యుద్ధంచేయడం ఉచితంకాదు గనుక జృంభకాస్త్రప్రయోగంచేత సర్వసేనామూర్ఛ గావింపచేసి, లవునకూ చంద్రకేతునకూ మాత్రమే యుద్ధాన్ని కల్పించినాడు. ఇచ్చటి జృంభకాస్త్రప్రయోగమే రామునికి, కుశలవులు తన కుమారులేమోనని అనుమానించేటట్లు చేయడానికి కారణంగా యేర్పడినది.

ఇంతవరకూ కుశలవులకూ, రఘుకులానికీ గల సంబంధము కౌసల్యాదులెవరూ సరిగా కనిపెట్టలేకపోయినారు. కాని ఆరో అంకంలో రాముడుమాత్రము కుశలవులు తనకుమారులేమోనని సవిమర్శనంగా చాలావరకు ఆలోచించినాడు. జానకి గర్భవతిఅయినప్పుడు ఆమె గర్భస్పర్శవల్ల కవలలను ప్రసవిస్తుందని రాముడు జానకికంటె ముందే తెలుసుకొన్నాడు. కుశలవులముఖములూ, కళ్లూకూడా జానకియొక్క ముఖమూ కళ్లయొక్క ప్రతిబింబములే. ఇదిగాక తపఃప్రభావముచేతనే పొందదగినటువంటిన్నీ, రఘుకులమునకు వంశపారంపర్యముగా వస్తూన్నటువంటిన్నీ జృంభకాస్త్రములు వీరివద్దవుండడంచేత కుశలవులు రఘుకులమునకు సంబంధించినవారైయుండాలని రామునికి బలమైన అనుమానం కలిగింది. కుశలవులకుకూడా రాముని చూడగనే అమితమైన పూజ్యభావం కలిగింది. రాముడు వారి తండ్రి అని తెలియకపోయినప్పటికీ తండ్రిగారియందు చూపవలసిన ప్రేమనేవారు రామునియందు చూపించినారు. కుశుడు కొంచెము వీరప్రతాపాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నించగా లవుడు వానిని నివారించి తమ స్నేహితుడైన చంద్రకేతునకు రాముడు పితృసముడు కనుక వారుకూడా రాముని గురుభావంతో చూడాలని అంటాడు. ఇంతే కాకుండా రామునియందు వారికి పూజ్యభావమే వున్నదనిన్నీ, సైనికుల దుష్ప్రవర్తనే వారిని యుద్ధమునకు రేపించినదనిన్నీ లవుడు చెప్పినప్పుడు వారికి రామునియందుండే పూజ్యభావం మనకు సుబోధక మవుతున్నది.

సప్తమాంకంలోని అంతర్నాటకం నిశితప్రతిభావంతుడైన భవభూతికళానైపుణ్యాన్ని వేనోళ్లతో చాటుచున్నది. ఇంతవరకూ రామునికి సీతయొక్క వృత్తాంతము తెలియకపోవడంచేత, నాటకం విషాదాంతంగా పరిణమిస్తుందేమోనని భ్రమపడడానికి అవకాశం వుంటుంది. కాని ఈ అంతర్నాటిక సీతారాములకు సంయోగాన్ని కలుగజేసి నాటకాన్ని శుభాంతమైనదాన్నిగా చేస్తూన్నది. ఇటువంటి సంఘటనలు సంభవించే నాటకాలను ఆంగ్లేయభాషలో Tragi-comedies అని అంటారు. యిటువంటి నాటకములలో మొదట పరిస్థితులుమాత్రము చాలా విషమంగావుండి తరువాత శుభాంతాన్ని సంపాదిస్తాయి. ఇంతేకాకుండా రాముడు సీతను పరిత్యజించినతరువాత ఆమెసంగతి యేమైనదీ రామునికి తెలియలేదు. కనుక ఆ విషయాన్ని ఇక్కడ భవభూతి అంతర్నాటకంద్వారా నిరూపించినాడు. ఈ అంతర్నాటకాన్ని చూడడానికి పౌరజానపదులందరూ వచ్చేరు. అప్పుడు గంగాపృథ్వులు సీతను తీసుకొనివచ్చి, తమనుకూడా పునీతులుగా చేయదగినది సీతయేనని చెప్పి, సీతారాములకు తిరిగీ సంయోగాన్ని యేర్పరుస్తారు.

ఈ నాటకంలో మొదటినుంచీ కొసవరకూ ప్రధానమైన కరుణరసాన్ని భవభూతి అనుసంధించినాడు. మొదటి మూడుఅంకములలోనూ రాముని హృదయ పరితాపాన్ని భవభూతి నిరూపించినాడు. ఈపరితాపం ప్రేక్షకులకు కరుణరసావిర్భావాన్ని కలుగుచేస్తుంది. నాలుగో అంకంలో జనకునిశోకం కరుణరససంవిధానానికి తోడ్పడుతుంది. పంచమాంకంలో ప్రేక్షకులకు కొంతవిశ్రాంతి కలుగజేయడానికి వీరరసాన్ని యెక్కువగా ప్రదర్శించినా, కరుణరసానుసంధానంమాత్రం చేయకపోలేదు. "హృదయమర్మచ్ఛేద దారుణాని చంద్రకేతోర్వచనాని" అని సుమంత్రుడు రాముడికి సంతానం లేదనే విషయాన్ని గురించి ప్రసంగిస్తాడు.

ఆరవఅంకంలో కుశలవులు రామాయణంలో శ్లోకాలు చదివినప్పుడున్నూ, సప్తమాంకంలో అంతర్నాటకాన్ని చూసినప్పుడున్నూ రామునకు అమితమైన దుఃఖము కలుగుతుంది. అప్పుడు ప్రేక్షకులకు కరుణరసావిర్భావం కలుగుతుంది. ఈవిధంగానే యేడంకాలలోనూ భవభూతి ప్రధానమగు కరుణరసాన్ని అనుసంధించేడు.

రాముని పాత్రపోషణలో భవభూతి అమోఘమైన ప్రజ్ఞను విజృంభింపచేసేడు. అలంకారికులు నిర్దేశించిన ధీరోదాత్తుని లక్షణాలన్నీ రామునికి వర్తిస్తాయని చెప్పడం సూర్యునిలో కాంతివుంది అనిచెప్పడంవంటిది. తన హృదయంకంటె యెక్కువగా ప్రేమించిన సీతను లోకంకోసం త్యాగం చెయ్యవలసి వచ్చినప్పుడు రాము డనుభవించిన మనోవేదన మొదటినుంచీ కొసవరకూ భవభూతి అప్రతిహతంగా నిర్వహించేడు. రామునియొక్క సీతాత్యాగవిషయంలో వాసంతిక విమర్శించినప్పుడు రాముడున్నూ, నాల్గో

అంకంలో జనకుడు రాముని గురించి విమర్శించినప్పుడు కంచుకియున్నూ, యేడో అంకంలో పృథివి విమర్శించినప్పుడు భాగీరథినీ, లోకంకోసమే సీతను విడిచిపెట్టినాడు గాని, తనకు ఆమెపై సందేహమువల్ల కాదని స్థిరపరుస్తారు. ఈ విధంగా యితర పాత్రలచేతను రాముని పాత్రను విమర్శింపచేసి రాముని నాయకత్వానికి భంగం లేకుండా సమర్థించేను కవి. ఈలాగే శంబూకవధవృత్తాంతంలో కూడా లోకంకోసమే వధ జరిపినట్టు మాపించినాడు యీ మేధావి.

గంభీరమైన భావాలను, మహత్తరమైన అనుభవాలను విశదీకరించడంలో భవభూతి నిరుపమానమైన ప్రజ్ఞను కనపర్చినాడు. చిన్న వాక్యాలలో మహత్తరమైన భావాన్ని అద్భుతంగా నిరూపించగలిగే నేర్పు యీ మహాకవికి వున్నది. శూద్రవధానంతరం "కృతం రామసదృశం కర్మ" అనే వాక్యంలో ఆ వధయందు రామునికుండే నిరసనభావం, భూతదయా, మనకు చక్కగా వ్యక్తమవుతూ ఉన్నాయి. ఇంతేకాకుండా వాక్యం పూర్తి కాకుండా భావం పూర్తిఅయిపోయినట్లయితే ఆ వాక్యాన్ని అసంపూర్తిగానే విడిచిపెడతాడు గాని పొల్లుముక్కలతో మాత్రం వాక్యాన్ని పూర్తిచేయడం యీ కవి పోషకుని పని కాదు. భావానుగుణమైన భావయితనిసామ్యం. ఈ నాటకంలో అనేకస్థలములయందు హృదయోద్వేగాన్ని కలిగించే భావాలనే యీ కవి విశదీకరించినాడు. కనుక ఆ వుద్వేగాన్ని తెలియచేయడానికి తగిన పదజాలాన్ని ఉపయోగిస్తేనే గాని లేకపోతే చాలా పేలవంగా ఉంటుంది. ఈ సంగతి గ్రహించలేక భవభూతిశైలి క్లిష్టంగా ఉంటుందని అంటారు. ఈ మహాకవియొక్క ప్రకృతివర్ణన, కవితామాధుర్యము, వటువుల అధ్యయనక్రమనిరూపణ యీయన విజ్ఞానాన్ని తెలియచేస్తాయి. "వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి, లోకోత్తరాణాం చేతాంసి కోను విజ్ఞాతుమర్హతి" మొదలైన అర్థాంతరన్యాసలున్నూ, "ప్రసన్నం సౌజన్యాత్ దయితకరుణైర్గాఢకరుణం ద్రవీభూతం ప్రేమ్ణా తవ హృదయమస్మిన్ క్షణ ఇవ" మొదలయిన శ్లోకములందలి భావశబలత్వమూ యీ మహాకవియొక్క కవితాప్రతిభను విజృంభింపచేస్తున్నాయి. ఇటువంటి గంభీరమైన భావములను వ్యక్తీకరించిన మహాకవి భవభూతియొక్క హృదయము ఎంత గంభీరమైనదో పాఠకులే గ్రహింతురు గాక!

చిలుకా!

కోగంటి దుర్గామల్లికార్జునరావు

గూటిని నుంటిని
దీటుగ నేనని
సారెసారెకును
సంతసింపకుము చిలుకా!

పొంగుట యెంత
క్రుంగుట యెంత
వరో జెట్టిదా
ఎవఁడెఱుంగునే చిలుకా!

మురిసెడుచు సమ్మోహమనెడి యం
భోరాశినిఁ బడి
మునిఁగిపోవకుము చిలుకా!

తనువుపైని యీ
తమి నెల్ల విడి
తత్త్వం బెఱింగి
తగవర్తిల్లుము చిలుకా!



మ..ప్రంలోకి సాగి
— S. S. S. —

ఆత్మబోధము

[ఆంధ్రీకరణము]

కవితాకోవిద,

అల్లంశెట్టి అప్పయ్య

తపమునగ్ని పాపతతిఁ బాయు వారికి
శాంతులకు నభోగసక్తులకును
మోక్షకాములకు కాంక్షింపఁబడుచు నీ
యాత్మబోధ మమరు నవనియందు.

అన్యసాధనంబు లభ్యమైన నేమి
జ్ఞానమునను ముక్తిఁ గాంచవలయు
నితరపరికరంబు లెన్ని యొదవిన
వంటసేయనగునె వహ్ని లేక ?

కర్మమును దానికి విరోధకలన లేమి
నట్టికర్మంబుల నవిద్య మాను టెట్లు ?
జ్ఞానతేజ మక్కజముగాఁ గలిగనేని
గడపు నజ్ఞాన తిమిరప్రకాండమెల్ల.

అలముకొనినయట్టి యజ్ఞానవశమున
నాత్మ లుప్తమైనయట్లు తోఁచు
నదివ్యయం ప్రకాశ మానుగఁ గను మేఘాళిఁ
గప్పఁబడినయట్లు కానిపించు.

కలుషజీవమందుఁ గలుగు నజ్ఞానంబు
జ్ఞానచింతనమున క్షీణమగును
పంకమిళితజలము బాగొనర్చి యెన్న
కతకరేణు విధము గతి దనర్చి.

స్వప్నతుల్యమైన సంసారమిది కాన
రాగద్వేషములకు రచ్చపట్టు
అనుభవించు కాలమందు శాశ్వతమట్లు
బోధవలనఁ దోఁచు పూజ్యమట్లు.

అద్వయంబు నగుచు నాధారమగు నాత్మ
నెఱుఁగనంతవఱకు నిజకంబు
కానిపించు శుక్తిఁ గలధౌత మున్నట్లు
నిజము తెలియ భ్రాంతి నిలువలేదు.

సచ్చిదాత్మక ప్రశస్తంబు బ్రహ్మంబు
అందుఁ గల్పితమ్ములయ్యె జగము
లోక కాంచనమ్ము పెక్కుభూషణములై
వివిధ రూపములను వెలసినట్లు.

ఇంద్రియాధినేత యాకాశ ముపాధులఁ
బ్రతిఫలించుచుండు బహువిధముల
ఆకసము ఘటాళి వ్యాపించి తన్నాశ
మందుఁ గేవలతను బొందినట్లు.

అఖిలలోకములకు నాధారభూతుఁడై
వెలయునీశునందె కలుగు సృష్టి
అందె పెరుగు నంతమందును దనయందె
బుద్బుదములు వారిఁ బొందినట్లు.

జాతినామాశ్రమమ్ముల జరుగునట్టి
బహువిధోపాధులెల్లను బ్రహ్మమందుఁ
గల్పితములయ్యె నీటిలోఁ గలుగునట్టి
వివిధవర్ణరుచుల్ వలె విస్తరిల్లి.

పంచకమ్మొనర్పఁబడిన మహాభూత
పంచకమునఁ గర్మ సంచితమున
నిది శరీరమయ్యె నిలఁగల సుఖదుఃఖ
రాసు లనుభవించు రమ్యగృహము.

ప్రాణపంచకమ్ముఁ బ్రథితమనోబుద్ధు
లింద్రియదశకమ్ము నింపుఁగూర్చి
సూక్ష్మదేహమయ్యెఁ జూ ప్రత్యగాత్మకు
భోగయోగ్యమగుచుఁ బుడమి వెలసి.

ఆదిశూన్య మనిర్వాచ్యమగు నవిద్య
కారణోపాధినాఁబడుఁ గ్రమత మూఁడు
దేహములకంటె నన్యతం దెలియఁబడుచు
వరలు నద్దాని నాత్మగా నెఱుఁగవలయు.

పంచకోశాదియోగ సంప్రాప్తమునను
తత్తదాకృతుల్ తోఁచు నాత్మకు, వినీల
రక్తపీతాంబరద్యుతుల్ స్ఫటికమణికి
సన్నికృష్టవశంబున నున్నయట్లు.

కోశయుక్తవపువుఁగూడి నిర్మలుఁడైన
చిన్మయాత్ము వేరుసేయ యుక్తి
నంటియున్న పొట్టు గింటి బియ్యమునకై
వడ్లు దంచునట్టి వడువుఁ దెలిసి.

సతత సర్వగతుండయ్యు జ్ఞానరూపి
ప్రతిఫలింపఁడు బుద్ధి సంబద్ధమందు
స్వచ్ఛ జలరాసులందునఁ బ్రస్ఫుటించి
యాకసము కానఁబడుఁ బంకమందు లేదు.

సన్నిధాన బలంబున సాక్షియగుచు
నాత్మరాజు రాజ్యముసేయు నంతెకాని
యతఁడు దేహేంద్రియాదులకంటె వేరు
ధీమనంబులకంటె నతీతుఁడతఁడు.

ఇంద్రియప్రచార మిట్లుంట నాత్ముండు
వానిఁ బోరయుననుట వట్టి వెఱ్ఱి
పఱుగులెత్తు మేఘపఙ్క్తిఁ గాంచి విధుండు
పఱుగులెత్తుననుట భ్రాంతి కాదె?

ఆత్మచైతన్యవశత బుద్ధ్యాదులెలమి
స్వీయ విషయంబులను జక్కఁజేసికొనును
సరసిజాప్తుని కాంతి పుంజమ్మువలన
జనులు చైతన్యమును బొందఁజాలినట్లు.

అమలసచ్చిదాత్మునకు దేహేంద్రియ
కర్మగుణములెల్ల కల్పితములు
నీల రక్త పీత నిఖిలవర్ణంబులు
గగనరంగమందుఁ గలిగినట్లు.

ప్రచలితంబగు వారిపూరమునఁ దోఁచు
శశియుఁ బ్రచలితుఁడైనట్లు జ్ఞానహీన
మానసోపాధిచేత నాత్మకును నిట్లె
కాని, కర్తృత్వభోక్తృత్వ కలన లేదు.

బుద్ధికారణమునఁ బొలుపొందు రాగేచ్ఛ
లాత్మయందుఁ దోఁచు నదియొకాని
బుద్ధిలీననిద్రఁ బొలుచునే విషయాళు
లాత్మధర్మ మిద్ది యని యెఱుంగు.

అర్కునకుఁ గాంతి, శీతలంబంబువులకు
నగ్ని కుష్ణతల్ సిద్ధంబులైనయట్లు
సచ్చిదానంద శాశ్వత స్వచ్ఛతాదు
లాత్మకు స్వభావసంసిద్ధమైనరూపు.

ఆత్మ సచ్చిదంశ, యామీఁద బుద్ధి కా
ర్యంబు, నీద్వయంబు నండజేర్చి
యనుభవంబు లేమి నజ్ఞాన జీవుండు
నాత్మఁ గంటి ననుచు వ్యవహరించు.

ఆత్మయందు విక్రియాదులు శూన్యంబు
బోధ మబ్బ లేదు బుద్ధికెపుడు
అట్టులయ్యు జీవుఁడన్నియు నేనంచు
మోహ వివశుఁడగుచు మారియుచుండు.

ఆత్మ కించిజ్ఞుఁడని భయంబందుటెల్ల
రజ్జువుం గాంచి సర్ప విభ్రాంతిఁ గొనుట
నేఁ బరాత్ముఁడ జీవుండ నెట్టులనుచు
నిశ్చయించిన నగువాఁడు నిర్భయుండు.

అవి జడంబులగుట నాత్మను బుద్ధీంద్రి
యములచేతఁ దెలియ నలవికాదు
దీపకళికచేతఁ దెలియంబడు ఘటాళి
ఘటమువలన దివ్వె కాంచఁబడునె ?

దీపమునకు స్వీయదీప్తిఁ జూపుటకునై
యన్యదీపకాంక్ష యనవసరము
జ్ఞానరూప మాత్మకాన, నద్దానిని
గనఁగ వేరుజ్ఞాన మనవసరము.

నేతినేతి యనెడు వాక్య నియతిచేత
నిఖిల దేహేంద్రియాదుల నిగ్రహించి
వేదవిదిత మహావాక్య వితతివలన
నెఱుఁగు జీవాత్మ పరమాత్మ లేకమగుట.

వివిధ దేహేంద్రియాదు లవిద్యవలనఁ
గల్పితములయ్యె బుద్బుదోత్కరములట్లు
కావున తదన్య మోహవికార రహిత
నిర్గుణబ్రహ్మమేనని నిశ్చయింపు.

నేను దేహేంద్రియాన్యుఁడ నైనకతన
జన్మ కార్శ్యజరాదు లసంభవములు
ఇంద్రియ విహీనుఁడను గాన నెపుడు నన్నుఁ
గలియఁజాలదు విషయ సంగప్రసక్తి.

వేదశాసనమున వివరింపఁబడియుండె
ప్రాణమనము లాత్మ వడయనట్టు
లేను మనసులేమి నెపుడు రాగద్వేష
భయములంది వెతలఁ బడను పడను.

నిర్గుణుండ నేను నిష్క్రియుండను నేను
నిత్య నిర్వికల్ప నిర్మలుండ
నిర్వికారపరత నిత్యుండ సత్యుండ
నిత్యముక్తి నేను నిశ్చయముగ.

ఆకసంబుపగిది నంతర్బహిర్గత
వ్యాప్తి నచ్యుతుండ నసుచు నెపుడు
సర్వసమతనే నసంగుండ నమలుండ
నిర్మలుండ నచల నిష్ఠితుండ.

నిత్యశుద్ధవిముక్తైకైక నిర్మలంబు
సచ్చిదానందసందోహ సమధికంబు
నద్వయము సత్యనిరత మనంతమనుచుఁ
బరగు బ్రహ్మమ్ము నేనయై వరలుచుందు.

బ్రహ్మమస్మి యనెడు భావనా నిరతి న
విద్యవలనఁ గలుగు వెతలు బాయు
వర రసాయనమున వాడఁబాఱి నశించు
రోగపుంజమట్లు రూఢి మెఱయ.

విజనదేశమందు విమల విరాగియై
యింద్రియముల నిగ్రహించి యోగి
యన్యచింతమాని యచట నాసీనుఁడై
సేయవలయు నాత్మ చింతనమ్ము.

దృశ్యమాన ప్రపంచమ్ము ధీయుతుండు
స్వీయబుద్ధిచేఁ దనయందుఁ జేర్చి యేక
మైన యాత్మ నాకాశమ ట్లనవరతము
భావన యొనర్పవలయును నేనె యనుచు.

వివిధరూప వర్ణాదు లవిద్యవలనఁ
గల్పితములంచు వాని యక్కఱలు మాని
సచ్చిదానంది విగ్రహు స్వావలంబ
నమునఁ బరమార్ధవిదుఁడు చింతనముసేయు.

అది చిదానంద కేవలావ్యక్తరూపి
తనకుఁదానె ప్రకాశించు దానియందు
జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయాదులు గల్గలేదు
భేదభావంబు దానికి లేదు లేదు.

ఆత్మ యరణియందు నశ్రాంత మీరీతి
ధ్యానమథన మెలమిఁ బూని సలుప
నుదయమందినట్టి యుజ్జ్వలజ్ఞానాగ్ని
కాల్చివేయు మోహకాష్ఠములను.

అలముకొనినయట్టి యజ్ఞానతిమిరమ్ము
అరుణకిరణదీప్తి నంతకంత
కపహృతమ్మగాఁగ నాత్మస్వరూపంబు
తనకుఁదావెలుంగు తరణియట్లు.

ఆత్మసంప్రాప్తి యవిరతంబైననేమి
యటమటించి యవిద్యయే యడ్డుతగులు
నట్టియజ్ఞాన మడఁగిన నది లభించు
స్వీయకంఠాభరణము చేఁజిక్కినట్లు.

మొద్దునందు పురుషుఁబోలె బ్రహ్మమునందు
జీవకల్పనమ్ము సేయఁబడియెఁ
దత్త్వదృష్టిఁజూడఁ దజ్జీవతా బుద్ధి
బ్రహ్మమందుఁ గానఁబడుట లేదు.

తత్త్వరూప సంప్రాప్తి నుత్పన్నమైన
యద్వయ జ్ఞానతేజ మహామ్మను యను
నజ్ఞతా దిగ్భ్రమాదుల నణఁగఁద్రొక్కి
యరుణదీప్తియై విలసిల్లు టబ్బురంబె.

ఆత్మయందుఁ దనకు నఖిల ప్రపంచమ్ము
గలదటంచు యోగి జ్ఞానదృష్టి
నెఱిఁగి చూచుచుండు నేకమై యొప్పారు
నాత్మరూపి నేన యనుచు నెప్రుడు.

ఆత్మకంటె జగతి నన్య మింకెయ్యది
మట్టికంటె పాత్ర మెట్టి భేద
మనుచు యోగిచంద్రుఁ డఖిల ప్రపంచమ్ము
స్వాత్మరూపమట్లు సతముఁగాంచు.

ప్రాపితోపాధిగుణముల రూపుమాపి
సచ్చిదానంద ధర్మసంసర్గమంది
యోగివరుఁడు జీవన్ముక్తి నొందునుండు
పురుగు తుమ్మెదరూపంబుఁ బొందినట్లు.

మోహసాగరమును దాఁటి మోదమంది
రాగవైరాది రాక్షసప్రకరములను
దునిమి తూటాడి శాంతిసంతుష్టిఁ జెలఁగి
యవని వెలయు నాత్మారాముఁడగుచుయోగి.

బాహ్యసౌఖ్యములను భ్రమియింప కశ్రాంత
మాత్మచింత (దృప్తి నంది యోగి
ఘటమునందు దీపకళికవోలెఁదదంత
గమున నంచితోపరతిఁ జెలంగు.

అతఁ డుపాధిస్థితుండయ్యు నాకసంబు
పోల్కిఁ దద్ధర్మముల నెప్డుఁ బొందకుండు
సర్వవిదుఁడయ్యు మూఢుని చాడ్పునుండు
గాలివలె సంచరించు భోగములవిడిచి.

జలములందు జలం బాకసమునయందు
నాకసం బగ్నియం దగ్నియ ట్లుపాధి
రహిత మగునంత సన్మౌని బ్రహ్మమందు
ననవగోధతఁ జెంది తా నైక్యమగును.

లాభములకంటె నెయ్యది లాభకరము
సౌఖ్యములకంటె నెయ్యది సౌఖ్యతరము
జ్ఞానములకంటె నెది మహాజ్ఞానమగును
దాని బ్రహ్మంబటంచును దలఁపవలయు.

దేనిఁ జూచినవెనుక నెద్దియును లేదు?
ఏది తానైనపిమ్మట లేదు భవము?
దేనిఁదెలిసి యన్యంబును దెలియఁదగదు?
అదియె బ్రహ్మంబటంచును నరయవలయు.

అడ్డు నిడుపు క్రిందు లందుఁ బ్రపూర్ణమ్ము
సచ్చిదాత్మకమ్ము శాశ్వత మ్మ
నంత మద్వయ మ్మనశ్వరం బగు నెద్ది
దాని బ్రహ్మమంచుఁ దలఁపవలయు.

కాంగ్రెసు కన్వెన్షన్ సభలు, ఢిల్లీ.



హరిజనవాడలో మహాత్ముని విడిదివద్ద
పండిత నెహ్రూగారు మార్తాండ ఉపాధ్యాయగారితో సంప్రదించుట.



సర్దారు పటేలుగారు, సరోజినిదేవిగారు, ఉపాధ్యాయగారు, (ఎడమచివర)
నెహ్రూగారి కార్యదర్శి వర్కింగుకమిటీ సభకు పోవుట.





పండిత జవహరిలాల్ నెహ్రూగారు కాంగ్రెసు కన్వెన్షనుసభకు



పండిత నెహ్రూగారు అన్సారీనగరమున జాతీయపతాకా స్థాపన మొనరించుట



మహాత్మగాంధిగారు ఢిల్లీలో నేలరు క్షేమమునకై కాలినడకను హరిజనవాడకు బోవుట. పండిత నెహ్రూ, గఫారుఖానుగార్లు మున్నగువారు వారి వెంట నడచు చున్నారు.



ఆచార్య కృపాలిని (ప్రధాన కార్యదర్శి), శరతుచంద్రబోసు, పండిత నెహ్రూ, పురుషోత్తమదాసు టాండనుగార్లు



ఢిల్లీలో అ. భా. కాం. సంఘసభ్యులు విరామ సమయమున ఫలాహారములు గైకొనుట. యం. బాపినీడు, కల్లూరి సుబ్బారావుగార్లు ముందు బల్లవద్ద కూర్చొని యున్నారు.

నర్తకి
శ్రీమతి భానుమతి

మదనపల్లి దివ్యజ్ఞానసమాజకళాశాలయందలి
గాయనీ గాయకబృందము

నర్తకి
శ్రీమతి వరలక్ష్మి



మైలాపూరు శారదావిద్యాలయ విద్యార్థినుల నాటకవినోద ప్రదర్శనము



బొంబాయి గానమందిరపు దశమవార్షికోత్సవములందు సంగీతప్రదర్శనము గావించిన
శ్రీమతి శాంత అంబాడి



కడచినసంవత్సరము విద్వాన్ పరీక్షలలో పాల్గొన్న
శారదానికేతన (గుంటూరు) విద్యార్థినులు



శ్రీమతి చక్కా పద్మావతి శ్రీమతి 'యస్., బాపాయమ్మ
కడచినవత్సరము విద్వాన్ పరీక్షలలో విజయముగాంచిన మదరాసు యువతీమణులు.
నడుమనున్నది శ్రీమతి బత్తుల కామాక్షమ్మ,

పునస్త్రీ పునర్వివాహం

యల్లా ప్రగడ సీతాకుమారి

"పిరకబడ్డకొద్దీ సంఘం మరీ తొక్కి పడుతుంది. రేపు నీకొచ్చే కష్టనష్టాల కేమన్నా ఈసంఘం బాధ్యతవహిస్తుందా?"

ఆ రోజుల్లో సుధా నేనూ కలిసి చదువుకుంటుండేవాళ్లం. సుధ మా క్లాసులోకల్లా చురుకైంది. చాలా మందిపిల్లలు స్నేహితంగాఉండికూడా పోట్లాడుకుంటూ ఉంటారు. కాని నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు సుధా, నేనూ ఎప్పుడూ పోట్లాడుకునే వాళ్లం గాదు.

ఆ యేడు నాకు పెళ్లిచెయ్యాలని నాన్నగారు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. పదమూడోఏడు వెళ్లకుండానే చెయ్యాలని అమ్మగోల. కాని ఏం లాభం? ఎక్కడికివెళ్లినా వేలమీదఉంది లెక్క. వెతగ్గా వెతగ్గా, తిరగ్గా తిరగ్గా హైదరాబాదులో ఒక సంబంధం కుదిరింది. విధుశేఖరం "డాక్టరుపరీక్ష"కుచదువుతున్నాడు. తండ్రికి పి. డబుల్ యు. డి. ఆఫీసులో పెద్ద ఎక్కౌంటెంటు పని. వేగే కొంతఆస్తికూడా ఉందిట. కట్నం రెండువేలు.

నాకు చాలా కష్టంవేసింది. ఏమంటే నాకు అప్పయవాల్లో కుంటీ, గుడ్డీ ఏమీ లేదు. ఇప్పుడు ఫోర్తుఫారం చదువుతూఉన్నాను. కొద్దిగా సంగీతం వచ్చును. ఇంటిపనులు కొన్ని చేతవును. ఏవిధంగానూ గృహానిర్వాహణానికి అనర్హురాలినికానప్పుడు రెండువేలు ఇస్తేనేగాని పెండ్లికాని కర్మం నా కెందుకొచ్చిందో తెలీదు. పైగా నాన్నగారు ఎలాగూ గండువేలివ్వలేనప్పుడు ఈ సంబంధం ఎందుకు కుదిర్చిందీకూడా తెలీదు.

సాయంకాలం సుధావాళ్లింటికి వెళ్లాను. మాటలసందర్భంలో సుధ "ఏం, ఇంకా మీవాళ్లు నీపెళ్లి ప్రయత్నంలోనే ఉన్నారా?" అని అడిగింది.

"ఆ. ఇప్పుడో సంబంధం కుదిరింది. కట్నం రెండువేలు."

"ఆఁ! అలాగా! మరి నీకిష్టమేనా?"

"నాకిష్టంలేదుగాని మావాళ్లకు నా ఇష్టంతోపనిలేదు."

"పోనీ, ఇప్పుడేంతొందరొచ్చిందీ, ఇంకా కొన్నాళ్లు చదువుకోరాదూ? అప్పుడు మూడుపాళ్లు కట్నాలేమీ ఇవ్వకుండానే సంబంధంకుదరవచ్చు."

"ఆఁ! అందరికీ మీనాన్నగారిలాటి ధైర్యం ఉండొద్దూ?"

"కాదు మధూ, పిరకబడ్డకొద్దీ సంఘం మరీ తొక్కిపడుతుంది. రేపు నీకొచ్చే కష్టనష్టాలకేమన్నా ఈ సంఘం బాధ్యతవహిస్తుందా?"

ఆ రాత్రంతా సుధమాటలే నాతల్లో మెదులుతూ ఉన్నాయి. ఒకసారి, మర్నాడు ఎలాగైనా నాకీ పెండ్లినద్దనీ, సుధలాగా ఇంకాకొంత కాలం చదువుకుంటాననీ మావాళ్లతో చెప్పవలెననుకున్నాను. కాని అంతలోనే మళ్లీ "ఏమో, తీరానిశ్చయమైన పెళ్లిమానేస్తారా?" అనిపించి చెప్పడానికి వెనక్కుతీశాను. సంఘాన్నెదురించలేని మానాన్నగారి పిరికితనమే నాలోకూడ కనిపించిందేమో!

సరి, వివాహకాలం వచ్చింది, కట్నం ఇచ్చేసమయం వచ్చింది, నాన్నగారు విధు తండ్రిని లోపలికి తీసుకుపోయి "బావగారూ, సమయానికి డబ్బు తటస్థపడలేదు. ఇస్తా ఇస్తానని చెప్పి ఓవెధవ సమయానికి ముఖం తప్పించాడు. ఇప్పుడైనా ముంచుకుపోయిందేమీ లేదు. ఎలాగూ మాపొలంలో కొంత దీనిక్రింద అమ్మవలెననుకుంటున్నాము కనుక ఆ పొలం మీకే వ్రాసి ఇస్తాను. ఇప్పుడుమాత్రం శుభకార్యం జరుగనియ్యండి" అంటూ చెప్పారు. విధుతండ్రి తెలివైనవాడే కాని హైదరాబాదువాడు కనుక మా నిజస్థితి తెలియక ఈ విషయంలోమాత్రం బోల్తాపడ్డాడు. పెండ్లి సక్రమంగానే జరిగిపోయింది.

పెళ్లయినతరువాత నాన్నగారికేమీ ఆస్తిలేదనీ, తమనిమోసపుచ్చారనీ విధుతండ్రికి తెలిసిపోయింది. దానితో ఆయనకు ఏదోపెద్దపరాభవం జరిగినట్లు ఎక్కడలేని కోపం వచ్చింది. అక్కడితో నాచరిత్రలో విషాదఘట్టం ప్రారంభం అయింది. ఇక వాళ్లెవరూ మాఊరు రావటం కాని, వీళ్లెవరు వెళ్లినా మాట్లాడ్డం గానీ లేకుండా నిలిచిపోయినయి.

౨

ఒకరోజు సాయంకాలం సుధ మాఇంటికి వచ్చింది.

"ఏం మధూ, ఈ ఏటితో నీకు మెట్రిక్ అయిపోతుందిగదా, ఇకముందేమిచేస్తావు?"

నేను కొంచెం నిరుత్సాహంతో "ఏమో సుధా, ఇక మానివేస్తాను." అన్నాను. సుధ మామూలుగా కులాసాగానూ, ఉత్సాహంగానూ ఉన్నది కాని నాకుమాత్రం అప్పుడే ఈ నిరుత్సాహం ఎక్కడినుంచి వచ్చిందో! "ఐతే నీవేం చేస్తావు మరి?"

"హైదరాబాదులో మా మామయ్యగారి ఇంట్లో ఉండి మెడికల్ కోర్సు చదువుతాను."

"పెండ్లి విషయం ఏమన్నా ప్రయత్నిస్తున్నారా?"

"లేదు. ఇప్పుడైతే ఎంతలేదన్నా కాస్త మంచి సంబంధం కావాలంటే రెండు మూడు వేలన్నా కావాలి. ఆ డబ్బుపెట్టి చదువుకుంటే తర్వాత కట్నం లేకుండా సంబంధమూ వస్తుంది, నాకు చదువూ ఉంటుంది. అందుకని నాన్నగారు ఎలాగైనా కష్టపడి నాకు డాక్టరు చదువు చెప్పిస్తానంటున్నారు."

* * *

రెండేళ్లు గడిచిపోయినయి. నన్ను తీసికెళ్లమని నాన్నగారు ఎంతమంది చేత కబురుచేసినా 'కాలం ఇవ్వంది లాభంలే'దని విధుతండ్రి చెపుతూ వచ్చాడు. చివరకు ఒకరోజున మా నాన్నగారు నన్ను తీసుకొని హైదరాబాదు వెళ్లారు. కాని విధుతండ్రి మా నాన్నగారిని తీవ్రంగా దూషించి, మోసకారుల పిల్ల మాకు వద్దని మమ్మల్ని పంపివేశారు. నాకు మటుకు ప్రత్యేకంగా విధు ఉద్దేశం ఎలా ఉంటుందో కనుక్కోవలె నని పించిందిగాని, దురదృష్టం, విధు ఆరోజున ఊళ్లో లేడట. స్కూలుపిల్లలతో 'విహారం' (Excursion) వెళ్లాడట.

ఇక నేను శాశ్వతంగా పుట్టింట్లోనే ఉండవలిసి వచ్చింది. ఈ రోజుల్లో, నాలాటి వ్యర్థజీవినుల కథలు ఏమైనా దొరకగానే వాళ్లేం చేసేవాళ్లోనని చదువుతూ ఉండేదాన్ని. అందులో చాలామంది రకరకాల విషాలు త్రాగి మరణిస్తుండేవాళ్లు. మరికొందరు దాసీలల్లే ఉంటామనీ, ఉండనిస్తేనే చాలనీ భర్తకు ఉత్తరాలు వ్రాస్తుండేవాళ్లు. కాని ఇవేవీ నాకు మంచి వనిపించలేదు. ఏమాత్రమూ ఇష్టంలేని విధుదగ్గర పడుస్తూపడిఉండేకంటే చనిపోవటమే నయమేమోననిపించింది. కాని ఏవిషం తింటే నిర్బాధాకరంగా మరణిస్తానో తెలీదు. పైగా నా కావిషాలు ఎవ రమ్ముతారు? పోనీ, నాటుపద్ధతులున్నాయి: చీర చుట్టించుకోనీ, నూతిలో పడీ మోస్తరు. అమ్మబాబో! ఛా. కాకపోయినా సమానంగా వ్యర్థజీవులమైన మా ఇద్దరిలో విధు హాయిగా కులాసాగా తిరుగుతూ చదువుకుంటూ ఉంటే నాకే చచ్చిపోయే కర్మం ఏం వచ్చింది?

కాని సంఘం! ఈ పక్షపాతపు గుడ్డిసంఘం విధు నేమీ అనడం లేదు కాని "ఫలానివారమ్మాయిని మగడు వదిలిపెట్టాట్ట, విన్నారా" అంటూ నన్నే చెప్పుకునేవాళ్లు. పోనియ్యి, ఈ సంఘంతో నాకేమి లెక్క? సుధ చెప్పినట్లు నా కష్టనష్టాలకీ సంఘం ఏమన్నా పూచీ పడుతుందా?

కాని నా స్థితికి ఇప్పుడు నాన్నగారు కూడా విచారించ సాగారు. అనవసరంగా తొందరపడి, ఎక్కువలకు పోయి, మోసం చేసి చేసిన నా వివాహం ఈ విధంగా ఫలించినందుకు చాలా క్రుంగిపోయినారు.

మరి రెండేళ్లయింది. ఇంతలో కొద్దిజీతాలవాళ్లు కొంపలు తీసే "రిట్రెంచిమెంటు" భయంకరాకారంతో వచ్చి పడ్డది. నాన్నగారింకా బాగా నౌకరీ చేయగలిగేఉన్నా, సర్వీసుఅయిపోయిందని పెన్షనుపుచ్చుకోమన్నారు. కాని ఇదివరకు జీతమంతా వస్తేనే కష్టంగా జరుపుకొనే స్థితిలో ఈ సగంజీతంతో ఇల్లుగడపటం ఎంతో కష్టంగా ఉంది. ఇంకా నాకు చేతికి వచ్చిన మగపిల్లలు కూడా లేరు.

ఎవరికయినా కష్టా లెక్కువవు తున్న కొద్దీ ధైర్యం, సాహసం ఎక్కువవుతాయి. అలాగే ఇప్పుడు నాకు కూడ ధైర్యంకలిగి, ఎలాగన్నా కష్టపడి వీళ్లను పోషించాలి అని నిశ్చయం చేసుకున్నాను.

ప్రయత్నంచేస్తే ఫలం ఉండక పోదు. మా ఊళ్లోనే బాలికాపాఠశాలలో ఒకటీచరుపని ఖాళీవచ్చింది. హిందూస్త్రీని కనుక నాకా ఉద్యోగం ఎక్కువప్రయాస లేకుండానే దొరికిపోయింది. గత్యంతరం లేక నాన్నగారేమీ అడ్డు చెప్పలేదు. ఇప్పుడు నాజీతం, నాన్నగారి పెన్షనూ కలుపుకొని హాయిగా జీవిస్తున్నాం.

వేసంకాలంలో సుధ వచ్చిందని తెలిసి ఒకరోజున చూడ్డానికి వెళ్లాను.

"ఏంసుధా, ఇంకా ఎన్నాళ్లుంది చదువు?"

సుధ ఉత్సాహంగా "ఇంకో ఏడాదైతే ఎం. బి. బి. ఎస్.డిగ్రీవస్తుంది."

"మధూ, నీకు తెలీదేమో, ఈ మధ్య నేను పెళ్లిచేసుకున్నాను." అని అంది.

"అదేమిటి, చదువు పూర్తయ్యే దాకా చేసుకోనన్నావుగదూ? వరు డెవరు?"

"మైలాపూరు బాములోనే ఉంటారు, విధుశేఖరం అని...."

నేను అదిరిపడి "విధుశేఖరమా? ఏ విధుశేఖరం?" అన్నాను.

"లక్ష్మీప్రసాదంగారని, ఆయనకొడుకు. మా కాలేజీలోనే మెడికల్ కోర్సు చదువుతున్నాడు"

కొంచెం సర్దుకొని "అలాంగా? కట్నం ఏమైనా ఇచ్చారా?" అన్నాను.

"లేదు. విధు తండ్రిమాత్రం కట్నం కావాలన్నాట్ట. కాని ఈ ఏడవగానే విధుకో పెద్ద నౌకరీ దొరుకుతుందని ఇప్పటిప్పటికి సరిపెట్టుకున్నాట్ట."

ఇక అక్కడ నిలవలేకపోయాను. "కొంచెం పనుంది సుధా, రేపు మళ్లీ వస్తాను."

"తప్పకుండా వస్తావుకదూ?"

3

ఇంటికి పోయి గదిలో పడుకున్నాను. నా హృదయంలోనుంచి ఏదో ఉబుకువస్తున్నట్టనిపించింది. "విధు పెళ్లిచేసుకున్నాడు. ఎవర్ని? సుధను. మరి నేనో? విధూ నావాడు ఎప్పుడూ కాలేదు. నేనూ అతనిదాన్ని కాలేదు. కాని మా కిద్దరికీ సంఘం ఓసంబంధం అంటగట్టింది. ఇప్పుడు విధు ఆ సంబంధాన్ని తెంచుకొని వేరే పెండ్లిచేసుకున్నాడు. నే నేంగావాలో ఆలోచించనన్నా లేదు. మరి దీనికి ప్రతిక్రియ ఏంచేస్తాను? ఎలాగన్నా, విధు వదిలిపెట్టినాగాని నాకేమీనష్టం కలగలేదని అతన్నూ,అతనితండ్రి తెలుసుకునేటట్లు చేస్తే నా ఆత్మ తృప్తి పడి మనసు కుదుటబడుతుంది. కాని ఈ సంఘం మగవాళ్లకిచ్చిన అతి చనువువల్ల విధు గబిక్కిన పెండ్లి చేసుకున్నాడు. మరి నేనో...

మర్నాడు సాయంత్రం సుధను కలుసుకున్నాను.

"సుధా, నీకు తెలీదేమో, నేను పెళ్లిచేసుకోబోతున్నాను."

"అదేమిటీ, నీకు పెళ్లయింది కాదూ?"

"అవును, ఆ రేళ్లక్రిందట. కాని నేను అతన్ని వదలివేశాను."

"వదలిపెట్టావా? ఎందుకని?"

"వినగలిగితే కంగారుపడకుండా విను. ఇప్పుడు నీభర్తఅయిన విధుశేఖరాన్నే నేను చేసుకున్నది. కాని మా నాన్నగారు ఇస్తానన్నకట్నం ఇవ్వలేకపోవటంచేత విధుతండ్రినన్ను వాళ్లింటికి రానివ్వలేదు."

"ఏమిటీ, ఎంతపనిజరిగింది! విధుకు ఇదివరకే పెండ్లయినసంగతి నా కిది వరకు తెలియదు. ఇలా నన్ను మోసం చేసి పెళ్లిచేసుకున్నాడా విధు?"

"సుధా, ఐతే ఒకసంగతి నీవు విధునుపెళ్లిచేసుకున్నందుకు నాకేమీ కష్టంగా లేదు. ఏమంటే, ఎలాగూ అతనికీ నాకూ తెలియదు. స్థితికిమించిన సంబంధాలకు పోతే ఎప్పుడూ ఇలాగే జరుగుతుంటుంది."

"కాని, మధూ, విధుమాత్రం చాలా మంచివాడు. అత నిలా చేస్తా డని నే ననుకోలేదు. కాని ఇందులో అతని తప్పేమీ ఉండ దనుకుంటాను. అంతా అతనితండ్రి కుట్ర అనుకుంటాను."

"కావచ్చును; కాని విధుకు నామీద ఇష్టం ఉంటే ఎలాగైనా



స్వతంత్రించి తీసుకు పోయేవాడే. ఇంతకూ అతనికొరకు నేనుగూడ ఎక్కువగా వాంఛించిందీ లేదు. హాయిగా ఇక్కడ టీచరువని చేస్తూ స్వతంత్రంగా బతుకుతూఉన్నాను."

"మరి ఇప్పుడు నీ వెవర్ని పెళ్లి చేసుకో బోతున్నావు?"

"ఈ వూళ్లోనే మాపక్కఇంటి భగీరథాన్ని. అతను చాలా తెలివైన వాడూ, బుద్ధిమంతుడూ కూడాను. కాని తండ్రి ఇచ్చిపోయిన ఆస్తి ఏమీ లేకపోవడంచేత త్వరలోనే చదువు చాలించి ఈ వూళ్లోనే టీచరుగా ఉంటున్నాడు అంచాత కట్నాలిచ్చే మంచిసంబంధాలేమీ దొరకడంలేదు. కనుక అతన్ని నేను చేసుకుంటే సరిపోతుంది."

"బాగానే ఉంది. కాని- కాని, మధూ, ఇప్పటి హిందూలా ప్రకారం, పేరుకుమాత్రమే నీకు భర్తఅయినా, విధు ఉండగా నీవు వివాహంచేసుకోడానికి వీలులేదు."

నాకు వళ్లు మండిపోయింది. "వీలులేదూ? పెళ్లిలోకూడా అతనిముఖం తిన్నగా చూళ్లేదునేను. అలాటి విధు శాశ్వతంగా నన్నువదిలిపెట్టి వేరే పెళ్లిచేసుకొని సుఖపడుతూ ఉంటే నేను మాత్రం పెళ్లిచేసుకోడానికి వీల్లేదా? మరేం చెయ్యడానికి వీలుంటుందో??"

సుధ తాపీగా "భరణంకోసం అతనిమీద దావావెయ్యవచ్చును." అంది.

"అతనిడబ్బు నా కవసరంలేదు. డబ్బుకోసం నేను పెళ్లిచేసుకోలేదు. నాపొట్ట నేనుపోసుకొని ముసలివాళ్లయిన మా అమ్మనూ, నాన్నగారినీ గూడా పోషించుకోగలుగుతున్నాను. కాని- కాని,సుధా, నాకు తోడునీడగా ఉండడానికి, అతని కష్టసుఖాల్లో నేనూ - నా కష్టసుఖాల్లో అతనూ బాధ్యతవహించడానికి ఇప్పుడిప్పుడు నాకు పెళ్లి అవసరం అనిపిస్తున్నది. ఏం లాభం, నేను వితంతువుఃకంటే గూడ అధమం అయిపోయాను."

సుధ చాలా సేపు నిశ్శబ్దంగా ఆలోచించడం మొదలు పెట్టింది. ఆమెముఖంలో అనేకభావాలు కనుపించాయి. చివరకు ప్రశాంతంగా, "మధూ, నాకు తెలిసినంతమట్టుకు విధుశేఖరానికి నీ మీద ద్వేషం గాని, ఈర్ష్యకాని లేదనుకుంటాను. ఇంతేకాక స్నేహితురాలినైన నేనే నీ సౌఖ్యజీవనానికి అడ్డుపడ్డం మరీ హృదయవిదారకంగా ఉంది. ఏమైతేనేమి, జరిగిందేమో జరిగిపోయింది. ఇప్పుడైనా నీవు సంఘాన్నెదురించి మళ్లీ పెళ్లిచేసుకుంటాననడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈశలవల్లో ఇక్కడే గడుపుదామని విధుకూడ ఇవ్వాళో రేపో ఈ వూరొస్తాడు కనుక నే నెలాగైనా విధుదగ్గిరనుంచి నీకు వివాహానికి అనుజ్ఞాపత్రం తీసుకొని ఇస్తాను. అతను తప్పకుండా ఇస్తాడని నాకు నమ్మకం ఉంది." అంది.

సుధ ఔదార్యానికి నాకు చాలా తృప్తికలిగింది. "నీ ఆలోచన బాగానే ఉన్నది సుధా నేను మళ్లీ రేపు కలుస్తాను" అని ఇంటికి వచ్చాను.

౪

ఆరాత్రి కూడ నా పని ఆలోచించడమే అయింది. "విధు అనుజ్ఞ ఇస్తే కాని నేను పెళ్లిచేసుకోకూడదా? ఎంత దురవస్థ! పోనీ, పెళ్లిమాని ఇలాగే ఉంటే? ఏం లాభం, ఏం గొప్ప? అలాటివాళ్లెంతమందో ఆంధ్రదేశంలో! వాళ్లల్లో నేనూ ఒకదాన్ని. ఇప్పటికి ఎలాగో ఈ అనుజ్ఞతోనే పెళ్లి చేసుకుంటే సంఘానికి ఒక ఆదర్శం చూపించినదాన్నవుతానేమో". రెండురోజుల ఆలోచనా ఫలితంగా ఈ నిశ్చయానికి రాగలిగాను. కాని అప్పుడే నాలో ఈ శపథంకూడా చేసుకున్నాను. "ఎలాగైనా ప్రయత్నించి నా జన్మలో స్త్రీలకు గూడ భర్త ఉండగానే పునర్వివాహాధికారం వచ్చేటట్లు చెయ్యాలని, లేదా పురుషులకీ ఆ అధికారం తీసివేయించాలని."

రెండురోజుల తర్వాత సుధను కలుసుకున్నాను. సుధ ఉత్సాహంతోనూ, ఆనందంతోనూ బయటికి వచ్చి నన్ను లోపలికి తీసుకు వెళ్లింది.

నేనూ సుధా హాల్లో కూచొని మాట్లాడుతూ ఉండగా లోపలినుంచి విధుశేఖరంవచ్చి, నన్ను చూడగానే మందహాసంతో హైదరాబాదు పద్ధతిగా "నమస్కారం" అంటూ వేరొక కుర్చీలో కూర్చున్నాడు. నాకు అతని ప్రవర్తనకు ఆశ్చర్యం వేసింది. ఇప్పుడు విరోధంగా మాట్లాడాలో, స్నేహంగా మాట్లాడాలో గూడ తెలీలేదు. అంతలో అతనే ముందుగా మాట్లాడ్డం మొదలెట్టాడు. "మీ విషయంలో చాలా పొరపాటు జరిగింది. ఈమధ్య మీసంగతే నాకు తెలియలేదు."

ఏమనాలో తెలీక "అలాగా" అన్నాను.

ఇంతలో సుధ అందుకొని "చూచావా, మధూ, వాళ్ల నాన్నగారు తప్పంతా మీ దేనన్నారుట!"

ఆశ్చర్యంతో "ఎలా" అన్నాను.

విధు అందుకొని "ఎన్నిసార్లు పిల్లనుపంపమని కబురు చేసినా నిన్న పంపలేదు, ఇస్తానన్నకట్నం ఇవ్వకపోగా పిల్లనుగూడ పంపటం లేదని చెప్పి నన్ను నేరేపెళ్లి చేసుకోమన్నారు" అన్నాడు. నేను కొంచెం గొంతు సవరించుకొని "సరిగానే ఉంది. మా నాన్నగారిమీద ఆయన కసి తీర్చుకున్నారు" అన్నాను. సుధ అందుకొని, "కాని, మధూ, నీమీద కసితీర్చుకోవలెననే ఉద్దేశ్యం విధుకేమీ లేదు. నిన్న నేను చెప్పగానే అనుజ్ఞాపత్రం వ్రాసిఇచ్చారు" అంది.

విధు చిరునవ్వుతో "ఇందులో మాలాభం కూడ కొంత ఉంది" అన్నాడు.

"ఏమిటది?"

"నువ్వు వేరేపెళ్లి చేసుకుంటే నామూలాన ఒకస్త్రీ జీవితం పాడయిపోయిందనే విచారం నాకుండదు. మనోవర్తి ఇవ్వవలసి వచ్చిందనే కష్టం మానాన్నగారికి ఉండదు."

లోపలినుంచి 'టీ' వచ్చింది. అందరం టీ తీసుకుంటూ "సుధా, సాధ్యమైనంతత్వరగా బహుశా, పై వారంలోనే చేసుకుంటాను. తప్పకుండా వస్తావుకాదూ?" అంటూ విధువైపు తిరిగి "ఇక్కడే ఉంటారు కనుక మీరుగూడ సుధతోటి ఆ వేళకు..."

"ఓ, తప్పకుండా."

సుధదగ్గిరనుంచి అనుజ్ఞాపత్రం తీసుకొని వెళ్లిపోయినాను.

౫

భగీరథంతో నావివాహం సక్రమంగాజరిగిపోయింది. ఇంట్లో ఎవరూ అడ్డు చెప్పలేదు. మా ఆదర్శవివాహాన్ని ప్రకటిస్తూ పత్రికలన్నీ నన్ను "పునిస్త్రీ పునర్వివాహాన్ని వెలువరించిన ప్రథమాంధ్రస్త్రీ" నంటూ పొగుడుతూ వ్రాశాయి.


"ఇక్కడే ఉంటారు కనుక మీరు గూడ సుధతోటి ఆ..."

నివేదన

త్రిపురాన వేంకటకృష్ణారావు దొర

క్రొత్తవి, సొంపుతో మనసుఁగొన్నవి, లోపలితేనెపాఁతుసై
కెత్తిన పూతలో వలపులీనుచు నున్నవి, కొన్ని చిన్ని పూ
గుత్తులు, క్రొత్తమక్కువలకున్ సరిపోయిన వేరితెచ్చి క్రొం
గ్రొత్తగ వీఁడు నీదుగుడిగుమ్మము చేరఁగ వచ్చె నమ్మరో!

పట్టిన దోసిటం గల నవప్రసవంబులు భక్తిసిక్తమై
నట్టి మెడంద పాదుగల యాశయవల్లికిఁ బూతరీతిఁ గ
న్పట్టఁగ నిల్చె, వీఁడు తన వాంచిన యాఁదల పట్టు మెచ్చి నీ
వెట్టి యనుంగుదీవనల నిచ్చెదవో యని పొంగిపోవుచున్.

గోనబుగులాబి క్రొందళుకు గుత్తులతోఁ దొలిగట్టుచట్టుపైఁ
దనరెడు బాలభానుని విధంబున నీ పొదిగట్టు మెట్టుపై
ననువుగ నున్న వీనిఁ గనినంతనె వీరలిదేమొ కాని తె
చ్చినవి సమస్తమున్ జిదిమిచిమ్ముచు రెమ్మెద రమ్మ భారతీ!

తీయని వీని మానసము తీపిని జూడరు వీనిఁ జేర రా
నీయరు వీరి కొక్కరికె యిన్నిట నీమది గూడ గుత్తమై
పోయినయట్లు వీ - రెవరో? — పూజరులంట బిజాన వచ్చి తా
రే యఖిలాన కందు రవనీయరు వీనికి నెట్టి సేవకున్.

తగినవి నూతనంబులు గదా యని తెచ్చినవాని నన్నిటన్
గగనలతాంత మొక్కటియుఁ గాదట! యుత్పల చంపకవ్రజం
బగపడనైనఁబోదట! యవైన నపూర్వములంట! యేమి యూ
డిగముల నిట్టిచో మఱి ఘటింపఁగలాఁడము! వీఁడు నీ కిటన్.

తడవులఁబట్టి పెద్దలు సుధాకలితంబుగఁ గ్రొత్త క్రొత్తవా
బెడఁగులు కూర్చి కూర్చి కడుఁబేరిచి కట్టిన నీదు నింటి పెం
పెడలఁగఁ గతులంబెనుచు నిట్టివి యెట్టివి కల్గకుండ నీ
కొడుకుల దిద్దుకోతగదె? కూరిమి నందఱు నిన్ను గొల్వఁగన్.

భారతదేశమున భీమా ప్రచారావశ్యకత

మల్లెల శ్రీరామమూర్తి

ప్రతి ఉద్యమము ప్రజల నాకర్షించుటకు మంచి పద్ధతులతో విరివిగా ప్రచారము జరుగుటావశ్యకము. అట్లు జరిగినప్పుడే ఆ యా ఉద్యమ తత్వములు ప్రజలకు బోధపడి వాటి యభివృద్ధికి తోడ్పడగలరు. ప్రస్తుతకాలమున భారతదేశమున రోజురోజుకు అభివృద్ధి యగుచున్న ఉద్యమములలో మానవ జీవిత భీమావిధాన మత్యంత ప్రాముఖ్యమైనది. అరువది సంవత్సరముల నాడు మన భరతవర్షమున జీవిత భీమాకంపెనీలు స్థాపించుట కారంభించబడి నేటికి ౧౮౦ భీమాకంపెనీలవరకు పెరిగి మన దేశీయుల సామాన్యమున జయప్రదముగ నిర్వహింపబడుచూ వివిధరకముల భీమావ్యాపారమును సాగించుచున్నవి. ముఖ్యముగ గత ౨౦, ౩౦ సంవత్సరములనుండియే మన దేశీయ భీమాకంపెనీలలో మంచియభివృద్ధి కలిగినది. భారతదేశమున భీమాకంపెనీల యభివృద్ధి యీ విధముగా జరిగినట్లు లెక్కలవలన తెలియుచున్నది.

౧౮౭౦-౧౮౮౦	లో	౨
౧౮౮౧-౧౮౯౦	"	౧౮
౧౯౦౧-౧౯౧౦	"	౧౩
౧౯౧౧-౧౯౨౪	"	౨౬
౧౯౨౪-౧౯౩౪	"	౧౨౧
	మొత్తం	౧౮౦

ఈ అంకెలనుబట్టి భీమావ్యాపారము ఎంత యభివృద్ధిగ నున్నదో, ఎంత ప్రాముఖ్యత వహించుచున్నదో స్పష్టమగుచున్నది. ఈకంపెనీల యభివృద్ధిసంఖ్యనుబట్టి మనము సంతోషింపకూడదు. పైన తెలిపిన ౧౮౦ భీమా కంపెనీలుగల భారతదేశప్రజల సంఖ్య ౩౫ కోట్లు. దాదాపు ౧౦ కోట్ల జనాభాగల అమెరికాదేశమున గత పది సంవత్సరముల నాటికి ౨౦౦ భీమాకంపెనీలు పనిచేయుచున్నవి. ఇప్పటి కా సంఖ్య చాల పెరిగియుండును. అమెరికాదేశ జనసంఖ్యను బట్టి భారతదేశమున ౧౫౫౦ భీమాకంపెనీలకు పైగా స్థాపన కావలసియున్నది. కనుక పాశ్చాత్యదేశములతో పోల్చిన మనదేశమున భీమావ్యాపారము, కంపెనీలు చాలతక్కువగ నున్నవి.

మనదేశమున భీమా వ్యాపారాభివృద్ధికూడ యీదిగువ నుదాహరించినరీతిగ అభివృద్ధియైనది.

౧౯౧౩ సం.నాటికి అన్నికంపెనీల సాలీనా ఆదాయము ౧ కోటి ౨౬ లక్షల ౬౯ వేలరూపాయలుండి, ౧౯౨౬ సం. ఆఖరుకు ౩ కోట్ల ౩౧ లక్షల ౫౦ వేలరూపాయలకు పెరిగినది. ఇప్పటికి దీనికి రెట్టింపునకు పైగా సాలీనా ఆదాయము ఉండవచ్చును. కాబట్టి మనదేశమున భీమావ్యాపార మెంత యభివృద్ధి యగుచున్నదో విదిత మగుచున్నది. అయితే విదేశములలో జరుగుచున్న భీమా వ్యాపారమునకు, మనదేశములోని భీమావ్యాపారమునకు పోల్చిచూచినచో మనదేశమునకు స్థానమే లేదను వివరము ముందు రానున్నది.

ఇప్పుడు చర్చించవలసిన ముఖ్యవిషయమేమనగా, విదేశకంపెనీలవారు చాలమంది మన దేశమున ఏజెన్సీలు స్థాపించి యిప్పటికి కూడా భీమావ్యాపారమును లాగుచున్నారు. ౧౯౨౪ సం.కు పూర్వమున దేశమున జరిగిన భీమావ్యాపారమున ౧౦౦ కి ౮౦ వంతులు విదేశకంపెనీలకు చెందుచుండెడిది. ౧౯౨౪ సం. నాటికి జరిగిన భీమావ్యాపారమున ౧౦౦ కి ౪౨ వంతులు మాత్రమే విదేశకంపెనీలకు చెందినది. అనగా చాలమార్పు జరిగినది. ఇప్పటికైనను ౧౦౦ కి ౩౦ వంతుల భీమా వ్యాపారము విదేశీయులకు చెందుచున్నదని చెప్పవచ్చును.

మన భారతవర్షమున దేశీయకంపెనీలు విరివిగాలేని ఆరోజులలో విదేశకంపెనీలకు భీమావ్యాపారము పోయినదన్న మనము కుంద పనిలేదు. ౧౮౦ దేశీయ భీమాకంపెనీలు భారతవర్షమున దశదిశల స్థాపితమై జయప్రదముగ, నిర్విఘ్నముగ పనిచేయుచున్న యీ రోజులలోకూడ ౧౦౦ కి ౩౦ వంతుల భీమా వ్యాపారము విదేశీకంపెనీలకు చెందుచున్నదనిన దీని కెవరు బాధ్యులు? దీని నరికట్టుట ఎట్లు? అను విషయమును చర్చించి విదేశీకంపెనీలకు మనదేశంలో నుంచి భీమావ్యాపారం దక్కకుండా కొన్ని సూచనలు చేయుటయే యీ వ్యాసము వ్రాయుటకుగల ప్రధానోద్దేశ్యమై యున్నది.

అసలు భీమాపద్ధతి అర్థికశాస్త్రమునకు సంబంధించినది. ప్రజలలో పరస్పర సహకారము నభివృద్ధి చేయగలుగుటయే దీని యథార్థము. విద్యాగంధము గలవారు కొంచెము తర్కించుకొని బుద్ధిబల ముపయోగించిన గాని దీనితత్వము కొంతవరకైన తెలియదవచ్చును. భీమా చేయుటలో మరణము సంభవించిన గాని ఫలితము కనబడదు. భీమా చేసినది మొదలు పట్టా రద్దు కాకుండ డబ్బు కట్టుచుండవలెను. అప్పటికప్పుడు సద్యోగర్భమువలె చేతిలో పడునది కాదు. ఏదో కొంతధైర్యమవలంబించి డబ్బు కట్టుచుండవలెను. దీనికి ఉదారత గూడ కొంత యుండవలెను. ఇట్టి తరి ఈభీమా రహస్యము సులభముగ అర్థముకాదని చెప్పక చెప్పుచున్నది. మనదేశ భీమావ్యాపారమును గూర్చియు, ప్రచారాభివృద్ధిని గురించియు చర్చించునప్పుడు భీమావ్యాపారమునకు పుట్టినిల్లయిన బ్రిటిష్ ద్వీపమున్ను పాశ్చాత్యదేశములలోని భీమావ్యాపార, ప్రచారములను గూర్చి కూడ ముచ్చటించుకొనుట అతిముఖ్యమని తలచెదను.

ఈభీమావ్యాపారము తొలుత ఇంగ్లాండు దేశమున ౧౬౨౧ స. మున ప్రారంభించబడినది. వీరినిచూచి ౧౮౪౮ సం. లో భీమాపద్ధతి నేర్చుకొన్న అమెరికావారు యీనాడు నిఖిల ప్రపంచమున కెల్ల భీమావ్యాపారమున మకుటమువలె వెలుగుచున్నారు. కనడాదేశీయులు ౧౮౪౭ సం. మున స్వంతముగ భీమావ్యాపార కంపెనీలను స్థాపించుకొనిరి. ౧౮౮౧ సం. నాటికి జపానువారికి భీమా అంటేనే తెలియదు. మన భరతవర్షమున ౧౮౪౮ సం. మున మొదటి భీమాకంపెనీ స్థాపించబడినది. ఇప్పుడు అమెరికా ఇంగ్లాండు దేశములు ప్రపంచములోకెల్ల భీమావ్యాపారమున అత్యున్నతదశలో నున్నవి. ౧౯౩౦ నాటి భీమావ్యాపారమును బట్టి చూచినచో ౯౨౦ లక్షల జనాభాగల అమెరికాదేశమున ౨౪ వేల కోట్ల రూపాయల భీమావ్యాపారమును, ౩౫౦ లక్షల

జనాభాగలిగిన బ్రిటనుదేశమున ౩౩౦౪ కోట్ల రూపాయిల భీమావ్యాపారమును, ౮౨ లక్షల జనాభా గలిగిన కనడాదేశమున ౧౫౦౦ కోట్ల రూపాయిల భీమా వ్యాపారమును, ౫౬౪ లక్షల ప్రజలు కలిగిన జపానుదేశమున ౧౦౦౦ కోట్ల రూపాయిల భీమా వ్యాపారమును అమలులో నున్నది. అప్పటికే ౩౧౦౦ లక్షలజనాభా గలిగిన భారతవర్ష మంతటికిని ౬౦ కోట్ల రూపాయిల భీమావ్యాపారముమాత్రమే అమలులో నున్నది.

పై భీమావ్యాపారఅంకెలను దేశముల జనాభానుబట్టి సగటున భాగించినచో అమెరికాలో తలకు ౨౫౦౦ రూపాయిలు, కనడాలో తలకు ౧౩౪౦ రూపాయిలు, గ్రేటు బ్రిటనులో తలకు ౬౦౦ రూపాయిలు, ఇండియాదేశమున తలకు ౨ రూపాయిలు చొప్పున భీమావ్యాపారము అమలులో నున్నట్లు లెక్కలు చెప్పుచున్నవి. దీనినిబట్టి చూచిన భీమావ్యాపారమున మన భారతదేశము ఎన్నిరెట్లు వెనుకబడి యున్నదో స్పష్టముగ కనుపించుచున్నది. ఏదేశములోనైనను ఏ ఉద్యమమైనను సామాన్యప్రజలలో కూడ చక్కగ వ్యాపించినపుడే ఆ ఉద్యమము తేజోవంతము కాగలదు. ౧౪౦ దేశీయ భీమాకంపెనీలు స్థాపింపబడి పనిచేయుచున్న యీకాలమునకూడ భారతవర్షము భీమావ్యాపారమున నిఖిలప్రపంచమున వెనుకబడియున్నది. ప్రపంచములో భీమాయను ఆకాశమున అమెరికా, ఇంగ్లండు దేశ సూర్యచంద్రులవలె వెలుగుచున్నవి. వా శమున అంత విరివిగా భీమావ్యాపారము జరుగుచున్ననూ తృప్తిలేక పాశ్చాత్యకంపెనీలవారు మనదేశమున ఏజన్సీలు స్థాపించి భీమావ్యాపారమును సంపాదించి తద్వారా సాలుకు కోట్ల రూపాయిలను ఏటేటను మనదేశము నుండి కొల్లగొట్టుచున్నారు. విదేశికంపెనీలవారికి మనదేశమున విరివిగ భీమావ్యాపారము జరుగుటలో మన దేశీయ భీమాకంపెనీలవారి ఉదాసీనత చాల యున్నదని చెప్పకతప్పదు. దీనికితోడు మనదేశము విదేశీయులచే పరిపాలింపబడుటయు, మన దేశప్రజలలో గల విద్యాశూన్యతయు, బాగుగ తోడైనదని కూడ చెప్పవలెను.

పాశ్చాత్యదేశములలో నూటికి ౯౦ మంది చదువు వచ్చినవారు గలరు. మన భారతవర్షమునలో నూటికి ౧౧ మందిమాత్రమే విద్యవచ్చినవారు గలరు విద్యాగంధము కలిగినవారిలో కూడ విశేషమంది పట్టణనగరవాసులైయున్నారు. భారతవర్షమున గల ౭ లక్షల పల్లెగ్రామములలో గల ప్రజలలో విద్యాశూన్యత తాండవము చేయుచున్నది. ప్రజలలో ఈ విద్యాహీనత నశించుటకు ప్రభుత్వము నిర్బంధముగ విద్యనేర్పు చట్టమును నిర్మించి అమలులో పెట్టవలసియున్నది. కాని ఇంతలో మనదేశమున నిరక్షరత్వము నశించు సూచనలు లేవు.

ఇక భీమావ్యాపారమునకు సంబంధించినంతవరకు ౧౪౦ దేశీయ భీమాకంపెనీలవారు భీమాతత్వము ప్రజలలో వ్యాప్తిజెందుటకు ఏమైన ప్రయత్నించుచున్నారాయని విచారింప వలసియున్నది. పత్రికలలో ప్రకటనలు చేయుట తప్ప దేశీయభీమాకంపెనీలవారు చేయు భీమాప్రచార మిసుమంతలేదు. ఇప్పటివరకు మన దేశీయభీమాకంపెనీలకు జరిగిన, జరుగుచున్న భీమావ్యాపారము జీవితరథమును నడపుకొనుటకై పనిచేయుచున్న ఏజంట్లవలననేయని నిస్సంశయముగ ఘంటకొట్టి చెప్పవచ్చును. నూటికి ౯౦ మంది వరకు చదువు వచ్చిన ప్రజలుగల అమెరికా, ఇంగ్లడు మున్నగు దేశములలోనే యీరోజువరకూ ఆ దేశములభీమాకంపెనీలవారు స్వయముగావారపత్రు, మాస పత్రికలను స్థాపించియూ, ప్రచారకులకు చక్కనితరిఫీదును కళాశాలలలో నొసగి, డిగ్రీలనిచ్చి అట్టివారిచే ప్రచారములను గావించియూ, వివిధరకములైన భీమా వ్యాపారరహస్యములు, లాభములు, ప్రజలకు భీమావలన కలుగుచున్న మేళ్లు తెలుపు పుస్తకములను ప్రకటించియూ, చౌకధరల కాపుస్తకములను ప్రజల కందించియూ, తేలిక భాషలో సామాన్యులకు కూడ తెలియులాగున ఎప్పటికప్పుడు కరపత్రములను ముద్రించి గ్రామగ్రామములకు పంపించియూ, క్లబ్బులను గ్రంథాలయములను స్థాపించియూ, తరచు పాటకచేరీలను జరిగించియూ, ఆనుపత్రులు, టెన్నిస్, బాడ్మింటన్ మున్నగు సంస్థలను క్రీడావిహారములను నిర్మించియూ, సామాన్యప్రజలగు పల్లెటూరివారి నాకర్షింపగల వ్యాజిక్కులాంతరు ప్రదర్శన ఉపన్యాసముల ద్వారాను, ఇంక ననేకవిధములుగ విరివిగా భీమా ప్రచారము చేయుచూ తమ కంపెనీల భీమా వ్యాపారములను దినదినము అభివృద్ధి చేసుకొనుచూ, భీమా కంపెనీలవారు కొంతమొత్తమును ప్రత్యేకించి సీదప్రజలకు వివిధరీతుల తోడ్పడుచున్నారు. పైన వ్రాసిన విషయములలో ఏవిధముగానూ మన దేశీయ భీమాకంపెనీల వారు ప్రచారము చేయుటలేదు.

అమెరికాదేశమున భీమాకంపెనీలవారివలన ప్రజలకు కలిగిన లాభములు వర్ణనాతీతము. అమెరికా భీమా కంపెనీలవారు తమ ధనమును తక్కువ వడ్డీలకు రైతులకు ఋణమిచ్చి వారి బాధలను తొలగించుచున్నారు. బీదలకు కొద్దికొద్ది మొత్తములు అప్పుగానిచ్చి వారిగృహనిర్మాణములకు తోడ్పడుచున్నారు. అమెరికా దేశప్రజలలో ౧౯౦౬ సం. నాటికి నూటికి ౧౨ మంది చొప్పుననూ, ౧౯౨౬ సం. నాటికి ౧౦౦ కి ౪౯ మంది చొప్పుననూ భీమాచేసుకొనిరి. ఒక్క అమెరికా దేశమున జీవితభీమాకంపెనీలు ౩౫౦ కి పైగా ఉన్నవి. మన భారతదేశీయ భీమాకంపెనీలవారు తమ జీవిత మంతయూ తమతమ కంపెనీలకు ధారవోసి, భీమావ్యాపారమును సంపాదించు ఏజంట్లకే అనేక అమానుష నిర్బంధముల నేర్పాటుచేసి, ఏదోసాకులతో వారికిచ్చు కమీషనులనే ఎగబెట్టుచూ, గట్టిగా అడిగిన ఏజన్సీలనే ఊడబెరుకుచున్నారు. ఇట్టిస్థితిలో పైన ఉదాహరించిన రీతిని పాశ్చాత్యదేశీయ భీమాకంపెనీలవారివలె ధనమును వెచ్చించి, మనదేశీయ భీమాకంపెనీలవారు పూనుకొని, భీమాప్రచారమును సాగించుట చాల అనుమానమే అయిననూ, అట్టి ఆవశ్యకతను బహిరంగముగ ప్రచారముచేయుట, కంపెనీలవారిని విమర్శించుచుండుట భీమాప్రచారకుల విధి యని తలచుచున్నాను.

పాశ్చాత్యదేశ ప్రభుత్వములు స్వతంత్రము గల వగుటచే భీమాశాస్త్ర విషయమున కళాశాలలలో బోధించుచూ, ప్రత్యేక "భీమాశాస్త్ర పరీక్షలను" పెట్టి డిగ్రీలనొసగి భీమాశాస్త్రమును ప్రోత్సహించుచూ భీమావ్యాపారమునకు పూర్ణముగ తోడ్పడుచున్నారు. మన భారతదేశమున ౧౯౧౨ సం. రమున భీమా చట్టము చేయబడినది. మనదేశీయ భీమాకంపెనీల నుంచి భారతప్రభుత్వమువారు హామీగా బహు స్వల్పవడ్డీకి కోట్ల రూపాయిలను పుచ్చుకొనుచున్నారు. మనదేశపు విశ్వకళా పరిషత్తులలో ప్రభుత్వమువారు భీమాశాస్త్రమును ప్రవేశపెట్టలేదు. సరిగదా భీమా ప్రచారకులకు వా




వల్లభాయి పటేలుగారికి మద్రాసులో స్వాగతము—౧. మద్రాసు సెంట్రలుస్టేషనువద్ద


౨. పురపాలకసంఘమువారును, మేయరుగారును పటేలుగారికి సన్మానముచేసిన సందర్భమున

3. రాయపేటలోని కాంగ్రెసు భవనమున స్వదేశీప్రదర్శన ప్రారంభోత్సవమప్పుడు

౪. త్యాగరాయనగరమున శ్రీ ఎ. రంగస్వామి అయ్యంగారి స్మారకమందిరమును తెరచినప్పుడు



'డైసల్ కారు' అనబడు నిట్టిరైలుబండ్లను యం. యస్. యం. కంపెనీవారు క్రొత్తగా ప్రవేశపెట్టినారు. ఇవి క్రూడ్ ఆయిల్‌తో నడచును. ఒక్కొక్క బండిలోను 110 ప్రయాణికులకు జాగాయుండును.




'క్వీన్ మేరీ'-బ్రహ్మాండమైన ఈ స్టీమరు లక్షలకొలది రూపాయలు వెచ్చించి నూతనముగా నిర్మింపబడినది. దీని నిర్మాణమునకు నెలల తరబడి ప్రయాసపడవలసి వచ్చినది.



లినో ముద్రణ యంత్రము అరవమునకు క్రొత్తగా తయారుచేయబడినది. అచ్చుకూర్చవలసిన యగత్యము లేకయే మామూలు టైపుయంత్రములోవలె టైపు చేయవచ్చును.

పురపారిశుద్ధ్య ప్రచారసంఘము, చెన్నపురి



పడమటి గోదావరిజిల్లా మాధ్యమిక పాఠశాలోపాధ్యాయ వార్షికసభ, భీమవరము





కంప్రమండలమందు జరిగిన తుపానునష్ట నివారణకు పాటుపడుచున్న మద్రాసు మేయరుసంఘము



ప్రపంచయాత్రసలిపి తిరిగివచ్చిన శ్రీ అరండేలు దంపతులకు మద్రాసు ఎగ్మూరుస్టేషనులో స్వాగతము

లేమియు జోక్యము కలుగచేసుకొనుటలేదు. విదేశీకంపెనీలవారు భారతదేశమున భీమా చేసుకొనకుండ అరికట్టుటకేమియు ఇండియా ప్రభుత్వము ప్రయత్నించుటలేదు. ఇందులకు కారణము తమ ఇంగ్లండుదేశపు భీమాకంపెనీల వ్యాపారము భరతవర్షమున నశించునేమో యనుభీతి వారి కుండవచ్చును.

ఏతావతా పైసందర్భములనుబట్టి మన దేశమున భీమా ప్రచారము చాల జరుగవలసి యున్నది. ఈ ప్రచారము దేశీయభీమాకంపెనీలవారందరు ఏకీభవించి, సాలుకు కొంత మొత్తము భీమా ప్రచారమునకై ప్రత్యేకించవలెను. ఆమొత్తమును అఖిలభారత భీమా ప్రచారకేంద్రసంఘమేర్పరచి వారిస్వాధీనమున ఉంచవలెను.

పై అఖిలభారత ప్రచార సంఘమునకు భాషలనుబట్టి రాష్ట్రములవారీగా ఉపసంఘములను ఏర్పాటు చేయవలెను. కేంద్ర సంఘము వారికి ఎప్పటికప్పుడు దేశీయ భీమాకంపెనీల భీమా వ్యాపారాభివృద్ధి, క్లెయిములు మొదలగు వివరములు అన్ని కంపెనీల వారు పంపుచుండవలెను. వాటిని కేంద్ర ప్రచారకసంఘము వారు రాష్ట్రభాషలను బట్టి ఏర్పరుపబడిన ఉపసంఘములవారికి నివేదికలుగ తయారుచేసి పంపుచుండవలెను. రాష్ట్ర ప్రచారసంఘములవారు ఆవృత్తాంతములను దేశభాషలలో ముద్రించి పల్లెలలో బస్తీలలో, ప్రచారము జరుపుచుండవలెను. కేంద్రసంఘమువారు భీమాశాస్త్రమును గూర్చి నెలకు రెండు నెలలకు చిన్నపుస్తకములు ప్రకటించవలెను. వాటిలో పాశ్చాత్యదేశముల భీమా ప్రచారము, ఆదేశప్రజలకు భీమాపైగల అభిరుచి, వ్యాపారాభివృద్ధి ప్రచురించుచుండవలెను. భీమాశాస్త్రకోవిదులచే భీమా వాఙ్మయమును రచింపజేసి గ్రంథములుగ దేశభాషలలో తయారుచేసి ఉపసంఘముల ద్వారా పల్లెలలో భీమా ప్రచారము జరిగించవలెను. ప్రతి రాష్ట్ర ప్రచారసంఘమునకు కనీసము అనుభవనీయులైన ప్రచారకులు ౨౦ మందియైనను ఉండవలెను. దేశీయ భీమాకంపెనీలవారును, కేంద్రప్రచార సంఘమువారును ప్రభుత్వమువారిని వత్తిడిచేసి అమెరికా ఇంగ్లండు దేశములలోవలె, విశ్వకళాపరిషత్తులలో భీమాశాస్త్రపరీక్షలు పెట్టించుటకు యత్నించవలెను. అంతవరకు దేశీయ భీమాకంపెనీలవారే అట్టి పరీక్షల నేర్పాటుచేసి, భీమా ప్రచారకులను తయారు చేయవలెను. దేశీయ భీమాకంపెనీలలోనే భీమా చేయవలసిన ఆవశ్యకత, విదేశీ కంపెనీలలో భీమా చేసినందున మన దేశీయులకు కలుగు కష్టనష్టములను తెలుపు ప్రచారము చేయించి, విదేశీ కంపెనీలవారు మన దేశము నుంచి తీసుకుపోవు భీమా వ్యాపారమును అరికట్టవలెను. దేశభాషలలో నడుపబడు భీమా ప్రచార పత్రికలకు కంపెనీలవారు, కేంద్ర ప్రచారసంఘమువారు ధనసహాయము చేయవలెను. ఈ రీతిగా బహుళ ప్రచారము జరుగుటకు ధనము ముఖ్యము. భీమాశాస్త్రకోవిదులైన భారతీయులు చాలమంది గలరు.

ఇంత ప్రచారము జరుగుటకు దేశీయ కంపెనీలవారు పూనుకొని ప్రతిసంవత్సరము తమ తమ కంపెనీలనుంచి సాలుకు వేయిరూపాయలు ప్రచారమునకై ప్రత్యేకించి, కేంద్ర ప్రచారసంఘమేర్పరచి ప్రచారము సాగించుచో, బహుత్వరితకాలమున భరతవర్షమున భీమావ్యాపారము అభివృద్ధి కాగలదు. విదేశీయులకుపోవు భీమావ్యాపారము ఆగిపోగలదు. విదేశీకంపెనీలకు ౧౦౦ కి ౧ వంతు కూడ భీమావ్యాపారము పోనివ్వకూడదను దీక్ష దేశీయ భీమాకంపెనీలకు కలిగిననాడే మన దేశపుకంపెనీలు అత్యున్నతస్థాన మాక్రమింపగలవు.

రాష్ట్రప్రచారమున కేర్పరుపబడిన ప్రచారకులు ఎల్లపుడును పల్లెలలో సంచారము చేయుచూ భీమా 'ఢంకా'ను కొట్టుచుండవలెను. ఇంతటి బహుళమైనపనికి దేశీయ కంపెనీలవారు ఏకోన్ముఖులయి పూనుకొని పరస్పర సహకారవిశ్వాసములతో కృషి చేయకపోయినచో మన దేశమున భీమా ఉద్యమము బహు దీర్ఘకాలము వరకు ఉన్నతస్థితికి రాదు. విదేశీకంపెనీలవారు ఏదోవిధముగ తమ వ్యాపారమును సాగించుచు మన దేశీయుల ధనములను దోచుకొనిపోగలరు.

భారత దేశీయ కంపెనీలవారు నాయీ సూచనలను కొంతవరకైనను అమలున పెట్టి పనిజరుపుచో భారతదేశమున భీమావ్యాపారమభివృద్ధి గాంచగలదనే ఆశతో యీవ్యాసమును ముగించుచున్నాను.







పాగన్‌లోని

ఆనందదేవాలయము: భారతీయ శిల్పచాతురి

కె. నరసింహాచారి

ప్రస్తుతము హిందూ దేశమునకును బర్మాదేశమునకును గల సంబంధము 'బాదరాయణ సంబంధ' మని చెప్పవచ్చును. ఇంకొకవిధముగా జెప్పినయెడల 'మీ యబ్బ మాయబ్బ ఓ యబ్బ!' అన్నటువంటిది. బర్మాదేశీయులకును అచ్చటి భారతీయులకును వాత్సల్యము తగ్గుచువచ్చుచున్నది; మాత్సర్య మెక్కుడగుచున్నది. ఇది కాలస్వభావరీత్యమేమో! మునుపటి కాలమున నట్లుండినది కాదు. భరతఖండము విజ్ఞానాధికులకు పుట్టినిల్లు. అట్టి విజ్ఞానాధికులలో నొకరగు గౌతమబుద్ధుని మతమే కదా ఈ నాటివరకును బర్మా, చీనా, జపాను దేశీయుల మతమై యొప్పుచున్నది. ఇది కాక ఆ కాలమున, పర విదేశములవారు భారతదేశమునకు వచ్చియే కదా సకలశాస్త్రపారంగతత్వము సంపాదించుకొని పోవుచుండిరి. భారతీయ శిల్పము, భారతీయకళలు వారి నాకర్షింపగలిగినవి. ఆ కారణమున వారికి భారతీయులన్న స్నేహభావము మాత్రమే కాక గురుభావముగూడ నుండెను. భారతీయులన్న నా దేశములలో నతిపూజ్యదృష్టియుండెను, అందు బౌద్ధమతము ప్రబలిన తరువాత భారతీయబౌద్ధులన్న నా దేశములవారికి కాననిది కన్నట్లయియుండెను.


ఇందులకు తోడు ఒకకాలమున బర్మాదేశము భారతీయ ప్రభువుల యాధిపత్యమునకు లోనై కూడ నుండెను. అప్పుడు అనేకులు భారతీయులు బర్మాదేశమునకు వలసపోయి బర్మీయులైపోయిరి. వారచట శిల్పులుగను, వణిజులుగను, గురువులుగను నుండిరి.

క్రీస్తుశకము ౮ వ శతాబ్దమునుండి హిందూదేశమున బౌద్ధమతము క్షీణింపసాగెను. అప్పుడనేకబౌద్ధులకు బర్మాదేశమునకు వలసపోవలసి నగత్యమేర్పడెను. శ్రీ శంకరాచార్యులు హిందూదేశమున బౌద్ధమతము నంతమొందించిరని చెప్పవచ్చును. వారి యనంతరము శైవమతావలంబియగు రాజరాజను చోళదేశాధిపతి దక్షిణ హిందూదేశము నాక్రమించి సింహళమును గూడ జయించిన కాలమునను, తర్వాతను అచటి బౌద్ధశిల్పులేమి, కర్మకారులేమి, విద్యార్థులేమి, మతాచార్యులేమి బర్మాదేశము నాశ్రయముగ జేసికొనవలసినవారైరి. బర్మాదేశము వారికి నిలువనీడ యొసగెను. ఈ కారణమున సుమారు ౧౧ వ శతాబ్దమునుండి బర్మాదేశమున భారతీయ బౌద్ధశిల్పవృక్షము వేరూని వృద్ధి నందసాగెను. ఆ కాలమువఱకును హిందూస్థానమున ప్రబలియుండిన దారుశిల్పవిద్య క్రమముగా క్షీణింపమొదలిడి, బర్మాదేశమున తలయెత్త నారంభించినది. మౌర్య, గుప్తరాజుల పోషణ క్రింద వృద్ధిపొందిన దారుశిల్పోదాహరణములు ప్రస్తుతము భారతదేశమున కానరాకుండినను, వలసపోయిన భారతీయులవలన బర్మాదేశమున ఉన్నతదశకు తేబడి,యిప్పటికిగూడ కన్నులపండువుగ నానందించుట కవకాశములు కలుగజేయునవై యున్నవి. ఈదారుశిల్పము కాల్క్రమముగ నశించి, శిలాశిల్పము ప్రబలి,యదియు ప్రస్తుతము నశించి సిమెంటు రీయిన్‌ఫోర్సుడు కాంక్రీటు (Reinforced concrete) శిల్పముగా మారిపోవుచున్నది.


పాటలీపుత్రమున అశోకుని కాలమునాటి మందిరములు భౌద్ధ నిర్మి



౧. మహామాయాదేవి శిరోలంకారములు



౨. కటిభాగమునందలి ఆభరణములు



౩. కర్ణాభరణములు


తములైయుండినట్లు నిదర్శనములు కలవు. భరతఖండమున బౌద్ధమతము క్షీణించినందున బౌద్ధ విహారములు, సంఘారామములు, స్తూపములు ఇత్యాదులుగూడ మతము పోయినదారిని బోయి బర్మాదేశము నాశ్రయించినవి. పూర్వపు భారతీయబౌద్ధ సంఘారామముల తీరు చూడవలెనన్న ఇప్పటికిని బౌద్ధమతము ప్రధానముగా గల బర్మాదేశమున జూడనచ్చును.

అందు పాగన్‌లోని దేవాలయములును, గోపురములును, అమరపురములోని సంఘారామములును చూడదగినవి. పాగన్‌లోని ఆనంద దేవాలయము వాటిలో పేరుగన్నది. దానినిర్మాణమునుగురించి, ఇంద్రుడును, విశ్వకర్మయును, నల్వురు మహాలోకపాలురును, సరస్వతియును అందులకు తోడ్పడిరని ఐతిహ్యము కలదు.

కొందరు బౌద్ధ-అర్హతులు హిమదూదేశమునుండి పాగన్‌కు వెళ్లిరి. వారు పాగన్ నగరవీథులలో భిక్షాటన మొనరించుచుండగా పాగన్ రాజగు క్యాంజిత్థ (క్రీ. శ. ౧౦౮౪–౧౧౧౨) వారిని చూచుట తటస్థించగా వారి వేషభాషలవలన గౌరవనీయులుగా నెంచి, అంతఃపురమునకు రావించి అతిథిసత్కారములగావించి, వారెచ్చటనుండి వచ్చినదియు, పుట్టుపూర్వోత్తరముల గురించియు విచారించెను. వారు హిమాలయమునందలి నందమూలపర్వత గృహారామము నుండి వచ్చితిమని చెప్పగా సంతసించి, వారి యాలయరూపనిర్మాణములగురించి విశదముగా తెలిసికొని అట్టి ఆలయమును నిర్మింప సంకల్పించుకొని ఆనంద దేవాలయమును నిర్మింపించెను. ఈ దేవాలయము క్రీ.శ. ౧౦౯౦ యందు కట్టబడెను. దీనిని కట్టినవెంటనే ప్రతిష్ఠోత్సవసమయమున క్యాంజిత్థుడు (త్రిభువనాదిత్య ధర్మరాజబిరుదాంకితుడు) స్వయముగా నా యుత్సవములను జరిపించెను. అతడుగజారూఢుడై బ్రాహ్మణపురోహితులతోను, బౌద్ధ సన్యాసులతోను పరివేష్టింపబడి దేవాలయమునకుపోయి వారిసహాయమున ప్రతిష్ఠోత్సవములను సంపూర్ణముగా జరిపించెను.

ఆనంద దేవాలయము అందలి యప్రతిమానసుందర చిత్రములవలనను, శిలావిగ్రహములవలనను బర్మాదేశమునం దంతటను ముఖ్యమయియున్నది. అది ౨౧౦ అడుగుల పొడవును, అంతియ వెడల్పును గలిగి, నలుప్రక్కలను ముందునకు మీరివచ్చియుండు మూలకప్పులుగల ద్వారమంటపములతో ప్రకాశించుచున్నది. పైకి పోనుపోనుఒక్కొక్క అంతస్తును చిన్నదగుచు తుదకు మిక్కిలి చిన్నదగు నొకశిఖరమును కలిగియున్నది. ఆలయమునందలి యడుగుభాగమున బుద్ధుని జ్ఞానసంపాదన చరిత్రములును, మారుడు బుద్ధునిపై దాడిత్రీయుటయు, బుద్ధుని జయమునకు దేవతలు ఆయనను పూజించుటయు చిత్రింపబడియున్నవి. రెండవయంతస్తున ౫౩౭ జాతక కథలు కలవు. ఇతర దేవాలయములం

దెందును లేని యొక గొప్ప విశేషాంశము ఆనందదేవాలయమున గలదు. అపేదన, కడసటిపదిజాతకములును ఒక్కొక్కటి ౩౮-౩౦ చిత్రములలో జూపబడియుండుటయే. ఒక్కొక్కచిత్రముక్రిందను ౧౨ వ శతాబ్దపు బర్మాదేశభాషయందు వర్ణనలు కలవు. ఆలయమునందంతటను ఇట్టి ఉబ్బెత్తుచిత్రములు ౧౫౦౦ కలవు. భూమ్యుపరిభాగమున గట్టబడియు దాని నిర్మాణకౌశలమువలన అందు ప్రవేశించు వెలుగు తక్కువయగుటయు, అందువలన అది యొక గుహాలయమో యను భ్రమ పుట్టించగలిగియున్నది. ఆలయములోపల అనేకమైన ఇఱుకు మార్గములు సమాంతరములుగా పోవుచుండును. వీటికి అడ్డముగా ఇంకను ఇఱుకైన మార్గములు అల్లికవలె వ్యాపించియున్నవి. గవాక్షములకెదురుగనుండు మార్గములు మిగుల నిఱుకైనవి. ఈ మార్గములగుండా సౌమ్యమగు వెలుగు లోపల ప్రవేశించును. ఈ ఇఱుకుమార్గములకడ్డముగా ద్వారమంటపమునుండి వెడల్పుమార్గములు కలవు. అడ్డదిడ్డముగా బోవు సమార్గములనేకము లుండుటవలన మధ్యమధ్యనుండు గోడభాగములు గోడలుగా గానబడక బలిష్ఠములగు స్తంభములవలె గానబడును. ప్రతిద్వారమంటపమునుండియు వచ్చు మార్గమునకెదురుగా ఆలయమధ్యమున నొక బ్రహ్మాండమైన స్తంభమువలె నేర్పడియుండుభాగమున నాలుగు ముఖములను నాలుగు మహాబుద్ధవిగ్రహములు కలవు. ఇవి యొక్కొక్కటి ౩౦ అడుగుల యెత్తుండును. వీటి పరిమాణమునుబట్టి వీటిని కట్టియుండు గూడులు గల ఆ మధ్యస్తంభ మెంత బ్రహ్మాండమైనదియో యూహించవచ్చును. చిన్నదగు పైయంతస్తునుండి యీ విగ్రహములపై వెలుతురు పడునట్లు ఏర్పాటుగలదు. ఈ నాలుగు విగ్రహములును ఈ భద్రకల్పమున నవతరించిన నలుగురు బుద్ధులయొక్క రూపములు. ఇవియుండు గూడులు గల ఆ గొప్ప మధ్యస్తంభము మహోన్నతమై పైయంతస్తుల కాధారమై శిఖరము వఱకును గలదు. వెలుపటిగోడకు లోపల మఱియొక గోడ కలదు. ఈ రెంటికిని మధ్యగల మార్గము పొడవునను బుద్ధుని జీవితమును వర్ణించు శిలావిగ్రహములు అనేకములు కలవు. అవన్నియు వెలుపటిగోడయొక్క లోవైపున గూడులందున్నవి. అవి వరుసకు ౨౦ విగ్రహములవంతున రెండువరుసలలోను కలవు. ఒక్కొక్క విగ్రహమును సుమారు ౪ అడుగుల యెత్తుగల రాతియందు మలచబడి 3 అడుగుల ఎత్తుమొదలు ౪ అంగుళములపర్యంతము పరిమాణభేదములు గలిగియున్నవి. ప్రతిశిల్పమునందును ప్రధానపాత్రలు పెద్దవిగను, చిల్లరపాత్రలు చిన్నవిగను మలచబడియున్నవి. ఇవి ప్రదక్షిణముగా జూచుచు పోయినయెడల వరుసగా తుషితస్వర్గమునందు దేవతలు బోధిసత్త్వుని కడపటి యవతారమగు బుద్ధుడుగా నవతరించుమని ప్రార్థించుట యాదిగా గలవు. ప్రతిమార్గమును నిట్టే ఇరుప్రక్కలందును శిలావిగ్రహములు


౪. చేతికడియములు, దండకడియములు


౫. కిరీటము


౬. తుషిత స్వర్గమునందు దేవతలు బోధిసత్త్వశ్వేతకేతుని ప్రార్థించుట



౭. మహారాణులు మాయాదేవికి మజ్జనాద్యుపచారములు చేయుట

౮. లంబినీవనమున మాయాదేవిసాల వృక్షశాఖనుబట్టుకొని నిలిచియుండుట



గల గూళ్లతో నిండియున్నది. ఇవి కాక, ద్వారమంటపములు నాలుగింటియందును పదునాఱేసి విగ్రహములు కలవు. గవాక్షముల కెదురుగ నుండు ఇఱుకుమార్గములందు జాతక కథల శిల్పములు కలవు. ఇవి [illegible] అడుగు యెత్తుగలిగి మార్గమునకు నాలుగేసి కలవు. ఇం దనేకములు ఒక దాని నొకటి పోలి చర్విత చర్వణముగ కాన్పించును. శిల్పములలో ముఖ్యమైనవి రెండు కలవు. ఇవి రాజగు క్యాంజిత్తునిదియు, హీనయాన మతగురువగు షిన్ అరహన్ అను సన్యాసిదియు నైయున్నవి.

శిల్పస్వభావము

శిల్పము లన్నియు మధ్యకాలము నాటివై, భారతీయశిల్పులచే మలచబడిన వైయున్నవి. ఒకదానినుండి మరియొకటి విశేషముగా భేదపడకుండుటవలన శిల్పులు విశేష నైపుణ్యముగలవా రని యెంచుటకు వీలులేకున్నవి. అట్లుండినను ఉండవచ్చును. లేక వేలకొలది శిల్పములను చేయవలసివచ్చినపుడు, ఒకేమాదిరిగ ననేకశిల్పము లేర్పడియుండుట సహజ మగుట కారణముగా నుండవచ్చును. విగ్రహములు మొత్తమున నంత శిల్పనైపుణ్యమును వెలిపుచ్చకపోయినను, కొన్నింటియందు గల కిరీటాద్యలంకారములును, సింహాసనములును, ఆభరణములును, సిగముడులును మిక్కిలి జాగరూకతతోను, శ్రద్ధతోను మలచబడియున్నవి (చిత్రములు ౧ మొదలు ౯ వఱకు). కొన్నివిగ్రహములందు ముక్కు, పెదవులు కడు నందముగా మలచబడియున్నవి.

హిందూదేశమునందలి బుద్ధ విగ్రహములకు నెలవైన ఈ ఆలయమునందు గల బుద్ధవిగ్రహములకును తివాసులు పరచినవానిగా మలచుట శిల్పులకు సహజమైనది. కొన్ని చోట్ల అసందర్భముగ గూడ తివాసులను మలచియుంచుటను జూడ నీ శిల్పులు [illegible] పాటించుటయందు శ్రద్ధ వహించలే దన వచ్చును. కొన్ని చోట్లనందు అడవిని చూపునపుడు అంతఃపురమును గాని దేవాలయమును గాని శిల్పమున ప్రవేశపెట్టిరి. శిల్పులు తమ కిష్ట మున్నయెడల నేర్పరితనమును జూపగలుగుదు రనుటకు కొన్ని శిల్పములు నిదర్శనములుగా కలవు. మొత్తమునకు శిల్పముల సంఖ్య యెక్కువగా నుండుటవలన గూడ అనేకములు ఒకేతీరుగ నుండుట తటస్థించును. గౌతముడు పురవీథులందు వాహ్యాళి పోవు శిల్పమున (చిత్రము ౧౦) రథమునకు వెనుకటి రెండు చక్రములుమాత్ర ముండి ముందుచక్ర [illegible] రథమును లాగవలసిన గుఱ్ఱములు రథమును మోయునట్లు దానిక్రింద చూపబడియున్నవి. ఆభరణములు అన్ని శిల్పములయందును కడుసొంపుగా మలచబడియున్నవి.

౧వ చిత్రము నందు మాయాదేవి యొక్క శిరోలంకారములు కలవు. ఇది యొక శిల్పములోని యొకభాగము యొక్క చిత్రము. చలిక స్త్రీ యొకర్తు మాయాదేవి శిరోజములను దువ్వి కొండెగా ముడిచియు, మఱియొకర్తు

ఆభరణములను పట్టియు నిల్చియున్నారు.

౧-వ చిత్రమునందు కటిభాగపు ఆభరణములు లేవు. సెల్లె నూలు లేవు, కొంగులేవి, మణులేవి యును శృంగారముగా మలచబడియున్నవి. ఇది బౌద్ధశిల్పములో నొక భాగము. ఇట్లనే మూర్తులకు శిరోభరణములను, కిరీటములను, వేణి కేశపాశములను, దండకడియములను ౭, ౮, ౯ చిత్రములందు కలవు. క్రీస్తుశకారంభమున నిట్టి శిల్ప విద్య జనాదరణకు దూరమగుట సంభవించెను కాబోలును.


భారతీయ శిల్పవిద్యాపోషకులు అంతరించుటవలనను, వెనుకటి కాలము నాటి శిల్పాలయములను కట్టి యాప్పుడు నాటి లేకుండుటవలనను నిట్టి శిల్పములు నానాటికి నాశ మగుచున్నవి.

ఆనంద దేవాలయమునందలి శిల్పములన్నియు బుద్ధుని జీవచరిత్రకు సంబంధించి యుండుటవలన వీటి నన్నిటిని మనకు ఆయన జీవితచరిత్రమును వ్రాయుటకు ఉపయోగపడును. ఒకానొక బౌద్ధభిక్షువు ఈ శిల్పములందలి కథావిషయములను దేవాలయమునకు వచ్చు భక్తులకు దెలుపుటకును సుబోధకముగా నుండుటకుగాను ఒక్కొక్క శిల్పము క్రింద దాని కథాంశమును సవ్యాఖ్యానముగ బర్మాభాషయందు ఫలకముపై వ్రాయించి యుంచి యున్నారు. కొన్ని ముఖ్యములగు శిల్పముల చిత్రములను, అందలి కథాంశములను ఇచట కలవు.

చిత్రము ౮: తుషిత స్వర్గమునందలి దేవతలు భగవంతుని ప్రార్థించుట. ఇరువురు దేవప్రతినిధులు 'బోధిసత్త్వ శ్వేతకేతు'ను భూలోకమున నవతరించుమని ప్రార్థించగా బోధిసత్త్వుడు సమ్మతించుట ఇందు కలదు. ఈ శిల్పమునందలి ఆలయము వంటిది మన దేశమున నేపాళదేశములో కలదు. ఈ విధమగు ఆలయములు చీనా, జపానుదేశములలోనే కలవు. కాలక్రమమున ఈవిధమయిన శిల్పము చీనానుండి భారతదేశమునకును, ఇటనుండి బర్మాకును వ్యాపించి యుండవచ్చును.


చిత్రము ౯: గౌతముని తల్లియగు మాయాదేవికి కలిగిన స్వప్నప్రకారము ప్రపంచమున కధిపతులగు నలుగురు మహారాజులు, లేక లోకపాలకులు చేరి, తన్ను మంచముతోగూడ హిమాలయమునందలి అనవతప్త సరోవరమునకు సమీపమునగల 'మనోశిల' యను పీఠభూమికి గొనిపోయి అచ్చట నొక సాలవృక్షము క్రింద విడిచి యవలికి పోయినట్లును, పశ్చాత వారిరాణులు నల్వురును వచ్చి మాయాదేవిని అనవతప్తసరోవరమునకు గొనిపోయి మజ్జనమాడించి, మానవజన్మముయొక్క పాపములను పోగడిగి, దేవసంబంధములగు వస్త్రాభరణములతో నలంకరించుట ఈచిత్రమున కలదు. సరోవరమును సూచించుటకుగాను శిల్పమున రెండుప్రక్కలందును తామరతూడులును, వాటిపై చిలుకలు వ్రాలియుండుటయు కలవు. ఈ శిల్పులు జంతు, పక్షి, వృక్షరూపములను మలచుటలో ప్రజ్ఞావంతులని చెప్పవచ్చును.


(౧౧ చిత్రము నందలి అశ్వచిత్రమును జూడుడు.)




౯. కాలదేవల ఋషి శుద్ధోదనుని జూడవచ్చుట

౧౦. గౌతమునికి వృద్ధు డెదురువచ్చుట





౧౧. సిద్ధార్థుడు కాంతకారూఢుడయి పురము నుండి నిర్గమించుట



౧౨. గౌతముడు శిరోజములను కోసివేసికొనుట

బౌద్ధశిల్పము లన్నింటియందును స్త్రీ పురుష విగ్రహములందు వస్త్రాలంకారములు నడుమునకు క్రిందమాత్రమేయుండును. వక్షోభాగమంతయు ప్రచ్ఛన్నము కాక ఆభరణమాత్ర పూరితమై యుండును. స్త్రీ విగ్రహములందు వక్షోరుహములు అనాచ్ఛాదితములైయుండుట ఇప్పటి మలయాళ దేశమునందుండెడి యాచారమునకు దృష్టాంతమైయుండుటను సూచించును. బౌద్ధకాలమునందు కంఠాభరణము లెక్కువగా నుండెడివి. చేతులకు అనేకవిధములగు గాజులును, దండలకు కడియములును గూడ ముఖ్యమగు ఆభరణములు. వస్త్రములు నడుమునుండి చీలమండలవఱకును జీరాడుచుండును. శిల్పులు వస్త్రములందు మడతలు చూపకుండుటవలన కాళ్లవద్ద వస్త్రమున్నట్లుగనే తోచదు. కాళ్ల ప్రక్కలందుగల యొకటిరెండు మడతలే వస్త్రమును సూచించుట కాధారములు. పురుషులకు వస్త్రములు మోకాళ్లవఱకుమాత్రము కలవు. ఆ కాలమునాటి ఆభరణములు కొన్ని ౧-౭ చిత్రములందు కలవు.

చిత్రము ౮: ఆనందదేవాలయమునందలి యుత్తమ శిల్పములలో నిది యొకటి. మాయాదేవి లుంబినీవనమునకు బోయినపుడు అచ్చట నొకసాల వృక్షశాఖను బట్టుకొని నిలిచియుండగా బుద్ధుడు జన్మించును. చిత్రమునందు మాయాదేవి వృక్షశాఖను కుడిచేతితో బట్టుకొని యున్నది. ఎడమచేతితో సహోదరియగు మహాప్రజాపతినికౌగిలించుకొని యామె యాధారమున నిలిచియున్నది. మహాప్రజాపతి ప్రక్క నొక చెలికత్తె యొక చేతిలో చామరమును బట్టుకొని, మరియొక చేతిలో నానద్రవ్యమును బట్టుకొనియున్నది. మాయాదేవి కుడిప్రక్క నలుగురుమహాలోకపాలకులు శిశువును చేతులలో బట్టుకొనియున్నారు.

చిత్రము ౯: గౌతముని జననానంతరము త్రయస్త్రింశ స్వర్గమున దేవతలు "కపిలవస్తు నగరమున శుద్ధోదన రాజునకు పుత్రోదయమైనది. ఒకనాడాపుత్రుడే జ్ఞాన రాజ్యాధిపత్యమును వహించి బుద్ధుడగు"నని ఆనందార్భి దేలుచుండిరి. అట్టి తరుణమున కాలదేవలుడను ఋషి, శుద్ధోదనుని గురువు, త్రయస్త్రింశ స్వర్గమున నుండుట తలస్థించినందున వారి సంతోష కారణ మెరిగినవాడై భూలోకమునకేగి శుద్ధోదనునిజూచి పుత్రుని జూపుమని కోరెను. రాజు పుత్రుని గురువునాశీర్వాదము నందదేగా ఆబాలుడు తన పాదములను ఋషిశిరమునందుంచెను. దాని భావమును గ్రహించి యాబాలుడు తనకన్న జ్ఞానాధికుడని ఋషి లేచి నిలిచి యాబాలునికి నమస్కరించెను. ఋషికి రెండు జడములు కలవు. ౫వ శతాబ్దమునకు ముందు ఋషులు రెండు జడముడులను గలిగియుండుట యాచారమై యుండెను.

చిత్రము ౧౦: గౌతముడు రథారూఢుడై పురవీధులలో బోవునపుడు గలుగు దుఃఖకారణములగు నాలుగు దృశ్యములలో నొకటగు వృద్ధ దర్శనము ఇందు కలదు.



సాహిత్య-కళాసంఘము, చెన్నపురి—ప్రారంభోత్సవము



చెన్నపుర లయోలాకళాశాల ఆంధ్రవిద్యార్థిసంఘవార్షిక సమావేశము



చెన్నపురిలో దక్షిణభారతవైశ్యసంఘముయొక్క సారస్వతశాఖ ప్రారంభోత్సవము



లక్నో ఆంధ్రసంఘము ౧౯-౩౮



ఆంధ్రవిశ్వకళాపరిషత్తు: వేదాంతశాస్త్ర విద్యార్థిసంఘము



ఆక్సుఫర్డులో ప్రాచ్యమతాధ్యాపకుడుగ నియమింపబడిన సర్. యస్. రాధాకృష్ణన్ గారికి చెన్నపురి ఆంధ్రులు అభినందన సమావేశము




కోపెన్‌హాగన్‌లో జరిగిన భాషాతత్వశాస్త్ర మహాసమ్మేళనమునకు చెన్నపురి విశ్వకళాపరిషత్తు తరఫున నడచి తిరిగివచ్చిన
చెలమల్ల రాజగోపాలరావుగారికి సెంట్రలుస్టేషనులో స్వాగతము


మదరాసు అసెంబ్లీ, కౌన్సిళ్ల ఆంధ్ర కాంగ్రెసు సభ్యులు



[illegible]



[illegible]




పి. వీరభద్రస్వామి



సాకేటి గురువులు



పుల్లెల శ్యామసుందరరావు




చల్లా నరసింహం



వి. వి. గిరి



భాస్కరరావు పట్నాయకు



డి. వెంకటరామస్వామి



వి. జగన్నాథగుప్త




తెన్నేటి విశ్వనాథం



బులుసు సాంబమూర్తి

మదరాసు అసెంబ్లీ కౌన్సిల్లో ఆంధ్ర కాంగ్రెసు సభ్యులు



[illegible] వెంకటనారాయణరెడ్డి



యం. నారాయణరావు



నడింపల్లి సుబ్బరాజు



కాశీనాథుని పూర్ణమల్లికార్జునరావు



డి. లక్ష్మీనరసింహరాజు



ఒ. లక్ష్మణస్వామిరావు



టి. యస్. రామకృష్ణారెడ్డి



యన్. రంగారెడ్డి




శ్రీ కమతం షణ్ముగం



హెచ్. సీతారామరెడ్డి




జి. వెంకటరెడ్డి



డి. గోవిందదాసు

మదరాసు అసెంబ్లీ కౌన్సిళ్ల ఆంధ్ర కాంగ్రెసుసభ్యులు



మల్లిపూడి పళ్లంరాజు



దేవత శ్రీరామమూర్తి



బయ్యా సూర్యనారాయణమూర్తి



వి. వి. నరసింహం



లక్కరాజు సుబ్బరావు




కె. వి. ఆర్. స్వామినాయుడు



భారు రాజారావు



కళా. వెంకట్రావు




మాగంటి బాపినీడు



గొట్టిముక్కల వెంకన్న




శ్రీమతి గంధం అమ్మన్నరాజు



వి. గంగరాజు


మదరాసు అసెంబ్లీ కౌన్సిళ్ల ఆంధ్ర కాంగ్రెసు సభ్యులు




పండు నారాయణరాజు



కాట్రగడ్డ వెంకటనారాయణరావు



వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వరప్రసాదరావు



అయ్యదేవర కాళేశ్వరరావు



కల్లూరి చంద్రమౌళి



కొండా వెంకటప్పయ్య



పోతుల బుచ్చప్ప నాయుడు



అవుతు రామిరెడ్డి



పుష్పటూరి పున్నారావు



లేబూరి సుబ్బరామరెడ్డి



ఓరుగంటి వెంకటసుబ్బయ్య



బెజవాడ గోపాలరెడ్డి

[illegible] సాధారణముగాగాని రథమును [illegible] వచ్చుచున్నాడు. రథముముందుభాగము మకరమును బోలి అందముగానున్నది. మకరశిరమునుండి [illegible] ముకటి గాలి [illegible]నాడుచున్నవి. సారధియగు ఛన్నుడు [illegible] సాగించుచున్నాడు.

[illegible] చిత్రము నందు బోధిసత్త్వుడు ([illegible]) అశ్వారూఢుడై కపిలవస్తునగరమును వీడి తపమాచరించ బోవుట [illegible]. ఛన్నుడు అశ్వము [illegible]కను బట్టుకొనియున్నాడు. [illegible]వాను నాయశ్వముయొక్క [illegible], ఖురధ్వానములుగాని, [illegible] గ్రామము [illegible]వస్తువాసు[illegible] విగ్రహ[illegible] నిర్గమనునకు [illegible] కలుగుదు[illegible] దేవతా[illegible] కొంతకమును తమ చేతులపై [illegible] [illegible] పోవుచున్నారు. [illegible] మిగుల సుందరమగు వాటిలో నిది యొకటి.

చిత్రము [illegible]: సన్యాసియగుటకు నిశ్చయించుకొనిన గౌతముడు తన ఖడ్గముతో శిరోజములను కోసికొనుట. ఇదియు నొక యందమగు శిల్పము. ఇట్టి శిల్పములెన్నియో గల [illegible]నంద దేవాలయము బర్మాదేశము నందలి [illegible]లయములలో ముఖ్యమైనది. ఇట్టి ముఖ్యమగు ఆలయములో శిల్పము లాకాలమున భారతీయశిల్పులచే మలచబడినవని వినుట ఎవరికి సంతోషకారణము కాకమానును?

అ ను న య ము

కనకదండి గోపాలకృష్ణశాస్త్రి

నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!

నా చిన్ని పాత్రికను
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!

ఎన్ని మధుమాసములు ?
ఎన్ని ప్రభాతములు ?
ఎన్ని పూవులు విడిచె ?
ఎన్ని పూవులు వాడె ?
నిండ నేలేదు నా
చిన్ని పాత్రిక యింక
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!
నా చిన్ని పాత్రికను-
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!

పొదలవొంకల విరియు
పూవు పూవుకి పోయి
కణకణమ్మును దీసి
నింపుకొను చున్నాను
నవ్వించకోయి ! నను
కవ్వించకోయి! నను

తొణికిపోయిన కణము
దొరకు టెంతో శ్రమము
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!

నా చిన్ని పాత్రికను
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!
మధుకణములతో నిండి
విడచినవి పూవన్ని—
అపుడె సీతాకోక
చిలుకలును తుమ్మెదలు
కొనిపోవ వేగపడి
పరుగిడుచునున్న యవి
ఆలసించిన బిందు
వయిన దొరకదు నిజము !
వేగపడవలెనోయి !
వేళ యిక లేదోయి !
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !!

నా చిన్ని పాత్రికను—
నింపుకొననీవోయి !
నింపుకొననీవోయి !'

చాముండికొండమీఁది నంది.

మైసూరు.

K. P. S.

వర్తకసంఘాభివృద్ధి

బారు గోవిందరావు

మన దేశములోని పరిశ్రమల యొక్కయు, వాణిజ్యము యొక్కయు, యజమానుల యొక్కయు నభివృద్ధి గరకు నేర్పరుపబడుచున్న సంఘములను గూర్చి చర్చించుట యవసరము. ఇతర దేశములలో వలెనే మన దేశీయులు కూడ వీని యావశ్యకతను గుర్తించుచున్నారు. ప్రజలు గావించిన యాందోళనము వలన కడపటలో వివిధసమస్యల విషయమై ఫలితములు వచ్చినవని కావున నిట్టి సంఘములందు ప్రజలకు విశ్వాసము కలుగుచున్నది. పరిశ్రమలు, ఎగుమతులు, దిగుమతులు, ఓడల వ్యాపారము, రాకపోకల సౌకర్యములు, ఆర్థిక విషయములు, కార్మిక సమస్యలు, వర్తక సుంకములు మొదలగు వ్యవహారము లనేకము లీవిచారణలోనికి వచ్చును. కడచిన పన్నెండేండ్లలోను బయలుదేరిన సమస్యల మూలమున పరిశ్రమాధికారులు, వర్తకులు మేల్కొనుట యవసరమాయెను. నేడు సామాన్యవర్తకునకూడ మన జాతీయవర్తకపు స్థితిని, అంతర్జాతీయ విషయములతో దానికి గల సంబంధమును తెలిసికొనవలెనని కోరుచున్నారు.

౧౯ వ శతాబ్దము వరకును మన యార్థిక స్థితి విదేశవ్యవహారములతో సంబంధము లేకుండెను. విదేశవర్తకులు మన దేశమునకు ప్రవేశము కల్పించుకొనువరకు మన పారిశ్రామిక స్థితి వారి పారిశ్రామికస్థితికి తీసిపోకుండెను. ప్రాచీనకాలములో పరిశ్రమలను చేయుటతోనే కష్టించి చక్కగ చేసెడివారు. అప్పుడు ధనికులు వానిని నాదరించి పోషించెడివారు. కాని ఆధునికయుగము మొదలైనప్పటినుండి పట్టణములలోని పరిశ్రమలు తగిన యాదరణము లేక క్షీణించెను. మన దేశము ప్రభుత్వమువారి స్వాధీనమైన పిమ్మట పరిశ్రమలకు ప్రోత్సాహము లేకుండెను. ప్రభుత్వమువారు రాకపోకల సౌకర్యములను పెంపుచేయ యత్నించిరి. కారణమేమన, వారి యొక్క మాలమును మన దేశము నందే అమ్మి వేసికొనవచ్చును. వారు తయారుచేసిన సరకులను మన దేశములో వ్యాపింపజేయవచ్చును.

గడచిన శతాబ్దపు ప్రారంభములోనే మన దేశములో నీలిమందు, తేయాకు, కాఫీ మున్నగు పంటలు వేయబడుచుండినవి. ౧౮౫౪ లో జనపనారపరిశ్రమ బెంగాలులో ప్రారంభమాయెను. ఇవియంతయు యూరోపియనుల స్వాధీనములోనే యుండెను. ప్రత్తి యంత్రపరిశ్రమ విస్తారముగా బొంబాయి రాజధానిలో నున్నది. దరిమిలా నితర ప్రాంతములలో మిల్లులు బయలుదేర జొచ్చినవి. పార్శీలు, గుజరాతీయులు చాలవరకీ పరిశ్రమ నడుపుచున్నారు. బొగ్గుగనుల పరిశ్రమ యూరోపు మహాసంగ్రామమునకు పిమ్మట బాగుగ వృద్ధి అయినది. 'తాతా' కంపెనీ దీనికి సంబంధించియున్నను ఈ పరిశ్రమలో యధికమంతయు పాశ్చాత్యులదేనని చెప్పవలయును. మాంగనీసు, అభ్రకము, సీసము, కాగితము, ఇటుక, సిమెంటు, అగ్గిపెట్టె, తోళ్లపదును మున్నగు పరిశ్రమలెన్నియో అభివృద్ధి జెందుచున్నవి. కాని మన నడక చాల నెమ్మదిగ నున్నది. ఏ దేశపు వర్తకులైనను వారి మేలును వారు చూచుకొనుచుండవలసినదే. యుద్ధమునకు పూర్వము వర్తకసంఘము లన్నియు సామాన్యవిషయములనే విచారించుచుండెడివి. తరువాత వానికృషి పెరిగినది. యూరోపియనుసంఘములు, దేశీయసంఘములు కలసి పనిచేయుట ప్రారంభమైనది. కలకత్తా జనపనార మిల్లుల సంఘమువారును, బొంబాయి మిల్లుయజమానుల సంఘమువారును కార్మికులు పనిచేయవలసిన కాలపరిమితిని గూర్చియు, వారి జీతములను గూర్చియు నిర్ణయము నకు రాగల్గిరి. దీనికి కారణము కార్మికులు కనపరచుచు వచ్చిన యసంతృప్తియే. నాటినుండియే కార్మికసంఘములు బయలుదేరినవని చెప్ప వచ్చును. ఈసంఘముల యుద్దేశ మాత్మరక్షణమే కాక యాత్మసంస్కారముకూడ నయియున్నది.

హిందూదేశములో వాణిజ్యసంఘములు చిరకాలముక్రిందనే స్థాపింపబడినవి. వర్తకుల నడుమనుండు తగవులను బరిష్కరించుటయు, వారి యోగక్షేమములను కాపాడుకొనుట వాటి యుద్దేశ్యములు. మన దేశములో నట్టి సంఘములలో కొన్నిటిని పేర్కొందము. కలకత్తాలో బియ్యపువర్తకుల సంఘము, తోళ్లవర్తకులసంఘము మున్నగునవి గలవు. బొంబాయిలో బట్టలవర్తకులసంఘము, ధాన్యపువర్తకులసంఘము మొదలగునవి కలవు. చెన్నరాజధానిలో కూడ తోళ్లవర్తకుల సంఘము మున్నగునవి కలవు ఆంధ్రజిల్లాలలో సంఘముల యావశ్యకతను గుర్తింపకపోవుట శోచనీయము. పొగాకు, ప్రత్తి, చేనేతనియ్యము, పప్పులు, నార మున్నగు ననేక వస్తువులతో వర్తకులు వ్యాపారము చేయుదురు. గోపాలపురము, విశాఖపట్టణము, కాకినాడ, మచిలీపట్టణము మున్నగు రేవుస్థలములు గలవు. బళ్లారి, నెల్లూరు, గుంటూరు, రాజమహేంద్రవరము, విశాఖపట్టణము, విజయనగరము పట్టణములకు చుట్టుపట్ల పొలములలోను, అడవులలోను పండు సరకులు ప్రోగుచేయబడి వ్యాపకము చేయబడుచున్నవి. ఈ పట్టణము లన్నిటిలోను వర్తకసంఘము లేర్పడవలెను. ఆంధ్రవర్తకులలో చదువుకొనినవారు తక్కువమంది యుండుటచేతనే వారీవిషయములో వెనుకబడియున్నారు. సంఘీభావముయొక్క శక్తిని, దేశములో క్లిష్టపరిస్థితుల పరిణామమును వారు గుర్తింపలేకపోవుటకు హేతువు వారి యజ్ఞానమే! వివిధ వ్యాపారములకు సంబంధించి స్థాపింపబడిన వర్తకసంఘముల పలుకుబడి మిక్కుటము. ఈ పదిసంవత్సరములలోను దేశములో ననేకసంఘములు స్థాపింపబడినవి సుమారు ౧౦౦ యేండ్లక్రిందట 'బెంగాలు ఛేంబరు ఆఫ్ కామర్సు' బొంబాయి మదరాసు వర్తకసంఘములు స్థాపింపబడినవి. అటులనే ౧౮౭౩ లో బర్మావర్తకసంఘము, ౧౮౬౦ లో కరాచీవర్తకసంఘము స్థాపింపబడినవి. ఈ సంఘములందలి సభ్యులించుమించుగా నందరును విదేశస్థులే. వారిలో ననేకులు బ్యాంకరులు, ఓడలయజమానులు, భీమాకంపెనీల యజమానులు. ఈ యూరోపియనుసంఘము లన్నియు 'అసోసియేటెడ్ ఛేంబరు ఆఫ్ కామర్సు' (Associated Chamber of Commerce of India and Ceylon) నకు అనుబంధసంస్థలుగ చేయబడినవి.

హిందూదేశపు వర్తకులుకూడ సంఘముల నేర్పరుచుకొనుటకు ప్రారంభించిరి. ౧౮౮౭ లో కలకత్తాలో బెంగాలు నేషనల్ ఛేంబరును, ౧౮౮౫ లో కాకినాడలో గోదావరి వర్తకసంఘము, ౧౯౦౭ లో బొంబాయిలో ఇండియన్ వర్తకులసంఘము, ౧౯౦౯ లో మదరాసులో దక్షిణఇండియా వర్తకసంఘము మొదలగునవియు రంగూను, కాన్పూరు, లాహోరు, ట్యూటికోరన్ ఇతరతర పట్టణము

లలోకూడ స్థాపింపబడినవి. వీటి కన్నిటికిని పరిపాలకవర్గములు, పరిపాలకోపవర్గములు గలవు ఇవి అన్నియు రాష్ట్రీయ విషయములలోనే సాధారణముగ జోక్యము కల్గించుకొనుచుండును. కాని హిందూదేశపు వర్తకులకు సంబంధించిన ఓడలవ్యాపారము, బ్యాంకింగు, రాకపోకల సౌకర్యము, మారకము, రక్షణ మున్నగు సమస్యలను గూర్చి కూడ నన్ని సంఘములును విచారించును. వ్యక్తులు, సంఘములుగూడ సభ్యులుగ చేర్చుకొనబడుదురు. భారతీయ వాణిజ్య సంఘ సమ్మేళన (Federation of Indian Chambers of Commerce and Industry) వారు కొన్ని ముఖ్యసమస్యలపై ఈ సంఘములవారి యభిప్రాయముల నీయవలసినదిగ కోరుచుందురు. ఈ యభిప్రాయములలోని సంఖ్యాధిక్యమును బట్టి ముఖ్యమైనవానినే ఈ మహాసమ్మేళన వారు ఆమోదింతురు. అందుచే వారి యభిప్రాయమునకు విలువ యెక్కువయగును. ఈ సంఘములలో కొన్నిటికి రయిల్వేలలోను, పోర్టు ట్రస్టులలోను, స్థానిక సంస్థలలోను, రాష్ట్రీయ, కేంద్ర శాసనసభలలోను ప్రాతినిధ్యమున్నది. ఈ సంఘములు సంవత్సరమున కొకసారి సమావేశము జరిగినపుడు సింహావలోకనము చేసి, మఱియు ముఖ్యములగు సమస్యలను చర్చించును, వానిపై యభిప్రాయములు ప్రచురించుచుండును. ఈ సంఘములను, కార్యనిర్వాహక వర్గములును తఱచుగ సమావేశమగుచు పనిని నడుపుచుండును మఱియు బియ్యము, ఇనుము, ప్రత్తి, మొదలగు వస్తువులు మున్నగువాటి ధరల నచ్చువేయించి విరివిగ వ్యాపింపజేయుచుండును. వార్షిక నివేదికలుగూడ ప్రచురింపబడుచుండును. బొంబాయిసంఘమునకు త్రైమాసిక పత్రిక యొకటియున్నది. మన దేశములోని భారతవర్తకసంఘము లన్నిటిలోను నిదియే గొప్పసంస్థ. చెడిపోయిన వర్తకపు రకముల పట్టిని తయారుచేసి ధ్రువపత్రముల నిచ్చి వర్తకులలో గల తగవులను బరిష్కరించి, భారత వర్తకులకును, విదేశవర్తకులకును సంబంధము గల్గించి తదితరములగు విషయములలో చక్కని పని చేయుచుండును. ఆంధ్రదేశములో వర్తకులకు తగినంత యనుభవము, విషయపరిజ్ఞానము లేకుండుటనే వారు నష్టపడుచుందురు. తెలుగు జిల్లాలలో వర్తకసంఘములను స్థాపించుట చాల యవసరమైయున్నది. ప్రజాసామాన్యము యొక్క మంచిచెడుగుల నారయకుండినది వర్తకులదే తప్పు. వారి స్వంత వ్యాపారమునే వారు చూచుకొనుచుందురు.

మన దేశములో యజమానుల సంఘములు గూడ గలవు. ఈ సంఘములలో ననేక పరిశ్రమలవారికి ప్రాతినిధ్యమున్నది. ౧౮౭౫లో బొంబాయిలోని దేశీయ, వైదేశిక మిల్లుయజమానులు కలసి ఒక సంఘమును స్థాపించిరి. గడచిన నాలుగు సంవత్సరములలో వీరి పని ప్రసిద్ధిలోనికి వచ్చినది. ప్రత్తిపరిశ్రమ విషయమున వీరు చేసిన పనియే యిందులకు నిదర్శనము. ఈ సంఘము చేయు కొన్ని ముఖ్యకార్యము లెవ్వియనగా: ప్రత్తిపరిశ్రమ వ్యాపారములకు సంబంధించిన లెక్కలను తయారుచేయుట, వానిని పంచిపెట్టించుట, సభ్యసంస్థల ట్రేడుమార్కులను రిజిష్టరు చేయించుట మున్నగునవి. కాక కూలీల జీతములను స్థిరపరచుట, ఉత్పత్తి వ్యయమును తగ్గించుట, పరిశ్రమలను రక్షించుట కూడ అయియున్నవి. అహమ్మదాబాదు మిల్లుయజమానుల సంఘము యజమానులకును, కార్మికులకును సామరస్యము కలిగించి చక్కగ పని చేయుచున్నది. ఇట్లే ఢిల్లీ, బరోడా, కలకత్తా నగరములలో సంఘములు వెలసినవి. ౧౮౮౪లో కలకత్తాలో స్థాపింపబడిన ఇండియను జ్యూట్ మిల్లు సంఘమే మిల్లు యజమానుల ప్రథమ సంఘము. ఇది తూర్పు ఇండియా జ్యూట్ సంఘముతో కలసి పనిచేయుట శ్రేయస్కరము. ఏలయన జ్యూట్ విషయములో ప్రపంచములోని వర్తకమంతయు మనదే. కాని భారతీయులు ఐకమత్యముతో వర్తింపకుండుట శోచనీయము. దీనికి హేతువు నిర్హేతుకమైన పరస్పర స్పర్ధాద్వేషములే. గనుల వ్యాపారము చేయువారు కూడ సంఘములుగా నేర్పడియున్నారు. కలకత్తాలో 'ఇండియన్ మైనింగ్ అసోసియేషన్' అనియు 'ఇండియన్ మైనింగ్ ఫెడరేషన్' అనియు రెండు సంస్థలు గలవు. యూరోపియను వ్యాపారస్థులందరును, ఒరిస్సా, బీహారు, బెంగాలులలోని కొందరు బొగ్గు వ్యాపారస్థులును దీనిలో సభ్యులుగా నున్నారు. బొగ్గుపైననే మన పరిశ్రమలు ఆధారపడియుండుటచే ఈ సంఘములు పట్టుదలతో కృషిచేయవలసిన భాధ్యత వాటికి యేర్పడియున్నది.

హిందూదేశములో తేయాకు, కాఫీ తోటలు చాలచోట్ల నెలసియున్నవి. ఆ పరిశ్రమలను వృద్ధిచేయుటకు, రక్షించుటకు సంఘములు బయలుదేరినవి. ౫౦ యేండ్ల క్రితము ఇండియను తేయాకు సంఘము స్థాపింపబడినది. ఈశాన్యదేశములో తేయాకు పండించువారి యోగక్షేమములకు బూనుకొనిన సంఘమిది యొక్కటియే! తేయాకు పండించువారిలో ౧౦౦ కి ౮౦ మంది ఇచటనే యున్నారు. తేయాకు తోటలలోని కూలిపని బానిసతనమనియే చెప్పవచ్చును. యూరోపియనులు భారతీయుల క్షేమమునకు అప్పుడప్పుడు వ్యతిరేకముగా వర్తించుటచే, సుమారు ౧౦ సంవత్సరముల క్రితము ప్రత్యేకముగ భారతీయులతో గూడిన సంఘమొకటి వంగదేశములో స్థాపింపబడినది. దక్షిణదేశములోకూడ ఇటువంటి సంఘము గలదు. ౧౯౨౯ లో బొంబాయిలో స్థాపింపబడిన జాతీయనావికాయజమాని సంఘము మన దేశపు ఓడవ్యాపారమును ప్రోత్సహించుచున్నది. పై సంఘములే కాక సిమెంటు, ఉప్పు, పంచదార, గ్లాసు, అగ్గిపెట్టెలు మున్నగువానిని తయారుచేయువారల కేంద్రసంఘము లెన్నియో కలవు. ఆ సంఘములు ఆయా పరిశ్రమలను కాపాడుటకు స్థాపింపబడినవి. వివిధ వర్తకసంఘములను గూర్చి ప్రసంగించితిమిగాన కేంద్రసంఘములనుగూర్చి పరిశీలింతము.

మన దేశములోని యూరోపియను వర్తకసంఘములు మొదట ౧౯౨౦లో ఇండియా, సిలోనుల వర్తకసంఘమహాసమ్మేళనము నేర్పాటు చేయుటకు తీర్మానించినవి. వార్షిక సమావేశములలో వర్తకమునకును, పరిశ్రమలకును సంబంధించిన సమస్యలు గీనిచే చర్చింపబడుచున్నవి. అట్లే హైందవవర్తకులు గూడ నేకీభవించి ౧౯౨౭ లో "ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ" అను పేరట నొకసంఘమును కలకత్తాలో స్థాపించిరి. వీరు ఏటేటను అధ్యక్షుని, కార్యనిర్వాహకవర్గమును నెన్నుకొనుచుందురు. మఱియు ప్రతివార్షిక సమావేశమును ఢిల్లీలోనే జరుపబడుచున్నది. ఈ సమ్మేళన యొక్క ముఖ్యోద్దేశము లేమన: (౧) దేశీయ వైదేశిక వర్తకములను, పరిశ్రమలను, ఆర్థిక విషయములను, రాకపోకల సౌకర్యములను చక్కబరచుట; (౨) సంఘీభావముతో పని

చేయుట; (౩) ఉపయోగములగు శాసనములను చేయించుట; (౪) ఈ దేశములోను, విదేశములలోను నివసించుచున్న భారతవర్తకుల యోగక్షేమములకై పాటుపడుట. ఈ సమ్మేళనకు గొప్ప పలుకుబడి కలదు.

యజమానుల సంఘ సమ్మేళన ఇంకను ప్రారంభావస్థలో నున్నది. జీనివాలోని అంతర్జాతీయ కార్మిక సమావేశమునకు భారతదేశమునుండి ఒక్క యజమానిసంఘప్రతినిధి పంపబడును. ఈ సమ్మేళనవారు ప్రతినిధి నెన్నుకొందురు. ఈ సంఘమువారు చేయు యితరకార్యము లేవనగా (౧) జినీవాకు పోవు ప్రతినిధి యా సమావేశములో పాల్గొను విధానము నిర్ణయించుట, (౨) కార్మికులకును, పెట్టుబడిదారులకును సామరస్యము కూర్చుట, (౩) వర్తకలాభమునకై యవసరమగు తదితర చట్టముల నేర్పరచుట. జీనివా సమావేశములో మన ప్రతినిధులు చేయుచున్న పనిని వర్ణించుట కిట తావులేదు. కాని జినీవాలో చర్చింపబడి ఆమోదింపబడిన అన్ని విషయములను ప్రభుత్వమువారు శాసనములలోనికి తేకుండుట చర్చనీయాంశము. ప్రస్తుతము ఢిల్లీలో కార్మికుల కార్యాలయము పనిచేయుచున్నది. ఇది జినీవా కేంద్రసంస్థతో సఖ్యముగనుండి కార్మికుల కుపయోగకరమైన విధములను అవలంబించుచున్నది. వర్తక సంఘములకును, పారిశ్రామిక సంఘములకును ఎక్కువ సామరస్య మేర్పడిన కార్మికుల యోగక్షేమము అభివృద్ధియగును, దేశముయొక్క ఆర్థికలాభమును పెంపొందును.

వర్తకములోను, పరిశ్రమలలోను గూడ మన మభివృద్ధి చెందుచున్నాము. రానురాను మనకు వైదేశిక సంబంధము వృద్ధియగుచున్నది. కనుక మన వర్తకసంఘముల కంతర్జాతీయ వర్తకసంఘములతోగల సంబంధమును గూర్చి విచారింతము. కార్మికులకు సంబంధింపని అంతర్జాతీయార్థిక విషయములను గూర్చి ముచ్చటించుటకు అంతర్జాతీయ వర్తక సంఘము ప్యారిసు నగరములో ౧౯౧౯ సంవత్సరముల క్రితము స్థాపింపబడినది. ౯ సంవత్సరముల క్రిందట హైందవ వర్తక సంఘసమ్మేళనవారి యంతర్జాతీయ సంస్థలో చేరిరి. అంతియేకాక తత్సంస్థయొక్క యాశయముల నమలు జరపుట కొక జాతీయోప సంఘము స్థాపించిరి. ఆసంస్థ యుద్దేశములు (౧) వివిధదేశముల వర్తక సంబంధమును వృద్ధినొందించుట (౨) ఆర్థిక, పారిశ్రామిక విషయములకు సంబంధించిన యంతర్జాతీయ సమస్యల విషయమై పనిచేయుటకు ఇతర దేశములలో స్నేహము సంపాదించుట (౩) వర్తకుల సహకారముచే ప్రపంచములో శాంతి నెలకొల్పుట. మఱియును వివిధజాతులకు సంబంధించిన పారిశ్రామిక, కార్మిక, ఆర్థిక విషయములను చర్చించుటకు 'బ్రుస్సెల్సు' (Brussels) పట్టణములో అంతర్జాతీయ పారిశ్రామిక యజమానుల సంఘము గలదు. భారతవర్తక సంఘ సమ్మేళన ౧౯౨౭ లో నీ సంఘసభ్యత నొందెను. అందువలన దానికి అంతర్జాతీయ సమస్యలతో సంబంధము గలుగుచున్నది. మన యార్థిక సమస్యలన్నియు చాలవరకు బ్రిటిషు ప్రభుత్వమువారిపై నాధారపడి యున్నవి. కావున మన సందర్భము లెట్లున్నను మన మంతర్జాతీయ సమస్యలతో సంబంధము కలిగియుండుట మంచిది.

కావున మన దేశములోని వర్తక సంఘముల చరిత్రను ప్రాముఖ్యమును ఆంధ్రవర్తకులే గాక సామాన్యపు జనము గూడ బాగుగ గ్రహించిన మన రాష్ట్రపు ఆర్థికసమస్యలు ఇటువంటి ఉపయోగకరమైన సంఘముల ద్వారా చాలవరకు పరిష్కరింపబడగలవని విశ్వసింపగలదు.

ఆంధ్రుల కారంభశూరత్వము మెండు. అనుభవశాలురు, కార్యదీక్షగలవారును ప్రస్తుత పరిస్థితులలో దేశమునకు మంచిమేలును చేయగలరు. పాశ్చాత్యదేశములలో చిరకాలము క్రిందట స్థాపింపబడి పనిచేయుచున్న వివిధ రకముల వాణిజ్యసంఘములు ఆర్థిక ప్రపంచమునందేకాక రాజకీయ క్లిష్టసమస్యలను సహితము పరిష్కరించుచున్నవి. మన మట్టిస్థితికి త్వరలో వచ్చుట సులభము కాకపోయినను ప్రస్తుత రాజ్యాంగవిధానము మారి మనకు సంపూర్ణ స్వరాజ్యస్థాపన యేర్పడునప్పటికైనను మన మీసంఘములను వ్యాప్తము చేసిననే యౌన్నత్యమునకు రాగలుగుదుము.





K. P. S

12. హానాయిసతేశ్వర దేవాలయము వెలుపలి గోడమీది సుందరశిల్ప రచనాఖండము.

S. S. S.



కొన్ని శాసన పద్యములు

సంపాదకుడు: దీపాల పిచ్చయ్యశాస్త్రి

౧. హంద్రిక పెద్దనమంత్రి

ధరణికోటలో ఇంద్ర ప్రతిష్ఠితమైయున్న అమరేశ్వర లింగమునకు శా. శ. ౧౨౭౩ లో దేశటి ప్రోలయ వేమారెడ్డి రెండవ పుత్రుండగు అనవేమారెడ్డి తన కన్నయు, ప్రభువు నగు అనపోతిరెడ్డికి ఆయురారోగ్యములు కోరి పునఃప్రతిష్ఠ కావించెననియు, అటు పిమ్మట శా. శ. ౧౨౮౭ అక్షయసంవత్సర శ్రావణ బ ౧౦. ఆదివారమునాఁడు ఈ పెద్దనమంత్రి మూఁడవ ప్రతిష్ఠ చేయించెననియు శాసనమునఁ గలదు. అందలి పద్యము లివి.

ఇంద్రుఁడు ధాన్యవాటి నమృతేశుఁ బ్రతిష్ఠ యొనర్చెఁ బంట రె
డ్డీంద్రుఁడు నన్నవేమధరణీశుఁడు చేసె పునఃప్రతిష్ఠ, ఆ
చంద్రదినేంద్ర తారకము శాశ్వతమౌనని యీశ్వరాజ్ఞచే
హంద్రిక పెద్దమంత్రి సుగుణాంబుధి సల్పెను సుప్రతిష్ఠయున్.

వర వసువేదబాణ శశివర్జిత మా శక వత్సరంబులన్
అరయఁగ నక్షయాబ్దమున హంద్రికకోనయ పెద్దమంత్రి యి
ద్ధర రవిచంద్రతారకము దన్నటకోటమరేశలింగమున్
స్థిరతరభక్తితోడను బ్రతిష్ఠ యొనర్చెను పుణ్యశాలియై.

౨. గంపభూపతి

గుంటూరుజిల్లా పెదముక్కెనలోని శిలాస్తంభముమీఁది పద్యములు.

అమలపయోధి ... ...

... ...

... ...

... ...

అతని వంశంబున వి - ఖ్యాతులు నరపతులు......
...చోళాధీశుఁడు, త (?) - ద్భూతలనాథునకు గండభూపతి పుట్టెను.

ఆమనుజాధినాథసుతుఁడై యుదయించె విరోధిగోత్ర సు
త్రాముఁడు, శత్రుపద్మహిమధాముఁడు, శాత్రవకంసగోపకా
రాముఁ, డరాతిపంక్తిముఖరాముఁడు, భీకరవిద్విషత్పురీ
భీముఁడు, వైరిసింహబలభీముఁడు ముమ్మడిభీముఁ డిమ్మహిన్.

ఆతనికి____

శారదనీరదపారద - నారదకుందేందు చందనద్యుతి...
హారతుషార యశఃపరి - పూరిత దిక్కుండు గండభూపతి పుట్టెన్.

చండతరాత్మీయ భుజా - దండస్థిత మండలాగ్రదంతాహిత నీ
దండశిరస్స్రుత రక్తిక-మండితరణముఖుఁడు గండమండలికుఁ డిలన్.

3. ముంగయ దండఁడు

శ్రీరమణుం డౌదార్యగుణా - ధారుఁడు శ్రీగిరీశవిభుఁడు దర్పితరిపుసం
హారుఁడు ధీరుఁడనందగు - ముంగయదండనంచు కీర్తిమండనుఁడు మహిన్.

పెంచెన్ బట్టుల నెల్లఁ బేర్మి వెలయన్ బెట్టించె సత్త్రంబు గ
ట్టించెన్ భక్తి శివాలయంబులను బ్రోత్సాహిం దాల్మి యొప్పంగఁ ద్ర
వ్వించెన్ బూర్ణతటాకముల్ జలధిగంభీరంబుగాఁ బెన్నిధుల్
పంచెన్ మూరయదండఁ డర్థిభవనాళీకంబులన్ గీర్తిమై.

లాటవిలాసినీ లాలాటతిలకునిఁ గేరళకరలగ్న కేళిపద్ముఁ
గర్ణాటసుందరీ కర్ణావతంసునిఁ గుంతలికుంతలకుసుమదాము
గౌడసతీనేత్ర కాలాంజనుని నంగభామాకపోలాత్త పత్త్రరచను
నేపాళకామినీ నీరంధ్ర కుచహారు సంక్రాంతనూకుంకుమాంగరాగు
రమణతో నాదిరాజుల రాశి కెక్కి - దీనజనముల యాసలెల్లఁ దీర్చుచున్న
అనఘచారిత్రు దండనినను సదంబు - పొగడఁ బిందుము సకలభూభుజులు సభల.


మదరాసు అసెంబ్లీ, కౌన్సిళ్ల ఆంధ్ర కాంగ్రెసు సభ్యులు



వేముల కూర్మయ్య



కె. వెంకటస్వామినాయుడు




శ్రీమతి డాక్టరు లక్ష్మీదేవిఅమ్మ



ఆర్. వెంకటప్పనాయుడు



శ్రీమతి ఆచంట రుక్మిణిలక్ష్మీపతి



గద్దె రంగయ్య నాయుడు



వి. వసంతరావు



యాహుబుల్లీహుస్సేను



యస్. దొరెకణ్ణు



సి. ఓబిరెడ్డి



శ్రీరాజా బొప్పరాజురామకృష్ణరాజులుంగారు



డాక్టరు యం. రామారావు



ప్రస్తుత భారతదేశము

యం. కామేశ్వరరావు

భారతదేశము యొక్క ప్రాచీనౌన్నత్యమును ప్రస్తుత దౌర్భాగ్యముతో పోల్చినచో ప్రతిభారతీయుని హృదయమందును ఘోరమైన ఆవేదన కలుగకమానదు. ఒకప్పుడు దేశములలో కెల్ల నాగరికతలోను, విజ్ఞానములోను, ఆర్థికముగాను, రాజకీయముగాను, సాంఘికముగాను అగ్రస్థానము వహించిన దేశము ప్రస్తుత మింత యధఃపతనము చెందుటకు కారణమేమి? పరాధీనతయేనని చెప్పుటలో నతిశయోక్తి లేదు. వాక్స్వాతంత్ర్యముగాని, ముద్రణస్వాతంత్ర్యముగాని, వ్యక్తి స్వాతంత్ర్యముగాని లేక, అభివృద్ధినొందు అవకాశములరికట్టబడి క్రమేణ తన పారిశ్రామిక ప్రథమస్థానమును కోల్పోయి కనిష్ఠస్థానము నాక్రమించుచు, పన్నుల వలన పీల్చి పిప్పిచేయబడుచు, తలబరువైన పరిపాలన (Top-heavy administration) క్రిందక్రుంగి కృశించుచున్నది. అవిద్య, తత్సంజనితమగు సాంఘిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రీయ (Scientific) అజ్ఞానము హెచ్చైపోయినవి. భారతదేశమే కనుక స్వతంత్రరాజ్యమై యుండిన క్రమాభివృద్ధివలన ఉచ్చస్థితిలో నుండి తనపూర్వాగ్రస్థానము నిలుపుకొనెడిదనుటలో సంశయము లేదు.

ప్రస్తుతపు అంతర్జాతీయ విషయములలో భారతమాతపుత్రులు నాయకులుగా నుండెడివారు. అఖండమేధావులు దేశములో నున్నప్పటికిని, పరరాజ్యము వేళ్లుపారి పాతుకొనిపోవుటచే దాని దారుణశృంఖలములలో తగుల్కొని యున్నారు. అయినను ప్రజలలో వేడి పుట్టించి ఐక్యముగా సమరము చేసియున్నారు; మరల చేయుటకు వేచియున్నారు. మన సమరము శాంతియుతసమరము. పాశ్చాత్య దేశములలోవలె ఘోర వినాశకరములగు ఆయుధములతో కూడుకొన్నది కాదు, సత్యాగ్రహ సమరము.

ఇదివరలోని సమరములవలన ప్రభుత్వాన్ని ప్రతిఘటించి కొంచెము కొంచెము వాక్ స్వాతంత్ర్యము, వ్యక్తి స్వాతంత్ర్యము, ముద్రణస్వాతంత్ర్యము సంపాదించుకొన్నాము. పూర్వము బహిరంగసభలలో రాజకీయములనుగురించి ఉపన్యసించుటకుగాని, నల్గురైదుగురు కలసి రాజకీయములను గురించి మాట్లాడుకొనుటకుగాని, పత్రికలద్వారా స్వాభిప్రాయములను ప్రభుత్వము నెదిరించి ప్రకటించుటకు గాని భయపడేవారము; ఎర్రటోపీకిహడలి బేజారెత్తేవారము. ఇప్పుడు వృద్ధులు గాని, బాలురు గాని, స్త్రీలుగాని, మరెవ్వరుగాని జైళ్లన్నా, పోలీసులన్నా, లాటీఛార్జిలన్నా, ౧౪౪-వ సెక్షనుప్రయోగమన్నా భయం వదలినారు. ఇప్పటికీ ౧౪౪-వ సెక్షను ప్రయోగాలు, లాటీఛార్జిలు, కొంతమంది వ్యక్తులను ఒకవూరుదాటి బయటకు వెళ్లకూడదనియు, ఒక రాష్ట్రము బయట నుంచి ఆ రాష్ట్రములోనికి రాకూడదనియు శాసనములును అమలులో నున్నవి. అక్కడక్కడ పత్రికలు భయము లేకుండా జాతీయతను ఘోషించుచున్నవి; ప్రభుత్వ చర్యలను ఖండించుచున్నవి; ధరావతులు వదలుకొనడానికికూడా సంసిద్ధములగుచున్నవి. అంతర్జాతీయ విషయములు రేడియోలద్వారాను, విదేశములు వెళ్లి తిరిగివచ్చినవారి ద్వారాను, పత్రికలద్వారాను ప్రచారమగుచున్నవి; ప్రజలలో స్వాతంత్ర్యేచ్ఛ బలపర్చుచున్నవి. దేశదౌర్భాగ్యమును విశదీకరించుచున్నవి. పైగా అఖిలభారత కాంగ్రెసువలన స్త్రీలకు, పురుషులకు, వృద్ధులకు, బాలురకు, కర్షకులకు, కార్మికులకు పల్లెలలోను, పట్నములలోను జ్ఞానోద్బోధన చేయబడుచున్నది. తత్ఫలితముగా ప్రజలలో జ్ఞానోదయము వెల్లడి అవుచున్నది. మన ఆర్థికదుస్థితి, రాజకీయ దురవస్థ, సాంఘికపులొట్లు బాగుగా పరీక్షించెదము. మొట్టమొదట ఆర్థిక దుస్థితి

యెట్టిదో చూచెదము. ప్రస్తుతము మన దేశప్రజాసంఖ్య 36 కోట్లకుపైగా నున్నది. వీరుగాక తెల్లవారున్నారు. తెల్లవారందరును ఉన్నతోద్యోగులు. మనలో అత్యల్పసంఖ్యాకులు ప్రభుత్వోద్యోగులు. మరికొందరు మిల్లు యజమానులు, జమీందారులు, స్వదేశసంస్థానాధీశ్వరులు. తక్కిన యావన్మంది కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు, చిల్లరవర్తకులు, చిన్న యీనాందార్లు, భిక్షుకులు. చాలమందికి కట్టగుడ్డ కుడువకూడైనను లేదు. మనకు పరిశ్రమలు లేవు. ఏకొలదియో యంత్రపరిశ్రమలున్నా అవి ధనికులకు, ప్రభుత్వమునకు లాభకరములే కాని ప్రజోపకారము చేయజాలవు. ముఖ్యమైన వృత్తి వ్యవసాయము. విద్యవలన పెంపొందింపబడినట్టిది గాక మన పూర్వులు చేయుచుండిన మాదిరి వ్యవసాయము. అమెరికా మొదలయిన మిగిలిన దేశములలో నూతనపద్ధతుల మీద వ్యవసాయము నడుపబడుచు అనేకరెట్లెక్కువ పండింపబడుచున్నది. మన కొద్దిపంటలే మనకు కూడు, గుడ్డ, విద్య, సమస్తమైన వాంఛలకు సరిపడవలెను. మన ముడి పదార్థములను తక్కువధరల కెగుమతిచేసి తయారయిన సరకులను న్యాయసమ్మతముగాని యెక్కువధరలకు దిగుమతి చేసుకొనుచున్నాము. దిగుమతి సుంకములవలన ఖరీదులు మరీ పెరుగుచున్నవి. మన వ్యవసాయ ధనము బట్టలకు పోగా కడుపునిండుటకయినను సరిపడదు. ప్రతిచిన్న వస్తువుకు కూడ అన్యదేశములమీదనే ఆధారపడియున్నాము. యంత్రపరిశ్రమలు లేవు సరికదా, యిదివరలో నున్న గృహపరిశ్రమలుకూడ నాశనమైనవి. వీటికి సాయముగ ప్రభుత్వపు పన్నులు: ఉప్పుపన్ను, భూమిపన్ను, దిగుమతిపన్ను మొదలయినవి. ఈ పన్నులు తెల్లవారి పెద్ద జీతములకొరకు, నల్లవారి కొంది జీతములకు, అనవసరమైన కమిటీలు కమిషన్ల తిరుగుళ్లకు, పనిపాటులులేని తెల్లసిపాయిలకొరకూ ముఖ్యముగా ఖర్చుపెట్టబడుచున్నవి. మన కుపయోగకరముగా ఖర్చుపెట్టబడుచున్న పైకము తక్కువ. నూతనరాజ్యాంగ ప్రకారం గవర్నరుల స్టాఫులంటూ దానికి ఖర్చులుకూడ భరించాలి. అతని ఉపయోగార్థం బయలుదేరు నూతనోద్యోగులకు కూడ జీతాలు భరించవలెను

కర్షకులదుస్థితి ఎంతకఠినునకైనను గుండె నీరుచేయును. ఇతడు పూర్వీకులమాదిరి వ్యవసాయమే కాని శాస్త్రీయపద్ధతులవలన అభివృద్ధి నొందిన పద్ధతుల నెరుగడని యిదివరకే చెప్పియున్నాను. అందుచే సంవత్సర సంవత్సరమునకు తగ్గుచున్న భూసారమును తిరిగీ సంపాదించుట యెరుగడు. సంవత్సరానికి కొన్నిచోట్ల ఒక పంటే; కొన్నిచోట్ల మట్టుకు రెండు పంటలు. కొన్ని భూములు నీటివసతి లేక సరిగా సాగుబడియగుటలేదు. క్రొత్తగా కట్టబడుచున్న ప్రోజెక్ట్లవల్ల క్రొత్తభూములు సాగుబడిలోనికి వచ్చుచున్నవి. మొదటిపంటకు కొన్నిపంటలు, రెండవ పంటకు మరికొన్ని రకముల పంటలు పండుచున్నవి. సరియైనకాలములో దున్ని విత్తులను జల్లి సృష్టిమీద నగు వర్షముకొరకు సూర్యరశ్మికొరకు ఆధారపడుచున్నాడు. అతనికి సంవత్సరమంతయూ చేయవలసిన పనులు: భూమి మరమ్మత్తు చేయుట, దున్నుట, విత్తనములను జల్లుట, నీరు పెట్టుకొనుట, కలుపుతీయుట, గట్లువేయుట, పశు పక్ష్యాదులనుండియు దొంగలనుండియు పంటను రక్షించుకొనుట మొదలైనవి. మరి వేరు పని దొరకకపోవుటచే రేయింబవళ్లు తన క్షేత్రములోనే జీవితమును గడుపుచున్నాడు. ఇతడు భూమినిబట్టియూ, పంటను బట్టియూ యీనాందారు శిస్తు, నీటిపన్ను, తదితరమైన గవర్నమెంటు పన్నులు చెల్లించవలెను. భూమి మరమ్మత్తులకు, విత్తులు కొనుటకు, కోతలరోజులలోను కలుపు రోజులలోను కూలివాళ్లకు ఖర్చు పెట్టవలెను. పశువుల గ్రాసము కోసం మరికొంత ఖర్చుచేయవలెను. పంటవలన మిగిలినది తనకూ, సంసారమునకూ అన్నవస్త్రములకు, తదితరమైన ఖర్చులకు సరిపడవలెను. స్వతః రైతు బీదవాడు. గవర్నమెంటువారి పన్నులెక్కువ. ఈనాందారుల శిస్తులు కూడ అక్కడక్కడ ఎక్కువయే. ఇతనికి ఋణము పుట్టుట కష్టము. పుట్టినా యెక్కువ రేటుకు కొంపగోడి పశువుల హామీమీద పుట్టును. పంటల ధరలు తక్కువ. దీనికి సాయము తుపానులు, భూకంపాలు, వరదలు అతివృష్టి, అనావృష్టి మొదలైనవి. బెంగాలు, పంజాబు, అస్సాము వరదలవలనను, ఒంగోలు గుంటూరు జిల్లాల తుపానులవలనను, బీహారు క్వెట్టా భూకంపాలవలనను రైతులకును తదితరులకును అపారమైన

నష్టమని వార్తాపత్రికలలో చూచి యున్నాము. పైగా రైతు కరణాలకు, మునసబులకు, రెవిన్యూ యినస్పెక్టర్లకు, ఓవర్‌సీర్లకు లంచాలిచ్చుకొనవలెను. పంటపోతే యీనాందారు కొద్దియో గొప్పయో మాని కరుణించినా, ప్రభుత్వము వారు కరుణింపరు. వాని స్థిరాస్తిని, చరాస్తిని జప్తుచేసి పన్నులు వసూలుచేసుకొంటారు. చివరకు కారాగృహశిక్ష కూడా విధిస్తారు. ఋణములవలన కొందరు రైతులు పన్నులు, శిస్తులూ యిచ్చుకొంటున్నారు. కాని ఆ ఋణాలు పెరిగి బోలెడంత యగుటా, అవి తీర్చుకొనలేకపోవుటచే ఋణ భారముతో నానాటికి రైతులు క్రుంగిపోవుటా చూచుచున్నాము. అతని దౌర్భాగ్యస్థితి చూచినచో కడుపు తరుగుకొనిపోవును. సూర్యరశ్మి [illegible]గుల పెట్టబడిన అతని [illegible]మూ, [illegible] టగంబరత్వమూ, ఆహారము లేక కృశించుచున్న దేహమూ, అతని గుడిసె, గోలపెట్టుచున్న గృహిణి పిల్లలూ అతని దుస్థితిని చాటుచున్నవి. అతడు కూలికొరకు దేవులాడి, ఎక్కడైననూ దొరికితే రోజంతా కష్టపడి [illegible] మాత్రమే సంపాదించుచున్నాడు. దానితోనే సంసారపుఖర్చులు మరల కూలిదొరకు వరకూ గడుపుకోవలసి వచ్చుచున్నది. క్షామమువల్లనూ, అకస్మాత్తుగా పశువులను కోల్పోవుటవల్లనూ కల్గుబాధకు మేరయే లేదు. అమెరికా దేశములోని రైతుస్థితి పోల్చుకొందము. అతడు సమస్తవిధములా మంచిస్థితిలో నున్నాడు. అతనికి విద్యకలదు. శాస్త్రీయాభివృద్ధినొందుచున్న వ్యవసాయము నడిపించి పంటను వృద్ధిచేసుకొనును. క్రొత్తపరిశోధనలనుచేయు అవకాశములు కల్గియున్నాడు. పశుభీమా, పంటభీమాల వలన క్షామమునుండి రక్షించబడుచున్నాడు. అతని సరకులధర విషయములో ప్రభుత్వమువారు జాగ్రత్త తీసుకొందురు. ఈ పరిస్థితు లేర్పడిన రోజున మనరైతు అభ్యుదయమును పొందగలడు. మన రాజప్రతినిధిగారు వ్యవసాయమును గురించి శ్రద్ధతీసుకొనుటచే ఆయన కెంతయూ మనము కృతజ్ఞులము. నిరుద్యోగులు పట్టభద్రులకు వ్యవసాయము నేర్పించుటయూ, అక్కడక్కడ వారి కుచితముగా భూముల నిచ్చుటయూ, వ్యవసాయపరిశోధనలను ప్రోత్సాహపరచుటయూ, జంతువృద్ధి చేయించుటయూ, వ్యవసాయోద్యోగుల ద్వారా రైతుల వ్యవసాయజ్ఞానమును పెంపొందించుటయూ, రైతులకు తక్కువ రేటుతో ఎక్కువవాయిదాలకు ఋణముల నిచ్చు బ్యాంకులను ఏర్పాటు చేయించుటయూ జరుగుచున్నవి. క్షామనివారణ నిధులు కూడ ఏర్పాటు చేయబడవలెను. బ్యాంకులు పల్లెలన్నిటిలోను నెలకొల్పబడవలెను. పన్నులు తగ్గింపబడవలెను. కొన్నిపన్నులు రద్దుచేయబడవలెను. ఎక్కువగా క్రొత్తప్రాజెక్టులను కట్టించి చాలభూమి నూతనముగా సాగుబడిలోనికి తీసుకొనిరాబడవలెను. పశువుల భీమాలు, పంట భీమాలు స్థాపింపబడవలెను. పంటలకు తగుధరలు కల్పింపబడవలెను. క్రొత్తపంటలను ప్రవేశపెట్టించవలెను. మైసూరు దేశమునందువలె విద్యుచ్ఛక్తిద్వారా కూడ వ్యవసాయము నడుపబడవలెను. వీటిని పొందుటకొరకు అఖిలభారత కాంగ్రెసువారు రయితుసంస్థకు వారిలో ముఖ్యస్థాన మిచ్చి, రయితు సంఘము లేర్పాటుచేసి, వారికి రాజకీయ - ఆర్థికజ్ఞాన ముపదేశించి వారి ప్రచారము గావింపవలెను. పల్లెలలో నుండు రయితులందరిని తమవ్యవహారములను తామే పరిష్కరించుకొను లాగున తయారుచేయవలెను. ఇందుకొరకే పాటుపడుచున్నారు బాబూ రాజేంద్రప్రసాదుగారూ, జవహరలాలు నెహ్రూగారూ, ఆచార్య రంగాగారూ, తదితర కాంగ్రెసు నాయకులూనూ.

కూలివాళ్లసంగతి వీక్షించుదము. వీరు పల్లెలలోకన్న పట్నములలో ఎక్కువగా నున్నారు. వీరిజీవితము కర్షకుల జీవితముకన్న కొంత బాగు. కూలిదొరకినరోజున తింటున్నారు; లేనిరోజున పస్తుంటున్నారు. సామాన్యముగా పట్నములలో వీరి కనుదినమూ కూలి దొరకునుగాని కిట్టుబడి తక్కువ. వీరనేకవిధములుగా కూలి పని చేసుకొందురు. కొందరు రయిల్వే కూలీలు, కొందరు బళ్లుతోలువారు, తదితరులు కూరలమార్కెట్లవద్ద నుంచి యితరమార్కెట్లవద్దనుంచి సామానులుమోయువారు, మరికొందరు పడవలరేవులలోను స్టీమరురేవులలోను కూలీలు. ఇంక కొందరు వర్తకుల వద్దనూ, మిల్లులలోనూ కూలీలు. తదితరులు మ్యునిసిపాలిటీలలోను, సూ[illegible]లోను, ధనికుల యిళ్లలోను బంట్రో

తులు. ఇందులో చాలా విధముల ఆడువాళ్లు కూడ కూలి సంపాదించు కొందురు. వీరికి దొరకు కొద్దికూలి తోనే పల్లెటూరికంటె యెక్కువ ధరలుగల తినుబడి వస్తువులు, గుడ్డలు, మిగిలిన సరకులు కొనవలెను. పైగా వీరి నివాసస్థానములు అనారోగ్యా శ్రయములు. వీరున్న తావులను మ్యునిసిపాలిటీవారు బాగుచేయించరు. వీరి గుడిసెలు ఒకదానికొకటి వెల్తురుకు గాలికి ప్రతిబంధకముగా వుంటవి. మలము, మురికి యిళ్లలోను వీధుల లోను సదా కన్పట్టును బస్త్రోతుల నౌకరీలు ఎప్పుడూ అనిశ్చయములే. ప్రభుత్వమువలననూ, మిల్లు యజమానుల వలననూ, మ్యునిసిపాలిటీల వలననూ కూడ యెప్పుడైన పని చేయలేకపోయినయెడల తీసివేయ బడుదురు. శెలవు లుండవు. రేయింబవళ్లు చాకిరీ. ప్రతిఫలము మిక్కిలి తక్కువ. వీరుకూడ అవిద్య అజ్ఞానములవలన మిక్కిలి బాధపడుచున్నారు. వీరి బాగుకొరకు గూడ అఖిలభారత కాంగ్రెసు మిక్కిలి శ్రద్ధ తీసుకొనవలెను. వీరికి సంఘాలు ఏర్పాటుచేసి, జ్ఞానోద్బోధనచేసి, వీరి సంగతులు వీరే పరిష్కరించుకొనులాగున తయారుచేయవలెను. వీరికి కొంత పరిమితిదాటి తక్కువ కూలి యీయకూడదనియూ, రోజుకు కొన్ని గంటలకంటెఎక్కువపనిచేయించకూడదనియూ, అస్వస్థతగా నున్న దినములలో నిండు జీతముమీద శెలవిచ్చుటయూ, వారికి ఆరోగ్యము చేకూర్చు వసతులు ఆటస్థలములు కల్పించుటయూ యేర్పాటుచేయబడవలెను. అందరకు పని దొరకులాగున చూడవలెను. కొలదికాలము క్రింద టనే ఫ్రెంచి సోషలిస్టు ప్రధాని లియాంబ్లూమ్‌గారు కార్మికులకు చేసిన సౌకర్యములు వార్తాపత్రికలలో చూచినాము. ౪౦ గంటలు పనిచేయవలసిన వారము, నిండు జీతమీద శెలవు ఆయన చేసిన ముఖ్య యేర్పాట్లు. ఇప్పట్లో మన కూలివాళ్లలో కూడ సంచలనము వినుచున్నాము రైల్వే పనివాండ్ర సమ్మె, మిల్లు పనివాండ్ర సమ్మె, ఓడలరేవులోని పనివాండ్ర సమ్మె మొదలైనవి వినుచున్నాము. కార్మికులు ఏకీభవించి పనిచేసినచో తమ అభీష్టములను పొందగలరు.

ఎప్పటికైనను కార్మిక కర్షక సమస్య సోషలిజమే పరిష్కరింప గలదు. వారికెక్కువ కూలి, అస్వస్థతగానున్న నిండుజీతముమీద శెలవు, వారమునకు పనిచేయు కాలము తగ్గింపు, వారి నివాసములు, విద్య, ఆటవసతులు, జీవితభీమా మొదలైనవి జరుగగలవు. కర్షకులకు సమష్టి క్షేత్రములు, విద్య ఆరోగ్యముల వసతులు, పైరు భీమాలు, పశుభీమాలు మొదలైనవి చేకూర్చబడును. కొంచెము మించుమించు రష్యాస్థితి సంపాదించవలెను.

మనపరిశ్రమల విషయము పరీక్షకావించుదము. యంత్రపరిశ్రమలు తక్కువ. అసలు లేనట్టే లెక్క. పూర్వము గృహపరిశ్రమలవలన మనదేశము అగ్రస్థానమువహించుట చెప్పియుంటిని. ఆపరిశ్రమలుకూడ అరికట్టబడి చాలమట్టుకు నశించినవి. కొన్నికొన్ని మాత్రము చావ, బతుకలేని స్థితిలోనున్నవి. అట్టివి కుండలుచేయుట, జోళ్లుకుట్టుట, వెండి బంగారపుపని, కొంత మట్టుకు శిల్పము, శిలా విగ్రహములను చేయుట, దంతపు నగిషీపని, నూలువడికి స్వదేశవస్త్రములను నేయుట, కమ్మరము, తాపీపని మొదలయినవి. ఇటువంటివి పునరుద్ధరించి విదేశవస్తు బహిష్కారము సాధ్యమైనంతవరకు నడుపవలెను. ముఖ్యముగా విదేశవస్త్ర బహిష్కారము జరుపవలెను. ఇప్పటికీ మన దేశస్థులలో వస్త్రము నేయు నిపుణతవింటాము. పూర్వము మన వారు తయారుచేసిన చీర ఒక అగ్గిపెట్టెలో నిముడగల్గెనని చెప్పుదురు. వారిశిల్ప కౌశలము గొప్పది. కనుక మనము నశించినట్టియు, నశించుచున్నట్టియు గృహపరిశ్రమలను పునరుద్ధరించవలెను. అప్పుడే ఆర్థికస్థితి కొంతవరకు బాగుపడగలదు. కనుకనే మహామేధావి గాంధీమహాత్ముడు "ఆల్ ఇండియా విలేజ్ యిండస్ట్రీస్ అసోసియేషన్" అంటూ పెట్టినాడు. రేడియోలు, టెలివిజన్లు, సినిమా యంత్రములు, శాస్త్రీయ పరిశోధనల కుపకరించు సామానులుకూడ చేసుకొనగల ప్రవీణత సంపాదించుకొని పరాధీనత మానుకొనవలెను. స్వదేశ వస్తుప్రదర్శనముల ద్వారానూ, ఉపన్యాసముల వార్తాపత్రికల ద్వారానూ స్వదేశపరిశ్రమలను ప్రోత్సాహ పరచవలెను. ఈ ఉద్యమానికి ప్రతిఫలముగా ప్రస్తుతంలో మనమూ మంచిమంచి వస్త్రములు, తలనూనెలు, ఫేసు పౌడర్లు, స్నోలు, సబ్బులు, బిస్కెట్లు, సిగరెట్లు, చాకులు, కత్తులు,

బ్లేడులు, బూట్లు, హేట్లు మొదలైనవి చేసుకొనగల్గుచున్నాము. కష్టపడినచో ఇంకను ఎన్నో చేసుకొనగలము. కొలదికాలము క్రిందట మార్వరిసర్ప్రాంతీయు డొకడు గ్రామఫోనుపాండుబాక్సు చేసియున్నాడు.

ఆర్థికముగా మరొక విషయం చూడవలెను; మారకపు రేటు. మొన్న మొన్ననే చాల పాశ్చాత్యదేశములు తమనాణెముల విలువను తగ్గించుకొనెను. ఇంగ్లండుకూడ జాగ్రత్తపడెను. కాని మనరూపాయి తగ్గింపు విషయము అసెంబ్లీకి వచ్చినప్పుడు మన ఆర్థికసభ్యుడు సర్ జేమ్సుగ్రిగ్గుగారు తీర్మానమును త్రోసివేసిరి. ఇది యెంత సమంజసమో పత్రికల కెరుకయే. మన రూపాయి విలువ తగ్గకపోవుటచేత కొంతవరకు మన ఆర్థికమాంద్యము, ఎగుమతులు తగ్గినవి. బంగారపు విదేశగమనము హెచ్చినది. వీనిని గురించి చర్చించుట నా యభిమతము గాదు. ఇంకను అనేకవిషయములవలన మన ఆర్థికదుస్థితి కల్గియున్నది. వాటి నన్నిటిని వర్ణించిన వ్యాస విస్తారము కల్గునని భయపడుచున్నాను. ముఖ్యమైన సంగతు లివ్వియే.

రాజకీయముగా మన కావంతయైనను స్వాతంత్ర్యము లేదు. ఉన్నతోద్యోగము లన్నియు బ్రిటిషువారివే. యుద్ధభటులలో బాధ్యతాయుతమైన ఉద్యోగము లన్నియు తెల్లవారివే. ఉన్నతోద్యోగములే కొన్ని భారతీయుల కీయబడుచున్నను అవి వారికి అనుకూలముగానుండువారికే యిచ్చుచున్నారు. నూతనరాజ్యాంగపద్ధతి ప్రకారము ఇదివరకున్న మేలు కూడ అదృశ్యమగుచున్నది. రాష్ట్రీయస్వపరిపాలన, ద్వంద్వపరిపాలన యొక్క అంతము, లెజిస్లేటివు ఎగ్జిక్యూటివు సభ్యులకు బాధ్యత నొసగుట మొదలగునవన్నియు శుద్ధ కల్లలు. నిరంకుశ గవర్నరు, అతనికి జోహారులొసగు మంత్రులు మాత్రము బయలుదేరెదరు. రక్షకభటశాఖ, ఆర్థికశాఖ ముఖ్యముగా గవర్నరు చేతిలో నుండును. అతని ప్రత్యేక హక్కులవలననూ, ప్రత్యేక బాధ్యతలవలననూ యిష్టమువచ్చినంత వరకు చెలాయించవచ్చును.

ఫెడరల్ రాజ్యాంగములో గవర్నరు జనరలు నిరంకుశాధికారి. అతడు యావద్భారతదేశముమీదను అంగీకారపత్రము (Instrument of Accession) లో నున్నంతమేర సంస్థానాధీశులమీదను అధికారము చెలాయించవచ్చును. అతడు రాష్ట్రీయగవర్నరులు పొరపాటుననైనను భారతీయులకనుకూలముగను బ్రిటిషువారికి ప్రతికూలముగను ప్రవర్తింపకుండునట్లు చూచుచుండురు. అతనిని కూడ కనిపెట్టుటకు సెక్రటరీ ఆఫ్ స్టేటున్నాడు. ప్రజాప్రతినిధులకు రాష్ట్రీయ లెజిస్లేటివ్ ఎగ్జిక్యూటివులలో గాని, ఫెడరల్ లెజిస్లేటివ్ లో కాని అధికారము తక్కువ.

పైగా మన జమీందార్లు, స్వదేశసంస్థానాధీశులు, మిల్లు యజమానులు, తదితరధనికులు బ్రిటిషుసామ్రాజ్యతత్త్వానికి అండయై నిలచియున్నారు. వీరితోకూడ మనము పోరవలసియున్నది.

కాంగ్రెసుసభలో నిర్ణయించబడినరీతిని మనము ఎసెంబ్లీలో పోటీ చేయబోవుచున్నాము. ఎందుకు? నూతనరాజ్యాంగమున కడుగడుగునను ప్రతిబంధకములు కల్పించి దేశానుకూలముగా మార్చుటకు.

రాజకీయముగా మనకు ఏమికావలయును? సంపూర్ణ స్వాతంత్ర్యమే మన పరమావధి. స్వాతంత్ర్యానంతరము సోషలిజస్థాపన. అంతటితో కాని మనకు తృప్తి కలుగదు. కాని ప్రస్తుతములో అధికారము గల ప్రజాప్రతినిధులను కల్గియున్న లెజిస్లేచరు, వారికి బాధ్యులై పాలించునట్టియు, ప్రతినిధులనుండి యెన్నుకొనబడినట్టియు మంత్రులను కల్గియున్న ఎగ్జిక్యూటివు సంపాదించుకొనుట కూడ ఉపయోగమే. ఆర్థిక విషయములు సోషలిస్టుపద్ధతుల ననుసరించవలెను. అనవసరపు ఖర్చులను తగ్గించవలెను. ప్రజోపకారకముగా పన్నులు ఖర్చగునట్లు చూడవలెను. సైనికోద్యోగములు గవర్నరు వరకుగల ఉన్నతోద్యోగములును చాలవరకు భారతీయులకే లభించునట్లు చూడవలెను. ఈ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు లోబడి యుండవలెను. పన్నులు తగ్గించుట, కార్మిక కర్షకులకు లాభములు జరగవలెను. డొమినియను స్టేటసు అని కొంద రందురుకాని ప్రస్తుతంలో కెనడా, న్యూజిలాండు, ఆస్ట్రేలియా అనుభవిస్తున్న పద్ధతులమీదనైతే ఒప్పుకొనవచ్చును. ఎట్లయినను ఏకీభవించి అనవసరముగా వివిధ పక్షములను లేవదీయక కాంగ్రెసుసంస్థ యిష్టముచొప్పున సంపూర్ణ స్వాత

త్ర్యముకొరకు నిరంతరము పాటుపడవలెను.

సాంఘికముగా మనలో చాల లోట్లున్నవి: బాల్యవివాహములు, స్త్రీలకు స్వాతంత్ర్యము లేకపోవుట (అనగా స్త్రీ సంఘములోనికి వచ్చుటకు పూర్వాచారమువలన నిరోధింపబడి పర్దాపద్ధతికి లోనయియున్నది), బాలవితంతువులకు పునర్వివాహము లేకపోవుట, వర్ణాంతరకక్షలు, జాతిమతభేద జనితములగు వైషమ్యములు, హరిజనసమస్య మొదలైనవి. ఇప్పట్లో సాంఘికముగా మంచిమార్పులు జరిగియున్నవి: శారదా చట్టము, స్త్రీలు జాతీయసమరములో పాల్గొని పర్దాపద్ధతిని వీడుట, విద్యాభ్యాసము చేయుట, జాతీయ అంతర్జాతీయ విషయములను తెలుసుకొనుట, విదేశగమనము, పునర్వివాహము, ఉపన్యాసములు గావించుట, పత్రికలకు వ్యాసములు వ్రాయుట, సంఘములుగా నేర్పడుట మొదలైనవి. కాని వారికి ఆస్తి వారసత్వపుహక్కు, ఉద్యోగములు చేయుట ప్రస్తుతములో తగవు. సంపాదన పురుషుని కర్తవ్యముగా తలపవలెను. ఆసంపాదన అనుభవించుచు, వారు గృహపరిశ్రమలలో మిక్కిలి పాల్గొని, విద్యావతులై, భారతాభ్యుదయమునకు తోడ్పడుచు మంచి పుత్రికాపుత్రులను తయారుచేసి స్వాతంత్ర్యసమరమునకు పంపవలెను. సన్మాతృత్వమే వారికి పరమావధి. రాజకీయములలో, అనగా స్థానిక స్వపరిపాలనలలోను, జిల్లాబోర్డులలోను, రాష్ట్రీయ కేంద్ర పరిపాలనలలోను పాల్గొనవచ్చును. కాని నిరుద్యోగసమస్యవలన బాధపడుచున్న పురుషునికి పోటీగ నిల్చి వాని వేదనను అధికము చేయ తగదు. గత అసహాయోద్యమములో వీరు పడిన కష్టములకు వీరు ఎంతయు శ్లాఘ్యులు. వీరి ఉద్యమముకూడ కాంగ్రెసుసంస్థలోనికి గ్రహింపబడవలెను.

హరిజనసమస్య మొదటలో చాల క్లిష్టమనిపించినది. కాని అవతారపురుషుడు మహాత్ముడు పూనుకొనుటచే జయము గాంచినది. తిరువాంకూరు మహారాజుగారు తమ దేవాలయములందు హరిజనులకు స్వేచ్ఛగా ప్రవేశించుటకాజ్ఞ యిచ్చుటచేత మహాత్ముని తపస్సు సిద్ధించినది. చాలచోట్ల హరిజనులు సవర్ణహిందువులచేత కరుణింపబడి సమముగా చూడబడుచున్నారు. కాంగ్రెసుతో పోటీచేయుచున్న దేశములోని పక్షములూ, ప్రభుత్వమూ కూడ వీరి సమస్యను తమ కార్యక్రమములోనిదని చాటుచున్నారు. కాని ప్రభుత్వము వారు వీరిని రెచ్చగొట్టి సవర్ణ హిందువులయందు ద్వేషము పుట్టించుచున్నారు. కాంగ్రెసు మైత్రి ఒనగూర్చుచున్నది.

హిందూ మహమ్మదీయ, శిక్కు మహమ్మదీయ కలహములు ఉత్తరహిందూ దేశములో తీక్ష్ణముగానున్నవి. అయినప్పటికిని పూర్వముకంటె చాల నయము. క్రమముగా కాంగ్రెసునాయకులు మైత్రి చేకూర్చుచున్నారు. అబ్దుల గఫూరుఖాను, మహాత్మగాంధి ఈ విషయములో నెక్కువగ పాటుపడుచున్నారు. అనవసరమైన కక్షలను వదలి జాతీయైక్యత చేకూర్చుకొనవలెనని నా ప్రార్థన. శిక్కు-మహమ్మదీయులలో కూడ కొంతవరకు మైత్రి ఏర్పడుచున్నది. వర్ణాంతర వైషమ్యములు కూడ అదృశ్యమగుచున్నవి. కనుక తొందరలో జాతిమత వర్ణ ఐక్యత ఏర్పడగలదని నా ప్రత్యాశ.

విజ్ఞాన శాస్త్రములు ప్రస్తుతంలో ఎంతవరకు వీలగుచున్నదో అంతవరకు వృద్ధిపొందుచున్నవి. ఆర్థిక స్వాతంత్ర్యము వచ్చిననే గాని ఇవి మిక్కిలి వృద్ధిపొందుట కవకాశము లేదు. మన నాట్యకళ సినీమాలద్వారా అభివృద్ధి నొందుట గాంచుచునే యున్నాము. మన శాస్త్రీయాభివృద్ధిగూడ బాగుగా జరుగుచున్నది. దీనికి తార్కాణము ప్రపంచఖ్యాతి వడసిన రామనుగారు, బోసుగారు, ప్రఫుల్ల చంద్రరాయి గార్లు. పరిశోధనలు జరుగుచున్నవి కాని విశేషధనము లేకపోవుటచే కష్టమగుచున్నది. సిద్ధాంతరీత్యా మనవారు మేధావులవగల్గుచున్నారు.

కనుక ఈ ప్రస్తుత స్థితినుండి మన భారతదేశమును ఉచ్చస్థితికి తీసుకొనివచ్చుట ప్రతిభారతీయుని యొక్కయు కర్తవ్యము. పైన చెప్పిన విషయములను గమనించుచు రాజకీయములను ముఖ్యముగా గమనించుచు అఖిలభారత కాంగ్రెసు సంచరించవలసియుండును. అప్పుడే భారతమాతను దాస్యశృంఖలములనుండి విడిపింపగలము.

మృతజీవి

కూరెళ్ల రామనరసింగరావు

జనకునిభంగి నన్ను జనసంతతిఁ బ్రోచు ధరావిభుండు నెం
త మురిపెంబు; తీవ్రభుని జాలివాసు లమూల్యరత్న స
న్మణి కనుపాయ విగ్రహము ప్రాక్తన విఖ్యము గాఁగ ముఖ్య ప
ట్టణమున రాజవీధి నవ రావున నిల్పి రనంతరంబునన్.

శుక నాల్గు ముఖాభ కాంతి లోకంబులఁ
దాణి వేధించు సుధ్యావ్యా వేళఁ
బ్రొద్దు ప్పమోఘరవాక సుఖం పెనా
ర కృష్టి విస్త్రము శ్రావణమున
శీతాకులాలచేఁ బ్రాణి లోకంబు
గజ గజ వణఁకెడు కాలమందు
యెండా నిలంబులు యగ్ర కుపోనీకమున్
విన్యాం ప్రముఖగు వేళలందుఁ
బత్తిరి; శతి సదా ప్రభ ప్రతిమకెపుడు
వచ్చి సగ్రాముకఁ గాలంబుఁ బుచ్చుచుండు;
శ్రీకరా ధూరాపతి వ్యాపశివియాసను
కనమునను నా ప్రతిమయే ప్రబుసాక్షి.

... ముం ...
... ... మీను ... యుండె నచట రా
త్రి; మరు నా ...
శీతం ... మగుకంఠ ... సమయంబంగున్.

ద్రిగు ... ప్రవిధియు ... ముగ ముకనకుఁ
'... ... నాభుజ వృంగమందుఁ
బ్రస్తుపకృతి ... త్వాస కులములు
బోయు క డే మేను ... భుక్తిఁనోలి.'

'... ...పొందుగప్పములం తంత్రి వినక దమకంబుఁ జెందుమా
... బజబాగునోసు విన ... తొందరఁ జెందుచుండెడ్; నీ
వదుగిన మేగి గుల్ల విషయంబులఁ గాంచి యోగుంగఁజేయవే
... పులుకంగఁ ... మగ నగ్భుతమంది వచించె నీగతిన్:

... గ్రహ్యం మహదాశ్రయమ్మ ... వాక్యంబెన్న ... డోవింటి భూ
భర్తా ! నా కపాదపద్మగుగ సేవన్ జేయుదున్ సర్వదా
వార్తల్ దెచ్చుచు విన్నవించెదను; ధాన్యత్రాకాభీష్టమున్
బూర్తింజేసెడి భాగ్య మబ్బినది నా పుణ్యంబు సామాన్యమే?

* * * *

"వానగును నెండ దెబ్బకు నివాసముఁజేసెదు పాడుపాకలోఁ
దానివసింపుమున్ శిశువు త్రాగఁగఁ గంబెడుఁ బాలచుక్కయున్
గానకఁ దల్లడిల్లునను గన్నుల నశ్రుజలంబుఁ గార్చుచున్
దీనత నుంసునట్టి సుదతిం గనినంతనె నుండె రెండరోజుల్.

'అంకరిలినేఁ బాలకయి యల్లలనాడుచు నేమ్చుచుంటివే
నీ కిడ నేమి లేదు; గురుశిక్ మను పెట్టుల నింక నీవు; నీ
వీ కడు పేదరాలికడు పేటికిఁ జొచ్చితివమ్మ! సంతశుల్
లేక తపించు స్త్రీయుకులు లేరె జగంబున నెందరో పసుల్?

బాలా! నీ రోమ్మనవున్
రాలు కరంగఁగ నదేమొ నాచిత్తము పల్లో
చిలికలంగాదు; శిలకాఁ
బోలున్; గాపన్న వజ్రమో మరియేమో!

నిన్ను నవమాసములు మోసి కన్నులలరఁ
గాంచి యీ నాటిదుస్థితి కారణమునఁ
బదులపాల్సేయుఁ జేతు లేపగిదివచ్చు;
నే భరింపఁగలే నింక నాభవంబు.'

అని వాపోవు దరిద్రురాలి స్థితి నేయాలస్యమున్ లేక ద
య్యన విన్పింపఁగ పోరు వచ్చితిని, యార్యా! యూమె, యాబిడ్డ యీ
క్షణమందుండిరో యూడిరో తెలియ దోయమ్మ నాథ! యీకష్టముల్
విని నీ కార్చఁగఁ జెర్చఁగా నగునె! యో విశ్వంభరావల్లభా!"

వ. అని యప్పలుంగు వలుక,

కన్నులనీరు గ్రమ్మఁగను గాంచన విగ్రహ మిట్లు బల్కె "నా
పన్న శరణ్యుఁడైన ధనవంతుఁ డొకండును నేడు లేఁడె యో
యన్న! దరిద్రురాలి కత హైమవినిర్మితు నన్ ద్రవింపఁ జే
సె న్నరులన్ గలంపదె! విచిత్రము! వజ్రవినిర్మితాత్ములే?

మున్నన నల్పసత్కృతి యమోఘముగాన, మదీయనేత్రమం
దొప్పెడు నీలమున్ గొని మహోరుగతిం జని, రత్నసేయుమీ
యప్పడతిన్ సుతన్ ఓడప నారసిరమ్మ విచారమన్నులై
యిప్పరి సాయమంగనక నెంతయు వందురువారి వృత్తముల్."

చిత్రము! దేవరా! యనుచుఁ జివ్వన నేగి లతాంగి యొద్ద రా
జోత్తమదత్త భూరిమణి నొయ్యన వైచిన పక్షిఁ జూచి యే
యుత్తముఁడో ఖగాకృతిమహోపకృతిన్ మము నుద్ధరించె నం
చ త్తరళాక్షి హర్షమును నత్యధికంబుగఁ బొందెనాత్మలోఁ

'నారుబోసిన దేవుండు నీరమిడఁడె?'
'భువిని సృజియించు నాతఁడు పూరియిడునె?'
'నూతిలోనున్న కప్పకు మేఁతనోసఁగుఁ
గాడె భగవంతుఁడ'ను నుడుల్ కల్లలగునె?

* * * *

"అకుదతీమణిన్ సుత మహావిపదంబుధినుండి తేల్చి స
ద్భానురులందువీథులకుఁ బోయితి; నేనివచింతు సంపన్నిత

భాగ్యసము, వేదపాఠములు, యజ్ఞములున్, జపముల్, శివార్చనల్
చేపడివారలౌకక్కురుచు తేరట, నయ్యది కాంచి సంతిన్.

‘ఋషిపంచమీవ్రత మెప్పు డుద్యాపనఁ
జేయింతు’వని తల్లి చెవినిఁగోరక
మంగళసూత్రంబు మట్టియల్ దక్క నా
భరణమేదియు లేమి కరుణిగంత
బతి దూరమైనఁ గాల్నడకను బోవకఁ
దప్పనిసరియౌటఁ దనయుఁదెలియఁ
బండుగ కేతెంచియుండిన యల్లుండు
కట్నముల్ చాలమిఁ గినలుచుండ
దిగులుఁ జెందక మదిని దదేకదీక్ష
దివ్యకావ్యవినిర్మాణ భవ్యకార్య
తత్పరుండయియున్న సత్కవిని జూచి
సంభ్రమాశ్చర్యదుర్వ్యథాచకిత నైతి.

వివేకతినీతిదాయకము విశ్వజగద్ధితమున్ మనోజ్ఞమున్
లలితకథాసమన్వితము నైకగుణాన్వితమైన కావ్యమున్
గలితగతిన్ రచించి యది క్ష్మాస్థలిపైఁ బ్రమరింపలేక వి
హ్వలతను జూపుచుండె నతఁడక్కట! శూన్యవిలోకనంబులన్."

అనవుడువిగ్రహంబనియె "నారవిచంద్రముగా స్థిరంబుగా
మను పృథుకావ్యమున్ బ్రచురణంబొనరించి వివేకసౌరభం
బును వెదఁజల్లఁగావలెను భూస్థలిభూపతి యందుచే రయం
బునఁ గొనిపొమ్ము కంటఁగల భూరిమణిన్ గవివర్యునొద్దకున్."

‘పెన్నిధానముఁగాంచిన పేదవోలె’
ననుచు రచియించుటేగాని యనుభవించి
యెరుఁగఁడాతఁడు తొల్లింట, నిప్పు డద్ది
స్వానుభవమయ్యె నతనికిఁ బ్రతిమకృపను.

* * * *

పంటలు నాశనంబయిన బన్నునొసంగ ధనంబులేక వా
ల్గంటికి నన్ను పుస్తెయును గ్రక్కననమ్మి కుటుంబపోషణా

బింటికి నింకేకిం జగిగి యొత్తిన కొప్పుముతోడఁ జేయుమున్
గంటికి మంటి కెమ్ము హాలికవ్రజమున్ గని యిందువచ్చితిన్."

వ. అని యవ్విహంగ మవ్విభున కనిన

"సార్థజన్ముఁడై బహుళ సస్యకదంబకులన్ ‘బరోప కా
రార్థ మిదం శరీ’ మను న్యాయమునే మదిఁబూని సర్వ సా
ఖ్యార్థము పెంచుచుండు హాలికాళిసౌఖ్యము దేశసౌఖ్య సం
వర్ధనకార్య మౌనుగద! పక్షివతంసమ! యక్కతంబునన్.

శ్రమలం జెందెడి కర్షకప్రతతి కష్టంబుల్ నివారించుకం
టె మహోత్కృష్టత యొందు నున్నదిగదో? నానెమ్మనిపైనున్న భ
వ్యమణిశ్రేణియు కాంచనమ్ముఁ గొని యిమ్మా వానికిన్; సజ్జన
శ్రమలన్ బాపఁగలేని సొమ్ము లతితుచ్ఛంబుల్ గదా!" నావుడున్.

రాజాజ్ఞన్ శిరసావహించి యతిసంరంభంబునన్ జేసెన
య్యోజన్ నీరజ మెట్టి భారముయినన్ యోగ్యుండు సత్కార్యమున్
దాఁజేయండె; బరోపకారమున నాత్మక్షేమమున్ జూడకన్
దాజీర్ణించెఁ గదన్; బతత్త్రిపతి; స్వార్థత్యాగ మిట్లొప్పునే!

"కాలము చేరువయ్యె, వరకారుణికోత్తమ! మిమ్ముఁబోలు స
చ్ఛీలుర దివ్యసన్నిధిని జీవములన్ విడనాడు భాగ్య మీ
లీల లభించె నాకు; బలుక్లేశము లొందెడివారి యక్కరల్
నేలవమైనఁ దీర్పఁగను నేర్చితి మీకడనుండుటన్ బ్రభూ!

వీడెద స్థూలదేహమును విస్ఫుటతావక సూక్ష్మమూర్తి నేఁ
జూడఁగఁ బోవుచుంటి"ననుచున్ ఖగముండెను కాలధర్మమున్;
బోడిమిఁ దక్కి మౌనగుణముద్ర వహించెను విగ్రహంబు; అ
ట్లేడు హితార్థమై నిజశరీరమునైనను ధారవోయఁడే!

"ఇతఁడే రాజన; నీతఁడే ప్రభుఁడనన్; ఈతండె ప్రాపన్న నీ
క్షితిపై దీనులకున్, గతించియును, నీ సన్మానసత్కార్యముల్
మృతజీవుల్ గద సత్ప్రభుల్; గులనృపుల్ జీవన్మృతుల్ గాదె"యం
చతిభక్తిన్ గని వ్రాసె నంతయును గాహాళకీతం బన్నతన్.




మదరాసు అసెంబ్లీ, కౌన్సిళ్ల ఆంధ్రకాంగ్రెసు సభ్యులు




[illegible]. కోటిరెడ్డి



టంగుటూరి ప్రకాశం



కల్లూరి సుబ్బారావు



పి. ఆర్. కె. శర్మ



సి. రాజగోపాలాచారి (కాంగ్రెసుపక్ష నాయకులు)



యన్. శంకరరెడ్డి

ఆంధ్రవిశ్వ విద్యాలయము - కళాప్రపూర్ణ బిరుదములు



౧. మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు- (విజయనగరము)



౨. జనమంచి శేషాద్రిశర్మగారు (కడప)



౩. మహామహోపాధ్యాయ కపిస్థలం దేశికాచార్యులుగారు (తిరుపతి)



౪. మహామహోపాధ్యాయ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు (రాజమహేంద్రవరము)





యం. యన్. రాయిగారు, వారి అమెరికనుసతీమణి



తెల్గు చిత్రకారులు ఎస్. బ్రహ్మగారు



కొత్తసన్యాసయ్యశ్రేష్ఠిగారు



పండిత దబేరి నారాయణమూర్తి శర్మగారు





ప్రొఫెసర్. కే. యస్. యస్. రాహూర్ గారు దైవజ్ఞులు

